ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

★★★★★

**బుధవారము, 13 సెప్టెంబర్, 2000**

**వాల్యూం -VIII, నంబరు -1**

**శకసంవత్సరము - 1922, భాద్రం - 22**

WEDNESDAY, THE 13th SEPTEMBER, 2000
VOL - VIII, NO. - 1
22 - BHADRA, 1922 - S.E.

**#**

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |

| | | |
|---|---|---|
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ పి. రాములు<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ<br>శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్<br>శ్రీ ఎస్. వి. రామిరెడ్డి<br>శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

## ( మూడవ సమావేశము : ఇరవై ఐదవ రోజు )

బుధవారము, 13 సెప్టెంబర్, 2000

**సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

# విషయ సూచిక

1. సభాకార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. జీరో అవర్

4. అర్జీల సమర్పణ

5. లఘు చర్చ
   రాష్ట్రంలోని వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి

++++

## సభాకార్యక్రమము

DR. Y.S. RAJASHEKARA REDDY(Pulivendula): Madam Speaker, I have got a point of submission.

MADAM SPEAKER; What is it?

(కాంగ్రేస్ శాసన సభ్యులు బ్లాక్ బ్యాడ్జెస్ పెట్టుకుని సభలోకి ప్రవేశించారు)

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ చట్ట సభలో రాజ్యాంగం చంపబడ్డది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా చట్టాలు పాస్ అయ్యాయి. ............................

MADAM SPEAKER; It is already over Rajashekara reddy garu.

Dr. Y.S RAJASEKHARA REDDY: Madam Speaker.........

MADAM SPEAKER: It will not go on record.

# నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు

## ఒరిస్సా రాష్ట్రంలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు

ప్ర.సెం .161 (810)

డా.కె.రేవతిపతి, (టెక్కలి), శ్రీ కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శిక్షణ పొంది, ఒరిస్సా రాష్ట్రంలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయులను పోస్టుల సంఖ్యను తగ్గించడం ద్వారా వారిని సర్వీస్ నుండి తొలగిస్తున్న మాట వాస్తవమేనా?
బి) ఈ రాష్ట్రాలకు చెందిన ఇద్దరు విద్యాశాఖ మంత్రుల మధ్య జరిగిన ఒప్పందాన్ని ఒరిస్సా ప్రభుత్వం అమలు చేయడం లేదన్న మాట కూడా వాస్తవమేనా?
సి) అయితే, ఒరిస్సా రాష్ట్రంలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుల ప్రయోజనం దృష్ట్యా ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం, ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదిస్తుందా?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి)**

ఎ) అట్టి ఫిర్యాదు ఏదీ రాష్ట్ర ప్రభుత్వానికి అందలేదు. ఈ విషయం ఒరిస్సా ప్రభుత్వానికి సంబంధించినది.
బి) ఈ విషయంలో ఒరిస్సా సమాఖ్య నుంచి ఒక ఫిర్యాదు అందినది.
సి) అవునండి.

డా.కె.రేవతిపతి: అధ్యక్షా, ఒరిస్సాలోని 7 జిల్లాల లో 2,500 మంది తెలుగు మీడియం విద్యార్థులు ఉన్న మాట వాస్తవమేనా? తెలుగు మీడియం విద్యార్థులకు ఒరియాలో బోధిస్తూ ఇంగ్లీష్‌లో ప్రశ్నాపత్రాలు ఇస్తూ తెలుగులో సమాధానాలు రాయిస్తూ ఒరిస్సా ఉపాధ్యాయులచే వాల్యుయేషన్ చేయించే విషయం మీ దృష్టికి వచ్చిందా? పర్లాకిమిడిలో ఉన్నటువంటి టీచర్ ట్రైనింగ్ ఇన్‌స్ట్యూట్‌ను1985లో వైండ్‌అప్ చేసిన విషయం మీ దృష్టికి ఏమైనా వచ్చిందా? తెలుగు ఉపాధ్యాయులు రిటైర్‌మెంట్ అయిన లేక ఏ కారణం చేతనైన ఉద్యోగం మానివేసిన తరువాత ఆ స్థానంలో తెలుగు ఉపాధ్యాయులను కాకుండా తెలుగు మాట్లాడే ఒరియా ఉపాధ్యాయులను భర్తీ చేసిన విషయం మీ దృష్టికి వచ్చిందా? దానిపైన ప్రభుత్వం సమాధానం ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా,1986,1996లలో రెండు పర్యాయాలు ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా విద్యాశాఖా మాత్యుల సమావేశం జరిగింది. ఆ సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయాల ప్రకారంగా ఒరిస్సాలో ఉన్న తెలుగు ప్రజలు తెలుగు భాష నేర్చుకొనే దానికి వీలుగా ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్న ఒరియా విద్యార్థులకు ఒరియా భాష నేర్చుకోడానికి వీలుగా ఇరు ప్రభుత్వాలు సహకరించుకోవాలని ఒక నిర్ణయానికి రావడం జరిగింది. ఆ అగ్రిమెంటు ప్రకారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వానికి హామీని నిలబెట్టుకొనేందుకు శ్రీకాకుళంలో ఎన్‌సిపి సెంటర్సు ఏర్పాటు చేయడం, పాఠశాలలు ఏర్పాటు చేయడం, ఒరియా టీచర్సుకు ట్రైనింగ్ ఇవ్వడం, ఒరియా టీచర్సు రిక్రూటుమెంట్ ఇవి అన్నీ మనం పాటిస్తున్నామని మీద్వారా తెలియచేస్తున్నాను. మనం చేసుకున్న ఒప్పందం ప్రకారం ఒరిస్సా ప్రభుత్వం అమలు చేయడం లేదని తెలుగు సమాఖ్య

వాళ్లు మా దృష్టికి తీసుకొనివచ్చారు. స్పెసిఫిక్‌గా ఎలాంటి ఫిర్యాదు అందలేదు. అక్కడ తెలుగు నేర్చుకునే వారు ఉన్నారు మన ఒప్పందం ప్రకారం చర్య తీసుకునే విధంగా ఒరిస్సా ప్రభుత్వాన్ని ఒప్పించే దానికి ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, ఈ సంవత్సరం టీచర్సు పోస్టులను రిక్రూట్‌మెంట్ చేస్తున్నాము అందులో ఎన్ని ఒరియా టీచర్స్ పోస్టులు భర్తీ చేయదల్చుకున్నాము. ఒరిస్సా ప్రభుత్వం తెలుగు టీచర్సు పోస్టులను ఇంతవరకు భర్తీ చేయని మాట వాస్తవమేనా? చేయకపోతే దానికి కారణాలు ఏమిటి? ఒరిస్సా ప్రభుత్వం రెండు ప్రభుత్వాలు తీసుకున్న ఒప్పందాన్ని అమలు చేయని మాట వాస్తవమేనా? అమలు చేయని పక్షంలో ఒక కమిటీ వేసి దానిని పరిష్కరించడానికి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా?

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య జరిగిన ఒప్పందం ఒరిస్సా ప్రభుత్వం అమలు చేయడం లేదని ఒరిస్సా తెలుగు సమాఖ్య ద్వారా ఆ సమాచారం అందిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. దానిపైన రాష్ట్ర ప్రభుత్వం పరంగా తదుపరి చర్యలు తీసుకుంటాము. శ్రీకాకుళం జిల్లాలో దాదాపు 124 మందిని ఒరియా టీచర్సును ఈ డి.ఎస్.సి. ద్వారా రిక్రూట్ చేస్తున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎస్.విజయరామరాజు(నాగూరు):అధ్యక్షా, రెండు రాష్ట్రాలలో ఉన్నటువంటి లి ంగ్విస్టిక్ మైనారిటీస్‌కు సంబంధించిన విషయం . ఒరిస్సాలో తెలుగు పోస్టులు భర్తీ చేస్తున్నారా లేదా? అనే విషయం . నేను కూడా బార్డర్ ఏరియాకు సంబంధించిన శాసన సభ్యుడను. పార్వతీపురంలో ఒరియా స్కూల్సు ఉన్నాయి. నేను ఎం .పి.గా ఉన్నప్పుడు ఎం .పి .నిధుల నుంచి 2 లక్షల రూపాయలు బిల్డింగ్‌కు ఇచ్చాను. చాలా సంవత్సరాల నుండి అక్కడ ఒరియా టీచర్సు పోస్టులు భర్తీ చేయకుండా ఖాళీగా ఉన్నాయి. అప్పుడు కూడా మేము రాశాము ఎందుకంటే ఇది రిసిప్రోకల్ బేసిస్. వారు అక్కడ భర్తీ చేయడం లేదు. ఇక్కడ మాత్రం చాలా స్కూల్సులో ఒరియా బోధించే టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అది మీ దృష్టికి వచ్చిందా? ఎప్పటిలోపల ఈ పోస్టులు భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటన్నారా ? లేదా?

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, డిఎస్‌సి 2000 ద్వారా124 ఒరియా టీచర్ పోస్టులను రిక్రూట్ చేస్తున్నాము. సమాచారం తెప్పించి డిఎస్‌సి నోటిఫై చేశాము. త్వరలోనే వారికి నియామకపు ఉత్తర్వులు ఇస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

డా.కె.రేవతిపతి: అధ్యక్షా, సుమారు 40 మంది టీచర్సును ఒకేసారి సర్వీస్ నుంచి రిమూవ్ చేయడం జరిగింది. వాళ్లు హైకోర్టును కూడా అప్రోచ్ కావడం జరిగింది. హైకోర్టు వాళ్లకి పాజటివ్‌గా డిసిషన్ ఇవ్వడం జరిగింది. అయినా ఇంతవరకు కూడా కోర్టు ఆర్డర్సు ఇంప్లిమెంటు చేయడం లేదని మీ దృష్టికి వచ్చిందా? వస్తే మీరు తీసకున్న చర్య ఏమిటి? ఒకవేళ మీ దృష్టికి రాకపోయినా 1986 లొ జరిగినటువంటి ఒప్పందం ప్రకారం ఏమి చర్య తీసుకోబోతున్నారు.?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకసిర): అధ్యక్షా, కర్నాటక ప్రభుత్వం కర్నాటక బార్డర్ ఏరియా డెవలప్‌మెంటు ప్రోగ్రామ్ పెట్టి అక్కడ విద్యా వ్యాప్తికి కృషి చేయడమే కాకుండా ఆంధ్రలో ఉన్నటువంటి కన్నడ స్కూల్సు విషయంలో కూడా ఆంధ్రులకు సహాయం చేస్తామని స్టేట్‌మెంటు ఒకటి చూశాను. మంత్రిగారు ఆ విషయంలో ఏమైనా కరస్పాండెన్సు చేస్తున్నారా? ముఖ్యంగా రాయదుర్గం, మడకసిర నియోజకవర్గాలలో చాలా కన్నడ టీచర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఉ.8.40

దానికి వారి సహాయం కాని, నేరుగా మీరు హామీ ఇవ్వడం కాని ఏదైనా ఆలోచన ఉందా?

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాలు కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలుచేయడానికి ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రతింపులు చేయడం జరుగుతుంది. ఒరిస్సాలో తెలుగు భాష నేర్చుకునే , తెలుగు వారు ఉన్నారు. కాబట్టి వారికి ఒరిస్సాలో తెలుగుభాష నేర్చుకునే విధంగా, వారికి ఇబ్బంది కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియచేసుకుంటున్నాను. అదే విధంగా రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ కర్నాటక ప్రభుత్వం అసిస్టెన్సు గురించి చెప్పారు. దాని గురించి వివరాలు నా దగ్గరకు రాలేదు. కాబట్టి తెలుసుకొని వెంటనే, వాటి మీద సరైన చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాము.

## రంగారెడ్డిజిల్లా ఎ.పి.ఇ.ఆర్.ఎల్. సహకార సంఘం

ప్రశ్న నెం .162(685)

సర్వశ్రీ అసదుద్దీన్ ఒవైసీ, (చార్‌మినార్)సయ్యద్ సజ్జాద్,(కారవాన్) అక్బరుద్దీన్ ఒవైసీ,(చాంద్రాయణగుట్ట) డి.నాగేందర్(నాగేందర్): గౌరవనీయులైన సహకార శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

ఎ. రంగారెడ్డిజిల్లా హిమాయత్‌సాగర్‌లోని ఎపిఇఆర్ఎల్ సిబ్బంది సహకార పరపతి సంఘం లిమిటెడ్‌లో చాలా మంది పెద్ద మొత్తాలను డిపాజిట్ చేసిన విషయం వాస్తవమేనా?
బి. పైన పేర్కొన్న సంఘం, డిపాజిట్ నిబంధనలు, షరతులు పూర్తయిన తరువాత, డిపాజిటర్లకు మొత్తాలను తిరిగి చెల్లించడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా?
సి. అయితే, ప్రభుత్వం ఆ సంఘంపై తీసుకున్న చర్య ఏమిటి?
డి. లేనట్టయితే, అందుకు గల కారణాలేమిటి?

### సహకార శాఖా మంత్రి (శ్రీ చిక్కాల రామచంద్రరావు)

ఎ. అవునండి.
బి. అవునండి.
సి. చర్యను ప్రారంభించి, ఎన్నిక అయిన సంఘం మేనేజింగ్ కమిటీని అందుకు బాధ్యులుగా నిర్ణయించడమైంది. ఎంపిక అయిన మేనేజింగ్ కమిటీని రద్దు చేసి అఫీషియల్ పర్సన్–ఇన్–ఛార్జిని నియమించడమయింది. అక్రమాలకు పాల్పడిన వారి నుండి డబ్బును తిరిగి రాబట్టడానికి సివిల్, క్రిమినల్ చర్యలను కూడా ప్రారంభించడమైంది.
డి. ఈ ప్రశ్నకు తావులేదు.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, many people have deposited amounts in the society. When they went to withdraw their deposits after lapse of one year, the Society refused to return the money. I want to know from the Hon'ble Minister at what stage the civil and criminal action started and what steps the Department is thinking to ensure that more than Rs.50.00 lakhs due to the

people are returned. The reason is many of these poor people have arranged marriages to their daughters. I want to know at what time the money will be refunded to the inncoent depositers.

శ్రీ చిక్కాల రామ చంద్రరావుః అధ్యక్షా, ఈ ఎపిఇఆర్ఎల్ సొసైటీలో మొత్తం 405 మంది సభ్యులున్నారు. ఇందులో రు.2,06,98,008 లు డిపాజిట్లు మెంబర్స్, నాన్ మెంబర్స్ వేశారు. అయితే దీన్నుంచి మెంబర్స్‌కు అప్పులుగా రు.1,42,90,000 లు ఇవ్వడం జరిగింది. దీనిలో మిస్‌అప్రాప్రియేషన్ జరిగిన మాట వాస్తవము. మనకు పీరియాడికల్ ఇన్‌స్పెక్షన్ చేసినప్పుడు ఇది వెలుగులోకి వచ్చింది. సెక్షన్ 52 ప్రకారం ఇన్‌స్పెక్షన్ చేశారు. ఏదైతే మిస్ అప్రాప్రియేషన్ అమౌంట్ ఉందో , డిపాజిట్ పెట్టిన వారికోసమని, మనం ఒక స్పెషల్ ఆఫీసర్ సిఎస్ఆర్‌ను వేశారు. మొత్తం రిపోర్టు ఫైనల్‌గా వచ్చింది మాకు. దీనిలో ఎవరైతే బాధ్యులై ఉన్నారో, బాధ్యులను, మేనేజ్‌మెంట్ కమిటీని, ఏడుగురు సభ్యులను రద్దు చేయడం జరిగింది. అఫీషియల్ కమిటీని వేయడం జరిగింది. వారు మూడు నెలల తరువాత వద్దని వేశారు. స్పెషల్ ఆఫీసర్ సిఎస్ఆర్‌ను అపాయింట్ చేయడం జరిగింది. దానిలో స్పెషల్ ఆఫీసర్‌గారు రు. 15 లక్షలు వసూలు చేశారు. రు.15లక్షలు తిరిగి వాపసు చేశారు. మిగతా డబ్బు ప్రతి నెలా మెంబర్స్ నుండి నెలకు రు.1లక్ష నుంచి రు.2లక్షల వరకు రాబట్టడం జరుగుతుంది. మిగతా మెంబర్స్ ఎవరైతే డిపాజిట్సు చేసి ఉన్నారో, వారికి త్వరలో ఈ డబ్బు ఇచ్చే ఏర్పాటు చేయడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

శ్రీ డి.నాగేందర్ః మేడమ్ స్పీకర్, మంత్రిగారు మేము ఇచ్చిన ప్రశ్నలకు మొదటి ప్రశ్నకు అవును, రెండవ ప్రశ్నకు అవునని చెప్పారు. మూడవ ప్రశ్నకు యాక్షన్ ఇనిషియేటెడ్, క్రిమినల్ కేసు పెట్టామని ఇనిషియేట్ చేశామని అన్నారు. వారి పైన ఏమి క్రిమినల్ కేసు పెట్టారు. దాని గురించి డీటెయిల్డ్‌గా చెబుతారా? ఈ ఎంప్లాయిస్ క్రెడిట్ సొసైటీలో వారెవరైతే డబ్బు డిపాజిట్ చేసుకుంటారో, వారి కుటుంబ సభ్యులకు ఆర్థికపరమైన ఇబ్బందులు వచ్చినపుడు, మెచ్యూరిటీ అయిన తరువాత కూడా వారు డబ్బులు ఇవ్వడం లేదు. మంత్రిగారు ఒక ప్రక్క ఒప్పుకుంటున్నారు. అంతే కాకుండా ఈ క్రెడిట్ సొసైటీలలో ద్వారా నాన్ ఎంప్లాయిస్ అధ్యక్షులుగా ఉన్న సొసైటీలు ఎన్నో ఉన్నాయి. ఎంప్లాయిస్ క్రెడిట్ సొసైటీలో లేని వారు ఎంతోమంది ఉన్నారు. దానికి సంబంధించి సమాచారం ఇవ్వగలుగుతారా? ఈ మధ్య కాలంలో ఐడిపిఎల్, హెచ్ఎఎల్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఉంది. దాని అధ్యక్షుడు ఆత్మహత్య చేసుకున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? మీ కోపరేటివ్ డిపార్ట్‌మెంట్‌లో ఒక అధికారి ఉన్నాడు. పేరు ఇవ్వమంటే రిటన్‌గా వ్రాసి ఇస్తాను. అతను ఈ సొసైటీస్‌ను బ్లాక్‌మెయిల్ చేసి, ప్రతి హౌసింగ్ సొసైటీలో ఒక ప్లాట్ తీసుకుంటున్నాడు. ఈ సమాచారం అందిందా? ఏమి చర్య తీసుకున్నారు? ఈ సమాచారం అంతా ముందు మీ దగ్గర ఉండాలి. కాని మా దగ్గరకు ముందు వస్తుంది. అధికారుల వద్దకు తరువాత పోతుంది. అధికార పార్టీలో ఉన్నారు కాబట్టి ఏమి చర్య తీసుకున్నారు. ఆ వ్యక్తికి అన్ని సొసైటీలలో ఒక్కొక్క ప్లాటు ఉంది. దానికి సంబంధించిన సమాచారం మీ దగ్గర ఉందా? ఉంటే చెప్పండి.

శ్రీ చిక్కాల రామ చంద్రరావుః అధ్యక్షా, ఎవరైతే సెక్రటరీ ఉన్నారో, అతని పేరు పద్మనాభరావు. అతని మీద కేసులు పెట్టడం జరిగింది. రాజెంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో 468/99 సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు కూడా అతని మీద ఉన్నాయి. అన్ని చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాము. ఈ సంవత్సరం చట్టపరంగా డబ్బులు వసూలు చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము. ఎపిఇఆర్ఎల్ ప్రశ్న ఇది. మీరు స్పెసిఫిక్‌గా ఫలానా ప్రశ్న అంటే దానికి ఆన్సర్ పంపుతాను. ఎవరైనా అధికారి తప్పు చేస్తే చెప్పండి. అతని మీద యాక్షన్ తీసుకుంటానని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ డి.నాగేందర్ః గౌరవ మంత్రిగారు అడిగారు. ఈ రోజే సమాచారం ఇస్తాను. ఆ అధికారి మీద ఎన్ని రోజులలో చర్య తీసుకుంటారు? మున్సిపల్ మినిస్టర్‌గారికి కూడా ఇచ్చాను. కాని ఇంతవరకు చర్య తీసుకోలేదు. మనం టైమ్ బీయింగ్,

ఇక్కడున్న సభ్యులకు ఆన్సర్ చేయడానికి చూస్తే కుదరదు. ఎన్ని రోజులలో చర్య తీసుకుంటారు? మున్సిపల్ మినిస్టరు గారు ఇంతవరకు ఆ అధికారి మీద చర్య తీసుకోలేదు. మీరు చర్య తీసుకుంటారో లేదో నమ్మకం లేదు కాబట్టి కరెక్ట్‌గా చెప్పమని కోరుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావుః గౌరవ సభ్యులు నాగేందర్ పిటిషన్ ఇవ్వకుండానే, ఎన్ని రోజులలో చర్య తీసుకుంటారని అడుగుతున్నారు. మీరు ఇచ్చిన తరువాత చర్య తీసుకుంటాను. ఈ ప్రభుత్వం చాలా ఓపెన్‌గా ఉంటుంది. ఎవరైనాకాని మేము చర్య తీసుకోవడానికి వెనుకాడమని తెలియచేస్తున్నాను.

## రోడ్లను తవ్వినందుకుగాను టాటా టెలికమ్యూనికేషన్స్‌చే చార్జీల చెల్లింపు

ప్రశ్న నెం .163(25)

శ్రీ డి.నాగేందర్: గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ. టాటా టెలికమ్యూనికేషన్లు హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో రోడ్లను త్రవ్వడం ద్వారా కేబుళ్లను వేస్తున్న మాట నిజమేనా?
బి.అయితే దాని నిమిత్తం టాటా టెలికమ్యూనికేషన్లు చెల్లించిన చార్జీలు ఎంత?
సి. లేనట్లయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి

## మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ ఎస్.ఎమ్.డి.ఫరూక్)

ఎ. అవునండి.
బి. మెస్సర్సు టాటా టెలీ సర్వీసుల వారు 21 రోడ్ల విషయంలో రోడ్ల త్రవ్వకం, పునరుద్ధరణ చార్జీల నిమిత్తం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇంతవరకు రు.122.73లక్షల మొత్తాన్ని చెల్లించారు.
సి. ఈ ప్రశ్నకు తావు లేదు.

ఉ.8.50

శ్రీ డి.నాగేందర్:- మేడమ్ స్పీకర్, మున్సిపల్ మినిస్టర్‌గారు ప్రతి ఇష్యూలో కూడా చాలా లైమ్‌లైట్‌లో వున్నారు . జంట నగరాల్లో ఈ టాటా టెలికమ్యూనికేషన్స్ వారు రోడ్లన్నీ త్రవ్వేస్తున్నారు. పాపం ముఖ్యమంత్రిగారేమో రోజూ రోడ్లు వేయిస్తున్నారు, క్లింటన్‌గారు వచ్చినా రోడ్లను వేయిస్తున్నారు, మరెవరైనా వచ్చినా రోడ్లను వేయిస్తునారు. ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న, కొన్ని కోట్లాది రూపాయలకు సంబంధించిన సమస్య ఇది . రోడ్లను కటింగ్ చేయడానికి మీ అనుమతి లేకుండానే డైరెక్టుగా కట్ చేయడానికి టాటా కంపెనీ వారికి మీరేమైనా ఆథరైజేషన్ ఇచ్చారా? ప్రొసిజర్ ప్రకారం అయితే ఎవరైనా రోడ్లను కట్ చేయాలంటే they have to pay the prescribed amount to the Municipal Corporation. ఆవిధంగా డబ్బులు కట్టిన తర్వాత రోడ్లను కట్ చేయడానికి మీరు టాటా వారికి పర్మిషన్ ఇచ్చారా? ఆవిధంగా ఇచ్చినట్లయితే, వారు ఒక్కొక్క రోడ్డును కట్

చేయడానికి కార్పోరేషన్‌కు ఎంత డబ్బు ఇచ్చారు? టాటా వాళ్లు కట్ చేసిన రోడ్లు ఎన్ని? వాళ్లు కట్ చేసిన రోడ్లను యధావిధంగా వాటిని మీరు సరి చేయగలిగారా?

టాటా కంపెనీ వాళ్లు నగరంలో ఎక్కడ పడితే అక్కడ రోడ్లను త్రవ్వేస్తున్నారు . ఆవిధంగా త్రవ్వుతూ, " Road is under progress " అని ఎం .సి.హెచ్ . వాళ్ల బోర్డును, హెం .ఎం .డబ్ల్యు.డబ్ల్యు. అండ్ ఎస్ .బి . వారి బోర్డును పెడుతున్నారు . వాళ్లకు సంబంధించిన వర్క్‌ను చేస్తూ ఈవిధంగా ప్రభుత్వం వారు పనులు చేస్తున్నట్లుగా బోర్డులను పెడుతున్నారు. ఈవిధంగా టాటా కంపెనీవాళ్లు ప్రభుత్వాన్ని డీసీవ్ చేస్తుంటే మీరంతా ఏమి చేస్తున్నారు? టాటా కంపెనీ వారు వినియోగదారుల నుంచి అబ్‌నార్మల్‌గా ఛార్జెస్‌ను వసూలు చేస్తునారు. మీరు వారి మీద చర్యలు తీసుకోవడానికి ఇది సరైన సమయం . మీరేమో రెవెన్యూ కోసం వినియోగదారుల మీద పడుతున్నారు, టాటా కంపెనీ లాంటి వారి నుంచి ఎందుకు రెవెన్యూ కలెక్ట్ చేయరు? వాళ్లు ఆవిధంగా డైరెక్టుగా పనులు చేస్తుంటే డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తోంది?

శ్రీ ఎన్ .ఎండి .ఫరూక్:- అధ్యక్షా, గౌరవ సభులు నాగేందర్‌గారు మాట్లాడుతూ, టాటా కంపెనీ వాళ్లు పర్మిషన్ తీసుకున్నారా? అని అడిగారు. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పనులకు సంబంధించిన వివరాలను సమర్పిస్తే, కమీషనర్‌గారి ఆమోదం పొందిన తర్వాతే తదుపరి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది . కమీషనర్‌గారి పర్మిషన్ లేకుండా ఏ కార్యక్రమం జరగదు. టాటా కంపెనీ వారికి కమీషనర్‌గారు ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వలేదు. టాటా కంపెనీ వాళ్లు కార్పోరేషన్‌కు ఎంత కట్టారని అడిగారు, రూ .12.50 కోట్ల పై చిలుకు టాటా వారు మనకు కట్టడం జరిగింది. వీటిలో ఎంసిహెచ్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు కూడా వున్నాయి, ఆర్ అండ్ బి రోడ్లు మాకు సంబంధం లేదు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట):- డిఓటి వాళ్లుగాని, వాటర్ వర్క్స్ వాళ్లు గాని మున్సిపల్ కార్పోరేషన్ వారి పర్మిషన్ తీసుకోకుండా రోడ్లను త్రవ్వుతున్నపుడు కార్పోరేషన్ అధికారులు వెళ్లి వాళ్ల సామాను సీజ్ చేసి తీసుకొచ్చిన విషయం వాస్తవమేనా? ఆ తర్వాత వాళ్ల మీద పెనాల్టీ వేయడం గాని, కేసులు పెట్టడం గాని చేశారా? ఆయా డిపార్ట్‌మెంట్లతో కూడిన కోఆర్డినేషన్ కమిటి కూర్చుని రెండు, మూడు సంవత్సరాల వరకు నగరంలో రోడ్లను త్రవ్వకూడదని నిర్ణయాలు తీసుకుని ప్లాన్ వేసుకున్న తర్వాత, ఆ ప్లాన్‌ను సరిగా అమలు చేస్తున్నారా? అమలు చేయని డిపార్టుమెంట్ల మీద చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ ఎన్ .ఎండి .ఫరూక్:- అధ్యక్షా, ప్రతి వారము ఈ కోఆర్డినేషన్ కమిటి కూర్చుని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది, కమిటి తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం జరుగుతోంది. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పనులకు సంబంధించి వివరాలను తెలియజేస్తూ, అప్లికేషన్ పెడితే, దాన్ని కమీషనర్‌గారు ఆమోదించిన తర్వాతనే రోడ్ కటింగ్ పనులు గాని వేరే పనులుగాని జరుగుతాయి. టాటా టెలిఫోన్ వారు గాని, వేరేవాళ్లు గాని మాదగ్గర పర్మిషన్ తీసుకోవలసిన అవసరం వుంది . ఇప్పటి వరకు 21రోడ్లకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది .

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నను నోట్ చేసుకుని చెప్పాలి . మన పర్మిషన్ లేకుండా పనులు చేస్తుంటే, వాళ్ల సామాను సీజ్ చేసి తీసుకొచ్చిన విషయం వాస్తవమా? వాళ్ల మీద పెనాల్టీ ఇంపోజ్ చేశారా? లేకపోతే కేసులేమైనా పెట్టారా? నేను చాలా స్పష్టంగా అడిగాను, కాంప్లికేటెడ్ క్వశ్చన్ వేయలేదు, దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలి .

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్:- అధ్యక్షా, ఎంసిహెచ్ పర్మిషన్ లేకుండా ఎక్కడా కూడా ఏ పనులు జరుగలేదు. అలాంటివి ఏమైనా జరిగినట్లుంటే నాదృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎంసిహెచ్ పరిధిలో కమీషనర్ గారి అనుమతి లేకుండా ఎటువంటి రోడ్ కటింగ్స్‌గాని, వేరే పనులు గాని జరగవని ఈసందర్భంగా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డి: – ఎంసిహెచ్ పర్మిషన్ లేకుండా పనులు చేస్తున్నవారి మెటీరియల్ సీజ్ చేశారు మన అధికారులు. ఆ వర్క్‌ను ఆపుజేయమని చెప్పండి .

శ్రీ ఎ.వివేకానందరెడ్డి(రాపూరు):– అధ్యక్షా, ఈ టెలిఫోన్ డిపార్టుమెంట్ వారు గాని, టాటా కంపెనీ వాళ్లుగాని ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు చేసి మున్సిపాలిటీల్లోగాని, కార్పోరేషన్లలోగాని వేసిన రోడ్లను ఎక్కడపడితే అక్కడ ధ్వంసం చేస్తున్నారు. వీళ్లు ప్రభుత్వానికి కట్టే డబ్బు కూడా చాలా తక్కువగానే కడుతున్నారు. అయితే టెలిఫోన్ డిపార్టుమెంట్, టాటా కంపెనీల మధ్య ప్రభుత్వానికి డబ్బులు పే చేసే విషయంలో ఏదైనా వ్యత్యాసం వుందా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

డా. డి .శివరామ్(కందుకూరు):– అధ్యక్షా, కందుకూరు కూడా మున్సిపాలిటీయే . అక్కడ ఈ టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఇష్టం వచ్చినట్లు రోడ్లు త్రవ్వుతున్నారు, ఆవిధంగా త్రవ్వుతున్నారు కాబట్టి వాళ్లు మున్సిపాలిటీకి నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటారా?

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి(తాడిపత్రి):– అధ్యక్షా, ఇది ఒక్క మున్సిపాలిటీకి గాని,హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌కుగాని సంబంధించిన విషయం కాదు. రాష్ట్ర వ్యాప్తంగా వుండే మున్సిపాలిటీల్లో, కార్పోరేషన్ల పరిధిలో వుండే రోడ్లను, అదేవిధంగా ఆర్ అండ్ బి రోడ్లను ఈ టెలిఫోన్ డిపార్ట్‌మెంటు వారు గాని, వాటర్ వర్క్స్ వారు గాని పనుల కోసం త్రవ్వుతూ వుంటారు. ఒకవైపునుంచి రోడ్లను వేసుకుంటూ వస్తే, మరొక వైపు నుంచి త్రవ్వుకుంటూ రావడం జరుగుతోంది . కొత్తకొత్త హౌసింగ్ కాలనీలు వచ్చినపుడు ఆయాప్రజల అవసరాలు తీర్చడం కోసం పనులు చేయవలసి వస్తుంది కాబట్టి ఈ టెలిఫోన్ డిపార్ట్‌మెంట్, వాటర్ వర్క్స్ అండ్ సివరేజ్ బోర్డు , ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ మొదలైన వాటికన్నింటికీ కలిపి ఒక లెట్ అవుట్‌ను ఎక్కడైనా పెట్టి, ఆరకంగా ప్లాన్ చేసి ఈ ఇబ్బందులను నివారించడానికి ప్రభుత్వ ఆలోచనలో ఏమైనా వుందా?
ఉ.9.00

శ్రీ బి. జనార్దన్(చెన్నూరు): స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. మినిస్టర్‌గారు ఇచ్చిన నోట్‌లో 21 రోడ్లకు కటింగ్ కోసం పర్మిషన్ ఇచ్చామని చెప్పారు. వారు రూ.122.73 లక్షలు కూడా చెల్లించటం జరిగిందన్నారు. ఎంత ఎమౌంట్ గవర్నమెంట్ లాస్ అవుతుందో ఎస్టిమేట్ వేసారా, లేదా? ఎంత డబ్బు వారు పేచేయాలి, ఎంత పేచేశారు? వారు రోడ్డు కట్ చేసి అలాగే వదిలివెళ్లిపోతున్నారు. ఎంత సమయం లోపల వారు కట్‌చేసిన రోడ్డు వేయాలి?

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి): హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాల్లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ మున్సిపాలిటీల్లో , మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలో టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్‌వారు లేక ప్రైవేట్ యాజమాన్యంలోని సంస్థలవారు టెలిఫోన్ కేబుల్స్ కొరకు గుంతలు త్రవ్వి అవి సరిగా పూడ్చకుండా ఉండటం వల్ల అసలే ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న మునిసిపాలిటీలపై మరింత భారం పడుతుంది. వారు గోతులను పూడ్చటానికి సరైన చర్యలు తీసుకోకుండా పోతున్న మాట వాస్తవమేనా? పట్టణ ప్రాంతాల్లో ఈవిధంగా చేసేప్పుడు అన్ని డిపార్ట్‌మెంట్‌లు సమన్వయంగా అడ్వాన్స్ ప్లాన్‌తో చేసేట్లుగా తగుచర్యలు తీసుకుంటామని గతంలో ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఇది అమలవుతుందా?

శ్రీ డి. నాగేందర్: మంత్రిగారు 21 రోడ్లకే త్రవ్వకాల విషయంలో పర్మిషన్ ఇచ్చామని చెబుతున్నారు. జంట నగరాల్లో ఒకసారి మీరు విజిట్ చేసి చూస్తే చాలా రోడ్ల పరిస్థితి ఆవిధంగానే ఉందని తెలుస్తుంది. దీనంతటికీ మూలకారణం టాటావారు. ఆర్ అండ్ బి వారు తమకు సంబంధం లేదంటున్నారు. మెయిన్ రోడ్స్ వరకే తాము చేస్తామని, ఇంటర్నల్ రోడ్స్ ఎమ్.సి.హెచ్.

చూసుకుంటుందని చెబుతున్నారు. ఎమర్జెన్సీ ఉన్నప్పుడు ఏయే రోడ్లు ఎవరు వేయాలన్నది చూడకుండా కార్పొరేషన్ నుండి డబ్బులు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు మీరు వారి వద్ద వసూలు చేసే రోడ్డు కటింగ్ ఛార్జెస్ డబుల్ చేయవచ్చు. ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా ఎవరైనా రోడ్డు కట్ చేస్తే వారిపై క్రిమినల్ కేసు కూడా పెట్టవచ్చు. ఎక్స్‌ట్రా పెనాల్టీ కూడా వేయవచ్చు. కనుక ఈ విషయంలో టాటావారినుండి తగిన ఛార్జెస్ వసూలుచేస్తారా?

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: గౌరవసభ్యులు శివరామ్‌గారు, వివేకానందరెడ్డిగారు, దివాకరరెడ్డిగారు, జనార్ధన్‌గారు, బుచ్చయ్య చౌదరిగారు, నాగేందర్‌గార్లు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు రోడ్డు కటింగ్ చేస్తున్న మాట నిజం. దీనిపై ప్రభుత్వపరంగా ఈ మధ్య కాలంలో కొన్ని నిర్దిష్టమైన కార్యక్రమాలు చేపట్టాము. సాధారణ రోడ్డుకు మీటర్‌కు రూ.200, కంకర రోడ్డుకు మీటర్‌కు రూ.300, బి.టి. రోడ్డుకు మీటర్‌కు రూ.400, సిమెంట్ రోడ్డుకు మీటర్‌కు రూ.600 చొప్పున వసూలుచేయటం జరుగుతోంది.

శ్రీ డి. నాగేందర్: సిమెంట్ బ్యాగ్ రూ.90 గతంలో ఉండేది. అది ఇప్పుడు రూ.165కు పెరిగింది. అటువంటప్పుడు మీరు కూడా రేట్లు పెంచాలి కదా?

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: ప్రస్తుతం రన్నింగ్ మీటర్‌ను రూ.600కు పెంచటం జరిగింది. అది కూడా హాఫ్ మీటర్‌కంటే ఎక్కువ వెడల్పు గుంత త్రవ్వకూడదు. ఎక్కడైనా ఇన్ఫర్మేషన్ ఉంటే కూడా తీసుకుని చేస్తున్నాము. నాగేందర్‌గారు చెప్పినట్లు పెనాల్టీ కూడా వేస్తాము. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీల్లో ఈ కార్యక్రమానికి రూపకల్పన జరుగుతోంది.

## విజయనగరం జిల్లా రామలింగాపురం పి.సి.ఎస్.లో నిధుల దుర్వినియోగం

ప్రశ్న నెం.164(931)

శ్రీ గద్దె బాబూరావు, (చీపురుపల్లి): గౌరవనీయులైన సహకారశాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) విజయనగరం జిల్లా, చీపురుపల్లి మండలం, రామలింగాపురం పి.ఎ.సి.లో రూ.10 లక్షల మేర దుర్వినియోగమయిన మాట వాస్తవమేనా?
(బి) పంట ఋణాల కోసం మండల రెవెన్యూ అధికారి ధ్రువపత్రాలను ఫోర్జరీ చేసిన మాట కూడా వాస్తవమేనా?
(సి) అయితే, దానిపై తీసుకున్న చర్యలేమిటి?

**శ్రీ చిక్కాల రామచంద్రరావు:**

(ఎ) సంఘం కార్యదర్శి అధిక జీతం డ్రాచేయడం, ప్రెసిడెంటు అధిక గౌరవవేతనం డ్రాచేయడం, ఫర్నిచర్ అడ్వాన్స్‌గా రూ.10,000లు డ్రాచేయడం మినహా, 1996-97 నుండి 1998-99 వరకుగల గత మూడు సంవత్సరాల ఆడిట్ నివేదికలు ఎటువంటి నిధుల దుర్వినియోగాన్ని వెల్లడిచేయడంలేదు.
(బి) జిల్లా సహకార కేంద్ర బ్యాంకు బ్రాంచి మేనేజరు నివేదిక ప్రకారం, మండల రెవెన్యూ అధికారి జారీచేసిన పట్టాదారు పాసుపుస్తకాల ఆధారంగా ఋణగ్రహీత సభ్యులకు కిసాన్ క్రెడిట్ కార్డులను జారీచేయడం

జరిగింది. పట్టాదారు పాసుపుస్తకాలు లభ్యంకాని చోట్ల గ్రామ పరిపాలనాధికారి పంపిన భూకమతాల వివరాల ఆధారంగా అడ్వాన్సులు ఇవ్వడమయింది.

(సి) జిల్లా సహకార అధికారి ఈ విషయంలో విచారణ ప్రారంభించారు. విచారణలో ఏవైనా అవకతవకలు వెల్లడైతే తగిన చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, చీపురుపల్లి మండలం, రామలింగాపల్లి సొసైటీలో నిధుల దుర్వినియోగం అయినవి. 1996-97 నుండి 1998-99 వరకు వరుసగా మూడు సంవత్సరాలు ఆడిట్ చాలా సక్రమంగా జరిగిందని సమాధానంలో ఉంది. అయితే కార్యదర్శి అధిక జీతం డ్రాచేయడం, ప్రెసిడెంటు అధిక గౌరవవేతనం డ్రాచేయడం, ఫర్నిచర్ అడ్వాన్స్‌గా రూ.10,000 డ్రాచేయడం జరిగిందని ఒప్పుకున్నారు. దీనిపై తీసుకున్న చర్యలేమిటి? మూడు తప్పులు జరిగాయని ఒప్పుకున్నారు. గౌరవసభ్యులందరూ ఆడిట్ అధికారికి డబ్బులు ఇచ్చిన మాట వాస్తవమేనా? ఎందుకు ఆయనపై చర్య తీసుకోలేదు? ఎల్.టి. లోన్స్ విషయంలో ఎమ్.ఆర్.ఓ. సంతకం మరియు ముద్ర , వి.ఇ.ఓ. సంతకం మరియు ముద్ర ఆవిధంగా మొత్తం 52మంది దొంగ సంతకాలు పెట్టి మరియు ముద్రలు కూడా వేసిన మాట వాస్తవమేనా? సహకార అధికారిచే విచారణ జరిపిస్తున్నామని లాస్ట్‌లో చెప్పారు. ఏ విషయంలో విచారణ ప్రారంభించారు? విచారణ ప్రారంభించి ఎన్ని రోజులైనది? ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? నేను ప్రశ్న వేసిన తరువాతనే విచారణ మొదలుపెట్టారా లేక అంతకుముందే విచారణ మొదలుపెట్టారా? విచారణ పూర్తిచేసి ఎప్పటిలోపల రికార్డ్స్ అన్నీ అందచేస్తారని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు బాబూరావుగారు చెప్పినట్లుగా అధిక జీతం డ్రాచేయటం, ఫర్నీచర్ అడ్వాన్స్ డ్రాచేయటం జరిగాయి. ఇందులో తేడా లేదు. సంఘం ప్రెసిడెంట్‌గారు అధికంగా డ్రాచేసిన గౌరవవేతనాన్ని మరియు ఫర్నిచర్ అడ్వాన్స్ క్రింద డ్రాచేసిన రూ.10,000 తిరిగి చెల్లించటం జరిగింది. ఎల్.టి. లోన్స్ విషయంగురించి గౌరవభ్యులు చెప్పారు. అక్కడ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, ఇద్దరు డైరెక్టర్స్ ఉన్నారు. స్పెషల్ ఆఫీసర్‌ను అఫిషియల్ ఛైర్మన్‌గా ఒక కమిటి వేయటం జరిగింది. ఫోర్జరీగురించి అడిగారు. జనరల్‌గా ఎల్.టి. లోన్స్ ఇచ్చేప్పుడు బ్యాంక్ స్పెషల్ ఆఫీసర్, శాఖల స్పెషల్ ఆఫీసర్స్ మీటింగ్‌పెట్టి భూములు ఎక్కడ ఉన్నాయో, లేదో చూసుకుని ఆ తరువాత లోన్స్ ఇస్తారు. ఆ రకంగా చేయటం జరిగింది. బాబూరావుగారు ఇచ్చిన క్వశ్చన్ తప్ప వేరే పిటిషన్లు ఏవీ పబ్లిక్‌నుండి రాలేదు. బాబూరావుగారు ఇచ్చిన క్వశ్చన్ నాకు రాగానే ఎంక్వయిరీకి ఆదేశించాను. ఇందులో ఏవైనా తప్పులు జరిగితే, నిధుల దుర్వినియోగం జరిగితే తప్పకుండా దానిపై చర్య తీసుకుంటాము. ఎం.ఆర్.ఓ., వి.ఇ.ఓ.ల సంతకాలు ఫోర్జరీ చేసినట్లు చెప్పారు. ఇది తేలితే సంబంధిత శాఖాపరమైన అధికారులపై చర్య తీసుకుంటాము. రెవెన్యూ అధికారులు ఎవరైనా దీనికి పాల్పడితే వారిపై శాఖాపరమైన చర్య తీసుకోమని రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు స్పష్టంగా తెలియపరుస్తాము.

ఉ. 9.10

శ్రీ పి. జగన్‌మోహన రావు(బొబ్బిలి): అధ్యక్షా, ఇదొకటే కాదు. ఈ విధంగా అనేకమయినవి ఉన్నాయి. ఈ సూపర్‌వైజర్స్ లేదా కోఆపరేటివ్ సొసైటీలకు సంబంధించిన పెయిడ్ సెక్రెటరీలు అనేక అక్రమాలకు బాధ్యులు అవుతున్నారు. ఒక ఎంక్వయిరీ జరగాలంటే ఎన్ని రోజులలో జరపాలని నిర్దిష్టంగా కాలపరిమితి లేదు. ఏదయినా ఒక కంప్లయింట్ వస్తుంది – ముఖ్యంగా లోన్స్ తీసుకున్న వారి నుండి కలెక్ట్ చేస్తారు కానీ రిసీట్స్ ఇవ్వడం లేదు. సంఘాధ్యక్షు లు దీని మీద ఎంక్వయిరీ చేస్తామని సంవత్సరాల తరబడి సమయం తీసుకుంటున్నారు. లోన్ కట్టినా రిసీట్ ఇవ్వలేదని ఒక రైతు కంప్లయింట్ చేస్తే, ఎన్ని రోజులలో చర్య తీసుకుంటారు?

శ్రీ గద్దె బాబూరావు: ఈ  పి.సి.ఎ.ఎస్.లలో ఉపాధ్యక్షులను, అధ్యక్షులను సస్పెండ్ చేసిన మాట వాస్తవమా? ప్రస్తుతం అది ఏ దశలో ఉంది?

శ్రీ ఎస్. విజయరామరాజు: ఇప్పుడు బాబూరావుగారు ప్రధాన ప్రశ్న వేశారు. ఆ రకంగా ఒక్క సొసైటీనే కాదు.చాలా చోట్ల ఉంది. విజయనగరం జిల్లాలో సహకార అధికారి అమాయకత్వం వల్లనో, చేతకానితనం వల్లనో, అవినీతి ఊబిలో ఉన్నాడు. 75 శాతం అవినీతి ఉంది. బరుగుపల్లి మండలం, సంతోషపురం సొసైటీలో అంబటి తవిటినాయుడు రు. 5 లక్షలు దుర్వినియోగం చేసినట్లుగా వ్రాతపూర్వకంగా ఇచ్చారు.

మేడమ్ స్పీకర్: అమాయకత్వం అంటున్నారు, అవినీతిపరుడు అంటున్నారు. అమాయకుడు అవినీతి ఎట్లా చేస్తాడు?

శ్రీ ఎస్. విజయరామరాజు: అమాయకత్వం ముసుగులో అవినీతి చేస్తున్నారు.

మేడమ్ స్పీకర్: అట్లా చెప్పండి.

శ్రీ ఎస్. విజయరామరాజు: ఆ సహకార అధికారి మీద చర్య తీసుకుంటారా, లేదా? చెప్పండి.

శ్రీ చిక్కాల రామచంద్రరావు : జగన్మోహన రావుగారు మాట్లాడుతూ సూపర్‌వైజర్స్, పెయిడ్ సెక్రెటరీలు సరిగ్గా పని చెయ్యడం లేదని అన్నారు. స్పెసిఫిక్ కేసు ఉంటే చెప్పమనండి, చర్య తీసుకుంటాను.

శ్రీ ఎస్. విజయరామరాజు: చెప్పాను సంతోషపురం .

శ్రీ చిక్కాల రామచంద్రరావు : ఎంక్వయిరీ చేసి తప్పకుండా చర్య తీసుకుంటాను.

మేడమ్ స్పీకర్: సమాచారం వారికి పంపండి.

శ్రీ చిక్కాల రామచంద్రరావు :  వారు వ్రాసి ఇస్తే, తప్పకుండా చర్య తీసుకుంటాను. అందులో తేడా లేదు. జనరల్‌గా కాకుండా స్పెసిఫిక్‌గా ఇవ్వమనండి. అట్లాగే బాబూరావుగారు అన్నారు. ప్రెసిడెంట్స్, వైస్ ప్రెసిడెంట్స్ , డైరెక్టర్స్‌ను క్రొత్తగా వచ్చిన చట్టప్రకారం పి.ఎ.సిలలో తిరిగి వారిని వెయ్యలేదు. లోన్స్ రికవరీ విషయంలో బాకీ ఉన్న వారిని తిరిగి వెయ్యలేదు.

## తాండూరుకు బైపాస్ రోడ్డును వేయుట

ప్రశ్న నెం 165(1432)

శ్రీ పి. మహేందర్ రెడ్డి(తాండూరు): గౌరవనీయులైన రోడ్లు,భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారా?

(ఎ) తాండూరు నియోజక వర్గం మీదుగా మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలకు, కర్నాటక రాష్ట్రానికి భారీ వాహనాలు అధిక సంఖ్యలో వెడుతున్నందున, సదరు నియోజక వర్గంలో బైపాస్ రోడ్డును వేయడానికి సంబంధించిన ప్రతిపాదనలు ఏవయినా ప్రభుత్వానికి అందాయా?

(బి) అయితే ఆ ప్రతిపాదనలు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి?

(సి) ఎప్పటిలోగా ఆ పనులను ప్రారంభించి, పూర్తి చేస్తారు?

**రోడ్లు,భవనాల శాఖ మంత్రి ( శ్రీ కె. విజయరామారావు)**

(ఎ) అవునండీ.
(బి) ఈ విషయాన్ని పరిశీలించడం జరుగుతున్నది.
(సి) ఈ దశలో ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ పి. మహేందర్ రెడ్డి: తాండూరు నియోజక వర్గం నుండి మెదక్, కర్నాటక ప్రాంతానికి వందల, వేల లారీలు పోతాయి. మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలకు కూడా పోతాయి. అక్కడ అధికంగా స్టోన్ పాలిష్ మెషిన్స్ ఉన్నాయి. సిమెంట్ ఫ్యాక్టరీలు ఎక్కువగా ఉన్నాయి. చాలా ఇబ్బందిగా ఉంది. దీనికి పనులు చేపడితే బాగుంటుంది. ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీ కె. విజయరామారావు: గౌరవ సభ్యులు చెప్పారు. రద్దీ ఉన్న మాట వాస్తవమే. తాండూర్ టౌన్ ఉంది. మహబూబ్‌నగర్ నుంచి చించోలి రోడ్డు మెయిన్ రోడ్డు. దాంతో పాటు కోటపల్లికి ఒక రోడ్డు ఉంది. తాండూరు-వికారాబాదు రోడ్డు ఉంది. తాండూరు నుంచి ఒక రోడ్డు, మధ్యలో రైల్వే లైన్ ఉంది. గౌరవ సభ్యులు రిప్రజెంట్ చేశారు. చెయ్యగానే మొత్తం సర్వే చేయించాము. అక్కడ బైపాస్ రోడ్డు అవసరం అనేది వాస్తవం . దానికి ఎస్టిమేషన్ వేస్తే సుమారు రు. 14 కోట్లు ఖర్చయ్యే పరిస్థితి ఉంది. రు. 5 కోట్లతో రోడ్డు ఓవర్ బ్రిడ్జికి ఎస్టిమేషన్ అయింది. వయబిలిటీ విషయంలో కొంత ఇబ్బంది ఉంది. దీనిని బి.వొ.టి క్రింద చేపట్టి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాము. ఖర్చు తగ్గించడానికి లేదా ఈ సంవత్సరం ప్లాన్‌లో పెట్టడానికి అవకాశం లేదు. కానీ వచ్చే సంవత్సరం ఇది అత్యవసరం కనుక బి.వొ.టి బ్రిడ్జి క్రింద తప్పకుండా తీసుకునే ప్రయత్నం చేస్తాము.

శ్రీ డి. ప్రసాద రావు(నర్సన్నపేట): ఇది చాలా ముఖ్యమైనది. బైపాస్ రోడ్డుకి సంబంధించి పెద్ద గందరగోళం నడుస్తోంది. నాలుగు మెట్రోపాలిటన్ సిటీస్‌ను కలిపి ఫోర్ లైన్ తీసుకోవాలని ఒక డెసిషన్ కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. ఎన్.హెచ్.5లో దీని వల్ల చాలా గ్రామాలు స్మశానాలుగా మారే స్థితి ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కేవలం టెక్నికల్ పీపుల్ ఇచ్చిన సలహా మేరకు బైపాస్ రోడ్స్ వేస్తారా? రిప్రజంటేటివ్స్‌ను పిలిచి, ఇతర పరిస్థితులను కూడా స్టడీ చేసి ఒక అభిప్రాయానికి వస్తారా? ఒక అభిప్రాయానికి వచ్చే ముందు జిల్లాలో స్థానికంగా ఉండే ఎం .పిలను, ఎం ఎల్ ఎలను అందరినీ పిలిచి అవసరాలను అంచనా వేసి చేసినట్లయితే బాగుంటుందనే మాటతో మంత్రిగారు అంగీకరిస్తారా? శ్రీకాకుళం తీసుకుంటే నర్సన్న పేట, టెక్కలి, పలాసా, ఇచ్ఛాపురం స్మశానాలుగా మారే పరిస్థితి ఉంది. బైపాస్ రోడ్డు కావాలని నేను కోరడం లేదు. ఏదయినా దీని విషయంలో నిర్ణయం తీసుకునే ముందు జిల్లా ప్రతినిధులతో మాట్లాడి తీసుకోవాలి. ప్రజలలో ఆందోళన కలుగుతోంది. కనుక ప్రతినిధులతో మాట్లాడి,

సాధ్యాసాధ్యాలను తెలుసుకుని చేస్తే వారికి ఉపశమనం కలుగుతుంది. వాస్తవాలు తెలిసే అవకాశం ఉంటుంది. మంత్రిగారు ఇటువంటి ప్రయత్నానికి శ్రీకారం చుడతారా?

శ్రీ కె. విజయరామారావుః బైపాస్ రోడ్ల విషయంలో స్థానిక శాసన సభ్యులు కోరిక మేరకే సర్వే చేశాము. మిగతాని కూడా వారి సలహాలు, టెక్నికల్ ఒపీనియన్ తీసుకునే, అవసరాన్ని బట్టి, వయబిలిటీని బట్టి టేకప్ చేస్తాము. తప్పకుండా లోకల్ రిప్రజంటేటివ్స్‌ను, శాసన సభ్యులను కూడా పిలిచి, వారి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుంటాము.

## రాష్ట్రంలోని రోడ్లను జాతీయ రహదారులుగా ప్రకటించుట

ప్రశ్న నెం .166(347)

సర్వశ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి, పి. జగన్మోహన రావు, కె.ఆర్. సురేష్ రెడ్డి(బాలకొండ), కె. లక్ష్మినారాయణ(పెదకూరపాడు), టి. జీవన్ రెడ్డి(జగిత్యాల), డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్), కె.పి. కొండారెడ్డి(మార్కాపురం), బి. సారయ్య(వరంగల్):

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ) రాష్ట్రంలోని అనేక రోడ్లను జాతీయ రహదారులుగా ప్రకటించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం విన్నవించిందా?

బి) అయితే, అట్టి ప్రకటన కోసం ప్రతిపాదించిన రోడ్ల పేర్లు ఏమిటి? అందుకోసం కేంద్ర ప్రభుత్వ ప్రతిక్రియ ఏమిటి?

**శ్రీ కె. విజయరామారావు**

ఎ) అవునండీ.

బి) కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలను జాతీయ రహదారులుగా ప్రకటించిన రోడ్లను తెలిపే వివరాలను పరిశీలన కోసం సభా సమక్షంలో ఉంచడమయినది. (అనుబంధము – 1)

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డిః మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో 6101 కి.మి. లకు ప్రతిపాదనలు పంపితే, 1380కి.మి. చేశామన్నారు. బ్యాలెన్స్ రోడ్లను తిరిగి ఎన్.హెచ్. లో కన్వర్ట్ చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో పర్స్యూ చేస్తున్నామన్నారు. అది ఏ స్థాయిలో ఉంది? ఎప్పటిలోగా బ్యాలెన్స్ రోడ్లను టేకప్ చేస్తారు? 1380 కి. మి లకు టేకప్ చేసింది ఎన్.హెచ్‌లో టేకోవర్ చేశారు కనుక దానిని ఆ స్టాండర్డ్‌కు తీసుకురావడానికి ఎంత డబ్బు కేటాయించారు? ఎంత ఖర్చు చెయ్యబోతున్నారు? జాతీయ రహదారులకు, రాష్ట్ర రహదారులకు మధ్యన గల వ్యత్యా సమేమిటి? నేషనల్ హైవేస్, స్టేట్ హైవేస్ స్పెసిఫికేషన్ ఏమిటి? వివరాలు ఇవ్వాలి. వారు ఇచ్చిన సమాచారంలో కొన్ని టేకోవర్ అయినట్లు చెప్పారు. అవి కూడా పూర్తి షేప్‌కు రాలేదు. ఉదాహరణకు ప్రపోజల్ నెం .9 చూస్తే, తమిళనాడులో రెడ్‌హిల్స్ నుంచి బళ్లారి వరకూ శాంక్షన్ అయింది కానీ పూర్తి షేప్‌లో రాలేదు. అనంతపురం నుంచి బళ్లారి వరకూ లింక్ రోడ్డు 60 కి. మి. దానిని టేకోవర్ చేస్తారా, లేక ఎన్.హెచ్ స్టాండర్డ్‌కు తెస్తారా? నిజామాబాదు నుంచి ఎన్.హెచ్. 16 ప్రారంభమవుతుంది. దానిని బోధన్ వరకూ ఎక్స్‌టెండ్ చేసే ప్రపోజల్ ఏమయినా ఉందా?

చేశారు. అక్కడ గల బ్రిడ్జి దాచేపల్లి మండలం వద్ద సరైన వెంట్స్ లేక, చుట్టుప్రక్కల ముంపుకు గురి అయిన పరిస్థితి ఉంది.. అటువంటి బ్రిడ్జి మరమ్మత్తుకు ప్రతిపాదనలు ఉన్నాయా?

ఉ. 9.20

శ్రీ కె. విజయరామారావు: గౌరవ సభ్యులు సురేష్ రెడ్డిగారు అడిగారు. అన్నిటికీ సమాధానాలు చెప్పేందుకు గట్టిగా ప్రయత్నిస్తాను. ఎన్.హెచ్ స్పెసిఫికేషన్‌కూ, స్టేట్ హైవేస్ స్పెసిఫికేషన్‌కు తేడా ఉందా అన్నారు. నేషనల్ హైవేస్‌కు సంబంధించి చాలా క్లియర్‌గా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాలసీలో ఉంది. Roads which run through the length and breadth of the country; roads connecting adjacent countries ; roads connecting the National capital with the State Capitals; roads connecting the mutual State Capitals; roads connecting the major ports, large industrial centres, tourist centres and roads meeting every important strategic requirement. Arterial roads are mainly formed on this basis and this enables sizable reduction in travel distance and achieve substantial economies thereby . దీని మీద ఎన్.హెచ్. హైవేస్ ఉంటాయి. ఇది కాక వెడల్పు గురించి అంటే స్టేటస్ ఆఫ్ రోడ్స్ ఏ స్టాండర్డ్‌లో ఉంటుందనేది వారి మనసులో భావన కావచ్చు, స్టేట్‌లో ఏ పరిస్థితిలో ఉంటే ఆ పరిస్థితిలోనే తీసుకుంటారు. తరువాత ట్రాఫిక్ డెన్సిటీని బట్టి, టూ లైన్ లేదా ఫోర్ లైన్ అనో చేస్తారు. ఆ స్టేటస్‌కు తీసుకురావడానికి ప్లాన్‌లో లేదా నాన్‌ప్లాన్‌లో మెయిన్‌టెనెన్స్ ఉంటుంది. అట్లాగే స్టేట్ హైవేస్ మనకు కొన్ని జిల్లాలను కనెక్ట్ చేయడం కానీ లేదా ఇంపార్టెంట్ ఏరియాస్ ఫ్రం పార్ట్ ఆఫ్ ది స్టేట్ రన్నింగ్ఎక్రాసే సెవరల్ డిస్ట్రిక్ట్స్ – దీని విషయంలో ప్రతిపాదనకు సంబంధించి స్టేట్ హైవేస్ విషయంలో కూడా ట్రాఫిక్ డెన్సిటీని బట్టి ఇంటర్మీడియెట్ లైన్‌గానో లేదా డబుల్ లైన్‌గానో, ఒక్కొక్క చోట ఫోర్ లైన్‌గానో కూడా చేస్తున్నాము. స్టేట్ హైవేస్‌లో, రాష్ట్రంలో ఉండే హైవేస్ కనుక కొన్ని లింక్స్ గురించి అడిగారు. అనంతపూర్ జిల్లాలో నిజామాబాదు నుండి బోధన్‌లో కానీ డిక్లేర్ చేసిన వాటి విషయంలో తప్పకుండా ప్రయత్నం చేస్తాము. మనం ప్రపోజల్స్ కూడా కరెక్ట్‌గా పంపుతున్నాము. కొంత పోర్షన్‌కు కలుపుతున్నారు. ఒక ఎన్.హెచ్‌కి, మరొక దానికి లింక్ చేసి, మిగతా పోర్షన్ వదిలేస్తున్నారు. ఎన్. హెచ్. 5లో కానీ ఎన్. హెచ్. 9లో కానీ ఆ రకమైనవి లింక్ రోడ్స్‌ను ఎన్.హెచ్.5 కు లేదా ఎన్.హెచ్. 9కు కలుపుతాము. బోధన్, తాడిపత్రి గురించి అడిగారు. వాటి గురించి కూడా ప్రయత్నం చేస్తున్నాము. కరస్పాండెన్స్ కంటిన్యూ చేస్తాము. అద్దంకి–నార్కెపల్లి స్టేట్ హైవే కనుక దాని గురించి వేరే ప్రశ్న వేస్తే సమాధానం ఇస్తాను. తీసుకున్న ఎన్.హెచ్ రోడ్స్ మీద ఇంప్రూవ్ చెయ్యడానికి ఎంత డబ్బు పెడుతున్నారని అడిగారు. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాలసీ కనుక ఆ ప్రకారం సర్వీస్ ఇంప్రూవ్‌మెంట్‌కు అవసరమైన డబ్బు స్టేట్ గవర్నమెంట్‌కు వారు ఇస్తున్నారు. వైడెనింగ్ చెయ్యడానికి, స్ట్రెంగ్తెనింగ్ చెయ్యడానికి లేదా ఫోర్ లైన్ చెయ్యడానికి వారి ప్లాన్ ప్రకారం పెడతారు. ఎంత అవసరమయినా కూడా సర్వీస్ ఇంప్రూవ్‌మెంట్‌కు ఇచ్చే దానికి సిద్ధంగా ఉన్నారు. వైడెనింగ్, స్ట్రెంగ్తెనింగ్ వారే చేస్తారు.

డా. ఆర్. రవీంద్రనాథ రెడ్డి(అలంపూర్): రోడ్స్ రిఫ్లెక్ట్స్ సివిలైజేషన్ అనే బోర్డులు ప్రతి రోడ్డు మీదా కనిపిస్తూ ఉంటాయి . మా నియోజక వర్గంలో రాయచూరు రోడ్డు మీద అటువంటి బోర్డులు చాలా ఉన్నాయి. కానీ ఆ బోర్డులే వాస్తవమయితే, మేము సివిలైజేషన్‌కు నోచుకోలేదు. కనెక్టెడ్ రోడ్డు – అలంపూర్ నుంచి రాయచూర్ – ఎర్రగిర రోడ్డు ఉంది. జిల్లాలోనే అది హెవీ ట్రాఫిక్ గల రోడ్డు. వారు చెప్పిన పేరా మీటర్స్ అన్నీ దానికి ఎట్రాక్ట్ అవుతాయి. ఇది బ్యాక్‌వర్డ్ జిల్లా. ముఖ్యమంత్రిగారు బ్యాక్‌వర్డ్ ఏరియాల మీద ప్రకటన చేశారు. కమ్యూనికేషన్స్, ట్రాన్స్‌పోర్ట్ చాలా బాగా డెవలప్ చేస్తామన్నారు. మా ఏరియా దాని క్రింద కనిపించలేదా? శాంతినగర్ ఏరియాలో రోడ్డు మీద ట్రక్స్ ఆగిపోతున్నాయి. సైడ్ లైన్ వెయ్యాలి. రోడ్డు లిఫ్ట్ చెయ్యాలి. దీని కోసం రు. 20 లక్షలతో ప్రపోజల్ పంపితే డబ్బు లేదని తిరిగి వచ్చింది. రోడ్డు మీద ట్రాఫిక్ జామ్ అవుతూ ఉంటుంది. వెంటనే దానిని కంప్లీట్ చేస్తారా? ఈ రాయచూర్–ఎర్రగిరి రోడ్డు వద్ద ఎన్.హెచ్ 7ని కనెక్ట్ చేస్తూ ఇంటర్ స్టేట్ రోడ్డు క్రింద ప్రతిపాదన కేంద్రానికి పంపడానికి వెంటనే చర్య తీసుకుంటారా?

డా. జి. కుతూహలమ్మ(వేపంజేరి): అధ్యక్షా, ఈ జాతీయ రహదారుల గురించి మంత్రిగారు స్టేట్‌మెంట్‌లో మా చిత్తూరుకి నెల్లూరుకు గల లింక్ రోడ్స్ నాలుగు శాంక్షన్ అయినాయి. ధన్యవాదాలు. ఇది ఎన్.హెచ్‌కు సంబంధించిన ప్రశ్న కాదు కానీ లింక్ రోడ్స్‌కు చెందినది. స్టేట్ హైవేస్ క్రింద వస్తుంది. ఇంటర్ స్టేట్ –ఆంధ్రా, తమిళనాడు ఇంటర్ స్టేట్ రోడ్డు వస్తుంది. చిత్తూరు నుంచి చెన్నయ్‌కి మధ్యలో నీవా నది ఉంది. దీని మీద బ్రిడ్జి వేసి పొన్నయ్ అంటే తమిళనాడుకి రోడ్డును ఎక్స్‌టెండ్ చెయ్యాలి. సుమారు 60 కి. మి ఉంటుంది. చాలా సంవత్సరాలుగా అడుగుతున్నాము. మూడు నియోజక వర్గాలు – చిత్తూరు,వెపంజెరి, పొన్న య్ తమిళనాడులో ఉన్న దానికి కలుస్తుంది. అంటే రెండు నియోజక వర్గాలు, రెండు రాష్ట్రాలకు గల లింక్ రోడ్డు. దీనిని తప్పకుండా చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ కె. విశ్వనాథం(టంగుటూరు): పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు, గుండుగొలను, కొవ్వూరు రోడ్డు స్టేట్ హైవేని ఎన్.హెచ్.5లో చేర్చే అవకాశం ఉందా? ఆ ప్రపోజల్ గురించి చెప్పాలి.

శ్రీ కె. విజయరామారావు: రాయచూరు రోడ్డు ప్రస్తుతం నేషనల్ హైవే కాదు. అయినా తప్పకుండా దాని ఇంపార్టెన్స్‌ను బట్టి పరిశీలిస్తాము. రవీంద్రనాధ్‌రెడ్డిగారు చెప్పారు. అవసరమైన నిధులు ఇచ్చి, ఇంప్రూవ్ చేసే ప్రయత్నం చేస్తాము. ప్రపోజల్‌లో ఉంది. ఈ స్టేట్‌మెంట్‌లో ఒంగోలు నుండి రాయచూరు వయా పొదిలి, బేస్తవారిపేట, రాచెర్ల, గిద్దలూరు, నంద్యాల, కర్నూలు, అలంపురం, ఉప్పల్,ఉర్గర, రాయచూర్ – 340 కిలో మీటర్లు ప్రపోజల్‌లో ఉంది.
ఉ.9.30

ఏదైతే ప్రపోజల్ స్టేట్‌మెంట్‌లో ఇచ్చామో వీటిని తప్పకుండా పర్స్యూ చేయడం జరుగుతుంది అని చెప్పి రవీంద్రనాధ్ రెడ్డి గారికి మనవి చేస్తున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:– అది కాదు మేడమ్ ......

మేడమ్ స్పీకర్:– హౌ ఇటీజ్ పాజిబుల్? 9.30 గంటలు అయింది. అందరికీ అవకాశం ఇవ్వాలి అంటే ఈజ్ ఇట్ పాజిబుల్?

శ్రీ కె. విజయ రామారావు:– ఐ యామ్ ఆన్సరింగ్ టు యువర్ క్వశ్చన్. ఇది నేషనల్ హైవేగా లేదు. ఒంగోలు, రాయచూర్ ప్రపోజల్ అయితే మన గవర్నమెంట్ పంపిస్తున్నారు. దానిని పర్స్యూ చేస్తున్నాము. ఏదైతే ప్రపోజల్ పంపామో వాటిని తప్పకుండా పర్స్యూ చేస్తామని మనవి చేస్తున్నాను. ఈ లోపల దానిని ఇంప్రూవ్ చేయడానికి వుయ్ విల్ ట్రై టు డూ అవర్ బెస్ట్. కుతూహలమ్మ గారు మెన్షన్ చేశారు. ఇంటర్‌స్టేట్ అని. చిత్తూరులో చుట్టుపక్కల చాలా రాష్ట్రాలు ఉన్నాయి. ప్రతి ఊరికీ పక్కనే ఇంకో రాష్ట్రం ఉంటుంది. ఇప్పటికే నేషనల్ హైవేస్ ముఖ్యంగా దూరంగా పోయే నేషనల్ హైవేస్ మనం చాలా డిక్లేర్ చేయడం జరిగింది. ఇది ఇంటర్‌స్టేట్ హైవేగా ఇంప్రూవ్ చేయడానికి ఇంకా ప్రయత్నం చేస్తున్నాము. చిత్తూరు, పొన్నయ్, వేపంజేరి అవి కూడా.

డా. జి. కుతూహలమ్మ:– బ్రిడ్జి కావాలని అడిగాము. చాలా ఇంపార్టెంట్.

శ్రీ కె. విజయరామారావు:– ఓ. కె. అమ్మా. విశ్వనాథ్ గారు కొవ్వూరు గురించి అడిగారు. I want to remind him that Kovuru was part of the old NH-5. తరువాత ఆ గోదావరి మీద బ్రిడ్జి కట్టడం అంటే ఇబ్బంది అనే అభిప్రాయంతో

రావులపాలెం దగ్గర సిద్ధాంతం దగ్గర రెండు బ్రిడ్జిలు కట్టాము. ఇప్పుడు నేషనల్ హైవే ఎలైన్‌మెంట్ జరిగింది. కొవ్వూరు మీద కూడా ఇది నేషనల్ హైవేకి దగ్గరగా ఉంటుంది. గోదావరి బ్రిడ్జి పైన వేరే ఇంకో బ్రిడ్జి కట్టాలనే ప్రతిపాదన **we are awaiting the decision of the National Highway Authority.**

MADAM SPEAKER: Now onwards single supplementaries.

## సహకార సంఘాలలో బోగస్ సభ్యత్వాలు

క్వ నెం. 167 (733 – ఇ)

సర్వశ్రీ బి. సత్యానందరావు(కొత్తపేట), టి. త్రిమూర్తులు(రామచంద్రాపురం), శీతంశెట్టి వెంకటేశ్వర రావు(ఎల్లవరం):గౌరవనీయులైన సహకార శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) సహకార సంఘాలలో బోగస్ సభ్యత్వాలు ఉన్న విషయం నిజమేనా?
(బి) అయితే వాటిని తొలగించాలనే ప్రతి పాదన ఏదైనా ఉందా?

### శ్రీ చిక్కాల రామచంద్రరావు

(ఎ), (బి) సహకార సంఘాలలో బోగస్ సభ్యత్వాలు ఉన్నాయనే విషయం పూర్తిగా నిజం కాదు. సహకార సంఘాల కార్యకలాపాలలో సభ్యులు పాల్గొనలేక పోవడమనేది మిక్కిలి ముఖ్యమైన సమస్య. మితవ్యయం. ఇతర విధానాల ద్వారా సభ్యుడు, తమ సహకార సంఘాల కార్యకలాపాలలో ఏ విధంగా తప్పనిసరిగా పాల్గొనేట్లు చేయాలనే విషయాన్ని సహకార చట్టంలో తీసుకు రావలసిన సంస్కరణలపై ఏర్పాటైన మంత్రి మండలి సంఘం పరిశీలిస్తున్నది. ఈ విషయంలో 1904, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టానికి, నియమావళికి సవరణను తీసుకు వచ్చేందుకు త్వరలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సభ్యులందరికి గుర్తింపు కార్డులను తప్పనిసరి చేయడం, మిత వ్యయాన్ని పొదుపును తప్పనిసరి చేయడం, సభ్యత్వ రుసుము పెంచడం, నియతి కాలికంగా సభ్యత్వాన్ని సమీకరించడం, నిర్వహణతో ముడిపడిన ప్రయోజనాలను వినియోగించుకునేందుకు సభ్యులు, తమ సహకార సంఘాలకు చెందిన వ్యవహారాలలో పాల్గొనేట్లు చూడడం వంటి కొన్ని చర్యలు పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ బి. సత్యానంద రావు:– మంత్రి గారు తమ సమాధానంలో సహకార సంఘాలలో బోగస్ సభ్యత్వం ఉంది అనే విషయం పూర్తిగా నిజం కాదని చెప్పడం జరిగింది. అయితే కొంతవరకు బోగస్ సభ్యత్వాలు ఉన్నట్లుగా వారు ఒప్పుకున్నారు. మొత్తం ఎ.పి లో కోఆపరేటివ్ సొసైటీలలో ఎంతమంది సభ్యులుగా ఉన్నారు? అందులో ఎంతమంది అప్పులు తీసుకున్నారు? అప్పు తీసుకున్న వారికే సభ్యత్వం ఇవ్వాలి అన్న ప్రతిపాదన మీ దగ్గర ఉన్నదా? సహకార సంఘాల ప్రక్షాళనకు మంత్రి మండలి ఉప సంఘం

వేశాము, తద్వారా కొంత సంస్కరణలు తీసుకువస్తున్నామని చెప్పడం జరిగింది. చాలా సంతోషం. సామాన్య రైతాంగాన్ని కాపాడడానికి, సహకార సంఘాలను రక్షించడానికి మీరు ఈ సంస్కరణలు తీసుకు రావడం చాలా మంచి కార్యక్రమం.ఆ కమిటీ రిపోర్టు ప్రభుత్వానికి అందిందా? లేదా? సంస్కరణలు ఎప్పుడు తీసుకు వస్తారు? దీని మీద ఏదైనా చట్టాన్ని తీసుకు వస్తారా? సభ్యత్వ రుసుము పెంచడం, గుర్తింపు కార్డులను ఇవ్వడం బోగస్ సభ్యత్వం తొలగించడం లాటి చర్యలు పూర్తి చేసిన తరువాతనే ఎన్నికలకు పోతారా? అంతవరకు ఎన్నికలు వాయిదా వేస్తారా? మంత్రి గారు స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్ర రావు:- గౌరవ సభ్యులు చాలా ప్రశ్నలు అడిగారు. ముఖ్యంగా సభ్యుల అర్హత. గతంలో కొన్ని నియమాలు ఉన్నాయి. క్వాలిఫికేషన్. డిస్‌క్వాలిఫికేషన్. బోగస్ సభ్యత్వం అయితే సంఘాలలో ఎక్కడా లేవు. కానీ పత్రికలలో వచ్చిన వార్తల మూలంగా కొంతమంది చెబుతున్న విధానంగా కానీ పది రూపాయలకే సభ్యత్వం ఇచ్చారని అంటే ఎక్కువ మంది బోగస్ సభ్యులు ఉన్నారని చెప్పడం వల్ల ఈ ప్రశ్న ఉత్పన్నం అవుతున్నది అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయినప్పటికీ రాష్ట్రంలో కొంతమంది సభ్యులు ఏ రకంగా ఇన్వాల్వ్ కాకుండా సభ్యులు ఐడిల్‌గా ఉండి పోవడం వల్ల ఏ ఆశయంతో సంఘంలో సభ్యులుగా చేరారో వారు దానిలో పాలు పంచుకోకుండా ఉండడంతో మన గౌరవ ముఖ్యమంత్రి గారు క్యాబినెట్ సబ్ కమిటీ వేశారు. క్యాబినెట్ సబ్ కమిటీ ద్వారా సహకార రంగంలో ఉన్న విధానాన్ని పరిశీలించుకుని, సంస్కరించాలని చెప్పారు. ఆరుగురు మంత్రులతో కూడిన క్యాబినెట్ సబ్ కమిటీ పరిశీలనలో ఉంది. ఇది 8 సార్లు సిటింగ్ కావడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా సెమినార్ కండక్ట్ చేయడం జరిగింది. కొన్ని సూచనలు, సలహాలు వచ్చాయి. ఇది కాకుండా ఆగస్టు 12 న తాలూకా హెడ్ క్వార్టర్సులో , 13 న జిల్లా హెడ్ క్వార్టర్సులో సదస్సులు పెట్టడం జరిగింది. అయితే రాష్ట్రంలో ఉన్నటువంటి మెంబర్సుని చూస్తుంటే, రాష్ట్రంలో ఉన్న సొసైటీలు చూస్తుంటే 4630 సొసైటీలు ఉంటే అందులో 1 కోటి 38 లక్షల మంది సభ్యులు ఉన్నారు. ఇందులో బారోయర్స్‌ని అడిగారు. అప్పు పుచ్చుకున్న వారు 38 లక్షల మంది ఉన్నారని తెలియజేస్తున్నాను. మిగతా కోటి మంది సభ్యులు ఏ రకంగాను పాలు పంచుకోకుండా ఐడిల్‌గా ఉండిపోవడం వల్ల ఈనాడు మనకు ఈ ప్రశ్న ఉత్పన్నం అవుతున్నదని తెలియజేస్తున్నాను. అందుకోసం సభ్యుల సభ్యత్వం కోసం కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయి. సరయిన నిర్ధారణ లేదు కాబట్టి షేర్ క్యాపిటల్ రు.500 లు, రు.1000 లు పెంచారు. పొదుపు ద్వారా సభ్యులను ఇన్వాల్వ్ చేయాలని సంఘం మాది అనే భావన కలుగజేయడానికి సంఘాలలో పొదుపుగ ఎమౌంట్ పే చేయాలని చెప్పాము.

అదే రకంగా సభ్యులు సభ్యత్వం చేసిన వెంటనే కాకుండా ఎన్నికలలో పోటీ చేయడానికి చాలా మంది సభ్యులు చేరుతున్నారు కాబట్టి కనీసం సభ్యులు సంవత్సరం పాటు కనీస సభ్యత్వం కలిగి ఉండాలని సూచనలు, సలహాలు వచ్చాయి. అంతే కాకుండా సహకార సంఘాలలో సభ్యుల ఇన్వాల్వ్‌మెంట్ లేకుంటే ఆ రకంగా సహకార సంఘాలు మావి అన్న భావన, హక్కు ఆ సభ్యులకు కలగడం లేదు.అందుకోసం సభ్యులకు సంఘం మాది అన్న భావన కలుగజేయాలని అంటే తప్పకుండా సభ్యుల ఇన్వాల్వ్‌మెంట్ ఉండాలి. తప్పని సరిగా జనరల్‌బాడీ మీటింగ్‌లో పాల్గొనాలి. ఆ రకంగా జనరల్ బాడీ నిర్ణయం ఉంది. ఆ రకంగా అనేక సంస్కరణలు చేయాలని, సహకార సంఘాలు ప్రక్షాళన చేయాలని పూర్తిగా రైతులకు మేలు చేయాలని వారికి అప్పులు ఇచ్చే విధానంలో తిరిగి ఏ రకంగా చేయాలని ఈ ప్రభుత్వం పరిశీలిస్తున్నది. త్వరలో ఈ కమిటీ ' రిపోర్టు సమర్పిస్తుంది. సమర్పించిన తరువాత క్యాబినెట్ ఆమోదించిన తరువాత చట్టంలో కూడా మార్పులు తీసుకు వస్తామని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలో బాల కార్మికులు

Q.No.168 (1139)

Sarvasri K. Laxman (Musheerabad) and T.Venkata Ramana Reddy(Metpalli): Will the Minister for Labour and Employment be pleased to state:-

a) Whether the Government is aware of the fact that Andhra Pradesh is at top in the matter of Child Labour.

b) If so, the special schemes evolved to decrease the Child Labour in the State;

c) Whether any recommendations made by the Harbans Singh and Gurupada Swamy Committee are being implemented; and

d) If so, the details thereon?

MINISTER FOR LABOUR AND EMP0LOYMENT (SRI C. KRISHNA YADAV):

a) Yes Sir.

b) Government are implementing National Child Labour Rehabilitation Programme (NCLP) and Integrated Girl Child Labour Programme, Special Inspection drives are undertaken to eliminate child labour.

c) Yes Sir, wherever releant.

d) State Level Committee and District Level Advisory Boards were constituted to review and monitor elimination and rehabilitation of Child Labour.

Initiatives were taken to sensitize the concerned through training programmes. Intensive Inspection Drives were conducted to identify Child Labour and Employers wherever found guilty were penalised.

ఉ. 9.40

డా. కె. లక్ష్మణ్:- అధ్యక్షా, మంత్రిగారు మన రాష్ట్రంలోనే బాల కార్మికుల వ్యవస్థ ఎక్కువగా వున్న విషయాన్ని ఒప్పుకున్నందుకు నేను వారిని అభినందిస్తున్నాను. నిర్ణీతమైన రంగాలలో ఈ బాలకార్మికుల వ్యవస్థ కొనసాగుతున్నదో వాటిని ప్రభుత్వం గుర్తించిందా? గుర్తించినట్లయితే వాటి మీద ప్రభుత్వం ఇంతవరకు తీసుకున్న చర్యలు ఏమిటి? మన రాష్ట్రంలో ప్రధానంగా మార్కాపూర్‌లోని పలకల పరిశ్రమలో పెద్ద ఎత్తున ఈ బాల కార్మిక వ్యవస్థ కొనసాగుతున్న విషయం వాస్తవమేనా? వేతనాల చెల్లింపుల చట్టంలో ఏమైనా సవరింపులు తీసుకురావడానికి ప్రభుత్వం యోచన చేస్తున్నదా? ఎందుకంటే బాల కార్మికుల వేతనాలు తక్కువగా వున్నందున యాజమాన్యాలు ఎక్కువగా సంస్థలలో బాల కార్మికులను పనిలో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారి దారిద్రాన్ని, పేదరికాన్ని ఆసరాగా తీసుకొని దానిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు కాబట్టి ఆ వేతనాల చెల్లింపు చట్టంలో ఏదైనా మార్పులు తీసుకువస్తున్నారా? అదే విధంగా ఎకనామిక్ అప్లిఫ్‌మెంట్ కార్యక్రమాల్లో కూడా లేబర్ డిపార్ట్‌మెంట్ వైపు నుంచి ఏదైనా దానికి సంబంధించిన చర్యలు తీసుకుంటున్నారా? అదే గాకుండా బాల కార్మికులుగా గుర్తించిన వారిని ఏ స్వచ్ఛంద సంస్థలకైనా ఈ డిపార్ట్‌మెంట్ ద్వారా అప్పగిస్తున్నారా?

శ్రీ సి కృష్ణయాదవ్:- అధ్యక్షా, శాఖాపరంగా గత మూడు సంవత్సరాల నుంచీ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాము. అయితే గౌరవసభ్యులు మార్కాపూర్‌కు సంబంధించి బాల కార్మికులు ఎక్కువగా పని చేస్తున్నట్లు చెప్పడం జరిగింది. జిల్లాల వారీగా ఇక్కడ

సమాచారం వున్నది. కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలకు సంబంధించిన బాల కార్మికులు , గర్ల్స్ ఛైల్డ్ లేబర్ వున్నట్లుగా ఎక్కువ సమాచారం ప్రభుత్వం దగ్గర వున్నది. అదే విధంగా ఒంగోలు, మార్కాపూర్ ప్రాంతాలలో ఎక్కువగా వున్నట్లు ప్రభుత్వానికి సమాచారం వున్నది. అయితే వీటన్నిటికి కూడా రీహాబిలిటేషన్‌కు సంబంధించినది రాష్ట్రంలో 6.62 లక్షల మంది ఛైల్డ్ లేబర్ వున్నట్లుగా ప్రభుత్వం దగ్గర సమాచారం వున్నది. అయితే ఈ రోజు శాఖాపరంగా, ప్రభుత్వపరంగా 'మా బడి' అనే కార్యక్రమాన్ని , జన్మభూమి కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని ఛైల్డ్ లేబర్‌ను గుర్తించడం , వారిని స్కూలుకు పంపించడం అనేది ప్రధానంగా తీసుకుంటున్నాము. అదే విధంగా ఈ రోజు నేషనల్ ఛైల్డ్ లేబర్ కు స్కూల్స్ కూడా ఏర్పాటు చేశాము. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 92 స్కూళ్లు పని చేస్తున్నాయి. వారిని రీహాబిలిటేట్ చేసి స్కూలుకు పంపించడం, చదువు చెప్పించడం అదే విధంగా వయస్సు దగ్గరకు వస్తున్న సందర్భంలో బ్రిడ్జ్ కోర్సులు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

అదే విధంగా ఈ రోజు అగ్రికల్చర్ సెక్టార్‌లో కూడా ఎక్కువగా ఛైల్డ్ లేబర్‌గా , గర్ల్స్ ఛైల్డ్ లేబర్ వర్కర్స్‌గా వున్నట్లు సమాచారం వున్నది. హోటల్స్ కానీ, క్యాంటిన్స్ కానీ, స్టోన్ బ్రేకింగ్ కానీ , మోటారు రిపేరింగ్ కానీ, ఆటోమొబైల్స్ షాప్స్ వీటన్నిటిలో పని చేస్తున్నట్లుగా సమాచారం వున్నది. వీటన్నిటిని కూడా షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 1988, సెక్షన్ 20 చట్టం ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా ఛైల్డ్ లేబర్ ప్రొహిబిషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ 1986 సెక్షన్ 3 ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మోటారు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యాక్ట్ 1961, సెక్షన్ 21 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యాక్ట్ 1966 సెక్షన్ 24 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. As per Section 67 of Factories Act, 1948, no child who has not completed 14th year shall be allowed to work in any factory అనేది కూడా చట్టంలో ఖచ్చితంగా వున్నది. ఈ రోజు స్వచ్ఛంద సంస్థల వారు కూడా చాలా మంది ముందుకు వస్తున్నారు.ఈరోజు ఛైల్డ్ అండ్ లేబర్ 'క్యాట్ ' ద్వారా 1997-98వ సంవత్సరం రంగారెడ్డి జిల్లాలో 1600 మంది బాల కార్మికులకు రీహాబిలిటేషన్ ఇచ్చి చదువు చెప్పించడం జరుగుతుంది. అదే విధంగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ , హైదరాబాద్ వారు కూడా ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయితే ఈ రోజు ఇంటిగ్రేటెడ్ ఛైల్డ్ లేబర్ స్కీము ఒకటి వున్నది. దాని క్రింద 4,500 మంది గర్ల్స్ ఛైల్డ్ లేబర్‌కు చదువు చెప్పించడం జరుగుతుంది. గౌరవసభ్యులు గురుపాదస్వామి రిపోర్టు అడిగారు. హర్బన్‌సింగ్ రిపోర్టు కూడా అడగడం జరిగింది. 1976వ సంవత్సరంలో ఈ కమిటీ ఫార్మ్ అయింది. వారు స్పెసిఫిక్‌గా శివకాశీలో పని చేసే బాల కార్మికుల గురించి కొన్ని కామెంట్స్ చేశారు, recommending abolition of child labour in the Match industry. వారికి రీహాబిలిటేషన్ ఏ విధంగా చేయాలి? అదే విధంగా గురుపాదస్వామి కమిటీ ఎఫెక్టివ్ ఎడ్యుకేషన్ పాలసీ అని కొన్ని రెకమెండేషన్స్ ఇచ్చింది. ఆ డైరక్షన్‌లో ఈ ప్రభుత్వ వెడుతుంది. ఈ రోజు ఓపన్ కోర్టులు శాఖాపరంగా పెడుతున్నాము. ఛైల్డ్ లేబర్‌ను డిటెక్ట్ చేయడం , మేనేజ్‌మెంట్‌ను బహిరంగంగా పిలిపించి చట్ట పరంగా వారికి మినిమమ్ వేజెస్ ఇచ్చే విధంగా వారిని స్కూలుకు పంపించి సర్టిఫికేట్ తీసుకోవాలని వారికి ఖచ్చితంగా తెలియజేస్తున్నాము. డిటెక్ట్ చేసిన బాల కార్మికులను అరెస్ట్ చేసిన తరువాత మేనేజ్‌మెంట్ వారికి 10 సార్లు పెనాల్టీ వేస్తున్నాము. అదే విధంగా వారిని స్కూలుకు పంపించాలనే విధంగా పెడుతున్నాము. వేజెస్ విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నది. పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## ప్రభుత్వ పాఠశాలలు విద్యుత్ ఛార్జీలను, నీటిఛార్జీలను చెల్లించకుండుట

ప్రశ్న నెం.169 (106 )

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి, శ్రీమతి పి. వరలక్ష్మి (విశాఖపట్నం). శ్రీమతి శోభానాగిరెడ్డి(ఆళ్లగడ్డ), శ్రీ యస్. ఆంజనేయులు(ఎల్లారెడ్డి), శ్రీ పల్లె రఘునాథరెడ్డి(నల్లమడ): గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) బిల్లులు చెల్లించకపోయినందువల్ల, రాష్ట్రమంతటా వందలాది ప్రభుత్వ పాఠశాలలకు నీటి సరఫరాను, విద్యుత్ సరఫరాను నిలిపివేసిన విషయం నిజమేనా?

బి) ఆర్థికశాఖ, పాఠశాల విద్యాశాఖ డైరెక్టరుకు కంటింజెన్సీ గ్రాంట్లను చాలినంతగాను, క్రమరహితంగాను విడుదల చేసినందువలన, రాష్ట్రమంతటా ప్రభుత్వ పాఠశాలలు విద్యుత్ ఛార్జీలను, నీటి ఛార్జీలను చెల్లించడానికై నిధుల కొరతను ఎదుర్కొంటున్న విషయం కూడా నిజమేనా?

సి) అయితే, సదరు సంస్థలకు తగినన్ని గ్రాంట్లను విడుదల చేయడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందా?

**పాఠశాల, విద్యాశాఖా మంత్రి (శ్రీ కడియం శ్రీహరి)**

ఎ) లేదండీ.

బి) వాటర్ సప్లయ్‌కు, పవర్ సప్లయ్‌కు సంబంధించిన బిల్లులు సక్రమంగా చెల్లించడానికి వీలుగా 14-10-99న ట్రెజరీ కంట్రోల్ కూడా ఎత్తి వేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

సి) పాఠశాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 2000-2001 సంవత్సరపు బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటయించడం జరిగింది.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, కంటింజెన్సీ గ్రాంట్లు సకాలంలో విడుదల చేయనందువలన అనేక పాఠశాలల్లో మంచి నీరు కానీ, విద్యుచ్ఛక్తి కానీ లేకుండా పోయింది. ఎప్పటికప్పుడు ఏ క్వార్టర్‌కు ఆ క్వార్టరు గ్రాంట్లు విడుదల చేయనందున శానిటేషన్ చాలా దారుణంగా తయారైపోయింది. మంచి నీరు లేకుండా పిల్లలు బాధపడుతున్నారు. పరిశుభ్రం అంతకంటే లేకుండా పోయింది. అందువలన 14-10-99న రిలీజ్ చేసిన అప్పటివి అనేక నెలలుగా పెండింగ్‌లో వుండడంతో కరెంటు తీసి వేసారు. మంచి నీరు లేకుండా పోయింది. అందుచేత శానిటేషన్ మెయిన్‌టైన్ కావడం కోసం, మంచి నీరు అందడం కోసం దయచేసి ఇకముందైనా సక్రమంగా నిధులు ఇచ్చి ఏ క్వార్టర్‌కు ఆ క్వార్టర్ కంటింజెన్సీ గ్రాంటులు రిలీజ్ అయ్యేలాగా చేస్తారా?

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, 1999-2000 సంవత్సరానికిగాను నీటిసరఫరాకు సంబంధించి రు.80,000లు, విద్యుచ్ఛక్తి సరఫరాకు సంబంధించి రు. 1,11,000లు మాత్రం బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. వాస్తవంగా పొందుపరచిన బడ్జెట్ ఈ బిల్లుల చెల్లింపులకు సరిపోలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గత సంవత్సరం ఛార్జెస్‌ను దృష్టిలో పెట్టుకుని 2000-2001 సంవత్సరం బడ్జెట్ డిమాండ్స్‌లో వాటర్ సప్లయ్‌కి సంబంధించి రు. 13,50,000లు , పవర్ సప్లయ్‌కి సంబంధించి రు. 46,00,000 ఈ బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. గౌరవ సభ్యులు సూచించిన విధంగా క్వార్టర్‌లో రిలీజ్ చేయడానికి ఏర్పాటు చేస్తాము. పవర్ సప్లయ్ కానీ, వాటర్ సప్లయ్ కానీ అన్ని పాఠశాలలకు వుండేటట్లుగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

ఉ.9.50

MADAM SPEAKER: Question No.170 (669) is postponed at the request of the Member.

Now let us go to Zero Hour.

శ్రీ సిహెచ్ రామకృష్ణారెడ్డి: మేడమ్ ఒక్క హాఫ్ మినిట్....

మేడమ్ స్పీకర్: మినిస్టర్‌గారు లేరండీ, ఎట్లా చెపుతారు? మినిస్టర్‌గారు కేర్ హాస్పిటల్‌లో ఉ న్నారు. నౌ లెట్ అజ్ గో టు క్వశ్చన్ అవర్.

## జీరో అవర్

శ్రీ కె ఆర్.సురేష్‌రెడ్డి: మేడమ్ స్పీకర్, హౌజ్‌ల్ వ్యవసాయ శాఖ మంత్రిగారు లేనట్లుగా ఉన్నారు. I cannot see the concerned Minister here.

మేడమ్ స్పీకర్: మినిస్టర్ ఫర్ ఫైనాన్స్ నోట్ చేసుకొంటారు. వ్యవసాయ శాఖ మంత్రిగారు అనంతపురంలో ఉన్నారు.

SRI Y.RAMAKRISHNUDU: I will note down and pass it on to the Minister for Agrculture.

SRI K.R.SURSESH REDDY: Madam Speaker, the other day, on 9th September,2000, during Petitions' time, I had mentioned that history was created in the A.P.Legislative Assembly when for the first time through E-Mail we received a petition. The petition was sent by the farmers of Nizamabad district. They sent it under the hope that.. .ప్రభుత్వ దృష్టిని ఆకర్షించాలనే ఉద్దేశ్యంతో నిజామాబాద్ జిల్లా రెతులు ఒక ఇ--మేయిల్ పంపించారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరల విషయంలో పిటీషన్ పంపిస్తే, ఆ రోజు నుండి ఈ రోజు వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల, మార్కెట్ యార్డుల్లో ఇంకా ధరలు తగిపోతున్నాయి కాని పెరగడం లేదు అనే విషయాన్ని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఐ యామ్ ట్రైయింగ్ టు డ్రా ది అటెన్షన్ ఆఫ్ ది గవర్నమెంట్ ఈ రోజు తుఫాను వచ్చినప్పటికీ, సకాలంలో వర్షాలు రాని కారణంగా, కరెంట్ కోత వల్ల, ఈ రోజు రైతులు పండించిన పంటలోసుమారు 30 శాతం వరకే ఈల్డ్ వచ్చిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఈ రోజున నిజామాబాద్, వరంగల్ , కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లా రైతులు తమ పంటను ప్రత్యేకంగా రెండు, మూడు రకాల పంటను మార్కెట్ యార్డ్‌కు తీసుకొనివెళ్లితే, ఈ రోజు వారికి రావలసిన గిట్టుబాటు ధరలు లభించడం లేదు . వారికి లభిస్తున్న గిట్టుబాటు ధరలు గురించి మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తాను. మొక్కజొన్న పంటకు గత సంవత్సరం క్వింటాల్‌కు 650 రూ .లు పలుకగా, ఈ రోజన 300 నుండి 350 రూ లకు పడిపోయింది. ప్యాడీ క్రాప్ పోయిన సంవత్సరం బి.పి.టి. వెరైటీ 850 రూ లుండగా, ఈ సంవత్సరం 550, 600 రూ లు క్వింటాల్‌కు ఇస్తున్నారు. అదే విధంగా , పసుపు పంట క్వింటాల్‌కు 2500 రూ లు గత సంవత్సరం పలుకగా, ఈ సంవత్సరం 1000 రూ.లు ఇవ్వడం జరుగుతున్నది. నిన్నెమో ముఖ్యమంత్రిగారు గ్రౌండ్‌నట్ క్రాప్ దెబ్బ తిన్న విషయంలో చాల చక్కగా స్పందించారు. దానికి వారిని అభినందించాం . ఈ రోజు రెతులు తాము పండించిన పంట దిగుబడులను మార్కెట్ యార్డ్‌లోకి తీసుకొనివెళ్లితే అక్కడ వారిపైన జరుగుతున్న లూటీ చేస్తున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను . కాబట్టి ముఖ్యమంత్రి గారు ఏ విధంగా అయితే అనంతపురం జిల్లాను పర్యటించారో, అదే విధంగా ఈ రోజు నిజామాబాద్, వరంగల్ మార్కెట్ యార్డులకు వెళ్లి అక్కడి పరిస్థితులను రెగ్యులేట్ చేయవలసిన బాధ్యత వారిపైన ఉంది. ఒకవైపున గిట్టుబాటు ధర లభించకపోవడం, మరో వైపు ఇన్‌పుట్స్ ధరలు ఈ సంవత్సరం బాగా పెరిగిపోవడం జరిగాయి. ఉదాహరణకు బి.పి.టి. రకానికి చెందిన ధాన్యం సీడ్ గత సంవత్సరం 250 రూ .లు 30 కిలోలకు ఉంటే, అదే ఈ రోజు 350 రూ.లు , మేయిజ్ సీడ్ పోయిన సంవత్సరం 180 రూ లు ఉంటే, ఈ సంవత్సరం 260 రూ లు , 300 రూ లు అయింది. అంటే రైతు కొనవలసిన వస్తువుల

ధరలు పెరుగుతుంటే, మరో వైపున తాను అమ్మవలసిన వ్యవసాయోత్పత్తుల ధరలు తగ్గిపోతున్నాయి. అదే విధంగా మార్కెట్‌యార్డుల్లో కమీషన్ ఏజెంట్లు రైతులను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. ఈ రోజున కమీషన్ ఏజెంట్లు రైతుల నుండి ఉత్పత్తులు కొన్న తరువాత, దివాళా తీసామనే నెపంతో చేతులెత్తేసి పారిపోతున్నారు. కాబట్టి దయచేసి మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరేది,దీనికి వెంటనే స్పందించాలి. మీరు దయచేసి ప్రభుత్వాన్ని ఆదేశించండి. వెంటనే సంబంధిత మంత్రిని ఆ ప్రాంతాల్ని పర్యటించి, రైతులకు గిట్టుబాటు ధరలు లభించే విధంగా చర్యలు తీసుకోమని తమరు ప్రభుత్వాన్ని ఆదేశించవలసిందిగా కోరుతున్నాను.

SRI Y.RAMAKRISHNUDU: Madam, we have noted down the point. I will pass it on to the concernd Minister... Please send that information to us. We will send it to the Minister concerned for necessary action.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: ఇంత క్యాజువల్‌గా తీసుకొంటే ఎట్లా అధ్యక్షా,

మేడమ్ స్పీకర్: జీరో అవర్‌లో అంతకంటె ఎక్కువ సమాధానం రాదు.

SRI K.R.SURESH REDDY: I want to impress upon the Government... ఈ సమస్య నాలుగైదు జిల్లాలకు సంబంధించినది. ఈ రోజున ఫుడ్ క్రాప్ బాగా ఎక్కువైందని ప్రభుతం చెపుతున్నది. అయితే పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లభించడం లేదు. ఇప్పటికే 10 రోజులు గడిచిపోయింది. మీరు వారం తరువాత యాక్షన్ తీసుకొంటే, కమీషన్ ఏజెంట్లకు హెల్ప్ చేసినవాళ్లమువుతాం . దయచేసి, మీరు వెంటనే ఈ ఇ--మేయిల్ ను మినిస్టర్‌గారికి పంపించి, యాక్షన్ తీసుకోమనండి. ముఖ్యమంత్రిగారు ఎన్నో సందర్భాల్లో సర్‌ప్రైజ్ చెక్స్ చేస్తూ ఉంటారు. మాది హైటెక్ గవర్నమెంట్ అని చెపుతూ ఉంటారు. ఇంకా ఈ విషయంలో డిలే అయితే రైతులు పూర్తిగా నష్టపోతారు. కాబట్టి ......I request the Government to take it up immediately.

SRI Y.RAMAKRISHNUDU: Petitions will go to the Petitioins Committee. ఇప్పుడే చెప్పారు ఎమర్జన్సీ అని, We will pass on the information to the Minister concerned to attend to it.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి: రీయాక్షన్ సరిగ్గా లేదు . ఎన్నో సందర్భాల్లో మీరు స్పందించారు. దయచేసి ఈ విషయంలో కూడ వెంటనే స్పందించండి.

శ్రీ కె.హరిబాబు: అధ్యక్షా, ఈ రోజు నేను ప్రస్థావించబోయే అంశం రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లోనూ, వివిధ కళాశాలల్లోనూ పనిచేస్తున్నటువంటి అధ్యాపకులకు సంబంధించిన అంశం . విశ్వవిద్యాలయాల్లోనూ, కళాశాలల్లోనూ పనిచేసే అధ్యాపకుల వేతనాలను 10 సంవత్సరాలకు ఒకసారి విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం సవరిస్తూ ఉంటూంది. 1--1--1996 నుండి సవరించిన వేతనాల్ని సంఘం ప్రకటించింది. రాష్ట్రప్రభువ్తం కూడ ఆ సవరించిన వేతనాలను చెల్లించడానికి అంగీకరించి చెల్లిస్తూ ఉన్నది. అయితే 1-1-1996 నుండి చెల్లించవలసిన బకాయిలను మాత్రం ఇంతవరకు ప్రభుత్వం చెల్లించలేదు. బకాయిలకు సంబంధించి కొంత భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. కొంత భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. దాదాపు 130 కోట్ల రూపాయలను కేంద్రప్రభుత్వం బకాయిల క్రింద రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ బకాయిలను ఇంతవరకు అధ్యాపకులకు చెల్లించలేదు. వెంటనే ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా పెంచిన వేతనాలకు అనుగుణంగా గ్రాట్యూటీ, పెన్షనరీ బెనిఫిట్స్ కూడ పెంచవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇంతవరకు ఆ దిశగా సవరణలు చేపట్టలేదు. దానిని కూడ తప్పనిసరిగా చేపట్టవలసిన అవసరం ఉంది.

అదే విధంగా ఈనాడు రాష్ట్రంలోని అనేక విశ్వవిద్యాలయాల్లోనూ, కళాశాలలోన్లూ అనేక అధ్యాపకుల ఖాళీలు ఉన్నాయి. వాటిని భర్తీ చేయడం లేదు. దానివల్ల ప్రమోషన్లు లేవు. అదే విధంగా కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌నుగాని, మెరిట్ ప్రమోషన్ స్కీమ్‌ను గాని అమలుచేయడం లేదు. వెంటనే ఆ స్కీమ్స్‌ను ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను. అట్లాగే ఏయిడెడ్ కాలేజీలకు సంబంధించి టీచర్లకు గత మూడు నెలలుగా జీతాలు చెల్లించబడటం లేదు. దాని గురించి కూడ మంత్రిగారు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.రామచంద్రరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాల్ని నోట్ చేసుకొన్నాను. తదుపరి చర్యలు తీసుకొని, వారికి వెంటనే తెలుపుతాను.

**ఉ.10.00**

శ్రీ ఎన్.శివప్రసాద్: అధ్యక్షా, గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియచేస్తున్నాను, అన్నీ నోట్ చేసుకొన్నాను, వారికి తీసుకున్న చర్యల గురించి సత్వరమే తెలియచేయడం జరుగుతుంది.

శ్రీ సయ్యద్ సజ్జాద్ : ఏమి నోట్ చేసుకొన్నారు, ఇప్పుడే మీరు వచ్చారు .

మేడమ్ స్పీకర్: శ్రీహరిగారు, మీరు నోట్ చేసుకున్నది మంత్రిగారికి తెలియచేయండి.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, 6--4--2000వ వ తేదీన ఒక అమ్మాయిని కిడ్నాప్ చేసిన విషయం ఇది. కృష్ణా జిల్లా పామర్రు మండలం, అడ్డాడ గ్రామంలో అరవింద ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఒక అమ్మాయిని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ అయిన విశ్వనాథం ట్యాలెంట్ టెస్ట్‌కు అని చెప్పి తీసుకొనివెళ్లాడు. ఆ అమ్మాయి ఇప్పటివరకు తిరిగిరాలేదు. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలియచేయడం జరిగింది. ఆ ప్రిన్సిపాల్ ఒక క్రిమినల్ అని చెప్పే ఉదంతాలు గతంలో అనేకం జరిగాయి. అటువంటి ఆయన మీద ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సింపుల్‌గా ఒక ఎఫ్..ఐ.ఆర్. ఫైల్ చేసి పని అయిపోయిందనుకొంటున్నారు. ఏప్రెల్ నెలలో కిడ్నాప్ జరిగితే, ఇప్పటికి 5 నెలలు అయింది ఇంతవరకు ఆ అమ్మాయి జాడలేదు. ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఎంతో క్షోభిస్తున్నారు. ఇంత జరిగినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నది. మీ ఇంటలిజెన్స్ ఏమి చేస్తున్నది ?అసలు ఈ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పనిచేస్తున్నదా లేదా? మంత్రిగారు ప్రతి నిత్యం మా ప్రభుత్వం హై టెక్‌లో పోతున్నది, సైంటిఫిక్ పద్ధతిలో ఇంటరాగేట్ చేసి వివరాలు బయటకు తీస్తాం అని చెపుతారు. కాని ఈ కేసు విషయమై ఇంతవరకు పోలీసు వ్యవస్థ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మాకు తెలిసింది ఏమిటంటే, కావాలని ఈ కేసుని తొక్కిపెట్టుతున్నారని. పాఠశాలకు పోయి విద్యార్థినులు తిరిగి ఇంటికి రాని పరిస్థితులున్నాయి. ఇది ఎక్కడో జరగలేదు బాగా సివిలైజ్డ్ ప్రాంతం అయిన కృష్ణా జిల్లాలో జరిగింది. మారుమూల ప్రాంతంలో కాదు. ఇంటిలిజెన్స్ ఏమి చేస్తున్నది? దయచేసి వెంటనే స్పందించి, చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. దయచేసి మంత్రిగారు మరో రకంగా కాకుండా, ఈనాడు విద్యార్థినులు, మహిళలు ఎంతో ఆందోళన చెందుతున్నారు.దయచేసి దీనిని సీరియస్‌గా తీసుకోని ఆ అమ్మాయిని విడిపించేందుకు చర్యలు తీసుకోవాలి . పోలీసులు కొంత మంది నేరస్థులతో కొల్యూడ్ అయ్యారని వినికిడి . అది ఎంతవరకు నిజమో దయచేసి ఆలోచించి, ఈ విషయాన్ని ఇమ్మిడియేట్‌గా పరిశీలించాలని చెప్పి తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: నర్సింహయ్యగారి దగ్గర నుండి ఫర్దర్‌గా పర్టిక్యులర్స్ తీసుకొని, వారికి ఇన్‌ఫర్మేషన్ తెలియచేస్తాను. అయితే అన్నిటికి ఆయన విమర్శిస్తే ఎట్లా? విషయం ఇప్పుడే చెప్పారు. మనిషి మనిషికి ఇంటలిజెన్స్ ఉంటుందా? ఈ విషయంలో తప్పకుండా చర్యలు తీసుకొంటాం .

డా.డి.శివరాం: మేడమ్ స్పీకర్, నేను ప్రస్థావించదలచుకొన్న విషయం మేజర్ ఇరిగేషన్ శాఖ మంత్రికి సంబంధించినది. వారు ఇక్కడ ఉన్నట్లుగా లేదు. ఇది చాల ముఖ్యమైన విషయం . కందుకూరు, కనిగిరి, కొండెపి నియోజకవర్గాలకు చెందిన 1,60,000 ఎకరాల బ్యారల్ ల్యాండ్ ఉంది. ఒరిజినల్ ప్లాన్‌లో ఉన్నప్పటికీ, 1955లో ఈ ప్రాంతాన్ని నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి తొలగించడం జరిగింది. ఆ ప్రాంతం అంతా బ్యాక్‌వర్డ్ యారియా. పేరుకు కోస్తా ప్రాంతం అయినప్పటికీ, అక్కడి భూమి అంతా బ్యారల్ ల్యాండ్.. సాగర్ ప్రాజెక్టు నుండి తొలగించినందువల్ల , ఒక స్పెషల్ ప్యాకేజ్ క్రింద ఒక బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌ను కట్టాలి. అక్కడు మూడు ఏర్లు కన్‌ఫ్లూయన్స్ అవుతాయి . మానేరు, పాలేరు, మారెల్ల అనే మూడు ఏర్లు కలిసే దగ్గర ఈ బ్యాలన్సింగ్ రిజర్వాయర్ కడితే, రమారమి 1,25,000 ఎకరాలకు సాగునీరు లభిస్తుంది. తద్వారా ఆ ప్రాంతంలో గ్రౌండ్ వాటర్ బాగా పెరిగి, త్రాగునీరు కూడ లభిస్తుంది. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను వీలైనంత తొందరగా ఈ రిజర్వాయర్‌ను నిర్మించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. అటు వెలుగొండ, ఇటు సోమశిల ప్రాజెక్టు, మరోవైపు నాగార్జునసాగర్ ప్రాజెక్టులున్నప్పటికీ, ఈ ప్రాంతం అంతా బ్యాక్‌వర్డ్ ఏరియాగా మిగిలిపోయింది. దయ ఉంచి సరైన ఆన్సర్ ఇచ్చి, ఈ ఇష్యూని టేకప్ చేసి వెంటనే ఇన్వెస్టిగేషన్ చేయించి, బ్యాలన్సింగ్ రిజర్వాయర్ కట్టవలసిందిగా కోరుతున్నాను. 1979లోనే అప్పటి స్పీకర్ దివి కొండయ్య చౌధరీగారు ఇన్‌వెస్టిగేట్ చేయించారు. దయ ఉంచి దానిని వెంటనే టేకప్ చేసి, ఆ ప్రాంతవాసులకు పూర్తి న్యాయం చేయాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ .ప్రభాకర్: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాల్ని నోట్ చేసుకొన్నాను. సంబంధిత మంత్రిగారికి ఈ విషయాలు తెలియచేసి తగు చర్యలు చేపట్టవలసిందిగా విజ్ఞప్తి చేస్తాను.

శ్రీ వి.శ్రీరామభద్రయ్య: గౌరవ సభాపతిగారికి పవిత్ర హృదయ నమ:సుమ్మాంజలితో అధ్యక్షా, ఇప్పటి వరకు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మా వరంగల్ జిల్లా అదే విధంగా నా నియోజకవర్గం మహబూబాబాద్‌ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవలసిన అవసరం, బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉంది. అధ్యక్షా, గ్రామాలన్నింటిని సశ్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు, ఈ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగాంగా మా వరంగల్ జిల్లాను అదే విధంగా నా మహబూబాబాద్ నియోజకవర్గాన్ని బంగారుకొండగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక నిధుల్ని కేటాయించాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుకొంటున్నాను.

ఉ.10.10

అధ్యక్షా, మా నియోజకవర్గం విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్ శాఖ, గృహ నిర్మాణం, రోడ్డు, రవాణా, మంచినీటి సౌకర్యాల వంటి రంగాలలో చాలా వెనుకబడి ఉంది. విద్య విషయంలో అత్యధికంగా వెనుకబడి ఉన్నాము. అట్టడుగు వర్గాలు, వెనుక బడిన వర్గాల ప్రజలు నివసించే నెక్కొండ మండల కేంద్రంలో ఒక రెసిడెన్షియల్ పాఠశాల, ఒక జూనియర్ కాలేజీ అవసరం ఉంది. వాటిని నెలకొల్పవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అలాగే వైద్య సర్వీసుల విషయంలో చెప్పేదేమిటంటే, మా నియోజకవర్గంలో వినుకుర్తి గ్రామం 10 ,20 గ్రామాలకు కూడలి. అక్కడ పిహెచ్‌సి సెంటరు ఒకటి నెలకొల్పవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అలాగే వ్యవసాయ రంగానికి సంబంధించి, మల్యాల గ్రామంలో అగ్రికల్చర్ రీసెర్చి సెంటరు ఒకటుంది. 100 ఎకరాల భూమి, బిల్డింగ్సు అక్కడ ఉన్నాయి. అక్కడ పాలిటెక్నిక్ కాలేజీని ఒకదానిని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

విద్యుచ్ఛక్తి విషయానికొస్తే, నా నియోజకవర్గంలో 60 శాతం గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం లేదు. ఎస్‌సి, ఎస్‌టి కాలనీలకు లేదు. కాబట్టి ఎస్‌సి, ఎస్‌టి కాలనీలకు కరెంటు సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. కేసముద్రం మండలంలో మహబూబాబాదులో 132 కెవి సబ్‌స్టేషను అవసరం ఉంది. దానిని మంజూరు చేయాలని కోరుతున్నాను.

గృహ నిర్మాణం విషయంలో, మహబూబాబాదు 70 వేల జనాభా కలిగి ఉంది. అక్కడ అర్బన్ హౌసింగ్ స్కీముకి, రూరల్ హౌసింగు స్కీముకి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. ఇవి వారి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, ఇది ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న గీత కార్మికులకు సంబంధించిన విషయం .1990లో కనీస వేతనాలను రివైజు చేస్తామన్నారు. తర్వాత 1998లో వీళ్ల సంక్షేమానికి జీఓ తేవాలని ప్రతిపాదించారు. కాని ఇంతవరకూ జీఓ రాలేదు. కాబట్టి ఆ జీఓ తెచ్చి, వారి హక్కులను కాపాడాలని కోరుతున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పిచారు)

డా. జి. కుతూహలమ్మ :- అధ్యక్షా, రాష్ట్రంలోని పంచాయతీరాజ్ అసిస్టెంటు ఇంజనీర్లకు సంబంధించిన విషయం ఇది. సుమారు 2 సంవత్సరాల క్రితం ప్రభుత్వం 274 మంది అసిస్టెంటు ఇంజనీర్లను సెలక్టు చేసి పంపించవలసిందిగా సర్వీసు కమిషను వారికి రాసింది. కాని వారిని ఇంతవరకూ సెలక్టు చేయలేదు. తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పిచారు)

శ్రీ గద్దె బాబూరావు :- అధ్యక్షా, కె. నాగరాజు అనే సబ్ ఇన్స్‌పెక్టరు శ్రీకాకుళంలో 1999 జనవరిలో వచ్చి అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఎన్నో ఇల్లీగల్ కార్యక్రమాలు చేసి, డీలర్సును ఇబ్బంది పెడుతున్నాడు. రెండుసార్లు మంత్రి గారి దృష్టికి తేవడం జరిగింది. వెంటనే తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పిచారు)

శ్రీ ఎమ్. మారెప్ప (మారెప్ప):- అధ్యక్షా, ఇది మోటారు వెహికిల్ టాక్సు విధానంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు సంబంధించి, కార్పొరేషను ద్వారా ఇవ్వవలసిన మాక్సీకాబ్స్ వెహికిల్సుకి సంబంధించింది.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పిచారు)

శ్రీ పి . లక్ష్మయ్య (జనగామ):- అధ్యక్షా, ఎ.పి. నిరుద్యోగ పోరాట కమిటీ నుంచి కోరేది, రాష్ట్రంలో 4,500 పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా ఎపి సర్వీసు కమిషను గ్రూప్ 2 ద్వారా 246 పోస్టులకు మాత్రమే ప్రకటించి అందులో 104 పోస్టులను మాత్రమే భర్తీ చేయడానికి నిర్ణయించారు. దీనికి 3,50,000 మంది పరీక్షలు రాశారు.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంటు ఇష్యూ. ఒక అధికారిని కార్మిక మంత్రి గారు సస్పెండు చేయమని ఆర్డరు ఇచ్చారు. తర్వాత అతనికి ప్రమోషను వచ్చింది.

మేడమ్ స్పీకర్ :- పిటిషను ఇచ్చేటప్పుడు స్పీచి ఇవ్వకూడదు. తర్వాత మీ పార్టీకి అవకాశం వచ్చినపుడు మీరు మాట్లాడండి. మీ ఇష్టం .

శ్రీ వై. శివరామరెడ్డి (ఉరవకొండ):- అధ్యక్షా, 1986లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు గారు ఒక దళితుడికి ' డైరీ ' పెట్టుకోమని ఇచ్చారు. ముఖ్యమంత్రి గారి అల్లుడని, బంధువని .

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

## ప్రకటన

**MADAM SPEAKER**: I am to announce to the House that a Working Lunch has been arranged at 1.00 p.m. today i.e., 13th September, 2000 in the lobby of Assembly Building for the Members. The Press is also invited for the lunch.

Now, short discussion on "Development of Backward Areas in the State". I would like to inform to the House that the discussion will continue upto 1.30 p.m. and the Chief Minister will give his reply.

**SRI ASADUDDIN OWAISI**: Atleast continue this discussion till 3' of clock, madam.

**// interruptions from Sri J.C.Diwakar Reddy //**

**MADAM SPEAKER**: I do not allow any body.

**SRI T.JEEVAN REDDY**: Small submission, madam.

**MADAM SPEAKER**: No submission, please.

**SRI J.C.DIWAKAR REDDY**: I will not go into any subject. మొన్నటి రోజున ముఖ్యమంత్రి గారు సభ అనుమతి తీసుకుని అనంతపురంలో జరిన పంట నష్టాన్ని అంచనా వేయడానికి, సూపర్‌వైజు చేయడానికి, పంటను రక్షించడానికి ఎంతో వ్యయప్రయాసలతో పోయి వచ్చారు. అక్కడ ఉన్న దారుణమైన పరిస్థితిని గురించి ముఖ్యమంత్రి గారు

స్టేట్‌మెంటిస్తామన్నారు. మేము ఆతురతగా ఉన్నాము, ఏమి జరిగిందో, ఎంతవరకూ పంట నష్టాన్ని నివారించగలిగారోనని. ఆ విషయాలు ఈ సభకు, ప్రజలకు కూడా తెలియాలి. ఒక స్టేట్‌మెంటివ్వాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎవరైనా వెళ్లి ముఖ్యమంత్రి గారికి చెప్పాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు మరిచిపోయి ఉండవచ్చు. మొన్న సభలోనే చెప్పాను, క్యాన్సర్ కంటే వేగంగా ఆ వ్యాధి పాకుతోందని. వారు వచ్చి 5 నిముషాలు స్టేట్‌మెంటిస్తే బాగుంటుంది. Please ask some body to convey the message to the Chief Minister.

**MADAM SPEAKER**: (addressing Sri Kadiam Srihari) Pass on the message.

ఉ . 10 . 20

**డా . పి . శంకర రావు** : మీరు టైం లిమిట్ పెడితే ఎట్లా మేడమ్ ?

**శ్రీ కె లక్ష్మణ్** : ముఖ్యమంత్రిగారు లేకుండా చర్చ ప్రారంభించితే ఎట్లాగండీ ?

**డా పి శంకర రావు** : ఇంత ముఖ్యమయిన ఇస్యూ చర్చ జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు లేకపోతే ఎట్లా ?

## లఘు చర్చ
## రాష్ట్రంలోని వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి

**శ్రీ డి . శ్రీనివాస్** : అధ్యక్షా, ఈరోజు వెనుకబడిన ప్రాంతాల సమస్యల గురించి వాటి అభివృద్ధికి సూచనలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈరోజు చర్చ జరుగుతోంది . ఇది కూడా చర్చించేందుకు తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన శాసనసభ్యులు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ మూవ్ చేసిన తరువాత you have been kind enough to give us time today. ఆ తరువాత వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై చర్చ జరగడానికి అనుమతించారు . ఇంత కీలకమయిన చర్చ జరిగేప్పుడు ముఖ్యమంత్రిగారు సభలో వుంటే చాలా బాగుండేది ఎందుకంటే ఇది రాష్ట్రానికి సంబంధించిన విషయం . రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాలకు సంబంధించిన విషయం .

అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాలపై చర్చ అనేది మన రాష్ట్రంలో ఆనవాయితీగా మారిపోయింది ప్రతి సంవత్సరం ఈ రకంగా సభ్యులు రెయిజ్ చేయడం, ఒకరోజు మీరు సమయం ఇవ్వడం దానిని డిస్కస్ చేయడం ముఖ్యమంత్రిగారు జవాబు ఇవ్వడం తరువాత ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్నవిధంగా ఉంది కనుక ఈసారి ప్రత్యేకమయిన వాతావరణంలో ఈ చర్చ జరుగుతోంది కనుక ముఖ్యమంత్రిగారు ఉంటే పిలిపిస్తే బాగుంటుంది అనే మాటను నేను మనవిచేస్తున్నాను ఎందుకంటే, మీరు ఇప్పుడు చూస్తున్నారు . దివాకర రెడ్డిగారు లేచి ఒక అంశం ప్రస్తావించుతూ, అనంతపూర్ జిల్లాలో ముఖ్యమంత్రిగారు పర్యటించి, చూచి వచ్చాక ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలంటే, మంత్రులు స్పదించే పరిస్థితిలో లేరు అటువంటి పరిస్థితిలో ముఖ్యమంత్రిగారు లేకుండా ఈ చర్చ కొనసాగితే ఈ చర్చకు రిజల్ట్సు వస్తుందనీ, సీరియస్‌గా తీసుకుంటారనే విశ్వాసం సభ్యులకు లేదని మనవిచేస్తున్నాను . దయచేసి తమరు వారిని రమ్మని పిలవాలని కోరుతున్నాను .

**మేడమ్ స్పీకర్:** రెవిన్యూమంత్రిగారు నోట్ చేసుకొంటున్నారు .

**శ్రీ కె లక్ష్మణ్ :** కేవలం రెవిన్యూ మంత్రిగారు నోట్ చేసుకొంటున్నారని అనడం సబబు కాదు అధ్యక్షా ?

**శ్రీ డి . శ్రీనివాస్ :** ఇప్పటికే ఈ తెలంగాణా ప్రాంతప్రజల అభివృద్ధి కుంటుపడింది . అభివృద్ధి అనేది మర్చిపోయారు ఈ ప్రాంతంపైన చిన్నచూపు చూస్తున్నారనే భావన ప్రజలలో పాకిపోయిన పరిస్థితిలో ఈ చర్చ జరిగేప్పుడు ముఖ్యమంత్రిగారు సభలో లేకపోవడం మంచి విషయం కాదు నేను ఒకటి గుర్తు చేస్తున్నాను . 1956 లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగినప్పుడు రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలతో పాటు నైజాంస్టేటులోని తెలంగాణాను కూడా విలీనం చేశారు . కేవలం ఒకే తెలుగు రాష్ట్రం ఉండాలన్న భావనతో తెలుగు మాట్లాడేవారు ఒకచోట ఉండాలనీ, తెలుగుజాతి ప్రఖ్యాతిగాంచాలనీ, తెలుగుజాతికి గొప్పపేరు రావాల నే భావనతో మన రాష్ట్ర అవతరణ జరిగింది దానికి పొట్టిశ్రీరాములు వంటి, త్యాగమూర్తులు, విశాలాంధ్ర వాదుల కృషితో మన రాష్ట్రం ఏర్పడింది ఏర్పడిన తరువాత తెలంగాణాకు సంబంధించిన నాయకులకు చాలా రిజర్వేషన్లు ఉన్నాయనే సంగతి అందరికీ తెలుసు ఇది ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన రోజు నామమాత్రంగా జరిగిన విషయం కాదు వివిధ అంశాలపై ఎగ్రిమెంట్ జరిగింది వాగ్దానాలు జరిగాయి . ఆంధ్ర అసెంబ్లీలో దీనిగురించి చర్చ జరిగింది . ఆ విధంగా వ్రాసుకోవడం కూడా జరిగింది . తరువాత చూచినపుడు తెలంగాణా ప్రాంతం రాను రాను దెబ్బతింటూ వస్తున్న విషయం మనం మర్చిపోరాదు మన దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ వెన్నెముక రైతు అంటాము మన ఎకానమీ బేస్ అగ్రిక ల్చర్ అంటాము ఇరిగేషన్‌కు గానీ, అగ్రికల్చర్‌కు గానీ ఏ రకమయన ప్రాధాన్యత ఇచ్చామో ఒకసారి తెలంగాణాను చూస్తే ఈ ప్రాంతం నుండే కృష్ణా, గోదావరి మరియు మంజీర లాంటి నదులు పోతున్నాయి . ముఖ్యంగా ఈ నదుల క్యాచ్‌మెంట్ ఏరియా గమనించినపుడు దాదాపు 69 శాతం తెలంగాణాలో వుంది దాని నుండి మనం వాడుకొంటున్నది చూస్తే 388.44 టిఎంసి కోస్తా ఆంధ్రకు, రాయలసీమకు 133 టిఎంసి, తెలంగాణాకు 277 టిఎంసి ఉన్నప్పటికీ న్యాయంగా అంతకూడా రావడంలేదు . దాదాపు 69 శాతం క్యాచ్‌మెంట్ ఉన్నపుడు 34 శాతం మాత్రమే ఇవ్వడాన్ని ఇక్కడ గమనించాలి . గోదావరి నదికి 79 శాతం క్యాచ్‌మెంట్ ఏరియా తెలంగాణాలో ఉంది . ఇక్కడ 700 టిఎంసి వినియాగానికి అవకాశం ఉంటే 105 టిఎంసి మీరు ఇచ్చింది కూడా పూర్తిగా వాడకానికి అవకాశం లేదు . ఇది కాక మంజీర ద్వారా ఆనాడు ఏదయితే నిజాంసాగర్ డ్యాంను కట్టారో దానికి రెండున్నర లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది రాను రాను సింగూరు డ్యాం వద్ద డీసిల్టేషన్ చేయలేక బ్యాలెన్సింగ్ రి జర్వాయరుగా కన్వర్ట్ చేసినప్పుడు దానిద్వారా నిజాంసాగర్ సప్లిమెంటేషన్ చేస్తామనే వాగ్దానం చేశారు దానివలన కనీసం 1 లక్ష వేల ఎకరాలకు నీరు వచ్చేది ఫైనల్‌గా సింగూరు డ్యాంను హైదరాబాదు మంచినీటి సరఫరాకు వినియోగించడం వలన నిజాంసాగర్‌కు నీటిపారుదల గతి లేకుండా పోయింది . వీటికి ప్రత్యామ్నాయగా ముఖ్యమంత్రిగారు

సంవత్సరంన్నర క్రితం రెండు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు శంకుస్థాపన చేశారు దానికి సంబంధించి మేజర్ ఇరిగేషన్ మంత్రిగారిని అడిగితే సమాధానం రాలేదు . నిజాంసాగర్‌కు ఇరిగేషన్ సోర్స్ లేకుండా పోయింది . నిజామాబాద్ అంటే రైస్‌బౌల్ ఆఫ్ నైజాం స్టేట్ అని పేరున్న పరిస్థితి ఈ విధంగా వచ్చింది గోదావరి పైన ఎస్ ఆర్ ఎస్ పి ఫస్ట్‌ఫేజ్ ఇంతవరకు పూర్తి కాలేదంటే ఎంత దురదృష్టకరమో అర్థం చేసుకోవాలి . ఇక రెండవ ఫేజు గురించి మాట్లాడే వారు లేరు . 1993 లో పి . వి నరసింహా రావుగారు ఫ్లడ్ కెనాల్‌కు ఫౌండేషన్ వేస్తే అది ఈనాటికి కూడా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న పరిస్థితిగా వుంది . కాలయాపన జరుగుతూ జాప్యం జరుగుతోంది . 1964 లో ఎస్ఆర్ఎస్‌పి కి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు ఫౌండేషన్ వేశారు . ఇప్పటికి 36 సంవత్సరాలు గడిచినా కీలకమయిన ఈ ప్రాజెక్టును ప్రారంభించలేకపోయామంటే తెలంగాణా ప్రజలలో ఎటువంటి భావన కలుగుతుంది, విశాలాంధ్ర సాధనకు అర్థం ఏమిటనే విషయం గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది . అదేవిధంగా కృష్ణావాటర్ పైన ఎస్ఎల్‌బిసి పైన మూడున్నర లక్షల ఎకరాలు లెఫ్ట్‌బ్యాంకు కెనాల్ ద్వారా సాగులోకి తేవడానికి అవకాశం ఉంటుందని భావించినపుడు టన్నెల్ ద్వారా అని ఒకసారి, లిఫ్ట్ ద్వారా అని ఒకసారి ఒకరోజు ఒకచోట, మరొకరోజు మరొకచోట ఫౌండేషన్ వేస్తామని చెబుతూ ఇంతవరకు దానిని ముట్టుకోలేదు .

ఉ.10.30

నాగార్జునసాగర్ లెఫ్ట్ బాంక్ కెనాల్ ద్వారా రావలసిన దాంట్లో కనీసం 50 శాతం కూడా నల్గొండ జిల్లాలో సాగు చేసుకునే పరిస్థితి లేదు. అదే రకంగా గోదావరిపైన ఇచ్చంపల్లి ప్రాజక్ట్ కోసం ప్రయత్నించినపుడు విపరీతమైన సబ్‌మెర్షన్స్ వున్నాయని ఎంతో కాలం పెండింగ్‌లో వుంది. ఇటీవల ఎక్స్‌పర్ట్స్ సుమారు 300 టి.ఎం .సి .లు తెలంగాణాలో ఉపయోగించే విధంగా ట్రంకెటెడ్ ప్రపోజల్ తయారుచేసి ప్రభుత్వానికి పంపడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు 'గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీ' ని అపాయింట్ చేస్తే, వారు 54 టి.ఎం.సి .లతో ఒక ప్రాజక్ట్ రికమండ్ చేసినట్లుగా అర్థమవుతోంది.

అదే విధంగా పోలవరంలో 385 టి.ఎం .సి.ల నీటితో రు.3680.00 కోట్ల ఖర్చుతో ఒక ప్రపోజల్ తయారుచేస్తే, 54 టి.ఎం .సి.లతో రు.650.00 కోట్ల ఖర్చుతో తెలంగాణా ప్రాంతంలో ప్రపోజ్ చేసినట్లుగా ఇన్‌ఫర్మేషన్ వుంది. ఎప్పుడైతే మేము 300 టి.ఎం .సి.లు ఇచ్చంపల్లి దగ్గర కోరుకుంటున్నామో, 54 టి.ఎం .సి.లకు తగ్గించి ఎందుకు ప్రపోజ్ చేసారో మాకు తెలియడంలేదు. ధవళేశ్వరం దగ్గర 12.00 లక్షల ఎకరాల భూమి సాగు జరుగుతోంది. పోలవరం ప్రాజక్ట్ అక్కడ కడుతున్నామని అంటున్నారు. అంటే, ఆ ప్రాంతాల అభివృద్ధికి మేము అడ్డు వచ్చే పరిస్థితి ఏ మాత్రం లేదు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని కోరుకునే వారిలో నేనూ ఒకడిని. అయినప్పటికీ కూడా తెలంగాణా ప్రాంతం అభివృద్ధి విషయంలో ఈ జాప్యం జరగడం భావ్యంగా లేదు.

జూరాల ప్రాజక్టను 10 టి.ఎం .సి .లతో డిజైన్ చేస్తే, ఈ రోజు కేవలం 2 టి.ఎం .సి.లు మాత్రమె వాడకంలోకి వస్తోంది. హైదరాబాదు నగరానికి డ్రింకింగ్ వాటర్ విషయానికి వస్తే, బాలన్సింగ్ రిజర్వాయర్ అని కట్టిన సింగూర్‌ను టోటల్‌గా హైదరాబాదు డ్రింకింగ్ వాటర్‌కు వాడుతున్నారు. డ్రింకింగ్ వాటర్‌కు ప్రయారిటీ ఇవ్వాలనే దాంట్లో రెండవ ఆలోచన మాకు లేనే లేదు. కాని హైదరాబాదు డ్రింకింగ్ వాటర్ కోసం కృష్ణా వాటర్ ఇవ్వడం గురించి పరిశీలిస్తామని ఏళ్ల

తరబడి చెబుతున్నారు. 1994లో ఆనాడు వున్న కాంగ్రెస్ గవర్నమెంట్ ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్ వేయడం జరిగింది. ఆ తరువాత 1995లో రామారావు గారు వచ్చినపుడు మళ్లీ ఫౌండేషన్ అక్కడ నుంచి వేరే చోటకు మార్చి వేయడం జరిగింది.

ఫౌండేషన్ వేసారు కాని ఈనాటి వరకు ఒక్క రూపాయి ఇన్వెస్ట్ చేయడం కాని, నీరు తెచ్చే ప్రయత్నం కాని ఎక్కడా కనపడలేదు. ఈ రకమైన పరిస్థితి వుంది. ఏ రకమైన లోపం వల్ల ఫౌండేషన్‌ను ఒక చోట నుంచి మరొక చోటకి మార్చారో తెలియడం లేదు. కాని ఆంధ్ర రాష్ట్రం యొక్క క్యాపిటల్ సిటీ వాసులకు మంచినీరు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం జాప్యం చేస్తూ, ఈ ప్రాంతం అభివృద్ధికి మంచి ప్రయత్నం చేస్తుందనే విశ్వాసాన్ని ప్రజలలో సన్నగిల్ల చేస్తోంది.

ఇరిగేషన్ పంప్ సెట్ల విషయం పరిశీలించినట్లయితే, సుమారు 15 లక్షల పంపు సెట్లు తెలంగాణా ప్రాంతంలో వున్నాయి. దీనికి విద్యుచ్ఛక్తి ఎంత అవసరమో మీకందరికీ తెలుసు. అందుకనే ఆ నాడు ఎన్నికల కంటె ముందు అన్ని ప్రాంతాలలో వున్న అప్‌ల్యాండ్ ఏరియాలను దృష్టిలో పెట్టుకుని, తెలంగాణా ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకుని, అగ్రికల్చరిస్టులకు, లిఫ్ట్ ఇరిగేషన్‌కు విద్యుచ్ఛక్తి ఎక్కువ అవసరమని దృష్టిలో పెట్టుకుని ఈ రాష్ట్రానికి వెన్నెముక రైతు అని చెబుతూ వచ్చాము, ఎకనామిక్ బేస్ రైతు అని చెబుతూ వచ్చాము కాబట్టి వీటిని అన్నిటినీ దృష్టిలో పెట్టుకుని, కాంగ్రెసు మానిఫెస్టోలో , మా ప్రభుత్వం వచ్చినట్లయితే, రైతులకు ఉచితంగా కరెంటు ఇస్తామని చెప్పడం జరిగింది. కాని ఆ తరువాత ఈ రోజు వున్న పరిస్థితి చూస్తే, విద్యుచ్ఛక్తి ఛార్జీలు ఎబ్‌నార్మల్‌గా పెరిగాయి. రైతుల యొక్క వెన్నెముక విరగ గొట్టే పరిస్థితి వచ్చింది. అటువంటి పరిస్థితులలో రైతులు బోర్‌వెల్స్ వాడుతూ, విద్యుచ్ఛక్తి ద్వారా వ్యవసాయం చేసుకుంటున్న రైతుల గురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుందనే విషయాన్ని గ్రహించవలసిన అవసరం వుంది.

వీరికి విద్యుచ్ఛక్తి ఇవ్వాలంటే, విద్యుచ్ఛక్తి లేదు. లో ఓల్టేజ్‌తో మోటార్లు కాలిపోవడం, 9 గంటలు నిరంతరాయంగా కరెంటు ఇస్తారంటే, అలా ఇవ్వకపోవడంవల్ల రైతులు చాలా ఇబ్బందులు పడిపోతున్నారు. దీనివల్ల ఎంతో నష్టం జరుగుతోంది. పంపుసెట్లపైన ఆధారపడి వున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా వుందన్న మాట చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. సంవత్సరానికి సుమారు రు.450.00 కోట్లకు పైగా మెయిన్టెనెన్స్ ఆఫ్ ది కెనాల్‌కు మన రాష్ట్రంలో ఖర్చు పెడుతున్నాము. ఆ ఖర్చులో భాగంగా కోస్తా ఆంధ్రలో రు.347.92 కోట్లు ఖర్చు పెడితే, రాయలసీమలో 38.97 కోట్లు ఖర్చు పెడితే, తెలంగాణా ప్రాంతంలో రు.70.00 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఎక్కడైతే రెండు మేజర్ రివర్స్ వుండి, 2/3 కంకటె ఎక్కువ అంటే, 79 శాతం, 69 శాతం క్యాచ్‌మెంట్ ఏరియాలు వున్నాయో అక్కడ మెయిన్టెనెన్స్ కోసం ఇంత తక్కువ ఖర్చు చేస్తున్నామంటే, దానినిబట్టే మనకు అర్థమవుతుంది. ఇక్కడ వున్న ఇరిగేషన్ ప్రాజక్టులను కంప్లీట్ చేయనందున, ఈ రోజు చిన్న చూపుతో తెలంగాణా ప్రజలకు అన్యాయం జరుగుతోందని చాలా క్లియర్‌గా అర్థమవుతోంది.

ఒక చిన్న ఉదాహరణ, 1993-94లో సుమారు రు.45.00 కోట్లు నిజాంసాగర్ ఆయకట్టు క్రింద కెనాల్స్ మరమ్మతుల కోసం 'నేషనల్ వాటర్ మేనేజ్‌మెంట్ బోర్డు' ద్వారా శాంక్షన్ అయితే, ఆ పనులు పూర్తి కాకుండానే, వాటిని వేరే ప్రాంతానికి డైవర్ట్ చేయడం జరిగిందని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రోజు తెలంగాణా ప్రాంతంలో పెండింగ్‌లో వున్న ప్రాజక్ట్‌లను చూస్తే, బీమా లిఫ్ట్ 2.00 లక్షల ఎకరాలకు, ఫాయిల్‌సాగర్ 1.50 లక్షల ఎకరాలకు, మెట్‌పల్లి లిఫ్ట్ 2.00 లక్షల ఎకరాలకు, అప్పర్ కృష్ణా లిఫ్ట్ 2.00 లక్షల ఎకరాలకు వాటర్‌ను అందిస్తున్నాయి. ఇచ్చంపల్లి కాకుండా ఇంకా సుమారు 25 ప్రాజక్టులు వున్నాయి. వీటినన్నిటిని కనుక పూర్తి చేసినట్లయితే, 30.00 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం వస్తుంది.

ఇంకొక విషయం, ఈ రోజు తెలంగాణా ప్రాంతంలో అగ్రికల్చర్ దెబ్బతింది అని చెప్పడానికి వాస్తవమైన మాట ఏమిటంటే, 1956లో 46,57,282 ఎకరాలను సాగుచేస్తే, 1998 వచ్చేసరికి అది 36,21,754 ఎకరాలకు తగ్గింది. అంటే సుమారు 11.00 లక్షల ఎకరాల ఆయకట్టు తగ్గిపోయింది. ఇది ఎంతో బాధాకరమైన విషయం . ఇన్ని వందలాది, వేలాది కోట్ల రూపాయలు వరల్డ్ బ్యాంకు ఫండ్స్ తీసుకువస్తూ, ఇన్ని ప్రాజక్టులను టేకప్ చేస్తున్న పరిస్థితులలో, తెలంగాణాలో 11 లక్షల ఎకరాల ఆయకట్టు తగ్గిందంటే ఇది చాలా బాధాకరమైన విషయం .

టాంక్ ఇరిగేషన్ క్రింద 1956లో 4, 47,236 ఎకరాలు వుంటే, అది 1998 వచ్చేసరికి 1,07,715 ఎకరాలకు అంటే 75 శాతం ఆయకట్టు తగ్గింది. దీనికి కారణం కనుక చూసినట్లయితే, అసలు చెరువులు, కుంటలు లేకుండా పోతున్నాయి. అవి బ్రీచెస్ అవుతుంటే, పట్టించుకునేవారే లేరు. ఇది చాలా దురదృష్టకరమైన విషయం . అదే రకంగా టోటల్ ఇన్‌వెస్ట్‌మెంట్స్‌ను ఇరిగేషన్ వైపు చూస్తే, ఈ రాష్ట్రంలో, 1956 నుండి, ఆంధ్ర ప్రాంతంలో రు.19,693.5 కోట్లు, రాయలసీమలో రు.2,206 కోట్లు, తెలంగాణాలో రు.4,005 కోట్లు ఖర్చు చేయబడింది. పర్సంటేజ్ చూస్తే, 20 శాతం కూడా రాదు. ఇంత అన్యాయంగా జరుగుతున్నపుడు ఈ ప్రాంతం యొక్క ప్రజల అభివృద్ధి, ఈ ప్రాంతం ఎకనామిక్ వయబిలిటీ, ఎకనామిక్ డవలప్‌మెంట్, ఏ విధంగా జరుగుతుందో ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది.

అదే రకంగా మీకు ఒక చిన్న ఎగ్జాంపుల్ చెబుతాను. తెలుగు గంగ ప్రాజక్ట్ వుంది. తెలుగు గంగ ప్రాజక్ట్ ఫౌండేషన్ వేయడం జరిగింది, పూర్తి కావడం జరిగింది. చాలా సంతోషం . ఇంకా చాలా ప్రాజక్టులు పూర్తి కావాలి. పూర్తి అయ్యే వాటికి మేము అడ్డు రావడం లేదు. సుమారు రు.1,500.00 కోట్లు ఖర్చు పెట్టారు. అది అంతా ఇంటర్నల్ ఫండింగే. వరల్డ్ బ్యాంకు ఫండ్స్ కాదు. శ్రీరాం సాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఏమి అన్యాయం చేసింది?
ఉ.10.40

దయచేసి దానిని పూర్తి చేయండి. ఎస్. ఎల్.బి.సి. ఏమన్యాయం చేసింది. దయచేసి దీనిని కూడా పూర్తి చేయండి. తెలంగాణా ప్రజలకు విశ్వాసం కల్గించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇవన్నీ లేకుండా చేస్తే, ఒక ప్రాంతము వారు అనుమాన పడడానికి ఆస్కారముంటుంది. ప్రభుత్వానికి ఏదైనా ఒక ప్రాజక్టుని పూర్తి చేయాలని ఉంటే డబ్బు లేకపోయినా, ఇంటర్నల్ ఫైనాన్సింగ్‌తో ప్రాజక్టు పూర్తి చేస్తారు. కొన్ని ప్రాంతాలలోని ప్రాక్టుల విషయంలో ప్రభుత్వం చిన్నచూపు చూస్తే, వాటిని పట్టించుకోకుండా పోతే, ఆయా ప్రాంతాలవాసులలో ఇటువంటి భావనలు కలుగడం జరుగుతుందని, వారు ఇన్‌సెక్యూరిటీ గా ఫీలౌతారన్న భావనని గౌరవ సభ్యులందరూ అంగీకరిస్తారని అనుకొంటున్నాను.

ఎడ్యుకేషన్ విషయానికి వస్తే, స్కూల్స్, కాలేజీలు ఏ ప్రాంతములో ఎన్నెన్ని ఉన్నాయో మనందరకూ తెలుసు. అధ్యాపకులు ఏ విధంగా ఉన్నారో, రేషియో వైజ్ గ్రాంట్ ఇన్ ఎయిడ్ చూస్తే, తెలంగాణా ప్రాంతానికి సంవత్సరానికి 40% గ్రాంట్ ఇన్ ఎయిడ్ రావాల్సి ఉండగా కేవలం 25% మాత్రమే గ్రాంట్ ఇన్ ఎయిడ్ వస్తున్నది. లిటరసీ రేటు చూస్తే, తెలంగాణా ప్రాంతములో 37.02% ఉంది. కోస్తా ఆంధ్రాలో 46.22%, రాయలసీమలో 44.96% గా ఉంది. దీని విషయమై కాన్‌సెన్‌ట్రేషన్ పెడితే అగ్రిమెంట్ ప్రకారంగా ఎంత ఎంటైటిల్‌మెంట్ ఉంటుందో, అది జరగాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

అగ్రికల్చర్, ఇరిగేషన్‌తో ఇమిడి ఉంది. కాబట్టి, ఇరిగేషన్ అభివృద్ధి జరిగితే, వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది. అగ్రికల్చర్ క్రెడిట్ విషయాలను పరిశీలిస్తే, డిస్ట్రిక్ట్ సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకు ద్వారా, షార్ట్‌టర్మ్ లోన్స్, అపెక్స్ బ్యాంకు ద్వారా లాంగ్ టర్మ్ లోన్స్, షెడ్యూల్డు కమర్షియల్ బ్యాంకుల ద్వారా వచ్చే అగ్రికల్చర్ క్రెడిట్ చూస్తే, తెలంగాణా ప్రాంతములో 40 శాతానికి గాను 22% గా ఉంది. అంటే అసలిక్కడ ఎంకరేజ్‌మెంట్ లేదనే విషయాన్ని చెప్పక తప్పదు.

పరిశ్రమలు తెలంగాణా ప్రాంతములో చెప్పుకోతగ్గ పరిశ్రమలు రాకపోగా, గతంలో ఉన్నవి కూడా పోయాయి. అంజాహిమిల్స్ వరంగల్‌లో, సర్‌సిల్క్ సిర్‌పూర్‌లో, అంతర్గామ్ స్పిన్నింగ్ మిల్స్ అదిలాబాద్‌లో, డి.బి.ఆర్. మిల్స్ హైదరాబాద్‌లో, ఆల్విన్ ఫ్యాక్టరీ, హైదరాబాద్‌లో, ఎఫ్.సి.ఐ. రామగుండంలో మూసివేయడం జరిగింది. గత కొద్ది రోజుల క్రితమే, నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రయివేటు పరం చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. మేము ఈ ఫ్యాక్టరీని ప్రయివేటు పరం చేయవద్దని ఎంతో దీనంగా వేడుకొన్నా మీరు వినలేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ, తెలంగాణా ప్రాంతంలోని నిజామాబాద్ జిల్లాలోని షక్కర్ నగర్‌లో1936వ సంవత్సరంల ప్రారంభించబడింది. సౌత్ ఈస్ట్ ఏసియాలో మొట్టమొదటి ఫ్యాక్టరీ ఇది. దీనికి గొప్ప చరిత్ర ఉంది. వేలాది ఎకరాలు దీని క్రింద ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీ ద్వారా వచ్చిన లాభాలతో, సుమారు 8 ఫ్యాక్టరీలను కోస్తా ఆంధ్రా, తెలంగాణా, రాయలసీమ జిల్లాలలో పెట్టడం జరిగింది. హిందుపూర్‌లో మెకానికల్ యూనిట్‌ని పెట్టారు. ఎందుకు పెట్టారో నాకైతే అర్థం కాలేదు. ఇవన్నీ మూతపడ్డాయి. ఈ ఫ్యాక్టరీలను మోడ్రనైజ్ చేయమని, రక్షించమనీ, రెండు డిస్టిలరీలు వయబిలిటీలో ఉన్నాయని, ఈ ప్రాంతానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని చెప్పినా పట్టించుకోలేదు. చెరుకు సప్లయి చేసిన రైతులకు పేమెంట్ ఇవ్వలేకపోతున్నారు. ఇంత చిన్న చూపు ఈ ప్రాంతం పైన ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఈ ప్రభుత్వం కొత్త స్టయిల్ నేర్చింది. మొదట యూనిట్‌లకు కావాల్సిన వనరులు ఇవ్వకపోవడం, వాటిని సిక్ చేయడం, అటు పిమ్మట ప్రయివెటైజ్ చేయడం జరుగుతోంది. బ్రహ్మాండమైన చమత్కారాన్ని ప్రదర్శిస్తోంది. ఇవి వరల్డ్ బ్యాంకు చేస్తున్న అడ్వయిజ్‌లో ఏమిటో నాకర్థం కావడం లేదు. విద్యుచ్ఛక్తి రేట్లను పెంచి వరల్డ్ బ్యాంకు వారు స్టేట్‌మెంట్ ఏమిచ్చారంటే, వ్యవసాయదారులను ఆదుకోవాలి, వ్యవసాయదారుల వెన్నుతట్టాలి, వ్యవసాయదారులకు కావాల్సిన సహాయం అందించాలని చెప్పారు. మరి పరిశ్రమల పరిస్థితి చూస్తే ఈ విధంగా ఉంది.

తెలంగాణా ప్రాంతములో నిజామ్ కాలంలో వేసిన రైల్వేలైన్ హైదరాబాద్ – మన్మాడ్ మీటర్ గేజీ అలాగే ఉంది. మహబూబ్‌నగర్ – కర్నూలు లైన్ బ్రాడ్ గేజీ చేయడం జరిగింది. బొంబాయి తో, హైదరాబాద్‌ని లింక్ చేయాలని పదే పదే వేడుకొంటున్నాను. ముఖ్యమంత్రి గారు చెపితే కేంద్రములో కాదనేవారే లేరు. కాబట్టి మీరు ఈ విషయాన్ని చెపితే ఈ ప్రాజక్టు ఓ.కే ఔతుంది. ఒకవేళ మన్మాడ్ లైన్ ముత్కేడ్ మహారాష్ట్ర వరకు వచ్చింది. అది బ్రాడ్‌గేజీ అయితే హైదరాబాద్‌తో నిజామాబాద్ జిల్లా బిజినెస్ పరంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది. 1993వ సంవత్సరంలో పెద్దపల్లి టు నిజామాబాద్ లైన్ వేశారు. అది నార్త్ ఇండియాతో లింక్ ఉంది కాబటే వేశారు. ఖాజీపేట లైన్ అంత పెద్దదిగా ఉందంటే గత్యంతరం లేక సౌత్ మరియు నార్త్ కి లింక్‌గా ఉంటది కనుకనే ఆ లైన్ డెవలప్ చేశారు. తెలంగాణా ప్రాంతములో, బీబీనగర్ ఒకే ఒక పెద్ద లైన్ వచ్చింది. అదీ ఎందుకిచ్చారంటే గుంటూరు – విజయవాడలను లింక్ చేయడానికని మనవి చేస్తున్నారు. మేము మీరు ఎక్కడెక్కడ లైన్స్ వేసినా మేము కాదనము. తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి గాను ఇక్కడ కూడా కొన్ని లైన్స్ వేసి అభివృద్ధి చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఈ ప్రాంతానికి కేటాయించిన బడ్జెటుని పూర్తిగా మీరు ఖర్చు చేయాలా ? వద్దా ? దీంట్లో మీరు జాప్యం చేస్తే, ప్రజలు క్షమించరని తెలియజేస్తున్నాను.

ఎంప్లయిమెంట్ విషయానికి వస్తే, సుమారు 15 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలని ఉంటే జంటిల్‌మెన్ అగ్రిమెంట్ ప్రకారంగా కానీ, 6 పాయింట్ ఫార్ములా ప్రకారంగా గానీ సుమారు 6 లక్షల ఉద్యోలు తెలంగాణా ప్రాంతం వారికి రావాలి. కనీసం మూడున్నర లక్షల మంది ఉద్యోగులు కూడా తెలంగాణాలో లేరు. ఒక జి. ఓ. విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. జి.ఓ.ఎం.ఎస్. నెం.610, తేదీ. 30.12.1985 లో ప్యారాగ్రాఫ్ నెం.5, as per the terms of agreement, the following orders are issued. The employees allotted after 18-10-1975 to Zone V and VI in violation of zonalisation of local cadres under the Six Point Formula will be repatriated to their respective Zones by 31-03-1986 by creating supernumery posts wherever necessary. ఇది ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడుడు లోయర్ లెవల్ క్యాడర్ కుడా ఆంధ్రా ప్రాజక్టులకు తీసుకువచ్చి తెలంగాణా ప్రాజక్టుల్లో టోటల్‌గా నింపినప్పుడు పెద్ద రియాక్షన్ వస్తే అప్పుడు ఇష్యూ తీశారు. ఈ ఇష్యూ ఇంప్లిమెంట్ అయినది. ఎంతవరకు యింప్లిమెంటయినదన్న విషయం ప్రభుత్వానికి బాగా తెలిసే ఉండాలి. ఈ రకమైనవి జరుగుతున్నాయి.

పవర్ విషయానికి వస్తే, మ్యాగ్జిమం పవర్ జనరేషన్ తెలంగాణాలో ఉంది. కోల్ అవేలబిలిటీ తెలంగాణాలో ఎక్కువగా ఉండడం వల్ల, సింగరేణి సంస్థ ద్వారా మ్యాగ్జిమం జనరేషన్ ఉంది వి.టి.పి.ఎస్. ముద్దనూరుల ద్వారా కూడా బాగానే ఉంది. నిజామాబాద్ జిల్లా రామగుండానికి టెయిల్ ఎండ్ లో ఉంది. నిజాంసాగర్‌కి క్లోజ్ అయ్యింది. టోటల్ సమస్య ఎలక్ట్రిసిటీ పైన బోరు బావుల పైన ఆధారపడిన జిల్లాలు కనీసం 250 థర్మల్ పవర్ స్టేషను గోదావరి నది ఒడ్డున పెడదామనే ఆలోచన ప్రభుత్వానికి వచ్చిందా ? ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఇది ‘ చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లుగా ’ ఉంది.

ఉ.10.50

ఈ ప్రాంతాలకు టోటల్ డెవలప్‌మెంటును పట్టించుకోకుండా పోతున్న విషయాలను గ్రహించాలి. బి.పి.ఎల్ వారికి రామగుండంలో థర్మల్ పవర్ స్టేషనును యిచ్చారు. అది యిచ్చి కూడా 5, 6 సంవత్సరాలు అయింది. అయినా యిప్పటికి కూడా అది మొదలు కాలేదు. దానికి కారణాలు పరిశీలించి , దానిని తొందరలో చేయవలసిన అవసరం వుంది. అదేవిధంగా రాజకీయాలను చూడండి. ప్రపంచ బ్యాంకు నుంచి సుమారు రూ. 40 వేల కోట్లను మన రాష్ట్ర ప్రభుత్వం తెచ్చింది. గత 5 సంవత్సరాలలో రూ. 20 కోట్లు, 30 కోట్లు అంటున్నారు. అప్పు రాష్ట్రానికంతటికోసం తెచ్చింది కానీ డెవలప్‌మెంట్ మాత్రం కొన్ని ప్రాంతాలలో మాత్రమే జరుగుతోంది. ఈ విధంగా చేయడం సమంజసం కాదు. అప్పు కట్టవలసిన బాధ్యత రాష్ట్ర ప్రజలందరిపైనా వుంటుంది. మరి ఈ విధంగా చిన్నచూపు చూడటం న్యాయం కాదు. ఈ విధమైన చర్చలు యిక్కడ చాలా సార్లు జరిగాయి. ముఖ్యమంత్రులు జవాబులు కూడా యిచ్చారు. కానీ పనులు జరగడంలో ‘ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్నట్లు ’ వుంది. ఏ రంగంలోనూ ఏవిధమైన కదలికలేదు. ఈ రాష్ట్ర అవతరణ సందర్భంలో చాలా అగ్రిమెంట్స్ వున్నాయి. కొన్ని చదవి వినిపిస్తాను. Sree bagh Agreement in 1937, Rayalseema and Costal Andhra regions, Getlemen Agreement on 20th February, 1956 between Andhra-Telangana Leaders - 14 Point agreement safeguarding the interests of Telangana people, The Public Employment Act, 1957 - enactment by the Parliament to provide protection to Telangana people in public employment. With the enforement of the new Act from 21st March, 1959 the Mulki Rules have ceased to operate in Telangana region, Issuance of the Presidential Order on 1st February, 1958 for the constitution of regional committee for Telangana region. In 1960 White paper on Telangana safe-guards. Systematic diversion of funds of Telangana - flouting of the norms -neglect in development ఆ తరువాత 1969లో యాజిటేషను వచ్చింది . ఆ విషయం మీకూ తెలుసు. On January 21, 1969 All Party Accord for protection of the service matters of employees, Challenging of GO - Supreme Court judgment dated 28th March, 1969 quashing the GO and also declaring Section 2 of 1957 PE Act as Ultra vires, Cabinet decision on March 30, 1969 to Central Government for restoration of safeguards - went unheaded - large scale unrest, Declaration of 8 Point programme on April 11, 1969, On 3rd October, 1972 Supreme Court judgment on Mulki Rules as valid. వెంటనే ఆంధ్ర యాజిటేషన్ మొదలైంది. Declaration of Six Point Formula in 1973 దీనిని బట్టి మనకు అర్థమయ్యేదేమంటే , ఈ రాష్ట్రాన్ని బలిమిటికి, మజబూరీకి నడిపిస్తున్నారు తప్ప, ఎవరి హృదయాలలలోనూ సంతృప్తి అన్నది లేకుండా పోయింది. ఈ విషయాన్ని మనం గ్రహించాలి. 1971లో పార్లమెంటు ఎన్నికలు జరిగినప్పుడు తెలంగాణా ప్రాంతంలో“ తెలంగాణా ప్రజా సమితి ’’ అనే పేరుతో ఎన్నికలు జరిగాయి. అందులో 14 సీట్లలో 10 సీట్లు గెలవడం జరిగింది. ఆనాడు నేను ఒక యువకునిగా, విద్యార్థినాయకుడిగా I took active role. సపరేట్‌గా వుంటే వుండే యిబ్బందులను ఎదుర్కొన్నాము. తరువాత చూస్తే ఈ అగ్రిమెంట్స్ అన్నీ ఫ్లాప్ అయిపోయాయి. ఆ తరువాత మూడు రీజనల్ కమిటీలు ఫార్మ్ అయ్యాయి. సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం, మూడు రీజనల్ కమిటిలు , ఆయా ప్రాంతాలలో వున్న డిఫికల్టీస్‌ను ప్రభుత్వం దృష్టికి తేవడం, అభివృద్ధి కొరకై పాటుపడడానికి అవకాశం వుండేది. 1983లో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత ఈ మూడు రీజనల్ కమిటీలను ఎబాలిష్ చేశారు. ఆ తరువాత రీజన్ వారీగా వారికి వున్న యిబ్బందులను గూర్చి చెప్పుకోవడానికి ఎటువంటి ఫోరమ్ లేకుండా పోయింది. నేను చెప్పిన విధంగా చాలా అన్యాయానికి తెలంగాణా ప్రాంతం వారు గురౌతున్నారు. ఏ రంగంలోనూ, ఏ విషయంలోనూ వారికి న్యాయం జరుగుతున్నట్లు కనపడటం లేదు. మరొక విషయం నిజామాబాదుకు చాలా గొప్ప చరిత్ర వుంది. పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారు 1956 మార్చిలో , 5 వ తారీకున అక్కడ జరిగిన

మీటింగులో ఒక ఎనౌన్స్‌మెంట్ చేశారు about formation of Andhra Pradesh and it came into being on 1st November, 1956. మా సురేష్ రెడ్డిగారి తాతగారు చౌటుపల్లి హనుమంత రెడ్డిగారు, భారత సేవక్ సమాజ్ , ఆయన గొప్ప ఫ్రీడం ఫైటర్, కాంగ్రెసు నాయకుడు, ఆయన అక్కడ ఒక మీటింగు పెట్టడం జరిగింది. ఆ పబ్లిక్ మీటింగులో ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరుగుతుందని మీరు, దానికి సహకరించాలనీ అన్నారు. I hand over an innocent girl to a naughty boy. I hope he will take care of this innocent in the best way possible, if not, this innocent girl can part with any time. ఈరోజు జరుగుతున్న విషయాలన్నింటినీ మనం గమనించినట్లయితే, ముఖ్యంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లెవల్‌లో దేశ పరిస్థితులను చూస్తే, దేశంలో చిన్న రాష్ట్రాల ఆలోచన చేస్తున్న దృష్ట్యా మరచి పోయిన వారికి కూడా ఈ రోజు తెలంగాణా వారికి మా హక్కులను గూర్చి అడిగేందుకు, ప్రత్యేక రాష్ట్రాన్ని అడిగే పరిస్థితి డెవలప్ అవుతున్నది. తెలంగాణాకు సంబంధించిన నాయకునిగా, ప్రతినిధిగా నాకు ఎటువంటి కన్విక్షన్ ఉఇజ్చిట్ట ఉఛఝూౌాఫీ నేను ఎమోషనల్‌గా చెపుతున్నాను. నేను ఇంటిగ్రేషనిస్ట్‌గా చాలా పోరాడాను. కానీ నాకు ఈ రోజు ఆ విశ్వాంసం లేదు. ఇవన్నీ చూసిన తరువాత, ప్రభుత్వ ఆలోచనలను చూసిన తరువాత ఈ ప్రాంత ప్రజలు విద్యార్థులు, మేధావులు, జనులు అందరూ కూడా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని కోరే పరిస్థితి వుంది. నిజానికి ఈ ప్రాంత ప్రజలు ఎవరికీ వ్యతిరేకం కాదు. ఈ రోజు ఆంధ్ర నుంచి యిక్కడికి వచ్చి సెటిల్ అయిన వారు , ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి సెటిల్ అయిన వారు యిక్కడ చాలా మంది వున్నారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంగా వస్తే తప్పు లేదన్న ఆలోచన ఈ రాష్ట్రానికి సంబంధించిన వారంతా ఫీల్ అవుతున్నారు. మా సొంత జిల్లా కృష్ణా, గుంటూరుల నుంచి యిక్కడికి వచ్చి సెటిల్ అయిన జనాభా కనీసం లక్ష మందికి పైగా వున్నారు. వారు ఈ రోజు దీని గూర్చి చర్చిస్తున్నారు. నిజామా బాద్ పరిసిస్థితి ఎలా వుందంటే అక్కడ ఇరిగేషన్ లేక, పవర్ లేక ఆందోళన చెందుతున్నారు. అదే విధంగా రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆలోచించే పరిస్థితి వచ్చింది. ఆత్మ గౌరవం గురించి మాట్లాడే వారికి ఆత్మగౌరవం గురించి ఆలోచిస్తే కేవలం తెలుగు వారికి ఒక్క రాష్ట్రమేనా అని, వారికి ఈ డెమొక్రసీలో 2 రాష్ట్రాలు వున్నా తప్పు లేదనే ఆలోచనకు వారు వస్తున్నారు. దీనికి కారకులం మనమేనని మనందరికీ తెలుసు. ప్రజలను అనుకుంటే లాభం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా మొత్తం ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయే పరిస్థితి వచ్చింది. టోటల్ ఇన్ సెక్యూరిటీ గా వుంటున్న ఈ పరిస్థితులలో మనం సూచనలు యిచ్చి, ఈ విధంగా చేస్తే బాగుంటుందని చెప్పాలి. కానీ నాకు ఏమీ విశ్వాసం లేదు. దీనికన్నా బెస్ట్ రెమిడీ తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రంగా యిచ్చినట్లయితే, ఈ రెండు తెలుగు రాష్ట్రాల వారు ప్రేమాభిమానాలతో,ఇచ్చిపుచ్చుకోవడాలతో, సుఖ సంతోషాలతో , సకల సంపదలతో వుండాలని ఆకాంక్షతో వుండటం మంచిది. ఈ విషయాన్ని మంత్రులు, గౌరవ సభ్యులు అందరూ గ్రహించాలని మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.00

రెండు రాష్ట్రాలు కూడా తెలుగు రాష్ట్రాలుగా కాపాడుకోవాలని కోరికతో ఆకాంక్షతో ఈ చట్ట సభలో ఉన్న గౌరవ శాసన సభ్యులు అందరూ గమనించాలని చెప్పి నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి:అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మొన్నటిరోజు అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి పరిస్థితులు స్వయంగా వీక్షించడానికి పర్యవేక్షణ చేయడానికి ఉన్నటువంటి రైతులను ఆదుకోడానికి చాలా హడావుడిగా మంచి సదుద్దేశ్యంతో మా జిల్లాను సందర్శించారు. అక్కడ చేస్తున్నటువంటి పనులు ఎంతవరకు ఆ పంటను రక్షించే దానికి తీసుకున్న చర్యలు ఏమిటి? ముఖ్యమంత్రిగారు దయచేసి ఒక్క నిముషం ఈ సభలో స్టేటుమెంటు ఇవ్వాలని కోరుతున్నాను. ఇది ఒక క్యాన్సర్ మాదిరిగా చాలా వేగవంతంగా పంటను నాశనం చేసేటటువంటి పరిస్థితిలో వుంది. ఈ చర్చ ముఖ్యమైనది కాని దానితో దీనితో కంపేర్ చేసుకుని అక్కడ ప్రతి నిముషం కూడా చాలా బాధాకరమైనటువంటిది ప్రమాదకరమైనటువంటిది ఈ చర్చ ఎంత సేపైనా సాగించుకోవచ్చు ఒక్క 5 నిముషాలు లేటు అయినంత మాత్రాన కొంప మునిగేటటువంటి ప్రమాదం లేదని అక్కడ

మాత్రం కొంప్ప మునిగిపోతోంది. ముఖ్యమంత్రిగారు ఈ విషయమై సవివరంగా సభకు తెలియచేయాలి తద్వారా ప్రజలందరికి తెలియచెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:అధ్యక్షా, ముగ్గురు మంత్రులు, సైంటిస్ట్సు అందరూ అక్కడే ఉన్నారు. మెటిరీయల్ పంపించాము. ప్రతి రోజు ఆల్ పార్టీస్ మీటింగ్ పెట్టి అందరితో మాట్లాడి అక్కడ నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ రోజు మధ్యాహ్నం నేను సమాచారం తెప్పించి మీ ముందర పెడతాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఏర్ప డి 44 సంవత్సరాలు గడిచిపోయినా ఇంతటి సుదీర్ఘ కాలంలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో కాంగ్రేస్, తెలుగుదేశం ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని అవలంబించి స్వార్ధపూరిత రాజకీయాలతోటి ప్రజల ఆశయాలు ఆకాంక్షలను ఎండమావులుగా మార్చినారని నేను భావిస్తున్నాను. ఒకవైపు అపూర్వ నదీజలాలు సముద్రం పాలవుతుంటే మరో వైపు గ్రామాల్లో కటిక దారిద్ర్యం తాండవిస్తుంది చెప్పి నేను భావిస్తున్నాను. త్రాగడానికి నీరు లేకపోవడం, వర్షం మీద ఆధారపడి వ్యవసాయం లోఓట్టేజి కారణంగా రైతులకు నష్టాలు వ్యవసాయ ఉత్పత్తులకు కావలసిన ధర రాకపోవడం గ్రామీణ ఉపాది అవకాశాలు లేకపోవడం, ఈ యొక్క ప్రాంతాలలో 70 శాతం మంది నిరక్షరాస్యత బాలబాలికల్లో మూడింట రెండు వంతులు స్కూలుకు వెళ్లకపోవడం జరుగుతున్నది. రోజురోజుకు బాలకార్మికుల సంఖ్య పెరగడం యువకుల్లో నిరుద్యోగం నిరాశా నిస్పృహ ఇవి అన్నీ పెరగడం ,దీనితో ఇతర రాష్ట్రాలకు పనుల కోసం నిరంతరం వలస, ఇదే నేటి వెనుకబడినటువంటి తెలంగాణా నిజ చిత్రం అని చెప్పి నేను భావిస్తున్నాను. ఈ రోజు వెనుకబడినటువంటి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలో ఉన్న తాండాలను మనం చూసినట్లయితే వారు కన్నటువంటి శిశువులను అమ్ముకునే పరిస్థితి వచ్చింది. ఇంతకు ముందే మనం అసెంబ్లీలో డిస్‌కషన్ చేశాము. దేవరికొండలో ఉన్నటువంటి తాండాలలో బీదరికం నుంచి బయట పడడం కొరకు వారి, వారి శిశువులను అమ్ముకునే పరిస్థితి చూసినప్పుడు ఎంతో అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నాము. మేము ఎంత దారిద్ర్యంతో కొట్టిమిట్టాడుతున్నామో అని అర్థం అవుతుంది. ఇప్పుడు 21వ శతాబ్దంలోకి వచ్చాము. 21వ శతాబ్దంలో కూడా తినడానికి తిండి లేక బట్టలేక బ్రతకడం కొరకు పిల్లలను అమ్మే పరిస్థితికి వచ్చాము అంటే ఏరకమైన అధ్వాన్న పరిస్థితిలో ప్రజలు ఉన్నారో మనం ఆలోచించాలి. మనం ఒకవైపు స్వర్ణాంధ్రప్రదేశ్ అంటున్నాము ఇంకొక వైపు ఈ కుగ్రామాలలో ఉన్నటువంటి తాండాలలో మనయొక్క శిశువులను అమ్ముకునే పరిస్థితి ఉంటే ఏ రకంగా ముందుకు తీసుకు వెళతాము ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇక్కడ వెనుకబడిన ప్రాంతం అయితే అటు రాయలసీమలో వర్షపాతంలేక నదీ జలాలు సక్రమంగా లేక త్రాగునీరు లేకుండా కష్టాలు పాలు అవుతున్నారని మనవిచేస్తున్నాను. ఉత్తరాంధ్రలో నైసర్గిక వనరులు ఉన్నా అభివృద్ధి జరగనందువల్ల యువకులు కలకత్తా వెళ్లి రిక్షాలు త్రొక్కుకొనే పరిస్థితి ఏర్పడ్డది. ప్రకాశం జిల్లాలో కొన్ని గ్రామాల్లో ముసలి వాళ్లు, పిల్లలు తప్ప ఇంకా ఎవరు కన్పించరు. ఆ రకమైన పరిస్థితులు ఎందుకు వచ్చాయి మనం ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఈ తెలంగాణా అభివృద్ధికి ఉద్దేశించిన పెద్ద మనుష్యుల ఒప్పందం ఏర్పరుచుకున్న తరువాతనే ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. వాటిల్లో ప్రముఖంగా ఏమి ఉన్నాయి, వాటిని ఎంతవరకు అమలు చేశాము, ఏరకంగా గండి కొట్టినాము ఒకసారి మనం ఆలోచించుకోవసిన అవసరం ఉన్నది. ఈ పెద్ద మనుష్యుల ఒప్పందంలో ఈ పరిపాలన వ్యయం ఎంత ఉంటుంది ఈ ప్రాంతాల నుండి వచ్చే వనరులు సెక్రటేరియట్, ఆఫీసర్సు ఎక్స్‌పెండిచర్ 2:1 రేషియోలో ఖర్చు పెట్టుకోవాలని మిగిలినటువంటి వనరులు ఈ ప్రాంతంలోనే ఖర్చు పెట్టుకోవాలని ఒప్పందం చేసుకున్నారు.

ఉ.11.10

ఎందుకు ఈ విషయం వచ్చిందంటే తెలంగాణా ప్రాంతంలో ఆనాడు ప్రొహిబిషన్ లేకుండింది. కాబట్టి ఆబ్కారీవల్ల ఎక్కువ ఇన్‌కం వచ్చేది. ఆ ఇన్‌కం ఇక్కడే ఖర్చుపెట్టాలనే ఉద్దేశంతోనే ఈవిధంగా పేర్కొనటం జరిగింది. ఇక్కడ ఉన్న విద్యాసంస్థల్లో ఇక్కడ ఉన్నవారికే వాటిల్లో చదువుకునే అవకాశం ఉండేది. మొత్తం రాష్ట్రంలో ఉండేటువంటి విద్యాసంస్థలో మూడింట ఒక వంతు వాటిల్లో

ఇక్కడ ఉన్నవారికే సీట్లు ఇవ్వాలి. ఎంత అవకాశం ఉంటే అంత, ఏదైతే సరైనదో, ఏదైతే లాభదాయకంగా ఉంటుందో దానిని అమలుచేయాలని ఆ రోజే అనుకున్నారు. తెలంగాణా జిల్లాలో ఉండే అందరు ఎమ్.ఎల్.ఎ.లతో కలసి ఒక ప్రాంతీయ మండలిని ఏర్పాటుచేయాలని, అది ఈ ప్రాంతానికి సంబంధించిన ప్రణాళిక రూపకల్పన చేయటంతోపాటు వ్యవసాయం, ఇండస్ట్రీ, ఉద్యోగాలు మొదలైన వాటి విషయంలో ప్లాన్ చేసే అధికారాలు కల్పించాలని ఆ రోజు నిర్ణయంచేయటం జరిగింది. ఇక్కడ ఉండే వ్యవసాయ భూములు లేక ఏ భూములైనా ఈ ప్రాంతీయ మండలి అనుమతి లేనిదే ఎవరూ కొనగూడదని ఆ అగ్రిమెంట్‌లో ఉంది.

రాజకీయంగా కూడా కొన్ని అంశాల్లో ప్రాతినిధ్యం ఇవ్వాలని పేర్కొనటం జరిగింది. ఈ ప్రాంతం వారెవరైనా ముఖ్యమంత్రి అయినట్లయితే అవతల ప్రాంతం వారికి ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని, అవతలి ప్రాంతం వారెవరైనా ముఖ్యమంత్రి అయితే ఈ ప్రాంతం వారికి ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని, అంతేకాకుండా మినిస్ట్రీ ఫార్మేషన్‌లో కూడా 3:2 రేషియో పాటించాలని పెద్దమనుష్యుల ఒప్పందంలో అనుకున్నారు. కాని ఆ తరువాత జరిగిన డెవలప్‌మెంట్ చూస్తే వీటిని ఎక్కడా పాటించినట్లు కన్పించలేదు. అందువలననే 1969-73 మధ్య కాలంలోని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్ట్‌లో ఈ ప్రాంతంనుండి వచ్చిన వనరులలో 5 శాతం అవతలి ప్రాంతాలకు తీసుకెళ్లి ఖర్చుచేయటం జరిగుతుందని చెప్పారు. అందువల్ల ఈ ప్రాంతంలో డెవలప్‌మెంట్ తగ్గిపోయింది. దానివల్ల మేము నష్టపోయామనే విషయం స్పష్టంగా తెలుస్తోంది.

ఇక్కడ ఆనాడు 35.8% జనాభా ఉండగా దానిని 33.3% క్రింద లెక్కనేయడంవల్ల 2% తక్కువ నిధులు తెలంగాణా ప్రాంతానికి వచ్చాయి. దానివల్ల కొన్ని కోట్ల రూపాయలు ఇక్కడ ఖర్చుచేయకుండాపోయాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 275 ప్రకారం వెనుకబడిన ప్రాంతాలను ముందుకుతీసుకుపోవటానికి అవకాశం ఉంది. ఉద్యోగాలు లభించటంలేదని, పట్టణాల్లో కూలి దొరకటంలేదని, పల్లెలలో నివసించేవారికి మాత్రమే కూలి దొరికే అవకాశం ఉందని, ఈ ప్రాంతానికి ప్రత్యేక నిధులు మంజూరుచేయాలని ఆర్థిక ప్రణాళికా సంఘంను కోరి అప్పుడు ఉన్నప్రభుత్వాలు తెలంగాణా ప్రాంతాన్ని అడ్డంగాపెట్టుకుని, ఇక్కడ ఉన్న పేదరికాన్ని అడ్డంగాపెట్టుకుని ఆర్టికల్ 275 క్రింద నిధులు తీసుకురావటం జరిగింది. ఇక్కడి ప్రజల పేరుచెప్పి ఆ నిధులు తెచ్చారు కాని ఖర్చుపెట్టటం ఇక్కడ ఖర్చుపెట్టలేదు, తద్వారా ఈ ప్రాంతం అంతా వెనుకబడిపోయిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతంగా ఈ ప్రాంతం మిగిలిపోయినందున కాంపిటీషన్‌లో మిగిలిన ప్రాంతాలతో వీరు పోటీపడలేకపోయారని ఈ సందర్భంగా చెప్పకతప్పదు.

రాజకీయంగా యాజిటేషన్స్ వచ్చాయి, ముల్కీ రూల్స్ వచ్చాయి. సుప్రీంకోర్టు ముల్కీ రూల్స్ ఇంప్లిమెంట్ చేయటానికి వీల్లేదంటే ఆనాడు ఉద్యమం వచ్చింది. ఆ తరువాత దాని ప్లేస్‌లో 6 సూత్రాల పథకం వచ్చింది. కనీసం ఆ ఆరు సూత్రాల పథకాన్ని అయినా సరిగా అమలుచేశారా అంటే అదీ లేదు. ఆ ఆరు సూత్రాల్లో ఒకటి, రెండు సూత్రాలు చెప్పదలచాను. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధితోపాటు రాజధానిని కూడా నిర్ణీత పద్ధతిలో అభివృద్ధిపరచటానికి నిధులు కేటాయించటం, వెనుకబడిన ప్రాంతాలవారికై రాష్ట్ర స్థాయి ప్రణాళికాసంఘం, మరియు వివిధ ప్రాంతాలకు ఉపసంఘాలు ఏర్పాటుచేయటం అందులో కొన్ని. ఇది కూడా జరగలేదు. అదేరకంగా ఈ ప్రాంతంలో ఉండేటువంటి ఉద్యోగులకు ప్రమోషన్స్‌లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ ఆరు సూత్రాల పథకంలో ఉంది. గజెటెడ్ స్థాయివరకు వారికి ప్రమోషన్స్‌లో ప్రాధాన్యత ఉండాలని చెప్పారు. తెలంగాణా ప్రాంతీయ కమిటి ఒకటి వేయాలని చెప్పారు. కాని ఉన్న తెలంగాణా ప్రాంతీయ కమిటీని రద్దుచేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో తెలంగాణా ప్రాంతానికి చెందిన ఆదాయవ్యయాలు ప్రతేకంగా చూపించాలనే పద్ధతి ఉండేది. దానికి కూడా స్వస్తిపలికారు. రాష్ట్ర స్థాయి ప్లానింగ్ బోర్డ్‌ను, వెనుకబడిన ప్రాంతాల ఉపసంఘాలను కూడా రద్దుచేశారు. ప్రాముఖ్యత కలిగిన రంగాలైన ఇరిగేషన్, ఎడ్యుకేషన్, ఎలక్ట్రిసిటీవంటి వాటిల్లో ఇక్కడ ఉన్నవారికి ఏరకంగా అన్యాయం జరిగిందో మనం ఒక్కసారి ఆలోచించాలి.

నదీజలాల పంపిణీ విషయంలో బచావత్ అవార్డ్ ప్రకారం ఈ రాష్ట్రానికి వచ్చిన మొత్తం నీటివనరుల్లో ఎవరెవరు ఎంతెంత వాడుకోవాలనేది స్పష్టంగా చెప్పటం జరిగింది. కోస్తా ఆంధ్రకు 1752 టి.ఎం.సి.లు, తెలంగాణాకు 979.86 టి.ఎం.సి.లు వాడుకోవాలని ఆనాడు వారు చెప్పటం జరిగింది. కాని వాస్తవంగా మనం వాడుకున్నది చూస్తే కేవలం 261.58 టి.ఎం.సి.లు మాత్రమే. కేటాయించిన మొత్తంలో 26.7% నీటిని మాత్రమే మనం వాడుకుంటుండగా 73.3% సముద్రంలో కలసిపోతున్నాయి. ప్రాజెక్టులు రూపకల్పన చేయటంలోనే ఈ పేచీలు ప్రారంభమయ్యాయి. 1954లో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ రూపొందించినప్పుడు నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో మొదటి పంటకు 6.75 లక్షల ఎకరాల్లో రెండవ పంటకు 1.2 లక్షల ఎకరాల్లో నీరందించాలని నిర్ణయించటం జరిగింది.

ఉ.11.20

కాని ఆ తర్వాత జరిగిన డెవలప్‌మెంట్స్‌ను చూసినట్లయితే, 141 టిఎంసి లకు గాను దాన్ని కేవలం 106 టిఎంసి లకు తగ్గించడం వల్ల మూడు లక్షల ఎకరాలు ఈ తెలంగాణా ప్రాంతంలో సాగులోకి రాకుండా చేశారని చెప్పదలుచుకున్నాను. ఈరోజు తెలంగాణా ప్రాంతంలో వుండే చెరువులను చూసినట్లయితే, ఇక్కడ కొన్ని వేల చెరువులున్నాయి . 1956-57 నాడు ఉన్న పరిస్థితిని ఈరోజున్న వున్న పరిస్థితిని చూసినట్లయితే, 70 నుంచి 80 శాతం చెరువులు పూడికతో నిండివున్నాయి, మరమ్మత్తులు లేక, కాలువలు సక్రమంగా నిర్మాణం చేయకపోవడం వల్ల చాలా వరకు సాగు తగ్గిపోయి ఈ పరిస్థితి ఏర్పడింది . ఇది నేను చెబుతున్నది కాదు, గవర్నమెంటు వారు ఇచ్చిన స్టాటిస్టిక్స్‌లో చాలా స్పష్టంగా కనిపిస్తోంది . మనం శ్రీరాంసాగర్ చూసినట్లయితే, దాన్ని 1954 లో ప్లాన్ చేసి 1963లో ప్రారంభం చేశారు. ఇప్పటికి 37 సంవత్సరాలు పూర్తయింది కాని ఈరోజు వరకు మొదటి దశ కూడా పూర్తి కాలేదంటే అది ఎంతో శోచనీయమైన విషయం . ఇది తప్ప ప్రపంచంలో ఏ ప్రాజెక్టు కూడా ప్రారంభం చేసిన తర్వాత మొదటి దశ కూడా పూర్తి కాకుండా వుండదని భావిస్తున్నాను. పరిస్థితులు ఈవిధంగా వుంటే, తెలంగాణా వెనుకబాటుతనాన్ని ఏవిధంగా ఏవిధంగా బాగుచేస్తారని ప్రభుత్వాన్ని అడగదలుచుకున్నాను. ఒకవైపు మొదటి ఫేజ్ ఆ రకంగా వుంటే, రెండవ ఫేజ్, ఫ్లడ్‌ఫ్లో కెనాల్ సంగతి సరేసరి . ఉన్నత స్థాయిలో వున్న వారందరూ వస్తున్నారు, శంఖుస్థాపన చేస్తున్నారు, ప్రధానమంత్రి చేశారు, ముఖ్యమంత్రులు చేశారు, కాని వాటిని డెవలప్ చేయడానికి, అమలు పరచడానికి ఏ రకమైన చర్యలు తీసుకోలేదు. లేటెస్ట్‌గా ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా దానికి ప్రాపర్‌గా ఎలోకేషన్స్ చేయలేదని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. కరెంట్ విషయంలో కూడా కోస్టల్ ఆంధ్రాకు, తెలంగాణాకు చాలా వ్యత్యాసం వుంది . కాలువల కింద వున్న రైతులకు, తెలంగాణా రైతులకు చాలా వ్యత్యాసం వుంది . తెలంగాణాలో వుండే రైతులు పంట పండించుకోవాలనుకుంటే, లక్ష లేకపోతే లక్షన్నర రూపాయలు ఖర్చు పెట్టుకుని బోర్ వెల్ వేసుకుని మోటర్ ఫిట్ చేసుకోవాలి. ఆ తర్వాత కరెంట్ దయ వుండి, భూమిలో నీళ్లు వుంటే అప్పుడు పంట పండించుకునే అవకాశం వుంది . ఇంత చేసిన తర్వాత ఎకరానికి అంతో ఇంతో పెట్టుబడి పెడితే, చివరకు ఆ పెట్టుబడి కూడా రాని పరిస్థితి వుంది . ఈవిధమైన పరిస్థితి కోస్టల్ బెల్ట్‌లో లేదు. అక్కడ నీరు పుష్కలంగా, అస్యూర్డ్ వాటర్ వుంటుంది కాబట్టి పంటలు ఎక్కువగా పండిస్తున్నారు. తెలంగాణా లో వుండే రైతులకు ఎప్పటికపుడు సమస్యలే తప్ప సక్రమమైన పరిస్థితి ఎప్పుడూ లేదని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. అందుకని ఎలక్ట్రిసిటీ ఛార్జీల విషయంలో అప్‌ల్యాండ్ ఏరియాకు, కాలువల క్రింద వున్న రైతులకు వ్యత్యాసం వుండాలని మనవి చేస్తున్నాను.

ఇక విద్యారంగం చూసినట్లయితే, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోనే చాలా స్పష్టంగా చెప్పారు. తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అతి తక్కువ విద్య వున్నటువంటి ప్రాంతం తెలంగాణా అని స్పష్టంగా చెప్పడం జరిగింది . ఒక్క హైదరాబాదును మినహాయించినట్లయితే, కేవలం 30-31 శాతం మాత్రమే ఈ తెలంగాణాలో అక్షరాస్యత వుంది . హైదరాబాదులో అక్షరాస్యత ఎక్కువ వున్న మాట వాస్తవమే . ఇచ్చిన లెక్కల ప్రకారం రాష్ట్రంలో ప్రతి వెయ్యి మందికి ఎంతమంది ప్రాథమిక విద్యను అభ్యసించిన వారున్నారనే విషయాన్ని ప్రాంతాల వారీగా చూస్తే, ఆంధ్ర కోస్టల్ బెల్ట్‌లో 84 వుంటే, రాయలసీమలో 93, తెలంగాణాలో కేవలం 48 మంది మాత్రమే వున్నారు. ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో ఆదర్శవంతంగా అయితే ప్రతి

వెయ్యి మందికి 150 మంది వుండాలి . దీన్ని బట్టి చూస్తే తెలంగాణా ఎంత వెనకబడి వుందో అర్థం అవుతోంది. అక్షరాస్యత, ప్రైమరీ ఎడ్యుకేషన్ తక్కువగా వున్నందువల్ల దాని ప్రభావం మిగతా సంపాదన మీద, ఎంప్లాయిమెంట్ మీద గణనీయంగా ఉంటుందని, దీనివల్ల ఇప్పటికే మిగతా ప్రాంతాలకు, తెలంగాణాకు చాలా వ్యత్యాసం కనిపిస్తోందని, సంపాదన విషయంలో కూడా బాగా గ్యాప్ వుందని ఈసందర్భంగా చెప్పదలుచుకున్నాను.

ఈరోజు తెలంగాణా మిగతా వెనుకబడిన ప్రాంతాలలో డెవలప్‌మెంట్‌కు సంబంధించి ముఖ్యమంత్రిగారు ఇచ్చిన రిపోర్టులోని నాలుగవ పేజీలో ఇచ్చంపల్లి ప్రాజెక్టు , దానికి సంబంధించిన అంతర్రాష్ట్ర పరిష్కారాలు అనే విషయం గురించి చెప్పారు. నేను మరొకసారి చెబుతున్నాను, ఈ ఇచ్చంపల్లి ప్రాజెక్టు అన్నది ఇంటర్ స్టేట్ డిస్ప్యూట్‌లో వుంది కాబట్టి మనం ఈరోజు ఆ ప్రాజెక్టును ఆ రకంగానే ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేసినట్లయితే 250 గ్రామాలకు పైగా ముంపుకు గురవుతాయి, అవి మన రాష్ట్రం లోనివి కూడా కావు, ప్రక్క రాష్ట్రానికి సంబంధించినవి . ముంపుకు గురయ్యే విషయం గురించి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయంలో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇటువంటి వాటిని అమలుపరచకుండా వుండేందుకు సుప్రీంకోర్టు స్టే ఆర్డర్స్ జారీ చేస్తోంది . మరొక వైపు చూస్తే ఈ ఇచ్చంపల్లి ప్రాజెక్టు ఎక్కువగా కరెంటుకు సంబంధించిన ప్రాజెక్టు కింద వుంది, అందులో మనకు వచ్చేది 26శాతం మాత్రమే . కాబట్టి మనం ఈ ప్రాజెక్టునుంచి ఎక్కువ స్థాయిలో నీటిని వినియోగం చేసుకోవాలంటే ఒక స్కీమును ఏర్పాటు చేసుకోవాలి. ఈప్రాజెక్టు సముద్ర మట్టానికి కేవలం 75 నుంచి 80 మీటర్ల ఎత్తులో వుంది, కాని తెలంగాణా ప్రాంతం 150 మీటర్ల ఎత్తులో వుంది . ఈ ప్రాజెక్టు లో నీటిని స్టోరేజ్ చేయాలంటే ఎక్కువ గ్రామాలు ముంపుకు గురవుతాయి. కాబట్టి ఇటీవల చేసిన ఆలోచనల ప్రకారం, ఇచ్చంపల్లి దగ్గర ఒక చిన్న *బ్యారేజీని నిర్మించి* అక్కడి నుంచి నీటిని లిఫ్ట్ చేయడానికి పాజిబిలిటీ వుంటుందని మన నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు పనులు చేస్తున్నాం, మిగతా స్టే ట్స్ తో మాట్లాడుతున్నాం, కమిటీలు వేస్తున్నామని రోజూ చదివే దండకంలా కాకుండా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును అమలుచేస్తే గ్రామాల ముంపు కూడా తక్కువగా వుంటుంది. ఈ స్కీమును ఇంప్లిమెంట్ చేయాలని చెప్పి భారతీయ జనతా పార్టీ తరపున సెమినార్లు, వర్క్‌షాపులు, ఎక్స్‌పర్ట్స్ ను పిలిపించడం, ఎప్పుడైతే ఈ నీటిని సద్వినియోగం చేసుకోగలుగుతామో, అప్పుడు ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లగలుగుతామని చెబుతున్నాం .

ఈరోజు తెలంగాణాకు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలంటే, గోదావరి జలాల సద్వినియోగం ఒక్కటే మార్గం, అదే అన్నింటికీ తారక మంత్రం అని చెప్పదలుచుకున్నాను. గోదావరి నదిలో ఈరోజు శ్రీశైలం నుంచి కాళేశ్వరం వరకు మధ్యలో నీళ్లు లేవు. కాబట్టి చిన్న చిన్న బ్యారేజీలను నిచ్చెనలాగా నిర్మించుకుంటూ పోతే నీటిని లిఫ్ట్ చేయడానికి అవకాశం వుంటుంది, గోదావరి నీళ్లు సముద్రం పాలుగాకుండా సద్వినియోగం చేసుకోవచ్చు, దానివల్ల 50 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది . ఆవిధంగా సాగులోకి వస్తే ఎకరానికి ఇద్దరు చొప్పున కోటి మందికి పని చేసుకునే అవకాశం దొరుకుతుందని మేము చెప్పడం జరిగింది . ఈ గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవడానికి కమిటీని వేశామన్నారు, దానికి వారే ఛైర్మన్‌గా వున్నామని చెప్పారు. కాని ఈ బడ్జెట్‌లో చూసినట్లయితే, అది ముందుకు పోవడానికి కావలసిన నిధులు మాత్రం కేటాయించ లేదనే విషయాన్ని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను.

ఉ.11.30

ఆ విధంగా ముందుకుపోవడానికి కావలసిన నిధులు కేటాయించలేదు. బడ్జెట్‌లో డబ్బులు పెట్టకుండా గోదావరి నీటిని సద్వినియోగం చేసుకుంటూ మనం ముందుకు పోతామంటే, ఏ రకంగా ముందుకు పోతామని అడుగుతున్నాను. ఈ యొక్క ప్రభుత్వం గోదావరి జలాల సద్వినియోగం కొరకు సరైన శ్రద్ధ చూపడం లేదని భావిస్తున్నాను. ఈ తెలంగాణాను ఏ రకంగా

ముందుకు తీసుకువెళతారు? ఏ విధంగా అభివృద్ధి చేస్తారని అడుగుతున్నాను. ఈ రిపోర్టు ఇచ్చారు. దీనిలో డీటెయిల్సు లేవు. ఏ ఏ సిటీలో ,ఏ ప్రాంతం వెనుకబడిందో, మీ రు చేస్తున్న ప్రయత్నాలు ఏమిటి? ఏమేమి చేస్తున్నారు? గత ప్రభుత్వం చేసింది ఏమిటి? మీరు ఏమి చేస్తున్నారు? ఈ వివరాలు ఇస్తారనుకున్నాను అవి ఏమి ఇవ్వలేదు. ఏఏ ప్రాంతానికి ఎంత ఖర్చు పెట్టారో ఇస్తారని అనుకున్నాను. వీటి విషయం ఇవ్వలేదు. ఈ వెనుకబడిన ప్రాంతాల విషయంలో కనీసం ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ క్రింద ఈ కార్యక్రమాలు చేపడతాము. ఈ టైమ్‌లో ప్రోగ్రామ్స్ పూర్తి చేస్తారనే విషయాలు చెబుతారని ఆశించాను. వారు ఇచ్చిన రిపోర్టులో డీటెయిల్స్ చెప్పారు. ఇది ఫలానా ప్రాజెక్టు కోసం తీసుకున్నాం, దీనిని ఫలానా టైమ్‌లో కంప్లీట్ చేస్తామని మాత్రం కమిట్ మెంట్ ఇవ్వలేదు. దీనిని ఆ విధంగా అభివృద్ధి చేస్తామని మాత్రం ఆ రిపోర్టులో ఇవ్వలేదు. కనీసం కొన్ని ప్రాజెక్ట్సు గురించైనా చెబుతారని అనుకున్నాము. ఎస్ఎల్‌బిసి, శ్రీరాంసాగర్, ఫ్లడ్‌ఫ్లో కెనాల్ గురించికాని చెబుతారనుకున్నాము. దానిలో ఏరకమైనవి కనిపించలేదని మనవి చేస్తున్నాను. మొన్న మే 31వ తేది నాటికి బచావత్ అవార్డు క్రింద కృష్ణా వాటర్‌కి సంబందించి కాలపరిమితి పూర్తి అయింది. క్రొత్త ట్రిబ్యునల్ రాకుండానే ఈ బచావత్ ను దృష్టిలో పెట్టుకొని, ఇక్కడున్న వనరులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవడం కొరకు డబ్బులు పెడతారని ఆశించాను. ఆ రకమైన దిశలో ఈ ప్రభుత్వం పోతున్నట్టు కనిపించలేదు. ఏ విధంగా ఈ ప్రభుత్వం యొక్క స్ట్రేటజీ ఉందని అడగదలచుకున్నాను. చివరిగా ఈ యొక్క తెలంగాణా ప్రాంతం పేదరికంలో కొట్టుమిట్టాడుతుంది. ఈ ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకోకపోవటం వల్ల ఈ పేదరికం మరొక సంవత్సరం కూడా గడచిపోతూనే ఉంది. ఈ సంవత్సరం ఇంకొన్ని కేటాయింపులు, వసతులు లేకపోవడం వల్ల వారు వలసపోతున్నారు. ఇదంతా మాఖర్మ అని చెప్పి తెలంగాణా ప్రజానీకం సరిపెట్టుకుంటుంది తప్ప నలభై ఏళ్ల నుంచి నడుస్తున్న చర్చ ఈ విధంగానే కొనసాగిస్తారేమేమోననే అభిప్రాయం నాలో బలపడుతోంది. ఆ రకంగా జరగకూడదనే ఆశతో ఈ రోజు మరొకసారి ఇక్కడ చర్చిస్తున్నాము. మరొకసారి మరొక సంవత్సరం ఈ యొక్క తెలంగాణా ప్రాంత ప్రజలు వలస పోకుండా, ఆకలి చావులతో అలమటించకుండా, వారు కన్న శిశువులను అమ్ముకోకుండా ఈ ప్రభుత్వం కాపాడుతుందని ఆశిస్తున్నాను.

ఉ. 11.40

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I rise to speak on the injustice which has been meted out to the Telangana area . The question of Telangana is a historical one. Its tragedy underlines the fact that how it has been converted into an area of colonization over the years. It is internal colonization.

Madam Speaker, after going through the Note which has been submitted by the Hon'ble Chief Minister in this august House we failed to find even a mention or even the name of Telangana. This, in itself, shows that what sort of opinion the Government of the day has for the development of Telangana. Not even a word is mentioned in the answer. If you do not recognize a region then problem arises. The Hon'ble Member from Nizamabad has given a historical account starting from 1956 viz., the States' Reorganization Commission, the Mulki Rules, the Gentlemen's Agreement, the Telangana agitation, the separate Andhra agitation, the Six Point Formula and so on and so forth. Why was the Six Point Formula issued? Why there was a Gentlemen's Agreement? All these things are there so that the area of Telangana could be developed. It is very unfortunate that we do not find a mention of all these things in this Note. In the Gentlemen's Agreement arrived at in 1956 there were ten points. The Signatories to the Gentlemen's Agreement of 1956 were Messrs Bezawada Gopala Reddy, Neelam Sanjiva Reddy and Allu Venkata Satyanarayana Raju from Andhra side and Messrs Burgula

Ramakrishna Rao, K.V. Ranga Reddy, Dr.Marri Chenna Reddy and J.V.Narasisnga Rao from Telangana side. I would like to read out the Tenth Point in the Gentlemen's Agreement. 'The Cabinet will consist of Members in a proportion of 60:40 for Andhra and Telangana respectively. Out of the 40% of Telangana Ministers one will be a Muslim from Telangana. If the Chief Minister is from one region the other region should be given the Deputy Chief Minister post.' I am not saying that Yusuf Ali to be made a Minister. I am not saying that Mr. T. Devender Goud or Mr.Kadiam Srihari to be made the Deputy Chief Minister. The question is, do you abide by the Gentlemen's Agreement? Do you have any sanctity for it or not? That is the important question. If you had recognized it then, you would have followed it. In this context, I am not blaming this Government. The Congress Party has ruled the State from 1956 till 1983. In 1983 the Telugu Desam Party came into power and the present Hon'ble Chief Minister of TDP is here. The Gentlemen's Agreement is not followed. In fact, after 1956 one of the signatories viz., Mr.Neelam Sanjiva Reddy, himself, had violated this agreement. When there was a proposal for another gentlemen agreement with one of the demands that because previously it was agreed that the Deputy Chief Minister should be from Telangana Sri K.V. Ranga Reddy should be made the Deputy Chief Minister Mr.Neelam Sanjiva Reddy made a very famous statement that the Deputy Chief Minister was like the sixth finger on the hand. The Fazil Ali Commission was against the merger. It said that the Andhra people are more resourceful and that the Telangana people are backward. But, at that time it was said that the merger was like a union of two Telugu boy - boy brothers. It is a fact that one brother had the vision and resources. The elder brother was looking for 'tomorrow' and the younger brother from Telangana was looking at 'today' and he did not have the resources. The elder brother did not do justice to his younger brother.

The Andhra region was in the Madras Composite State and when the separate Andhra State was carved out of the Madras Composite State, Kurnool was made the Capital of the Andhra State. An amount of Rs.300 crores was given for the development of Kurnool. When Telangana and Andhra were merged to become one State, Andhra was in deficit budget because at that time there was prohibition and Telangana was having Rs.300 crores surplus at that time.

Madam Speaker, Backwardness is of two types viz., uneven development and under-development. For uneven development there are many examples in our country like that of Orissa and Bihar. According to the economists under-development stands for deliberate neglect of a region. It is criminal neglect of a region. The resources of Telangana were transferred to other regions for their development. In 1969 the Telangana agitation came up and the Mulki rules came to the surface. During the Telangana agitation nearly 369 people were killed. They died in Police firing. Who did the firing? The local Police did not do the firing. They died because of the firing by the Madras Police and it was a historical fact. It cannot be denied. At that time our Party took a stand. We took a stand that because only eleven years have elapsed since formation of the State and that the experiment needed to succeed we stood for unified Andhra Pradesh. We stood like a rock at that time. We wanted the

experiment to succeed. In fact, our Party was vindictive; the reason being that the people who were elected to fight for separate Telangana under the banner of Telangana Praja Samithi betrayed the cause and joined the Congress. The whole agitation of 1969 only served the purpose of the leaders but not the cause of the Telangana area.

(Thumping of desks from the Treasury Benches )

I will come to you also, Sir. I am not going to exonerate you. In 1972 when Sri P.V.Narasimha Rao was made the Chief Minister he started the agricultural land reforms. He started progressive legislation of land reforms that sharing of power should be there with BCs and Daliths.

During the Telangana Agitation the Supreme Court gave judgement that the Mulki rules were violated and it was pointed out by the senior MLA from Nizamabad. He is a senior Member. Later the Andhra agitation was started. May be the cause of starting the separate Andhra agitation was the Supreme Court verdict. At one stage, from Andhra side leaders like Sri B.V. Subba Reddy and Sri Kakani Venkata Ratnam demanded for separation of Andhra to solve the problem once and for all. The Andhra agitation brought to surface the era of dominance and superiority of Andhra leadership. At that time very meekly the Telangana leaders were forced to agree for watering down of their demands of development of backward areas, employment, education, irrigation and power production. After that the Six Point Formula was issued. I still do not agree with one of the provisions of the agreement wherein it is said that the new jobs were confined to non-gazetted in Telangana region. The Mulki rules spoke about 12 years of residency; whereas the Six Point Formula said only four years residency. This is the greatest injustice, which has been caused to the people of Telangana. From that point of time onwards unemployment among the people in the Telangana region has increased manifold. By stepping down the Mulki rules in respect of the residential criterion from 12 to 4 years unemployment has increased enormously. The Andhra leaders said it was an agreement for almost an unconditional integration. But, this has happened. The Six Point Formula was announced by the late Prime Minister of India, Smt.Indira Gandhi in the Lok Sabha on 28th September 1973. At the same time, the Congress High Command evolved a formula for their leaders. The Congress leaders were made Governors of different States. Once again the issue of Telangana was thrown into cold storage. The Six Point Formula envisaged constitution of regional planning boards for the development of the regions. The Central University was formed. The State witnessed the President's Rule from January to December 1973. Subsequently, Mr. Jalagam Vengala Rao emerged as the compromise candidate for the post of the Chief Minister. Neither Mr. Vengala Rao did justice to the Telangana region though he hailed from the Telangana region. At the time of Emergency in the country he forcibly retired 11,000 Government employees in the State and a majority of the employees were from Telangana region. After that various Chief Ministers came. The late Dr.Marri Chenna Reddy became the Chief Minister and he continued the regional planning boards. He gave more allocation of funds for development of Telangana. In 1983

the late Sri N.T. Rama Rao came into power. The first thing he did was reduction in the superannuating age of the Government employees. At that time, out of the people who were retired a majority was from Telangana region. The Village Officers posts were abolished and once again it affected the officials from the Telangana region. The regional boards were abolished. What was the reason for abolishing the regional boards? If the regional boards were continued then, there could have been more transparency and the whole State could have known as to what each region was getting how much allocations, what sort of development was taking place, how irrigation projects were being continued and how problems were being solved in particular relation to unemployment. The regional boards were scrapped for no valid reason.

One important point which I would like to bring to the notice of this august House is that before the formation of the Telugu Desam Party either the Congress Party or the Janatha Party did not try to destabilize the political equilibrium of the Telangana region. But, it was disturbed by the Telugu Desam Party. The late Sri N.T. Rama Rao fielded from Telangana those candidates who were not from Telangana in the general elections to the Assembly and Lok Sabha and that disturbed the political equilibrium of the Telangana region. The same tradition is being continued now by the present Hon'ble Chief Minister and it completed the process of colonization. I reiterate that once again, it has completed the process of colonization of Telangana region. Previously, there was economic stranglehold. Now, there is political stranglehold also. The demography of Telangana is also being changed. The economic and political domination has led to social and cultural domination. Telangana had the distinct identity and a distinct culture and it is now completely eroded. Even in the Capital City of Hyderabad slowly things are being changed.

When the Government remembers Telangana? For the last six years I have been a Member of this august House. Before commencement of every Session of the Assembly a breakfast is hosted by our Hon'ble Chief Minister in the Jubilee Hall and for the last six years I have been attending it. At that time, I have had the honour of hearing the Hon'ble Chief Minister saying several times:'Mr.Owaisi please take Kheema, Gurdeka Puri and please take roti because you are from Telangana'. His love for Telangana surfaces only at the time of foods, Madam Speaker? Even Sri Y.S. Rajasekhara Reddy can vouch safe for this fact. He can corroborate my statement. The Hon'ble Chief Minister says:'Mr.Owaisi take non-vegetarian food because you are from Telangana.'

ఉ.11.50

SRI N.CHANDRABABU NAIDU: You are a strong personality. You are ignoring Hyderabad food. That is why I am reminding you. You have studied in London. You have totally forgotten Hyderabad food. So it is my duty to remind you time and again to eat Hyderabad Biryani, Kheema and

Qurbani-ka-Mitha. I am thinking that you are having clarity about Hyderabad food. It is famous. That is what I said.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I am not an expert of food. May be the Hon'ble Chief Minister is. But the point I am trying to make here is that only in the breakfast timings he says, "You take Kheema". What is that, Madam? My farmers are dying. They are committing suicide.

{INTERRUPTIONS}

Yes, it is a fact. Even the World Bank report said that. It is not me who said it. Our region's farmers are dying. But we are taking breakfast of Telangana food. They are not getting nutritious food. Madam, the important point that I am making is that the Hon'ble Chief Minister went to Anantapur. I am thankful to him. Otherwise there would have been a big problem. What about the people of Warangal, Mahaboobnagar and Nalgonda districts? You don't have compassion for the people of these districts. No compassion was shown when it comes to these districts.

Madam Speaker, when it comes to irrigation projects, there are two major rivers, Godavari and Krishna which flow from Telangana with the catchment area of 79% and 68.5% under the respectivce rivers of the region. Fourteen districts of Andhra Pradesh State constitute below the state average in terms of canal irrigation, of which all the nine districts of Telangana form part. The subject of irrigation projects has been very comprehensively dealt by the M.L.A. from Nizamabad district. My question to the Government here is that the World Bank has proposed reforms in irrigation sector also. The World Bank has said that Rs.200/- cess which the Government is charging on the canal irrigation per annum is not even meeting the cost. Why are those reforms not initiated in irrigation sector? Why only in power sector? Madam, it is a known fact that more than 75% farmers of Rayalaseema and Telangana use hand-pump sets. Will they be able to pay the hike of power tariff? They can't. In Telangana, farmers have to dig a well, wait for the water to come and then pump-set has to be applied. That is also of high-velocity pump sets. What is the voltage situation there? very bad.

Madam, the Ellampally barrage work has not been started. Sriramsagar Stage-I has not been completed. Srisailam Left Bank-2 has not yet been completed. When Sri P.V.Narasimha Rao was the Prime Minister of India, he laid a foundation stone for flood flow canal from Srisailam foreshores. Six years have passed. That work has not yet been completed. Sriramsagar Stage-2 work has not yet been completed. S.L.B.C. is still pending on the point whether it should be tunnel or lift. Jurala work also is not yet completed. Madam Speaker, if Almatti issue is not solved, it will destroy the whole

project of Jurala. If water is stored by Karnataka and if water is let out by them, it will destroy the whole project.

Madam, coming to industries, ALLWYN refrigeration unit was sold to VOLTAS. Auto Division was scrapped. Watch unit is closed. In the Central Sector Praga Tools is sick. Nizam Sugar Factory is going to be privatised. Then what about Andhra Sugar Factory?

{INTERRUPTIONS}

You are showing that much of keen interest towards it. Show the same interest towards N.S.F. also. Madam, N.S.F. is the pride of Telangana. It is one of the first industries of South-East Asia. It is a shining example. When Telangana was merged with Andhra, these were two units which were given to the State. The legacy was given to you. How have you dealt with it? You have completely destroyed it. Madam, the Azam Zahi Mills was closed. Sursilk was closed. There is 2000 m.w.power plant at N.T.P.C., Ramagundam. There was a proposal to set up a super thermal power station at Khammam. That proposal was not properly pursued and now that power station has gone to Visakhapatnam, named as Simhadri Power Station. The proposal for setting up of 650 m.w.power plant at Shankarkpalli, i.e., Hyderabad Metro Power plant is lying in cold storage. Out of the independent power plants only one has come up at Ramagundam. Where are the short gestation power projects in Telangana? There are none. Madam Speaker, Telangana has been peripheralised and canalised in the last ten years. It has been marginalised now. Water table has also gone down there because of the successive droughts in Telanganaa. There are no efforts made for the creation of irrigation facilities.

Madam Speaker, one important point is Naxalite problem. The Hon'ble Chief Minister has called many meetings on this problem. Every time in this august House and also in his chamber he told the opposition leaders that because of the naxalite problem, industries are not coming up in Telangana area. Historically Madam Speaker, the Naxalite ideology was started in the tribal areas of Srikakulam district. But the movement is not there now. There are no land reforms taken place properly in Telangana. No job opportunities were created there. There is also no development in rural areas and there is the problem of unemployment in the urban areas in Telangana. I would like to ask the Hon'ble Chief Minister why the Government is blaming the naxalites on the one hand and why the said industries are being closed on the other, during his tenure. Did the naxalites ask the Government to resort to the sale of A.P.Scooters and Closure of Republic Forge Company, Azam Zahi Mills,

H.M.T.Bearings and I.D.P.L.? How many people were rendered unemployed by this? This is the important point I am puting forward before the Government.

Madam Speaker, there is a saying that Medak district has now turned into graveyard of industries. According to the Centre for Socio-economic Studies, Medak and Ranga Reddy districts have developed on par with Guntur and Visakhapatnam. I don't know how the Centre has come to this conclusion. How can we treat Medak and Ranga Reddy districts as developed districts, when it is a fact that the Hon'ble Chief Minister only two days ago gave a policy statement on education stating that the literacy rate of these districts is below the state average? Madam, the Government cannot claim credit for having high literacy rate in Hyderabad, the reason being that it is urban area. Private schools have contributed a lot for them. Out of 12 districts which are below the state average in terms of literacy, eight districts are from Telangana region.

What was the per centage of minority representation in the government jobs in the year 1956, Madam Speaker? It was 30%. Now what is it? It has come down to less than one per cent. Why has it happened? I am blaming the successive Governments for the denial of development. Urdu knowing people and Urdu knowing officers who joined the Government service have not been given promotions. Departmental tests were imposed on them. Proper remuneration was not given to them. As a result of all this, Urdu is also dying. Minority representation in the Government jobs also has fallen down. There is a saying that idle man's mind is devil's workshop. Sabotaging activity is taking place over here. The Government should take responsibility. I have been asking the Government day in and day, out on the issue of minorities, not to give us fish, but to teach us how to catch fish. We don't want fish from you. Teach us how to catch fish. We are self-respecting people. We have our own esteem. You give an opportunity to us to develop.

Madam, I would like to pose one important question to the Hon'ble Chief Minister and request him to respond when he stands up to reply as to what is the fate of the Nizam Sarfekhas land. It is a fact that freedom fighters from Andhra region are being given land in Telangana area. Housing colonies are coming up. Trusts are coming up. Where should the Telangana freedom fighters go? What has been given to them? When an application comes, immediately land is allotted to the other freedom fighters.

Madam, in the Vision 2020 under Growth Engine, it has been said about development of Telangana. For Telangana it says I.T. and Tourism. Can this fulfil all the desires and aspirations of the Telangana unemployed? There is not even a single governmnent institution which is improving

software development for the poor people of Telangana. Where is the web technology taught? Where is the software taught? Where is the C++ taught? It is all private people who do it. Who are they? I don't want to say more. It suffices to say that they are not being run by the Telangana people.

Madam, the farmers are committing suicide. Poverty is increasing fifty fold. How can the people of Telangana enter the portals of hi-tech city if this is the fate over here? There are about 10 ½ employees in the State. According to the VI Point Formula, employment opportunities should be provided at 1:2 ratio. What would be the Telangana representation? Kindly issue white paper showing how many Secretaries are there, how many Joint Secretaries are there, how many Deputy Secretaries are there, how many Collectors are there and how many S.Ps. are there in Telangana area. None. It is less than one per cent. Even in the zonal transfers, people of Telangana are not being considered. Whether we oppose or support the separate State of Telangana-- it is a different thing. I want to know from the Chief Minister as to what was the view of his party when a Bill was introduced and passed in the Lok Sabha for granting statehood to Chathisgadh, Uttaranchal and Vananchal. Madam Speaker, people from Andhra region are assuming Telangana to be their promise land. That is why all the troubles are taking place.

మ.12.00

In conclusion, Madam Speaker, we demand the revival of the Regional Boards for all the three regions. Let the people of Andhra Pradesh know that this Governmnent is committed to transparency. Let the people of Andhra Pradesh know as tax-payers of the State, where their money is going and on what development it is spent. Madam, we want strict enforcement of VI Point Formula, irrigation and power projects to be properly pursued and implemented quickly. Let a white paper be issued on pending irrigation projects. In the note circulated by the Hon'ble Chief Minister it is mentioned about the World Bank. As usual there is nothing. Can you give us the share of Telangana in self-help groups, D.W.C.R.A., C.M.E.Y. and V.S.S. Since it is a hi-tech Government, I request you to supply us with floppies on how many self-help groups are there in DWCRA, CMEY, VSS etc., if not on all the backward areas of the State at least on Telangana, covering what are the backward Mandals and what are the backward districts at least, so that a policy can be formulated.

Madam Speaker, my last point is that the Hon'ble Chief Minister since 1994 onwards I remember, has been asking the Central Government for thousands of crores of rupees for Telangana region. He went and met the then Prime Ministers of India, Sri P.V.Narasimha Rao, Sri Devegowda and Sri I.K.Gujral and and the present Prime Minister, Sri A.B.Vajpayee. What happened to it? Now

the XI Finance Commission gives Rs.60 crores for a period of five years. At least you can develop the interior backward areas. No problem, at least some areas can come up there.

Madam Speaker, I request the Hon'ble Chief Minister to speak about the City of Hyderabad. Where is the water in the City? Even in Assembly we cannot get good water. Madam, I am blaming you. It is the responsibility of the Government to provide water. The City of Hyderabad is known all over the world for its hi-tech advancement. But people do not have water to drink. Even the stand of the B.J.P. is very different. The M.P. of Secunderabad is quiet. The M.P. from Karimnagar said that it is backward. The M.P. from Karimnagar said that it is Royal Telangana. In Nizam's time it was Royal Telangana. Now it is Ralla Telangana. We want the development to take place here. Even the protaganists of Vishaalandhra, who took arms against Nizam, have left the parties. They have even reconciled now. The civil rights group also thinks that suppression is taking place in Telangana and they feel that solvation lies only in separate Telangana. Even your M.P. of Telugu Desam from Adilabad Constituency has gone and met the Prime Minister, requesting him to announce a separate package for Telangana.

Madam Speaker, I request the Hon'ble Chief Minister to see that accelerated development takes place in Telangana to undo the injustice done throughout the past. Otherwise he will have the distinct honour of having your party in two States. Don't force M.I.M . to think of a separate Telangana. Even now we are for one State. But if this injustice continues and if the undevelopment continues, then we will have to think about it very seriously. All these problems are there. I hope that the Hon'ble Chief Minister will reply, but not from the answer given to us already. It is a useless thing. No backward areas are mentioned. No districts are mentioned from the Telangana or Rayalaseema..

Madam, I thank you very much for the opportunity given to me to speak.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించిన చర్చ జరుగుతున్నది. ఈ చర్చకు ముందు 1992 లో ఒకసారి చర్చ జరిగింది. 26.2.1997 లో మన ఈ సభ 9 గంటల పాటు ఉదయం 11.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు చర్చించన సందర్భం ఉంది.

మేడమ్ స్పీకర్:- ఇప్పుడైతే మీరు మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య:- నేను మాట్లాడే ముందు చెబుతున్నది ఏమంటే ఇంత చర్చించినప్పటికీ అనేక విషయాలు హౌస్ ద్వారా, ముఖ్యమంత్రి గారికి, సభకు, ప్రజలకు తెలియజేసినప్పటికీ విశాలాంధ్రలో ప్రజా రాజ్యం కావాలని భాషా సంయుక్త

రాష్ట్రాలు లేకపోవడం వల్ల అనేక రకాలుగా తెలుగు భాష మాట్లాడే ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది అని ఎన్నో ఉద్యమాలు చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తరువాత ఈ రాష్ట్రంలో అనేక ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి. ఆంధ్ర కానీ, తెలంగాణా కానీ, రాయలసీమలో కొన్ని ప్రాంతాలు కానీ ఈ రోజు ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురయ్యి అభివృద్ధి చెందకుండా పోతున్న పరిస్థితి ఉంది. దీనికి కారణం ఈ 41 సంవత్సరాల పరిపాలన చేసిన కాంగ్రెస్, 13 సంవత్సరాలు పరిపాలన చేసిన తెలుగు దేశం పార్టీ వారు. కానీ ఇది ఎలా ఉందంటే పోయిన సారి హౌస్‌లో ముఖ్యమంత్రి గారు చెప్పారు. స్త్రీలకు విద్య మీద ఎంతో అభివృద్ధి చేయబోతున్నట్లు, సాగునీటి విస్తరణ కోసం అని, శిశు మరణాల సంఖ్య తగ్గించడం కోసం అని, ఈ మాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీలో ఆధార పడ్డ కార్మికులకు సంబంధించిన వెసులు బాటు తాగు నీరు, రోడ్లు, తలసరి గృహ విద్యుత్ వీటిని అన్నిటి పెంపుదల కోసం ఎంతో కృషి చేయబోతున్నట్లుగా చెప్పారు.

మ.12.10

అధ్యక్షా, తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని ఒకటి అడుగుతున్నాను. వెనుకబడిన మండలాలను గుర్తిస్తామని ఒక మాట అన్నారు. వాటి వివరాలు సేకరిస్తామని అన్నారు, అది జరిగింది. ముఖ్యమంత్రిగారు నీటిపారుదలకు సంబంధించి పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రపంచ బ్యాంకు నుండి రు. 9,000 కోట్లు దీనికోసం తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఈ నిధులతో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టును త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఆరు నెలలకు ఒకసారి వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించిన అభివృద్ధి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు అధ్యక్షా. ఏళ్ల తరబడి యివి పెండింగ్‌లో వుంటూ వున్నాయి. ఏళ్ల తరబడి నిజామాబాదు, అదిలాబాదు, విజయనగరం తదితర జిల్లాలలో పెండింగ్ ప్రాజెక్టులు వున్నాయి. వాటిని పూర్తి చేయడం కోసం ప్రభుత్వం చర్య తీసుకుందా అంటే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వుందన్నట్లుగా వుంది. '' ఏమిటి తాతా అంటే ఎప్పటి ఆటే మనవడా '' అన్నట్లుగా వుంది. వెనుకబడిన ప్రాంతాలను తెలంగాణా అని మరొకటని ఏదో ఒక పేరుతో రాజకీయోద్యోగం కోసం ప్రయత్నిస్తున్నారని చెప్పడం కోసం మనం అవకాశం కల్పిస్తున్నామే తప్ప మరొకటి కాదు. పాలకులుగా ఈ హౌస్‌లో ఎస్యూర్ చేసిన విధంగా వెనుకబడిన ప్రాంతాల కోసం మేలు చేయకపోవడం వల్ల ,తీసుకోవలసిన అభివృద్ధి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈనాడు ఆ వాదం వస్తోందనేది గమనించవలసిన అవసరం వుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈనాడు గోదావరి పొంగిపోని సంవత్సరం లేనే లేదు. ప్రతిసారి పొంగిపోతూ వుంది. గోదావరి నీటి ద్వారా 50 లక్షల ఎకరాలు సేద్యం చేసుకునే వీలుంది, లిఫ్ట్ ద్వారా కానివ్వండి, ఇతర పథకాల ద్వారా కానీయండి వీలుందని చెప్పడం జరిగింది. దీనివల్ల ప్రత్యేకంగా తెలంగాణాలోని బ్యాక్‌వర్డ్ రీజియన్స్‌కు ఉపయోగం జరుగుతుందని తెలుసు. అయినా దీనికోసం ఏదయినా చర్యలు తీసుకున్నారా అంటే ఏమీ లేదు. శ్రీరాంసాగర్ రెండవ దశకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు 1996లో నల్గొండలో ప్రారంభం చేశారు. ఎప్పుడూ బడ్జెట్‌లో రు. 25 కోట్లు పెడతారు తప్ప ఐదు పైసల బిళ్ల కూడా ఖర్చు కాదు, బెత్తెడు పని జరగదు. యస్‌యల్‌బిసి పని మొదలుపెట్టారు. యస్‌యల్‌బిసి కి కీర్తిశేషులు మాధవరెడ్డిగారి పేరుతో నామకరణం చేశారు,మంచిదే. ఏదియేమయినా పని పూర్తి చేయడానికి సత్వర కార్యక్రమాలు జరుగుతున్నాయా అంటే , బడ్జెట్ ఎలకేషన్ దానికి పూర్తి విరుద్ధంగా వుంది. ఈ రకంగా వెనుకడిన ప్రాంతాలు అందుకే వెనుకబడే వుంటున్నాయి. సిక్స్ పాయింట్ ఫార్ములాకు ప్రెసిడెంట్ ఆమోదముద్ర లభించిన తరువాతనే తెలంగాణా వెనుకబడిన ప్రాంతాలను బాగుచేయడానికి అవకాశం లభించింది. ఇంతవరకు ఏమయినా అభివృద్ధి చేశారా? నదీ జలాల విషయానికి వచ్చినప్పుడు వెనుకబడిన ప్రాంతాలను అన్ని రకాలుగా ముందుకు తీసుకురావడం కోసం , అభివృద్ధి కోసం ఉపయోగం వుంది. మీరు ఔనన్నా కాదన్నా నూటికి 70 మంది ప్రజలు వ్యవసాయం మీద బ్రతుకుతున్నారు. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి నది మీద కృష్ణా నది మీద బ్యారేజెస్ కట్టారు. ఒకప్పుడు కరువుకాటకాలతో వున్న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను ధాన్యాగారాలుగా తయారు చేశారు. రు. 9,000 కోట్ల రూపాయలు తెచ్చారు. అప్పు తక్కువేమీ లేదు, రు. 11,000 కోట్ల నుండి రు. 32,000 కోట్లకు పెరిగింది. దానివల్ల పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయ్యాయా? ప్రజలకు ఉపయోగంలోకి వచ్చాయా? వెనుకబడిన ప్రాంతాల ప్రజలు బాగుపడుతున్నారా అంటే అదేమీ లేదు. పని మాత్రం జరుగుతూ

వుంది రావణాసురుడి కాష్టంలాగా. కాస్ట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్ పెరిగిపోతోంది. అందువల. పని పూర్తి కాకుండా మిగిలిపోతోంది. వీరి వెనుకబాటుకు బాధ్యులెవరనేది ఆలోచిస్తే ప్రభుత్వం తప్ప మరొకరు కానే కాదు. వేర్పాటు వాదం వస్తుందన్నా, వెనుకబడ్డ ప్రాంతాలలో గందరగోళాలు వస్తాయన్నా ప్రభుత్వం ఖచ్చితంగా బాధ్యత వహించవలసి వుంటుంది. మరొక విషయం ఏమిటంటే వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి, ప్రధానంగా ఆంధ్ర దేశానికి సంబంధించి భూసంస్కరణలను అమలు చేస్తామని చెప్పారు. 16 లక్షల ఎకరాల మిగులు భూమి వుందని అన్నారు. ఆరు లక్షల ఎకరాలు తీసుకున్నామని, రెండున్నర లక్షల ఎకరాలు కోర్టులో పెండింగ్‌లో వుందని అన్నారు. ఎప్పటికి పూర్తి వినియోగంలోకి తీసుకురాగలుగుతారు? ఇవి వెనుకబడిన ప్రాంతాలను బాగుచేయడం కోసం మనం తీసుకున్న చర్యలా? ముఖ్యమంత్రిగారు యిచ్చిన స్టేట్‌మెంట్‌లోనే 18 లక్షల పై చిలుకు విద్యుత్ మోటార్లు వున్నట్లుగా చెప్పారు. వీటిద్వారా వెనుకబడిన ప్రాంతాలను ముందుకు తీసుకుపోతున్నట్లుగా చెప్పారు. అధ్యక్షా, నేను అడుగుతున్నాను. విద్యుత్ మోటర్స్‌కు సంబంధించి యిప్పటికీ మీకు ప్రత్యేక ఆలోచన లేదు. నిన్న మొన్న చర్చించిన విద్యుత్ అగ్రిమెంట్స్ విషయంలో పూర్తిగా బట్టబయలు చేసి సభముందు చర్చించాము. యూనిట్‌కు రు. 0.50 పైసలు వున్న దాన్ని సబ్సిడీ ఎత్తివేస్తే రు. 2.50 అవుతుంది . మొత్తం 18 లక్షల విద్యుత్ మోటర్స్ తెలంగాణా, రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతాలలో వున్నాయి. వారి పరిస్థితి ఏమిటి? రోజు రోజుకు ముందుకు తీసుకుపోతున్నామని అంటున్నా, వెనుకబడిన ప్రాంతాలను ముందుకు తీసుకుపోతున్నారో, వెనక్కు తీసుకుపోతున్నారో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. విద్యుత్ వినియోగ సాంద్రత రోజు రోజుకు తగ్గుతోంది. మీరు కరెంట్ యిస్తామన్నా తీసుకునే పరిస్థితి వుండదు. మీరు చేసే పద్ధతుల్లో విద్యుత్ రేట్స్ పెరగడం వల్ల సామాన్యుడు, వెనుకబడిన ప్రాంతంలోని వాడు కరెంట్ వాడుకోనే వాడుకోడు. ఆముదం దీపం తప్ప విద్యుత్ వాడుకునే పరిస్థితి వుండదు. ఇటువంటి చర్యల వల్ల వెనుకబడిన ప్రాంతాలలో డెవలప్‌మెంట్ వుండదు. ప్రోత్సాహకర చర్యలువున్న చోటే డెవలప్‌మెంట్ వుంటుంది. నీరు పల్లంగా వున్న వైపుకు ప్రవహించినట్లే అటువంటి చోట్లనే డెవలప్‌మెంట్ వుంటుంది. వెనుకబడిన ప్రాంతాలలో సరియగు చర్యలు తీసుకోకుండా ఎన్ని మాటలు చప్పినా, గంటల తరబడి ఎన్నిసార్లు హౌస్‌లో చర్చించినా పాలకుల చిత్తశుద్ధి లేకపోవడం వల్ల ఈ ప్రాంతాలు మరీ వెనుకబడి వుంటున్నాయి. మరొక ప్రధాన సమస్య ఏమంటే ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్. మరొకటి ప్రైవెటీకరణ. ఈ విధానాల వల్ల వెనుకబడిన ప్రాంతాలు మరీ వెనుకబడి వుంటున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో వీటికొరకు ఏవయినా ఫండ్స్ యిస్తున్నారా? వీటిని డెవలప్‌మెంట్ దిశగా ముందుకు తెస్తున్నారా? అంతే కాకుండా వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి 25 శాతం నిధులను ప్లాన్ బడ్జెట్‌లో కేటాయించి రెగ్యులర్‌గా మానిటర్ చేసి వీటిని డెవలప్ చేయడం కోసం ప్రభుత్వం ఒక ఖచ్చితమైన పథకంతో, చిత్తశుద్ధితో ముందుకు వస్తుందా లేదా? ముఖ్యమంత్రిగారు దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను. మరొక విషయం ఏమంటే ఈనాడు సిక్స్ పాయింట్ ఫార్ములాలో భాగంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి ఏడు యూనిట్స్ స్థాపించారు. మిర్యాలగుడా యూనిట్‌కునష్టం వస్తోందని మూసివేశారు. ఈ యిస్యూ గురించి నిన్న, మొన్న డిస్కస్ చేశాము. తెలంగాణాలోని అన్ని యూనిట్స్‌ను ప్రైవేట్ పరం చేస్తున్నారు. తెలంగాణాలోని వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసే విధానం యిదేనా? సిక్ అయినాయని ప్రైవేటు వారికి అమ్మడమేనా? విశాఖ స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించి , అది రావడంవల్ల విశాఖ రూపురేఖలే మారాయి. ఉత్తరాంధ్రకు ఒక రూపం వచ్చింది. దాన్ని ప్రైవెటైజ్ చేయడం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. మద్రాసు నుండి సేలం ఉక్కు ఫ్యాక్టరీ పోతుందంటే యునానిమస్‌గా హౌస్‌లో రిజొల్యూషన్ పాస్ చేసి ఆందోళనను ప్రకటించడం జరిగింది. అందువల్ల ప్రభుత్వం ఆ రకమైన చర్యలకు పూనుకోని పరిస్థితి వుంది. ఒకసారి గమనించండి. వెనుకబడిన ప్రాంతాల కోసం ప్రభుత్వం ఏమేరకు కృషి చేస్తుందనేది. ఇప్పుడున్న పరిస్థితుల్లో వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు లేక, త్రాగునీరు లేక , వైద్య సౌకర్యం కూడా ఏమాత్రం లేని పరిస్థితి వుంది. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్‌లో ఏరియా హాస్పిటల్స్ పెట్టినట్లు, అప్‌గ్రేడ్ చేసినట్లు చెప్పారు. నేను కాదనడం లేదు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్వ్యవస్థీకరణ పథకం పేరుతో మొత్తం అప్పుతో చేశారు. కానీ డాక్టర్స్ కానీ, ఇతర సౌకర్యాలు కానీ మెరుగుకాలేదు. ఉదాహరణకు ఉస్మానియా ఆసుపత్రికి సంబంధించి పరిశీలన చేస్తే , బిల్ క్లింటన్ మరెక్కడో చూశారు గాని దీన్ని చూస్తే బాగుండేది. అక్కడకు ఎక్కువగా తెలంగాణా ప్రజలే వస్తారు. మూడు నెలల్లో సిటి స్కాన్ యిస్తామని

చెప్పారు. అంత గొప్పగా యిచ్చారు. వెనుకబడిన ప్రాంతాలకు వైద్య సౌకర్యం యిచ్చి ఆదుకుంటామన్నారు. కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడడే వుందన్నట్లుగా వుంది తప్ప మరొకటి కాదు.

మ.12.20

ఇప్పటికైనా సరే ప్రభుత్వం గోదావరి క్రింద వున్న ఇచ్చంపల్లి, శ్రీరాంసాగర్ మొదటి దశ, రెండవ దశ, భీమా, మాధవరెడ్డి గారి పేరు పెట్టిన యస్‌యల్‌బిసి పూర్తిచేస్తేనే వెనుకబడిన ప్రాంతాలకు కొంత ఉపశమనం వస్తుంది. అంతేకాకుండా వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించాలి . అలా అవుతే కొంత ఆందోళన తగ్గుతుంది. ప్రైవెటీకరణ పేరుతో వెనుకబడిన ప్రాంతాలలో వున్న ఫ్యాక్టరీలను మూసివేస్తున్నారు. ఆ రకంగా జరుగనీయకండి . వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకమైన ఆర్థిక ప్యాకేజ్‌ని ప్రకటించండి. ఏదో ఒక పేరుతో ప్యాకేజ్‌ని ప్రకటిస్తే ఉపయోగం జరుగుతుంది. వెనుకబడిన ప్రాంతాలను జిల్లాలవారీగా చూసిన తరువాత మండలాలవారీగా వెనుకబడిన మండలాలను గుర్తిస్తే కొంత ఉపయోగం జరుగుతుంది. రాష్ట్రపతి సిఫారసు చేసిన సిక్స్ పాయింట్ ఫార్ములాను అన్ని విధాల మీరు అమలుచేస్తేనే ఇది జరుగుతుంది తప్ప మరొకటి కానే కాదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వెనుకబడిన ప్రాంతాల మీద చర్చ కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మేము కోరాము . చర్చ చేద్దామని చెప్పారు. సపరేట్ నోట్ యిస్తామని ఈ నోట్‌లో అన్నీ కలిపారు. 1997లో తొమ్మిది గంటలు చర్చ చేసినా ఏమి చేశారు? మీ ప్రయత్నాల వల్ల వెనుకబాటుతనం తగ్గిందా? తగ్గకపోగా పెరిగి సపరేటిజం వాదం ముందుకు వస్తోంది. మీరు చేస్తున్న లిబరలైజేషన్, ప్రపంచీకరణ అనేక రకాలుగా చేస్తున్నా , మీరు చేస్తున్న ఈ చర్యల వల్ల పేదవాడు, ఆర్థికంగా వెనుకబడిన వాడు మీరు వేసే భారం మోయడానికి సిద్ధంగా లేడు. ఆర్థికంగా ముందున్నవాడు భారం మోయగలుగుతాడు. ఆర్థికంగా ముందున్నవాడి మీద, ఆర్థికంగా వెనక వున్న వాడి మీద ఒకే భారం వేసే పద్ధతి వుంది. విద్యుత్ రంగాన్ని ప్రైవెటీకరిస్తే ఎవరికి యిష్టంవచ్చిన రేటు వారు వేయవచ్చును. వీరి పరిస్థితి ఏమిటి? వీరి పరిస్థితి గమనించవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రానికి రాష్ట్రానికి మధ్య అంతరాలు ఏర్పడుతున్నట్లుగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు చెప్పారు. ఇందువల్ల నష్టం ఏర్పడుతున్నట్లుగా వారు పేర్కొన్నారు. అంతరాలు పెరుగుతూ వుండడం వల్ల సపరేట్ తెలంగాణా ఏర్పడితే ఏమి లాభం చేకూరుతుందనేది గమనిద్దాము. ఇద్దరు ముఖ్యమంత్రులు వస్తారు. కొంతమందికి రాజకీయ ఉద్యోగాలు వస్తాయి. దానికి బాధ్యులు ఎవరంటే మరెవరో బాధ్యులు కారు. 9,000 కోట్ల రూపాయలు అప్పు తెచ్చి అభివృద్ధి చేస్తామని చేయకుండా ఎటువైపు డైవర్ట్ చేశారు? తెచ్చిన అప్పుతో వెనుకబడిన ప్రాంతాలను డెవలప్ చేస్తే అభివృద్ధి చేసిన వారవుతారు. లేనట్లయితే చీలికకు తావిచ్చినవారవుతారు. కూపన్ సిస్టం వుంది అధ్యక్షా. వెనుకబడిన ప్రాంతాలలో వున్న వారు రేషన్ కార్డులతో లాభపడేవారు. దానికి బదులు సంవత్సరానికి సరిపడే విధంగా కూపన్ విధానం ప్రవేశపెట్టారు. కిరోసిన్‌కు కూపన్స్ యిచ్చారు. ఇది మనకు వచ్చిన ఆలోచన కానేకాదు. ఒకసారి ఆలోచించండి. పేదవారికి యిస్తున్న అన్ని సౌకర్యాలు పోగొట్టడానికి మనం పూనుకుంటే మనం చెప్పే మాటలకు అర్థం ఏమిటి? గ్లోబలైజేషన్ అనో, గ్లోబల్ విలేజ్ అనో, హైటెక్ విలేజ్ అనో, హైటెక్ సిటీ అనో చెప్పడం వల్ల ప్రయోజనం ఏమిటి? నూటికి 70 మంది ప్రజలు పల్లెలలో వ్యవసాయం మీద జీవిస్తున్నారు. ఆ అణగారిన ప్రజల కనీస అవసరాలు తీరడం లేదు. గౌరవ మంత్రివర్యులు అశోకగజపతి రాజు చెప్పినట్లుగా రికార్డు కూడా వుంది. రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించి ఎప్పటికప్పుడు వాటిలో వుండే మంచిచెడ్డలను చర్చించి చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఏమయినా చర్చించారా? ఎన్నిసార్లు మీటింగ్స్‌లో కూర్చున్నారు. వెనుకబడిన ప్రాంతాలలో ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్‌కు సంబంధించి ఎన్నిసార్లు రెవ్యూ చేశారు? అన్నిటితో కలిపి చూస్తున్నారు. ఆ రకంగా చూస్తే వెనుకబడిన ప్రాంతం మరీ వెనుకబడి వుంటుంది. ఇప్పటికైనా ఆలోచించి వెనుకబడిన ప్రాంతాలలో విద్య విషయంలో కానీయండి, ఆరోగ్యం విషయంలో కానీయండి, త్రాగునీరు, సాగునీరు విషయంలో కానీయండి ప్రత్యేక శ్రద్ధ తీసుకోనట్లయితే మిమ్మల్ని ఈ ఆంధ్ర దేశ చరిత్ర క్షమించదు. ఇప్పటిదాక విశాలాంధ్రలో ప్రజా పోరాటం చేసిన చరిత్ర వుంది కమ్యూనిస్టులకు. మీరు దీనివల్ల వేర్పాటు వాదానికి దారివేసినవారు అవుతారు. ఆ వాదాన్ని పెంచిన వారు అవుతారు. ఇప్పటికైనా ఆలోచించండి. ఈ విషయాలను ఇంతకుముందు పెద్దలు బోడేపూడి వెంకటేశ్వరరావు గారు, సుందరయ్య గారు లాంటి పెద్దలు చెప్పారు. నదీ జలాలను ఎలా పంపిణీ చేయాలో వారు చెప్పడం జరిగింది. మీకుప్రపంచ బ్యాంకు భూతం పట్టింది. వెనుకబడిన

ప్రాంతాన్ని అప్‌లిఫ్ట్ చేయడం కోసం , ఆర్థిక సమానత్వం తీసుకురావడం కోసం మనం ప్రయత్నం చేయాలంటే , పెద్దలు చేసిన అన్ని సూచనలను గురించి మనం ఆలోచించవలసిన అవసరం వుంది. ఆ రకంగా ఆలోచించకుండా ఏవో మాటలు చెబుతూ ప్రచారం చేసుకుంటామంటే సరిపోదు . ఆకలితో అలమటించేవాడికి మీరు చెప్పే స్వర్ణాంధ్ర పట్టదు. హైటెక్ సిటీ అవసరం లేదు. వారి కనీస అవసరాలు తీర్చడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. ఈ స్టేట్‌మెంట్‌లో స్పెసిఫిక్‌గా ఎప్పటివరకు వెనుకబడిన మండలాలుగా గుర్తించారనేది లేదు. ఏమి చర్యలు తీసుకున్నారు? వెనుకబడిన ప్రాంతాలకు యిరిగేషన్ ఫెసిలిటీస్ కోసం ఎంత డబ్బు కేటాయించారు? వివరంగా వివరించవలసిన అవసరం వుంది. వెనుకబడిన ప్రాంతాలను అన్ని విధాలుగా తీర్చిదిద్దడానికి నిధులు ఖర్చు చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. గతంలో జరిగిన చర్చల్లాగానే భావించి వాటితో కలిపి మరొకసారి సపరేటిస్టులకు అవకాశం యివ్వవద్దని కోరుతూ ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్ . ప్రకాశ్ రెడ్డి(నర్సంపేట): అధ్యక్షా, రాష్ట్రంలోని 23 జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలను గురించి చర్చకు తమరు అనుమతించినందుకు తమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బిజెపి వారు, యంఐయం వారు సిపిఐ వారు, కాంగ్రెస్ సభ్యులు మాట్లాడుతూ, వెనుకబడిన ప్రాంతాలను గురించి చెప్పారు. ఒక్క తెలంగాణా జిల్లాలలో మాత్రమే కాకుండా రాయలసీమ జిల్లాలు కానీయండి, ఆంధ్రలో వున్న శ్రీకాకుళం, ఈస్ట్ వెస్ట్ గోదావరి జిల్లాలలోని కొన్ని మండలాలు కానీయండి వెనుకబడి వున్నాయి. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు ఏకీభవిస్తున్నాయి. వెనుకబడిన ప్రాంతాలను మండల్‌వైజ్‌గా గుర్తించి ఏవిధంగా అభివృద్ధి చేయాలనేది చర్చించడమే కాకుండా కొన్ని సూచనలతో ముందుకు రావలసిన అవసరం ప్రతి రాజకీయ పార్టీకి వుందనే విషయం తమ దృష్టికి తెస్తున్నాను. 1947లో మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు , ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి సంబంధించి నిజాం గవర్నమెంట్‌లో జమీందారీ విధానం వుండడం వల్ల సామాజికంగా కానివ్వండి, రాజకీయంగా కానివ్వండి, ఆర్థికంగా కానీయండి చాలా వెనుకబడి వున్న విషయం వాస్తవమని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆనాడు_అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారి త్యాగం వల్ల 1953లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగింది. తిరిగి 1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాల ప్రాతిపదిక మీద ఆంధ్ర రాష్ట్రం అవతరించింది. ప్రప్రథమ ముఖ్యమంత్రిగా కీర్తిశేషులు నీలం సంజీవరెడ్డి వున్న విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. 1953 నుండి ఈ రోజు వరకు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన దానిలో భాగస్వామ్యం ఎవరికి ఎంత వుందనేది చూద్దాము. 1953 నుండి 1983 వరకు అదే విధంగా 1989 నుండి 1994 వరకు 36 సంవత్సరాలపాటు ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలించడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.
మ.12.30

దీంట్లో పదుకొండున్నర సంవత్సరాలు తెలుగుదేశం ప్రభుత్వం పాలించడం జరిగింది . అయితే ఇంతవరకు మాట్లాడిన వక్తలు మరి వెనుకబడిన ప్రాంతాల గురించి చర్చించడానికి లెక్కలతో సహా సభ ముందుకు వస్తారని నేను ఆశించాను. కాని వన్ సైడెడ్‌గా ఇప్పుడు ఉన్న ప్రభుత్వం యొక్క అసమర్థతే ఎక్కువుగా ఉన్నట్లుగా మాట్లాడటం దురదృష్టకరం అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుకుగాను గత ప్రభుత్వాల హయాంలో ఏ సెక్టార్‌కు ఏ విధంగా కేటాయించి ఖర్చు పెట్టిందీ, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ సెక్టార్‌కు ఎంతెంత అభివృద్ధి కొరకు నిధులు వెచ్చించడం జరిగిందనే విషయాల్ని మీ దృష్టికి తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తాను. అయితే ఇప్పటివరకు మాట్లాడిన నల్గురు వక్తల్లో ముగ్గురు మాత్రం వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పి చాల స్పష్టంగా చెప్పడం జరిగింది. వారికి నా ధన్యవాదాలు. శ్రీనివాస్‌గారు మాట్లాడుతూ దీనికి పరిష్కారం ప్రత్యేక తెలంగాణే మార్గమని మాట్లాడుతూ చెప్పారు . వారితో నేను విభేదిస్తున్నాను అని మీ ద్వారా సభకు తెలియచేసుకొంటున్నాను.

గతంలో మనం చూసినపుడు, 1967 నుండి మా దురదృష్టం ఏమిటో గాని, రాజకీయ ఆశ్రయం పొందడానికి గాని, రాజకీయ లబ్ది పొందడానికి గానివ్వండి ఎప్పుడూ ఈ తెలంగాణ ప్రజల్ని ముందు పెట్టడం, తెలంగాణ ప్రాంత అభివృద్ధికి మేమే కృషి చేస్తున్నాం అని చెప్పుకొని, తెలంగాణా యాజిటేషన్ తీసుకొని వచ్చి, అందులో అమాయక ప్రజల్ని , విద్యార్థుల ప్రాణాల్ని కోల్పోయిన సంఘటనల్ని ఎవరూ మరచిపోరు......

SRI D. SRINIVAS: He has taken my name. నా పేరు తీశారండీ ...

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: వారు ఏమి అనలేదుకదండీ. ఎవరికి అవకాశం వచ్చినపుడు వారు మాట్లాడుతారు.

శ్రీ డి.శ్రీనివాస్: మేడమ్, వారు మాట్లాడేందుకు వారికి పూర్తి స్వేచ్ఛ ఉంది. దానికి నేను ఏమి అభ్యంతరం చెప్పడం లేదు. ఆటంకపరచడం లేదు. అయితే ఆయన నా పేరు తీసుకొని మాట్లాడుతూ, నాకు వర్తించే విధంగా ఏదో ఉద్యోగాలు లేనప్పుడు ఈ విధంగా వ్యవహరిస్తారని చెప్పడం సమంజసం కాదు . ఒక సమస్య పైన చర్చ జరుగుతున్నప్పుడు ఫ్యాక్ట్స్, ఫిగర్స్ ఉంటే ఆ సమాచారాన్ని చెప్పమనండి. నేను ఒకే ప్రభుత్వం అనే మాట అనలేదు. నేను జనరల్‌గా డిస్‌కస్ చేశాను, జనరల్ విషయాలు చెప్పాను. Let him confine and let him give facts and figures. On whatever said by me, I will stand by it. తెలంగాణా ప్రాంతాన్ని చాల పెద్ద ఎత్తున అభివృద్ధి చేశామని చెప్పుకోండి ఫిగర్, ఫ్యాక్ట్స్ ఇవ్వండి నేను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇంకొక మార్గం లేదని చెప్పలేదు.

శ్రీ ఆర్.ప్రకాష్‌రెడ్డి: అధ్యక్షా, నేను వ్యక్తిగతంగా ఎవరి గురించి మాట్లాడటం లేదు. గతంలో జరిగిన సంఘటనల గురించి కొన్నింటిని సభ దృష్టికి తీసుకొనివచ్చేందుకే ప్రయత్నం చేస్తున్నాను తప్ప వేరే ఉద్దేశ్యంతో కాదు. వ్యక్తిగతంగా ఎవరిని క్రిటిసైజ్ చేయాలని కాదు. 1968--69 లో జరిగిన ప్రత్యేక తెలంగాణ యాజిటేషన్‌లో ఏమి జరిగిందో మీ ద్వారా సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఆ రోజున 260 మంది అమాయక విద్యార్థులు ప్రాణాల్ని కోల్పోవడం జరిగింది. దాని తరువాత యాజిటేషన్‌ను నడిపించిన మర్రి చెన్నారెడ్డి గారు ఈ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి ఈ ప్రాంతానికి ఏమి అభివృద్ధి చేశాడో నేను ఈ సందర్భంగా సభ ద్వారా చెప్పడానికి ప్రయత్నం చేయడం జరుగుతున్నది. 1978,1989 సంవత్సరాల్లో తెలంగాణా ప్రాంతానికి ఏ విధమైన న్యాయం జరిగిందో ఇక్కడ ఉన్న సభ్యులందరికీ , తెలంగాణ ప్రాంత ప్రజలకు, వెనుకబడిన ప్రాంతాల ప్రజలందరికీ తెలుసు. ఎంతవరకు న్యాయం జరిగిందో, ఏ విధంగా అన్యాయం జరిగిందో.

అంతేకాకుండా, ఆ రోజున స్టూడెంట్స్ యూనియన్స్ తరఫున మల్లిఖార్జునరావు నాయకత్వం వహించారు. ఆ తరువాత వారు సెంట్రల్ మినిస్టర్‌గా కూడ పనిచేశారు. వారి హయాంలో ఈ ప్రాంతానికి ఏ విధంగా నిధులు తీసుకొనిరావడం జరిగిందో అందరికీ తెలిసిన విషయమే. ఏ విధంగా ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశారో మనందరికీ తెలుసు. అదే విధంగా కొంత మంది మాట్లాడుతూ, ఇండస్ట్రీస్ గురించి ఏమి చేయడం లేదన్నారు. గతంలో ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పడం ఆల్‌మోస్ట్ ఆల్ క్లియర్ అయిపోయి నప్పుడు, వరంగల్ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ సంతోష పడిన సమయంలో ఆ రోజున స్వర్గీయ ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రిగా ఉండటం జరిగింది పి.వి.నరసింహారావుగారు క్యాబినెట్ మినిస్టర్‌గా ఉన్నారు. అయితే దానిని పంజాబులోని కపుర్తలకు తరలిస్తే, ఆరోజున ఏవరూ మాట్లాడలేదు. అంతేకాకుండా ఆజంజాహి మిల్స్ గురించి 5 సంవత్సరాలపాటు ప్రధానమంత్రిగా ఉన్న పి. వి.నరసింహారావుగారు ఉండగా, ఆ రోజున కడియం శ్రీహరిగారు, సిపిఐ, సిపిఎం, బిజెపి అన్నీ పార్టీల వారు ఆయన్ని కలుసుకొని చెప్పినప్పుడు నేను దానిని తప్పకుండా పునరుద్ధరిస్తానని చెప్పి, ఏమి చేయని

సందర్భాన్ని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఈ విషయంలో ఇంకా డిటేల్స్‌లోకి పోను. ఈ విషయాలన్నీ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఈ రోజు ఈ రాష్ట్రం యొక్క నైసర్గిక స్వరూపాలను బట్టి, గాని, ఇక్కడ ఉన్న వనరులనుబట్టి గాని కొన్ని ప్రాంతాలు ముందుగా అభివృద్ధి చెందితే, మరి కొన్ని ప్రాంతాలు ఇంకా అభివృద్ధి చెందవలసిన అవసరం ఉంది. 1983 నుండి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతే ఈ రాష్ట్రంలో రాజకీయ చైతన్యం గాని, అభివృద్ధి మీద దృష్టిని కేంద్రీకరించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియచేసుకొంటున్నాను.

స్వర్గీయ ఎన్.టి.రామరావుగారు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తరువాతనే ఈ రోజు బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన యువకులు చాల మంది రాజకీయాల్లోకి రావడం జరిగింది . రాజకీయాల్లోకి రావడమే కాకుండా, పదవులు పొందడం, శాసనసభ్యులు అయిన సంఘటనల్ని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అభివృద్ధి విషయంలో చూసినపుడు ,విద్యపై గాని,ఇరిగేషన్‌పైన గాని, ట్రాన్స్‌పోర్టు సిస్టమ్‌పైన గాని, వైద్య,ఆరోగ్య విషయాలపైన గాని తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతున్నది. తెలంగాణాలోని చాల ప్రాంతాలు అప్‌ల్యాండ్ ఏరియాలు. అటువంటి ప్రాంతాలకు ఇరిగేషన్ సౌకర్యం కల్పించేందుకుగాను విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

హౌజింగ్‌కు సంబంధించినంత వరకు గతంలో ఒక్కొక్క ఇంటికి రూ.300,500 మాత్రమే ఇచ్చేవారు, కాని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాతే, పక్కా గృహనిర్మాణ కార్యక్రమాన్ని తీసుకొనివచ్చి, ఈ రోజు కొన్ని లక్షల ఇళ్లను హౌజింగ్ డిపార్టుమెంట్ ద్వారా బడుగు, బలహీన వర్గాలకు కేటాయిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా మీ ద్వారా తెలియచేస్తున్నాను .

అంతేకాకుండా, డ్రికింగ్ వాటర్‌కు సంబంధించి, గతంలో కంటే 95 శాతం వరకు అధికంగా మంచినీటిని అందిస్తున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను....

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: ఒక్క తెలంగాణాకే ఇవ్వడం లేదు... మీరంతా రాజకీయం చేస్తున్నారు.

శ్రీ ఆర్.ప్రకాష్‌రెడ్డి: దయచేసి సభ్యుడిని కూర్చోమనవలసిందిగా కోరుతున్నాను. మీకు అవకాశం వచ్చినపుడు మీరు మాట్లాడుదురుకాని, మీరు కూడ సీనియర్ శాసనసభ్యులు, మీకూ సభా సాంప్రదాయాల గురించి తెలుసు . మధ్యలో ఇంటరప్ట్ కాకపోతే బాగుంటుంది.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: కూర్చోండి. మీకు అవకాశం వచ్చినపుడు మీరు మాట్లాడుదురు గాని. ప్రకాష్‌రెడ్డిగారు కంటిన్యూ చేయండి.

శ్రీ ఆర్.ప్రకాష్‌రెడ్డి: ఈ రోజున ఈ ప్రభుత్వం ఒక్క తెలంగాణే అని కాకుండా, టోటల్‌గా అన్ని బ్యాక్‌వర్డ్ ఏరియాలను అభివృద్ధి చేయాలనే తపనతో పనిచేస్తున్ననదని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అన్ని విషయాల్లో, అన్ని సెక్టారుల్లో ముందుకు పోతున్న మాట వాస్తవం .

ఇరిగేషన్ విషయానికి వస్తే, 1994 నుండి ఇప్పటి వరకు రమారమిగా 4990 కోట్ల రూ.లను ఖర్చు పెట్టడం జరిగింది .1989--94 సంవత్సరాల్లో ఎస్.ఆర్.ఎస్పి కానివ్వండి, మేజర్, మైనర్ ఇరిగేషన్స్ క్రింద కానివ్వండి 1,98,000 ఎకరాలను సాగులోకి తీసుకొని వస్తే, 1995 నుండి ఇప్పటి వరకు 8,79,000 ఎకరాలను సాగులోనికి తీసుకొని వచ్చిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని తెలియచేస్తున్నాను...

( ట్రెజరీ బెంచీల నుండి హర్ష ధ్వనాలు)

మ.12.40

అదే కాకుండా అధ్యక్షా, ఈ రోజు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఫేజ్ 2 కి సంబంధించి మాట్లాడితే, ఎపిపి 2లో రూ.370 కోట్లు ఆ రోజు వరల్డు బ్యాంకు ద్వారా పొందడం జరిగింది. రూ. 370 కోట్లు కూడా పొంది సక్రమంగా కెనాల్ సిస్టంను ఇంప్రూవ్ చేయకపోవడం వల, సక్రమంగా పనులు చేయకపోవడం వల్ల అనుకున్న విధంగా ఫస్టు ఫేజ్‌ను పూర్తిచేయలేకపోయారని మీ దృష్టికి తెస్తున్నాను. ఈరోజు ఎస్ఆర్ఎస్పి గురించి చాలా మంది మాట్లాడుతున్నారు, ఫస్టు ఫేజే కాలేదు, సెకండ్ ఫేజ్ గురించి మాట్లాడుతున్నారని. ఫేజ్ వన్‌లో పూర్తికాకపోవడానికి కారణాలేమిటి? గతంలో ఉన్న ప్రభుత్వం నిధులు దుర్వినియోగ పరచడం వల్ల, సైంటిఫిక్ మెథడ్‌లో పనులు చేపట్టకపోవడం వల్ల కాకతీయ కెనాల్ 284 కిలోమీటర్ల వరకు నీళ్లు రాని విషయం సభ దృష్టికి తెస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చేక ఫేజ్ 1 పనులు పూర్తి చేసి, ఫేజ్ 2 కి పోదామని, ప్రయారిటీ ఇచ్చి అన్ని చర్యలూ తీసుకోవడం జరిగింది. ఎపి ప్యాకేజీ 3 ద్వారా రూ.951 కోట్లు తీసుకువచ్చి, ఒక క్యూసెక్ వాటర్ పోయే మైనర్ కెనాల్ వరకూ లైనింగ్ సక్రమంగా చేసి, టైల్ఎండ్ ఏరియా వరకూ నీరు తీసుకుపోయే విధంగా గ్యాప్ ఆయకట్టు పెంచడం జరుగుతోంది. ఈవేళ వరంగల్‌కు సంబంధించి, ఎఐబిపి ప్యాకేజీ కింద రావడం వల్ల డిబిఎం 38 గాని, మోరంచ కాల్వ గాని, డిబిఎం 41 గాని పూర్తి చేసుకోడానికి అన్ని చర్యలూ చేపట్టి పూర్తి చేసుకోవడం జరిగింది. ఎగువ ఎస్ఆర్ఎస్పికి సంబంధించి, ప్రొటెక్టెడ్ వర్క్సుకి , సిల్ట్ అరెస్టు చేయడానికి ఏఐబిపి కింద రూ.496 కోట్లు ఖర్చు చేయడం వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. ఈరోజు ఎపి ప్యాకేజీ కింద కొన్ని పనులు చేయడం వల్ల 3 లక్షల 50 వేల ఎకరాల అదనపు ఆయకట్టు ఎఐబిపి కింద ఇంప్రూవ్ చేసుకోవడం జరిగింది. మీడియం, మైనర్ ఇరిగేషను, మాధవరెడ్డి కెనాల్, ఎస్ఎల్‌బిసికి సంబంధించి రూ. 327 కోట్లు గత 5 సంవత్సరాల నుంచి ఖర్చు చేసి 2001 సంవత్సరానికి నీరు విడుదల చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, రాజోలిబండ డైవర్షను స్కీము ఫేజ్ 1, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషను స్కీమ్సు అన్నింటిని, ఎక్కడైతే అవకాశాలున్నాయో అక్కడ ఉపయోగంలోకి తీసుకురావడానికి అన్ని అవకాశాలనూ ఇరిగేషను సెక్టారులో తీసుకుని, వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతోంది. నాబార్డు, వరల్డు బ్యాంకు, ఎఐబిపి ల ద్వారా మరియు ఇతర వనరుల ద్వారా పబ్లిక్ బాండ్సు వంటి వాటి ద్వారా డబ్బు మొబిలైజు చేసుకుని ఇరిగేషనుకు వీలైనంత త్వరగా తేవడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తున్న విషయం సభ దృష్టికి తెస్తున్నాను. గతంలో ఉన్న మైనరు ట్యాంక్సును పట్టించుకోలేదు. గతంలో వరంగల్ జిల్లాకు సంబంధించి మైనరు ట్యాంక్సు బ్రీచెస్‌ను గాని, కాల్వలు పూడిపోతే ఆ విషయం గాని గతంలో ఆ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చేక వాటర్ యూజర్సు అసోసియేషను పెట్టి, బ్రీచెస్ పూర్తి చేయడమే కాకుండా కెనాల్ సిస్టం ఇంప్రూవ్ చేసుకుని, ఆయకట్టు అభివృద్ధి చేసుకుని, అధిక దిగుబడి సాధిస్తున్న విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. రమారమిగా 2,980 మైనరు ఇరిగేషను ట్యాంక్సును రూ.161 కోట్ల ఖర్చుతో పునరుద్ధరించడం జరిగింది. మేజర్ ట్యాంక్సు 34, మీడియం ఇరిగేషను ట్యాంక్సు 42 లను అన్ని విధాలా అభివృద్ధి చేయడం జరిగింది. ఎస్ఆర్ఎస్పికి సంబంధించి సెకండ్ ఫేజ్ అన్నీ పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉంది.

అలాగే ఫ్లడ్‌ఫ్లో కెనాల్సున్నాయి. వరంగల్ జిల్లాలో స్టేషన్ ఘనాపూర్, జనగాం, చేర్యాల, నల్గొండ ప్రాంతం, ఖమ్మం ప్రాంతం వీటికి సంబంధించి, ఫ్లడ్ ఫ్లో చానల్సు పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. దీనికి సంబంధించి ప్రభుత్వం అన్ని విధాలా

చర్యలు తీసుకుని, టెండర్సు పిలవడానికి డబ్బు కేటాయించిన విషయం సభ దృష్టికి తెస్తున్నాను. కాని అక్కడ హెడ్ రెగ్యులేటరు వద్ద ఉన్న కొందరు రైతులు కాంపెన్సేషను విషయంలో సమస్యలు తెచ్చి, అడ్డుపడటం వల్ల అది వెనకబడిపోతోంది. వివిధ రాజకీయ పార్టీలు రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని, ఈ 3 జిల్లాలను దృష్టిలో ఉంచుకుని, ఒక కార్యాచరణ సమితిని ఏర్పాటు చేసి, రైతులతో మాట్లాడి, ప్రభుత్వానికి సహాయసహకారాలను అందించాల్సి ఉంది.

ఇది కాకుండా గోదావరి వాటరును యుటిలైజు చేయాల్సిన అవసరం ఎంతో ఉందని సభ్యులు చెప్పారు. వారితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఈ రోజు కృష్ణాకి సంబంధించి, ఆంధ్రకు ఉన్న మొత్తం వాటరును యుటిలైజు చేసుకోవడం జరిగింది ఈవేళ మనకున్నది గోదావరి ఒక సోర్సు. దీనిని ఉపయోగించుకోవాల్సి ఉంది. దీనికి సంబంధించి, ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, పోలవరం, దుమ్ముగూడెం ఆనకట్ట, ప్రాణహిత బ్యారేజీ, పెన్‌గంగ, నిజాంసాగరు లిఫ్ట్ ఇరిగేషను స్కీమ్సు వీటికి సంబంధించి, గోదావరి మీద ఇప్పటివరకూ 870 టిఎంసి వాటరును యుటిలైజు చేసుకోవాల్సిన అవసరం ఉంది. దానినంతా ఉపయోగించుకోడానికి ఈ స్కీమ్సును పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉంది. గతంలో లేని విధంగా ప్రభుత్వం గోదావరి యుటిలైజేషను అథారిటీని ఏర్పాటు చేసింది. దానికి ప్రత్యేకంగా ఒక సి.ఇ.ని కూడా ఏర్పాటు చేసి, అన్ని పనులూ పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. వీలైనంత వరకూ లిఫ్ట్ ఇరిగేషను స్కీమ్సును మనం పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉంది. దానికి గత 5 సంవత్సరాలుగా ప్రభుత్వం కృషి చేస్తున్న విషయం సభ దృష్టికి తెస్తున్నాను.

ఇక విద్య విషయానికొస్తే, లిటరసీ రేటు 43 నుంచి 44 శాతం ఉంది. గత 5 సంవత్సరాలుగా విద్యను అన్ని విధాలా ముందుకు తీసుకుపోతున్నాము. గత 5 సంవత్సరాలలో 716 జూనియర్ కాలేజీలను ప్రభుత్వపరంగా చేపట్టడం గాని, ప్రైవేటు అన్‌ఎయిడెడ్ స్కూల్సును ఓపెన్ చేయడం గాని, సోషల్ వెల్ఫేర్ ద్వారా, బ్యాక్‌వర్డు మండలాల్లో ప్రారంభించడం గాని జరిగింది. ఒక విషయం గర్వంగా చెప్పగలుగుతున్నాను అధ్యక్షా. ఈవేళ ఎడ్యుకేషను విషయంలో తెలంగాణా వెనకబడి ఉన్న మాట వాస్తవమే. దానిని దృష్టిలో ఉంచుకుని, 716 జూనియర్ కాలేజీలను ఇస్తే, అందులో 337 కాలేజీలు తెలంగాణా ప్రాంతానికి ఇవ్వడం జరిగింది. హైస్కూల్సుకు సంబంధించి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వడం జరిగింది. 1648 హైస్కూల్సుకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వడం గాని, రికమెండ్ చేయడం గాని జరిగింది. ఆ 1648 లో 820 స్కూల్సు మన తెలంగాణా ప్రాంతానికి సంబంధించినవి ఉన్నాయి. అదే గాకుండా, డిపిఎపి కింద ఎడ్యుకేషను విషయంలో ప్రభుత్వం చాలా చర్యలు తీసుకోవడం జరిగింది. స్కూలు బిల్డింగ్సు విషయానికొస్తే, ఒకప్పుడు భవనాలు లేక చెట్ల కింద చదువుకునేవారు. కాని ఈవేళ 100 శాతం బిల్డింగ్సు వచ్చాయని అనడం లేదు గానీ, గతంలో కంటే చాలా మెరుగైన పరిస్థితి ఉంది. రమారమిగా 22,888 పాఠశాలల భవనాలను నిర్మించడం జరిగింది. దీనిలో సగం తెలంగాణా ప్రాంతంలో 11,671 పాఠశాల భవనాలు నిర్మించడం జరిగింది ఇదే విధంగా మండల రిసోర్సెస్ సెంటర్సు అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈరోజు మొత్తం 990 మండల రిసోర్సెస్ మండల సెంటర్సును ఓపెన్ చేసి, 466 తెలంగాణా ప్రాంతంలో తేవడం జరిగింది. ప్రైమరీ స్కూల్సు 8,587 ఏర్పాటు చేస్తే, అందులో 4,020 తెలంగాణా ప్రాంతంలో రావడం జరిగింది. అప్‌గ్రెడేషను ఆఫ్ ప్రైమరీ స్కూల్సు 4,352 జరిగితే దానిలో 3,024 తెలంగాణా ప్రాంతంలో చేయడం జరిగింది.
మ .12 .50

టీచర్ల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి కూడా గతంలో ఏ గ్రామానికి వెళ్లినా ఏ జిల్లాకు వెళ్లినా టీచర్ల గురించే ప్రజలు అడిగేవారు . తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత గత నాలుగున్నర సంవత్సరాలలో 77,500 పోస్టులను భర్తీ చేయడం జరిగింది . మొన్న జరిగిన డిఎస్‌సి లో కూడా 22,590 పోస్టులను భర్తీ చేసుకోవడం జరిగింది . ఈవిధంగా 1 లక్ష 5 వేల 108 టీచర్‌పోస్టులను భర్తీ చేసుకోవడం జరిగింది . ఇందులోకూడా ఎక్కువలాభం పొందింది కూడా వెనుకబడిన ప్రాంతాలే అని మనవిచేస్తున్నాను . ఆర్థికంగా బాగుండి, ఎడ్వాన్స్‌డ్‌గా వున్న పట్టణాలు గానీ, గ్రామాలు గానీ అక్కడ ఎక్కువగా ప్రైవేటు సంస్థలు, గవర్నమెంట్ సంస్థలు ఉండి టీచర్లు ఎక్కువగా ఉండడం జరుగుతుంది .

వెనుకబడిన ప్రాంతాలలో, టీచర్లు లేని ప్రాంతాలకు ఇందులో అధిక ప్రాధాన్యత ఇచ్చి ముందుగా ప్రయారిటీ పద్ధతిలో టీచర్లను భర్తీచేయడం జరుగుతోంది .

హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి కూడా మన ప్రక్కనే వున్న కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలకు మన విద్యార్థులు తరలి వెళ్లి, అక్కడ అనేక ఇబ్బందులకు గురి కావలసి వచ్చేది . మన తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 78 ఇంజనీరింగ్ కాలేజీలు శాంక్షన్ చేయగా, అందులో 42 తెలంగాణా ప్రాంతానికే ఇవ్వడం జరిగింది . అంటే 50 శాతం కంటే ఎక్కువ . మరల నోటిఫికేషన్ ఇచ్చిన కాలేజీలలో కూడా ఎక్కువ వెనుకబడిన ప్రాంతాలలో ఇంజనీరింగ్ కాలేజీలు తేవడానికే ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది . డెంటల్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు కూడా వెనుకబడిన ప్రాంతాలలో ఇతోధికంగా పెంచడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడమే కాకుండా కొన్ని శాంక్షన్ చేసిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను . ఇవన్నీ కాకుండా నేను ఇంతకుముందు మాట్లాడిన కొంతమంది సభ్యులతో ఒక విషయంలో ఏకీభవిస్తున్నాను .

పవర్ వెనుకబడిన ప్రాంతాలలో చాలా ప్రాముఖ్యత వున్నదనే విషయం మీ దృష్టికి తెస్తున్నాను . దీనికి ఏ విధమయిన ప్రత్యామ్నాయం లేదు . పవర్ సక్రమంగా ప్రజలకు 24 గంటలు అందుబాటులో వుండేవిధంగా చర్యలు తీసుకోవాలి . మనం 1994 కంటే ముందు చూచినపుడు సబ్‌స్టేషన్ల మీద దాడి జరిగిన పరిస్థితి . మోటర్లు కాలిపోయి వాటిని తిరిగి రీవైండింగ్ చేయడానికి రైతు వేలకువేలు ఖర్చు చేయవలసిన పరిస్థితి, తిరిగి మోటారు వచ్చే లోపు పంటలు ఎండిపోవడం ఈ విధంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు . గత 5 సంవత్సరాల నుండి ముఖ్యమంత్రిగారి ప్రత్యేకశ్రద్ధ వలన కనీసం రోజుకు 9 గంటలయినా కరంటు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మన వద్ద ఉత్పత్తి పెంచడమే కాకుండా ట్రాన్స్‌ఫార్మర్ల వ్యవస్థ ఇంప్రూవ్ చేయడం మాత్రమే కాక, జనరేషన్ కూడా ఇంప్రూవ్ చేసుకొంటూ, అవసరమయిన సందర్భాలలో ఇతర రాష్ట్రాల నుండి కరంటు తెచ్చి మన రైతులను ఆదుకొంటున్న విషయం మనందరికీ తెలుసు . 1995 నుండి 99 వరకు చూచినపుడు నేను రీజియన్ వైజ్ మాట్లాడడంలేదు . కేవలం వెనుకబడిన ప్రాంతాల గురించి మాట్లాడుతున్నాను ఈ విషయంలో కూ డా తెలంగాణా ప్రాంతా నికి ఎక్కువ డబ్బులు ఖర్చుచేయడం జరిగింది . గతంలో కంటే ఎక్కువగా 220 కెవి సబ్ స్టేషన్లను పెంచాము . సబ్ స్టేషన్లలో ట్రాన్స్‌ఫార్మర్లు వైర్లు నష్టం జరిగిన చోట వెంటనే చర్యలు చేపట్టి సక్రమ పవర్ సరఫరా చేయడం జరుగుతున్నది . రామగుండం 500 ఎంవి ఉత్పత్తి సామర్థ్యం పెంపొందేవిధంగా బిపిఎల్ ద్వారా జనరేషన్ ఇంప్రూవ్ చేయడం జరుగుతోంది కెటిపిఎస్‌కు సంబంధించి ఫిఫ్త్ స్టేజి 540 ఎంవి సామర్థ్యంతో రు 1260 కోట్ల తో పూర్తిచేయడం జరిగింది . పవర్ సెక్టారులో ఈ విధంగా అన్ని విధాలుగా ముందుకుపోతూ, రైతులకు 24 గంటలు కరంటు సక్రమంగా అందించేందుకు ఈ ప్రభుత్వం, మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు కృషిచేసి ముందుకు తీసుకొనిపోవడం జరిగింది .

రూరల్ వాటర్ సప్లయి విషయంలో వెనుకబడిన ప్రాంతాలలోని గ్రామాలలో సరైన మంచినీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితిలో గత నాలుగు సంవత్సరాలుగా గతంలో ఎన్నడూ లేని విధంగా గతంలో 90 -95 ముందు రు. 42 లక్షలు ఖర్చు చేయగా 90-94 మధ్యలో రు 467 కోట్ల 27 లక్షలు ఖర్చు చేయడం జరిగింది . ఇది గతంలో కంటే దాదాపు ఆరు రెట్లు ఎక్కువ . హ్యాబిటేషన్లు కూడా గతంలో 2665 కవర్ కాగా 1997 తరువాత 8897 కవర్ కావడం జరిగింది . ఇది దాదాపు 300 శాతం కంటే ఎక్కువ అని తెలియజేస్తున్నాను . రూరల్ వాటర్ సప్లయిలో ఫ్లోరైడుకు సంబంధించి ఖమ్మం, నంద్యాల, శ్రీకాకుళం ప్రాంతాలలో సెంట్రల్ గవర్నమెంటు వారి అసిస్టెన్స్‌తో ప్రత్యేకమయిన స్కీములు తీసుకోవడం జరిగింది .

రోడకు సంబంధించి నా నియోజకవర్గాన్నే ఉదాహరణగా చెబుతున్నాను పంచాయతీ రోడ్లు 1994 కంటె ముందు కనీసం ఒక కిలోమీటరు బిటి రోడ్డు కూడా లేదు . ప్రస్తుతం 100 కిలోమీటర్లు పంచాయతి బిటి రోడ్లు వేయడం జరిగింది . ఇది కాక వరల్డ్ డ్యాంకు సహాయంతో పన్నెండున్నర కోట్ల ఖర్చుతో 70,80 కిలోమీటర్లు రోడ్లను ఇంప్రూవ్ చేశారు ఇది కేవలం తెలుగుదేశం ప్రభుత్వం ద్వారానే సాధ్యపడిందని తెలియజేస్తున్నాను . వెనుకబడిన ప్రాంతాలలో ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టం మెరుగుపరిచినపుడే ప్రజలలో జాగృతి కలిగి వారి కాళ్లమీద వారు నిలబడుగలుగుతారు అనే ఉద్దేశ్యంతో ప్రయారిటీ ఇచ్చి పంచాయతీ రోడ్లు అభివృద్ధి చేసిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను . వెనుకబడిన ప్రాంతాలను ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది అని చాలామంది గౌరవసభ్యులు మాట్లాడారు . వరల్డ్ బ్యాంకు సహాయంతో కరీంనగర్,, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో 360 కిలోమీటర్ల పొడవున పంచాయతీ రోడ్లు తీసుకోవడం జరుగుతున్నది . ఆ విధంగా రోడ్లకు సంబంధించి ఆర్ అండ్ బి కార్యక్రమాలకు సంబంధించి ఎన్నో విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు పోతున్నాము .

వైద్యరంగానికి సంబంధించి వెనుకబడిన ప్రాంతాలలో డాక్టర్లు అందుబాబులో లేరు డెవలప్డ్ ఏరియాలలో ప్రభుత్వ డాక్టర్లు గాని, ప్రైవేటు డాక్టర్లు గానీ వుంటారు . కొన్ని గ్రామాలలో కనీస వైద్య సదుపాయం లేనిచోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా అంతకు పూర్వం ఉన్నవాటిని కూడా ఇంప్రూవ్ చేయడం జరిగింది . అంతేకాక ప్రతి మండల హెడ్‌క్వార్టర్సులోనూ రు 24 లక్షలతో అన్ని వసతులతో నూతన భవనాలు నిర్మించడమే కాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు లేనిచోట తప్పనిసరిగా ఇద్దరు డాక్టర్లు వుండేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగింది గత 10, 12 సంవత్సరాలలో డాక్టర్లను అపాయింట్ చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెబుతూ, గత 5 సంవత్సరాలలో మూడుసార్లు రిక్రూట్‌మెంట్ చేయడమే కాకుండా మెడికల్ ఫెసిలిటీస్ అభివృద్ధి చేశాము దీనికి గతంలో కంటే 100 శాతం బడ్జెట్‌లో పెంచడం జరిగింది కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను రు 3 కోట్లతో నూతన భవనాలు నిర్మించి గతంలో వున్న 30 బెడెడ్ హాస్పిటల్‌ను 50 కి, 50 ను 100కు, 100 ను 120 బెడెడ్ హాస్పిటల్స్‌గా అభివృద్ధి చేయడం జరిగింది .

మ.1.00

ఈ విధంగా ఆరోగ్యానికి ప్రాముఖ్యతనివ్వడమే కాకుండా జన్మభూమి కార్యక్రమాలలో ఆరోగ్యం మీద ప్రత్యేకమైన కార్యక్రమాలను తీసుకుని, ప్రజలను ఆరోగ్యానికి సంబంధించిన విషయాలపై చైతన్యవంతులను చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. తెలంగాణా గురించి కాని, వెనుకబడ్డ ఇతర ప్రాంతాల గురించి కాని కొన్ని విషయాలను మీ ద్వారా సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు డెవలప్ అయ్యాయి, కొన్ని ప్రాంతాలు డవలప్ కాలేదు. అటువంటి ప్రాంతాలను డవలప్ చేయాలంటే ప్రభుత్వం ఇప్పుడు తీసుకున్న చర్యలే కాకుండా ఇంకా ఒక ప్రత్యేకమైన ప్యాకేజ్‌ను రూపొందించి, దాని క్రింద కొన్ని మండలాలను గుర్తించి వాటిని ఏ విధంగా డవలప్ చేయాలి అనేది రూపొందించి టార్గెట్ పెట్టుకుని డవలప్ చేయాలి. గోదావరి జలాల గురించి ఇప్పుడే చెప్పాను. అన్ని విధాలుగా వాటిని అందుబాటులోకి తీసుకురావలసిన అవసరం వుంది. వరంగల్లు జిల్లా, భూపాలపల్లిలో పవర్ ప్రాజక్టను ఏర్పరచుకోవడానికి అన్నీ అందుబాటులో వున్నాయి. వాటిని ఉపయోగించుకోవలసిన అవసరం వుంది.

కమ్యూనికేషన్ సిస్టమ్ ఇంప్రూవ్ కావడం వల్ల కాని టెక్నాలజీ ఇంప్రూవ్ కావడం వల్ల కాని ఈనాడు ప్రపంచం ఒక గ్రామ స్థాయిలోకి వచ్చింది. అటువంటి సందర్భాలలో మనం ప్రాంతాల గురించి, కమ్యూనిటీల గురించి మాట్లాడడం ఎంతవరకు సమంజసం? ఈనాడు ఇక్కడున్న సభ్యులందరూ ప్రజల ఓట్లతో గెలిచిన వారే. ఏ ప్రాంతంలో వున్నా, ఎక్కడున్నా, ప్రజలు ఓట్లు వేయందే, ప్రజలు గుర్తించనిదే, ఎవరూ ఈ సభకు రాలేదు. ప్రజల ఓట్ల మీద వచ్చిన వ్యక్తుల గురించి, క్యాస్ట్‌వైజ్, కమ్యూనిటీ వైజ్ మాట్లాడడం ఎంతవరకు సబబు? మహారాష్ట్రలోని షోలాపూర్‌లో మునిసిపల్ ఛైర్మన్ ఆంధ్ర రాష్ట్రానికి చెందిన వారు. అలాగే ఫిజీ దేశపు ప్రధానమంత్రి భారతీయుడు. ఇటువంటి సందర్భాలలో కమ్యూనిటీ గురించి కాని, కాస్ట్ గురించి కాని మాట్లాడడం ఎంతవరకు సమంజసం అనేది ఆలోచించి సమైక్యంగా ముందుకు పోవడం సబబు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములుంటే, తండ్రి పెద్ద కొడుకును విద్యావంతుడి గా, బుద్ధిమంతుడిగా తయారు చేస్తే, అటు తరువాత ఆ పెద్ద కొడుకు మిగిలిన ముగ్గురిని ఒదిలిపెట్టి బయటకు వెళ్లిపోతాను అంటే ఎంతవరకు న్యాయం?

అందుచేత అభివృద్ధి చెందిన ప్రాంతాలనుంచి వచ్చే రెవిన్యూని వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి ఖర్చు చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ ప్రభుత్వంపైన, ముఖ్యంగా గౌరవనీయ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంపైన వెనుకబడ్డ ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయగలరనే సంపూర్ణ విశ్వాసంతో ఈ రాష్ట్ర ప్రజలున్నారని, మేము కూడా వున్నామని మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.వేణుగోపాల్ రెడ్డి (కావలి) : అధ్యక్షా, రాయలసీమ గురించి మాట్లాడాలంటే ఏమి మాట్లాడాలో అర్థం కాని పరిస్థితులలో వున్నాము. ఒక రోజు రాయలసీమ రత్నాల సీమ అని పేరు గాంచింది. ఆ రోజు శ్రీకృష్ణదేవరాయలు త్రవ్వించిన చెరువులకు ఈ రోజు గండ్లు పడితే రిపేర్లు చేయించుకోలేని పరిస్థితులలో వున్నాము. రాయలసీమలోని నీటి సమస్య వివరాలలోకి వెళ్లేముందు, మా సంస్కృతిని గురించి ముఖ్యంగా చెప్పవలసిన అవసరం వుంది. మాకు వున్నా లేకపోయినా, పరుల ప్రయోజనాలను మా ప్రయోజనంగా భావించి త్యాగం చేసే సంస్కృతి మాది. నీటి వనరుల విషయంలో మా గతాన్ని ఒకసారి పరిసీలిస్తే మా త్యాగశీలత ఎటువంటిదో తెలుస్తుంది.

మా ప్రాంతాన్ని దృష్టిలో వుంచుకుని మెకంజీ ఒక స్కీమ్‌ను గతంలో తయారు చేసారు. ఆ స్కీమ్‌ను కనుక అమలు జరిపి వుంటే, మా రాయలసీమ సుభిక్షంగా మారి వుండేది. అయితే స్వాతంత్ర్య సమరంలో పాల్గొని మెకంజీ స్కీమ్‌ను పోగొట్టుకున్న అభాగ్యులం మేము. 19వ శతాబ్దంలో రాయలసీమలో ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి కరువు వచ్చేది. 20వ శతాబ్దంలోకి వచ్చేసరికి ప్రతి 3 సంవత్సరాలకు కరువు వచ్చే పరిస్థితి మాకు వచ్చింది. దీనిని పురస్కరించుకుని ఒక కమిటీని వేస్తే, ఆ కమిటీ ఒక నివేదికను ఇచ్చింది. దాని ఆధారంగా మెకంజీ స్కీమ్‌ను తయారు చేయడం జరిగింది. దానికి నిదర్శనంగా మా పెద్దలు ఎపుడూ చెబుతూ వుంటారు. ఆ రోజులలో ' డొక్కల కరువు' వచ్చిన విషయం చాలా మందికి తెలుసు. 'డొక్కల కరువు' వచ్చి 30 శాతం మంది ప్రజలు రాయలసీమలో చనిపోవడం జరిగింది.

దానిని పురస్కరించుకుని, అప్పటి ప్రభుత్వాలు రాయలసీమలో 'గంజి కేంద్రాలు' పెట్టాలంటే, మా పెద్దలు 'పెట్టాలి, పెట్టాలి' అని అన్నారు. అదే విధంగా ఎంతో మంచి స్వభావంతో నాగార్జునసాగర్ ప్రాజక్ట్ కట్టాలంటే, కట్టాలనే మాట అన్నారు. గంజి కేంద్రాలకు మేము పరిమితమయ్యాము, నాగార్జున సాగర్ నుంచి ఒక చుక్క నీరు కూడా మాకు

రాదు కదా అనే ఆలోచన మాకు రాకుండా, ' నాగార్జున సాగర్ కట్టాలి, కట్టాలి' అని రాయలసీమ వాసులు నినాదాలు చేసారు.

అదే విధంగా గతంలో 1901 నుంచి అనేక కమిటీలను వేసారు. 1901 నుంచి 1903 వరకు, అదే విధంగా 1937, 1938, 1939, 1941, 1942, 1947, 1949, 1951, 1953, 1954 -- ఈ విధంగా 15 కమిటీలను వేసిన తరువాత మళ్లీ 1969 లో రాయలసీమ ప్లానింగ్ బోర్డ్ అనే కమిషన్‌ను వేయడం జరిగింది. ఇన్ని కమిటీలను వేసినా, అభివృద్ధి మాత్రం అంతంతమాత్రంగానే వుంది. అదే విధంగా ఈ రోజు ప్రాజక్టుల విషయంలోకి వెళితే, 'గాలేరు-నగరి'లో అంతర్భాగమైనది గండికోట. ఈ ప్రాజక్టుకు మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు శంకుస్థాపన చేయడం జరిగింది. కాని గత 5 సంవత్సరాల నుంచి ఇంతవరకు దీనికి రు.2.00 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరమూ రు.22.00 కోట్లు బడ్జెట్ అలోకేషన్ వున్నప్పటికీ కూడా ఖర్చు చేయడం లేదు. ముఖ్యమంత్రిగారు కూడా రాయలసీమ వాసే కాబట్టి వారు గుర్తించి తక్షణమే ఈ ప్రాజక్ట్ కార్యక్రమాన్ని చేపట్టాలని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా కె.సి.కెనాల్‌కు ఒ.ఇ.సి.ఎఫ్. నుంచి దాదాపు రు.500.00 కోట్ల నిధులు వస్తే, అవి ఇంతవరకూ సక్రమంగా ఖర్చు చేయబడలేదు. మొన్న సభలో సభ్యులు చెప్పారు, టెండర్లు వేయడానికి వీలు లేని పరిస్థితి వచ్చిందని. మా సభ్యులు కూడా వెంటనే లేచి ఏ శాసన సభ్యుడో, నాయకుడో చెప్పండి, వారు టెండర్ల ప్రక్రియను ఆటంకపరిస్తే ఆ టెండర్లను క్యాన్సిల్ చేసి కొత్తగా టెండర్లను పిలిచి కార్యక్రమాలను చేయండని చెప్పారు. ఒక ప్రక్క నీరు ఇవ్వడంలేదు, మరొక ప్రక్క టెండర్లను పిలవనివ్వలేదు అని వినవస్తోంది.

మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి ఒక విషయం తెలియజేస్తున్నాను. అనంతపురం జిల్లాలో హెచ్.ఎల్.సి. పనులు జరుగుతున్నాయి. హెచ్.ఎల్.సి.లో నీళ్లు ఫిబ్రవరికల్లా దాదాపు అయిపోతాయి. మార్చి నుంచి పనులను చేపట్టవచ్చు. కాని ఎస్టిమేట్స్ అనే కార్యక్రమం డిసెంబర్‌లోనే స్టార్ట్ చేసి, ఫిబ్రవరిలో కంప్లీట్ చేసి, ఎప్పుడైతే నీరు నిలబడిపోతుందో, ఆ వర్క్స్ కాంట్రాక్టర్స్‌కు ఇచ్చే విధంగా అప్పగిస్తే ఆ వర్క్ జరుగుతుంది కాని, నీరు నిలిచిపోయిన తరువాత ఎస్టిమేట్స్ కార్యక్రమం పెట్టుకుంటే, మళ్లీ ఈ లోపల మే, జూన్ నెలలు వచ్చి నీరు వదిలే పరిస్థితి వస్తోంది. అందుకని ముందుగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టే విధంగా అధికారులకు సూచనలను చేస్తే బాగుంటుందని కోరుకుంటున్నాను. అదే విధంగా శ్రీశైలం ప్రాజక్ట్ నుంచి కృష్ణా డెల్టాకు ఏ విధంగా నీరు ఇస్తున్నారో, అదే విధంగా రాయలసీమకు నీరు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టవలసిన అవసరం వుంది.
మ.1.10

అక్కడ బాగున్న జిల్లాలకు, పులిచింతల వద్ద కేంద్ర అనుమతితో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ తెచ్చారు. రాయలసీమలో ఉన్న హంద్రీ - నీవా, గాలేరు, నగరి కి నీరు మళ్లించే విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి తీసుకురావాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు పులిచింతల కంటే ముందు గాలేరు గనరి, హంద్రీ -నీవా లకు పర్మిషన్ తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేస్తున్నాను. హంద్రీ - నీవా ప్రాజక్టు రాయలసీమ వరప్రసాదమని తెలియజేస్తున్నాను. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ యన్.టి. రామారావు గారు 1989వసంవత్సరంలో ఈ ప్రాజక్టుకి ఫౌన్డేషన్ వేయడం జరిగింది. 1989 నుండి 1994వ సంవత్సరం వరకు కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఫీజిబిలిటీ గురించి 10 కోట్ల రూపాయలు కేటాయించారు. 1994వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 1996వ సంవత్సరంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన

తరువాత హంద్రీ – నీవా గురించి ప్రస్తావించారు. ఉరవకొండలో ఆయన ఫౌన్డేషన్ వేయడం జరిగింది. పెద్ద పెద్ద బ్రోచర్లు వేయించి 40 టి.ఎమ్.సిల సామర్ధ్యంతో, ఈ కార్యక్రమాన్ని చేపడతామని చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రి గార్కి కొన్ని సూచనలు ఇవ్వాలని మేము వెళితే మమ్మల్ని పోలీసులు కలవనీయ లేదు. బడ్జటులో ఈ కార్యక్రమానికి సొమ్ము కేటాయించారు, కానీ ఇంతవరకు ఆ ప్రాజక్టు పూర్తి కాలేదు. 1999 ఎన్నికల ముందు ఆత్మకూరులో మరో ఫౌన్డేషన్ వేయడం జరిగింది. అక్కడ కూడా 40 టి.ఎమ్.సి.ల సామర్ధ్యంతో చేస్తామని అన్నారు. అక్కడ కాలువలు త్రవ్వడం జరిగింది. ఇప్పుడు 40 టి.ఎమ్.సి.లు సాధ్యం కాదని 5 టి.ఎమ్.సిల త్రాగునీటికే ఇస్తామని అంటున్నారు. జూలైలో ఐ.డి.బి. మీటింగ్ అనంతపూర్‌లో జరిగింది. అక్కడున్న (అనంతపూర్) అన్ని పార్టీలకు సంబంధించిన ఎమ్.ఎల్.ఏ లమూ కలిసి యునానిమస్‌గా 40 టి.ఎమ్.సి.ల సామర్ధ్యం నిమిత్తమై ఒక రిజొల్యూషన్‌ని పాస్ చేయడం జరిగింది. అనంతపురం జిల్లాలో తుంగభద్ర నుంచి హెచ్.ఎల్.సి. కి నీరు వస్తుంది. కెనాల్‌కి సామర్ధ్యం లేకపోవడం వల్ల తుంగభద్రా డ్యాంలో నీరున్నా తీసుకోలేకపోతున్నాము. రాబోయే రోజుల్లో 40 టి.ఎమ్.సిలతోనే ఆ కార్యక్రమం చేట్టండి. దయచేసి 5 టి.ఎమ్.సి.లకు కుదించరాదని ముఖ్యమంత్రి గార్కి విజ్ఞప్తి చేస్తున్నాము. బడ్జటులో 2500 కోట్ల రూపాయలు కేటాయించారు. అప్పుడే 1700 కోట్ల రూపాయలు ఖర్చైపోయింది. ఈ విషయమై ముఖ్యమంత్రి గారు ఆలోచించాలని కోరుతున్నాను. అనంతపురం జిల్లాలోని తుంగభద్రా డ్యాం వరద కాలువ గురించి ముఖ్యమంత్రి గార్కి చాలాసార్లు చెప్పాము. కర్నాటకలో ఉన్న భళ్లారి ప్రాంతం వారు తీసుకుపోతున్నారు, కాపాడాలంటే వారిని ఒప్పించి తీసుకురావడం జరిగింది. 1992వ సంవత్సరంలో శ్రీ పి.వి. నరసింహారావు గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు పుట్టపర్తిలో భగవాన్ సత్యసాయిబాబా గారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారు, కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ బంగారప్ప గారు హాజరు కాగా, అనంతపూర్‌కి సంబంధించిన ఈ వరద కాలువ పనులు చేపట్టమని చెప్పడం జరిగింది. తమిళనాడు కావేరీ జల వివాదం లో చిక్కుకు పోయి, ఆ నాడు ఆ కార్యక్రమాన్ని పెండింగ్‌లో వారు పెట్టారు. కర్నాటకలో జనతాదళ్ పార్టీ రావడం, అక్కడ జె.హెచ్. పాటిల్ గారు కూడా ఈ కాలువ విషయమై ఒప్పుకోవడం జరిగింది. వారు మన ముఖ్యమంత్రి గార్ని ఆహ్వానించడం జరిగింది. మీరు ముందుకు వస్తే, వరద సమాంతర కాలువ చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాబట్టి, ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమాన్ని చేయాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమాన్ని చేపడితే మీ (శ్రీ చంద్రబాబునాయుడు) పేరు చిరస్థాయిగా నిలుస్తుంది. చేయకపోయినట్లయితే దాని ఫలితం మీరనుభవించాల్సి వస్తుందని తెలియజేస్తున్నాను.

పి.ఎ.బి.ఆర్. విషయాలు ముఖ్యమంత్రి గార్కి తెలియనివి కావు. వంద కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఆ ప్రాజక్టుని కట్టడం జరిగింది. అది మాన్యుమెంట్‌గా నిలిచిపోయింది. ముఖ్యమంత్రి గార్ని కోరేదేమంటే దయచేసి వంద టి.ఎం.సి. ల నీరు కేటాయించాలి. లేకపోతే అనంతపూర్ జిల్లాలో, త్రాగు నీటి విషయంలో, ప్రమాదకరమైన పరిస్థితి వస్తుందని తెలియజేస్తున్నాను. ఈ విషయంలో ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

250 కోట్ల రూపాయలతో భగవాన్ సత్యసాయిబాబా వారు త్రాగు నీరు అందించడం జరిగింది. మడకశిర, హిందుపూర్ లకు ఇది రాలేదు. ఈ రెండు నియోజకవర్గాల విషయంలో ముఖ్యమంత్రి గారు చొరవతీసుకొని నీరందించాలని కోరుతున్నాను. భగవాన్ సత్యసాయిబాబా వారు త్రాగు నీరు అందించే ప్రాజక్టుని ప్రభుత్వానికి హ్యాండోవర్ చేయడం జరిగింది. దీనికి గాను 10 కోట్ల రూపాయలు మెయింటెనెన్స్ సంవత్సరానికి ఔతుంది. ఈ సొమ్ముని కేటాయించి, సక్రమంగా ఆయా గ్రామాలకు నీరందించాల్సినదిగా కోరుతున్నాను.

అనంతపూర్ జిల్లాలో డ్రిప్ ద్వారా హార్టీకల్చర్ కార్యక్రమాలు చేపడుతున్నారు. డ్రిప్ ద్వారా వ్యవసాయం చేసిన రైతులకు దాదాపు రెండున్నర కోట్లు బకాయిలు ఇవ్వాల్సి ఉంది. వీటిని వెంటనే ఇప్పించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. బడ్జటులో మహిళలకు 50 శాతం డ్రిప్ ఇరిగేషన్‌కి ఇస్తామని చెప్పారు. దానిని 70 శాతానకి చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. వ్యవసాయం చేసే రైతు ఇబ్బందుల్లో ఉన్నాడు. ఈ పరిస్థితుల్లో, రైతులను ఆదుకోవాలంటే వ్యవసాయంతోబాటు, ప్రతి గ్రామంలో పాల కేంద్రాలను పెడితే బాగుంటుంది. ప్రతిసారీ జిల్లాలో క్షామం రావడం వల్ల రైతులు వలస వెళుతున్నారు.

**మ.1.20**

కాబట్టి ముఖ్యమంత్రిగారు దయచేసి డెయిరీల విషయంలో అనంతపురం జిల్లాను ప్రత్యేకించి గుర్తించి ఈ కార్యక్రమాలను కొనసాగించాలనీ, డెయిరీ ఫార్మ్స్‌ను ఇంప్రూవ్ చేయించి చిల్లింగ్ సెంటర్స్‌ను ప్రతి గ్రామంలోనూ, మండల హెడ్ క్వార్టర్‌లోనూ పెట్టి, ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాలను చేయాలని కోరుతున్నాను. అయితే మారు మూల ప్రాంతాలకు ఈ రోజు రోడ్లు లే వు. అవి లేనట్లయితే పాల కోసం బ్యాంకు వారు లోన్స్ కూడా యివ్వమని అంటున్నారు. పాలు లేవు, రోడ్డు లేదని వారంటున్నారు. మొన్ననే అనంతపురం జిల్లాను సర్వే చేసి, చాలా బాగుంది అన్నారు. నా నియోజక వర్గం కనేకల్‌లో, ఇంకా ఇతర ప్రాంతాలలో పాల కేంద్రాలు పెట్టడానికి డిపార్టుమెంటు వారు సర్వే చేశారు. దానికి ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని ఈ జిల్లాలో పాల కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

అలాగే రోడ్ల విషయంలో కూడా ముఖ్యమంత్రిగారు మారు మూల ప్రాంతాలకు రోడ్లను వేయిస్తామని మొన్న చెప్పారు. అనంతపురం జిల్లాలో స్టేట్ హైవేలను తీసుకున్నట్లయితే బి. టి. రోడ్స్‌ను 4, 5 సంవత్సరాలకు ఒకసారి రెన్యూ చేయవలసి వుండగా, ఇప్పటికి 10, 12 సంవత్సరాలు గడచినప్పటికీ యింతవరకూ రెన్యూ చేయలేదు. దీనిని కూడా ముఖ్యమంత్రిగారు గమనించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. పల్లె ప్రాంతాలలో రోడ్స్ లేక ఆర్.టి.సి. బస్సులు నడవడంలేదు. ఆ ప్రాంతాల ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. దీనిని కూడా ముఖ్యమంత్రిగారు దృష్టిలో వుంచుకుని తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

కరెంటు విషయానికి వచ్చినట్లయితే, రాష్ట్రంలో అతి తక్కువ వర్షపాతం కలిగిన ప్రాంతం అనంతపురం, దానిని మరో జైసాల్ మిల్‌గా చెప్పవచ్చు. ఇది ఎడారి ప్రాంతంగా వుంది. కనుక ఈ ప్రాంతాన్ని , ఈ జిల్లాను ఆదుకొనడానికి డి.డి.బి అయితేనేమి, ఇ.డి.పి అయితేనేమి యిచ్చిన ఫండ్స్ అక్కడ సక్రమంగా వినియోగించబడటంలేదు. కాబట్టి వాటిని సక్రమంగా ఖర్చు పెట్టే విధంగా తగు ఏర్పాట్లు చేయాలని, ఇందుకు కూడా ప్రభుత్వం , ముఖ్య మంత్రిగారు తగు చొరవ తీసుకోవాలని లేకపోతే అధ్వాన్నమైన పరిస్థితులు ఏర్పడతాయని తెలియజేస్తున్నాను.

కరెంటు విషయంలో మా జిల్లాలో ఒక ఇంచు, ఒకటిన్నర ఇంచులు దాదాపు నీరు రావాలంటే 400 అడుగులు లోతుకు వెళ్లవలసి వుంటుంది. 5, 6 హార్స్ పవర్ మోటారు పెట్టి రాత్రింబవళ్లు కొట్టినా ఒక ఎకరం కూడా తడవడంలేదు. ఇంతటి విచారకరమైన పరిస్థితిని ముఖ్యమంత్రిగారు గమనించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అనంతపురం జిల్లాకు మీరు ఎప్పుడయితే ట్రాన్స్‌ఫార్మర్స్‌ను , ఎలక్ట్రికల్ మెటీరియల్‌ను, పోల్స్‌ను, కండక్టర్స్‌ను పంపుతారో అప్పుడు మాకు ప్రత్యేకంగా కొంత ఎక్కువ పంపాలి. ఎందుకంటే ఇంతకు ముందు డి.డి.ఆర్.సి మీటింగులో యిదే కార్యక్రమాలకి వెళ్లిన సభ్యులందరూ యునానిమస్‌గా రెజల్యూషన్‌నొక దానిని పాస్ చేశారు. దానిని ముఖ్యమంత్రిగారికి పంపారు. కనుక ముఖ్య మంత్రిగారు అనంతపురం జిల్లా పట్ల శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. మొత్తం రాష్ట్రంలోనే అతి తక్కువ వర్షపాతం వున్న మొదటి జిల్లాగా , ఈ దేశంలో రెండవ జిల్లాగా మా అనంతపురం జిల్లా వుంది. కేంద్రం నుంచి ఫండ్స్ వస్తున్నాయి. కనుక

ముఖ్యమంత్రిగారు ఈ కరెంటు విషయంలో తగు శ్రద్ధవహించాలి. ఇంతకు ముందు వర్షాకాలం కాబట్టి 24 గంటలు కరెంటు వుంటుంది అన్నారు. కానీ కనీసం 8, 9 గంటలు కూడా వుండటం లేదు. టౌన్స్‌లో కరెంటు యిస్తున్నా, పల్లెలలో అసలు కరెంటు ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రిగారు దీనిని దృష్టిలో పెట్టుకోవాల్సి వుందని , తగు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.1983 నుంచి ఇప్పటి వరకూ ఈ కార్యక్రమాలకు అంటే ఈ 13 సంవత్సరాలలో ఎంత ఖర్చు పెట్టారో, 1989 -94 వరకూ 5 సంవత్సరాలలో ఎంత ఖర్చు పెట్టారన్న విషయాలను గమనించి ప్రత్యేకంగా అనంతపురం జిల్లాను ఆదుకొనడానికి ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయవలసి వుంది. ఇంతవరకూ నేను శాసన సభ్యుడిగా అసెంబ్లీలో మాట్లాడినదంతా కంఠశోషగా మిగలకుండా, రాయలసీమ ముద్దు బిడ్డ, రాయలసీమ వాసి అయిన మన ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లాను ఆదుకొనడానికి కృషి చేయాలని కోరుకుంటున్నాను. మేము వేర్పాటు వాదులం కాదు. మేము విశాలాంధ్రను కోరుకుంటున్నాము. కానీ ఒక వేళ తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రాన్ని యిచ్చే పరిస్థితికి వస్తే మమ్ములను కూడా దృష్టిలో పెట్టుకోవాలని ప్రత్యేకంగా కోరుతున్నాను. ఆలాంటి పరిస్థితి లేకపోతే కష్టమైన పరిస్థితే వుంటుంది. వేరే ఉద్దేశ్యం కాదు, మేము విశాలాంధ్రనే కోరుతున్నాము. కానీ ఒక వేళ తెలంగాణా యిచ్చినట్లయితే మాత్రం మా అనంతపురం జిల్లాను కూడా గమనించవలసి వుంది. లేకపోతే మా అనంతపురం జిల్లా వారం కర్ణాటకలోకి పోవడానికి సిద్ధంగా వున్నాము. దయచేసి మా జిల్లా వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతూ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, దివాకర రెడ్డిగారు అనంతపురం విషయం గూర్చి చెప్పారు. వేరుశెనగ పంటకు వచ్చిన వైరస్ గురించి హౌస్‌లో చెప్పాను. బడ్ నిక్రోసెస్ అనే వ్యాధి వచ్చింది. అనంతపురం జిల్లాలో 2 లక్షల 40 వేల హెక్టార్ల భూమిలో వైరస్ వచ్చింది. కర్నూలులో 6 మండలాలు, చిత్తూరులో స్మాల్ ఎక్స్‌టెంట్ వచ్చింది. నేను వెళ్లి నప్పుడు ఇక్రిసాట్ డైరెక్టర్‌ని, వి.సి. అగ్రికల్చర్ యూనివర్శిటీ, అదేవిధంగా అగ్రికల్చరల్ మినిష్టరును, జిల్లా మినిస్టరును అందరిని అక్కడ పెట్టాము. అయితే ఆరోజు నేను అక్కడికి పోయినప్పుడు, రెండు ఆప్షన్స్ చెప్పారు. ఏదైతే డిసీజ్ వుందో అది 40 రోజుల ముందే వైరస్ స్ప్రెడ్ అయింది. సబ్సిక్వెంట్‌గా 80 రోజుల తరువాత , ఏదైతే ఈ ప్లాంట్స్ మీద వుందో ఆ వైరస్ ఒక ఏజ్ తరువాత రెసిస్టెన్స్ డెవలప్ చేసుకుని అక్కడ ఎఫెక్ట్ లేని పరిస్థితి వస్తుంది. చాలా చోట్ల రైతులు మందు కొట్టాము అయినా ఫలితాలు లేవు అని చెపుతున్నారు. దీనిపైన సైంటిస్టులు ఇది నిజమే, ఒక్కొక్క సారి వేరుశెనగ పంట రెసిస్టెన్స్ డెవలప్ చేస్తుంది, ఒక సమయంలో మాత్రం ఈ వైరస్ స్ప్రెడ్ అవుతుంది, ఆ సమయంలో ఎంత డ్యామేజ్ అవుతుందో అంతా పూర్తిగా డ్యామేజ్ అవుతుంది, ఇది మళ్లీ కొంత కాలం తరువాత స్ప్రెడ్ అయ్యే అవకాశం వుండదని వారు చెప్పారు. నిన్న సాయంత్రం కూడా నేను ఆల్ పార్టీ మీటింగు పెట్టాను. ఈరోజు పెట్టాము. 2 లక్షల, 33 లీటర్ల మోనో క్రోటోఫాల్‌ను అక్కడ సరఫరా చేశాము. 66 లక్షల లీటర్లను డిస్ట్రిబ్యూట్ చేశాము. 540 పవర్ స్ప్రేయర్స్‌ను పంపించాము. అక్కడ వారిని మొబిలైజ్ చేసి వారిని ప్రతిరోజూ రెవ్యూ చేసుకోమని చెప్పాము. మందు ఎంత అవసరం అయితే అంత సప్లైచేయడానికి సిద్ధంగా వున్నాము. ఒక వేళ మందు కొట్టినా లాభం లేదు అనుకుంటే వారిని స్థానికంగా ఏమి చర్యలు తీసుకోవాలో నిర్ణయ తీసుకోవలసిందిగా ముగ్గురు మంత్రులను అక్కడ పెట్టాము. 12 గంటలకు అక్కడ ఒక మీటింగు మొదలయింది. ఆ విధంగా వాళ్లు మాట్లాడు కున్న తరువాత వాళ్లు ఏవిధంగా నిర్ణయం తీసుకుంటే ఆవిధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టంగా చెప్పాము. ఆ విధంగా మానిటర్ చేస్తున్నాము. ఇంకా కొట్టినా లాభం లేదని చెప్పారు. ఒక వేళ అక్కడ కొడితే ప్రక్క చెట్టుకు యటాక్ అయ్యే ప్రమాదం వుందని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ ప్రతి రోజూ ఈ విషయాలన్ని చూడమని అగ్రికల్చర్ యూనివర్శిటీ స్టూడెంట్స్‌ను పంపించాము.

మ.1.30

క్లోజ్‌గా మానిటర్ చేస్తున్నారు. వారు తీసుకున్న నిర్ణయం ప్రకారం మెటీరియల్ పంపిస్తున్నాము. అజయ్‌కల్లామ్, కమీషనర్ ఇక్కడే ఉన్నారు. ప్రిన్సిపాల్ సెక్రటరీ, స్టాఫ్ అందరూ అక్కడే ఉన్నారు. మూడు , నాలుగు రోజుల నుంచి అక్కడే ఉంటున్నారు. వారు

అన్నీ నిర్ణయాలు తీసుకొని ఇక్కడికి వస్తారని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. మీరు ఏ సమాచారం ఇచ్చినా యాక్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నానని మీకు తెలియచేస్తున్నాను.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, దురదృష్టవశాత్తు ఇవాళ ఎంతోమంది పోయినా ఏమి చేసినా పంట నష్టం ఆగేటటువంటి పరిస్థితి కనబడడం లేదు. నిన్న అనంతపురం లో జరిగినటువంటి ఆల్ పార్టీస్ మీటింగ్‌కు ఎంఎల్ఏలు మిగతా వాళ్లు కూడా కలిశారు. అక్కడ ఉన్నటువంటి అధికారులు నిస్సహాయత వ్యక్తపరుస్తున్నారు చాలా దురదృష్టకరమైన విషయం . గత నెల 21వ తారీఖున మువ్వ కుళ్లు తెగులు వచ్చింది. ఈ వ్యాధి వస్తుందని శాస్త్రజ్ఞులు ముందే చెప్పడం జరిగింది. గత సంవత్సరం ముఖ్యమంత్రిగారు చాలా కష్టపడి మాకు సీడ్ సప్లయి చేశారు. ఈ వ్యాధి కర్నాటకలోని రాయచూర్‌లో స్పష్టంగా కనబడింది. ఆ సీడ్సు మాకు రావడంవల్ల ఈ వ్యాధి వచ్చిందనే అనుమానాన్ని అందరు కూడా వ్యక్త పరుస్తున్నారు. గత నెల 17వ తారీఖునే ఈ వ్యాధి వచ్చినా అధికారులు నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఇప్పుడు లాభం లేదు స్ప్రేయింగ్ ఆపితే మంచిదేమో అనే మాట అధికారులు చెబుతున్నారు. మానవ ప్రయత్నం చేసితీరాలి నష్టం వస్తుందా, లాభం వస్తుందా తరువాత మాట . వెంటనే దీనిని చేయించాలి. అక్కడ అధికారులు ఏరకంగా స్ప్రే చేయాలనే మాట చెప్పని ఫలితంగా ఇప్పటికి రమారమీ 10మందికి పైన ఆసుపత్రి పాలైన విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఆసుపత్రి పాలైన రైతులకు తగు సహాయం చేయాలి. రైతులకు మందు ఏరకంగా కొట్టాలి, ఏ రకంగా నివారణ చేయాలనే మాట చెప్పాల్సిన అవసరం ఉన్నది. పంట నష్టపోయిన వాళ్లకి ఉదారంగా ప్రభుత్వం సహాయం చేయవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. ఈ వ్యాధి ఏపొలంలో ఆశించిందో, ఏ పొలంలో పంట నష్టం జరిగిందో అక్కడ ఒక్క రాగి పైసా తిరిగి వచ్చేటటువంటి పరిస్థితి లేదు. గతంలో ఇన్‌పుట్స్ వ్యవహారంలో చాలా అవకతవకలు జరిగాయి. ఇప్పుడైనా సరే మీ విఎఒలను, అధికారులను పంపించి ఏ సర్వే నెంబరులో నష్టం జరిగింది స్పష్టంగా తెలియాలి. రైతుకు ఇన్ని ఎకరాలు, అన్ని ఎకరాలు అని కాకుండా సీలింగ్ అనేది లేకుండా ఎకరానికి 2,500 రూపాయలు డబ్బు ఇస్తే ఇన్‌పుట్స్‌కి పెట్టినటువంటి డబ్బు వస్తుంది తప్ప రైతుకు జరిగిన నష్టపరిహారాన్ని పూర్తిగా పూడ్చలేము. ఏ ప్రభుత్వంకూడా పూడ్చ లేదు కాబట్టి కొంతలో కొంతైనా ఇన్‌పుట్స్‌కు పెట్టినటువంటి డబ్బు2,500 నుంచి 3 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. ఎన్ని ఎకరాలు రైతు వేసివుంటే ఆ రైతు బడుగు వర్గాలా, బీదవారా, చిన్నవారా,పెద్దవారా అనేటటువంటిది లేకుండా వారికి ఇవ్వవలసిన అవసరం ఉందని చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను. రేపు ఈ ప్రభుత్వం ఏమి చేసింది అక్కడ ఉన్నటువంటి అధికారులు ఏమి చేశారు మరొక మారు సభకు తెలియచెప్పాలని చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి: అధ్యక్షా, అనంతపురం జిల్లాతోబాటుగా కర్నూలు జిల్లాలో ఈ వైరస్ వచ్చింది. పత్తికొండ నియోజకవర్గంలో దాదాపు 54 వేల హెక్టార్లలో వేరుశనగ పంట వేయడం జరిగింది. అందులో 45 వేల హెక్టార్లలో ఈ వ్యాధి వచ్చింది. మెనోక్రోటోఫాస్ కొట్టినందువల్ల ఈ వ్యాధి కంట్రోల్ కాదు. దాని ఫలితింగా వేరుశనగ కాయలు రావడం జరగదు పైరు పూర్తిగా నష్టపోయినారు. రెతుకు తప్పనిసరిగా నష్టపరిహారం కట్టించాలి. ఒకవేళ కాష్ రూపంలో కాకపోయినా ఉచితంగా విత్తనాలు, ఎరువులు ఇస్తే రైతు కొంతవరకైనా నిలబడగల్గుతారు. గత సంవత్సరం వర్షాలు లేక విపరీతమైన కరువు వచ్చి బాధ పడినారు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో రైతు నష్టపోతున్నాడు. రైతును ఆదుకోకపోతే నిజంగా రైతు లు అయోమయ పరిస్థితిలో చాలా నష్టపోయే పరిస్థితి వుంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు స్పందించి రైతుకు నష్టపరిహారం కట్టించేదానికి ఆలోచించవలసిందిగా మీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, అనంతపురం జిల్లాలో 7.87 లక్షల హెక్టార్లలో గ్రౌండ్‌నెట్ వేస్తే ముఖ్య మంత్రిగారు చెప్పిన ప్రకారం 2.4 లక్షల హెక్టార్లు అంటే మూడవ వంతు డ్యామేజ్ అయినది. ఈ సంవత్సరం పంట బాగుంది 1500 కోట్ల రూపాయలు వస్తుందని మేము ఆశించాము. మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు 300 కోట్ల రూపాయలు నష్టం జరిగింది. రోజుకు 100 కోట్ల రూపాయలు నష్టం జరిగితే ఇంకొక వారం 10 రోజులు పోతే మొత్తం పంట పోతుందని

చాలా స్పష్టంగా కనిపిస్తుంది. మొన్నటివరకు నా నియోజక వర్గంలో లేదని చాలా సంతోషంగా ఉన్నాను. మొన్న ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లా వెళ్లినప్పుడు మడకసిర నియోజకవర్గంలో లేదని రైతులు చెప్పారు. ఇంకా రాబోయే రోజుల లోపల ఇంకా ఏమి మిగిలే పరిస్థితి లేదని నాకు ఫోనులు వచ్చాయి దేవుడు వరం ఇచ్చినా పూజారి వరం ఇవ్వడు అనేటటువంటిది కనిపిస్తుంది. అక్కడ ఉన్నటువంటి పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తే ముఖ్యమంత్రిగారు పాజిటివ్‌గా రియాక్టు అయినారు అంతా చేశారు. నాకు అర్థం కావడంలేదు సైంటిస్టులు ఏమి చేస్తున్నారు? ఈ ప్రభుత్వం వారు 10, 15 కోట్ల రూపాయలు ఇస్తామని చెబుతావున్నా సైంటిస్టులు వ్యాధి నివారణ ఉపాయం కనుక్కోలేకుండా అక్కడ అన్నీ రాజకీయ పార్టీలతో రైతులతో కూర్చొని ఏమి కాదు అని నిస్సహాయ స్థితిని వ్యక్తం చేస్తున్నారు. శాస్త్రవేత్తలు, లేకపోతే డిపార్టుమెంటు వారు ఈ విధంగా నిస్సహాయత వ్యక్తం చేస్తే రైతులు ఇంకా ఆంధోళన కాదు విప్లవాలు రాకుండా ఏవిధంగా ఉంటారు. ఇది నిజంగా చాలా బాధ కల్గించేటటువంటిది. ఈ రోజు అధికారంలో ఉన్నారా, ప్రతిపక్షంలో ఉన్నారా అనేది కాదు. పై ఆల్ దిస్ ఇంత క్లియర్‌గా ఉండి కంట్రోల్ చేయలేకపోయిన పరిస్థితి, మీరు ఏమైనా చేసుకోండి అనేటటువంటి పరిస్థితి ఉన్నది. నిన్నటికి బలవంతాన రైతులను, రాజకీయ పక్షాలను ఒప్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు. క్యాన్సర్, ఎయిడ్స్ వ్యాధితో చనిపోతాడని తెలిసినా ఇంకో వారం రోజులు కాపాడుకుందాము, ఒక్కరోజు కాపాడుకుందాము, ఇంకొక గంట కాపాడుకుందాము అనే ప్రయత్నాలు జరుగుతాయి. మళ్లీ వెనకడుగు వేయవద్దు అండీ, చివరివరకు ప్రయత్నం చేయండి. 1500 కోట్ల రూపాయలను కాపాడే దాని కోసం 700,800 కోట్ల రూపాయలు నష్టపోతాం మీరు దయచేసి వెనకడుగు వేయవద్దు.ఇల్ అడ్వైజస్ వస్తున్నాయి అవి తీసుకోవద్దు అండి. మీరు ఒక ప్రకటన చేయడం ద్వారా రైతుల ఆశలు చిగురింప చేశారు. చేతులుఎత్తేటటువంటి ప్రయత్నం చేస్తున్నారు. ఫర్దర్ డ్యామేజస్ కంట్రోల్ చేయలేని పరిస్థితిలో డ్యామేజ్ జరుగుతోంది. రైతు ఆల్టర్‌నేటివ్ పంట పెట్టుకోడానికి నష్టపోతున్న దానిని భర్తీ చేయడానికి వెంటనే కార్యరంగంలోకి దిగాల్సిన అవసరం ఉన్నది. అక్కడ రైతులతో ఫ్రీక్వెంట్ టచ్‌లో ఉన్నాము . ఈ వ్యాధి వర్షం వస్తే సబ్సైడ్ అయిపోతుందని అంటున్నారు. కృత్రిమ వర్షాలకి అవకాశం ఉందేమో చూడండి. ఇప్పుడు ఇంటర్‌నెట్ వున్నది , కమ్యునికేషన్సు ఉన్నాయి వరల్డువైడ్ కాంటాక్టు చేయండి ఎక్కువ ఖర్చు పెడుతున్నారు కాబట్టి వర్షపు జల్లులు కురిపించడానికి అవకాశం ఉందని అంటున్నారు . కాబట్టి దానికి కూడా ఆలోచన చేయండి. ఏమైనా మీరు ఒక అడుగు ముందుకు వేశారు, ప్రత్యక్షంగా పోయినారు, మంత్రులను అధికారులను అందరిని అక్కడ పెట్టారు డోంట్ కమ్ బ్యాక్

మ.1.40

రైతులు ఈరోజు చాలా ఇబ్బందులుపడుతున్నారు. రైతులకు విశ్వాసం పోతుంది. రైతులు డిమాండ్ చేసే పరిస్థితి వస్తుంది. పరిశోధనా కేంద్రాలను మూసివేయండి, అగ్రికల్చర్ యూనివర్సిటీని మూసివేయండి, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ అవసరంలేదు అనే పరిస్థితి వస్తుంది. చేతులు ఎత్తివేసే పరిస్థితికి మీరు సహకరించవద్దు. మీరు గట్టిగా ఫైట్ చేయండని కోరుతున్నాను. ఈ విషయంలో మా సంపూర్ణ మద్ధతు ఉంటుంది. పంటను, రైతులను కాపాడేందుకు తగు చర్యలు తీసుకోమని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, జరిగిన నష్టానికి ముఖ్యమంత్రిదో లేక మంత్రిగారిదో బాధ్యతంటే నేను ఒప్పుకోను. సైంటిస్టులు ప్రభుత్వ అధికారులకు జులై 21వ తేదీనే ఈ విషయం స్పష్టంగా చెప్పారు. ఇది వస్తుంది, దీని గురించి ఆలోచించండి, ప్రివెన్షన్‌గురించి ఆలోచించండని వారు చెప్పినప్పటికీ అధికారులు ఈనాటి వరకు దానిపై రియాక్ట్ కాకపోవటం చాలా దురదృష్టకరం. మాకు వచ్చిన ఇన్ఫర్మేషన్ కూడా 100% కరెక్ట్ అని చెప్పటంలేదు. రేపు నేను ఇది అవునా, కాదా అనే విషయం చెబుతాను. మీరు కూడా రియాక్ట్ అయి దీనిపై ఎంక్వయిరీ చేసి ఆ రకంగా జరిగినప్పుడు దానిపై ఎందుకు యాక్షన్ తీసుకోలేదో, ప్రివెంటివ్ మెజర్స్ ఎందుకు టేకప్ చేయలేదో తెలుసుకోండి. కనుక దీనిపై ఎంక్వయిరీ కమిటి వేసి విచారణ జరిపించాలి. ఇది ఈరోజు సంగతి కాదు, రాబోయే రోజుల్లో మిగతా ప్రాంతాల్లోకూడా వచ్చే ప్రమాదం ఉంది. దయచేసి ప్రతిష్టకు పోవద్దు. ప్రభుత్వం ప్రతిదానికి ప్రతిష్టకు పోతోంది. దయచేసి ఆ విషయం ప్రక్కనపెట్టి రైతుల సంక్షేమం దృష్ట్యా ఒక ఎంక్వయిరీ కమిటి వేయమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: దివాకరరెడ్డిగారు చెప్పినట్లు విత్తనాలవల్ల ఇది రాదు. నేను అక్కడకు వెళ్లినప్పుడు రైతులను కూడా అడిగాను. చాలా పొలాలు తిరిగాను. స్థానికంగా ఉన్న రైతాంగాన్ని రమ్మన్నాను, అప్పుడు వారితో మాట్లాడాను. దీనిని వారు ఎప్పుడు ఐడెంటిఫై చేశారని, ఎప్పుడు ఫిర్యాదు చేశారని నేను అడిగాను. వారందరూ చెప్పిందేమంటే ప్రతి సంవత్సరం వర్షం రావటం కొరకు కొబ్బరికాయలు కొట్టి, దేవునికి పెట్టి ఒక పండగ మాదిరిగా ఉత్సవం చేస్తారని, ఒకటి మరియు రెండు తారీఖుల్లో ఆవిధంగా తిరిగామని, ఆవిధంగా తిరిగినప్పుడు కూడా తమకు ఎటువంటి వ్యాధి లక్షణాలు కన్పించలేదని, గత 5, 6 రోజుల్లోనే దానిని గమనించామని, వెంటనే డిపార్ట్‌మెంట్‌కు తెలియపరచామని వారందరూ నాకు చెప్పారు. కొంతమంది మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒకటి లేక రెండు శాతం ఈ వ్యాధి వస్తుందని తెలపారు. మీరు చెప్పిన దానిపై నేను ఓపెన్‌మైండ్‌తో ఉన్నాను. కావాలంటే ఎంక్వయిరీ చేయిద్దాము. ఇక్రిశాట్‌వారు దీనిని అరికట్టటానికి తమవద్ద ఎక్విప్‌మెంట్ ఉందని చెప్పారు. ఎప్పుడు, ఏ పెస్ట్ వస్తుందో ఫోర్‌కాస్ట్ చేసే ఎక్విప్‌మెంట్ ఉందన్నారు. అది కూడా తీసుకునే ఆలోచన చేస్తాము. కొంతమంది హాస్పటలైజ్ అయ్యారని చెప్పారు. వారందరికీ ఏవిధంగా సహాయం చేయాలో ఆఅవిధంగా చేయటాకి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వటం జరుగుతుంది. ఎస్.వి. సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ ప్రత్తికొండ విషయం చెప్పారు. కర్నూలు జిల్లాలో, ప్రత్తికొండ మరియు కొన్ని మండలాల్లో ఈ వ్యాధి వచ్చింది. 30,000 హెక్టార్లలో ఇంతవరకు ఇది వచ్చింది. 5% నుండి 20% వరకు పంట దెబ్బతినింది. కర్నూలు జిల్లాలో వర్షాలు పడటంవల్ల కొంత కంట్రోల్ అయినది. కర్నూలు జిల్లాకు 87,000 లీటర్ల మోనోక్రోటోఫాస్ పంపించాము. సైంటిస్ట్‌లు కూడా వర్షాలుపడితే కంట్రోల్ అవుతుందని, ఈల్డ్ కూడా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇమ్మీడియెట్‌గా వర్షాలు పడితే ఇది కంట్రోల్ అవుతుంది. రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ వర్షాలుపడితే షార్ట్ డ్యూరేషన్‌లో రెండు, మూడు వేరే పంటలు వేసుకుంటారని చెప్పారు. దీన్ని కావాలంటే ఆర్గనైజ్ చేయమని చెబుతాము. ఆర్టిఫిషియల్ రెయిన్స్ గురించి వారు చెప్పారు. ఇంత షార్ట్‌టైమ్‌లో మనం ఆవిధంగా మనం మేనేజ్‌చేసుకోగలమని నేను అనుకోలేదు. అది కూడా ఎక్స్‌ప్లోర్ చేయమంటే ఎక్స్‌ప్లోర్ చేస్తాము. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం రూ.5 కోట్లు, రూ.10 కోట్లు డబ్బులు ఇవ్వటానికి వెనుకాడటంలేదు. ఆవిధంగా చేయటంవలన ఉపయోగం లేకపోతే మీరు, రైతులు మమ్మల్ని విమర్శిస్తారనే ఆలోచనతప్ప మరొకటి కాదు. వైరస్ అటాక్ అయినది కాబట్టి మందు కొట్టినట్లయితే ఆ చెట్టునుండి ప్రక్క చెట్టుకు కూడా వైరస్ పాకే ప్రమాదం ఉంది కాబట్టి ఆలోచిస్తున్నాము తప్ప మరొకటి కాదు. అది కూడా ప్రతి రోజూ చూడమని చెబుతున్నాము. ఏ మెటీరియల్ కావాలన్నా సప్లై చేయటానికి సిద్ధంగా ఉన్నాము. ఇప్పుడు కూడా కావాలంటే ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాము. 6 0,000 లీటర్లు ఇప్పటికే ఇచ్చాము, ఇంకా కావాలన్నా ఇస్తాము. వారందరూ చూసి లాభంలేదు, అవసరం లేదు అనేదాకా మందు సరఫరా చేయటానికి సిద్ధంగా ఉన్నాము. లేదంటే మూడు, నాలుగు రోజులు దీన్నే కంటిన్యూ చేస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: పంట నష్టం జరిగేది జరుగుతూనే ఉంది, ప్రభుత్వం చేసే ప్రయత్నం చేస్తూనే ఉందిని చెబుతున్నారు. రైతులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. 50% లేక 25 % పంట వచ్చే పరిస్థితి అక్కడ లేదు. ఎఫెక్ట్ అయిన చోటల్లా వందకు వంద శాతం పంట నష్టం జరుగుతోంది. కాబట్టి మీరు తగు సహాయం చేయాల్సిన అవసరం ఉన్నది. ఎస్.వి. సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ క్యాష్ ఆర్ కైండ్ ఇస్తే బాగుంటుందన్నారు. క్యాష్ రూపేణానే వారికి ఇవ్వాలి. హడావిడిగా చేయటంవల్ల ప్రభుత్వం ఏ సహాయం చేసినా దుర్వినియోగం అవుతుంది. దానిని దృష్టిలో పెట్టుకుని మీరు ఏ సర్వే నంబర్లలో ఏ రైతుకు నష్టం జరిగిందనేది ఇప్పుడే మీరు ఎన్యూమరేట్ చేయాలి. ఇచ్చేది ఖచ్చితంగా రైతుకు చేరేట్లు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మీరు సహాయం చేయకతప్పదు కాబట్టి దయచేసి ఎకరాకు రూ.2000 ఇవ్వటానికి ప్లాన్‌చేయాలి. వందలాది మంది రైతులకు నష్టం వాటిల్లింది కాబట్టి రూ.50 కోట్లు లేక రూ.60 కోట్లు ఖర్చుచేయటంవల్ల ప్రభుత్వానికి ఎలాంటి నష్టం లేదు. దయచేసి ఇప్పుడే ప్లాన్ చేసి రాబోయే రోజుల్లో రైతులకు సహాయం అందించాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ప్రయత్నం చేస్తున్నాము, ఎన్యూమరేషన్ చేస్తున్నాము. నార్మ్స్ కూడా ఉన్నాయి. అనంతపురం జిల్లా గురించి మీకు తెలుసు. గత మూడు సంవత్సరాలనుండి కంటిన్యువస్‌గా ఇస్తున్నాము. ఈ సంవత్సరం ఇది వచ్చింది, గత సంవత్సరం కరువు వచ్చింది. 1998-99 ఒక్కసారే పంటలు పండాయి. అన్ని విధాలా ఆదుకుంటామని మనవిచేస్తున్నాము.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: కరువు వేరు, నష్టం వేరు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: కొన్ని పంటలు 80%, కొన్ని 60%, కొన్ని 40%, కొన్ని 20% నష్టపడ్డాయి. పంటలన్నీ ఎన్యూమరేట్ చేస్తున్నాము, చేయనీయండి. తప్పకుండా ఆదుకుంటాము.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి: అధ్యక్షా, నా ప్రత్తికొండ నియోజకవర్గంలో నేను స్వయంగా పొలాలన్నీ తిరిగాను. హైదరాబాద్‌నుండి అగ్రికల్చురల్ ఆఫీసర్స్ వచ్చారు. వారు చెప్పిన వాస్తవాలు ఒకసారి పరిశీలిస్తే వ్యాధి వచ్చిందంటే 10% క్రాప్ కూడా రాదని, రైతు నష్టపోతాడని చెప్పారు. రైతులు నష్టపోయారు కాబట్టి వారికి సీడ్స్, ఫెర్టిలైజర్స్ ఇవ్వాలి. లేదంటే రైతు నిలబడగలిగే పరిస్థితిలో లేడు కాబట్టి క్యాష్ ఆర్ కైండ్ రూపంలో సహాయంచేయాలని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నోట్ చేసుకున్నాను, తప్పకుండా సహాయంచేస్తాను.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి: అధ్యక్షా, ఈ రోజు వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమగురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఒకప్పుడు రాయలు ఏలిన రాయలసీమ గురించి ఈనాడు వెనుకబడిన ప్రాంతంగా చర్చించుకోవటం ఒక దురదృష్టకర సంఘటనగా నేను భావిస్తున్నాను. రాష్ట్రంలోనే రాయలసీమకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. జాతీయ స్థాయినుండి రాష్ట్ర స్థాయి వరకు ఎంతోమంది గొప్ప నాయకులు రాయలసీమ నుండి రావటం జరిగింది.

మ1.50

ఈరోజు రాయలసీమ ఇంతగా వెనుకబడి వుండడానికి పూర్తి బాధ్యులు కాంగ్రెస్ వారేనని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు మేమేదో అధికార పార్టీలో వుండి కాంగ్రెస్ వారిని అంటున్నామని కాదు. రాయలసీమ ప్రాంతం నుంచి ఎన్నికైన పి.వి.నర్సింహంవుగారు సాక్షాత్తు ఈ దేశ ప్రధానమంత్రి హోదాలో ఐదు సంవత్సరాలు వున్నారు . కోట్ల విజయ భాస్కరరెడ్డిగారు రెండుసార్లు కర్నూలు జిల్లా నుంచే ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. నీలం సంజీవరెడ్డిగారు కూడా రాయలసీమ నుంచే ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడం జరిగింది . రాయలసీమ ప్రత్యేకంగా ఏర్పాటు అయినప్పటి నుంచీ ఇంతమంది నాయకులు ఉండి కూడా కేవలం పదవులతో అందలం ఎక్కారే తప్ప రాయలసీమ మీద ఎప్పుడూ కూడా ప్రత్యేక శ్రద్ధ చూపించలేదు.

అంతేగాకుండా ఈరోజు రాయలసీమలో ఇరిగేషన్ సదుపాయాలు చూస్తే, బ్రిటిష్ కాలంలో ఏర్పాటైన కె .సి.కెనాల్ తప్ప ప్రత్యేకంగా రాయలసీమకు ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. 1983లో

ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు, వారు కూడా రాయలసీమ నుంచి పోటీ చేశారు. వారికి రాయలసీమ మీద ప్రత్యేక అభిమానం ఉండడం వల్ల తెలుగు గంగ, శ్రీశైలం కుడిగట్టు కాలువ, గాలేరు, హంద్రీ–నీవా సుజల స్రవంతి మొదలైన పథకాలన్నింటినీ వారు చేపట్టడం జరిగింది . ఈరోజు తెలుగుగంగ పథకం కింద రాయలసీమ ప్రాంతంలో దాదాపు 1,32,339 హెక్టార్ల భూమిని సాగులోకి తీసుకరావాలనే ఉద్దేశ్యంతో దాన్ని చేపట్టడ ం జరిగింది. చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత ఈ రాయలసీమలోని దుర్భిక్షాన్ని తొలగించాలనే ఉద్దేశ్యంతో తెలుగుగంగ, శ్రీశైలం కుడిగట్టు కాలువ లకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది . అంతేకాదు రాయలసీమలో హంద్రీ–నీవా సుజల స్రవంతి వల్ల కర్నూల్ జిల్లాలో 20వేల ఎకరాలు, అనంతపురం జిల్లాలో 3.45లక్షల ఎకరాలు, కడప జిల్లాలో 37వేల ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1.48 లక్షల ఎకరాలు కూడా సాగులోకి వచ్చే అవకాశం ఉంది . కడప జిల్లాలోని గ్యాప్ ఆయకట్టును సాగులోకి తీసుకరావాలనే ఉద్దేశ్యంతో రూ.555 కోట్లతో కె.సి .కెనాల్ ఆధునీకరణ పనులు చేపట్టడం జరిగింది . అందులో భాగంగానే అలగనూరు రిజర్వాయర్‌ను కూడా చేపట్టడం జరిగింది. అంతేకాదు, ఎస్.ఆర్.బి.సి. కింద ఔకు రిజర్వాయర్‌ను కూడా చేపట్టబోతున్నారు, దానికి రేపు 15 వ తారీఖున ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

అనంతపూర్, కర్నూల్ జిల్లాల్లో ఎక్కువ వర్షాధార ప్రాంతాలను ఎన్నుకుని వాటర్‌షెడ్స్ ద్వారా ఆ ప్రాంతంలో భూమిలో నీటి మట్టాన్ని పెంచే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది . గ్రామాల్లో మంచినీటి సౌకర్యం సరిగా వుండేది కాదు గతంలో . మేము చిన్నపుడు చూశాం, ఎక్కడో ఒక గ్రామానికి రక్షిత మంచినీటి పథకం వుండేది. చాలావరకు దిగుడు బావుల నుంచి, చెరువుల నుంచి మంచినీటిని తెచ్చుకోవడం జరిగేది, ఆ కాలుష్యమైన మంచినీటిని త్రాగడం వల్ల అనారోగ్యాల పాలైన సంఘటనలు మనకు తెలుసు. అయితే ఇప్పుడు ప్రతి గ్రామానికి రక్షిత మంచి నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడమన్నది తెలుగుదేశం ప్రభుత్వం వల్లే సాధ్యమైందని ఈసందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అంతేకాదు, మైనర్ ఇరిగేషన్ కిందకు వచ్చే , ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన చెరువులను ఉద్ధరించాలనే ఉద్దేశ్యంతో '' నీరు–మీరు '' కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున చెరువుల పూడిక తీసే ఏర్పాటు చేయడం జరిగింది . అంతేగాకుండా ఈ చెరువుల రక్షణ బాధ్యతను నీటి సంఘాలకు అప్పజెప్పారు. దాదాపు 7764 నీటి సంఘాలను ఏర్పాటు చేసి, ఎన్నో నిధులు వెచ్చించి చెరువుల నిర్మాణంలో కూడా ప్రజలను భాగస్వాములను చేయడం జరిగిందని మనవి చేసుకుంటున్నాను. ప్రతి గ్రామంలో గ్రామ సభలను, రెవెన్యూ సదస్సులను పెట్టి 95శాతం వరకు రైతులకు అవసరమైన పట్టాదారు పాసుపుస్తకాలను, టైటిల్ డీడ్స్‌ను అందజేసి, రైతుల భూములకు రక్షణ కల్పించడం జరిగిందని తెలియజేస్తున్నాను. విద్యా విషయం గురించి గతంలో ఎలా వుందో మనకందరికీ తెలుసు. పాఠశాలలకు నోచుకోని ఎన్నో గ్రామాలు వుండేవి. కాని ఈనాడు మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలను ఏర్పాడు చేయడమే కాదు, కేవలం ధనికులకు మాత్రమే అంకితమైన, ఖరీదైనదిగా భావించే ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలను ఈరోజు ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఒకటి ఏర్పాటు చేయడం వల్ల వెనుకబడిన ప్రాంతాల్లో కూడా ఈ ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలు వచ్చే అవకాశం కలిగిందని మనవి చేస్తున్నాను.

రాయలసీమలో గతంలో మహిళలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. రాయలసీమలో మహిళలు ఏరోజు కూడా బయటికి వచ్చేది లేదు. ఎక్కువగా నిరక్షరాస్యత వుండడం అన్నది కూడా దీనికి ఒక కారణం . అయితే చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత మహిళల్లో చైతన్యం తీసుకరావడం కోసం మొట్టమొదటిసారిగా పొదుపు లక్ష్మి పథకం, మహిళా డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి వారు సొంతంగా, ఆర్థికంగా వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీమతి కొండా సురేఖ:– తెలుగుదేశం గవర్నమెంటు చేయలేదు, వాస్తవాలు చెప్పండి.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి:-   మేము కూడా మీ ప్రాంతానికి వస్తాము, ఎక్కడ చేయలేదో చెప్పండి.  అక్కడ కూర్చుని చేయలేదంటే సమంజసం కాదు, ఏమి జరుగుతున్నదో ప్రజలు చూస్తున్నారు. అన్ని విషయాలు ప్రజలకు తెలుసు.  మహిళలను అక్షరాస్యులను చేయడానికి ''అక్షర మహిళ'' కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టడం జరిగింది .  అంతేగాకుండా ఈరోజు ముస్లిం మైనారిటీ సోదరులకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇచ్చి వారికి షాదీ ఖానాలను కట్టించి ఇవ్వడం జరుగుతోంది.  గతంలో ఏ ప్రభుత్వం కూడా వారికి కట్టించలేదు.  తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్‌లో  ఒక షాదీ ఖానాను ఏర్పాటు చేయడం జరిగింది .  ఒక్క కర్నూల్ జిల్లాలోనే 17  షాదీ ఖానాలను కట్టించడం జరిగింది .  అదేవిధంగా రోషినీ పథకాన్ని పెట్టి పేద ముస్లిం మైనారిటీ సోదరులను ఆర్థికంగా ఆదుకోవడం జరిగింది .

రోగం ముదిరిన తర్వాత వైద్యం చేసినట్లుగా, కాంగ్రెస్ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిన రాయలసీమను ఇంకా అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా  వుంది.  ముఖ్యంగా అక్కడ ఫ్యాక్షనిజాన్ని రూపుమాపవలసిన అవసరం వుంది . ఫ్యాక్షనిజాన్ని రూపుమాపడానికి మైత్రీ సంఘాలను ఏర్పాటు చేశారు, దీని కంటె ముఖ్యంగా అక్కడ అందరికీ పని కల్పించవలసిన అవసరం ఎంతైనా వుంది.  ఎందుకంటే పనులు లేకపోతే ఈ ఫాక్షనిజం ఎక్కువ కావడానికి అవకాశం వుంది . కావున అక్కడ ఎక్కువగా ఇరిగేషన్ సదుపాయాలు ఏర్పాటుచేసి, పనులు కల్పిస్తే ఈ ఫ్యాక్షనిజాన్ని తగ్గించిన వారమవుతామని తెలియజేసుకుంటున్నాను.

ఈరోజు సీమలో ఖనిజ సంపద పుష్కలంగా వుంది. కాని దానికి తగ్గట్టుగా పరిశ్రమలు రావడం లేదు కాబట్టి అక్కడ పరిశ్రమలను ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని తెలియజేస్తూ, రవాణా మార్గాలను కూడా పెంచవలసిన అవసరం వుందని, ఎస్.ఆర్.బి.సి. కింద గోరకల్ రిజర్వాయర్‌కు క్లియరెన్స్ తెప్పించే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని, ఆత్మకూరు ప్రాంతానికి సంబంధించి సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని వెంటనే చేపట్టాలని కోరుతున్నాను.  అంతేగాకుండా రాయలసీమలో వుండే చెరువులకు ప్రతి సంవత్సరం కూడా నీరు ఇచ్చేలా ఒక జీ.ఓ .ను జారీ చేయాలని,  ఆవిధంగా చేస్తే పంట ఆలస్యం కాకుండా వుండే అవకాశం వుంటుంది కాబట్టి  ఆవిధమైన జీ.ఓ .ను తీసుకరావలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
మ.2.00

అంతేకాదు, ఈ సంవత్సరం బడ్జెట్‌లో తెలుగుగంగ పథకానికి చాలా తక్కువ బడ్జెట్‌ను కేటాయించారు.  మా ప్రాంతంలో పదమూడవ బ్లాక్ నుండి పనులు ప్రారంభించడం సాధ్యం కాదని మంత్రిగారు చెప్పడం జరిగింది.  ఈ సంవత్సరం పదమూడవ బ్లాకులో పనులు చేపట్టవలసిందిగా కోరుకుంటున్నాను.  ఈ రోజు రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందిందంటే తెలుగుదేశం ప్రభుత్వంలోనే  అభివృద్ధి చెందింది.  జరగబోయే అభివృద్ధి కూడా కేవలం తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరుగుతుందని తెలియచేసుకుంటున్నాను.  ముఖ్యంగా మొన్న వరదలు వచ్చినపుడు కెసికెనాల్‌కు గండ్లు పడితే , ముఖ్యమంత్రిగారు వాటిని యుద్ధ ప్రాతిపదికన పూడ్చించారు.  ఈ కెసికెనాల్‌కు వాటర్ వదలి రైతులను  ఆదుకున్నందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను.  అనంతపురంలో వేరుశెనగ పంటకు పురుగు వచ్చిందని చెప్పగానే ముఖ్యమంత్రి స్థాయిలో స్పందించి పొలాలలో తిరిగిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికే  దక్కింది.  ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు రాయలసీమ నుంచి వచ్చారు కాబట్టి వారు వెనుకబడిన రాయలసీమ మీద ప్రత్యేకమైన దృష్టి సారించి ముందుకు తీసుకువెళ్లగలరని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం . శివు న్నాయుడు(పార్వతీపురం)ః ఈ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు సభకు ఒక వివరణ పత్రం సమర్పించారు.  అది చదివిన తరువాత మా  నియోజక వర్గానికి సంబంధించి కొన్ని వాస్తవాలను మీద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియపరచదలచుకున్నాను.  శ్రీ కాకుళం జిల్లా నుంచి కొన్ని తాలూకాలను, విశాఖపట్టణం జిల్లా నుంచి కొన్ని

తాలూకాలను కలిపి విజయనగరం జిల్లాగా ఏర్పాటు చేశారు. విజయనగరం పారిశ్రామికంగా కాని, వ్యవసాయ రంగంలో కాని ఏ రకమైన అభివృద్ధి సాధించక నత్తనడక సాగిస్తున్న పరిస్థితి ఉందని తెలియచేస్తున్నాను. ఎక్కడ ఆవేదన ఉంటే అక్కడ వ్యక్తుల ద్వారా ఉద్యమాలు పుట్టుకొస్తాయంటారు. ఆ విధంగా పార్వతీపురం ఏజన్సీ ప్రాంతంలో నక్సలైట్ ఉద్యమం ఆవిర్భవించింది. మా జిల్లాలో ఎన్నో చిన్న చిన్న నీటి వనరులు ఉన్నాయి. వాటిని వ్యవసాయరంగానికి మళ్లిస్తే కోనసీమలాగనో, ఈస్ట్‌గోదావరిలాగనో అయ్యే పరిస్థితి ఉన్నా, ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైంది. అక్కడ ఉన్న పరిస్థితులు అనుకూలించక ఏ ప్రాజెక్టు కూడా పూర్తి అవ్వని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఆ విధంగా మా జిల్లా నిర్లక్ష్యానికి గురైంది. మా జిల్లాలోని జంజావతి ప్రాజెక్టును దీనిలో ముఖ్యమంత్రిగారు గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగారు సంతాప సభలో, జన్మభూమి పర్యవేక్షణలో, ఎన్నికల సభలలో ఈ ప్రాజెక్టును తప్పనిసరిగా పూర్తి చేస్తామని అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ఆ ప్రాజెక్టుకు మంజూరు చేసిన నిధులు ఏ మాత్రం లేవని ఈ సభా ముఖంగా తెలియచేస్తున్నాను. ఈ ప్రాజెక్టు 76లో వెంగళరావుగారి టైమ్‌లో శంఖుస్థాపన చేసి ఒరిస్సా గవర్నమెంట్‌తో 80లో ఒక ఒప్పందానికి వచ్చారు. రివర్‌గాప్ పూర్తి పని మినహాయించి ఇతరత్రా మొత్తం ప్రాజెక్టు పని పూర్తి చేయుటకు ఒరిస్సా ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి 80లో ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం 80నుంచి 92 వరకు రు.25కోట్లు ఖర్చు పెట్టి కొంతవరకు పనులు పూర్తి చేయడం జరిగింది. ఆ తరువాత ఏ రకంగాను ఆ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయక ఎప్పుడు పూర్తవుతుందో తెలియక ఆ ప్రాంత రైతులు నిరాశతో, నిస్పృహతో ఉన్నారని తెలియపరుస్తున్నాను. ఈ రోజు ఒరిస్సాతో ఒప్పందానికి ఆ ప్రాజెక్టు నిర్మాణానికి ముడిపెట్టి ఈ రోజు ప్రభుత్వాలు చెబుతున్న సాకులు ఈ వివరముల ద్వారా ఒకసారి తెలియపరచదలచుకున్నాను. 80లో జరిగిన ఒప్పందం ప్రకారం రివర్ గ్యాప్ మొత్తం మినహాయించి తతిమా పనులన్నీ పూర్తి చేసే అవకాశం ప్రభుత్వానికి ఉంది. ఈ రోజు తగిన నిధులు కేటాయిస్తే, రెండు సంవత్సరాల కాలంలో ఆ కార్యక్రమం పూర్తి అయితేనే ఆ రివర్ గాప్ వరకు వెళ్లవలసిన అవసరం ఉందని, ప్రభుత్వ నివేదికలో ఇంజనీరింగ్ ఆఫీసర్ ఇచ్చిన దానిని తెలియచేస్తున్నాను. పనిచేసే ప్రభుత్వం అని చెప్పుకుంటున్న మీరు 24 సంవత్సరాలుగా ఏమి అభివృద్ధి కి నోచుకోలేకపోయింది. కాబట్టి జంజావతి ప్రాజెక్టుకు నిధులు, మంజూరు చేయండి. ఈ సంవత్సరం బడ్జెటులో కోటి ఎనభై లక్షలు మంజూరు చేసిన విషయం ఈ సభాముఖంగా గుర్తు చేస్తున్నాను. ఈ రకంగా నిధులు కేటాయిస్తే, మా తరం కాదు, మా పిల్లల తరంలో కూడా ఈ ప్రాజెక్టు పూర్తి కాదని తెలియచేసుకుంటున్నాను. మా జిల్లావాసులందరూ ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. దీనికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల గురించి మనం చర్చించుకుంటున్నాము. ఈ రోజు వెనుకబడిన ప్రాంతం అంటే రాయలసీమ, తెలంగాణాలని అందరూ అంటున్నారు. మా ప్రాంతం అన్ని రంగాలలో కూడా వెనుకబడిన సంగతి అందరికి తెలుసు. అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాకు వెనుకబడిన జిల్లా అని ఇంకొక పేరు కూడా ఉంది. ఏది ఏమైనప్పటికి, ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగారు 96లో పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మా జిల్లా పైన మా ఉత్తరాంధ్ర శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలపై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి ఒక కార్యాచరణతో ఇప్పుడిప్పుడే ముందుకు నడుస్తున్న సంగతి మీద్వారా తెలియచేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో అనేక రకాల మానవ వనరులు ఉన్నాయి. సుదీర్ఘమైన తీర ప్రాంతం, అటవీ ప్రాంతం, నదీ జలాలు పుష్కలంగా ఉన్నప్పటికీ, గత ప్రభుత్వంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల దానిని సద్వినియోగం చేసుకోకపోవడం వల్ల, మా ప్రాంతంలో అన్ని వెనుకబడి ఉన్నాయి. ఇప్పుడిప్పుడే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు దృష్టి పెట్టి అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళుతున్న సంగతి గౌరవ సభకు తెలియచేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదీ ప్రాంతంలో కొంతవరకు ఇరిగేషన్ శీఘ్రంగా జరుగుతున్న సంగతి మీద్వారా సభకు తెలియచేస్తున్నాను. మా జిల్లాలో వంశధార రెండవ దశ కొంత కాలం నుంచి ఒరిస్సా ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి ఉన్న ఒప్పందం కుదరకపోవడం వల్ల పూర్తిగా జాప్యం అయిందని మీకు తెలియచేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్ననే ఒరిస్సాలో కొత్త గవర్నమెంట్ ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో కొంతమంది అధికారులతో ఒక కమిటీ వేయడం జరిగింది. ఇంతవరకు ఆ కమిటీ ఒరిస్సా ప్రభుత్వంతో చర్చలు జరుపబడిన

సంగతి ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా తెలియచేస్తున్నాను. వీలైనంత త్వరగా ఎన్నో సమస్యల గురించి ఒరిస్సాకు గవర్నమెంటుకు మన గవర్నమెంటుకు చర్చలు జరుగుతున్నాయి. వంశధార రెండవ దశ పనులు త్వరితగతిన పూర్తి చేస్తే ఇప్పటి వరకు ఇరిగేషన్ సౌకర్యం కలిగి ఉంది. రెండవ దశ పూర్తి చేసుకుంటే జిల్లా ప్రజలందరూ కూడా సస్యశ్యామలంగా పంటలు పండించుకునేటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలియచేస్తున్నాను.

మ.2.10

ఆ రకంగా చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుచున్నాను . గత నాలుగున్నర సంవత్సరాలుగా జన్మభూమి కార్యక్రమం వచ్చిన తరువాత జిల్లాల్లో ప్రతి ఒక ప్రాంతంకూడా అభివృద్ధి చెందడానికి మంచి అవకాశం ముఖ్యమంత్రిగారు కల్పించారు . మా జిల్లాలోని ప్రజలు ఈ జన్మభూమి కార్యక్రమాన్ని చాలా చక్కగా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందడానికి అవకాశం కలిగింది . ముఖ్యమంత్రిగారు ప్రతి ప్రాంతంలో ఆరోగ్యం గురించి ఏరియా హాస్పిటల్స్, 100 పడకల ఆసుపత్రులను కట్టించడం , అభివృద్ధిచేసిన సంగతి మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను . మా జిల్లాలో ఎక్కువగా ఏజెన్సి ప్రాంతం వుంది . అది విద్యా, రవాణా, ఆరోగ్యం విషయంలో వెనుక బడి వుంది . ఒక ప్రత్యేకమైన ప్రణాళిక మా ముడు జిల్లాకు సంబంధించి వుండాలి . ఎక్కువగా మా జిల్లా,లలో పంచాయతిరాజ్ శాఖకు చెందిన చెరువులున్నాయి . ఆ చెరువులపై ఎటువంటి కార్యక్రమాలు చేయకపోవడం వల్ల ఎక్కువగా ఇబ్బంది జరుగుతోంది . కాని, కొన్ని సంవత్సరాల నుంచి ఆ చెరువులపై ఎటువంటి పనులు చేయలేదు . కాబట్టి మూడు జిల్లాలలో వున్న ఇరిగేషన్ చెరువులను,గాని, పంచాయతిరాజ్‌శాఖ చెరువులుగాని ప్రత్యేకమైన ప్రణాళికను తీసుకుని త్వరితంగా ఆ పనులుచేపట్టాలని మనవిచేస్తున్నాను . మూడు జిల్లాలలో ఎగ్రికల్చరు కనెక్షన్లు చాలా తక్కువగా వున్నాయి . వెనుకబడిన ప్రాంతం అంటే, తెలంగాణా, రాయలసీమ అనుకుంటారు . శ్రీకాకుళం జిల్లా చాలా వెనుకబడి వుంది . గౌరవిముఖ్యమంత్రిగారు రవాణా, విద్య, ఇరిగేషన్ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించి ఇప్పటికే కార్యక్రమాలు చేపట్టినప్పటికి కూడా ఇంకా ఎక్కువ శ్రద్ధ వహించాలి . చెరువుల మరమ్మత్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని ప్రాంతాల్లోలాగా మా ప్రాంతన్ని అభివృద్ధిచేయాలని ఈ సందర్భ ంగా గౌరవముఖ్యమంత్రిగారికి తెలియచేస్తున్నాను . చాలా సందర్భాలలో మనం చూస్తున్నాము . అధికారంలో లేనప్పుడు కొంతమందికి వెనుకబడిన ప్రాంతాలు, తెలంగాణా, రాయలసీమ అని గుర్తుకువస్తున్నాయి . ఇది చాలా బాధాకరమైన విషయం . ముఖ్యమంత్రిగారు అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనే దృక్పథంతో , ఒక మంచి ఉద్దేశ్యంతో, జన్మభూమి కార్యక్రమం తీసుకున్నారు . ఒక మంచి ఉద్దేశ్యంతో వెళ్తున్నప్పుడు ప్రాంతాలవారిగా విడదీయడం చాలా దురదృష్టకరం . కాబట్టి, ఏది ఏమైనప్పటికి, మన ముఖ్యమంత్రిగారు ఒకే విషయం చెపుతున్నారు . రాజకీయాలు ఎన్నికల వరకే, ఎన్నికలు అయిన తరువాత మనమందరం కలిసికట్టుగా ఈ రాష్ట్రాన్ని , అన్ని ప్రాంతాలను కూడా సమానంగా అభివృద్ధిచేసి, స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రిగారు కంకణం కట్టుకున్నారు . అన్ని పార్టీల సభ్యులందరూ, సహకరించి ముఖ్యమంత్రిగారు చేస్తున్న కార్యక్రమాలకు బాధ్యతవహించి, అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తే ఈరాష్ట్రంలో పేదరికం తొలగిపోతుంది . మూడు జిల్లాలు అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఇంకా ఎక్కువ శ్రద్ధవహించి, లిఫ్టు ఇరిగేషన్ కార్యక్రమాలు చేపట్టాలని కోరుచున్నాను . మా ప్రాంతంలో ప్ర ధానమైన వంశధార రెండవ దశ ఎన్నో సంవత్సరాల నుంచి పెండింగులో వుంది . కాబట్టి ఒరిస్సా ముఖ్యమంత్రి గారితో మాట్లాడి వీలైనంతతొందరగా పూర్తిచేసి జిల్లా ప్రజానీకాన్ని ఆదుకోవాలని మరొక్కసారి గౌరవిముఖ్యమంత్రిగారిని కోరుకుంటూ ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవుతీసుకుంటున్నాను .

శ్రీ పి . గోవర్ధన్ రెడ్డి :- మేడమ్ స్పీకర్ , తెలంగాణా ప్రాంతం అన్ని విధాలుగా వెనికబడి వుంది . ఈ వెనుకబడిన తనాన్ని ఏ విధంగా దూరం చేస్తారనే విషయంలో ప్రభుత్వాన్ని అడగడానికి ఈ చర్చను తీసుకోవడం జ రిగింది . కాని, దురదృష్టవశాత్తు, ఈ ప్రభుత్వానికి తెలంగాణా అని పేరు వినిగానే ఒళ్లు గగుర్పొడుస్తుంది . తెలంగాణా అనే పదం మీద కాకుండా రాష్ట్రంలో వున్న వెనుకబడిన ప్రాంతాల విషయాలు చర్చించడానికి ఈ సమస్యను డైల్యూట్ చేయడానికి ఈ చర్చను అనుమతించిన విషయం మీకు తెలుసు . ఏమి అయినప్పటికీ, ఈ తెలంగాణా వెనుకబడిన తన ఇప్పటినుంచే కాదు, హైదరాబాదు రాష్ట్రంలో పార్ట్ అండ్ పార్సల్‌గా పార్షల్ గా వున్న తెలంగాణా నిజాం పరిపాలనలో విద్యలేక, అభివృద్ధిలేక అన్ని విధాలుగా కూడా బాగా వెనుకబడి వుంది . మీకు తెలుసు – ఆరోజు హై దరాబాదులో నాన్ ముల్కి అంటె, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులు, సివిల్ సర్వీసుల్లో, మిగతా విషయాల్లో అధికారం చెలాయిస్తున్నందువల్ల ఆరోజు 1953లో నాన్ ముల్కి అనే అంశం వచ్చింది . దానితో విద్యార్థులు, యువకులు ప్రాణాలు పోగొట్టుకున్నారు . దానిని కొంతవరకు సరిదిద్దడం జరిగింది . తరువాత, తెలంగాణా ఎజిటేషన్ వచ్చింది . ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా భాగం కావాలా వద్దా అనే విషయంలో, అప్పటి స్టేటు రిఆర్గనైజేషన్ కమిటి శ్రీ ఫజల్ అలి గారి అధ్వర్యంలో, రాష్ట్రం అంతటా తిరిగి, దేశం అంతటా తిరిగి రిపోర్టు ఇవ్వడం జరిగింది . అప్పుడు వారు చెప్పారు The para 378 is an important paragraph. " One of the premonition of the opposition party "Vishaalandhra" also seemed to be the apprehension felt by the educationally backward people of Telangana was that they may be exploited by the more advanced people of Coastal Andhra. The real fear of the people of Telangana is that if they join Andhra they will be unequally placed inrelation to the people of Andhra and in this partnership the major partner will derive all the advantages immediately, while Telangana itself may be converted into a colony of the enterprising Coastal Andhra. " ఆకాలంలో ఆయన రాష్ట్రం అంతటా తిరిగి ఈ విషయాన్ని చెప్పడం జరిగింది . అదే కాకుండా ఇంకా ఒక పేరాగ్రాఫ్‌లో చెప్పారు . " We have come to the conclusion that it will be in the interest of Andhra as well as Telangana, if for the present the Telangana area is constituted into a separate State it may be known as 'Hyderabad State.' In regard to the provision of unification with Andhra, if by 2/3 majority the Hyderabad State Legislature expresses itself in favour of unification".

మ.2.20

ఆ విధంగా రిపోర్టు ఇచ్చారు. ఆ రోజు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా భాగం అయితే అన్ని విధాలుగా నష్టపోతారని చెప్పారు. కానీ ఆంధ్రా స్టేట్‌లో అప్పుడు బి. గోపాల్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా వారు చెప్పారు. " This Assembly would further like to assure the people of Telangana that the development of that area would be deemed to be a special job and that certain priorities and special privileges will be given for the improvement of this area viz., Telangana region such as reservation in services and educational institutions on the basis of population. " దీని తరువాత కూడా తెలంగాణా ఉద్యమం ఆణగిపోలేదు. తీవ్రంగా జరిగింది. నీలం సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. వారు కూడా 1.2.56లో reaffirming the commitment of the Andhra Government and legislation embodied at in the first resolution with regard to the safeguards to the Telangana people and precondition of budget. ఈ తెలంగాణా మెర్జర్ ఆయినప్పుడు ప్రీ కండిషన్‌తోనే ఈ ఆంధ్రప్రదేశ్ కావడం జరిగింది. దానిలో కొన్ని సేఫ్ గార్డ్స్ ఇచ్చారు. జంటిల్‌మెన్ అగ్రిమెంట్ జరిగింది. 1956లో – ఆ వివరాలకు పోను కానీ రీజనల్ ఫార్ములా తెలంగాణాకు వచ్చింది. తెలంగాణా రీజియన్‌కు after rejecting the recommendation of S.R.C. as a separate State a regional formula was evolved by the Central Government to safeguard the interests of the Telangana people in enlarging State after its merger with Andhra State. రీజనల్ కమిటీ వచ్చింది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ తరువాత 1958లో వచ్చింది. పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ 1957లో వచ్చింది.రోల్ ఆఫ్ ది గవర్నర్ చెప్పారు. రీజనల్ కమిటీకి, స్టేట్ గవర్నమెంట్‌కు ఏదయినా తగాదా వస్తే, రీజనల్ కమిటీకి అడ్వయిజ్ ఇవ్వాలి. The advice tendered by the review committee will normally be accepted by the Government and the State Legislature. In case of difference of opinion, a reference will be made to the Governor, whose decision

will be final and binding. కానీ ఏ రోజూ కూడా గవర్నరే తన విధిని నిర్వహించలేదు. దాని వల్ల తెలంగాణాకు తీవ్ర అన్యాయం జరిగింది. 1960లో ఆ రోజున అచ్యుతరెడ్డిగారు రీజనల్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. వారు ముఖ్యమంత్రిగారి వద్ద చాలా తీవ్రంగా ప్రొటెస్ట్ చేశారు. సంజీవయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. 1961లో వైట్ పేపర్ తెలంగాణా సేఫ్‌గార్డ్స్ మీద ఇచ్చారు. వయొలేషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ సేఫ్ గార్డ్స్ ఎందుకు జరిగాయంటే, ఏదయితే ముల్కీ రూల్ ఉందో, దానిని స్టేట్ గవర్నమెంట్ విత్‌డ్రా చేసుకుంది. దాని తరువాత ముల్కీ రూల్ పోయి, సర్వీసెస్‌లో తెలంగాణా ప్రజలకు తీవ్రంగా అన్యాయం జరిగింది.తరువాత అదే కాకుండా తెలంగాణా ఫండ్స్ కూడా డైవర్షన్ ఆంధ్రా రీజియన్‌కు జరిగింది. దాని తరువాత గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్....

(ఇంటరప్షన్)

మేడమ్ మంత్రులెవరూ నోట్ చేసుకోవడం లేదు. వారిలో వారే మాట్లాడుకుంటున్నారు. ఎట్లా? ఊరికే మాట్లాడడమా? తెలంగాణా అంటే ఇంత నిర్లక్ష్యమా? ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుండేది. హిస్టారికల్ పాయింట్స్ చెబుతున్నాను. వ్రాసుకుంటే బాగుండేది.

మేడమ్ స్పీకర్ః జనార్ధన రెడ్డిగారు వ్రాసుకుంటున్నారు.

శ్రీ కడియం శ్రీహరిః మేడమ్, వారు చాలా విషయాలు చెబుతున్నారు. వింటున్నాము. వారు మాట్లాడుతూ తెలంగాణా మీద నిర్లక్ష్యం వహిస్తున్నారని అంటున్నారు. నాకు ఒకటి గుర్తు వస్తోంది. నేను తప్పు మాట్లాడితే రెక్టిఫై చెయ్యమనండి. 1969లో తెలంగాణా యాజిటేషన్ టైంలో వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో స్టూడెంటును నేను. ప్రత్యేక తెలంగాణా మూవ్‌మెంట్‌లో పార్టిసిపేట్ చేశాము. నాకు బాగా గుర్తుంది. గోవర్ధన రెడ్డిగారు బ్రహ్మానందరెడ్డిగారితో ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని అణచి వేసే ప్రయత్నం చేశారు. అది వాస్తవం కాదా అనేది చెబితే బాగుంటుంది.

శ్రీ పి. గోవర్ధన రెడ్డిః మంత్రిగారు చాలా ముఖ్యమైన పాయింట్ చెప్పారు. ఆ విషయంలో నేను కూడా కొంత చెప్పాలి. ఆ రోజున నేను తెలంగాణా యాజిటేషన్‌లో చాలా యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేశాను. నేను కూడా చెంచల్ గుడా జైలులో 18 రోజులు ఉన్నాను. ఆ నాడు బ్రహ్మానంద రెడ్డిగారు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉన్నా కూడా వారితో తీవ్రంగా విబేధించి తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్నాము. కానీ కాంగ్రెస్ పార్టీ విడిచి వేరే పొలిటికల్ పార్టీ పెట్టమని అన్న దానితో విబేధించాను. అంతే తప్ప ఆ రోజు నుంచీ ఈ నాటి వరకూ నేను ప్రత్యేక తెలంగాణాను కోరేవాడిని. తెలంగాణా ఉద్యమం ఇ1969లో వచ్చింది. మంత్రిగారు కూడా ఆ రోజున తెలంగాణా ఉద్యమంలో పార్టిసిపేట్ చేశామన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఏం అభివృద్ధి జరిగిందో, తెలంగాణా ప్రజలు ఏం బావుకున్నారనో, వారు ఈ రోజున విశాలాంధ్ర కావాలని ఎందుకు అనుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు. మళ్లీ తరువాత ఒక అకార్డ్ జరిగింది. దానిలో చెప్పారు. యుటిలైజేషన్ ఆఫ్ తెలంగాణా సర్వీసెస్ ఎట్లా చెయ్యాలి, గ్రీవెన్సెస్ ఆఫ్ తెలంగాణా పీపుల్ ఎట్లా అని ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి, ఈ ఎకార్డ్‌ను ఒప్పుకున్నారు. తరువాత ఒక జి.వొ ఇచ్చారు. దాని మీద కొందరు ఆంధ్రా ఎంప్లాయిస్ హైకోర్టుకు వెళ్లి ఛాలెంజ్ చేశారు. ఈ జి.వొ ఉండగా వీలు లేదని హైకోర్టు కొట్టేసింది.తరువాత కూర్చుని క్యాబినెట్ డెసిషన్ తీసుకుంది. ముల్కీ రూల్స్ రిపీల్ అయినాయని, 1959లో ముల్కీ రూల్స్ వాటిని పెడదాము అని ఒప్పుకున్నారు. అయినా కూడా ముల్కీ రూల్స్‌ను ఇంప్లిమెంట్ చేసే ప్రయత్నం చెయ్యలేదు. తరువాత తెలంగాణా యాజిటేషన్ తీవ్రంగా జరుగుతూ ఉండగా 8 పాయింట్ ప్రోగ్రాంను ప్రకటించారు. సెపరేట్ తెలంగాణాను వీలయినంత వరకూ ఆపుదాము, ఎంత వరకూ వీలవుతుందో అంత వరకూ 8 పాయింట్ ఫార్ములాను బట్టి తెలంగాణాకు న్యాయం జరపాలని ప్రకటించడం జరిగింది. However, the most glaring omission in Eight Point Programme was the absence of guarantee of Mulki Rules. 8 పాయింట్ ఫార్ములా వచ్చినా, ప్రజల వద్ద దానికి మద్దతు దొరకలేదు. తరువాత 1971లో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. అప్పుడు తెలంగాణా ప్రజలు మేము ఆంధ్రప్రదేశ్‌లో ఉండము అని, తెలంగాణా ప్రత్యేకంగా కావాలని చెప్పి,

14 సీట్లలో 11 సీట్లు తెలంగాణా ప్రజా సమితి అభ్యర్థులను గెలిపించాము. తరువాత ఇందిరాగాంధీగారు పిలిచి, తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని రూపుమాపుతామని చెప్పడం వల్ల మా గెలిచిన అభ్యర్థులు దానిని నమ్మడం వల్ల మళ్లీ ద్రోహం జరిగింది. తరువాత సుప్రీంకోర్టు డెసిషన్ తరువాత తెలంగాణా ప్రాంత ముఖ్యమంత్రిని పెడితే న్యాయం జరుగుతుందని ఇందిరా గాంధీగారు బ్రహ్మానందరెడ్డిగారిని తప్పించి, పి.వి. న రసింహారావుగారిని ముఖ్యమంత్రిని చేశారు. దాని వల్ల ఏం జరిగింది? ఒకటి గుర్తు చేసుకోవాలి. కాన్స్టిట్యూషన్ సుప్రీంకోర్టు బెంచి 3, అక్టోబరున హిస్టారికల్ జడ్జిమెంటును ఇచ్చింది. " Mulki Rules will stay " అనగానే ఆంధ్రా యాజిటేషన్ వచ్చింది. పి.వి. నరసింహారావుగారిని దింపడానికి ఆంధ్రులు ఏకమయిఆంధ్రా ఉద్యమం చేస్తే, ఆయన రాజీనామా చేశారు. తరువాత 6 పాయింట్ ఫార్ములా వచ్చినా అదీ ఇంప్లిమెంట్ కాలేదు. ముఖ్యంగా తెలంగాణా డెవలప్మెంట్ బోర్డు అని అధికారాలు లేని ఒక బోర్డుని పెట్టారు. దాని వల్ల ఉపయోగం లేకపోయింది. తరువాత 6 పాయింట్ ఫార్ములా 7 రీజియన్స్‌కు సెపరేట్‌గా రూల్స్ చెయ్యడం జరిగింది.

మ.2.30

కానీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత హైదరాబాదు సిటీని ఫ్రీ జోన్‌గా చేసి హైదరాబాద్ సిటీలో వున్న ఉద్యోగులకు ప్రమోషన్స్ రాకుండా , రిక్రూట్‌మెంట్స్ జరగకుండా చేయడం జరిగింది. మొత్తం హైదరాబాదును ఆంధ్రులు ఆక్యుపై చేసుకోవడం జరిగింది. సెక్రటేరియట్‌లో కానీయండి, డైరెక్టరేట్స్‌లో కానీయండి, కార్పొరేషన్స్‌లో కానీయండి ఎక్కడా తెలంగాణా ఉద్యోగులు పదిశాతం కూడా లేరు ఇన్‌క్లూడింగ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అండ్ అదర్ యూనివర్సిటీస్. ఈ రకంగా విపరీతంగా తెలంగాణా ప్రజలకు అన్యాయం జరిగింది. నేను తెలంగాణా ప్రజలకు ఒకటే చెప్పదలచాను. ఈ కాలంలో అన్యాయం జరిగింది, ఆ కాలంలో అన్యాయం జరిగిందనేది కాదు. కాంగ్రెస్ పార్టీ హయాంలో కానీయండి, తెలుగుదేశం పార్టీ హయాంలో కానీయండి తెలంగాణాకు ఏకతీరుగా అన్యాయం జరిగింది. ఎక్కడా తెలంగాణాకు న్యాయం జరగలేదు. నేను ఏమి చెబుతున్నానంటే ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణాకు ఎప్పుడు కూడా న్యాయం జరుగదు అన్న అభిప్రాయం ప్రజలలో ఏర్పడింది కాబట్టే ఈరోజు మాటమాటకు ఈ తెలంగాణా ఉద్యమం వస్తూ వుంది. తెలంగాణా ప్రజలు ప్రతిసారీ యాజిటేట్ చేస్తున్నారు. నేను ఒకటే చెబుతున్నాను. నేను డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌లోకి వెళ్లదలచుకోలేదు. ప్రతివారికి తెలుసు తెలంగాణా ఏ రంగంలోను డెవలప్ కాలేదు. అందుకోసం దానిలోకి పోయి అది ఇది జరగడం లేదని చెప్పడం కంటే ఒకటే చెబుతున్నాను. ఈ ఆంధ్రప్రదేశ్‌లో వున్నంతవరకు తెలంగాణాకు ఎప్పుడూ న్యాయం జరగదు. తెలంగాణా ముఖ్యమంత్రులు వుండి ఏమి చేశారని కొంతమంది మిత్రులు అడిగారు. 294 మంది సభ్యులు వున్నప్పుడు అందులో 107 మంది ఆంధ్ర సభ్యులు వుంటే తెలంగాణాకు ముఖ్యమంత్రి ఏవిధంగా న్యాయం చేస్తారని అడుగుతున్నాను. చెన్నారెడ్డిగారు ఎన్ని రోజులు వున్నారు? పి. వి. నరసింహారావు గారు ఎన్ని రోజులు ముఖ్యమంత్రిగా వున్నారు?

(ఇంటరప్షన్స్ )

హిస్టారికల్ బ్యాక్‌గ్రౌండ్ వినండి మీరు. నేను ఒకటే చెబుతున్నాను. పివి నరసింహారావుగారు ప్రధానమంత్రిగా ఐదేళ్లు వున్నారు.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the Member is very right. They were the Chief Ministers from Telangana. But the problem is that within their own Party, they were not allowed to work properly and complete their full term.

శ్రీ పి. గోవర్థన రెడ్డి: నా అంతట నేను ఒప్పుకుంటున్నాను. ఆంధ్రులకు ఎవరికి కూడా తెలంగాణా ప్రాంతీయుడు ముఖ్యమంత్రిగా వుంటే యిష్టం వుండదు. కాబట్టే తెలంగాణా ముఖ్యమంత్రులు అంజయ్యగారు కానీయండి, చెన్నారెడ్డిగారు కానీయండి, పి. వి. నరసింహారావుగారు కానీయండి ఎవరయినా సరే రెండుసార్లు కూడా పూర్తి టర్మ్ చేయలేదు.

వెంగళరావుగారి విషయానికి వచ్చి నప్పుడు ఏ తెలంగాణా పౌరుడు కూడా ఆయన్ను ముల్కీగా గుర్తించడు, ఆయన తెలంగాణా ముఖ్యమంత్రి కాడు అని తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో వున్న ఏరియాలో 42 శాతం తెలంగాణాలో వుంది. పాపులేషన్‌లో 40 శాతం తెలంగాణాలో వుంది. సర్‌ప్లస్ యిన్‌కం వుంది. స్టేట్ రిఆర్గనైజేషన్ కమిషన్ వారు ఆంధ్రలో తెలంగాణాకు అన్యాయం జరుగుతున్నదని రికమండ్ చేశారు. యస్ఆర్‌సి యాక్ట్‌లో సెక్షన్ 207, సెక్షన్ 108లో క్లియర్‌గా చెప్పారు. ఆరోజు ఏవయితే ప్రాజెక్టులు ఎగ్జిక్యూషన్‌లో వున్నాయో, సెంట్రల్ గవర్నమెంట్ దగ్గర శాంక్షన్ అయి వున్నాయో ఆ ప్రాజెక్టులన్నీ అమలుజరుగుతాయని, ఏమాత్రం తగ్గించడానికి వీలులేదని చెప్పారు. తుంగభద్ర లో లెవెల్ కెనాల్ విషయంలో Karnataka was prepared to give water if we are prepared to bear the expenditure. అదే విధంగా అప్పర్ కృష్ణా ప్రాజెక్ట్ అండ్ భీమా ప్రాజెక్ట్స్, మహబూబ్‌నగర్ జిల్లాలో 7 లక్షల ఎకరాల భూమిని సాగు చేయడం కోసం తయారుచేయడం జరిగింది. దాన్ని కూడా ఆంధ్రులు ఒప్పుకోలేదు. తరువాత జూరాల ప్రాజెక్టు వచ్చింది . బచావత్ అవార్డ్ ప్రకారం దానికి 18 టియంసి వాటర్ వచ్చింది. కానీ 10 టియంసి కెపాసిటీతో దాన్ని కట్టారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రపంచం మొత్తంలోనే గ్రావిటీ ఫ్లోతో పారుదల సౌకర్యం కలిగిన ప్రాజెక్టు. దానికి లిఫ్ట్ ఇరిగేషన్ యిచ్చారు. ఆంధ్ర పాలకులు చాలా తెలివితేటలతో టన్నల్ అవుతే చాలా కాలం పడుతుందని, లిఫ్ట్ అవుతే త్వరగా అవుతుందని చెప్పి అటు లిఫ్ట్ యిరిగేషన్, ఇటు టన్నల్ ఏదీ లేకుండా 18 సంవత్సరాలు గడిపారు. అది ఈరోజు వరకు రాలేదు. అదే విధంగా నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌లోని నీటిని తెలంగాణాలోని 7.9 లక్షల ఎకరాల భూమికి యివ్వాలని ప్రాజెక్టు రిపోర్టు వున్నది. ఈ రోజు జరిగింది ఏమిటి? తెలంగాణాకు 4 లక్షల ఎకరాలకు మాత్రమే వచ్చింది. ఆంధ్రకు లిఫ్ట్, కెనాల్ ద్వారా 6.9 లక్షల ఎకరాలకు వచ్చింది.

మేడమ్ స్పీకర్: త్వరగా కంప్లీట్ చేయండి .

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ క్రింద 16 టియంసి నీటితో 85 వేల ఎకరాల భూమి కల్టివేట్ కావడం కోసం ప్రాజెక్టు రూపొందగా, కేవలం 9 టియంసి నీరు మాత్రమే వస్తూ 50 వేల ఎకరాల భూమి మాత్రమే కల్టివేట్ కావడం జరుగుతోంది. శుంకేశుల డ్యామ్ దగ్గర నీరు రానీయకుండా ప్రయత్నాలు జరుగుతున్నాయి. నేను గోదావరి వ్యాలీ విషయంలోకి పోదలచుకోలేదు. నేను ఒకటే చెప్పదలచుకున్నాను. యస్ఆర్‌సి యాక్ట్‌లోని 107, 108 సెక్షన్స్ ప్రకారం క్లియర్‌గా వుంది. ప్రాజెక్టుల విషయంలో వాటన్నింటికి నీరు యివ్వాలని, ఏ స్టేట్ కూడా నీరు యివ్వకుండా ఆపడానికి వీలులేదని వుంది. చెప్పవలసిన పాయింట్స్ చాలా వున్నాయి. మేము యినిషియేట్ చేసే వారము. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణాకు ఎప్పుడూ న్యాయం జరగదు. జరుగుతున్నవన్నీ చూసిన తరువాత, అన్ని సేఫ్‌గార్డ్స్ వయొలేట్ అయిన తరువాత, పెద్దమనుషుల ఒప్పందం ఫెయిల్ అయిన తరువాత మీరు ఏవిధంగాను తెలంగాణాను సేవ్ చేయలేరు. ప్రత్యేక తెలంగాణా ఒక్కటే తెలంగాణాను సేఫ్‌గార్డ్ చేయడానికి , తెలంగాణాను అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతుంది. ప్రత్యేక తెలంగాణా మాత్రమే శరణ్యం అనే విషయం తమ ద్వారా మనవి చేస్తున్నాను. మన ముఖ్యమంత్రి యువకుడు, ఉత్సాహవంతుడు కాబట్టి ఒకటి కోరుతున్నాను. తెలంగాణా ఏర్పాటుకు అడ్డు రాకుండా వారే ముందుకు వచ్చి ఏర్పాటు చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జై హింద్, జై తెలంగాణ .

మ.2.40

శ్రీ సి. ముత్యంరెడ్డి(దొమ్మాట): అధ్యక్షా, ప్రతి ఐదు సంవత్సరాలకుఒకసారి ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజకీయ ఎంప్లాయ్‌మెంట్ లేక , పదవులు లేని శాసనసభ్యులు ఎన్నికయిన తరువాత ప్రజలకు పనులు చేసేది మర్చిపోయి తెలంగాణా అభివృద్ధి కాలేదు, రాయలసీమ అభివృద్ధి కాలేదు అంటూ రాజకీయాలు మొదలుపెడతారు. కావాలంటే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయంలో ఒక రోజంతా డిస్కషన్ పెట్టండి. స్వార్థ రాజకీయాలు చేయకండి . సీనియర్ శాసనసభ్యులు కూడా మాట్లాడారు. శాసనసభ్యులుగా ఎన్నుకోబడిన తరువాత మన డ్యూటీస్ ఏమిటి? మనం ఏమి చేయాలి? ఇవేవీ ఆలోచించకుండా

ఏదో అప్పు తెచ్చారని, ఆ ప్రభుత్వం పని చేయలేదని, ఈ ప్రభుత్వం పని చేయలేదని లేనిపోని మాటలు అంటూ వుంటారు. స్వర్గీయ ఇందిరాగాంధీ గారు మెదక్ నుండి పార్లమెంట్ సభ్యురాలై ప్రధానమంత్రి కావడం జరిగింది. పి . వి . నరసింహారావు గారు ప్రధానమంత్రిగా, ముఖ్యమంత్రిగా కూడా పనిచేశారు. అంజయ్య గారు ముఖ్యమంత్రిగా పనిచేశారు. గోవర్ధనరెడ్డిగారు ఏమి మాట్లాడుతున్నారో వారికే తెలియాలి. మంత్రిపదవి వస్తుందనే ఆశతో ఆయన వచ్చారు. ప్రజలకు సేవ చేద్దామని రాలేదు, రాజకీయం చేయడం కోసం, ఆశతో వచ్చారు. వారి వఆశ వమ్మయింది.

( ఇంటరప్షన్స్ )

శ్రీ పి. గోవర్ధన రెడ్డి: అధ్యక్షా, ఒక్క నిముషం .

మేడమ్ స్పీకర్: మాట్లాడారు కదా, ఇంకా ఏమి మాట్లాడతారు?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: వారు నా పేరు తెచ్చారు కాబట్టి మాట్లాడడానికి అవకాశం అడిగాను. అధ్యక్షా, నేను ఒకటే చెబుతున్నాను. ప్రత్యేక తెలంగాణా వచ్చినా గోవర్ధనరెడ్డి ముఖ్యమంత్రి కాడు. మీ ప్రభుత్వమే వుంది కాబట్టి మేమేదో ఆశతో చేస్తున్నామనడం దురుద్దేశం తప్ప మరేమీ కాదని తెలియజేస్తున్నాను.

శ్రీ సి. ముత్యంరెడ్డి: పేరు చెప్పినంతమాత్రాన బాధపడవలసిన అవసరం లేదు. వారు చాలామంది పేర్లు చెప్పారు. ముఖ్యమంత్రిగారి పేరు కూడా చెప్పారు. తెలంగాణా నుండి చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రి అయినారు. 44 సంవత్సరాల రాష్ట్ర పరిపాలనలో ఇద్దరు ప్రధానమంత్రులు, చాలామంది ముఖ్యమంత్రులు తెలంగాణా నుండి వచ్చారు. అసలు కాంగ్రెస్ పాలసీ ఏమిటో బయటపెడితే బాగుంటుంది. రెండుసార్లు చెన్నారెడ్డిగారు, అంజయ్య గారు ముఖ్యమంత్రులు అవుతే కాదంటారా? నీకు తెలంగాణా గురించి మాట్లాడే నైతికత వుందా?

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, వున్నది వున్నట్లు మాట్లాడితే భరించే శక్తి కాంగ్రెస్ వారికి లేదు. ఈ ప్రభుత్వంలో ఏమి చేశారో ప్రభుత్వమే చెబుతుంది. వీరికి పని చేసే వుద్దేశం లేదు. ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు తెలంగాణా నుండి వచ్చిన వారు తెలంగాణాకు ఏమీ చేయలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు వరల్డ్ ఫేమస్ కనుక వారిని డిఫేమ్ చేయడం కోసం, చిన్నాభిన్నం చేసి ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని చెప్పే వుద్దేశంతో ఎలక్ట్రిసిటీ అని, ప్రత్యేక తెలంగాణా అని రోజుకు ఒక ప్రోగ్రామ్ పెట్టుకొని చేస్తున్నారు. వారికి అభివృద్ధి అవసరం లేదు. వారికి కావలసింది అసెంబ్లీ స్టాల్ చేయడం . ఇంకొకరిని మాట్లాడనీయకుండా చేయడం వారి వుద్దేశం . వారు మాట్లాడింది మేము వినాలి, మేము మాట్లాడేది వారు వినరు. వారు ప్రజా ప్రభుత్వంలో వున్నప్పుడు ఏమి చేశారు? ఒక్క కార్యక్రమం, ఒక్క పని కూడా చేయలేదు. 1989- 94 మధ్య తెలంగాణా ఉద్యమం చేశారు. మా నాయకుడు యన్. టి. రామారావు ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి ఒప్పుకోకపోతే , జానారెడ్డిని నాయకుడిగా తయారు చేశాము. ఆయనకు మంత్రిపదవి యిచ్చి ఉద్యమాన్ని నీరు కార్చింది మీరు కాదా అని అడుగుతున్నాను. ఏనాడయినా మీరు పని చేశారా అని అడుగుతున్నాను. పి. వి. నరసింహారావు గారు ప్రధానమంత్రి అయినా, తెలంగాణా నుండి ముగ్గురు ముఖ్యమంత్రులు వచ్చినా మీరు చేసింది ఏమిటి? దేవేగౌడ ప్రధానమంత్రిగా వుండగా కర్నాటక వారు ఆల్‌మట్టి డ్యాం కట్టారు. కానీ శ్రీరాంసాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ విషయంలో అప్పట్లో వేసిన ఫౌండేషన్ స్టోన్ తప్ప ఇప్పటివరకు ఏమీ చేయలేదు. ఏమి చేశారని అడుగుతున్నాను. ప్రధానమంత్రి తెలంగాణా నుండి వచ్చినా వారి కాలంలో చేసిన డెవలప్‌మెంట్ ఏమిటి? చేసేది ఏమీ లేదు.ఉన్న ప్రభుత్వం మీద

దుమ్మెత్తిపోయడం తప్ప, రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేయాలనే ఆలోచన తప్ప మంచి కార్యక్రమం చేయాలనే ఆలోచన, వుద్దేశం మీకు లేవని చెబుతున్నాను. అన్నిటికంటే ముఖ్యమయింది, మనకు కావలసింది కోఆపరేషన్. కోఆపరేషన్ వుంటే దేశం, రాష్ట్రం బాగుపడతాయి. సాగునీరు, త్రాగునీరు కూడా చాలా ముఖ్యమైన అవసరాలు. ఈరోజు గోదావరి నదీ జలాల విషయం మాట్లాడుతున్నారు. నేను తెలంగాణా డెవలప్‌మెంట్ కొరకు చెబుతున్నాను.

(ఇంటరప్షన్స్)

చేసే శక్తి మాకు వుందని చెబుతున్నాను. మీ దగ్గర చేసే శక్తి లేదు. చేసి తీరతామని చెబుతున్నాను. మా నాయకుడు వున్నాడు. మా నాయకుడికి అనుభవం వుంది. మీ ముఖ్యమంత్రుల లాగా కాదు మా ముఖ్యమంత్రి. మీ ముఖ్యమంత్రుల లాగా ఎసి రూమ్స్‌లో కూర్చొని హంగామా చేయరు మా ముఖ్యమంత్రి. వారు 24 గంటలు కష్టపడి పని చేస్తారు. ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా చేయడానికి వారు సిద్ధంగా వున్నారు. మీ లాగా మాటలు చెప్పడానికి వారు లేరు. పనిచేయడానికి సిద్ధంగా వున్నారు. అభివృద్ధి గురించి చెబుతూ వుంటే వినే ఓపిక కూడా వారికి లేదు. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకుంటారు. అధ్యక్షా, యిష్టం వుంటే వినమనండి, లేకపోతే లేదు. మా ముఖ్యమంత్రి, మా లీడర్ అన్నీచేసి తీరతారు, అన్నిరంగాల్లో డెవలప్‌మెంట్ చేసి తీరతారు. గోదావరి నది మీద లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్ ప్లాన్ చేయడం జరిగింది. వాటర్ షెడ్ ప్రోగ్రామ్ కూడా చాలా ముఖ్యమయింది. గోదావరి నది మీద లిఫ్ట్ యిరిగేషన్ కొరకు ప్లాన్ చేసుకుంటూనే మరొకవైపు సాగునీరు, త్రాగునీటి కొరకు గ్రౌండ్ వాటర్ డెవలప్‌మెంట్ కొరకు వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్ తీసుకోవడం జరిగింది. రు. 320 కోట్లతో పనులు చేయడం జరుగుతోంది. రు. 1940 కోట్లతో వెనుకబడిన ప్రాంతాలలో వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్ కానివ్వండి పేదలను దారిద్ర్య రేఖకు పైకి తీసుకువచ్చే ప్రోగ్రామ్స్ కాని చేపట్టడం జరిగింది. మేము మీ లాగా అరచేతిలో వైకుంఠం చూపడం లేదండీ గోవర్ధనరెడ్డిగారు. వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్ కానివ్వండి, లిఫ్ట్ యిరిగేషన్ కానివ్వండి చేస్తున్నాము. పనులు చేయడం జరుగుతోంది. ప్రపంచ బ్యాంకు నుండి లోన్స్ తీసుకురావడం జరుగుతోంది. అధ్యక్షా నీటిపారుదల కోసం ప్రపంచబ్యాంకు నుండి రు. 1990 కోట్లు, జపాన్ నుండి 330 కోట్లు, నాబార్డ్ నుండి రు. 1047 కోట్లు, ఎఐఇపి నుండి యిరిగేషన్ క్రింద రు. 307 కోట్లు తేవడం జరిగింది. ఐదు సంవత్సరాల కాలంలో రు. 490 కోట్లు ఖర్చు చేసి యిరిగేషన్ ప్రాజెక్టులు కట్టి కొత్తగా 20 లక్షల ఎకరాల ఆయకట్టును సాగులోకి తేవడం జరిగింది. కొత్తగా 8.79 లక్షల ఎకరాల భూమిని కూడా సాగులోకి తేవడం జరిగింది. గతంలో పాలకుల నిర్లక్ష్యానికి గురి అయిన ప్రాంతాలకు నీరు తేవడం జరిగింది. వారు మేము చేసింది ఏమీ లేదంటున్నారు అధ్యక్షా. వారు జన్మభూమి గురించి మాట్లాడుతున్నారు. జన్మభూమి కాదు మరుభూమి అని మాట్లాడుతున్నారు.
మ. 2-50

మాట్లాడే పద్ధతి ఇదేనా? రు. 1600 కోట్లు ఖర్చు పెట్టి పని చేస్తే అది ఇవాళ ప్రపంచంలోనే ఫేమస్ అయింది. కావాలంటే వారి ఆఫీసు గాంధీభవన్‌కు పుస్తకాలు పంపిస్తాము. ఆ పుస్తకాలు చూసుకునే అవసరం వారికి లేదు. వారికి కావలసిందంతా అసెంబ్లీలో అల్లరి చేయడం, అసెంబ్లీని స్టాల్ చేయాలనే ఉద్దేశ్యం తప్ప మరొకటి కాదు. దాదాపు రు. 18 కోట్లు, లేదా రు.14 కోట్ల చిల్లర పేమెంట్ చేసి జన్మభూమి కార్యక్రమం చేసిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిగారికే దక్కింది. ఇది అభివృద్ధి కాదా అని అడుగుతున్నాను. వారికి అభివృద్ధి అవసరం లేదు. స్టాల్ చేయాలనే ఉద్దేశ్యం గాకుండా మరి ఏ ఉద్దేశ్యంతో పనిచేశారని అనుకుంటున్నారో అర్థం గావడం లేదు.

విద్యుత్ గురించి, గ్రౌండ్ వాటర్ గురించి, వాటర్ సెస్ ప్రోగ్రాము గురించి ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. 5 సంవత్సరాలు అధికారంలో వుండి ఒక్క టీచర్ పోస్టు కూడా ఇవ్వకుండా మరల నీతులు చెబుతున్నారు. ఉద్యోగాల గురించి మాట్లాడుతున్నారు. 5 సంవత్సరాలలో ఒక్క టీచర్ పోస్టు ఇచ్చారా అని అడుగుతున్నాను.

(అంతరాయం)

వారికి వినే ఓపిక లేనప్పుడు అంత పౌరుషం ఎందుకు వస్తుంది? వినే ఓపిక తెచ్చుకోండి. సహనంతో వినండి. వాళ్లు మాట్లాడితే వినేందుకు మేము వున్నాము. మాట్లాడడానికి కూడా చేతకాకపోతే ఎలా? ఒక్క టీచర్ పోస్టు కూడా ఇవ్వకుండా ఇవాళ ఆరు సూత్రాల పథకం, ముల్కీ, నాన్ ముల్కీ, లోకల్, నాన్ లోకల్ ఇవన్నీ మాట్లాడేందుకు వాళ్లు ఏమి చేశారని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం 80 వేల టీచర్ పోస్టులు ఫిలప్ చేయడం జరిగింది. 40 వేల వాలంటరీ పోస్టులు ఇవ్వడం జరిగింది. గురుకుల పాఠశాలలు గత సంవత్సరం 54 ఇస్తే, ఈ సంవత్సరం 40 పాఠశాలలు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం 15 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడం జరిగింది. కండక్టర్ పోస్టులు, డ్రైవర్ పోస్టులు , పోలీసు డిపార్ట్‌మెంట్‌లో కొన్ని క్యాటగరీలకు సంబంధించిన పోస్టులు , డాక్టర్ పోస్టులు ఫిలప్ చేయడం జరిగింది. ఏమైనా లాప్సెస్ వుంటే దానికి కూడా కమిటీలు వేసి ఫిలప్ చేస్తూ వుంటే ఒక్క పోస్టు కూడా ఇవ్వలేదని అంటున్నారు.

పాఠశాలల విషయానికి వచ్చినప్పుడు వెనుకబడ్డ ప్రాంతాలకు 705 పాఠశాలలు, వెనుకబడ్డ ప్రాంతాలను అప్‌గ్రేడేషన్ ఇలాంటి డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేయడం జరిగింది. వెనుకబడ్డ ప్రాంతాలను ఎ.బి.సి.డి. వర్గీకరణ చేయమని గత సంవత్సరమే ముఖ్యమంత్రిగారికి చెప్పాము. ఎ.బి.సి. చేసి 'సి' ని 'బి' ని 'ఎ'గా తయారు చేసి అన్ని ప్రాంతాలను డెవలప్ చేయమని అంటున్నాము. మేము డెవలప్ అయిందని చెప్పడం లేదు. గౌరవ సభ్యులందరు వర్గీకరణ విషయం చెబుతున్నారు. డివిజన్ హెడ్ క్వార్టర్స్, డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌ను మరచిపొమ్మని మొన్న పార్టీ మీటింగ్‌లో చెప్పాము. అన్ని గ్రామాలకు అందరు శాసన సభ్యులు సమానమని, అన్ని ప్రాంతాలు డెవలప్ కావాలని , ఆ డెవలప్‌మెంట్ విషయంలో కూడా మంత్రులకు మంత్రులే స్థానాలు తీసుకుని డెవలప్ చేయమని కూడా చెప్పాము. మాది ఏదో డెవలప్ అయిందని, వారిది ఏదో భూతద్దం లాగా వున్నదని చెప్పడం కాదు. అన్ని ప్రాంతాలను డెవలప్ చేయమంటున్నాము. రాష్ట్రాన్ని బాగు చేయమంటున్నాము. వేరే దేశాలతో సమానంగా మన రాష్ట్రంలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కావాలని మేము అంటూవుంటే, ఇవాళ కాంగ్రెస్ నాయకులు రైల్ బ్రిడ్జ్, రైళ్ల గురించి, బ్రాడ్‌గేజ్ గురించి మాట్లాడుతూ వుంటే నాకు బాధ కలిగింది. వారి ఎం.పి.లు కుడా వున్నారు. మన రాష్ట్రానికి చెందిన వారైన పి.వి. నర్సింహారావుగారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు ఏమి చేశారు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- కంక్లూడ్ చేయండి. మాట్లాడవలసిన వాళ్లు చాలా మంది వున్నారు.

శ్రీ సి. ముత్యంరెడ్డి:- మేడమ్‌గారు నా టైమ్ నాకు కావాలి. నేను కూడా శాసన సభ్యుడినే. నాకు మాట్లాడాలనే ఉద్దేశ్యం వున్నది కాబట్టి సమయం కావాలి. ఇన్ని ఉద్యోగాలు ఇస్తే ఉద్యోగాలు ఇవ్వలేదంటారు. ఏదో కొన్ని యూనివర్శిటీలలో , సెక్రటేరియట్‌లో వాళ్ల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వలేదని, తెలంగాణా పోస్టులు ఇవ్వలేదని, చెప్పడం జరుగుతున్నది. నేను గౌరవ శాసన సభ్యులందరిని ఒక్కటే కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం గురించి ఈ రోజు మాట్లాడాలనుకున్నాను. దళితుల ఏరియాలు దిగువన వున్నాయని పెద్దలు బి.జె.పి. సోదరులు మాట్లాడారు. ఇవాళ గవర్నమెంట్ రేటు ఫిక్స్ చేసిందా అని అడుగుతున్నాను.

పి.వి. నర్సింహారావుగారి ప్రభుత్వంలో 'గాట్' అగ్రిమెంట్‌లో రైతుల గురించి 10 శాతం మంది కూడా మాట్లాడలేదు. రైతులు ఇవాళ రోడ్డు మీద పడే రోజులు వచ్చాయి. ధరల విషయం కేంద్రంలోని బి.జె.పి. గవర్నమెంటే నిర్ణయిస్తుంది.

ఇక రేట్ల విషయానికి వస్తే పొగాకు, మిర్చి, వరి మొదలగు పంటలకు గిట్టుబాటు రేట్లు తగ్గిపోయాయి. 70 నుంచి 80 శాతం వ్యవసాయం చెస్తున్నప్పుడు – అయ్యా అన్నీ ఆకలి చావులు, రేపు బిడ్డలను, కొడుకులను అమ్ముకుంటారని అంటే బిడ్డలను, కొడుకులను అమ్ముకునే విధంగా చెసినది ఎవరని నేను అడుగుతున్నాను. గిట్టుబాటు రేట్లు లేక రైతులు బజారున పడ్డారు. రైతులను బజారులో పెట్టి నిత్యావసర వస్తువుల ధరలు కంట్రోలింగ్‌లో పెట్టారు. వేరుశెనగ పంటకు వైరస్ వచ్చిందని నిన్న హౌస్‌లో చెప్పారు. ఇలాంటి పరిస్థితులలో రైతు ఎలా బ్రతకగలడని నేను కేంద్రాన్ని అడుగుతున్నాను. నిత్యావసర వస్తువుల ఎగుమతి, దిగుమతి విధానంలో రేట్లు ఫిక్స్ చేసింది ఎవరని అడుగుతున్నాను. ఏదో గాలి మాటలు, గాలి కబుర్లు చెబుతున్నారు. వాటితో పనులు కావు. ఓపన్ మార్కెట్‌లో ఇప్పటి వరకు మొత్తం ప్యాడీ రేటు పెరిగిపోయింది. ప్రత్తి రేటు పెరిగిపోయింది. రైతు పండించే ప్రతి వస్తువుయొక్క ధర పెరిగిపోయింది. దీనికి కారణం కేంద్ర ప్రభుత్వమని నేను చెబుతున్నాను. 'గాట్' అగ్రిమెంట్ వలన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నాశనం చేసి పోయింది. ఇవాళ బి.జె.పి. కూడా నాశనం చేస్తున్నది.

మేడమ్ స్పీకర్:– కంక్లూడ్ చేయండి ముత్యంరెడ్డిగారు.

శ్రీ సి. ముత్యంరెడ్డి:– నేను ఇంకా రెండు గంటల సమయం తీసుకుంటాను. మంచి విషయాలు మాట్లాడుతున్నప్పుడు సమయం ఇవ్వాలి మేడమ్. పిల్లలను అమ్ముకుంటున్నారని చెబుతున్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెబుతున్నారు. అందుచేత ఎవరి వలన ఆత్మహత్యలు చేసుకుంటున్నారనేది అడగకూడదా? అది కూడా తప్పా? మాకు కూడా సమయం ఇవ్వాలి. మేము మిమ్ములను గౌరవిస్తాము. మేము వేరే విషయాలు మాట్లాడడం లేదు. దయచేసి ఒక గంట సమయం ఇవ్వండి. మన రాష్ట్రంలోని పిల్లలు ప్రక్క రాష్ట్రాలకు వెళ్లి ఇంజనీరింగ్ చదువుకుంటూ వుంటే 119 ఇంజనీరింగ్ కాలేజీలు , 96 జూనియర్ కాలేజీలు వెనుకబడ్డ ప్రాంతాలకు ఇస్తే తెలంగాణా అని ఒకరు, రాయలసీమ అని ఒకరు అంటారు. వాళ్లకు అభివృద్ధి అవసరం లేదు.

ఇక సబ్సిడీల విషయం, కరెంట్ విషయాలకు వచ్చినప్పుడు నేను కూడా 1989వ సంవత్సరం నుంచీ 1994వ సంవత్సరం వరకు ఆ స్థానంలో కూర్చున్నాను. ఆ స్థానంలో కూర్చున్నప్పుడు 13 గంటలు పవర్ అని చెప్పారు. 13 గంటలు కాదు గదా కనీసం 3 గంటలు కూడా పవర్ ఇవ్వలేదు. రైతుల మీద కాల్పులు జరిపి మరల కల్లబొల్లి కబుర్లు చెబుతారు. 33/11 కె.వి. సబ్‌స్టేషన్స్ ఆంధ్రాలో 481, రాయలసీమలో 397, తెలంగాణాలో 887 , 132/33 కె.వి. సబ్‌స్టేషన్స్ ఆంధ్రాలో 61 , రాయలసీమలో 32, తెలంగాణాలో 79 , 232 కె.వి. సబ్‌స్టేషన్స్ ఆంధ్రాలో 18, రాయలసీమలో 18, తెలంగాణాలో 23 ఇవ్వడం జరుగుతోంది సబ్సిడీ విషయానికి వచ్చినప్పుడు రాయలసీమలో 25వందల 96 కోట్ల రూపాయలు, ఆంధ్రాలో 25వందల 99 కోట్ల రూపాయలు, తెలంగాణాలో 8 వేల 168 కోట్లు ఇవ్వడం జరుగుతోంది.

(ప్రతిపక్షం నుంచి అంతరాయం)

అయ్యా, నాయనా మీకు వినే ఓపిక లేదు. పని చేయకుండా ప్రతిపక్షంలోకి వచ్చారు. పని చేయని వాళ్లకు మాత్రమే హడావిడి ఎక్కువగా వుంటుంది. మీకు పని చేసే అలవాటు లేదు. మమ్ములనందరిని అదరగొట్టిపోవడానికి వచ్చినట్లు వున్నది కానీ మేము మాత్రం మీకు భయపడేందుకు రాలేదు. మేము చేసిన కార్యక్రమాల గురించి ఘంటాపథంగా చెబుతున్నాము. ఈ ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రపంచంలో ఫేమస్ చేయడానికి సిద్ధంగా వున్నాము.

ఇక హాస్పటల్స్ విషయానికి వస్తే 89 ఏరియా హాస్పటల్స్ కట్టారు. 408 ప్రాథమిక కేంద్రాలను అప్‌గ్రేడ్ చేశారు. క్రొత్తగా 79 ఆరోగ్య కేంద్రాలు కట్టారు. వెనుకబడ్డ ప్రాంతాలలో ఇంకా ఏదో చేయలేదని అంటున్నారు. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు తెచ్చిన ఘనత చంద్రబాబునాయుడిగారికే దక్కిందని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.3.00

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు): అధ్యక్షా, రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అనే అంశం మీద 1992 సెప్టెంబరు 16వ తేదీన,మళ్లీ 1997 ఫిబ్రవరి 26వ తేదీన ఇదే హౌజ్‌లో సుదీర్ఘంగా చర్చ జరిపాం .కాని అప్పటి పాలకులు వాగ్దానాలు చేశారు తప్ప ఏ ఒక్కటీ అమలుజరిపిన దాఖలాలు లేవు. అందుకే మన ముందు ఈనాడు అనేక పెండింగ్ ప్రాజెక్టులు కనపడుతున్నాయి. అప్పటి వ్యక్తుల్లో గాని, పాలకుల్లో గాని త్రికశుద్ధి ఉన్నట్లయితే ఈ పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తయి ఉండేవేమో . ఇప్పటికైనా ఈ పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని చెప్పి మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అధ్యక్షా, ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు లేవు. అందుకే ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అధ్యక్షా, దీనికి మాటలు కాదు. కావలసిన నిధులు సమకూర్చాలి. పెండింగ్ ప్రాజెక్టులకు కావలసిన నిధుల్ని సమకూర్చుకోగలిగినట్లయితే ఈ వెనుకబాటు తనాన్ని పోగొట్టవచ్చు . మనం చూస్తున్నాం, ఈ ప్రాంతంలోనే పుట్టి, ఈ ప్రాంతంలోనే పెరిగి,పనులు దొరక్క, కరవు కాటకాల వల్ల ఆకలి మంటలతో వందలాది మంది, వేలాది మంది వలస పోతున్నారు . అటువంటి పరిస్థితి ఎందుకు వచ్చింది, కారణం ఏమిటని ఆలోచిస్తే, మరి ఈవేళ మన ప్రభుత్వాలు యొక్క విధి విధానాలను బట్టి చూస్తే, మనకు అర్థం అవుతుంది ప్రతి దానిని ఈవేళ ప్రయివేట్‌పరం చేయడానికి పూనుకోవడం వల్లనే ఇవన్నీ సహజం ఏమో అని అనిపిస్తున్నది. ఈ వెనుకబడిన ప్రాంతం కోసం మాట్లాడేటప్పుడు మనం కాస్త అయినా శ్రద్ధ వహించాలి. ఇంతకుముందే మన వాళ్లందరూ మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ కావాలని ,తెలంగాణ ప్రాంతమంతా అభివృద్ధి కావాలని చెప్పారు . నేను ప్రత్యేక తెలంగాణ కావాలని అడగడం లేదు కాని, తెలంగాణ ప్రాంతం మాత్రం అభివృద్ధి కావాలని కోరుకొంటున్నాను. మా ప్రాంతంలో ఉన్న గోదావరి నది తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, అదే విధంగా తెలంగాణాలోని వరంగల్, కరీంనగర్ ,ఆదిలాబాద్ జిల్లాల్లో ప్రవహిస్తూ మంచినీటివనరులు కల్పిస్తూ ఉన్నాయి. మా దగ్గర నుండి ఎన్నో లక్షల క్యూసెక్కుల నీరు పోయి సముద్రంలోకి కలిసిపోతున్నది. ఆ నీటినంతా వ్యవసాయానికి, ప్రజల ఉపయోగానికి వాడుకోవడానికి గాను చర్యలు చేపట్టినట్లయితే ఖచ్చితంగా ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు అభివృద్ధి కావడానికి , వాళ్ల బ్రతుకులు మెరుగుపరిచేందుకు వీలవుతుంది. కాని ఏ గవర్నమెంట్ కాని, తెలుగుదేశం ప్రభుత్వం కాని ఇప్పటికీ 50 సంవత్సరాలపాటు దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వాలు ఏమీ చేయలేదు.చాల దురదృష్టం . అందుకే ఈ రోజున ఈ ప్రభుత్వం మీద ఉంది ఆ బాధ్యత . ఆ బాధ్యతను చేపట్టి గోదావరి జలాలన్నీ తెలంగాణ ప్రాంతంలోకి ప్రవహించే విధంగా చర్యలు చేపట్టి, తెలంగాణ ప్రజలకు, తెలంగాణా అభివృద్ధికి , తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు తోడ్పడవలసిందిగా కోరుతున్నాను. ఈ గోదావరి నదే కాకుండా, మా జిల్లాలోనూ, వరంగల్ జిల్లా నుండి మా జిల్లాకు వచ్చే ఏరులు , మరి నా నియోజకవర్గం నుండి అన్నీ వెళ్లి గోదావరిలో కలిసి, అక్కడి నుండి సముద్రంలోకి కలిసిపోతున్నాయి. కిన్నెరసాని, మున్నేరు, అల్లేరువంటి చాల పెద్ద, పెద్ద నదులు ఉన్నాయి. వాటిలో ఎప్పటికీ నీళ్లు పోతుంటాయి. వాటికి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, ఆనకట్టలు లేవు . 1983 నుండి మా పార్టీ తరఫున అవి కావాలని డిమాండ్ చేస్తూనే ఉన్నాం . ఈవేళ కొత్తగా తులారం ప్రాజెక్టు గురించి ప్రస్తావన వచ్చింది . గతంలో మహిపాల్‌రెడ్డిగారు ఫారెస్టు మినిస్టర్‌గా ఉన్నప్పుడు 1986లో దానికి శంఖుస్థాపన చేయడం జరిగింది. కాని ఇంతవరకు డబ్బులు లేవుని చేపట్టలేదు. ఫారెస్టు క్లియరెన్స్ లేదని చెప్పడం జరుగుతున్నది. ప్రభుత్వం తలచుకొంటే, ఆ పని కష్టసాధ్యమైనది కాదు. దానిని సత్వరమే పూర్తి చేయవచ్చు . దానిని కనుక పూర్తి చేస్తే, 20 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది . అక్కడ ఉన్నటువంట మండల ప్రజలందరికీ మనం అన్నం పెట్టినవాళ్లమవుతాం . కిన్నెరసాని, మున్నేరు చుట్టుప్రక్కల నివసించేది పూర్తిగా గిరిజనులే. అందరూ కూడ వెనుకబడిన వాళ్లే . వారిని అభివృద్ధి చేసింది ఇంతవరకు

లేదు. అక్కడ చిన్న, చిన్న కుంటల్ని పంచాయితీరాజ్ వాళ్లో, లేదా డి.ఆర్.డి.ఏ .వాళ్లో త్రవ్వారు కాని, అవి ఏ నాలుగైదు ఎకరాలకు మాత్రమే పనికి వచ్చే కుంటలు మాత్రమే. అధ్యక్షా, నేను డిమాండ్ చేస్తున్నాను. ఈనాడు అక్కడ ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇకనైనా ఈ తెలంగాణ ప్రాంతంలో, వెనుకబడిన ప్రాంతంలో డెవలప్‌మెంట్‌కు సంబంధించినటువంటి ప్రాజెక్టులను చేపట్టి, పూర్తి చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ ప్రాంతంలో అనేక వనరులున్నప్పటికీ, వాటిని సరైనటువంటి పద్ధతిలో ప్రభుత్వాలు ఉపయోగించుకోకపోవడం వల్ల తెలంగాణా ప్రాంతం ఇంకా వెనుకబడిపోతున్నది. ముఖ్యంగా విద్యారంగంలో తెలంగాణా జిల్లా వెనుకబడి ఉంది. మా దగ్గర ఎస్.సి, ఎస్.టి హాస్టల్స్ ఉన్నాయి. సదరు హాస్టల్స్‌కు ఇంతవరకు బియ్యం సప్లయ్ కాలేదు. హాస్టల్స్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావాలనే ఉద్దేశ్యంతో నిన్న హాస్టల్ విద్యార్థులంతా కలెక్టరు దగ్గరకు వెళ్లి చెప్పబోతే,చిన్న పిల్లలు అని కూడ చూడకుండా, కలెక్టరు ఆ పిల్లల మీద విరుచుకుపడి, బూతులు తిట్టి పంపించాడు. ఆ తరువాత వాళ్లంతా రాస్తా రోఖో చేస్తుంటే, అక్కడకు కూడ వచ్చి బాగా తిట్టి, పోలీసులును పిలిపించి, అరెస్టు చేయించాడు. ఎస్.సి, ఎస్.టి. పిల్లల్ని అకారణంగా, అగౌరవంగా,అసభ్యంగా తిట్టడం జరిగింది .కాబట్టి ఎస్.సి., ఎస్.టి అట్రాసిటీస్ యాక్ట్ క్రింద కలెక్టరు మీద యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను..

మేడమ్ స్పీకర్: కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ గుమ్మడి నర్సయ్య: మన రాష్ట్రంలో 100 కాలేజీలిచ్చామన్నారు.అవి ఎప్పుడు వస్తాయో తెలియదు. మా దగ్గర భద్రగిరి, చింతూరు, సుదిమెల్లల్లో ఆడపిల్లలు 10వ తరగతి వరకు మాత్రమే చదువకోవడానికి వీలుండగా, మూడు పర్యాయాలు ఇంటర్మీడియేట్ చదువుకొరకు బయటకు పంపించడం జరిగింది. ఆ ప్రాంత ఆడపిల్లలు ఇంటర్మీడియేట్ చదువకోవడానికి అవకాశం కల్పించమని ఎప్పటి నుండో సెక్రటరీని మినిస్టర్‌గారిని కోరితే, వారు ఒక ఆర్డర్ ఇచ్చారు. దాని ప్రకారం ఇంటర్మీడియేట్ చదువుకోవడానికి అడ్మిషన్స్ ఇవ్వడం జరిగింది. అయితే అకస్మాత్తుగా వాటిని రద్దు చేస్తూ ఆర్డర్స్ ఇచ్చారు. గిరిజన ఆడపిల్లల అభివృద్ధికి తోడ్పడవలసిందిపోయి, వారికిచ్చిన దానిని గుంజేసినట్లుగా చేశారు. ఆ విధంగా కాకుండా, ఇచ్చిన ఇంటర్మీడియేట్ అడ్మిషన్లు రద్దు చేయకుండా, ....

మేడమ్ స్పీకర్: మారెప్ప ...

శ్రీ గుమ్మడి నర్సయ్య: అదే విధంగా మా ప్రాంతవాసులకు ఉద్యోగావకాశాలు లేకుండా పోయాయి....

మేడమ్ స్పీకర్: మారెప్ప మాట్లాడండి.

శ్రీ ఎం . మారెప్ప: అధ్యక్షా, తమరి ద్వారా మనవి చేసేది, వెనుకబడిన ప్రాంతాల పరిస్థితుల దృష్ట్యా రాయలసీమ ప్రాంతం గురించి మాట్లాడవలసి వస్తే కర్నూలు జిల్లా చాల వెనుకబడిన ప్రాంతం . అట్లాగే తెలంగాణా, రాయలసీమ చాల వెనుకబడిన ప్రాంతాలు. నదులన్నీ తెలంగాణా, రాయలసీమలో పారుతుంటే, పంటలన్నీ ఆంధ్రలో పండుతున్నాయి. తెలంగాణ ప్రజలు చాల వెనుకబడిన వారు.

మ.3.10

ఖనిజ సంపద రాయలసీమలో, తెలంగాణాలో పుష్కలంగా ఉన్నప్పటికీ, ధన సంపద ఆంధ్రలో ఉండటం వల్ల తెలంగాణా, రాయలసీమలు వెనకబడి ఉన్నాయి. అయితే ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని గాని, ప్రత్యేక రాయలసీమ కావాలని గాని,

కులాలవారీగా విడిపోవాలని గాని, ఒక్కొక్క కులానికి ఒక్కొక్క రాష్ట్రం కావాలని గాని మేము కోరుకోవడం లేదు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకమైన ఒక ప్యాకేజీని ఇవ్వడం, డెవలప్‌మెంటు యాక్టివిటీలో అందరికీ సమానత్వం కల్పించాలని మా ధ్యేయం, ఉద్దేశం. ఒక తండ్రికి నలుగురు కుమారులుంటే అందులో ఒకడు వెనకబడి ఉంటే, అతనిని ముందుకు తీసుకురావాలనే తపన ఆ తల్లిదండ్రులకు ఉండటం సహజం. దేవుని దృష్టిలో కూడా అంతే. God is essential for the sinners; doctor is essential for the patients; leader and the leader's services are required to the poor people and Government and the Government services are required to the poor people who offered their efforts.

అధ్యక్షా, ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. మా రాయలసీమ వెనుకబడిన ప్రాంతం . ఇరిగేషను పరంగా, విద్యాపరంగా, ఎస్‌సి, ఎస్‌టి,బిసి, మైనారిటీల పరంగా అన్ని విధాలా వెనుకబడి ఉంది. ఈరోజు ఒక వెనుకబడిన ప్రాంత ప్రతినిధిగా నా బాధను ఇలా వ్యక్తం చేస్తున్నాను.

'' మహనీయు లెందరో మట్టిలో కలిశారు.
స్వాహా చేసే స్వార్థపరుల కోసం స్వరాజ్యం తెచ్చారు.
అల్లులు అధికారంలోకి వచ్చారు.
పేదలు పస్తులుంటున్నారు.''

పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఇరిగేషను ప్రాజెక్టులు, కెనాల్సు లైనింగు, భూసంస్కరణల దృష్ట్యా చాలా వెనుకబడిన ప్రాంతం. రాయలసీమ అభివృద్ధి చెందాలంటే ఇరిగేషను ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషను స్కీమ్సు, బోర్‌వెల్సు, ట్యూబ్‌వెల్సు, రోడ్సు, అర్బన్ అండ్ రూరల్‌కు సౌకర్యాలు కల్పించాలి. అలాగే పవర్ సప్లయితో బాటు, ఎస్‌సి, ఎస్‌టిల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, జనాభా ప్రాతిపదిక మీద మైనారిటీలకు సరైన కేటాయింపులు, రూల్ ఆఫ్ రిజర్వేషను అమలు చేయాలి. అలాగే రాష్ట్రంలో ఉన్న 40 కార్పొరేషన్సును చట్టబద్ధం చేయాలి. రాయలసీమ బాగుపడాలంటే అక్కడ క్రైము విషయంలో ఒక చట్టం తేవాలి. ఫ్యాక్షనిజం అక్కడ ఒక ఫ్యాషనైపోయింది. ప్రకృతి సంపదలు దోచుకుంటున్నారు. ప్రకృతి సంపద రోజురోజుకూ తగ్గిపోతోంది. ముఖ్యమంత్రి గారొక మాటన్నారు. మేకల వల్ల నష్టం కలుగుతోందని. నేనొకటి చెబుతున్నాను. తోకలు లేని మేకలు చెట్లు తింటున్నాయి. తోకలున్న మేకలు ఆకులు తింటున్నాయి. ప్రకృతి సంపదను దోచుకుంటున్నారు. అమ్ముకుంటున్నారు. ప్రకృతి సంపద విషయంలో ఒక చట్టం తేవాలి. అంటరానితనం, మూఢనమ్మకాలు, చేదస్తాలు, జంతుబలులు ఎక్కువయ్యాయి. ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రత్యేకంగా బ్యాంకులు ఏర్పాటు చేయాలి. అన్ని విధాలా సమానంగా చూసి, భూసంస్కరణలు అమలు చేస్తే, మా రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. ఈ పేదరికం ఉన్నంతవరకూ ఎవరి బుద్ధులూ మారవు. పేదరికాన్ని, అంటరానితనాన్ని పోగొట్టి, వారికి ప్రత్యేక బ్యాంకులు ఏర్పాటు చేసి, ఇరిగేషను ఫెసిలిటీస్ పెంచి, రోడ్డు సౌకర్యాలు, కరెంటు సౌకర్యాలు ఇవ్వాలి.

ఏ దేశమైనా బాగుపడాలన్నా, ఏ రాష్ట్రమైనా బాగుపడాలన్నా వ్యవసాయ రంగం అభివృద్ధి చేయాలి. వ్యవసాయం అభివృద్ధి కావాలంటే నీటిపారుదల, కరెంటు ఉత్పత్తి కావాలి. రోడ్ల అభివృద్ధి కావాలి. సేల్సుటాక్సు, ఇన్‌కంటాక్సు పెరిగిపోతోంది. లేబరు ప్రోబ్లెం తగ్గాలి. అప్పుడే నిరుద్యోగ సమస్య సాల్వ్ అవుతుంది. రాయలసీమ రతనాల సీమ కావాలంటే అన్ని వర్గాలూ సుఖ శాంతులతో ఉండాలంటే, ఒక్క రాయలసీమ కాకుండా అన్ని ప్రాంతాలకూ, అన్ని రంగాలకూ చట్టబద్ధత కల్పిస్తూ, స్వయంప్రతిపత్తి కలిగే బడ్జెటును విడుదల చేయాలని కోరుతున్నాను. రాయలసీమను, తెలంగాణాను అందరినీ సమాన దృష్టితో చూడాలి. గతంలో కరువు వచ్చినపుడు ప్రజలకు ఏమిచ్చారో తెలియదు గానీ, ప్రకృతి వికృతిగా మారితే, కరువు వస్తే రెవెన్యూ వారికి పండగ, మనిషి చస్తే పోలీసులకు పండగ, పశువు చస్తే గ్రద్దలకు పండగ, వరదలు వస్తే ప్రభుత్వానికి పండగ, చివరకు పేదల బ్రతుకులు దండగ అన్నట్లు ఉంది. ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు.

శ్రీ కె. హరిబాబు (విశాఖపట్నం):– అధ్యక్షా, ఈవేళ రాష్ట్రంలో అనేక ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయని, దాదాపుగా 44 సంవత్సరాల క్రితం రాష్ట్రం ఏర్పాటయినా ఇంకా అనేక ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని పెద్దలు చెప్పడం జరిగింది. అయితే, ఈ వెనుకబడినతనానికి ఎవరు కారకులు అనే విషయంలో కొన్ని విమర్శలు, సద్విమర్శలు వినిపించాయి. ఈరాష్ట్రం ఏర్పడిన తర్వాత 30 సంవత్సరాలు కాంగ్రెసు, 13,14 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీలు పరిపాలించాయి. ఈ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందలేదంటే దానికి ఒక వంతు తెలుగుదేశం వారైతే, రెండు వంతులు కాంగ్రెసు వారు బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది. ఈవేళ ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందిందీ అనే విషయాన్ని ఆలోచిస్తే, విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ సరఫరా అవుతోందా లేదా, నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయానికి కావలసిన నీటిని అందించగలుగుతున్నామా లేదా, పాఠశాలలు, కళాశాలల ద్వారా ప్రాథమిక విద్య, ఉన్నత విద్య ఆ ప్రాంతానికి అందించగలుగుతున్నామా లేదా, ఆసుపత్రుల ద్వారా వైద్యసదుపాయాన్ని కల్పించగలుగుతున్నామా లేదా, కమ్యూనికేషను ఏర్పాట్ల ద్వారా రహదారులు, టెలిఫోను, రైల్వేల ద్వారా మౌలిక సదుపాయాలను సమకూర్చుతున్నామా లేదా, కనీస గృహవసతి, పోషకాహారం, పారిశుధ్యం వంటి సదుపాయాలు కల్పించగలుగుతున్నామా లేదా అనేటటువంటి ఈ సూచికల నాధారం చేసుకుని ఈ వేళ రాష్ట్రంలో ఏ ప్రాంతమైనా వెనకబడి ఉందా లేదా అనేది స్పష్టంగా గుర్తించడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన వివరణ పత్రంలో వారు కోరారు, ఏ సూచికలతో ఈ ప్రాంతాల అభివృద్ధి చెందినదీ లేనిదీ గుర్తించడానికి శాసనసభ్యుల సూచనలు కావాలి అని. కాబట్టి ఈ సూచికల ద్వారా ఆ ప్రాంత అభివృద్ధిని గుర్తించాలి.

ఆంధ్రప్రదేశ్ 3వ సాగునీటి ప్రాజెక్టు కింద రూ.1890 కోట్లు, ఆర్థిక పునర్నిర్మాణ ప్రాజెక్టు కింద రూ.3,320 కోట్లు, జిల్లా ప్రాధమిక విద్యా ప్రాజెక్టు కింద రూ.571 కోట్లు, ఏపి ఫస్ట్ రిఫరల్ హెల్త్ సిస్టం కింద రూ.608 కోట్లు, రోడ్లు రహదారుల ప్రాజెక్టు కింద రూ.1845 కోట్లు, దారిద్ర్య నిర్మూలన కొరకు రూ.585 కోట్లు మేము ఖర్చు చేస్తున్నామని అన్నారు. ఈ ప్రణాళిక హర్షించదగినదే అయినప్పటికీ, ఈ కార్యక్రమాలు ఎప్పటిలోగా పూర్తిచేసుకుంటామో, స్పష్టంగా, నిర్దిష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది. ఈరోజు ఎవరైనా మాట్లాడినా, విన్నా ఈ ప్రాంతాల అభివృద్ధి కావాలంటే నీటిపారుదల ప్రాజెక్టుల మీద మాట్లాడుతున్నారు. నీటి గురించి ఆలోచిస్తే, అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందని ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు, పెద్దలు గోవర్ధనరెడ్డి గారు 'కోస్తా ఆంధ్ర ప్రాంతం ఉన్నంత వరకూ తెలంగాణా అభివృద్ధి చెందదు ' అన్నారు. ఇది సభ దృష్టికి తేవాల్సిన విషయం . తెలంగాణాలో అభివృద్ధి చెందని ప్రాంతాలున్నాయి. అలాగే రాయలసీమలో అభివృద్ధి చెందని ప్రాంతాలున్నాయి. అదే విధంగా కోస్తా ఆంధ్రలో కూడా అభివృద్ధి చెందని ప్రాంతాలున్నాయి. ప్రత్యేకంగా ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలో కోస్తా ఆంధ్రలో వెనుకబడిన ప్రాంతాలు. ఈ జిల్లాలలో నీటిపారుదల సౌకర్యాలు అంతగా లేవు. శ్రీకాకుళంలో వంశధార ప్రాజెక్టు పెండింగులో ఉంది. జంఝావతి అమలు కావడంలేదు. ఏనాడో 1980లో పోలవరం గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు మళ్లించాలని అంజయ్య గారు ఆనాడు శంకుస్థాపన చేస్తే, ఈనాటికీ కూడా గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు వచ్చే పరిస్థితి లేదు. ఈవేళ ఈ విషయాలు ఆలోచిస్తే, తూర్పుగోదావరి జిల్లా మెట్టప్రాంతాలు అభివృద్ధి చెందలేదు. అలాగే పశ్చిమ గోదావరి జిల్లాలో జంగారెడ్డి గూడెం, కొయ్యేల గూడెం ప్రాంతాలు అభివృద్ధి చెందలేదు

మ 3 .20

కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వున్న పులిచింతల ప్రాజెక్టు వస్తే అభివృద్ధి చెందుతామని మెట్టప్రాంతాల వారు చెబుతున్నారు . ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు గురించి అడుగుతున్నారు . బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు నిధులు, పంచలింగాల కొండ, పాలేరు, మాకేరు, మారెళ్ల ప్రాంతాలలో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు వస్తే తప్ప అభివృద్ధి చెందదు . తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఓఎన్‌జిసి వారు చేస్తున్న సహజ వనరులు, న్యాచురల్ గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులను వినియోగించుకొని ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది . రాయలసీమ ప్రాంతం ముఠా తగాదాలతో ఆశించిన అభివృద్ధి చెందని విషయం చూస్తున్నాము . గాలేరు నగరి, హంద్రీ నీవా ప్రాజెక్టులు, తెలుగుగంగ ప్రాజెక్టు ఇంకా

పెండింగ్‌లో వున్న విషయం మనవిచేస్తున్నాను . తెలుగు గంగ ప్రాజెక్టు గురించి ఒక విషయం చెప్పాలి . బడ్జెట్ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మండవ వెంకటేశ్వర రావుగారు ఒక పాలసీ స్టేట్‌మెంట్ ఇచ్చారు . ఈ పుస్తకం చూస్తే చాలా ఆనందం కలుగుతుంది ఎప్పుడయినా, దేవుడు ప్రత్యక్షం అయి నీకేదన్నా వరం కావాలా అంటే, ఈ మండవ వెంకటేశ్వర రావుగారు ఇచ్చిన ఈ పుస్తకంలో వున్న ప్రాజెక్టులు మంజూరయి, ఆంధ్రమాత అన్నపూర్ణ కావాలని కోరుకొంటాను . ఈ విధంగా ఈ ప్రాజెక్టులు పూర్తి కావలసిన అవసరం ఉంది . అయితే ఒక ఇబ్బంది ఉంది . ఈ ప్రాజెక్టులన్నింటికీ రు 38,290 వేల కోట్లు కావాలని ఇచ్చారు . ఇప్పటివరకు రు 6463 కోట్లు ఖర్చు చేశామని అన్నారు . ఈ సంవత్సరం రు 1210 కోట్లు బడ్జెట్‌లో ఇవ్వడం జరిగింది ఇంకా 22 వేల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది సంవత్సరానికి రు 1000 కోటస్ల ఖర్చుచేస్తే ఈ 20 వేల కోట్లు ఖర్చు చేయాలంటే ఇంకా 20 సంవత్సరాలవుతుంది 20 సంవత్సరాల వరకు వెనుకబడిన ప్రాంతాల వారు అభివృద్ధి కోసం ఎదురుచూడవలసిందే నా ? లేకపోతే మీరు ప్రత్యామ్నాయ మార్గం ఏదయినా ఆలోచించాల్సిన అవసరం ఉంది చివరగా రెండు సూచనలు చేసి సెలవు తీసుకొంటాను మొదటిది వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి బోర్డును ఏర్పాటుచేసి బడ్జెట్‌లో 20 శాతం నిధులు వాటికి కేటాయించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది . ప్రాజెక్టుల అమలు విషయంలో శ్రద్ధ తీసుకోవాలి . ఉదాహరణకు తెలుగుగంగ ప్రాజెక్టు చూచాము . ఇప్పటివరకు తెలుగుగంగ ప్రాజెక్టుకు మన ప్రభుత్వం రు 1338 కోట్లు ఖర్చుచేసింది దాని క్రింద 2 లక్షల 32 వేల 689 హెక్టారులకు నీరు ఇచ్చే ప్రతిపాదన ఉంది రు 1338 కోట్లు ఖర్చుచేసిన తరువాత 5 లక్షల ఎకరాలకు పైగా నీరు పోవలసి ఉంటే ప్రస్తుతం 39 వేల ఎకరాలకు నీటి సరఫరా చేశాము . అంటే రు 1338 కోట్లు పెట్టుబడి పెట్టాము . దానికి రావలసిన ఉత్పాదన రావడంలేదు . మామూలుగా మనం నల్లధనం ఎక్కువయింది అంటాము . సాధారణంగా ఇన్‌కంట్యాక్స్ లెక్కలకు కట్టని ధనాన్ని నల్లధనం నిర్వచనం చెబుతాము . అయితే పెట్టుబడిగా మనం పెట్టినధనం ఆశించిన ఉత్పాదన ఎప్పుడయితే ఇవ్వకుండా వృధాగా పడివుంటుందో దానిని నల్లధనం అనవచ్చు . ఈ ప్రాజెక్టులపై పెట్టిన పెట్టుబడి ఉత్పాదకత లేనందున అది నల్లధనం లెక్కలోకి వస్తుంది ఈ నల్లధనాన్ని ఏ దేశంలో అయినా అధికమొత్తంలో ఖర్చు చేస్తున్నది ప్రభుత్వాలే అని మనవిచేస్తున్నాను . ఈ విషయంలో జాగ్రత్త తీసుకోవాలి . ఈ జాప్యాన్ని నివారించవలసిన అవసరం ఉంది వెనుకబడిన ప్రాంతాల ప్రజలు ఏదయితే ఆకాంక్షస్తున్నారో దానికనుగుణంగా, ప్రాజెక్టుల నిర్మాణం త్వరగా పూర్తిచేసి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి . ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను

**శ్రీ పి . బ్రహ్మయ్య (రాజంపేట) :** అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయంలో ఒకసారి గత చరిత్రలోకి వెళితే, కేంద్రప్రభుత్వం భాషాప్రయుక్త రాష్ట్రాలు సెపరేట్ చేసేప్పుడు ఆ ప్రాంతీయులు వాడే భాషను ప్రాతిపదికగా తీసుకొని ఆంధ్రరాష్ట్రం అమరజీవి పొట్టిశ్రీరాములు యొక్క కృషిమేరకు ఏర్పడిన విషయం మీకు తెలుసు . అప్పటి పరిస్థితిలో నైసర్గిక స్వరూపాన్ని బట్టి జలవనరులను బట్టి ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమలు మొత్తం ఆంధ్రరాష్ట్రంగా గత 50 సంవత్సరాల నుండి ఉండి వెనుకబడిన ప్రాంతాలను తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో చాలావరకు 30 సంవత్సరాలు స్వతంత్ర్యం వచ్చిన తరువాత ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎంతోమంది తెలంగాణాకు చెందిన మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు ఉన్నారు . అంతమంది ఉండి కూడా జరిగిన విషయాలు మీకు తెలుసు . తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాధ్ర ప్రాంతం గాని పెద్దగా అభివృద్ధికి నోచుకోలేదు . ఎక్కడ నీళ్లు ఉంటాయో అక్కడే అభివృద్ధి చెందుతుంది, ఆర్థికపరంగా, ఉద్యోగపరంగా అనే విషయం అందరికీ తెలిసినదే . ఎక్కడ నీరు లేదో అది వెనుకబడిన ప్రాంతమయితే, రాయలసీమలో రాయలేలిన సీమ రత్నాలు రాసులు పోసి అమ్మినసీమ అని చరిత్ర చెబుతోంది . తెలంగాణా ప్రాంతం నైజాం పాలనలో అణగారి ఎంతోమంది బ్రతుకులు గ్రామీణ ప్రాంతాలలో బానిస బ్రతుకులుగా ఉండి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బీడుభూములలో నీరు లేని విషయం , ఎంతోమంది

తెలంగాణా ప్రాంత రైతులకు నీరు అందించలేని విషయం మీకు తెలుసు . గత సంవత్సరాలలో కూడా చూస్తే కొంతమంది రాష్ట్రాన్ని గురించి మాట్లాడుతున్నారు తప్ప చరిత్రలో ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చిన మహానుభావులు ఎంతోమంది సమృద్ధి, సమైక్య విశాలాంధ్ర రాష్ట్రం గానే వారు వూహించుకున్నారు . ఎన్నో త్యాగాలు చేశారు రాను రాను రాజకీయాలలో స్వార్థం చోటు చేసుకుంటూ అప్పుడపుడు ప్రత్యే తెలంగాణా కావాలని, ప్రత్యేక రాయలసీమ రావాలని, ఒకసారి కర్నూలు రాజధానిగా పెట్టి రాయలసీమ చేయాలనీ, మరోమారు విజయవాడ చేస్తే బాగుంటుందనీ, ఇంకొకసారి హైదరాబాదు చేస్తే బాగుంటుందనీ రకారకాల చర్చలు చేయడం కనిపంచుతుంది ఈ విధంగా చూస్తే ఇప్పటివరకు రాయలసీమలో కెసి కెనాల్ తప్ప ఏ ఒక్కటి రైతులకు, మంచినీటికి ఉపయోగపడ్డ ప్రాజెక్టులు రాలేదు . అటువంటి పరిస్థితిలో మొట్ట మొదటిసారిగా యన్ టి రామారావు గారు తెలుగు గంగ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయకపోతే రాయలసీమ ఈనాడు కనీసం త్రాగడానికి నీరు కూడా, కెసి కెనాల్ వలన కేవలం కర్నూలు జిల్లాలోని రెండు నియోజకవర్గాలు తప్ప మిగిలిన 9 నియోజకవర్గాలలో ఎటువంటి దారుణమయిన పరిస్థితి ఉందో వూహించుకోవచ్చు . ఆరోజు మాటలు చెప్పి శంకుస్థాపన చేసిన 105 నియోజకవర్గాలకు ఆధిపత్యం వహించిన వారు దానిని చేసుకోలేక రాజకీయ దృష్టికి తీసుకొని వచ్చి వదిలివేసిన శ్రీరాం సాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల పరిస్థితి ఇప్పుడు గడిచిన 40 సంవత్సరాల చరిత్రను కంపేరిటివ్‌గా తీసుకుంటే, తెలంగాణా గత 5 సంవత్సరాలలో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల కంటే అభివృద్ధి లోకి వచ్చింది . అవిద్య, నిరక్షరాస్యత వలన వెనుకబడిన దళితులు, గిరిజనులు ముఖ్యంగా ఆదిలాబాద్, నిజామాబాన్, కరీంనగర్ జిల్లా మొదలుకొని చైతన్యం, అక్షరాస్యత చేసే దానికోసం వేలాది పాఠశాలల్లో లక్షలాది టీచర్లను అపాయింట్ చేసి మలేరియా వచ్చినా, ఏ జబ్బు వచ్చినా, ఈ రోజు వరకు మారుమూల గ్రామీణ ప్రాంతాలలో కూడా బడ్జెటులో ఎక్కువ కేటాయింపులు చేసి గత 5 సంవత్సరాలలో లకోలాది హాస్పిటల్స్ 30 పడకలు, 50 పడకలు హాస్పిటల్స్‌లో డాక్టర్ల కొరతలేకుండా చేయడం జరిగింది వైద్య సదుపాయాలను ఈవిధంగా గణనీయంగా పెంచడం జరిగింది . ఎలక్ట్రిసిటీ విషయానికి వచ్చినపుడు, మెట్టప్రాంతాలలో వున్న రైతులు ఏపి ఎలక్ట్రిసిటీ బోర్డు ద్వారా ఆంధ్రప్రాంతానికి రెండు లక్షల 85 వేల కనెక్షన్లు వుంటే, రాయలసీమలో 3 లక్షల 5 వేలు, తెలంగాణాలో 9 ఉక్షల 21 వేలు వచ్చాయి . దీని ఉద్దేశ్యం ఏమిటంటే, రాబోయే రోజులలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రాముఖ్యత ఇచ్చి రాష్ట్రం నలుమూలల సమతుల్యమైన అభివృద్ధి కోసం గత 5 సంవత్సరాల నుండి ప్రభుత్వం ఎనలేని సేవ, కృషి చేసినదానికి ఇది నిదర్శనం .

మ.3.30

1978లో 'అన్నమయ్య ప్రాజక్ట్' అని పేరుపెట్టుకుని ప్రతిపాదించబడిన ప్రాజక్ట్ కడప జిల్లాలో కేవలం పునాదులకే పరిమితమై, 30 సంవత్సరాలు గడచినా కాని, ఈ రోజు వరకు పూర్తి కాలేదు. అలాగే బుగ్గవంక, చిత్రావతి బాలన్సింగ్ రిజర్వాయర్లు రాయలసీమలో వున్నాయి. అదే విధంగా గాలేరు నగరి కూడా .....................

(ఈ దశలో మైక్ కనెక్షన్ తొలగించబడింది)

డా. జి.చిన్నారెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి 53 సంవత్సరాలు అయినా ఇంకా నాకు వెనుకబాటు తనం వుందని చర్చించుకోడానికి తమను ఈ సమయం కేటాయించమని అడిగినపుడు తమరు సమయం

కేటాయించడం, మరీ ముఖ్యంగా మేము ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణా ప్రాంతం రాష్ట్రంలో వుండే మిగతా రెండు ప్రాంతాలకన్నా పూర్తిగా వెనుకబడి వుంది అన్ని రంగాలలో అనే విషయాన్ని తమరి ద్వారా సభ్యులందరికీ తెలియజేసే ప్రయత్నం ఈనాడు చేయడం జరుగుతోంది. నా కన్నా ముందు మాట్లాడిన చాలా మంది సభ్యులు ఆనాడు తెలంగాణా ఎరస్ట్‌వైల్ హైదరాబాదు స్టేట్ నుంచి ఏ మాదిరిగా లిబరేట్ అయింది, ఏ మాదిరిగా ఆంధ్ర ప్రాంతంతో కలిసింది అనేది చాలా వివరంగా చెప్పడం జరిగింది. నేను ఆ వివరాలలోకి పోకుండా కొన్ని కొత్త విషయాలను చెప్పడానికి ప్రయత్నం చేస్తాను.

ముఖ్యంగా భారత దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం వస్తే, నిజాం పరిపాలనలో వుండే హైదరాబాదు రాష్ట్రానికి 13 మాసాల తరువాత 1948 సెప్టెంబరు 17 నాడు స్వాతంత్ర్యం రావడం జరిగింది. దాని తరువాత 1953లో కోస్టల్ ఆంధ్ర, రాయలసీమ ఏవైతే మద్రాసు ప్రావిన్స్‌లో వున్నాయో అవి మద్రాసు ప్రావిన్స్ నుంచి బయటకు వచ్చి 1953 అక్టోబరు నెలలో ఆంధ్ర రాష్ట్రంగా ఏర్పాటు కావడం జరిగింది.

అదేమాదిరిగా, అదే తరుణంలో, దేశ వ్యాప్తంగా భాష ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పడాలి అనే ఉద్యమంలో ప్రబలుతున్న సమయంలో భారత ప్రభుత్వం 1953లో 'స్టేట్స్ రీ-ఆర్గనైజేషన్ కమిషన్' ను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో మెంబర్స్‌గా సర్దార్ ఫజల్ ఆలీ, ఎస్.ఎన్. ఫణికర్, హెచ్.ఎన్.కుంబ్రూ అనే వారు వుండి, వారు 1954 లో హైదరాబాదుకు రావడం జరిగింది. హైదరాబాదు స్టేట్ నుంచి విడిపోయిన తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రతో కలపాలని చేస్తున్న ప్రతిపాదన కొంచం ఆలోచించవలసి వుంది, ఎందుకంటే, ఆంధ్ర ప్రాంతంలో వుండేవారు విద్యలో అధికులుగా వున్నారు, అన్ని విషయాలలో అధికులుగా వున్నారు, ఈ రెండు ప్రాంతాలను కలిపితే వారు తెలంగాణా ప్రాంతం యొక్క ప్రజల హక్కులను హరించే అవకాశం వుందని ఆ కమిటీ తన రిపోర్ట్‌లో పేర్కొనడం జరిగింది. అయినా కూడా ఆనాడు పెద్దలందరూ కలిసి మీకు కొన్ని ప్రత్యేకమైన వసతులు కల్పిస్తాము, హక్కులను కల్పిస్తాము, తెలుగు భాష మాట్లాడే వారు ఒక రాష్ట్రంగా వుంటే బాగుంటుందనే మాటను ఆ రోజు చెప్పడం జరిగింది.

నిజామాబాదు శాసన సభ్యులు శ్రీనివాస్‌గారు మాట్లాడుతూ చెప్పడం జరిగింది. ఆనాటి ప్రధానమంత్రి పండిట్ నెహ్రూగారు నిజామాబాద్‌లో ''ఏక్ మాసూమ్‌కో ఏక్ నట్‌కట్‌కే హవాలే కర్‌కే జారహే హూ''
అనే మాట వారు మాట్లాడడం జరిగింది. అది మార్చి 1956 లో పండిట్ నెహ్రూ గారు మాట్లాడిన మాట. దాని తరువాత ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన సందర్భంగా హైదరాబాదు పట్టణంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రారంభోత్సవం చేయడానికి వచ్చినపుడు, ఆ ప్రారంభోత్సవం కన్నా ముందే గాంధి భవన్‌లో, రాష్ట్రంలో వుండే కాంగ్రెస్ పెద్దలు సమావేశం జరిగినపుడు ఆ సమావేశంలో చెప్పడం జరిగింది. 'Now, the Andhras are on trial. You have to treat the Telangana people well. Otherwise, they will go away from you.' అది పండిట్ నెహ్రూ గారు అన్న మాటలు. ఆంధ్ర ప్రదేశ్ పేరు పెడదామని అనుకున్నారు. ఆంధ్ర, తెలంగాణా, ఈ రెండు ప్రాంతాలను కలుపుతూ ఒక రాష్ట్రంగా చేయాలనే ఆలోచన వచ్చింది. ఆనాడు ఈ రాష్ట్రానికి, కొత్తగా ఏర్పడబోయే రాష్ట్రానికి 'ఆంధ్ర-తెలంగాణా' అన్న పేరు పెట్టాలని అక్కడ అసెంబ్లీలో బిల్లు 1956, ఏప్రిల్ 4 న పాస్ అయింది. హైదరాబాదు అసెంబ్లీలో 1956, ఏప్రిల్ 12 నాడు బిల్ పాస్ అయింది. ఈ రెండు రాష్ట్రాలలో బిల్లు పాస్ అయిన తరువాత దీనిని పార్లమెంటుకు పంపిస్తే, పార్లమెంట్‌లో సెలక్ట్ కమిటీ ఏర్పాటు చేసి, సెలక్ట్ కమిటీకి బిల్‌ను రిఫర్ చేయడం జరిగింది. అప్పుడు ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొంతమంది బాగా ఇన్‌ఫ్లుయన్స్ వుండే నాయకులు 'ఆంధ్ర-తెలంగాణా' అన్న పేరు లేకుండా ఆంధ్ర ప్రదేశ్‌గా మార్పు చేయడం జరిగింది.

నేను మనవి చేసేది, తెలంగాణా అన్న పేరు కూడా వుండడం ఇష్టం లేకుండా పోయింది. అటువంటి వారు ఈనాడు కలిసి వుంటామనే మాట చెప్పడం జరుగుతోంది. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు కంటె ముందు 'జంటిల్‌మన్ అగ్రిమెంట్' చేసుకోవడం జరిగింది. ఆనాటి భారతదేశ హోమ్ మినిస్టర్‌గారి సమక్షంలో చేసుకోవడం జరిగింది. అందులో 14 పాయింట్లు వున్నాయి. వాటిని అసదుద్దీన్ ఒవైసీగారు మనవి చేయడం జరిగింది. అందులో ముఖ్యమైనవి, ఒకవేళ సి.ఎం . ఆంధ్ర ప్రాంతానికి చెంది వుంటే, డెప్యూటీ సి.ఎం . తెలంగాణా ప్రాంతానికి చెంది వుండాలని పేర్కొంటూ, కొన్ని పోర్టిఫోలియోలు కూడా మెన్షన్ చేసారు. ఈ 5 పోర్టిఫోలియోలలో కనీసం 2 తెలంగాణా ప్రాంతానికి చెందిన వారు మంత్రులుగా వుండాలని వుంది. అవి, 1.హోమ్, 2.ఫైనాన్స్, 3. రెవిన్యూ, 4. ప్లానింగ్ అండ్ డవలప్‌మెంట్, 5. కామర్స్ అండ్ ఇండస్ట్రీ. ఈ సభలో చూస్తే ఒక్క దేవేందర్‌గౌడ్ గారికే హోం వుంది. మిగతా శాఖలు వేరే ప్రాంతానికి చెందిన వారికి వున్నాయి. తెలంగాణా ప్రాంతానికి చెందిన కనీసం ఒక ముస్లిమ్ వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వాలని ఈ 'జంటిల్‌మన్ అగ్రిమెంట్' లో వుంది.

దాని తరువాత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం 1956 లో ఏర్పాటు అయితే, ఆనాడు రీజినల్ కమిటీలను ఏర్పాటు చేసారు ఈ జంటిల్‌మన్ అగ్రిమెంట్‌లో. 1969 లో మనకు న్యాయం జరగడంలేదని తెలంగాణా యాజిటేషన్ వస్తే, ఆ యాజిటేషన్ సందర్భంగా అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిగారు ఒక 8 పాయింట్ ప్రోగ్రామ్‌ను ఇవ్వడం జరిగింది. అందులో 'ముల్కి రూల్స్' క్రింద, ఎవరైతే 15 సంవత్సరాలు ఇక్కడ నివాసం వుంటే, వారు ఈ ప్రాంతం వారుగా గుర్తించబడతారని, ఈ వెనుకబడ్డ ప్రాంతానికి ఒక రీజినల్ కమిటీ కావాలనే విషయాన్ని ఆనాడు 8 పాయింట్స్ శ్రీమతి ఇందిరాగాంధీగారు ఒక ప్రత్యేక పాకేజ్‌ను ఇవ్వడం జరిగింది.

తరువాత ముల్కి రూల్స్‌ను ఒప్పుకోని వారు కూడా 1972 లో ఒక యాజిటేషన్‌ను చేయడం, ఆ తరువాత సుప్రీం కోర్టు ముల్కీ రూల్స్‌కు అనుకూలంగా తీర్పునివ్వడం, ఆ తరువాత వారు మాకు ప్రత్యేక ఆంధ్ర కావాలని యాజిటేట్ చేయడం జరిగింది. దాని తరువాత ముఖ్యమంత్రిగా వున్న పి.వి.నరసింహారావు గారు రాజీనామా చేసారు. వారు రాజీనామా చేసిన తరువాత ఈ 8 పాయింట్ ఫార్ములాను 6 పాయింట్ ఫార్ములాగా చేయడం జరిగింది. ముల్కీ నిబంధనలను రద్దు చేయడం, తెలంగాణా ప్రాంతీయ కమిటీని రద్దు చేయడం జరిగింది.
మ. 3.40

అదే మాదిరిగా 15 సంవత్సరాల పరిధిని నాలుగు సంవత్సరాలకు తగ్గించాము. ఒకప్పుడు నేటివిటీ పొందాలంటే 15 సంవత్సరాలు ఉంటేనే వచ్చేది. అదీ కాకుండా కేవలం నాలుగు సంవత్సరాలకు తగ్గించడం జరిగింది. రాష్ట్రాన్ని 7 జోన్స్‌గా విభజించాము. రాష్ట్ర బడ్జెటులో తెలంగాణా ప్రాంతానికి ఆదాయాన్ని , వ్యయాన్ని ప్రత్యేకంగా చూపించే ఆనవాయితీని తీసివేయడం ఇవన్నీ 6 పాయింట్ ఫార్ముాలా ప్రకారం రావడం జరిగింది. ఈ ప్రాంతం ఇంకా వెనుకబడి ఉంది. ఎన్ని ప్రత్యేకమైన ప్యాకేజీలు ఇచ్చినా వెనుకబడి ఉంది. నీటిపారుదల ఉంటేనే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుందనీ సభ్యులు హరిబాబు గారు మెన్షన్ చేశారు. ఆ అవకాశాలు ఇక్కడ లేవా ? అని అడుగుతున్నాను. కృష్ణా, గోదావరి నదులు ఈ ప్రాంతంలో ఉన్నాయి. కృష్ణానదీ పరివాహక ప్రాంతము తెలంగాణా ప్రాంతములో 69% ఉంది. గోదావరీ పరీవాహక ప్రాంతం తెలంగాణాలో 79% ఉంది. అయినా ఈ ప్రాజక్టులు చేపట్టనందుకు దిగువన ఉన్న రాయలసీమ, కోస్తా ఆంధ్రలకు ఎక్కువ నీరు తీసుకువెళ్లడం వల్ల అన్యాయం జరుగుతోంది. మహ బూబ్‌నగర్ జిల్లాలో కరువు విలయతాండవం చేస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఒకే ఒక్క జూరాల ప్రాజక్టుని 1980లో చేపట్టారు. ఇప్పటికీ అది పూర్తి కాలేదు. భీమ ఎత్తిపోతల పథకాలు కావాలని ఆనాడు నిజాం ఉన్నప్పుడు కలలు కన్నాడు. నెట్టంపాడు ప్రాజక్టు కావాలని కలలు కన్నాడు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కావాలి. ఈ జిల్లాలను సస్యశ్యామలం చేయాలని ప్రతిమారు చెప్పడం జరుగుతోంది. ఫలితం మాత్రం శూన్యమని

తెలియజేస్తున్నాను. ఉత్తం తెలంగాణా ప్రాంతం నుంచి గోదావరి నదిపై శ్రీరాం సాగర్ ప్రాజక్టుని చేపట్టారు. నిజాం గారు 20 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి ప్రణాళిక చేయడం జరిగింది. తాత్సారం చేశారు. ఈనాడు కేవలం నాలుగైదు గ్రామాలకు పరిమితం చేసి శ్రీరాంసాగర్ స్టేజీ (2 ) అనీ, ఫ్లడ్ ఫ్లో కెనాల్ పేర్లు చెపుతున్నారు. కానీ పని జరగడం లేదు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, గోదావరీ జలాల ద్వారా తెలంగాణా ప్రాంతంలోని నాలుగైదు జిల్లాలలో 20 లక్షలపైబడి గ్రామాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంది. ఏవైతే డెవలప్‌మెంట్ యాక్టివిటీలు ఇరిగేషన్‌లో ఉన్నాయో అవి నేడు సక్రమంగా జరగడం లేదు.

విద్యుచ్ఛక్తి విషయానికి వస్తే, మన రాష్ట్రములో దాదాపు 19 లక్షల విద్యుత్ కనెక్షన్స్ ఉంటే ఒక్క తెలంగాణా ప్రాంతములోనే 12 లక్షల విద్యుత్ కనెక్షన్స్ ఉన్నాయి. అంటే 60 % పైబడి విద్యుత్ కనెక్షన్స్ ఈ ప్రాంతములోనే ఉన్నాయి. భూమిలో ఉన్న నీటిని ప్రధానముగా లిఫ్ట్ ద్వారా పైకి తోడి వ్యవసాయం చేయడానికి రైతులు ప్రయత్నం చేస్తున్నారు. దీనికి కావాల్సిన విద్యుత్‌ని ప్రభుత్వం ఇవ్వలేకపోతోంది. విద్యుత్ ధరలు పెరగడం వల్ల, రైతుపై భారం పడుతోంది. ఒకప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ నాడు కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉంటే 13 గంటల సేపు విద్యుత్ సరఫరా చేస్తే, 18 గంటల సేపు ఇవ్వాలని అడిగారు. ఈనాడు 9 గంటల సేపైనా ఇవ్వడం లేదని తెలియజేస్తున్నాను.

విద్యా విషయంలో తెలంగాణా ప్రాంతానికి చాలా అన్యాయం జరుగుతోంది. హై స్కూల్స్, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, విశ్వ విద్యాలయాలు అన్నిటిలో అన్యాయం జరుగుతోంది. ఉద్యోగాల విషయానికి వస్తే, రాష్ట్రంలో 15 లక్షల మంది ఉద్యోగస్థులు ఉండగా, 6 లక్షల ఉద్యోగాలు తెలంగాణాకి రావాలి. రెండు లక్షల ఉద్యోగులు మాత్రమే ఉన్నారని తెలియజేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలకు పైగా అయినా, 1956వ సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రము ఏర్పడినా, ఒక్క అడ్వకేట్ జనరల్ కూడా తెలంగాణా ప్రాంతం నుంచి రాలేదు. ఒక్క పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవి కుడా రాలేదు. పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో ఏడుగురు సభ్యులు ఉంటే తెలంగాణా ప్రాంతం నుంచి ఒక్కరే ఒక్క మెంబర్ ఉన్నారు. అనేక ఉద్యోగాలకు అభ్యర్థులు ఎంపిక చేసే ఆర్గనైజేషన్ కాబట్టే ఇక్కడ కేవలం ఒక్క మెంబర్ ని వేశారు. కాలేజీ సర్వీస్ కమీషన్‌లోనూ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డులోనూ, ఎక్సైజ్ సర్వీస్ కమీషన్ లోను ఈ ప్రాంతానికి సరైన న్యాయం జరగడం లేదు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణా ప్రాంత వెనుకబడిన తనాన్ని రూపుమాపదలచుకొంటే, కేరళ రాష్ట్రములో ఉన్న మాదిరిగా బడ్జెటులో in proportion to development బడ్జెటు కేటాయింపులు జరుగుతున్నాయి. ఏ ప్రాంతంలో అయితే డెవలప్‌మెంట్ తక్కువగా ఉందో అక్కడ ఎక్కువగా సొమ్ముని కేటాయించడం జరుగుతుంది. మన ప్రక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో విధర్భ ప్రాంతం వెనుకబడి ఉంది. అక్కడున్న ప్రభుత్వం పేరెన్నికగొన్న ఎకానమిస్ట్ శ్రీ దండేకర్ నేతృత్వంలో ఒక కమిటీని నియమించి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేసింది. ఆ కమిటి బోర్డులను ఏర్పాటు చేశారు. బ్యాక్‌లాగ్ డెవలమెంట్ అన్న పేరుతో, ఏవైతే ప్రాజక్టులు ఆరు సంవత్సరాలలో మొదలు పెట్టారో, రెండు సంవత్సరాలలో పూర్తికాకుండా ప్రాజక్టు కాస్ట్ ఎస్‌కలేట్ అయితే ఆ కాస్ట్‌ని ప్రభుత్వం తొందరగా అందించి పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తుంది. శ్రీ రాం సాగర్ ప్రాజక్టు 200 కోట్ల రూపాయలతో కంప్లీట్ చేయాలని అనుకొంటే నేడు 1200కోట్ల రూపాయలకు వచ్చింది. జూరాల ప్రాజక్టు రు. 80 కోట్లతో కంప్లీట్ అవుతుందని అనుకొంటే ఈనాడు 500 కోట్లకి వచ్చింది. కాస్ట్ ఎస్‌కలేట్ అయిన ఈ ప్రాజక్టులను ఆపకుండా బ్యాక్‌లాగ్ డెవలప్‌మెంట్ అన్న పేరుతొ ఇవ్వాల్సిన అవసరం ఉంది. మిగతా ప్రాంతాలతో సమానముగా మా ప్రాంతాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు ప్రధాన మంత్రిగా ఉన్న శ్రీ వాజ్‌పేయి గారు, 1969వ సంవత్సరంలో, తెలంగాణా ప్రాంతంలో ఉన్న పరిస్థితుల ప్రకారం, తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని, పార్లమెంట్‌లో మిగతా ప్రతిపక్ష నాయకులతో కలసి ఇచ్చిన రిజొల్యూషన్ కూడా ఉందని తెలియజేస్తున్నాను. నేడు కేంద్రములో ఉన్న బి.జె.పి. ప్రభుత్వము చిన్న రాష్ట్రాలకు

అనుకూలంగా ఉందని తెలియజేస్తున్నాను. స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ఆంధ్ర రాష్ట్రములో పంచాయితీ సమితులు ఉంటే, వాటి పరిధి ఎక్కువగా ఉందని మండల వ్యవస్థని తెస్తే, ప్రజలకు అందుబాటులో ఉంటుందని ప్రజల ముంగిట పరిపాలన వెళ్లాలని మండలాలను ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రాలు కూడా చిన్నవిగా ఉంటే పరిపాలన సౌలభ్యం ఉంటుందని తెలియజేస్తున్నాను. ఈనాడు ఒక క్రొత్త ఒరవడి దేశంలో ఉంది. చిన్న రాష్ట్రాలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం ఉంది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి గారు ఉదారంగా అసెంబ్లీలో ఒక రిజొల్యూషన్‌ని పాస్ చేసి ' ఛత్తీస్‌ఘడ్ ' రాష్ట్రం ఏర్పడడానికి సహకరించారు. అలాగే ఉత్తరాంచల్ రాష్ట్రం ఏర్పడడానికి అక్కడున్న బి.జె.పి. ముఖ్యమంత్రి శ్రీ గుప్తా గారు సహకరించారు. బీహార్‌లో రబ్రీదేవి ప్రభుత్వం 'వనాంఛల్ ' రాష్ట్ర ఏర్పాటుకి సహకరించారు. మన రాష్ట్రములో మన ముఖ్యమంత్రి గారు దయతో ఈ ప్రాంతములో ఉన్న సమస్యలను గుర్తించి, ఇక్కడ కుడా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేసే విధంగా ఒక రిజొల్యూషన్ పాస్ చేసి, కేంద్రానికి పంపిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి.రామకృష్ణారెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు ఈ సభలో వెనుకబడిన ప్రాంతాల గురించి చర్చ ప్రారంభిస్తే, చాలామందికి వెనుకబడిన తనం గురించి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి జరగాలని, వెనుకబడిన ప్రాంతాలలో నివసించే ప్రజలు పడుతున్న బాధలపై ఆవేదనతో చర్చ జరిగితే, ఇది ఆషామాషీగా మారిపోయి, ఒకరి ప్రాంతాన్ని, ఒకరి ప్రాంతమని జోక్స్ వేసుకొనే పరిస్థితికి వచ్చిన విషయాలకు బాధపడుతున్నాను. వ్యవసాయకంగా తెలంగాణా ప్రాంతం అనేక రకాలుగా వెనుకబడి పోయాము. అణగార్చబడ్డాము. ఈ రోజు అభివృద్ధిలో సమానముగా ముందుకు పోలేని పరిస్థితిలో తెలంగాణా గ్రామాలు ఉనానయి. వ్యవసాయికంగా తెలంగాణా వెనుకబడి పోయింది.

మ. 3.50

ప్రాజెక్టులు నిర్మాణంలో వున్నా గోదావరీ నీరు ఉపయోగించుకోవడంలో గానీ మనం చూసినట్లయితే ఎంతో వెనుకబడిన తనాన్ని మనకు కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. గోదావరి, పోచంపాడు శాంక్షను జరిగినప్పుడు పోచంపాడులో 330 టి.ఎం .సి.లు, కడియం ప్రాజెక్టుకు అక్కడ వున్నటువంటి శ్రీరాంసాగరు ప్రాజెక్టుకు , లోయర్ మానేరు డ్యామ్ ప్రాజెక్టుకు , ఎత్తిపోతల పథకానికి, వరద కాలువ నిర్మాణానికి, గోదావరికి అన్నిటికీ 330 టి.ఎమ్.సి లను సి.డబ్ల్యు.సి తీసుకున్నారు. ఇప్పుడు మారిన పరిస్థితులలో కేవలం 90 టి.ఎమ్.సి.ల నీరు మాత్రమే ఉపయోగంలోకి వచ్చింది. గోదావరి రెండవ దశ శాంక్షను అయినా అది పూర్తి కాకుండా వుండటం మూలంగా చివరి భూములకు నీరు యివ్వడం కోసం 10 లక్షల ఎకరాల కోసం నిర్మించిన గోదావరి ప్రాజెక్టు కేవలం 4 నుంచి 5 లక్షల ఎకరాలకు పరిమితమై తెలంగాణాలోని అనేక ప్రాంతాలు వెనుకబడి పోవడానికి కారణమైంది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని గోదావరి నీటి కోసం అనేక రకాలుగా పోరాటాలు జరుగుతూ వుంటే , గోదావరీ పరీవాహక ప్రాంతాలలో ఏవిధంగా ఉద్యమాలు నడుస్తున్నాయో వాస్తవంగా ఆలోచించినట్లయితే , వెనుకబడిన ప్రాంతాలలో ప్రజలందరూ కూడా అదేవిధంగా ఉద్యమిస్తున్నారన్న విషయాలను ఒకసారి ఆలోచించినట్లయితే, వెనుకబడిన తనం మనకు కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. ఈ ప్రాంతాలను అనేక విధాలుగా అభివృద్ధి చేయాలని ఉద్యమిస్తే, దానిని ప్రక్కదారి పట్టించి ఆప్రాంతాలను అభివృద్ధి చేయకుండా చేసిన సంఘటనలు కూడా గతంలో చాలా వున్నాయి. ఈ రోజు గోదావరి 2 వ దశ నిర్మాణం జరిగినట్లయితే, దాని ద్వారా నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు దాదాపు నాలుగున్నర లక్షల ఎకరాలకు వాటర్‌ను యివ్వగలుగుతాము. కానీ అది నిర్మించడానికి ప్రభుత్వం ఏవిధమైన చర్యలను తీసుకున్నట్లుగా నాకు కనపడటం లేదు. బడ్జెటు కేటాయింపులు ప్రత్యేకంగా ఏమీ చేసినట్లు లేదు. ఈ రోజు గోదావరీ వరద కాలువ విషయంలో, నిర్మాణం జరిగినట్లయితే, దాని ద్వారా నల్గొండ, ఖమ్మం, వరంగల్ , కరీంనగర్ జిల్లాలకు సాగునీటితోబాటు, త్రాగునీరు రావలసిన అవసరం వుంది. కాబట్టి , ఆ వ రద కాలువ అభివృద్ధికి పి.వి.నరసింహా రావు గారు ప్రధాన మంత్రిగా వున్నప్పుడు శంకుస్థాపన చేశారు, వెళ్లారు. తరువాత ఈ

ప్రభుత్వం వచ్చింది, మంత్రులు అక్కడకు వెళ్లి శంకుస్థాపన చేసిన విషయాలను మనం పేపర్లలో చూశాము. కానీ ఎలాంటి పనులూ జరగలేదు. ల్యాండు ఎక్విజేషను కూడా చేయలేదు. దీని మూలంగా తెలంగాణాను, వెనుకబడిన జిల్లాలను అభివృద్ధిచేసేందుకు ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలూ చేపట్టదలచుకోలేదని స్పష్టమవుతున్నది. గోదావరి 2 వ దశ నిర్మాణం వరద కాలువ నిర్మాణం జరగనందున ఈరోజు లోయర్ మానేరు వద్ద నిర్ణయించి 20 టి.ఎమ్.సిల నీటిలో వరంగల్ జిల్లాకు త్రాగు నీరు అందించి, వరంగల్ పరకాల తాలూకా నుండి, కరీంనగర్ జిల్లాలో హుజూరాబాద్ తాలూకా నుండి తీసుకుని వెళ్లారు. మనం నిర్ణయించిన ప్రకారం అప్పుడు కాకతీయ కెనాల్ ద్వారా గోదావరి జలాలను 20 టిఎమ్సిలు యివ్వవలసి వుంది. అయితే ఆ కెనాల్ సరైన పద్ధతిలో లోయర్ మానేరు డ్యామ్కు నీరు యివ్వకుండా వుండటంతో కేవలం వరద కాలువ నిర్మాణం జరిగితేనే దాని ద్వారా మాత్రమే ఇందులోకి 20 టి.ఎమ్.సి నీరు వచ్చి మిగతా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. కనుక దానిని నిర్మించడానికి ముందుకు రావాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

కరెంటు విషయంలో చూసినట్లయితే, కరీం నగర్ జిల్లాలో 3 లక్షల కనెక్షన్స్ వున్నాయి. ఇక్కడ విద్యుత్ ఉత్పాదన ఇదివరలో రెండు స్టేషన్స్లో వుంటే, ఇప్పుడది ఒక్క స్టేషన్లో మాత్రమే జరుగుతున్నది. స్టేషన్ –1లో పవర్ జనరేషన్ను క్లోజ్ చేశారు. స్టేషన్ బి–లో 40 మెగా వాట్స్ మాత్రమే ఉత్పత్తి చేయబడుతోంది. దాదాపు కరీంనగర్ వాసులకు, మిగతా వ్యాపారస్తులకు, మిగతా అవసరాలకు 300 మెగావాట్స్ కరెంటు అవసరం వుంది .అయితే యిప్పుడు అక్కడ అంత కరెంటు ఉత్పత్తికావడం లేదు. బి.పి.ఎల్ థర్మల్ పవర్ కేంద్రం ఒకటి అక్కడి ఏర్పాటు చేయబడినప్పటికీ, ప్రభుత్వం నుండి క్లియరెన్స్ దొరక పోవడంతో, 1994లో పవర్ స్టేషన్కు శాంక్షను యివ్వబడినప్పటికీ , 1997లో అగ్రిమెంటు చేయబడి, ఇప్పటివరకూ రూ. 150 కోట్ల ఖర్చు చేసినప్పటికీ క్లియరెన్స్ రాక పనులు ఆగిపోవడం జరిగింది. తెలంగాణాలో 520 మెగావాట్స్ ఉత్పత్తిని సాధించే ఈ ప్రాజెక్టును ఎందుకు ఆపుతున్నారో తెలియడంలేదు. తెలంగాణా జిల్లాలకు అన్యాయం చేయబడుతున్న విషయాలను నేను తమ దృష్టికి తెస్తున్నాను. ఎల్లంపల్లిలో ఒక ప్రాజెక్టు నిర్మాణం చేసినట్లయితే 5 టి.ఎం .సిల నీటిని ఎన్.టి.పి కి సరఫరాచేయడం జరుగుతుంది. కనుక అక్కడ బ్యారేజ్ నిర్మాణం మూలంగా మిగతా ప్రాంతాలకు నీరు వచ్చే అవకాశం వుంది కనుక ఆ బ్యారేజ్ నిర్మాణం సత్వరం చేయాలని కోరుతున్నాను. ఇచ్చంపల్లి ప్రాజెక్టు, దుమ్ముగూడెం ప్రాజెక్టు గూర్చి ఆలోచిస్తూ పోలవరం ప్రాజెక్ట్ గూర్చి ఆలోచన చేయకుండా పోవడంతో వెనుకబడిన ప్రాంతాలు ఏవిధంగా అభివృద్ధి చేయబడతాయని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. భూపాల పల్లిలో థర్మల్ పవర్ ప్రాజెక్టు ప్లాంటును ఏర్పాటు చేయక పోవడంతో అక్కడ మెట్ట ప్రాంతాలు, వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి సాధించకుండా ఆగిపోతున్నాయి. ఈరోజు ఈ జెంటిల్మెన్ అగ్రిమెంట్గానీ, ఇంకో విధమైన అగ్రిమెంట్ గానీ ఏది చేసినా తెలంగాణా ప్రాంతాలలో వున్న నిజాం సర్కారు భూస్వాములుగా వున్నవారు మాత్రమే ఆనాడు అక్కడ చదువు కోవడానికి అవకాశం కలిగి వున్నారు. 100 ఎకరాల భూమి వున్న ఆసామి మాత్రమే చదువుకోవడం జరిగేది. ఆంధ్రలో ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం అక్కడ వున్న ప్రతి ఒక్కరికీ చదువుకునే అవకాశం కల్పించింది. అందువల్ల అక్కడి వాళ్లంతా బాగా చదువుకుని ఇంటలెక్చ్యువల్స్గా తయారయ్యారు. తెలంగాణా ప్రాంతంలో జనాలు కేవలం అటెండర్స్ ఉద్యోగాలకు మాత్రమే అర్హత సంపాదించగలిగారు. అందువల్లనే ఐ.ఏ.ఎస్లు, ఐ.పి.ఎస్లు కూడా ఇక్కడి లెజిస్లేటర్స్కు సరైన రెస్పాన్స్ యివ్వలేని పరిస్థితులు యిప్పుడు వున్నాయి. ఈ విధమైన పరిస్థితులు యిక్కడ వున్నా రెండు ప్రాంతాల వారూ కలసి వుండాలనే మేము ఆలోచిస్తున్నాము. కానీ ఇప్పుడు వున్న వివక్షల వల్ల, అవమానాల వల్ల ఈ పరిస్థితులలో ఏవిధంగా ముందుకు కలుపుకు పోగలుగుతామన్న విషయాన్ని ఈ ప్రభుత్వం చెప్పవలసిన అవసరం వుంది.

కాలేజీల విషయానికి వచ్చినట్లయితే, 100 కాలేజీలు వస్తే వెనుకబడిన ప్రాంతాలలో అక్షరాస్యత తక్కువగా వున్న మండలాలను గుర్తించి కాలేజీలు యిస్తున్నామని ముఖ్యమంత్రి గారన్నారు. కానీ విద్యామంత్రిగారు మాత్రం ప్రభుత్వపరంగా కాలేజీలు యిచ్చే పరిస్థితి లేదంటున్నారు. విద్యార్థికి ఒకరికి రూ. 1000 లేక 2000 వెనుకబడిన ప్రాంతాలలో యిస్తామంటున్నారు. మరి వారు రెండు రకాల మాటలు మాట్లాడుతున్నారు. కాలేజీల విషయంలో కరీం నగర్లో ఒక ప్రభుత్వ

డిగ్రీ కాలేజీ మాత్రమే వుంది. విద్యాపరంగా వెనుక బడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. వివక్షల వల్ల ప్రజలు కలిసే పరిస్థితి వుండదు. మరి అంతా కలసి వుండాలంటే వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని తమద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ పి. రాములుః– వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికై చర్చకు అనుమతించినందుకు ముందుకు వచ్చిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజెసుకుంటున్నాను.ఆనాడు భారత దేశం స్వాతంత్ర్యాన్ని పొందగలిగిందంటే, ఎంతమంది త్యాగధనులు తమ సర్వస్వాన్నీ త్యాగం చేయడం జరిగింది. దాని వల్ల కలిగిన ఫలితమే నేడు మన ఈ స్వతంత్ర్య భారతం .
సా.4.00

ఆ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో ఉన్నటువంటి వివిధ రాష్ట్రాల మధ్య బౌగోళిక పరిస్థితులను బట్టి వివిధ భాషల పరంగా భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి.ఆ మహానాయకుడు పొట్టిశ్రీరాములు గారి త్యాగఫలితంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిన సంగతి మనందరికి తెలుసు. భిన్నత్వంలో ఏకత్వంగా ఏన్నో మతాలు ,భాషలు ఉన్నప్పటికి భారత దేశంలో సార్వభౌమత్వానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పరిపాలన కొనసాగుతున్నది. అయితే స్వాతంత్ర్య ఫలితాలు భారత దేశంలో ఉన్నటువంటి అన్ని ప్రాంతాలకు అన్ని వర్గాల వారికి సమానంగా రావాలని ఆ నాడే పెద్దలు కలలు కనడం జరిగింది. రాష్ట్రంలో కాని భారతదేశంలో కాని వెనుకబడ్డ ప్రాంతాలు అబివృద్ధి చెందాలంటే చాలా ఇబ్బందులు ఉన్నటువంటి వాస్తవాన్ని గ్రహించాల్సిన అవసరం ఉన్నది. ఈ నాడు వెనుబడ్డ ప్రాంతాల గురించి చర్చ ఈ శాసన సభలో జరుగుతున్నది అంటే ఇక్కడ ఉన్నటువంటి మనందరం కూడా ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉన్నదని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. దీనికి ఎవరో కారకులని కాని దీనిని ఎవరో చేశారు అనే దాని కంటే ఈ రాష్ట్రాన్ని ఎన్ని రోజులు పరిపాలించింది ఎంత కాలం పరిపాలించింది ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. వెనుకబడ్డ ప్రాంతాల నుండి ఎంతో మంది ప్రధాన మంత్రులు కావడం, ముఖ్యమంత్రులు, గవర్నర్లు, ప్రముఖమైనట్టి మంత్రిత్వశాఖలు నిర్వహించారు. వెనుకబడ్డ ప్రాంతాల నుంచి ఎన్నికై ప్రాతినిధ్యం వహించిన విషయాన్ని మీ దృష్టికి తేవడం జరిగింది. ఒక్క నాటితోనే అభివృద్ధి చెందడం సాధ్యం కాదు. ఈ అబివృద్ధి అనేది నిరంతరంగా పట్టుదలతో, కృషితోను ప్రణాళికా బద్ధంగా పరిపాలన చేస్తే తప్ప ఈ అభివృద్ధి అనేది కనపడుతున్నది. ఆ ద్వారా పోవలసిన అవసరం ఉన్నదని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అభివృద్ధి చెందకపోవడ ం మానవ తప్పిదం తప్ప ప్రకృతి వైపరీత్యం మాత్రం కాదు అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ మానవ తప్పిదాలు అంటే పరిపాలించినటువంటి పరిపాలకులు సరైనటువంటి దశ దిశలను నిర్దేశించక కేవలం రాజకీయ పబ్బంగడుపుకోడానికి పరిపాలన ఉన్నందుకే ఈ నాడు ప్రాంతాలు అభివృద్ధి చెందలేదని మీ ద్వారా మనవి చేస్తున్నాను. సమస్యలకు మూల కారణం వ్యవస్థలో ఉన్న అటువంటి కొన్ని లోపాల ఇక్కడ ఉన్నటువంటి ప్రజాప్రతినిధులం అందరం కూడా ఈ వ్యవస్థలోని లోపాలను ఒకసారి అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నదని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆ దిశలో మనం ప్రయత్నం చేయాలని చెప్పి మనవిచేస్తున్నాను. దేశ క్షేమాన్ని గాలికి వదలివేసి రాజకీయ ప్రయోజనాలతో పరిపాలన చేసిన నాయకులు అందరు కూడా ఈ దుస్థికి కారకులని చెప్పి ఈ సందర్బంగా మనవిచేస్తున్నాను. అధికారంలో ఉన్న నాయకులు చిత్తశుద్ధితో పనిచేసి తగిన నిధులు కేటాయించి న్యాయం జరిగినట్లయితే చర్చ శాసన సభలో అవసరం లేదని చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఈ నాడు ఈ సమస్యలు పరిష్కరించకుండా కేవలం కాలం పైనే భారం వేయడం ఇది మరింత ముదిరి పాకానపడ్డది చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను. వెనుకబడ్డ ప్రాంతం అని భావిస్తే దానిపైనే ప్రత్యేక శ్రద్ద తీసుకుని అభివృద్ధి చేయడమే ఉత్తమ వ్యూహం , దానిని ప్రజలందరూ హర్షిస్తారని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. వెనుకబడ్డ ప్రాంతం అని చెప్పి కేవలం రాజకీయాల చేసుకుంటే చర్చలు చేసకుంటూ ఒకరిని ఒకరు విమర్శించుకుంటే ఏ ప్రాంతాలు అభివృద్ధి చెందవు. ఆ ప్రాంతాల అభివృద్ధి కొరకు ఏ విధమైన వ్యూహాలు పన్నాలి ఏ విధమైన ప్రణాళిక సిద్ద ం చేసుకోవాలి ఏ విధంగా రాయితీలు ఇస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందో

ఆలోచించాల్సిన అవసరం ఉంది తప్ప ఇంకొకటి లేదని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కాంగ్రేస్ పెద్దలు కొంతమంది మాట్లాడడం జరిగింది. మీరు దాదాపు 36 సంవత్సరాలు పాటు అధికారంలో ఉన్నారు. మీరు 36 సంవత్సరాలలో చేయని అభివృద్ధిని తెలుగు దేశం ప్రభుత్వం కేవలం 11 సంవత్సరాలలోనే చేసింది. 1999 ఎన్నికల్లో కూడ రాష్ట్ర ప్రజానీకం తెలుగుదేశంపార్టీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు రాష్ట్రాభివృద్ధి కొరకు చేస్తున్న కృషిని గుర్తించి తీర్పు ఇవ్వడం జరిగింది. కాంగ్రేస్ వారు కూడా ఏదేదో చేశామని చెప్పారు కాని ప్రజలు నమ్మలేదు. ఈ రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని చెప్పి వారికే అధికారాన్ని ఇచ్చారు. ఆ దిశలోనే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. చాలామంది చెరువులు, ప్రాజెక్టులు,రోడ్లు వేస్తేనో అభివృద్ధి అనుకుంటారు. కాని చాలా సూక్ష్మమైన ప్రణాళిక వుంది. మారు మూలగ్రామాలలో ఉన్న ప్రజలను చైతన్యపరచి వాళ్లను జాగృతి పరచి వాళ్లను కూడా అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో ఈ జన్మభూమి ద్వారా ప్రజలకు సరైన అవగాహన కల్పించడంలో ఈ ముఖ్య మంత్రికే దక్కిందని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అభివృద్ధి అనేది నిరంతరం సాగేటటువంటి ప్రక్రియ, ఈ ముఖ్యమంత్రిగారు నిరంతరం ఆలోచించి నిర్విరామంగా ఆలోచించి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తపనతో ఉన్నారని చెప్పి ఈసందర్భంగా మనవిచేస్తున్నాను. మార్పు కావాలి మార్పు అయితేనే ఈ నాడు అభివృద్ధి జరుగుతోంది. మార్పు లేకుంటే ఎక్కడా అభివృద్ధి జరగదు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలని చెప్పి ఎన్నో సంస్కరణలు చేయడం జరిగింది. ఈ నాడు కేవలం పట్టణాలకు పరిమితం కాకుండా జిల్లాలకు పరిమితం కాకుండా తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత ఆనాటి ముఖ్యమంత్రి కీర్తిశేషులు ఎన్.టి.రామారావుగారు మండలాలను ఏర్పాటు చేసి ప్రజలకు పరిపాలన సక్రమంగా అందించాలని చెప్పి గ్రామాలకు మండలాలు దగ్గరగా ఉండాలని చెప్పి ఈ మాండలిక వ్యవస్థను ఏర్పాటు చెయడం ఈ ప్రభుత్వంయొక్క ఘనత అని చెప్పి ఈసందర్భంగా మనవిచేస్తున్నాను. మారుమూల ప్రాంతాలలో డాక్టర్సు లేని సమయంలో ప్రయిమరీ హెల్తు సెంటర్సులో ఇద్దరు డాక్టర్ల నియామకం జరిగింది. ఏజన్సీ ప్రాంతాలలో దళితులకు బడుగు వర్గాల వారికి వి.ఎ.ఒ .పోస్టులను ఈ ప్రభుత్వమే నియమించడం జరిగింది. అభివృద్ధి జరగలేదని చెప్పి వెనుకబడ్డ ప్రాంతాలు వెనుబడే ఉన్నాయని చెప్పి ఈ నాడు కాంగ్రేస్ నాయకులు చెబుతున్నారు వారితో నేను ఏకీభవిస్తున్నాను.

సా.4.10

అధ్యక్షా, ఈనాడు పన్నులు వేయవద్దు, ప్రపంచబ్యాంక్నుండి అప్పు తేవద్దు, కాని రాష్ట్రాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేయండంటే ఏవిధంగా సాధ్యమౌతుందో ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరుతున్నాను. పన్నులు వేయకూడదు, వరల్డ్బ్యాంక్నుండి తక్కువ రేటుకు కూడా అప్పు తీసుకురాకూడదంటే ఏవిధంగా సాధ్యమౌతుంది? ఇది ద్వంద్వ నీతి కాదా? వారు కేంద్రంలో పరిపాలన చేశారు, రాష్ట్రంలో పరిపాలన చేశారు. 115 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ మాపార్టీ అని వారు అంటున్నారు. ఒక ప్రాంతీయపార్టీలో ఉండి చంద్రబాబునాయుడు జాతీయస్థాయిలో కీలకపాత్ర వహించటమేకాకుండా అంతర్జాతీయ ఖ్యాతి గడించి ఈ రాష్ట్రానికి కీర్తి తెచ్చారు. మహబూబ్నగర్ జిల్లా కరువులకు, వరదలకు నిలయమైన జిల్లా. పాలమూరు లేబర్ అంటే ప్రపంచవ్యాప్తంగా పేరుంది. మా జిల్లాలో చాలా సమస్యలు ఉన్నాయి. 1981లో ఆనాటి ముఖ్యమంత్రి అంజయ్యగారి హయాంలో జూరాల ప్రాజెక్ట్కు శంఖుస్థాపన జరిగిన నాటినుండి అది నత్తనడక నడుస్తూనే ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రాజెక్ట్కు కోట్ల రూపాయల నిధులు మంజూరుచేసి దీనిని చివరి దశకు తీసుకురాగలిగాము. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంవల్ల అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్కర్నూలు, పాలమూరులలో రెండున్నర లక్షల ఎకరాల్లోని పైరుకు నీరందుతుంది. దీనిని కూడా ప్రభుత్వం తక్షణమే చేపడితే కరువు ప్రాంతవాసులకు న్యాయం జరుగుతుంది. అదేవిధంగా నెట్టెంపాడు, భీమా పథకాలు కూడా చేపట్టాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందించే వ్యక్తి చంద్రబాబునాయుడే . ఇటువంటి వ్యక్తి భవిష్యత్తులో కూడా మరొకరు ఉండరని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రాన్ని ముందుకుతీసుకువెళుతున్న చంద్రబాబునాయుడు ఈ రాష్ట్రానికి దొరికిన కోహినూర్ వజ్రం వంటి నాయకుడు. ఆయన నాయకత్వం స్థిరమైనది. రాష్ట్ర ప్రజలు వారి నాయకత్వాన్ని బలపరుస్తున్నారు. వారి నాయకత్వం ఆవిధంగా బలపడి, రాష్ట్రాన్ని పురోభివృద్ధివైపు నడిపే అన్ని అభివృద్ధి

కార్యక్రమాలను చేపడుతూ, వెనుకబడిన ప్రాంతాల్లో కూడా వెనుకబాటుతనం లేకుండా చేయటానికి వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను. ఈ అవకాశం కల్పించినందుకు తమకు కృతజ్ఞతలు తెలియచేసుకుంటూ సె లవుతీసుకుంటున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: నాకు మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు చాలా ధన్యవాదాలు. ఉదయంనుండి వెనుకబడిన ప్రాంతాలపై చర్చ జరుగుతున్నది. తెలంగాణా ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి సరిగా లేదని, ఇంకా ఎంతో జరగాల్సి ఉందని అందరూ చెబుతున్నారు. ఈ ఒక్క ప్రాంతం విషయంపై మాట్లాడటానికి నోటీసు ఇస్తే అన్ని వెనుకబడిన ప్రాంతాల సమస్యలగురించి మాట్లాడటానికి మీరు సమయం కేటాయించారు. నాకు అభ్యంతరం లేకపోయినా ఈ సమస్యలను ఇతర సమస్యలతో కలిపి మాట్లాడటం కొంత బాధాకరం. ఇన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతం అభివృద్ధిపథంలో ఉందా? ఇక్కడి ప్రజలు ఏ మేరకు ముందడుగు వేస్తున్నారు? ఏ మేరకు వెనుకబాటుతనంతో బాధపడుతున్నారు? ఏ మేరకు సాంఘికంగా, ఆర్థికంగా బలపడ్డారు? ఈ విషయాలన్నీ ఒకసారి గమనించాలి. వెనుకబాటుతనం విషయానికొస్తే ప్రభుత్వాలు చేశాయనో, చేయలేదనో విషయంకాకుండా ఇప్పుడు ఉన్న వాస్తవ పరిస్థితులను గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో మూఢనమ్మకాలతో ఒక మనిషిని హత్యచేసిన విషయం పేపర్లో చూసే ఉంటారు. తెలంగాణాలోని అనేక జిల్లాల్లో ఇటువంటి మూఢనమ్మకాలు ఉన్నాయి. మా ఒక్క జిల్లాలోనే ఇటువంటి సంఘటనలవల్ల 45 మంది చనిపోయారు. ఇన్ని సంవత్సరాల ప్రభుత్వాల పాలన తరువాత, అభివృద్ధి తరువాత కూడా ప్రజల్లో ఇటువంటి మూఢనమ్మకాలు ఉన్నాయంటే ఇది social backwardness కాదా అని అడుగుతున్నాను. దీని పరిష్కారం కొరకు తీసుకోవలసిన చర్యలగురించి తరువాత ఆలోచిద్దాం.

నేను ఏ ప్రభుత్వాన్ని నిందించటంలేదు. ఉన్న వాస్తవ పరిస్థితులను అర్థంచేసుకునేందుకు రెండు, మూడు ఉదాహరణలు చెబుతున్నాను. ఇక్కడి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎప్పుడు చేసుకున్నారనేది ముఖ్యం కాదు, ఎందుకు చేసుకుంటున్నారనేదే ముఖ్యం. రైతులు ఆత్మహత్యలు చేసుకోవటానికిగల కారణమేమిటి? ఆర్థిక, సాంఘిక వెనుకబాటుతనానికి ఇది నిదర్శనం కాదా? పరిష్కారంగురించి తరువాత ఆలోచిద్దాం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వెనుకబాటుతనాన్ని పారద్రోలటానికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాము. రెండు సంవత్సరాల క్రితం ఆదిలాబాద్ గిరిజన తండాల్లో గ్యాస్ట్రోఎంటరైటిస్ అనే వ్యాధి వచ్చి కొన్ని వందలమంది చనిపోయారు. వరదలు వచ్చినా, helicopter క్రిందపడ్డా, aeroplane క్రిందపడ్డా ఎంతో స్పందించి ఎన్నో కార్యక్రమాలు చేపడతాము. సమాజంలో బడుగువర్గాలవారికి సరైన అవగాహన లేదు, వారు ముందడుగు ఇంకా వేయలేదనేందుకు ఇది నిదర్శనం కాదా? ఆంధ్రరాష్ట్రం ఏర్పడే సమయంలో పెద్దమనుష్యుల ఒప్పందం జరిగింది. ఆనాటి విషయాలు మరలా చెప్పదలచుకోలేదు. ఫజల్‌ఆలీ కమిటి రిపోర్ట్, ఆ తరువాత ఇచ్చిన ఎస్యూరెన్సెస్ అమలుకునోచుకోలేదు. 1955లో బెజవాడ గోపాలకృష్ణారెడ్డి కాలంలో మరియు 1956లో నీలం సంజీవరెడ్డి సమయంలో 14 పాయింట్ ఫార్ములా, ఏప్రెల్ 11, 1969 నాటి 8 పాయింట్ ఫార్ములా, 1973 కాలంనాటి 6 పాయింట్ ఫార్ములా మొదలైనవి ఏర్పాటుచేసినప్పటికీ ఈ ప్రాంత ప్రజలకు హక్కులు కల్పించి వారి రక్షణ కోసం అభివృద్ధి కార్యక్రమాలు రూపకల్పన చేసినప్పటికీ ఏదీ కూడా పూర్తిగా అమలుకునోచుకోలేదు. ఇది నేను స్వంతంగా చెప్పటంలేదు. గతంలో బి.పి.ఆర్. విఠల్, former member of Planning Commission తన రిపోర్ట్‌లో చెప్పాడు. కుమార భార్గవ, ప్రొఫెసర్ హనుమంతరావులు, members of Planning Commission, Government of India కూడా తెలంగాణా ప్రాంతానికి చెందవలసిన నిధులు ఆ ప్రాంతంపై ఖర్చుపెట్టటం జరగటంలేదని, ఇతర ప్రాంతాలకు వాటిని మళ్లిస్తున్నారని స్పష్టంగా తెలియచేశారు.

వెనుకబాటుతనం గురించి మాట్లాడేప్పుడు ఎస్యూర్డ్ ఇరిగేషన్‌గురించి ఒక్క మాట చెప్పాలి. ఎక్కడ ఎన్ని ప్రాజెక్ట్‌లు ఉన్నాయనే విషయాలు ఇప్పుడు చెప్పదలచుకోలేదు. ఎస్యూర్డ్ ఇరిగేషన్ తెలంగాణా ప్రాంతంలో తక్కువగా ఉందనే విషయం వాస్తవమా, కాదా? సుమారు 12 లక్షల బోరు బావులను వేసుకుని, సుమారు రూ.7,800 కోట్లు పెట్టుబడి పెట్టి వ్యవసాయం

చేసుకుంటూ బ్రతుకుతెరువు కోసం తపిస్తున్న వీరికి ప్రభుత్వం ఏమిచేసిందో ఒక్కసారి గమనించాలి. కరెంట్ ఛార్జీలుపెంచి ఈరోజు వారికి ప్రభుత్వం ఏమిచేసిందో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఎస్యూర్డ్ ఇరిగేషన్ ఇవ్వకపోగా ఈరకంగా రైతులపై భారంమోపడం భావ్యమా? గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో స్థానం కల్పించే విషయంలో కూడా గవర్నమెంట్స్ indifferent attitude చూపించలేకపోయాయి. ఆవిధంగా చేయటంవల్ల ఈ ప్రాంతవాసులకు ఏవిధంగా మనపై నమ్మకం కలుగుతుంది? వారిని ఏవిధంగా నమ్మమంటారు? దీనికి కొన్ని ఉదాహరణలు చెప్పదలచాను. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటై ఇన్ని సంవత్సరాలైనప్పటికి ఇప్పటివరకు తెలంగాణా ప్రాంతంనుండి ఒకే ఒక్కరు ఛైర్మన్‌గా చేశారు. అడ్వకేట్ జనరల్‌గా అయితే ఈ ప్రాంతంనుండి ఏ ఒక్కరూ నియమించబడలేదు. హైకోర్ట్ జడ్జ్‌లలో కూడా తెలంగాణా ప్రాంతంనుండి వచ్చినవారు నామమాత్రమే. ఇది ప్రభుత్వాల పక్షపాత ధోరణికి నిదర్శనం కాదా? ఈ రాష్ట్రంలో 6 వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. దాదాపు 36 సంవత్సరాల్లో 12 మంది వైస్ ఛాన్సలర్స్ వీటికి నియమించిబడితే నాకు తెలిసినంతవరకు, subject to correction, కేవలం ఇద్దరు మాత్రమే ఈ ప్రాంతంనుండి నియమించబడ్డారు. University of Health Sciences ప్రారంభించబడి 12 సంవత్సరాలు దాటుతున్నప్పటికీ తెలంగాణా ప్రాంతానికి చెందిన ఒక్క వ్యక్తి కూడా దీనికి వైస్‌ఛాన్సలర్‌గా నియమించబడలేదు. ఎలక్ట్రిసిటీ బోర్డ్ ఈ రాష్ట్రంలో చాలాకాలం నుండి పనిచేస్తున్నది. ఈ సంస్థకు తెలంగాణా ప్రాంతంనుండి ఎప్పుడైనా, ఎవరైనా ఛైర్మన్‌గా నియమించారా? ఓపెన్ యూనివర్సిటి విషయానికొస్తే ఏ ఒక్కరైనా తెలంగాణా ప్రాంతంనుండి నియమించబడ్డారా? It is subject to correction.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మీరేమి చెప్పినా వినటానికి సిద్ధంగా ఉన్నాము, మీ ఇష్టం వచ్చినట్లు చెప్పవచ్చు.

సా.4.20

ఓపెన్ యూనివర్సిటీలో ఎంతమంది తెలంగాణా వారిని వైస్ ఛాన్సలర్స్‌గా నియమించారో మీకే తెలియాలి. ఒప్పందం ప్రకారం తెలంగాణా వారికి 40శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది, అయితే ఆ 40 శాతాన్ని గుర్తించి చేశారా? మిమ్ములను కాదు, గత ప్రభుత్వాలను కూడా అడుగుతున్నాను, ఆవిధంగా జరుగలేదు. ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు అయిన నాటి నుంచి ఈ ఇన్‌స్టూ్యషన్స్‌లో వివక్షత వుంది, వాస్తవం కాదా? దాన్ని సరిదిద్దుకోవలసిన అవసరం వుంది . అలాగే ఏ డిస్‌కషన్ అయినా, ఏ ప్రాంతీయ అసమానతలను తొలగించాలన్నా ఏప్రభుత్వం అయినా, నాయకులైనా చేయమని చెప్పరు. మీరు కచ్చితంగా చేస్తామని హామీ ఇస్తారనే నమ్మకం నాకుంది . ఎందుకంటే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నపుడు, ప్రజానాయకునిగా పరిగణించబడినపుడు ఆ ప్రాంతాల అభివృద్ధిని కోరే నాయకులు ఉంటారు, కాని అమలు అవుతుందా లేదా అనే విషయంలో పొరపాటు వుండవచ్చు . ''సత్యం పలకవలెను'' అని అంటారు, ఎవ్వరూ కాదనరు. అందరూ కూడా అభివృద్ధిని కోరుతారు, అభివృద్ధి గురించి చెబుతారు. కాని అమలు విషయంలోనే కార్యరూపం దాల్చడం లేదు. అది చాలా బాధాకరమైన విషయం . సి .ఎం .గారు గౌరవనీయులు, వారంటే నాకు ప్రత్యేక అభిమానం వుంది, చాలా గౌరవిస్తాను, ఆయన కష్టపడి చేస్తారు, 18 గంటలు పని చేస్తారు, అయితే 18 గంటలు కాదు, 24 గంటలు కాదు, 48 గంటలు పని చేసినా ఈ అసమానతలు తొలగిపోవనే భావన తెలంగాణా ప్రజల్లో వుందని తెలియజేస్తున్నాను. దీన్ని తొలగించడానికి ఇంకా కష్టపడవలసిన అవసరం వుంది .

ఇంకొక మాట ఇక్కడ చెప్పుకోవాలి . A leader who thinks about the next generation is a statesman, అదేవిధంగా నెక్స్ట్ ఎలక్షన్స్ గురించి ఆలోచించే వాడు మామూలు పొలిటీషియన్ అని అన్నారు. ముఖ్యమంత్రిగారు ఎన్నో కార్యక్రమాల గురించి చెప్పారు, విజన్– 2020 గురించి, అదేవిధంగా అనేక కార్యక్రమాల గురించి చెప్పారు. ఆయన స్టేట్స్‌మేన్ అని నేను అనుకుంటున్నాను. ఇది వాస్తవం కావాలంటే, ఈ అసమానతలు శాశ్వతంగా పోవాలంటే, ఈ చర్చలకు శాశ్వతంగా పరిష్కారం కావాలంటే ఒకటే నేను అనుకుంటున్నాను, అదేమంటే చిన్న రాష్ట్రాల అభిప్రాయం ఏదైతే ఉందో ప్రజల ఆశయాలకు, ఆకాంక్షలకు, అభీష్టాలకు అనుగుణంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు చొరవ చూపించవలసిన అవసరం వుందని ఈసందర్భంగా మనవి చేసుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ కె .కోటేశ్వరరావు(మధిర):-** అధ్యక్షా, గత నాలుగు రోజుల నుంచీ నాకు వెనుకబడిన ప్రాంతాల గురించి మాట్లాడడానికి అవకాశం వస్తుందో రాదో అనుకున్నాను. ఇప్పుడు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అనేకమంది గౌరవ సభ్యులు తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర గురించి మాట్లాడడం జరిగింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 1954లో ప్లాన్ వేసి 1963లో శంఖుస్థాపన చేయడం జరిగింది . 15 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకరావడానికి 1963లో శంఖుస్థాపన చేస్తే, అప్పటినుంచి 1983 వరకు అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 2.55 లక్షల ఎకరాలను మాత్రమే సాగులోకి తీసుకరాగిలిగారు. 1983 నుంచి ఇప్పటివరకు, కీర్తి శేషులు ఎన్.టి.రామారావుగారు గాని, చంద్రబాబునాయుడి గారి నాయకత్వంలో గాని తెలుగుదేశం ప్రభుత్వం 5.50లక్షల ఎకరాలను సాగులోకి తీసుకరావడం జరిగింది. నిజామాబాదు, అదిలాబాదు, కరీంనగర్, వరంగల్ మొదలైన నాలుగు జిల్లాలకు మాత్రమే దీన్ని తీసుకరావడం జరిగింది. ఇంకా ఒకటిన్నర లక్షల ఎకరాలను సాగులోకి తీసుకరావడానికి రూ 500 కోట్లను రాష్ట్రం ద్వారాగాని లేకపోతే కేంద్ర ప్రభుత్వం ద్వారాగాని, వేరే నిధులను గాని సేకరించి పనులు పూర్తి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 20 సంవత్సరాలు అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలోని ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది. అయితే తర్వాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం 2.95 లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చిన విషయం వాస్తవం కాదా? అని అడుగుతున్నాను. 284 కి.మీ. ఉండే రెండవ దశ నిర్మాణానికి సంబంధించి, వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి మూసీ వరకు 63 కి.మీ.త్రవ్వినట్లయితే వరంగల్, నల్గొండ, ఖమ్మం ఈ మూడు జిల్లాల్లో 4.40లక్షల ఎకరాలు సాగులోకి రావడానికి అవకాశం వుంది. దీనికి గౌరవ ముఖ్యమంత్రిగారు 1996లో నానియోజకవర్గం అయిన తుంగతుర్తిలోని తిరుమలగిరిలో శంఖుస్థాపన చేశారు. దీనికి బడ్జెట్‌లో రూ.20కోట్లు ల్యాండ్ అక్విజిషన్, ప్రాజెక్టు నిర్మాణ పనులకు కేటాయించడం జరిగింది. పెండింగులో వున్న ప్రాజెక్టులకు సంబంధించి రూ.900 కోట్ల ను కేంద్రం నుంచి తీసుకరావాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ప్లాన్ తయారుచేయడం జరిగింది. అందులో ఈ ప్రాజెక్టు మొత్తానికి రూ.250 కోట్లు పెట్టడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకపోవడం జరిగింది.

ఇకపోతే ఎస్ఎల్‌బిసి గురించి అందరికీ తెలుసు . 1983 కు ముందు అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ప్రణాళిక తయారుచేయడం జరిగింది. 1983-84 సంవత్సరంలో కీర్తిశేషులు ఎన్.టి.రామారావుగారు ఈ ఎస్ఎల్‌బిసి కి శంఖుస్థాపన చేసి, 1983 నుంచి 1989 వరకు కొన్ని నిధులు కేటాయించడం జరిగింది. అయితే 1989 నుంచి 1994 వరకు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాజెక్టుకు రూ.26కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. అది ఉద్యోగుల జీతాలకు, ఆఫీసు నిర్వహణకు సరిపోయిందే తప్ప అటు సొరంగ మార్గమా, లేక ఎత్తిపోతల పథకమా ఏదీ తేల్చుకోలేక, ఆ ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రులను మార్చడానికే సరిపోయింది. తెలంగాణాలో వున్న ఎస్ఎల్‌బిసికి ఎంత ఖర్చు చేశారో ఒక్కసారి ప్రజలకు విన్నవించవలసిన అవసరం వుంది. ఆ కాలువకు కీర్తిశేషులు మాధవరెడ్డిగారి పెట్టడమే గాకుండా 1994 నుంచి 1999 వరకు ఈ ప్రభుత్వం రూ.270 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఈసంవత్సరం బడ్జెట్‌లో దీనికి రూ.80కోట్లు కేటాయించారు. ఈసంవత్సర కాలంలో నల్గొండ జిల్లాలోని పానగల్ చెరువుకు మంచినీరు వదలాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుంది. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి రూ.1260 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది. అధికారంలో వున్నపుడు ముఖ్యమంత్రి కావాలనుకున్న వారు అది రాకపోవడంతో అధికారం పోయిన తర్వాత తెలంగాణా ఫోరం, తెలంగాణా ఉద్యమం పేరుతో అనేక రకాలుగా చేస్తున్నారు. ఈ రాష్ట్రాన్ని ఎక్కువ కాలం, 53 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలించింది. అవకాశం వున్నప్పుడెల్లా అధికారంకోసం, అధికార దాహంతో ఈరోజు తెలంగాణా గురించి, రాయల సీమ గురించి, ఆంధ్ర గురించి మాట్లాడుతున్నారు. రాయలసీమలో కూడా వెనకబడ్డ ప్రాంతాలు వున్నాయి, అక్కడ చేయవలసింది ఎంతో వుంది. అదేవిధంగా తెలంగాణాలో కూడా మండల స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాథమిక విద్య, ప్రాథమిక వైద్యం మొదలైన వాటికి ప్రాధాన్యం ఇచ్చి, వీలైనన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకొచ్చి తెలంగాణాకు న్యాయం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈరోజు చంద్రబాబునాయుడి గారి నాయకత్వాన్ని మన రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజలు, ప్రపంచమంతా అభినందిస్తున్నారు. చంద్రబాబునాయుడి గారి నాయకత్వంలోనే వెనుకబడిన

ప్రాంతాలకు న్యాయం జరుగుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఈ రోజు వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఏవైతే ఉద్యమాలు చేస్తున్నారో వాటి గురించి ప్రజలు ఆలోచిస్తున్నారని తెలియజేసుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను.

సా.4.30

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః మేము మాట్లాడవద్దా మేడమ్.

శ్రీ ఎన్. ఆంజనేయులు(ఎల్లారెడ్డి)ః అధ్యక్షా,. .. .. .. ..

మేడమ్ స్పీకర్ః చెప్పింది వినండి. దయచేసి కూర్చోండి. ఆంజనేయులుగారు కూర్చోండి. రెడ్యానాయక్‌గారు కూర్చోండి. ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ రూపంలో వస్తే ఆఫ్‌యాన్ అవర్ డిస్కషన్‌కు అలౌ చేస్తానన్నాను. సురేష్‌రెడ్డిగారు వినాలి. నాలుగు గంటలు చర్చ కావాలన్నారు. నేను మార్నింగ్ చెప్పాను. ఉ.10.25కి మనం చర్చ ప్రారంభించడం జరిగింది. సా.1.30లోపల సభ్యులందరూ సహకరిస్తే, అన్ని పార్టీల వారు మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రిగారు సా.1.30కు రిప్లై ఇస్తారని చెప్పడం జరిగింది. సురేష్ రెడ్డిగారు కనీసం మూడు గంటలైనా చర్చ కొనసాగించాలని అన్నారు. అందుకని సా.4.30వరకు చర్చ సాగించడానికి అవకాశం ఇచ్చాను. మీరు లిస్టులో ఇచ్చిన సభ్యులందరూ మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. ముఖ్యమంత్రిగారు రిప్లై ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్‌లో గౌరవ సభ్యులకు ఆపర్చునిటీ ఇస్తాను. ఆరుగంటల ఐదు నిమిషాల కాలం ఈ చర్చ సాగిందని తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు రిప్లై ఇవ్వండి.

(అంతరాయం)

క్లారిఫికేషన్‌లో మీకు అవకాశం ఇస్తాను. ముఖ్యమంత్రిగారు మాట్లాడండి.

శ్రీ కె. వెంకట రెడ్డి(నల్లమడ)ః చాలా మందికి అవకాశం ఇచ్చారు. తెలంగాణా అన్ని ప్రాంతాలకు అవకాశం ఇచ్చారు.

మేడమ్ స్పీకర్ః ఇది మీకు అలవాటై పోయింది. ఏమి మాట్లాడుతున్నారండి, వెంకటరెడ్డి గారు? మీ విప్ ఎవరి పేర్లు ఇచ్చారో వారందరికీ అవకాశం ఇచ్చాను.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డిః అధ్యక్షా, ఏ రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చామో, ఆ రోజు వేరే ఫామ్‌లో రావాలని చెప్పారు. Subsequently we had a meeting in your Chambers. ఆరోజు ప్రత్యేకంగా రీజియన్ వైజ్ తెలంగాణా, రాయలసీమ గురించి కోస్టల్ డిస్ట్రిక్ట్స్ కాని వేరే వేరే చర్చకు అవకాశం ఇవ్వాలని మా పార్టీ తరపున కోరడం జరిగింది. దానికి మీరు అంగీకరించలేదు. అన్ని ప్రాంతాలకు కలిపి ఒకే రోజు చర్చ పెడితే, క్వశ్చన్ అవర్ తరువాత వేరే బిజినెస్ క్యాన్సిల్ చేసి చేస్తామన్నారు. Kindly take up discussion on Backward areas on the entire day with Working Lunch. చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు మధ్యన లేచి, మీరు ఎంతైనా మాట్లాడండి. వినడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. మా ఐదుగురు సభ్యులకు ఐదు నిమిషాల చొప్పున టైమ్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ః ఎక్కడౌతుందండి. మీరు ఎన్ని లిస్టులిస్తారండి?

SRI K.R.SURESH REDDY: When discussions take place, it is a normal practice. You have to accept the request of the Hon'ble Members.

మేడమ్ స్పీకర్ఃముఖ్యమంత్రిగారిని రిప్లై ఇవ్వనివ్వండి. తరువాత క్లారిఫికేషన్సుకు అవకాశం ఇస్తాను.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డిః ఇంకొక అర్థగంట టైమ్ కేటాయిస్తే బాగుంటుంది. ఇది చాలా ముఖ్యమైన సబ్జక్ట్.

మేడమ్ స్పీకర్ః దయచేసి వినండి. సురేష్‌రెడ్డిగారు.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డిః వెనుకబడిన ప్రాంతాలగురించి చర్చించడాని అవకాశం కూడా రాలేదంటే ఎంత బాధాకరంగా ఉంటుంది ? మీ అధ్యక్షతన. కొంచెం సమయం కేటాయిస్తే 5,6 మంది సభ్యులున్నారు. ఒక్కొక్కరికి ఐదు నిమిషాల చొప్పున కేటాయించండి.

మేడమ్ స్పీకర్ః మీరు ఐదు నిమిషాలు, వారు ఐదు నిమిషాలంటే ఎలా అండి? ముఖ్యమంత్రిగారిని రిప్లై ఇవ్వనివ్వండి.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డిః చాలా ఇన్ జస్టిస్ అవుతుంది. ఇంకొక అర్థగంట ఇవ్వండి.

శ్రీ కె. వెంకటరెడ్డిః ఎన్ని రోజులుగా అడుగుతున్నామండి?

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః వెంకటరెడ్డి గారు మీరు న్యూ మెంబర్. దయచేసి అలా మాట్లాడవద్దు. కూర్చోండి. మీ విప్ మాట్లాడుతున్నారు. హౌస్‌లో మాట్లాడడం నేర్చుకోండి.

SRI K.R.SURESH REDDY: We do understand Madam Speaker. Without break you were kind enough to listen to all the discussion. అర్థగంట సేపు వారికి అవకాశం ఇవ్వండి. మీరు చాలా ఓపికతో పొద్దున నుంచి కూర్చున్నారు. వెనుకబడిన ప్రాంతాల నుంచి దయచేసి అర్థగంట సమయం ఇస్తే తరువాత ముఖ్యమంత్రిగారు సమాధానం ఇస్తారు. దయచేసి అర్థగంట సమయం ఇస్తే సరిపోతుంది.

మేడమ్ స్పీకర్ః మీరొక మూడు పేర్లు, వారొక మూడు పేర్లు ఇవ్వండి. మాట్లాడుతారు అయిపోతుంది.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః అధ్యక్షా, మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. తెలంగాణా చాలా వెనుకబడిన ప్రాంతం . తెలంగాణా ప్రాంతంలో ఉన్న ప్రజానీకం ఈ తెలంగాణాకు మిగతా ప్రాంతాల వారు అన్యాయం చేస్తున్నారు. కోస్తా జిల్లాల కంటే, ఆంధ్ర ప్రాంతం కంటే తెలంగాణా ప్రాంతం చాలా వెనుకబడి ఉందనే బాద తెలంగాణా ప్రజలలో ఉంది. దీనికి ఒక ఉదాహరణకు చెబుతున్నాను. సాగునీరు విషయంలో తెలంగాణా ఎంత వెనుకబడి ఉందంటే, గుంటూరు జిల్లాలో ప్రభుత్వ కాల్వల ద్వారా సాగయ్యే భూమి ఎంతవుందో, తెలంగాణా మొత్తంలో సాగయ్యే భూమి అంత కూడాలేదని తెలియచేస్తున్నాను.

విద్యా విషయంలో తెలంగాణా ప్రాంతంలో 36శాతం అక్షరాస్యత ఉంటే మిగతా ప్రాంతాలలో 46శాతం ఉందని ప్రభుత్వం గుర్తించాలని మనవి చేస్తూ, మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. తెలంగాణాకు ఆంధ్రప్రాంతానికి పది శాతం అక్షరాస్యత తేడా ఉందని , దీనిని సమంగా చేయడానికి ఏమి చర్య తీసుకుంటారు. దయచేసి చెప్పాలని కోరుతున్నాను. గుంటూరు జిల్లాలో సాగయ్యే భూమి, తెలంగాణా మొత్తంలో లేదు. దీనిని సరిచేయడానికి డబ్బు కేటాయిస్తారా? అనేది ముఖ్యమంత్రిగారు చెప్పాలి. ఆంధ్ర రాష్ట్రంలో 21 విశ్వ విద్యాలయాలుంటే, తెలంగాణాలో ఒక్క హైదరాబాదు మినహాయిస్తే, వరంగల్‌లో మాత్రమే ఒక విశ్వవిద్యాలయం ఉంది. దీనిని సమం చేయడానికి ఏ కార్యక్రమం చేస్తారు? మీరు ఇప్పటి వరకు రు.34వేల కోట్లు అప్పు తెచ్చారు. ఇందులో దీనికి 80 శాతం డబ్బు ఆంధ్ర ప్రాంతానికి ఖర్చు పెట్టారు. తెలంగాణాకు ఎంత ఖర్చు పెట్టారు? ఆ తేడాను సమం చేస్తారా? అనేది ముఖ్యమంత్రిగారు చెప్పాలి. రాష్ట్ర స్థాయిలో 43 శాతం తెలంగాణా ప్రాంతం నుంచి వస్తుంది కాని మీరు ఖర్చు పెట్టే డబ్బు 25 శాతం మాత్రమే. ఈ తేడాను సమం చేయడానికి ఏమి చేస్తారు? ఇంతకు ముందు తోటి సభ్యులు మాట్లాడినప్పుడు చెప్పారు. అసెంబ్లీ తరువాత మంత్రి వర్గ విస్తరణ ఉందో లేదో తెలియదుకాని వారు పోటీ పడి మాట్లాడారు, తప్ప వాస్తవంగా తెలంగాణా విషయం చెప్పలేదు. కాంగ్రెసు అయితే ఏమి? తెలుగుదేశం అయితే ఏమి? తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగింది. ఈ డిస్పారిటి పోవాలి.

సా.4.40.

శంకుస్థాపనచేశారు . ఈనాపరకు 15 సంవత్సరాలు అయింది . మొదటిదశ ఇంకా పూర్తికాలేదు . ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుందో తెలియదు . పనిచేసినవారికి బిల్లులు చెల్లించడం లేదు . గౌరవ ముఖ్యమంత్రిగారు పార్లమెంటు ఎన్నికల సమయంలో తిరమల గిరిలో శంకుస్థాపన చేశారు .అధ్యక్షా నేను ఎందుకు చెపుతున్నాను అం టె, రెండవ దశకు ఎ ంత డబ్బు ఇస్తున్నారు . ఎప్పటివరకు కంప్లీట్ చేస్తారు? దానికి నిర్దుష్టమైన ప్రణాళిక లేదు . 1996లో శ్రీ పి .వి . నర్సింహారావుగారు వరద కాల్వకు శంకుస్థాపనచేశారు . కాని ఇంతవరకు భూసేకరణ జరగలేదు . దాని గురించి చెప్పాలని మనవిచేస్తున్నాను .

శ్రీ .ఎన్ . ఆంజనేయులు :- తమరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను . ఇంతవరకు 44 సంవతరాలు అనగా ఆంధ్రరాష్ట్రం అవతరించిని నాటినుండి దాంట్లో 33 సంవత్సరాలు కాంగ్రెసువారు ఏలడం జరిగింది . వారు పరిపాలించిన సమయంలో రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలు, అభివృద్ధి చెందిన ప్రాంతాల స్థాయికి చేరుకోలేదు . అయినప్పటికి కూడా గౌరవముఖ్యమంత్రిగారు సమతౌల్యాన్ని పాటించి, అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానంగా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిచేయడానికి నీటిపారుదల రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి, ఎన్నో చర్యలు, ప్రాజెక్టులు చేపట్టారు . ప్రథమంగా మాట్లాడిన శ్రీ డి . శ్రీనివాసు గారు నిజాంసాగర్ ప్రాజెక్టు గురించి చెప్పారు . నిజామాబాదులో 7 లక్షల ఎకరాలు పారేది, ఇప్పుడు ఒక లక్ష ఎకరాలు మాత్రమే పారని స్థితిలో అక్కడ నిజాంసాగర్‌ను సప్లిమెంటు చేయడానికి కళ్యాణి,సింగీతం , అలిసాగర్ కు 11 కోట్లు తో 1..5 వాడుకోవడం జరిగింది . దానిని స్ట్రెంతెన్ చేయడానికి ఒక ప్రాజెక్టును 20 కోట్లతో 10 టిఎంసిలు నిజాంసాగర్‌లో కి తీసుకోవడం జరిగింది . పోచారం ప్రాజెక్టును 4 కోట్లతో --రాము ప్రాజెక్టును 30 లక్షలతో, కౌలాస్ నాల 42 కోట్లతో పూర్తిచేశారు . దిండి ప్రాజెక్టు ముఖ్యమంత్రిగారు దీని మీద ఎగ్రిమెంటు ద్వారా పూర్తిచేస్తారు . ఈ రకంగా ప్రధానంగా ఎస్ఎల్‌బిసికి సంబంధించి ఈనాడు 300 కోట్ల రూపాయలు ఖర్చుచేసి ఈ సంవత్సరంలో 80 కోట్లు ప్రతిపాధించారు . ఈ సంవత్సరంలో నీరు అంధించాలనే ప్రభుత్వంయొక్క ధ్యేయంగా వుందని మనవిచేస్తున్నాను . నీటిపారుదల రంగంలో ఎస్ఆర్ఎస్పి, కి 280 కోట్లు, కేటాయించారు . అదిలాబాదు, నిజామాబాదు, కరింనగర్, ఖమ్మం జిల్లాలలో గత అయిదు సంవత్సరాల క్రితం 2 .5 లక్షల ఎకరాలకు నీటిసౌకర్యం వుండేది . ఇవాళ 5 . 5 లక్షల ఎకరాలకు పారడం జరుగుతా వుంది . 15 – 22

కోట్లు రూపాయలు పెట్టి ఇంకా 7 లక్షల ఎకరాలకు అంధించడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పుర్తిచేయడము జరిగింది. అలాగే, స్టేజ్ వన్ విషయంలో 9 లక్షల ఎకరాలు పూర్తిచేయాలని నిర్దుష్టమైన ప్రణాళిక వుంది. దానికి ఈ సంవత్సరంలో – ఈ 5 సంవత్సరాలకు 717 కోట్లు, ఖర్చు చేస్తున్నారు. స్టేజ్ టు లో 5లక్షల ఎకరాలకు ప్రణాళిక వుంది. విద్యుత్ ప్రాజెక్టులకు ప్రణాళికలు తయారు చేసి 264 కోట్లు ప్రతిపాధించారు. అదిలాబాదులో 6 – 5 లక్షల ఎకరాలకు నీరు అంధించాలని నిర్ణయించారు. ఎక్కడ అయితే నీరు లభ్యత వుందో, సహజవనరులు వుంటె, వెనుకబడిన ప్రాంతాలలో వాటిని ఉపయోగించుకోవడానికి , సాగులోకి తేవడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో చేస్తుందని మనవిచేస్తున్నాను. చెలమల వాగు, సాత్నాల వాగు, లాంటి స్కీమ్స్ ఉన్నాయని మనవిచేస్తున్నాను. తెలంగాణాలో, చాలా ప్రాంతాలలో, ఇవాళ విద్యుత్‌పై ఆధారపడి వున్నారు. ఎందుకంటె, సహజవనరులు లేని ప్రాంతాలలో భూగర్భ జలాలను వాడుకోవడానికి విద్యుచ్ఛక్తి చాలా అవసరం వుంది. దానికోసం తెలంగాణా వెనుకబడిన ప్రాంతంలకు సంబంధించినంతవరకు ఎగ్జిస్టింగు సబ్‌స్టేషన్స్‌కంటె అదనంగా ఎన్నో సబ్‌స్టేషన్స్ నిర్మాణం చేపట్టారు. 220 కె వి సబ్‌స్టేషన్స్ ఆంధ్రాలో 18 వుంటె, రాయలసీమలో 18, తెలుగాణాలో 23 వున్నాయి. అలాగే ఆన్‌గోయింగు – 33 కె. వి. లకు సంబంధించి ఆంధ్రాలో 61 వుంటే రాయలసీమలో 32 వున్నాయి. తెలంగాణాలో 79 వున్నాయి. 33 కె.వి. కి సంబంధించి ఎగ్జిస్టింగు – కోస్తాలో 565, రాయలసీమలో 449, తెలంగాణాలో 988 వున్నాయి. ఆన్‌గోయింగు ప్రాజెక్టులు 220 కె.వి.కి సంబంధించి, ఆంధ్రాలో 1, రాయలసీమలో 2, తెలంగాణాలో 8 వున్నాయి. 132 కె.వి.కి సంబంధించి కోస్తాలో 3, రాయలసీమలో 4 , తెలంగాణాలో 9 ఆన్‌గోయింగు ప్రాజెక్ట్సు ఉన్నాయి. తెలంగాణాలో 117 సబ్స్‌సషన్‌లు పూర్తి కావడానికి నిధులను యిచ్చి పూర్తిచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఈ ప్రాంతంలో విద్యుత్‌ను మెరుగుపరచి, రాబోయే కాలంలో నీటి పారుదల రంగాన్ని కూడా అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఈ ప్రాంతాలు నీటి మీద ఆధారపడి వున్నాయని మనవిచేస్తున్నాను. ఎడ్యుకేషన్ విషయంలో ఎంతోకాలంగా దీనిని నర్లక్ష్యం చేయడం జరిగింది. అభివృద్ధి చెందిన వారితో సమానంగా తేవాటనికి ఎక్కువ నిధులు కేటాయించి డిపిఇపి పథకాలను అమలుచేయడం జరుగుతున్నది. జూనియర్ కాలేజీలను ఎక్కువ శాతం తెలంగాణా ప్రాంతానికి వెనికబడిన ప్రాంతానికి ఇవ్వడం జరిగింది. గవర్నమెంటు 63 జూనియర్ కాలేజీలు వున్నాయి. 106 శాంక్షన్ చేస్తే 42 తెలంగాణా ప్రాంతంలోనే ఇవ్వడం జరిగింది. అలాగే రెసిడెన్షియల్ స్కూల్సు గురించి ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. 40లో వెనికపడిన ప్రాంతాలకు 21 మంజూరు చేయడం జరిగింది. ఇంజనీరింగు కాలేజీలు 94లో 15 తెలంగాణాలో వున్నాయి. రాష్ట్రం మొత్తం మీద టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్స్ 73 వుంటె, 42 తెలంగాణాలో ఉన్నాయి. అలాగే ప్రధానంగా వైద్య రంగం , ఈ ప్రాంతంలో 608 కోట్ల రూపాయలు పెట్టి , ఇక్కడ పెద్ద ఎత్తున మండల్‌లో పూర్తిస్థాయిలో , బిల్డింగ్సు కట్టడం జరిగింది. రెసిడెంటు, కమ్యూనిటి హెల్తు సెంటర్సును పెంచడం జరిగింది. వారు రాజకీయాలతో గతంలో కూడా ఉధ్యమాలు చేసి 370 మంది ప్రాణాలను తిన్నారు. ఆ విషయం మర్చిపోయారు. ఏ ప్రాంతం కూడా వెనుకబడకుండా , ఏ వర్గమూ వెనుకబడకుండా వుండడానికి ముఖ్యమంత్రిగారు పథకాలు చేపడుతున్నారు. వెనుకబడిన ప్రాంణాలు, తెలంగాణాలోగాని, కోస్టల్‌లోగాని, రాయలసీమలోగాని ఆ ప్రాంతాల అబివృద్ధికోసం పథికాలు చేపడుతున్నారు. గోదావరి నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ప్రత్యేక వనరులు ఏర్పాటు చేసి , విద్యుత్ రంగంలో, వైద్య రంగంలో కూడా అభివృది చెగేయడాలని ప్రత్యేకంగా ప్యాకేజీ చేయాలి. అలా అభివృద్ధి చేస్తారని సభద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుచున్నాను. ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

SRI YUNIS SULTAN: Madam Speaker, more than fifty years after Independence, there has been a realisation among all the Political Parties to have smaller States and thus having smaller States taken shape in UP and MP, there is a ray of hope for Telangana as a separate State. People criticised

failure of Telangana agitation of 1969. At least we have awareness for creation of Telanagana State now. The need for it is more felt when year after year due to drought it is neglected.

సా.4.50

The projects of Nagarjuna Sagar and Sriram Sagr were conceived during the period of Nizam, but, unfortunately, they are yet to take shape for a proper utilisation in Telangana area. Under my constituency, one of the mandals which is just eight kilometers away from the district headquarters, is prone to drought almost every year. Sriram Sagar project is under initiation for its water to reach Warangal and Khammam areas. Silting of Nizamsagar is sheer negligence on the part of the Irrigation Department, even though it was planned to have sluices to reopen four sick sluices, but the system has been abandoned. Recently, the government has started desilting of tanks without proper planning. The desilting was done at the catchment area whereas it ought to have done near the bunds. Even the amount of time was maximum 8 to 12 hours per tank, but hardly one to two acres of desilting was done making the whole exercise a farce for desilting during drought period. Drinking water problem in entire Telangana area is pathetic more particularly for Hyderabad and Secunderabad. For the last fifteen to twenty years, on many a occasion, promises were made and announced in this august House, but till today, no concrete steps were initiated. Terrain of Telangana being a plateau region except by having the irrigation tanks filled-up during the rainy seasons, the water table cannot be strengthened, unless they are inter-linked with the irrigation canals. More than 17 lakhs pump sets in this region, today, require the attention of the Irrigation Department.

Coming to education, the Kakatiya University was established to cater to the educational needs of the Telangana region, but unfortunately, this university is being neglected in the sphere of professional colleges, more particularly, engineering colleges where only three colleges are established under this university, so far. In the name of centralisation, all the recently announced engineering colleges have gone under the purview of the JNTU, which is a sheer injustice to the people of Telangana.

Coming to industries, instead of setting-up of new industries, a maximum number of industries in this region are closed down viz., Allwyn, Republic Forge and now the Nizam Sugar Factory, which is an oldest sugar factory in Telangana, is being closed down.

Lastly, Madam Speaker, when the Government of India is in favour of creation of small states like Uttaranchal, Vananchal and Chatisgarh in north India, let all the political parties come forward to create separate Telangana state as it has abundant natural resources for devloping on its own. Thank you.

శ్రీ ఎం . నర్సింహులుః అధ్యక్షా, చాలా విషయాలు మాట్లాడాలని నా మనసులో ఉన్నప్పటికీ సమయం లేదు.

మేడమ్ స్పీకర్ః 5 నిమిషాలు.

శ్రీ ఎం . నర్సింహులుః 5 నిమిషాలు అంటున్నారు. మీ దయ ఉన్నంత ఇవ్వండి. అంతకంటే చెప్పలేను. మేడమ్, తెలంగాణా ప్రాంతం వెనుకబడిన ప్రాంతం . ఇది ఒక్క రంగంలోనే వెనుకబడి ఉండడం కాదు. ముఖ్యంగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని ప్రాంతాలలోను వెనుకబడిన ప్రాంతం . అంతే కాదు, ఈ తెలంగాణా ప్రాంతం కొన్ని రాజకీయ నాయకుల చేతిలో నలిగిపోయింది. స్వార్థపరుల రాజకీయ శక్తులు వారి అవసరాలకు వాడుకుని, తెలంగాణాకు అన్యాయం చేశారు అనడానికి చాలా ఉదాహరణలు ఉన్నాయి. ఉదాహరణకు ఒక ఆర్టికల్ చదవబోతున్నాను. ముఖ్యంగా 1971లో లోక్‌సభ ఎన్నికలలో ప్రత్యేక తెలంగాణా నినాదంతో పోటీ చేసిన తెలంగాణా ప్రజా సమితి 14 సీట్లకు గాను 10 సీట్లను సాధించింది. తెలంగాణా ప్రజలు, తిరుగులేని విధంగా ప్రత్యేక తెలంగాణాకు మద్దతు ప్రకటించారు. చెన్నారెడ్డిగారు, మల్లికార్జున్‌గారు, ప్రస్తుత పి.సి.సి ప్రెసిడెంట్ సత్యనారాయణరావుగారు వంటి నాయకులు ఆ పది మంది లోక్‌సభ సభ్యులను కాంగ్రెస్ పోలేరమ్మకు అమ్మేసి, కాంగ్రెస్ పోలేరమ్మకు బలి ఇచ్చారు. అధికార దాహం కోసం, వ్యకిగత ప్రయోజనాలకు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. స్వార్థ ప్రయోజనాలకు పెద్ద రాష్ట్రం ఉండాలని, ఆ రకంగా ఉంటే సి.ఎంలుగా ఉంటారు కనుక పెద్ద రాష్ట్రం ఉండాలని అన్నారు.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

శ్రీ పి. గోవర్ధన రెడ్డిః (శ్రీ ఎం .నర్సింహులును ఉద్దేశిస్తూ) ★★** కదా?

మేడమ్ స్పీకర్ః నర్సింహులు గారూ ముగించండి.

(అంతరాయం)

శ్రీ ఎం . నర్సింహులుః విను నాయనా, అధికారం ఉన్నప్పుడు తమ వ్యక్తిగత స్వార్థం కోసం పెద్ద రాష్ట్రం కావాలని, అధికారం లేనప్పుడు ప్రత్యేక తెలంగాణా కావాలని నినాదం ఇవ్వడం తమాషాగా మారింది. ప్రత్యేక తెలంగాణా కావాలని బాణి వినిపించే తెలంగాణా నాయకుల పట్ల తెలంగాణా ప్రజలు విశ్వాసం కోల్పోయారు. 400 మందిని బలి తీసుకున్నారు.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

శ్రీ ఎన్. రాజలింగంః ఒక్కడివే తెలంగాణా బోర్డు మీటింగ్ పెట్టావు కదా?

శ్రీ ఎం . నర్సింహులుః ఒక్క నిమిషం, రాజలింగం గారూ వెయిట్, వెయిట్. మొత్తం మాట్లాడనిస్తే బాగుంటుంది.

శ్రీ కె. వెంకట రెడ్డిః చంద్రబాబుని తిట్టలేదా?

** Expunged as ordered by the Chair.

శ్రీ ఎం . నర్సింహులుః వెంకట రెడ్డిగారూ, గోవర్ధన రెడ్డిగారూ సహకరిస్తే, చంద్రబాబు నాయుడి గారి ద్వారా మొత్తం ప్రాజెక్టులను సాధించడానికి ముందుకు పోదాము. తప్పకుండా ముఖ్యమంత్రి గారు సహకరిస్తారు. ఈ దేశానికి 1947లో స్వాతంత్ర్యం వస్తే, ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా తెలంగాణాకు 1983లో స్వాతంత్ర్యం వచ్చింది. గోవర్ధనరెడ్డిగారు కొట్లాడి, కొట్లాడి, మొన్న గెలిచి వచ్చారు. ఎందుకు గెలిచారు, ఎట్లా అనేది వారికీ, నాకూ, ప్రజలందరికీ తెలుసు.

(అంతరాయం)

నల్గొండ జిల్లా నాది. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉండగా జానా రెడ్డి గారు మంత్రిగా ఉండగా ఏ క్లియరెన్స్ లేకుండానే ఎస్.ఎల్.బి.సికి ఫౌండేషన్ వేశారు. ఈ రోజుకి 3 లక్షల ఎకరాలకు నీరు ఇస్తున్న కార్యక్రమం అని మనవి చేస్తున్నాను. అంతే కాదు, 5 పంపులు పెట్టి ఎత్తిపోతల పథకం ద్వారా ఏ విధంగానయినా మాధవరెడ్డిగారి వర్ధంతి నాటికి నీరు ఇస్తామని ముఖ్యమంత్రి గారు ధైర్యంగా ప్రకటించారు. అపని అవుతుంది. ఈ రోజు మాట్లాడడం దేనికి? లక్షయ్య గారు బాగా మాట్లాడారు. మాకు అభివృద్ధి కావాలి, అన్యాయం జరుగుతోంది అనడం శాసన సభ్యులుగా మన ధర్మం . ప్రత్యేక తెలంగాణా నినాదం ఇప్పుడు మళ్లీ వినిపిస్తోందంటే, అది ఒక వర్గం వారి కోసం, వారి స్వార్థం కోసం, తోడేలు మేక మాంసానికి అలవాటు పడినట్లు, అధికార దాహం కోసం ఉండే నాయకులకు బుద్ధి చెప్పవలసిన అవసరం ఉంది. ఈ పిలుపును దళిత వర్గాలకు, పేద ప్రజలకు ఇవ్వడానికి అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎస్.ఎల్.బి.సి, శ్రీరాంసాగర్ ఉన్నాయి. 30 సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉంది. రెండున్నర లక్షల ఎకరాలకు నీరు ఇచ్చారు. చంద్రబాబు నాయుడు గారు 10 సంవత్సరాలలో 3 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చారు. ఎవరు గొప్ప అని అడుగుతున్నాను. అంతే కాదు, ఇంతకు ముందు చెప్పారు. మాండలిక ప్రజా పరిపాలన అంటే ఎట్లా ఉంటుందని. నా ఖర్మ కాలి, కలిసి రాక, నా గీత బాగా లేక, కాంగ్రెస్ వద్ద ఉన్నందుకు వారి పాపాలలో నాకూ భాగస్వామ్యం ఉంటుందా?

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ కె. వెంకట రెడ్డి, శ్రీ పి. గోవర్ధన రెడ్డి అభ్యంతరాలు చెప్పసాగారు. )

శ్రీ పి. గోవర్ధన రెడ్డి: కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారు.

శ్రీ ఎం . నర్సింహులుః (కాంగ్రెస్ పార్టీ వారిని ఉద్దేశిస్తూ) ** ★★ నీకు కూడా ఆన్సర్ చెబుతాను. కూర్చో.

సా.5.00

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్. 5 గంటలు అవుతోంది.

శ్రీ ఎమ్. నర్సింహులు:- అధ్యక్షా, మీ ద్వారా, ఈ సభ ద్వారా ఒక విషయం సవాలు చేస్తున్నాను.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి:- ** ★★ యు షుడ్ రిజైన్.

---

** Expunged as ordered by the Chair.

(అంతరాయం)

శ్రీ ఎమ్. నర్సింహులు:- ఏయ్. రిజైన్ అంటే నాకు పెద్ద లెక్క కాదు. ★★

(అంతరాయం)

నేను ఈ సభ ద్వారా సవాలు చేస్తున్నాను. రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి రాక ముందు . . . .

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- నో నో ఐ డోంట్ ఎలౌ యు.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి పేర్లు ఎందుకు తీసుకు రావాలి అన్న మాటలు)

మేడమ్ స్పీకర్:- నర్సింహులు గారూ, కాంట్రవర్సీ వద్దు. కాంట్రవర్సీ లేకుండా మాట్లాడగలిగితే మాట్లాడండి.

శ్రీ ఎమ్. నర్సింహులు:- నన్ను అంటున్నారు మేడమ్. అందుకే నేను అనవలసి వచ్చింది. డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ చరిత్ర గురించి చెబుతున్నాను. రాజశేఖర రెడ్డి గారు ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటాను అన్నారు. ఆయనను రాజకీయాల నుంచి తప్పుకోమనండి. నేను ఇప్పుడే రాజీనామా వ్రాసి ఇస్తాను. ఇవ్వమని చెప్పండి. ఓ. కె.

(అంతరాయం)

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి:- మొన్నటి వరకు ఇక్కడ ఉండి మాధవ రెడ్డి గారు చనిపోయాక అటు వెళ్లి ★★ మాకు సవాలు విసిరేది?

(అంతరాయం)

శ్రీ ఎమ్. నర్సింహులు:- మీలా పిరికి పందను కాను. జస్ట్ యు సిట్ డౌన్. ఐ టాక్ టు యు. రాజశేఖర రెడ్డి గారు కనుక ఈ సభకు వచ్చి అధికారం బలి కోసం నన్ను రాజీనామా చేయమంటే చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

(అంతరాయం)

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి:- మొన్నటి దాకా కాంగ్రెస్ రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో ఉండి ఇప్పుడు తెలుగు దేశం పార్టీలో చేరి ఇప్పుడు ★★ మాకు సవాలు విసిరేది? ** ★★ ఎటు వీలైతే అటు చేరతాడు ★★.

---

** Expunged as ordered by the Chair.
** Expunged as ordered by the Chair.

శ్రీ ఎమ్. నర్సింహులు:- నేను ఒక విషయం చెబుతాను. అట్టడుగు వర్గాల కోసం . . ....

(అంతారాయం)

శ్రీ కె. వెంకట రెడ్డి:- కాంగ్రెస్ టికెట్ పైన గెలిచిన నర్సింలు గారు కావాలని ఈ సమస్యను తప్పు దోవ పట్టిస్తున్నారు. చనిపోయిన మాధవ రెడ్డి గారి గురించి మాట్లాడదాము. తరువాత. మీరు రెడీనా? మాధవ రెడ్డి గారు బ్రతికి ఉండగా వారు ఎన్ని మాటలు మాట్లాడ లేదు? మాధవ రెడ్డి గారి గురించి సభలో మాట్లాడదాము. దానికి సమధానం ఇవ్వమనండి. సంబంధం లేని విషయాలు అంటగట్టి మాట్లాడు తున్నారు. ఒక దళిత శాసన సభ్యునిగా వారంటే మాకు గౌరవం ఉంది. వీరిని గురించి ఉమా మాధవ రెడ్డి గారిని చెప్పమనండి.. వారికి తెలుసు.

శ్రీ పి. గోవర్థన రెడ్డి:- మొన్నటి వరకు ఇక్కడ ఉండి మాధవ రెడ్డి చనిపోగానే అటు దూకిన ★★ మాకు చెప్పేది? ధైర్యం ఉంటే రాజీనామా చేసి మళ్లీ గెలవమనండి. చూద్దాము. రాజశేఖర రెడ్డి గారి పేరు చెప్పుకుని గెలిచిన వ్యక్తి.

డా. డి. శివరామ్:- ఒక దళిత శాసన సభ్యుని పట్టుకుని ★★ అని సంభోదించడం ఎంతవరకు సమంజసం?

మేడమ్ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి. నర్సింహులు గారూ మీకు అయిదు నిముషాలు టైం ఇచ్చాను. అయిపోయింది. కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ కె. వెంకట రెడ్డి:- మాధవరెడ్డి గారు ఆత్మ క్షోభిస్తూ ఉంటుంది. ఈ నాడు నేను ఖచ్చితంగా చెప్పగలను. కాదని ఉమా మాధవ రెడ్డి గారిని చెప్పమనండి. మూడు నెలల క్రితం వరకు మాలో ఉండి ఇప్పుడు మా నాయకులను, మమ్ములను ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. నర్సింహులు గారు చనిపోయిన మాధవ రెడ్డి గారి పైన, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి పైన ఎన్ని రకాలుగా స్టేట్మెంట్స్ ఇచ్చారో ఒకసారి చూడండి. మీకే తెలుస్తుంది. దళిత శాసన సభ్యునిగా నర్సింహులు గారికి మేము గౌరవం ఇస్తాము.

(అంతరాయం)

(శ్రీ నర్సింహులుని ఉద్దేశిస్తూ) ఇప్పుడు నీవు రిజైన్ చేసిరా. ఎన్నికలలో చూసుకుందాము. ఎవరు గెలుస్తారో.

(అంతరాయం)

డా. డి. శివరామ్:-ఒక దళిత శాసన సభ్యుని పట్టుకుని గౌరవం లేకుండా ★★ అని సంబోధించడం భావ్యం కాదు. కావాలంటే మీరు రికార్డులు చూడండి.

మేడమ్ స్పీకర్:- ప్లీజ్ కన్క్లూడ్ చేయండి నర్సింహులుగారు. శివరామ్ కూర్చోండి. ప్లీజ్.. రెజ్యూమ్ యువర్ సీట్.

(ఈ దశలో కొంతమంది తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు నర్సింహులు గారిని ఉద్దేశించి గోవర్ధన రెడ్డి గారు ★★ అని సంభోదించడాన్ని అభ్యంతరం తెలియజేస్తూ తమ తమ సీట్లు వదిలి పోడియం వైపుకు రాబోయారు)

నేను ఎవరికీ ఆపర్చ్యునిటీ ఇవ్వను. ముఖ్యమంత్రి గారు రిప్లయ్ ఇస్తారు. నర్సింహులు గారూ ఐ హేవ్ గివెన్ యాంపుల్ టైం. కూర్చోండి. గోవర్ధన్ రెడ్డి గారు. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్.

(గోవర్ధన రెడ్డి గారు ఆ మాటలు విత్ డ్రా చేసుకోవాలని తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు డిమాండ్ చేయసాగారు)

శ్రీ కాగిత వెంకట్రావు:- మేడమ్. గోవర్ధన రెడ్డి గారు మాట్లాడుతూ ఒక దళిత శాసన సభ్యుని ★★ అని సంబోధించడం జరిగింది. మీరు రికార్డులు చూడండి. మీరు రికార్డులు చూసి క్షమాపణ చెప్పించండి. ఒక దళిత శాసన సభ్యుని ఆ విధంగా సంబోధించడం అన్యాయం. దళిత శాసన సభ్యుని ఆ విధంగా మాట్లాడడం దురదృష్టకరం. ఈ సభలో అలా మాట్లాడకూడదు. రికార్డులు తెప్పించండి. ఆ మాటలు తొలగించండి. గోవర్ధన రెడ్డి గారు అంత పెద్దమనిషి, గౌరవించదగిన వ్యక్తి. ఒక దళిత శాసన సభ్యుని పట్టుకుని ఆ విధంగా మాట్లాడడం భావ్యం కాదు. క్షమాపణ చెప్పించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- అధ్యక్షా, ఈ సభలో ఏ సభ్యుడైనా సరే ఇంకో సభ్యుని ఏకవచన ప్రయోగం చేస్తే క్షమాపణ చెప్పవలసిందే. కానీ వెంకట రెడ్డి గారు ఎప్పుడూ కూడా, ఇప్పుడు ఈ సందర్భంలో కూడా ఎవరినీ ఏకవచన ప్రయోగం చేయలేదు. రికార్డులు కావాలంటే చూడండి.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచీ అలా అన్నది వెంకట రెడ్డి గారు కాదు. గోవర్ధన రెడ్డి గారు అన్న మాటలు)

మేడమ్ స్పీకర్:- ఐ విల్ వెరిఫై ది రికార్డ్స్..

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- రికార్డులలో ఉంటే వారే కాదు. మేము అందరమూ కూడా మా పార్టీ తరఫున క్షమాపణ చెప్పడానికి సిద్ధం. వారితో మేము విభేదించ వచ్చు కానీ ఏకవచనం చేయలేదు. దయచేసి సభను తప్పు దోవ పట్టించ వద్దని తమరి ద్వారా అందరికీ మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

ఇక్కడ ఉన్న అందరమూ కూడా ఎంతో గౌరవంతో ఉన్న వారమే. మీరు కానీ, మేము కానీ. ఏకవచనం చేసి ఉంటే క్షమాపణ చెప్పవలసిందే. దానిని మేము కూడా అంగీకరిస్తున్నాము.
సా. 5-10

శ్రీ పి. గోవర్ధనరెడ్డి:- అధ్యక్షా, ★★ వారు అని అన్నాను. దయచేసి రికార్డులు చూడండి. నా ఉచ్చారణ అది. వారు అలా తప్పు పడితే అది వారి తప్పే.

డా. పి. శంకర్రావు:- వారు కావాలని పుట్టిస్తున్నారు. గోవర్ధనరెడ్డిగారు అలా అనలేదు. రికార్డులు చూడండి.

(అధికార  పక్షం నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్:- మైకు ఇవ్వకపోతే ఏమి మాట్లాడినా రికార్డులలోకి రాదు. కూర్చోండి.

శ్రీ పై. రామకృష్ణుడు:- అధ్యక్షా, it is a very unfortunate situation. ఎందుచేతనంటే అప్పుడే సమయం గం 5-15 కావస్తున్నది. ఇది త్వరగా ముగించడం మంచిది. రికార్డులలోకి వెళ్లడానికి బహుశ మైకు లేనట్లున్నది. అన్నారో, లేదో తెలియదు కానీ రికార్డులలోకి వెడితే మనం రికార్డులు చూడవచ్చు.

మేడమ్ స్పీకర్:- నేను రికార్డులు వెరిఫై చేస్తాను.

(అంతరాయం)

డా. పి. శంకర్రావు:- స్పీకర్ రూలింగ్ ఇచ్చిన తరువాత కూడా మరల ఇది ఏమిటి అధ్యక్షా?

మేడమ్ స్పీకర్:- నేను రికార్డులు వెరిఫై చేస్తాను. నరసింహులుగారు దయచేసి ముగించండి.

శ్రీ ఎం. నర్సింహులు:- అధ్యక్షా, నేను వాస్తవంగా తెలంగాణా విషయంలో జరిగిన పొరపాట్లను గురించి చెబుతున్నాను. ఎవ్వరి గురించి నేను పట్టించుకోలేదు. మధ్యలో నాకు అడ్డం తగులుతున్నారు. నేను నాకు వుండే ఆలోచన క్లియర్‌గా చెప్పాను. మాధవరెడ్డిగారు, నేను ఇద్దరం కలసి రాజకీయాలు చేశాము. కలసి అభివృద్ధి చేశాము. రాజకీయాలలో విభేదాలు వచ్చి విడిపోవడం సహజం. ఎవ్వరైన ఎమయినా మాట్లాడుకోవచ్చు. ఎవరి గెలుపు కోసం వారు పాటుపడతారు. ఎవరి ప్రాంతాల అభివృద్ధి కోసం వారు పాటుపడతారు. ఎవరి ప్రాంతాలలో వారు వుండడమే తప్ప వ్యక్తిగతంగా మేము ఎప్పుడు కూడా శత్రువులము కాము. ఎన్నికలు అయిన తరువాత కుడా మేము ఇద్దరం కలసి జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నాము. ఇద్దరం కలసి మాట్లాడుకున్నాము. ఊరేగినాము. సభలు పెట్టుకున్నాము. వారికి బుద్ధి వచ్చేటట్లుగా ఒకసారి పేపర్లు తెచ్చి చూసుకోండి. అంతేకాదు గదా, వెంకటరెడ్డిగారు, గోవర్ధనరెడ్డిగారు మీకు ఇది న్యాయమా? నేను ఒక దళిత శాసన సభ్యుడిగా మాట్లాడుతున్నాను. నా వల్ల వోట్లు తెచ్చుకుని మీరు గెలిచి ఇవాళ ఈ సభలో ★★ అని మాట్లాడుతున్నారు. వచ్చేసారి మీకు డిపాజిట్లు వస్తాయోమో చూద్దురు గానీ.

(ప్రతిపక్షం నుంచి అంతరాయం)

శ్రీ కె. వెంకటరెడ్డి:- కాంగ్రెస్ పార్టీ వల్లనే నర్సింహులుగారు గెలిచారు.

శ్రీ ఎం. నర్సింహులు:-కాంగ్రెస్ చరిత్ర నీకు తెలుసు. 1983వ సంవత్సరం తరువాత నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ ఏ పరిస్థితిలో వున్నదో మీకు తెలియనిది కాదు. ఇవాళ వీరు ఊరేగుతున్నారంటే కూ దానికి కారణం ఏమిటో కూడా మీకు తెలియనిది కాదని మనవిచేస్తున్నాను. అట్టడుగు వర్గాల ప్రజలను , అణగారి వున్న ప్రజలను దోపిడీ చేసి , ఏ విధంగా మోసం చేసి మరల తెలంగాణా అనే నినాదం తోటి చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వాన్ని అస్థిరపరచి దోపిడీ చేయాలనే ప్రయత్నంలో వున్నారు. ఇది న్యాయం

కాదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. తెలంగాణా జిల్లాలో ఏ రంగంలో అన్యాయం జరిగిందో చెప్పండి. ఏ మూలకు అన్యాయం జరిగిందో చెప్పండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- రెండు నిమిషాలు అని ఇంతసేపు మాట్లాడడం ఏమి పద్ధతి? ఇది న్యాయమేనా?

(ప్రతిపక్షం నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్:- రెడ్యానాయక్‌గారు కూర్చోండి. నర్సింహులుగారు ముగించండి. ఇంకా మాట్లాడడానికి సభ్యులు వున్నారు.

శ్రీ ఎం. నర్సింహులు:- అధ్యక్షా, ఇవాళ తెలంగాణా జిల్లాల్లో ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు తప్ప ఒక వర్గం వారి దాహం తీర్చడానికి మాత్రం ప్రజలు సిద్ధంగా లేరు. అంతే కాదు, ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. కేంద్రంలో కానీ, రాష్ట్రంలో కానీ 30 సంవత్సరాలుగా అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో కేవలం తాబేదారు మాదిరి ఢిల్లీకి వెళ్లడం తప్ప ఏమి సాధించివచ్చారని అడుగుతున్నాను.దీనిలో కూడా బూర్గుల రామకృష్ణారావుగారు, కొండా వెంకటరంగారెడ్డిగారు, పి.వి. నర్సింహారావుగారు, మర్రి చెన్నారెడ్డిగారు, వెంగళరావుగారు, జె.వి. నర్సింగరావుగారు, అంజయ్యగారు, వీరంతా ముఖ్యమంత్రులుగా వున్నారు. గౌరవనీయురాలు ఇందిరాగాంధీగారు మన తెలంగాణా నుంచి పోటీ చేసి గెలిచారు. కనీసం ఆమె దగ్గర నుంచి కూడా పని చేయించుకోలేని అసమర్థులని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. దీనికి తోడు ఇవాళ తెలంగాణా జిల్లాల్లో వెనుకబడిన జిల్లాల విషయంలో ఒకటి చెబుతాను. ఇంజనీరింగ్ కాలేజీల విషయం చెబుతాను. అన్ని విషయాలు చెప్పాలంటే రెండు గంటల సమయం ఇచ్చినా చాలదు. మెదక్ జిల్లాలో 30 సంవత్సరాలలో ఒక్క ఇంజనీరింగ్ కాలేజీ లేదు. ఇప్పుడు మూడు ఇంజనీరింగ్ కాలేజీలు చంద్రబాబునాయుడుగారు తెచ్చారు. ఈ అయిదు సంవత్సరాల కాలంలో మూడు ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయి. ఇంతకు మునుపు మహబూబ్‌నగర్‌లో ఒక్క ఇంజనీరింగ్ కాలేజీ కూడా లేదు. ఇప్పుడు ఎనిమిది కాలేజీలు ఇచ్చారు. నల్గొండలో ఒక్క ఇంజనీరింగ్ కాలేజీ లేదు. ఇప్పుడు అక్కడ అయిదు ఇంజనీరింగ్ కాలేజీలు ఇచ్చారు. అదే మాదిరిగా నిజామాబాద్‌లో ఒక్క ఇంజనీరింగ్ కాలేజీ కూడా లేదు. ఇప్పుడు మూడు ఇంజనీరింగ్ కాలేజీలు ఇచ్చారు.ఆదిలాబాద్‌లో ఒక్కటి కూడా లేదు. ఈ రోజు నాలుగు ఇంజనీరింగ్ కాలేజీలు ఇచ్చారు. ఆర్థిక, రాజకీయ, ప్రాంతీయ అసమానతలను అన్ని రంగాలలో తీసి వేయడానికి, సామాజికంగా ముందుకు సాగడానికి 1983వ సంవత్సరం నుంచీ అభివృద్ధి మొదలుపెట్టబడింది. అభివృద్ధి అంటే ఏమిటో నేర్పింది తెలుగుదేశం ప్రభుత్వం అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ వారు ఎంత గొంతు చించుకున్నా ఈనాడు అందులో వున్న కొంత మంది సభ్యులకు నేను మనవిచేస్తున్నాను. ప్రత్యేక తెలంగాణా అనే ఆవేదన సరైనది కాదు. దీని వలన కొన్ని స్వార్థ శక్తులు వాళ్ల అవసరాల కోసం మాత్రమే మాట్లాడుతున్నాయి. వాటికి సహకరించవద్దని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ముఖ్యంగా తెలంగాణా జిల్లాల్లో వున్న మాకు తెలుసు అధ్యక్షా. సామాజిక న్యాయం , వాళ్లయొక్క దురహంకారం చూసావు గదా అధ్యక్షా. నన్ను సైతం ★★అని పిలిచే పరిస్థితి వచ్చింది. 20 సంవత్సరాలుగా నేను శాసన సభ్యుడిగా వుండి అన్ని రంగాలలో వాళ్లను తట్టుకుంటూ గెలిచి వస్తున్నాను. అది నా తప్పా? ఆలేరు ప్రజలు నన్ను గెలిపించి పంపిస్తున్నారు. నేను శాసన సభ్యుడిగా అందరికి సహకరించాను, సహాయం చేశాను. నేను ఎవరి దగ్గర ఆశపడ్డది ఏమీ లేదు. రాజకీయాలలో ఇవాళ ఒక్కటే చెబుతున్నాను. నేను మంచిగా మాట్లాడుతున్నాను.

(ప్రతిపక్షం నుంచి అంతరాయం)

ఒక విషయం వినండి. రాజశేఖరరెడ్డిగారిని ఏమీ అనడం లేదు. రాజశేఖరరెడ్డిగారు ఈ సభకు వచ్చి ఆయనకు తన రాజీనామే అవసరం వుంటే నేను రాజీనామా చేస్తానని మరొకసారి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ సభలో ప్రకటించమని చెప్పండి. ఆయనకు ధైర్యం వుంటే చెప్పమనండి.

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డి:- నా పేరు తీశారు కాబట్టి నన్ను మాట్లాడనియ్యండి మేడమ్. అధ్యక్షా, గౌరవ సభ్యులు నర్సింహులుగారు నన్ను ఉద్దేశించి , నేను 15 సంవత్సరాలు ఉల్టా, పల్టా కొట్టి అసెంబ్లీకి వచ్చానట. నర్సింహులుగారు గ్రహించాలి. నాలుగుసార్లు నేను శాసన సభ్యుడిగా ఎలెక్ట్ అయ్యాను. కాంగ్రెస్ పార్టీ నాకు ఒక్కటే సారి టికెట్ ఇస్తే నేను ఓడి పోయాను. రెండవసారి గెలిచి అసెంబ్లీకి వచ్చాను. నర్సింహులుగారిని నేను కోరుతున్నాను. ఆయన కాంగ్రెస్ పార్టీ టికెట్ మీద ఎన్నికై అసెంబ్లీకి రావడం జరిగింది. ఆయన ఈ విధంగా లీడర్‌ను తిట్టడం, మా అందరి మీద దుమ్మెత్తిపోయడం మంచి పద్ధతి కాదు. ఆయనకు ఏ మాత్రం ఆత్మగౌరవం అనేది వుంటే రాజీనామా చేసి మరల ఎలెక్ట్ కావాలని కోరుతున్నాను. ఇదే కాదు, ముఖ్యమంత్రిగారిని, మాధవరెడ్డిగారిని తిట్టను తిట్టు లేకుండా తిట్టారు. తరువాత మా చేత కూడా తిట్టించారు. ఇలాంటి వ్యక్తిన తెలుగుదేశంలో చేర్చుకోవడమే సిగ్గు చేటని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

సా.5.20

శ్రీ కె. వెంకటరెడ్డి: అధ్యక్షా, నాకు అవకాశం కావాలి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: ఆయన పేరు తెచ్చారు. ఎలా చేయండమ్మా.

మేడం స్పీకర్: ఐదు నిముషాలు మాట్లాడండి .

శ్రీ కె . వెంకటరెడ్డి: గౌరవ శాసనసభ్యులు నర్సింహులు గారు శాసనసభ్యులుగా ఎన్నికయినారు. ఎన్నికల ఫలితాలు తమకు తెలుసు. పన్నెండు మందిలో తొమ్మిది మంది కాంగ్రెస్ సభ్యులు వచ్చారు. ఆరోజు తెలుగుదేశం పార్టీలో వుండి వుంటే ఓడిపోయే వారు. నీకు మోరల్ వేల్యూస్ వున్నాయా? మేము అతని వల్ల గెలిచామట. మేము అతని వల్ల గెలిచామా? రాజశేఖరరెడ్డి గారి ప్రచారంతో , వారితో ఆలేరులో బహిరంగ సభ పెట్టించుకొని గెల్చిన నర్సింహులు రాజశేఖరరెడ్డిని తిట్టడం మంచిది కాదు. ఆయన నాలుగుసార్లు గెల్చినట్లు చెప్పారు. ఎక్కడ అధికారం వుంటే అక్కడకు పోవడం ఆయనకు అలవాటు. నర్సింహులు గారిని ఛాలెంజ్ చేస్తున్నాను. మరొకసారి వారు యిండిపెండెంట్‌గా గెలిచి రావాలని సవినయంగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారిని, మాధవరెడ్డి గారిని కలిపి వారు తిట్టినవి చదవమంటారా మేడం స్పీకర్? వింటే సభ్యులు నివ్వెరపోతారు, మాధవరెడ్డి గారి ఆత్మ ఘోషిస్తుంది. నేను నర్సింహులు గారిని కోరుతున్నాను. మా నాయకుడు రాజశేఖర రెడ్డి జోలికి పోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. మేము వారి చరిత్ర చెబుతాము. నర్సింహులు గారు సమస్యను ప్రక్క తోవ పట్టించాలని చూస్తున్నారు.

మేడం స్పీకర్: ఈ రకంగా మాట్లాడితే ఎవరికీ పర్మిషన్ యివ్వను.

శ్రీ కె. వెంకటరెడ్డి: ఆలేరులో బహిరంగ సభ పెట్టించారు. యస్‌యల్‌బిసి మీద వారి వ్యూ నాలుగు రోజుల్లో మారిపోయినట్లు వుంది. చంద్రబాబు నాయుడు గారు తెలంగాణాకు చాలా చేశారంటున్నారు. ఆయన అనవసరంగా మాట్లాడుతున్నారు. తెలంగాణాకు గత 50 సంవత్సరాలుగా అన్యాయం జరుగుతున్నది అనడానికి నిదర్శనాలు వున్నాయి.

మేడం స్పీకర్: మీరు ఎప్పుడు కంప్లీట్ చేస్తారు? త్వరగా ముగించండి .

శ్రీ కె. వెంకటరెడ్డి: తెలంగాణాకు అన్యాయం జరుగుతోంది. నల్గొండ జిల్లా విషయం ఒకసారి పరిశీలిస్తే ఎలాంటి నిర్లక్ష్యానికి, అన్యాయానికి గురి అవుతోందన్నది తెలుస్తుంది. యస్‌యల్‌బిసి ప్రాజెక్టును ఆరోజు 1979లో ఆలోచన చేశారు చెన్నారెడ్డి గారు. టన్నల్ ద్వారా పూర్తి చేయాలని ఎంతో ముందు చూపుతో శాశ్వత పరిష్కారం చేయాలనుకున్నారు. తరువాత 1983లో వచ్చిన ముఖ్యమంత్రి యన్. టి. రామారావు గారు హడావుడిగా ఒకటేసారి ఫౌండేషన్ స్టోన్ వేశారు.

( ఈ దశలో శ్రీ యం . నర్సింహులు తమకు మాట్లాడడానికి అవకాశం కావాలని కోరుతూ వెల్ లోకి వచ్చినిలబడ్డారు )

యస్‌యల్‌బిసి ఇప్పటికీ పూర్తి కాలేదు. నల్గొండ జిల్లా ప్రజలకు త్రాగునీటి కొరకు, సాగునీటి కొరకు రు. 300 కోట్లతో ఎస్టిమేషన్ వేశారు. కొన్ని గ్రామాలకు ఫ్లోరైడ్ లేని మంచినీరు యిచ్చే ప్రాజెక్టు యిది. తెలుగుదేశం ప్రభుత్వం వారు గత 15 సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు నత్తనడక నడుస్తోంది. మార్చి 2001 నాటికి బచావత్ అవార్డ్ రెవ్యూ వుంది.

( శ్రీ యం . నర్సింహులు నుండి ఇంటరప్షన్స్ )

శ్రీ వై. రామకృష్ణుడు: సభ్యుడిని తన సీటుకు వెళ్లవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను. వెల్‌లోకి రావడం మంచి సాంప్రదాయం కాదు. సీట్‌కు వెళ్లి కంక్లూడ్ చేస్తానంటే కంక్లూడ్ చేయనీయండి. ఆ తరువాత వెంకటరెడ్డి మాట్లాడతారు.

( శ్రీ యం . నర్సింహులు తన స్థానానికి వెళ్లి కూర్చున్నారు)

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: మాకు ఐదు నిముషాలు, వారికి అరగంట అవకాశం యిస్తారా?

మేడం స్పీకర్: దయచేసి అందరూ కూర్చోండి. ప్లీజ్, కంక్లూడ్.

శ్రీ కె. వెంకటరెడ్డి: అధ్యక్షా, ఒక్క నిముషం .

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: మేడం స్పీకర్, ఇది పద్ధతి కాదు. అమ్మా, దయచేసి వినండి .

మేడం స్పీకర్: తరువాత ఐదు నిముషాలు యిస్తాను, కూర్చోండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: ఒకరు మాట్లాడేటప్పుడు మరొకరిని మాట్లాడమనడం న్యాయమైనది కాదు. వీరిది అయ్యాక వారికి యిస్తే మాకు అభ్యంతరం లేదు. లెట్ హిం కంటిన్యూ. ఇదెక్కడి పద్ధతి? అధ్యక్షా, వినండి. నర్సింహులు గారుమాట్లాడుతూ వుండగా అర్థాంతరంగా వారి మైకు కట్ చేసి వెంకటరెడ్డి గారికి యివ్వడమే సరియైనది కాదు. వెంకటరెడ్డి

గారు మాట్లాడుతూ వున్నప్పుడు మంత్రిగారు ఏదో చెబితే నర్సింహులు గారు మాట్లాడడానికి యివ్వడం న్యాయమైన పద్ధతి కాదు. వెంకటరెడ్డి గారిని కంప్లీట్ చేయనీయండి. తరువాత అతనికి యివ్వండి .ఇది ఏమిటి? అక్కడ కొంచెం, యిక్కడ కొంచెం, ఇదేమి పద్ధతి?

మేడం స్పీకర్: అలా అడుగుతూ వుంటే యివ్వడం జరిగింది. ఇది మొదటిసారి కాదు. కంక్లూడ్ చేయండి .

శ్రీ జె. సి. దివాకరరెడ్డి: ఫస్ట్ టైమ్ ఇట్లా చూస్తున్నాము.

మేడం స్పీకర్: ప్రతిసారి నాకు యిలా సజెస్ట్ చేస్తే నేను చాలా సంతోషిస్తాను.

శ్రీ యం . నర్సింహులు: వాస్తవంగా ఒక ఆర్టికల్‌లో వచ్చిన విషయం విన్నవించాను. ఆర్టికల్ చదువుతూ వుంటే వీరు గుమ్మడి కాయల దొంగల్లాగా ఎందుకు భుజాలు తడుముకుంటారు? గతంలో జరిగిన చరిత్ర చూస్తే 400 మందిని బలితీసుకున్నారు. ఇదే నినాదాన్ని చంకలో పెట్టుకొని అధికారం లేదు కాబట్టి తిరిగి తెలంగాణా అంటున్నారు అనేది ప్రజలు అనుకుంటున్న విషయం . గోవర్ధనరెడ్డిగారు వయసులో పెద్దవారు. వారికి మర్యాద కొంత తెలుసని నేను అనుకుంటున్నాను. దళిత శాసనసభ్యుడిగా , ఇండిపెండెంట్‌గా గెలిచాను. అంతేకాదు, ప్రతిసారి గెలుస్తూ వస్తున్నాను నేను. పోయినసారి కాంగ్రెస్ పార్టీలో వుండి పోటీ చేస్తే 40 వేల మెజారిటీ పోయి 7 వేల మెజారిటీ వచ్చింది.అనేక రకాలుగా వీరికి సహాయం చేశాను. ఒక్క విషయం గమనించాలి. బయట ప్రాంతాలు తిరిగే అవసరం వచ్చినప్పుడు వారు ప్రతిసారి నన్ను తీసుకొని వెళ్లి వాడుకోవడమే గాక ★★ అని అనిపించుకునే పరిస్థితి వచ్చింది. తెలంగాణా ప్రత్యేకంగా గనుక వస్తే, 20 సంవత్సరాల కాలం ఎంఎల్‌ఏగా, మంత్రిగా కూడా చేసిన నన్ను ★★ అనడమే కాకుండా వారి చేతిల్లోకి అధికారం, రాజకీయం పోతే వెట్టి చాకిరీ చేయిస్తారు. అయ్యా, వెట్టి చాకిరి చేసే పరిస్థితి వస్తుంది. ఈ రాష్ట్రంలో వుండేటటువంటి బడుగు, బలహీనవర్గాలు, అట్టడుగు వర్గాల వారికి ఆ గతి పడుతుంది.

(ఇంటరప్షన్స్')

శ్రీ పి . గోవర్ధనరెడ్డి: ఆయన చెప్పింది ప్రూవ్ చేయమనండి.

శ్రీ యం . నర్సింహులు:అధ్యక్షా, నేను తెలంగాణా సంక్షేమం కోసం పోరాటం చేసే మనిషిని. తెలంగాణాలోని నల్గొండ జిల్లాలో 33సబ్ స్టేషన్స్ వుంటే యన్. టి. రామారావు గారి దయవల్ల 100 విద్యుత్ సబ్‌స్టేషన్స్ తెచ్చిన మనిషిని. ప్రతి వాడకు విద్యుత్ తెచ్చాను. ఎక్కడ అన్యాయం జరిగినా నర్సింహులు పిలుపు యిచ్చే మనిషి, నన్ను పట్టుకొని వారు అలా అంటున్నారు. దళిత స్పీకర్‌గా మహిళగా మీరు వుండగా నాకు అన్యాయం జరుగుతే ఎవరికి చెప్పుకోవాలి అధ్యక్షా. నేనే చెప్పుకోలేని పరిస్థితి వస్తే ఈ రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణా వస్తే ఊడిగం చేయవలసిన పరిస్థితి వస్తుంది. అట్టడుగు వర్గాలు ఊడిగంచేసే పరిస్థితి వస్తుంది. తెలంగాణా వారికి మనవి చేస్తున్నాను.

**సా.5.30**

స్వార్థం కోసం, తెలంగాణా జిల్లా కావాలంటున్నారు.వాళ్లు పరిపాలించిన ఈ 30 సంవత్సరాల్లో వాళ్లు ఏమి సాధించారు?

(అంతరాయం)

1983లో ఎన్..టి.రామారావుగారు ముఖ్యమంత్రి కాగానే పటేలు, పట్వారీ విధానాన్ని రద్దు చేశారు. సగం పీడ పోయింది అనుకొని ప్రజలు పండుగ చేసుకొన్నారు. ఇప్పుడు చంద్రబాబునాయుడుగారిని అడుగుతున్నాను, వి.ఎ.ఓలను వేరే కార్యక్రమాలకు ఉపయోగించుకోండి, ప్రజల్ని రాక్షసులుగా కాల్చుకొని తింటున్నారు. చెన్నారెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మళ్లీ వాళ్లను తెచ్చిపెట్టాడు. ..

శ్రీ పి.గోవర్ధన్‌రెడ్డి: ఆయన ఎన్ని గంటలు అంటే అన్ని గంటలు మాట్లాడవచ్చా? Is it the way to conduct the House? This is clear discrmination .

డా.పి.శంకర్‌రావు: మమ్మల్ని తిట్టడానికే ఆయనకు మైక్ ఇచ్చినట్లుగా ఉంది. వెనుకబడిన ప్రాంతాల గురించి మాట్లాడమని చెప్పండి.

మేడమ్ స్పీకర్: నేను వెంకటరెడ్డిని పిలిచాను.

శ్రీ కె.వెంకటరెడ్డి : అధ్యక్షా, వెనుకబడిన ...

(శ్రీ ఎం నరసింహులు నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ కె.వెంకటరెడ్డి: అధ్యక్షా, తెలంగాణ ప్రాంత ప్రజానీకం గురించి ఒకటే చెప్పదలచుకొన్నాను. ఆనాడు చెన్నారెడ్డిగారు టన్నెల్ ద్వారా ఎస్ఎల్‌బిసి ని పూర్తి చేయాలని చెప్పి, దానికి సంబంధించిన అన్ని సర్వేలు చేపట్టడం జరిగింది . ఎస్ఎల్‌బిసి వల్ల నల్గొండ జిల్లాలో 3 లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు, త్రాగునీరు అందించాలనుకొన్నారు. అయితే ఈనాడు జిల్లా ప్రజలంతా ఒకటే కోరుతున్నారు, సాగునీరు లేకపోయినా కనీసం త్రాగునీరు అయినా ఇప్పించమని కోరుతున్నారు . ఎందుకంటే ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నల్గొండ జిల్లాలోని భూగర్భజలమంతా ఫ్లోరిన్ మయం . మీ ద్వారా ఒకటే అడుగుతున్నాను ఈ ప్రభుత్వాన్ని– మీరు ఎప్పుడూ చూసినా మాది హైటెక్ గవర్నమెంట్ అంటూఉంటారు. అయ్యా, నువ్వు తెలంగాణ ప్రాంతానికి ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకొని రాకపోయినా, కనీసం నల్గొండ జిల్లా ప్రజలకు త్రాగునీరు అయినా ఇప్పించు.మేము ఏ హాస్పిటల్‌కు వెళ్లినా, రోగులు కలుషితనీళ్లు త్రాగడం వల్లే అనేక జబ్బులతో బాధపడుతున్నామని కాబట్టి మంచినీళ్లు ఇవ్వమని అంటున్నారు. అదే విధంగా అనేక గ్రామాల్లో తిరుగుతుంటే, ప్రజలు సాగునీరు లేకపోయినా, త్రాగునీరు అయినా ఇప్పించమని కోరుతున్నారు. ఏ ప్రభుత్వాలు ఏమీ చేయలేదంటున్నారు. మా ప్రక్కనే నాగార్జునసాగర్ ఉంది. కృష్ణానది ఉంది. అయినా త్రాగడానికి నీళ్లు లేవు. ఇటీవల బిల్ క్లింటన్ వచ్చినపుడు, ఐ.టికి వెళ్లే ముందు త్రాగడానికి మంచినీళ్లు అయినా ఇప్పించాలని అన్నారు. కాబట్టి మీరు కనీసం ఒకసారి అయినా నల్గొండ జిల్లా ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచినీటి గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ఆ మధ్య సి.ఎం .గారు మా తిరుమలగిరికి వచ్చినపుడు హడావుడిగా తిరిగి, ఎస్.ఆర్.ఎస్.పి.స్టేజ్ 2 గురించి చెప్పారు, కాని ఇంతవరకు డబ్బులు కేటాయించలేదు. ఖర్చు పెట్టలేదు.

మా నల్గొండ జిల్లాలో అనేక ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఇటు హైదరాబాద్ బార్డర్ మొదలుకొని, అటు విజయవాడ బార్డర్ వరకు దాదాపు 17 సిమెంట్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఇంకా పెద్ద పెద్ద కంపెనీలున్నాయి. వాటన్నింటిలోనూ, మా నల్గొండ జిల్లా వాసులకెవరికి ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. నల్గొండ జిల్లాలో చదువుకొన్న యువతీయువకులున్నారు, టెక్నికల్‌గా క్వాలిఫైడ్ అయిన వాళ్లున్నారు. వారందరినీ కేవలం ఆ ఫ్యాక్టరీల గోడలు కట్టేందుకు కూలీలుగానే తీసుకొన్నారు తప్ప ఇంజనీర్లుగా గాని, టెక్నికల్

ఉద్యోగాలు గాని ఇవ్వలేదు. ఈ రోజు తెలంగాణ ప్రాంతం వెనుకబడటానికి ఇవన్నీ కారణాలే. మీరు కావాలని ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నారు. మీరు మా దగ్గరకు వచ్చి ఫ్యాక్టరీలు కడుతుంటే, మా భూముల్ని అతి చౌకధరలకు ఇస్తున్నాం, మా నీళ్లు ఇస్తున్నాం కాని మమ్మల్ని కూలీలుగానే చూస్తున్నారు. మీరు కోట్లాది రూపాయాల నల్లధనం సంపాదించుకంటున్నారు. కనీసం మీ కాంపౌండ్‌ల్లోకి కూడ రానివ్వడం లేదు. ఆ విధంగా మీ మేనేజర్లు, ఎం .డి.లు వ్యవహరిస్తున్నారు. మా వాళ్లను కేవలం బాసన్లు తోమడానికి, వంట చేయడానికే ఉపయోగించుకొంటున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారి హెరిటేజ్ కంపెనీ కూడ నా స్వంత మండలంలో నా స్వంత ఊరులో ఉంది. మా భూమిని ఇచ్చాం, మా నీళ్లు ఇచ్చాం`కాని అందులో ఏ ఒక్కరికీ కూడ మా నల్గొండ జిల్లా వాసులకు ఉద్యోగం ఇవ్వలేదు. ఇవన్నీ మీరు చేసినవి కావా అని అడుగుతున్నాను. అందువల్లే సెపరేట్ తెలంగాణ కావాలని కోరకొంటున్నాం . గతంలో అమాయక విద్యార్థులు ఎంతో మంది ఈ యాజిటేషన్‌లో చనిపోయారు. ఈసారి మాత్రం మాలాంటి యువ శాసనసభ్యులం ఆత్మాహుతి చేసుకొని అయినా ఈ తెలంగాణ రాష్ట్రం సాధిస్తాం అని తెలియచేసుకొంటున్నాను. మాకు కావలసిందల్లా , మేము ఫ్లోరీన్ వాటర్ త్రాగుతున్నాం , అందువల్ల 30 ఏళ్లకే ముసలివాళ్లం అయిపోతున్నాం, కాబట్టి మా జిల్లా వాసులకు పిల్లను గాని, పిల్లాడిని గాని ఇవ్వడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. కాబట్టి మా అందరికీ మంచినీరు అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి. చివరగా మిమ్మల్ని కోరేది మా ఆవేదనను అర్థం చేసుకోండి. మీరు ఎప్పుడూ చూసినా 24 గంటలు కష్టపడుతున్నానని చెపుతుంటారు. కాబట్టి మీరు 24 గంటలు పనిచేసి మీ ఆరోగ్యాన్ని కరాబు చేసుకోకండి. చిన్న రాష్ట్రాలు అయితే పరిపాలించడానికి వీలుగా ఉంటుంది. మీ ఆరోగ్యమూ కరాబు కాదు. మీ ఆరోగ్యం గురించే చెపుతున్నాం . సాగునీరు ఇవ్వలేకపోయినా కనీసం మంచి నీరు అయినా ఇవ్వండి. గతంలో ఎస్ఎల్‌బిసి ని స్టార్ట్ చేసినపుడే, తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. దానికి ఎన్నో వందల కోట్ల రూపాయలు కేటాయించి, దానిని పూర్తి చేసి, ఈరోజున మద్రాసు నగరానికి నీరు ఇస్తున్నామని చెప్పుకొంటున్నారు. కాని ఎస్ఎల్‌బికి నిధులు కేటాయించలేదు,దానిని ఇంతవరకు పూర్తి చేయలేదు. ఇది తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కాదా, సవతి తల్లి ప్రేమ కాదా అని అడుగుతున్నాను. కాబట్టి ఇవన్నీ రాబోయే విపరీత పరిణామాలకు దారితీసే ప్రమాదం ఉంది. ఇప్పుడు కాకపోయినా మా తరువాత వచ్చే తరం అయినా మిమ్మల్ని విడిచిపెట్టరు. మిమ్మల్ని క్షమించబోరు అని మీకు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ బి. జనార్దన్: అధ్యక్షా, ఈరోజున తెలంగాణ ప్రాంతాభివృద్ధి తోపాటు, రాయలసీమ గాని, అటు కోస్తా ఆంధ్రలో కాని వెనుకబడిన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కొరకు సమగ్రంగా చర్చించి, వాటిని డెవలప్ చేసేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోదలచిన చర్యల గురించి చర్చించేందుకుగాను ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు గాను ముందుగా మీకు ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను.

అధ్యక్షా, మీకు తెలియంది కాదు, స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినప్పటికీ, దొంగా దొంగే అన్నట్లుగా ఈ కాంగ్రెస్ పార్టీ 35 సంవత్సరాలపాటు పరిపాలించి, ఈనాడు మళ్లీ తెలంగాణ రాష్ట్రమని, అదే విధంగా వెనుకబడిన ప్రాంతాలు ఇంకా అభివృద్ధి చెందలేదని చెపుతూ మాట్లాడటం చాల శోచనీయం

సా.5.40

అధ్యక్షా, ఈనాడు కాంగ్రెసు పార్టీ వారు చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ వచ్చేక వాస్తవంగా గ్రామాలలో జిల్లాలలో మండలాలలో కాంగ్రెసు పార్టీ అన్ని రంగాలలో బలహీనమై పోయింది. కనీసం వారికి జెండా పట్టుకోడానికి కూడా కేడరు లేక కొట్టుమిట్టాడుతున్నారు. పైగా వాళ్ల నాయకునిపైన అసమ్మతితో సెపరేట్ తెలంగాణా కావాలని మాట్లాడటం దురదృష్టకరం . ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని నిజంగా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు దాదాపు 5 సంవత్సరాలూ రోజుకి 18 గంటల పాటు పనిచేస్తూ, తెలంగాణా ప్రాంతం పైన దృష్టిని

సారించి, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతమైన ఆదిలాబాదును ఆదర్శజిల్లాగా ప్రకటించి, దాదాపు రూ.700 కోట్లు కేటాయించి వైద్యం, ఇరిగేషను, ఎడ్యుకేషను, విద్యుత్తు వంటి అనేక రంగాలకు డబ్బు కేటాయించారు. 1994కి ముందు ఇరిగేషను 80 వేల ఎకరాల ఆయకట్టు ఉంటే, ఈనాడది దాదాపు 2 లక్షల 50 వేల ఎకరాలుగా ఆదిలాబాదులో తేగలిగేరు. కాంగ్రెసు నాయకులు, ఇతర పార్టీల వారు కొన్ని చెబుతున్నారు, ఏం డెవలప్ అయిందని. ఈనాడు ఆదిలాబాదు శాసనసభ్యులు ఉన్నారిక్కడ. ఆదిలాబాదుతో సహా తెలంగాణా జిల్లాలకు ఒక ప్యాకేజీ సిస్టంను తయారు చేసుకుని, వరల్డుబ్యాంకు, నాబార్డు నిధులు తీసుకువచ్చి డెవలప్ చేస్తున్నారు. అందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇరిగేషను డెవలప్ చేయడానికి దాదాపు ఇప్పటికే గొల్లవాగు ప్రాజెక్టు, బోత్ ప్రాజెక్టు, నీలవాయివాగు ప్రాజెక్టు, తుంతుంగ వాగు ప్రాజెక్టులు గోదావరి వినియోగ అథారిటీ రిపోర్టులో ఉన్న వాటిని డెవలప్ చేసి తెలంగాణాలో ఇరిగేషనుపరంగా ముందుకుపోవడం జరుగుతోంది. తెలంగాణాలో నదులున్నాయి. గోదావరి, పెన్‌గంగ, ప్రాణహిత ఉన్నాయి. వాటికి ఎత్తిపోతల పథకాలు చేపడితే, వ్యవసాయరంగం బాగుపడి ముందుకు పోయే అవకాశం ఉంటుంది.

కమ్యూనికేషను తీసుకుంటే రోడ్డు సౌకర్యం కొరకు ఆదిలాబాదు జిల్లాలో దాదాపు ఇప్పటికే రూ.147 కోట్లు కేటాయించడం జరిగింది. డెవలప్‌మెంటు చాలా స్పీడుగా సాగుతోంది. ఆ విధంగా ఆదిలాబాదు జిల్లాలో రూ.147 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఇంతే కాకుండా తెలంగాణా ప్రాంతంలో ఆదిలాబాదు వెనుకబడిన, మారుమూల గిరిజన ప్రాంతం కనుక దీనికి అదనంగా మరింత కేటాయించవలసిందిగా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇదే కాకుండా హెల్త్ విషయం తీసుకుంటే ఆదిలాబాదు జిల్లాలో దాదాపు 33 పిహెచ్‌సి సెంటర్ల బిల్డింగ్సు నిర్మాణం పూర్తి చేసుకుని వాటిలో డాక్టర్సు నియామకం కూడా జరిగింది. 100 పడకల ఆసుపత్రులను 250 పడకల ఆసుపత్రులుగా చేసి, రూ.20 వేల కోట్లతో హెల్తు డిపార్టుమెంటును ముందుకు తీసుకుపోవడం జరిగింది. కొంతమంది డాక్టర్సుకు పోస్టింగు ఇచ్చినప్పటికీ వారు జాయిన్ కావడం లేదు. ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆదిలాబాదు కోసం డాక్టర్సుతో బాటు పారామెడికల్ స్టాఫ్ కోసం ఒక స్పెషల్ నోటిఫికేషను ఇచ్చి, ఆ జిల్లాలో పని చేయడానికి ఇన్‌సెంటివ్సు ఇచ్చి చేయండి. ట్రైబల్ జిల్లాలో హెల్తు విషయంలో తగిన విధంగా పనిచేసే వారిని నియమించడానికి దీని ద్వారా అవకాశం ఉంటుంది.

ఇక ఎడ్యుకేషను విషయానికొస్తే, ఈనాడు తెలంగాణాలో దాదాపు 36 శాతం లిటరసీ ఉంది. హైదరాబాదు, సికిందరాబాదులను తప్పిస్తే అది 33 శాతం అయ్యే పరిస్థితి ఉంది. ఆంధ్రలో 54 శాతం, రాయలసీమలో 44 శాతం ఉన్నట్లు 91 సెన్సెస్ తెలుపుతోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేసేదేమిటంటే తెలంగాణా ప్రాంతంలో ఉన్న కార్పస్ ఫండ్ విధానానికి మినహాయింపు ఇస్తే, దీని వల్ల తెలంగాణాలో ఎడ్యుకేషను వచ్చే అవకాశం ఉంది. 7వ తరగతి నడపాలన్నా, 10వ తరగతి ప్రారంభించాలన్నా కార్పస్ ఫండు చెల్లించాలి. దయచేసి ముఖ్యమంత్రి గారిని కోరేది, 7 నుంచి 10 వతరగతి వరకూ కార్పస్ ఫండు సిస్టంను తీసివేస్తే, నిరుద్యోగులు ప్రైవేటు స్కూల్సు స్టార్టు చేసి విద్యార్థులకు విద్యనందిస్తారు. ఈనాడు డిఎస్‌సి కాల్‌ఫర్ చేశారు. దీని వల్ల మారుమూల ప్రాంతాలలో పాఠశాలలు ప్రారంభించే అవకాశం ఉంది. ఆదిలాబాదులో 4 వేల స్కూల్సు ప్రారంభించబడే అవకాశం ఉంది. టీచర్సును వెంటనే పోస్టు చేసి, మారుమూల ప్రాంతాలలో వారు పనిచేసే విధంగా చూడాలి. అదే విధంగా చాలా జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు ప్రభుత్వం మంజూరు చేసింది. గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన కాలేజీలకు బిల్డింగ్సు లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాగే లెక్చరర్సు కూడా లేరు. ముఖ్యమంత్రి గారు దీనిపైన ఆలోచించి లెక్చరర్సు పోస్టులను భర్తీ చేస్తారని విజ్ఞప్తి చేస్తున్నాను.

తర్వాత హౌసింగు విషయంలో మన రాష్ట్రం దేశంలోనే ముందడుగులో ఉన్నాం . పక్కా ఇళ్లు కట్టించాలనే ఉద్దేశంతో ఇళ్ల రూఫ్‌లకు శ్లాబ్ సిస్టంను ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. అయితే ఆదిలాబాదు జిల్లాలో శ్లాబులను కట్టుకోలేక అందరూ టైల్సుతో కట్టుకుంటున్నారు. స్టేట్‌వైడ్ కాకుండా ఆదిలాబాదుకు మాత్రం టైల్సుతో కట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఈనాడు సింగరేణి బొగ్గు గనులు తెలంగాణా ప్రాంతంలో ఉన్నాయి. దాదాపు లక్షా 20 వేల మంది వర్కర్సు దీనిలో పనిచేస్తున్నారు. వారికి వేజ్ బోర్డు లేక ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యమంత్రి గారు వేజ్‌బోర్డును ఏర్పాటు చేసి వర్కర్సుకు సహకరించాలని ప్రధానమంత్రి గారికి లెటర్ రాశారు. ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను, మన హౌస్ నుంచి ఒక రిజల్యూషను పాస్ చేసి పంపించాలని. నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ కె. సత్యనారాయణ గౌడ్ (చొప్పదండి) :- అధ్యక్షా, ఈరోజు తెలంగాణా వెనుకబడినతనం గురించి చర్చ జరుగుతూవుంటే దురదృష్టవశాత్తు సభలో పర్సనల్ విషయాలకు పోతున్నారు. దానికి చింతిస్తున్నాను. వ్యక్తిగతంగా పోకుండా ఈ తెలంగాణా జిల్లాల వెనుకబడినతనం గురించి హరిబాబు గారు చాలా చక్కగా చెప్పారు. కాంగ్రెసు పార్టీ బాధ్యత వహించాల్సి ఉందని వారన్నదానితో నేను ఏకీభవిస్తున్నానని సభాధ్యక్షులుగా తమకు చెబుతున్నాను. గతంలో ఉన్న ముఖ్యమంత్రుల పుణ్యామా అని తెలంగాణా వాళ్లం చాలా నష్టపోయాము. ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన ఈ 12 సంవత్సరాలలో మన ముఖ్యమంత్రి గారు 5 సంవత్సరాలున్నారు. ఈ ముఖ్యమంత్రి గారు చేపట్టిన ఈ పరిపాలనవల్లనే తెలంగాణా వెనుకబడి ఉన్నదని అతిశయోక్తి చెప్పడానికి నేను సిద్ధంగా లేను. నేను రెండు ఉదాహరణలు చెప్పదలచుకున్నాను. గతంలో నాగార్జునసాగరు కంటే ముందు ఆంధ్ర, హైదరాబాదు రాష్ట్రంలో పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం 7 లక్షల 95 వేల ఎకరాలు తెలంగాణాకు సాగుకు సిద్ధంగా ఉండే ప్రణాళికను తయారుచేసి, ఆంధ్రకు 2 లక్షల 5 వేల ఎకరాలు చేస్తే, అది తర్వాత తెలంగాణాకు 3,19,645 ఎకరాలు వస్తే, ఆంధ్రకు 2 లక్షలకు బదులు 6 లక్షల 80 వేల 355 ఎకరాలయింది. ఈ ఒక్క ఉదాహరణ చాలు, తెలంగాణాకు ఎంత అన్యాయం జరిగిందో. ఈరోజు ఆంధ్రను విమర్శించాలని చెప్పడం లేదు. తెలంగాణాలో వెనుకబడినతనం ఉంది. తెలంగాణాలో నక్సలైట్ల సమస్య ఉంది. దళితవర్గాల పోరాటాలు, అట్టడుగు వర్గాల పోరాటాలు ఉన్నాయి. వ్యవసాయంలో ఈరాష్ట్రంలో 68.2 శాతం ఆధారపడి బ్రతుకుతున్నారు. గతంలో విజన్ 2020లో అగ్రికల్చర్ మినిస్టరు గారికి మెట్ట ప్రాంతాల సమస్య గురించి చెప్పాము. వివక్షతకు రైతులు గురవుతున్నారు. కాలువలు వచ్చే ప్రాంతాలలో ఎకరానికి లక్ష నుంచి 2 లక్షల వరకూ ప్రభుత్వం ఖర్చు చేసింది. మెట్ట ప్రాంతంలో ఉన్న రైతులు ఒక బావి తవ్వుకోవాలంటే లక్షా, రెండు లక్షలు ఖర్చు చేస్తున్నాడు. కరెంటు, తదితర ఖర్చులతో కలిపి రూ.30 వేలు, 40 వేలు ఎకరానికి వడ్డీలు మొదలైన వాటి రూపంలో నష్టపోతున్నాడు. రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులకు భంగం కలుగుతోంది. ఇంగ్లీషు వాడి నుంచి పరిపాలన తీసుకున్నపుడు ఈ దేశంలో కూడు గుడ్డ వంటి వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చాము.

సా 5 .50

ఈ విషయంలో మనం ఫెయిల్ అయ్యాము . తెలంగాణాలో ఈనాడు 30 శాతానికిపైగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం తెలుస్తున్నది . గ్రామీణ ప్రాం తాలలో ఎక్కువగా బలహీనవర్గాల వారు దళితులు వున్నారు, వారి సంక్షేమం కోసం మనం పనిచేయాలంటే వ్యవసాయాన్ని ఉధృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది .వ్యవసాయదారుడు బాగున్నపుడే వ్యవసాయకూలీ కూడా బాగుంటాడు . వారిలో ఎక్కువగా బడుగు బలహీన దళితులే ఎక్కువగా వున్నారు . ఇచ్చంపల్లి వరదకాలువ సిడబ్ల్యుసి ఆమోదం పొందిన ఈ పథకానికి ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు . సభ్యులనందరికీ పిలిచి మాట్లాడుతామని అన్నారు . ఈరోజు ఇచ్చంపల్లి బహుళార్థసాధక ప్రాజెక్టు దీనికి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లతో సంబంధం వుంది . దీనివలన ముంపుకు గురౌతామని ఆ

రెండు రాష్ట్రాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు . దాని ఎత్తు తగ్గించితే తెలంగాణా ప్రాంతంలో 30 లక్షల ఎకరాలు సాగుకావడానికి అవకాశం ఉంది . మాజీ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావుగారు తమ రిపోర్టులో కూడా ఈ విషయాన్ని పొందుపరచడం జరిగింది . ఎన్‌టిపిసి ద్వారా 1 లక్ష 27 వేల ఎకరాలకు లోకలైజేషన్ ఇవ్వాలంటే మరి దానిని ఎలక్ట్రిసిటీ వారికి ఇచ్చారు, దానివలన రైతులకు నష్టం జరగకుండా నీళ్ల ఇస్తామని చెప్పారు . మంథని, మేడారం ప్రాంతంలో 20 వేల ఎకరాలకు నీళ్ల అందకుండా రైతులు ఇబ్బంది పడుతున్నారు . మనం పొందుపరచుకున్న హక్కులను మనం గౌరవించకపోతే, రాజ్యాంగంపై నమ్మకం పోయే పరిస్థితి వుంటుంది . తెలంగాణాలో వెనుకబాటుతనం పోవాలంటే అగ్రికల్చర్‌కు సంబంధించిన ప్రాజెక్టులను ప్రారంభం చేయాల్సిన అవసరం ఉంది . మొన్న ఆర్‌టిసి, ఎలక్ట్రిసిటి రిక్రూట్‌మెంట్స్ జరిగాయి . ఇందులో తెలంగాణా ప్రాంతీయులకు 10 శాతం కూడా ఉద్యోగాలు దొరకలేదు . ఎప్పుడూ తెలంగాణా మోసపోతూనే వుంది . దానికొరకు ఈరోజు ప్రత్యే క తెలంగాణా కావాలని కోరుతున్నాము తప్ప దీనిని అడగడం నేరం అనేవిధంగా మాట్లాడుతున్నారు . రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ సమగ్రతను, హక్కులను కాపాడుకోవడానికి పోరాటం చేస్తున్నాము. తెలంగాణాకు న్యాయం జరగాలని కోరుకొంటున్నాము . ఇంకొక విషయం కూడా గమనించినపుడు కోస్తా ఆంధ్రకు సాగునీరు 13 లక్షల 12 వేల హెక్టారులకు ఇస్తుండగా, రాయలసీమకు 1 లక్ష 47 వేలు, తెలంగాణాకు 2 లక్షల 60 వేలు ఇవ్వడం జరుగుతున్నది . వీటిని గమనించినపుడు రాయలసీమ, తెలంగాణా కు ఏవిధంగా అన్యాయం జరుగుతున్నదో గమనించి బాధపడుతున్నాము . కొత్తగా శాసనసభ్యులం అయినవాళ్లం దీనిని చూచినపుడు మాకు చాలా బాధ కలుగుతుంది . దీనికి కారణం తెలుగుదేశం ప్రభుత్వం అనడంలేదు . మా పుణ్యాత్ములు చేసిన పాపాలను ఈరోజు మేము అనుభవిస్తున్నాము . తెలంగాణా కావాలంటే ఇక్కడున్న సభ్యులు కొంతమంది వెకిలిగా చెకిలిగా మాట్లాడుతున్నారు ఇది మంచి పద్ధతి కాదు . అందరం కలసిమెలసి వుందాము . రేపు తెలంగాణా ఏర్పడే పరిస్థితి ఉత్పన్నం అయినప్పుడు మీరేమీ చేయలేరు మేమేమీ చేయలేము . ముఖ్యంగా మెట్టప్రాంతాలకు న్యాయం జరగడంలేదు, తెలంగాణాకు న్యాయం జరగడంలేదు, రాయలసీమకు న్యాయం జరగడంలేదు . రాజ్యాంగం ప్రసాదించిన నైతికహక్కులను విమర్శించే హక్కు ఎవరికీ లేదని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తూ మా ప్రాంతం కరీంనగర్ జిల్లా ఉత్తర తెలంగాణాలోని సెంట్రల్ ప్లేస్‌లో వుంది . అక్కడ వరద కాలువ గురించి అందరికీ తెలుసు . దానికి సిడబ్ల్యుసి అనుమతి కూడా లభించింది . దయచేసి ఇచ్చంపల్లి ప్రాజెక్టు తీసుకుంటే మీకు పేరు వస్తుంది . చరిత్రలో ఎవరు ఏమిచేశారు, ఎవరు అభివృద్ధి చేశారనేది ఎప్పటికీ లిఖించబడే వుంటుంది . న్యాయం జరగకపోతే ముఖ్యమంత్రిగారిని కూడా విమర్శించే స్థాయిలో వున్నాము . మీరు చేస్తే చరిత్ర మిమ్ములను జ్ఞాపకం చేసుకుంటుంది . దయచేసి మీరు ఇతర కార్యక్రమాలు, ప్రచారం కట్టిపెట్టి ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకున్నప్పుడు మా సంపూర్ణమయిన మద్దతు వుంటుంది . అభివృద్ధి బాటలో అందరం కలిసి సాగుదాము . మరొకసారి చేతులెత్తి నమస్కారం చేస్తూ, ఇరిగేషన్ ప్రాజెక్టులపైన శ్రద్ధ తీసుకోవాలని కోరుకొంటున్నాను . ఈ డబ్బాలు కొట్టేవారి వలన ప్రభుత్వం నడవదు . దయచేసి డబ్బాలు కొట్టేవారి మాటలు నమ్మవద్దని కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను .

**శ్రీ సుద్దాల దేవయ్య** : అధ్యక్షా, కోస్తా ఆంధ్రలో కొన్నిప్రాంతాలు తెలంగాణా, రాయలసీమ వెనుకబడి వున్న మాట వాస్తవం . తెలంగాణాలో ఇప్పుడిప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కొందరు కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు సభాముఖంగా చెప్పడం జరిగింది . ఈ వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకనిధులు కేటాయించి, గోదావరి జలాలు తెలంగాణా రైతాంగానికి అందించేవిధంగా వ్యవసాయానికి తోడ్పడాలనీ, వరదనీటి కాలువ ఎలైన్‌మెంట్ మార్చి ఎగువమానేరులో నీరు వదిలేవిధంగా చేయాలి . ఈవిధంగా చేసినపుడు సిరిసిల్ల డివిజన్ మాత్రమే కాకుండా ఇతర జిల్లాలకు కూడా నీరు అందించే అవకాశం ఉంది .

ఈరోజు ఒక బాధాకరమయిన విషయం మీకు మనవిచేయదలచుకున్నాను . గోవర్థన రెడ్డిగారు ఒక దళితుణ్ణి ఉద్దేశ్యపూర్వకంగా అవమానపరచడం జరిగింది . కాంగ్రెస్‌వారికి దళితులను అవమానపరచడర కొత్తేమీ కాదు . గత 30 సంవత్సరాల నుండి దళితుల వోట్లతో రాజ్యాధికారం చెలాయించుతూ, దళతులను గ్రామానికి దూరంగా నాలుగు వందల రూపాయలు, ఎనిమిది వందల రూపాయల గుడిసెలలో అంటరానివారుగా చూచిన విషయం ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను . గోవర్థన రెడ్డిగారు మైక్‌లేకుండా మాట్లాడారు, అది రికార్డులలోకి వెళ్లింది వెంటనే రికార్డులు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను .

MADAM SPEAKER: I will verify the records.

శ్రీ **పి . కిష్టారెడ్డి** ః అధ్యక్షా, నిర్లక్ష్యం చేయబడిన తెలంగాణా గురించి 1956 లో ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత ఎంతో ఆశ పెట్టుకున్నాము . ఎందుకంటే పాలకులు విశాలాంధ్ర వచ్చిన తరువాత వెనుకబడిన ప్రాంతమయిన తెలంగాణాను చాలా పెద్దచూపు చూచి, అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని ఆశించాము . 40 సంవత్సరాలు గడిచిపోయింది . నేను డీటెయిల్స్ లోకి పోకుండా మాట్లాడుతాను . ఒకటి చెప్పదలచుకున్నాను . 1956 లో పార్టీషన్ తరువాత కాంగ్రెస్ పాలకులు గానీ, నాయకులు గాని ఏపార్టీ పాలకులు గానీ వ్యవసాయరంగంను ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతంలో నిర్లక్ష్యం చేశారని ప్రభుత్వదృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను . మెదక్ జిల్లా రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతం . రాష్ట్రం మొత్తం మీద 35 శాతం ఫ్లో ఇరిగేషన్ ఉంటే అందులో 17 శాతం మా జిల్లాలోనే వుంది . 1,2 మీడియం జరిగేషన్ ప్రాజెక్టులు తప్ప ఏమీ లేవు . వ్యవసారుం బావులపైన, బోర్ల పైన ఆధారపడి చేస్తున్నాము . దాని గురించి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బోర్లు, బావులు త్రవ్వుకుంటే దానికి కరంటులేని పరి స్థితి వుంది . చాలా వెనుకబడిన ప్రాంతం, చాల ఇంబ్యాలెన్సెస్ వున్నాయి . ఇరిగేషన్ కాకుండా ఎడ్యుకేషన్, మెడికల్, ట్రాన్స్‌పోర్టు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రిసిటీ, ఇండస్ట్రీలు అన్నింటిలో వెనుకబడి వున్నాము . అయితే ఆంధ్ర వేరు కాదు, తెలంగాణా వేరుకాదు, మేము వేరు కాదు అంతా అన్నదమ్ములమని భావిస్తున్నాము . మాప్రాంతం పేరుమీద సెంట్రల్ గవర్నమెంట్ నుండి కానీ బయటనుండి కానీ కోట్ల రూపాయలు తెచ్చి ఖర్చుమాత్రం వేరేవైపుకు మళ్లించడం జరుగుతోంది . మేము ఈ 46 సంవత్సరాలుగా చాలా ఓపిక పట్టాము . ఏ పరిపాలకులు వచ్చినా న్యాయం జరగడంలేదు అంటే ఈరోజు వరకు కూడా న్యాయం జరగకుండా పోతున్నది .
సా.6.00

గతంలో 1978 లో ఒక హల్దీ ప్రాజక్ట్ శాంక్షన్ అయితే, 25 సంవత్సరాలైంది, ఇంతవరకు 800 ఎకరాలకు నీరు ఇస్తున్నారు, మిగిలిన ప్రాజక్ట్ కంప్లీట్ కాలేకపోతోంది. 30,000 ఎకరాలకు సాగునీటికి ఉద్దేశించబడిన సింగూరు ప్రాజక్ట్ కేవలం జంట నగరాల ప్రజల త్రాగునీటికే పరిమితమైంది. ఒక్క ఎకరానికి సాగునీటికి కూడా నోచుకోలేని పరిస్థితి మెదక్ జిల్లాలో వుంది. ఎప్పుడు ప్రజలలో నమ్మకాన్ని కలిగిస్తారు మీరు? ముఖ్యమంత్రిగారు ఈ రోజు స్టేట్‌మెంట్ ఇచ్చారు, ప్రాంతీయ సమానతలను చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది, తప్పక చూస్తామని అన్నారు. కాంగ్రెస్ పాలకులు తప్పు చేసారా, మీరు చేసారా అనేది కాదు.

46 సంవత్సరాల నుంచి తెలంగాణా ప్రజలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. ఈ పాలకులు అన్ని రంగాలలో మా అభివృద్ధి గురించి ఆలోచన చేస్తారని అనుకున్నారు. కాని వారి ఆశ పూర్తిగా నిరాశే అయింది. ఇక ఇప్పుడు ఒకే ఒక డిమాండ్ వుంది. మాకు అన్ని వనరలూ వున్నాయి. ఇండస్ట్రీస్‌కు రా మెటీరియల్ వుంది, మేము అభివృద్ధి చెందాలంటే, ప్రత్యేకంగా తెలంగాణా రాష్ట్రముంటే అభివృద్ధి చెందుతాము. ఈ రోజు కేంద్రంలో వున్న

ఎన్.డి.ఎ.లో ప్రధాన భాగస్వామి అయిన బి.జె.పి. మానిఫెస్టోలో మేము చిన్న రాష్ట్రాలను తప్పకుండా చేస్తామని వుంది. వారు ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్‌లలో చేసారు. అందుకనే మేము మళ్లీ ఆశ పడుతున్నాము.

ఇప్పుడున్న ప్రభుత్వం చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు అన్ని విధాలా సిద్ధంగా వున్నారు. కాబట్టి ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాము. ప్రత్యేక తెలంగాణా కావాలని మేము 1969 లో జైలుకు వెళ్లడం జరిగింది. చాలా మంది మిత్రులు ఇప్పుడే చెప్పినట్లు అప్పటి ప్రధాన మంత్రిగారు నాయకులను పిలిచి, మా డిమాండ్స్‌ను ప్రత్యేకంగా కన్సిడర్ చేస్తామని అంటే ఊరుకోవడం జరిగింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చిన్న రాష్ట్రాలను చేయడానికి సిద్ధంగా వుంది కాబట్టి ప్రత్యేక తెలంగాణా కోసం ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మా ఆశలను నెరవేర్చండి అని మరొకసారి కోరుకొంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.డేవిడ్ రాజు : అధ్యక్షా, ఉదయం నుంచి మీరు మాట్లాడే అవకాశం ఇస్తారని నేను ఎదురు చూస్తున్నాను. లాస్ట్‌లో అయినా మా ప్రాంతం యొక్క సమస్యలను చెప్పుకునేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి చేపట్టవలసిన కార్యక్రమాలను, కేటాయించిన నిధులను పరిశీలిస్తే, ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో, చిత్తశుద్ధితో, ఒక కమిట్‌మెంట్‌తో పాటు పడుతోంది. గతంలో వున్న ముఖ్యమంత్రులు కాని, ప్రభుత్వాలు కాని, ఇదే విధమైన కమిట్‌మెంట్‌తో పనిచేసి వుంటే, ఈ రోజు శాసన సభ్యులు వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి గురించి మాట్లాడవలసిన పరిస్థితి వచ్చి వుండేది కాదని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

ఈ వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి గురించి ఏదో కొన్ని ప్రాంతాలకే పరిమితం చేయడం సరికాదు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో కూడా ఈ వెనుకబాటుతనం వుంది. కోస్తా జిల్లాలలో కూడా అనేకమైన ప్రాంతాలలో ఈ వెనుకబాటుతనం వుంది. ఈ రోజు రాష్ట్రంలో వున్న 9 కోస్తా జిల్లాలలో అత్యల్ప వర్షపాతం కలిగిన జిల్లా ప్రకాశం జిల్లా. పంటలు పండించుకోడానికి రాష్ట్ర సగటు వర్షపాతం 896 ఎం.ఎం. అయితే, ప్రకాశం జిల్లాలో సగటు వర్షపాతం 757 ఎం.ఎం. వుంది. సాధారణంగా పంటలు పండించుకోడానికి 762 ఎం.ఎం. వర్షపాతం అవసరం వుంది. ఒకప్పుడు రాష్ట్ర ప్రభుత్వం శాశ్వతంగా దుర్భిక్ష ప్రాంతాలను గుర్తించడానికి సర్వే చేసిన సందర్భంలో ప్రకాశం జిల్లాలో వున్న 17 తాలూకా కేంద్రాలలో దాదాపు 10 కేంద్రాలను దుర్భిక్ష ప్రాంతాలుగా గుర్తించిందంటే, ప్రకాశం జిల్లా ఎంత వెనుకబడి వుందో దీనిని బట్టే అర్థం చేసుకోవచ్చు.

గతంలో వున్న కాంగ్రెస్ పాలకులు, ఆ ప్రభుత్వాలు, జిల్లాలకు సంబంధించిన అభివృద్ధి విషయంలో అన్ని రంగాలలో కూడా నిర్లక్ష్యం చేయడం జరిగింది. ప్రధానంగా వ్యవసాయానికి అవసరమైన ఇరిగేషన్ రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. రాష్ట్రంలోని గుంటూరు, కర్నూలు, నెల్లూరు జిల్లాలలోని వెనుకబడ్డ ప్రాంతాలను మాకు జిల్లాగా ఏర్పాటు చేసి, ఆ రోజు జిల్లాను ఏర్పాటు చేసిన రోజున శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి కృష్ణా జలాలను ప్రకాశం జిల్లా వంటి దుర్భిక్ష ప్రాంతాలకు ఇస్తామని హామీ ఇచ్చారు. నాగార్జునసాగర్ కాల్వలను దర్శి నుంచి కందుకూరు ప్రాంతానికి పొడిగిస్తామని చెప్పి పూర్తిగా వైఫల్యం చెందడం జరిగింది.

అటువంటి పరిస్థితులలో పాత గుంటూరు జిల్లా నుంచి వచ్చిన, ఒంగోలు డివిజన్‌లో వున్న కృష్ణా వెస్టర్న్ డెల్టా ప్రాంతానికి సంబంధించి 50,000 ఎకరాలకు, అట్లాగే నాగార్జునసాగర్ కుడికాలువ క్రింద దర్శి ప్రాంతంలో వున్న కొంత ప్రాంతానికి, ఒంగోలు డివిజన్‌లో వున్న కొంత ప్రాంతానికి సాగునీటి వసతి వుంటే, మిగతా జిల్లా మొత్తం వర్షాభావం మీద ఆధారపడి వున్న పరిస్థితులు వున్నాయి. ఈ జిల్లాలో ఇరిగేషన్ రంగాన్ని, సాగునీటి సౌకర్యాన్ని ఇంకా ఎక్కువగా పెంచవలసిన అవసరం వుంది. దీనికి సంబంధించి ప్రకాశం జిల్లాలోని మెట్ట ప్రాంతాలను సస్యశ్యామలం చేయడానికి వెలుగొండ ప్రాజక్ట్ అవసరమని జిల్లా ఏర్పాటు నుంచి కూడా అన్ని రాజకీయ పక్షాలు, ప్రజాప్రతినిధులందరూ, జిల్లా ప్రజానీకమందరూ కోరుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజక్ట్ విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసిన సందర్భాలలో ఎన్.టి.రామారావు గారి హయాంలో కొంత మేరకు ఈ ప్రాజక్ట్‌కు సంబంధించిన సర్వేను పూర్తి చేసి మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుగారు 1996 వ సంవత్సరంలో ఆ ప్రాజక్ట్‌కు శంకుస్థాపన చేసి, ఆ ప్రాంత ప్రజలు పూర్తిగా మరచిపోయిన ఆ వెలుగొండ ప్రాజక్ట్ విషయంలో, ఆ ప్రాంత రైతాంగంలో కొన్ని ఆశలను చిగురింపజేయడం జరిగింది.

దానికి సంబంధించి ఇప్పటి వకు రు.137.00 కోట్లను కేటాయించి సుంకేసుల ప్రాజక్ట్‌కు సంబంధించిన గ్యాప్‌లను పూర్తి చేయడానికి, డ్రిల్లింగ్ పనులను పూర్తి చేయడానికి పనులను జరిపిస్తున్నారు. ఇటీవల టన్నెల్ నిర్మాణానికి సంబంధించిన సర్వేకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ద్వారా అనుమతి కూడా ఇప్పించడం జరిగింది. కాబట్టి 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు, అట్లాగే 15 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు అందించే ప్రాజక్ట్‌ను ......................

(ఈ దశలో మైక్ కనెక్షన్ తొలగించబడింది)

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ : అధ్యక్షా, నాకంటె ముందు మాట్లాడిన పెద్దలు చాలా విషయాలను చెప్పారు. ఇక్కడ సమస్య కాంగ్రెస్‌వారి ప్రభుత్వంలో వెనుకబడ్డ ప్రాంతాలకు అన్యాయం జరిగిందా, లేక తెలుగుదేశం ప్రభుత్వం వారి హయాంలో అన్యాయం జరిగిందా అన్న విషయం కంటె ఆ ప్రాంతంలో అసలు వెనుకబాటుతనం వుందా అనేదే ముఖ్యమైన విషయం .

సా.6.10

గౌరవ ఫ్లోర్ లీడర్ గారు సభలో ఉన్నారు. కాంగ్రేస్ వారము ఇక్కడ (ప్రతిపక్షంలో) కూర్చొన్నాము. మేము అడిగినంత మాత్రాన, మా పూర్వీకులు చేసిన పనులనన్నింటిని మీరు చెప్పడం, మీ వారు చేయలేదు కాబట్టి, మీరనుభవించాలని చెప్పడం అన్యాయం. మేము ఇక్కడ ఉన్న వారము నూటికి 90 శాతం మందిమి అధికారం ఎట్లా ఉంటుందో చూడలేదు. కష్టాలననుభవించాము, కానీ మా పెద్దలు ఏమి చేశారు, ఏమి చేయలేదో మాకు తెలియదు. కాంగ్రేస్ వారు పొరపాటు చేసి ఉంటే, తగిన శిక్షగా అపోజిషన్‌లో కూర్చొన్నాము. మీరు ఆ పరిస్థితిని ఎందుకు తెచ్చుకొంటున్నారు? ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. మంచి పనులు చేయండి. ఇక్కడ నిర్ణయం తీసుకొనే అవకాశం కల్గించమని మిమ్మల్ని అడుగుతున్నాను. ప్రతిపక్షంలో కూర్చొని మీరేమి చేశారని ప్రజలు మమ్మల్ని అడిగే పరిస్థితి ఉంది. మీరు నిర్ణయాలు తీసుకొంటారు, కాబట్టి, సమస్యలు పరిష్కరించగల్గుతారు. మీకు అవగాహన ఉంది. ప్రజలు మీపై నమ్మకం పెట్టారు. సమస్యలను తీర్చాల్సిన బాధ్యత మీకు అప్పగించినప్పుడు, మీరు, మేము కలసి అల్లరి చేస్తుంటే ప్రజలు మనల్ని క్షమించరు. తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగింది. వెనుకబడినతనం కారణంగా నాయకులలో, ప్రజలలో, ప్రాంతీయఅసమానతలు పెరుగుతున్నాయి. కోస్టల్ ఆంధ్రా, తెలంగాణా, రాయలసీమ గా మూడు ప్రాంతాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. వీటికి హిస్టారికల్ బ్యాక్‌గ్రౌన్డ్, జియోగ్రాఫికల్‌గా ఉంది. మేము మెన్షన్ చేసినంత మాత్రాన ఏదో తెలంగాణా రాష్ట్రమౌతుందని కాదు. తెలంగాణా కావాలన్నా, వద్దన్నా ఇది

ప్లాట్‌ఫామ్ కాదని చెపుతున్నాను. ఇద్దరు సోదరులునప్పుడు ఒక సోదరుడు అలిగితే ఎందుకలిగాడన్న సమాచారం తెలుసుకొని దానిపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆ ఇంగిత జ్ఞానం ఉండాలని అంటున్నాను. ఇక్కడున్న సమస్యను అర్థం చేసుకోండి. ఈ ప్రాంతములో ఉన్న అసమానతలను దూరం చేయాలంటున్నాము. 45 సంవత్సరాలు మీరు మేము కలసి సంసారం చేస్తున్నాము. ఎప్పుడూ పంచాయితీలు పెట్టుకోలేదు. సోదరభావంతో ఉన్నాము. మీతో శత్రుత్వం పెట్టుకోవాలని అనుకోవడం లేదు. అన్యాయం జరుగుతోందని ఒక సోదరుడు ముందుకు వస్తుంటే ఏమన్యాయం జరిగిందో తెలుసుకోవాలన్న ఓపిక లేదు. సభ్యులుకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చి, మైక్ ఇస్తే వారు కాంగ్రేస్ వారు పొరపాటు చేశారని చెపుతున్నారు. పి.వి. నరసింహారావుగారు తెలంగాణా ప్రాంతానికి చెందిన వారు. ఈ దేశాన్ని 5 సంవత్సరాలపాటు పరిపాలించారు. ఆయన ఈ తెలంగాణా ప్రాంతం నుండి పోటి చేసినట్టుంటే, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందనీ, ఇక్కడున్న ఎక్స్ట్రిమిస్ట్ ప్రాబ్ల పోతుందని అను□ ుకొంటే, ఆయనని మీరు కరీంనగర్ నుంచి పోటీ చేయనీయకుండా నంద్యాల నుండి పోటి చేయించారు. ఆయన తెలంగాణాలో పోటీ చేస్తే ఆయనకు అన్యాయం జరుగుతుందనీ, అక్కడి వారు కొట్టేట్టు ఉన్నారని చెప్పి రాయలసీమ నుండి పోటీ చేయించారు. ఆ విధమైన పరిస్థితులు ఉన్నాయి. ఎలక్ట్రిసిటీ రిఫామ్స్ తెచ్చారు. ముఖ్యమంత్రి గార్ని విమర్శించదలచుకోలేదు. వారు కష్టపడి పనిచేస్తున్నారు. యువకుడు, ఉత్సాహవంతుడు అని అంటున్నారు. మాకభ్యంతరం లేదు. How great you are అని క్రయిటీరియా కాదు How useful you are to the people and how are you going to solve the peoples' problems అనే సమస్య మాకు చెప్పక్కరలేదా ? మాకు ఎప్పుడు కావాలన్నా ధర్మ దర్శనం దొరుకుతుంది. కానీ ప్రత్యేక దర్శనం ఇవ్వరా ? ప్రత్యేక దర్శనం టికెట్టు కొనుక్కొందామంటే అవకాశం లేదు. మిమ్మల్ని హౌజ్‌లో ప్రత్యేకంగా కోరడం జరిగింది. రాయలసీమలో , శ్రీకాకుళం జిల్లాలో, విజయనగరం తదితర జిల్లాలో వెనుకబడిన తనం ఉంది. ప్రత్యేకంగా వారు ట్విస్ట్ చేసి మాట్లాడితే ఎట్లా ? అన్ని జిల్లాలు, మండలాలు ఒకతీరుగా ఉండవు. అయ్యా మేము తెలంగాణాని అడగాలా ? వద్దా ? అన్న సంగతి నిర్ణయించుకొనే ముందు అంతా మీ చేతుల్లో ఉంది. మీరు తెలంగాణా కోసం వెయ్యి కోట్ల రూపాయల ప్యాకేజీని ప్రతి సంవత్సరం, ప్రతి జిల్లాకి ఇవ్వండి. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోండి. సభ్యులు ఈ విషయాలను వదిలేసి వరద కాలువల గురించి, వేరు శెనగ గురించి మాట్లాడుతున్నారు. అసలు సంగతిని వదిలిపెట్టారు. ఇది ఎంతవరకు సబబు?

( బెల్ )

నేను సరిగానే మాట్లాడుతున్నాను. మీరు బెల్ కొట్టాల్సిన అవసరం లేదు. మెట్ట ప్రాంతములో ఉన్న వారికి నీరు లేదు. రాష్ట్రమంతటా వరదలతో కొట్టుమిట్టాడుతోంది. కానీ ఇక్కడ బావుల్లో చెరువుల్లో నీరు రాలేదు. ఇక్కడి రైతాంగానికి విద్యుచ్ఛక్తి కావాలి. తెలంగాణాలో ఎక్కువగా విద్యుత్ కనెక్షన్స్ ఉన్నాయి. ఈ రోజు బిల్స్ మీరు కట్టకపోతే కనెక్షన్స్ కట్ చేస్తామని అంటున్నారు. మా వారేమో బిల్స్ చెల్లించవద్దని అంటున్నారు. మధ్యలో రైతుల సంగతి ఏమికావాలని అడుగుతున్నాను. మనం పట్టింపులకు పోతూ ప్రజలు చూస్తునార ని తెలియజేస్తున్నాము. మన భార్యా పిల్లలు కూడా ఈ శాసనసభలో జరుగుతున్న ప్రొసీడింగ్స్‌ని చూడడం లేదు. నేను చెప్పేదేమంటే, కొద్దిగా విజ్ఞత పాటించాలి. మా బాధ ఏమిటి ? తెలంగాణా ప్రాంతం నిజంగా అభివృద్ధి చెందిందా ? అని అడుగుతున్నాను. మేమంతా హైదరాబాద్‌లో మిలియనీర్స్‌మై,మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ కట్టుకొంటే మమ్మల్ని ఉరితీయండి. మీరిక్కడ బిల్డింగ్స్ కడుతుంటే మా ప్రాంతం నుండి ఇసుక వస్తోంది. కూలీలు, మేస్త్రీలు మా వారే. ఇక్కడ హైదరాబాద్‌లో రిక్షా లాగే వాడు తెలంగాణా వాడే. ఆటోలు నడిపేవారు మా వారే. మీ జీపు డ్రైవర్లు మా వారే. అసెంబ్లీలో మీరు కార్లలో దిగుతుంటే డోర్స్ తీసే వాడు మా వారే. ఇక్కడున్న ప్యూన్స్ అందరూ మా వారే. మీరు దొరతనం చేస్తుంటే,మేము భరిస్తున్నాము. ఇందుకు కాంగ్రేస్ పార్టీ వారి తప్పుందంటే మేము ఒప్పుకొంటున్నాము. కాంగ్రేస్ వారు తప్పు చేశారు. అయితే, మీరు తప్పు చేస్తారా ? మేము (కాంగ్రేస్) తప్పు చేశామని చెప్పడానికేనా ప్రజలు మీకు అధికారం ఇచ్చిందని అడుగుతున్నాను. మీకధికారం ఎందుకిచ్చారంటే, మీరు మా కంటే గొప్పవారు, సమస్యలను అర్థం

చేసుకొని పరిష్కార మార్గం ఇవ్వగల సత్తా,శక్తి ఉందని ఇచ్చారు. మీరు 24 గంటల్లో 20 గంటలు పనిచేస్తున్నారని, మీరు నిద్ర పోవడం లేదు, ప్రజలను నిద్రపోనివ్వడం లేదని గ్రహించి మీరు పనులు చేయించి తీరుతారన్న ఉద్దేశ్యముతో అధికారం ప్రజలు మీకిచ్చారు. మీరు దానిని నిరూపించుకోండి. మేమడిగినంత మాత్రాన అది రాజకీయం, మీరు చెప్పిన పనులన్నింటికీ మేము కో–ఆపరేట్ చేయాలా? మంచి పనుల్లో చేస్తాము. విద్యా రంగంలో, ఫ్యామిలీ ప్లానింగ్ రంగంలో , నీటిపారుదల సౌకర్యాల విషయంలో, ఎలక్ట్రిసిటీ విషయంలో కూడా చేస్తాము.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :– గద్దె బాబూరావు గారూ మీరు మాట్లాడండి.

శ్రీ బొమ్మ వెంకటేశ్వర్ :– అమ్మా నన్ను మాట్లాడనివ్వండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :– జాగ్రత్తగా మాట్లాడండి. అధ్యక్ష స్థానములో ఒక మహిళ ఉందని గుర్తు పెట్టుకొని మాట్లాడండి. త్వరగా ముగించండి.

శ్రీ బొమ్మ వెంకటేశ్వర్ :– నేను సబ్జక్ట్ విషయమై మాట్లాడతాను. నేను ముఖ్యమంత్రిగార్ని కోరేదేమంటే ఈ ప్రాంతాన్ని మిగతా ప్రాంతాలను లింక్ చేయకండి. తెలంగాణా ప్రాంతములోని 10 జిల్లాలకు ఒక ప్రత్యేక ప్యాకేజీని ఇప్పించండి. తెలంగాణా అభివృద్ధి గురించి ఆలోచించండి. విద్యా రంగంలో ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చినట్లు ప్రతి నియోజకవర్గంలో డిగ్రీ కాలేజీలను, ఇంటర్మీడియట్ కాలేజీలను ఏర్పాటు చేయండి.

మా ప్రాంతములో బ్రాకిష్ మరియు ఫ్లోరైడ్ వాటర్ ఉంది. సరైన త్రాగునీరు లేదు. రెండు నియోజకవర్గాల్లో సి.పి.డబ్ల్యు.ఎ. స్కీమ్ ఇచ్చారు. మాధవరెడ్డి గారు ఉన్నప్పుడు దానికి 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అందులో 9 కోట్ల రూపాయలు మాత్రమే సాంక్షన్ చేశారు. 5 కోట్ల రూపాయలు మిస్ యుటిలైజ్ అయ్యింది. మిస్ యుటిలైజ్ చేసిన ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎవరైతే ఉన్నారో వారికి ఎస్.సి. గా ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. ఆ 15 కోట్ల రూపాయలను మంజూరు చేయించి , 35 కోట్ల రూపాయల రివైజ్డ్ ఎస్టిమేట్ పెండింగ్ ఉంది. దానిని కూడా ఇప్పించి ఆ ప్రాంతాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి గార్ని కోరుతున్నాను.

Ýë.6.20

శ్రీ గద్దె బాబూరావుః– అధ్యక్షా, చాలా మంది సభ్యులు ప్రాంతీయవారీగా జిల్లావారీగా తమ సమస్యలను గూర్చి చెప్పారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గూర్చి మాట్లాడారు. వారందరూ కూడా తమతమ ప్రాంతాలలో మాకు అభివృద్ధిలేదు, మాకు అభివృద్ధిలేదు అని చెప్పారు. అయితే ఎక్కడా అభివృద్ధి లేకపోతే ఈ వేలాది, కోట్లాది రూపాయలు ఏమైనట్లు?
'అందరూ శ్రీవైష్ణవులే కానీ గంపలోని రొయ్యలు గంపలోనే మాయమయ్యాయి' అన్నట్లు వుంది పరిస్థితి . కాబట్టి నేను మనవి చేసేదేమంటే , 1983 నుంచే ఉత్తర కోస్తా ఆంధ్రలలో ఎంతో కొంత అభివృద్ధిని సాధించడం మాత్రం జరిగింది. ఇందులో సందేహం లేదని మనవి చేస్తున్నాను. 1983 నాటికి ఉత్తరకోస్తా జిల్లాలు మూడింటిలోనూ 100 కు 85, 90 మంది అంబలి త్రాగి బ్రతికేవారు. టి.డి.పి ప్రభుత్వం వచ్చిన తరువాత, 1983 నుంచి కిలో 2 రూపాయలకు బియ్యం యివ్వడం ద్వారా , ఈనాటికి

కూడా అక్కడి ప్రజలు అన్నం తినగలుగుతున్న పరిస్థితులు వున్నాయని మనవి చేస్తున్నాను. 1983 నుంచి వున్న జనరేషన్ తప్ప, అంతకు ముందు వున్న జనరేషన్‌లో నూటికి 60, 65 మంది ఆడవారు జాకెట్లు వేసుకోనటువంటి పరిస్థితి వుండేది. ఆ విషయం మీకు తెలుసు. అలాగే త్రోట్ క్యాన్సర్ గురించి చూసినట్లయితే నూటికి 35 మంది ఆడవాళ్లలో ఈ వ్యాధి మన విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలోనే వుంది. మనకు సహజవనరులు, ప్రకృతి సిద్ధంగా లభించే వనరులు, జీవనదులు, అటవీ సంపద, ఖనిజ సంపద ఎంతైనా వుంది. మనకు వేగావతి,చంపావతి, వంశధార, నాగావళి, గోముఖి, స్వర్ణముఖి మొదలైన నదులు వున్నాయి. మరి వాటిని ఏవిధంగా ఉపయోగించుకోవాలన్న విషయాలను ఆలోచించాలని మనవి చేస్తున్నాను. 1983 తరువాత లెక్కలు చూసినట్లయితే ఆంధ్రగానీ, వెంగళరాయ సాగర్‌గానీ, మద్దివలస గానీ ప్రాజెక్టులను త్వరితగతిని పూర్తి చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. అలాగే తోటపల్లి రిజర్వాయరు చాలా తక్కువ ఖర్చుతో అంటే రూ. లక్షా 65 వేల ఖర్చుతో సాగునీరు, త్రాగు నీరు అందించే ఒకే ఒక్క ప్రాజెక్టు. 100 సంవత్సరాల క్రితం ఆ రెగ్యులేటర్‌ను కట్టడం జరిగింది. అది యిప్పుడు పడిపోవడానికి సిద్ధంగా వుంది. దానిని ఎలా కాపాడుకోవాలన్న దానిని మీరు దృష్టిలో పెట్టుకోవలసి వుందని తెలియజేస్తున్నాను. ఖనిజ సంపద ఎంతైతే వుందో దానిని వెలికి తీసి అక్కడ పరిశ్రమలను స్థాపించడానికి ఎంతో అవకాశం వుంది దీనిని దృష్టిలో పెట్టుకుని, ఉత్తర కోస్తా ఆంధ్రలను ముందుకు తీసుకుపోవాలని మనవిచేస్తున్నాను. చంద్రబాబు గారి నాయకత్వంలో టి.డి.పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ మూడు జిల్లాలలో జరిగిన అభివృద్ధిని 1983 కు ముందు వున్న దానితో కంపేర్ చేసినట్లయితే ఎంతో తేడా మనకు కనపడుతుంది. ఇంకా మనం అభివృద్ధి పథంలో ముందుకు పోవలసిన అవసరం వుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.గోవర్ధన్:- అధ్యక్షా, 'అంగట్లో అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని 'లా తెలంగాణా ప్రాంతంలో చాలా ప్రాజెక్టులు వున్నా , మనకు వెనుకబాటు తనం తప్పడంలేదు. నిజాంసాగర్ ప్రాజెక్టు, నిజాం షుగర్ ఫ్యాక్టరీ, రామగుండం థర్మల్ పవర్ ప్రాజెక్టు, గోదావరి, కృష్ణా జీవనదాలు, అలాగే కోల్ మైన్స్ మొదలైనవి వున్నాయి. ఇన్ని వున్నా మనకు జరగవలసినంత అభివృద్ధి జరగడంలేదు. ఈ అభిప్రాయాన్ని అందరు సభ్యులు చెపుతూనే వున్నారు. నేను కొత్త సభ్యుడిని, నేను అప్పటిలో, అంటే నేను సభ్యుడిగా కాకముందు నిజామాబాదు జిల్లాలో వున్న చాలా మంది నాయకులతో మాట్లాడుతూ,' మీరు అధికారంలో లేనప్పుడు తెలంగాణా కావాలంటారు, అధికారంలోకి వెళ్లిన తరువాత విశాలాంధ్ర కావాలంటారని ' పోట్లాడిన సందర్భాలు చాలా వున్నాయి. అయితే యిక్కడ ఈరోజు ఈ సభ్యులు మాట్లాడిన దానిని చూసిన తరువాత చాలా బాధపడుతున్నాను. ఎందుకంటే అంతకు ముందు నేను మా నాయకులతో మీరు కావాలనుకుంటే చేయగలరు, కానీ అక్కడికి వెళ్లిన తరువాత విశాలాంధ్ర అంటారు. లేకపోతే ప్రత్యేక తెలంగాణా అంటారని అనేవాడిని. కానీ ఆమాటలలో వున్న నిజాలు నాకు యిప్పుడు తెలిసాయి. నేను అపోజిషనులో వున్నాను కాబట్టి ఈ విధంగా మాట్లాడుతున్నానని అనుకోవచ్చు. కానీ నిజానికి ఈ రోజు రాజకీయంగా సెంట్రల్‌లో వున్న బి.జె.పి. గవర్నమెంట్, చిన్న రాష్ట్రాలు వుండటం వల్ల అభివృద్ధి బాగా జరుగుతుందన్న ఆలోచనతో వున్నది కనుకనూ, అలాగే కొత్తగా మూడు చిన్న రాష్ట్రాలను ఏర్పాటు చేసింది కనుకనూ, అందులో భాగంగానే ఈరోజు మనం ఈ తెలంగాణా ప్రాంతంలోని వనరులన్నింటినీ సక్రమంగా వినియోగించుకోవాలన్న ఉద్దేశ్యంతో ,అది ప్రత్యేక రాష్ట్రంగా అయినట్లయితే మరింత అభివృద్ధిని సాధించవచ్చు అన్న వుద్దేశ్యంతో కోరడం జరుగుతోంది.

ఇంజనీరింగు కళాశాలలను ప్రైవేటు వాటిని మీరు ప్రారంభించారు. అలాగే చాలా జూనియర్ కాలేజీలు కూడా యిచ్చారు. అయితే ఇంటర్మీడియట్ అయితేనేగానీ ఈ ఇంజనీరింగు కాలేజీలలో చేరే అవకాశం లేదు. డబ్బు పెట్టి ప్రైవేటు కాలేజీలలో చదువుకునే స్థోమత లేని విద్యార్థులున్నారు. గవర్నమెంటు కాలేజీలలో చదువు బాగా చెప్పే లెక్చరర్సు లేరు. అలాగే హై స్కూల్స్‌లో కూడా మంచి టీచర్స్ లేరు. అందువల్ల మీరు యిచ్చిన ప్రయివేటు కాలేజీలలో చేరి చదువుకునేవారు వుండరు. నిజానికి కాంగ్రెసు వారు ప్రయివేటు ఇంజనీరింగు కాలేజీలను యిచ్చినప్పుడు గోరంతలను కొండంతలు చేసి కాలేజీలు పెట్టకుండా ఆపారు. మీరు మాత్రం ధైర్యంగా పెట్టారు. ఆర్థికంగా మీకు ఎలాంటి భారం లేకుండా ఈ కాలేజీలను పెట్టడం జరిగింది. ఇంజనీరింగు

కాలేజీలలోకి వచ్చే విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేయాలంటే ప్రతి మండలం లోనూ ఒక జూనియర్ కాలేజీని పెట్టాలి . మండల హెడ్ క్వార్టర్‌లో క్వాలిఫైడ్ వ్యక్తులతో జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేయాలనీ, అప్పుడే ఇంజనీరింగుకి అర్హులైన వారు వస్తారనీ తెలియజేస్తున్నాను. మీరు వెనుకబడిన ప్రాంతాలలో డెవలప్‌మెంట్ చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రయివేటు కాలేజీలను యివ్వడం అన్నది కరెక్టు కాదు. ఎందుకంటే వెనుకబడిన ప్రాంతాలకు చెందిన చోట విద్యార్థులు డబ్బులు పెట్టి చదువుకునే స్థితి వుండదు. దీనిని మీరు గమనించాలి. కనుక ప్రతి మండలంలోను, ఒక డిగ్రీ, ఒక జూనియర్ కాలేజీని గవర్నమెంటు తరఫున పెట్టాలని కోరుతున్నాను. ఈ విషయాన్ని తమరు నోట్ చేసుకోవాలని కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతానికి వివక్ష చూపకుండా ప్రతి పాత తాలూకాలోను కూడా ఒక డిగ్రీ, ఒక జూనియర్ కాలేజీ వుండే విధంగా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

ఇక రోడ్స్ విషయానికి వచ్చినట్లయితే నాబార్డ్ తరఫున రోడ్స్‌కు శాంక్షను యిస్తున్నాం అంటున్నారు. కాని ఇంకా ఇక్కడ రోడ్స్‌ను డెవలప్ చేయవలసి వుంది. తెలంగాణాలో వెనుకబాటు తనం వుంది. దానిని ఆసరాగా చేసుకుని యిక్కడ తీవ్ర వాదులు ఉద్భవిస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడాలని మీరంటున్నారు. ఏమైనా మీరు శాంతి భద్రతల కాపాడే ప్రయత్నంలో భాగంగా నాబార్డ్‌ను కన్సర్న్‌చేసి ఈ ప్రాంతంలో రోడ్లను వేయడం, ఇంకా యితర డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌ను చేపట్టేందుకు పర్సనల్‌గా ప్రయత్నించినట్లయితే డబ్బు వస్తుంది. దానితో అభివృద్ధి పనులను చేపట్టవలసిందిగా
కోరుతున్నాను.
సా.6.30

మేము వచ్చి బాలకొండ, ఆర్మూర్ నియోజక వర్గాలలో 2, 3 రోడ్ల గురించి రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. చాలా అటవి ప్రాంతాలు ఉన్నాయి, ఆ ప్రాంతాలు డెవలప్ కాలేదు.. ఆ ప్రాంతాలు అభివృద్ధి కాలేదని నక్సల్సు ప్రజలలో అసంతృప్తిని చెలరేగకొడుతున్నారు. రాజకీయ వివక్షత లేకుండా నిధులు మంజూరు చేసి రోడ్లను డెవలప్ చేయవలసిందిగా మనవిచేస్తున్నాను. నిజంగా రోడ్లు డెవలప్ అవుతున్నాయి అంటే కళ్లకు కనిపించేది నేషనల్ హైవేస్ మాత్రమే గ్రామాలలో ఉన్నటువంటి రోడ్లు రిపేరు చేయడం లేదు. రోడ్లు రిపేరు చేయాలంటే లక్ష రూపాయల వరకు చెక్ పవర్ గతంలో ఎస్.ఇ.కి ఉండేది. ఇప్పుడు సి.ఇ.కి కూడా లేదు ఇ.ఎన్.సి.కి ఇచ్చారు
ఇది పరిస్థితి . ప్రతిది కూడా జన్మభూమిలో పెట్టి అది అక్కడే చేయాలంటే కాదు డబ్బులు లేవు ఎవ్వరికి ఇవ్వవలసిన పవర్ వారికి ఇస్తే వెంటనే రిపేర్ చేస్తారని నేను అభిప్రాయ పడుతున్నాను. నిజామాబాద్ జిల్లాలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ చారిత్రాత్మకమైన ఫ్యాక్టరీ . మా ప్రభుత్వం ఉన్నప్పుడు బోదన్‌కు చెందిన శాసన సభ్యుడు భారీ పరిశ్రమల శాఖా మంత్రిగా ఉన్నారు. నియోజవర్గం హెడ్ క్వార్టర్సులో ఉన్న ఈ ఫ్యాక్టరీ అధ్వాన్నంగా తయారు అయినది. 16 వేల ఎకరాలు దానికి అగ్రికల్చర్ ల్యాండ్స్ ఉన్నాయి మొత్తం అమ్మివేశారు. ఫ్యాక్టరీ మూసివేసే పరిస్థితి వచ్చింది. అమ్మి వేసే పరిస్థితి కూడా వచ్చింది. ఈ ఫ్యాక్టరీ వల్ల 7 యూనిట్లు నిర్మాణం చేయడం జరిగింది. అక్కడ ప్రజలు, మేము కూడా బాధ పడుతున్నాము. దానిని ఇంప్రూవ్ చేయడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా? మీ ద్వారా మనవిచేస్తున్నాను. నిజాంసాగర్ మాకు ఉన్నదని చెప్పుకోడానికి పనికి వస్తుంది. సిల్టు నిండి సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోయింది, ఆ విస్తీర్ణం తగ్గిపోవడంవలన టైలెండ్ ఏరియా అయినటువంటి బాలకొండ, ఆర్మూర్‌లలో ఖరీఫ్ పంట పండకపోవడం జరుగుతోంది. ఇప్పుడు ఉన్న భారీ నీటిపారుదల శాఖా మాత్యులకు తెలుసు వారికి కూడా ఇబ్బంది ఉన్నది. ఎత్తిపోతల పథకం శంఖు స్థాపన చేయడం జరిగింది. దాని ఎస్టిమేటు 200 కోట్ల రూపాయలు, దానిని పిక్అప్ చేయాలి. నిధులు కొరత ఉండవచ్చు అయినా అది చాలా ఎసన్షియల్ కాబట్టి తప్పకుండా దాని మీద చర్య తీసుకోమనిచెప్పి మనవిచేస్తున్నాను. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం చేయడంవల్ల ముఖ్యమంత్రిగారికి ఎలాంటి ఇబ్బంది లేదు. తెలంగాణా ప్రాంతంలో ఎక్కువ మంది శాసన సభ్యులు మీ పార్టీకి చెందిన వారు గెలిచారు అందులో భాగంగా బి.జె.పి .వారు ఉన్నారు. వాళ్లను కలుపు కుంటే మా సంఖ్యకంటే మీ సంఖ్యే ఎక్కువ ఉంటుంది. వారిలో ఒకరికి పదవి ఇస్తే సరిపోతుందని నేను భావిస్తున్నాను. తమిళనాడులో ఎఐడిఎంకె, డిఎంకె ఉన్నది. ఆల్ ఇండియా అన్నా డి .ఎం .కె . పేరు పెట్టుకొని పాండిచ్చేరిలో వాళ్ల ప్రభుత్వం ఉన్నది. మీరు కూడా ఆల్ ఇండియా

టి.డి.పి . అని పేరు పెట్టుకొని  ఆంధ్రలో ఉండవచ్చు, కోస్తాలో ఉండవచ్చు, కాబట్టి ఆలోచించాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు: అధ్యక్షా,  వెనుకబడిన ప్రాంతాల గురించి అదే మాదిరిగా చాలా జిల్లాల అభివృద్ధి గురించి చాలా స్పష్టంగా అందరూ మాట్లాడడం జరిగింది.  ఆ విధంగా వారి, వారి ఆవేదన , వారి ప్రాంతాలలో జరిగిన అభివృద్ధి, ఇంకా జరగవలసిన అభివృద్ధి, అభివృద్ధికి నోచుకోకుండా బాధపడుతున్న విషయాలన్నీ చెప్పారు.  ఈ హౌస్‌లో, రాష్ట్రంలో  అందరూ ఒప్పుకొనే మాట తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాతనే రాజకీయ చైతన్యం వచ్చింది. వెనుకబడిన ప్రాంతాలలో ని ప్రజలు మొట్టమొదట సారిగా స్వాతంత్ర్యం వచ్చినట్లు  ఫీలై  ఆ విధంగా తెలుగుదేశం పార్టీ వెనుక  బడుగు బలహీనవర్గాలు ఒప్పుకొనే మాట అవి మీకు తెలియచేసుకుంటున్నాను.  తెలుగు దేశం పార్టీ 1983 నుంచి బాగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్రారంభమైనది బడుగు బలహీన వర్గాలు ఒక ఆశ, ఏదో జరుగుతోందని కొత్త  హోప్ వచ్చిన మాట వాస్తవం అని మీకు తెలియచేస్తున్నాను.  తెలుగు దేశం పార్టీ ఎన్నో కార్యక్రమాలు  చేపట్టింది. కొంతమంది సభ్యులు  ఇంకా చేయవలసింది  చాలా వుందని చెప్పడం జరిగింది దీనికి పూర్తిగా నేను ఒప్పుకుంటున్నాను. తెలుగు దేశం ప్రభుత్వం  రాష్ట్ర భవిష్యత్తును  అన్ని రంగాలు అభివృద్ధి చేయాలని, సోషల్ జస్టిస్  ఉండాలని, వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చేయాలని,  అన్ని సెక్షన్సు వెల్ఫేర్ చూడాలని ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నాము. పేదరికం నిర్మూలన  ధ్యేయంగా పెట్టుకొని  ముందుకు పోతున్నాము.  తెలుగుదేశం పార్టీ 1983 నుంచి  5 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో తప్ప మిగిలిన సమయంలో ఈ రాష్ట్రాభివృద్ధిని  ఆకాంక్షిస్తూ ముందుకు పోయాము. రాష్ట్రంలోఉండే ప్రతి నీటిబొట్టు, ప్రతి యొక్క ఇంచ్ భూమిని, మనుష్యుల శక్తి సామర్ధ్యాలను ఉపయోగించుకోవాలని ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నాము. పేదరికం నిర్మూలన వాళ్లలో కూడా నిరుపేదలను పైకి తీసుకురావడం కోసం , పేద వాళ్ల యొక్క జీవనప్రమాణాలు పెంచాలని, సామాన్యప్రజానీకాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో  ముందుకు పోతున్నాము.  పేదవాళ్ల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాము, సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను సమతుల్యం చేసుకుంటూ పేదరికం  నిర్మూలించాలని  ప్రతి ఒక్కరికి ఉపాధికల్పించాలని , అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నాము.  దురదృష్టవశాత్తు  కొన్ని అన్‌ఈవెన్‌గా  డెవలప్‌మెంటు  జరిగింది.  కొన్ని ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతా లుగా తయారు అయినాయి.  కొన్ని ప్రాంతాలే కాకుండా ,జిల్లాలు, మండలాలు, గ్రామాలు, హిస్టారికల్, జాగ్రఫికల్ కారణంగా  నేచరల్ రిసోర్‌సెస్ లేకుండా పోయిన కారణంగా  ఒక్కొకసారి నేచురల్ కలామిటిస్ రావడం వీటి అన్నీటికంటే  కూడా మానవతప్పిదనంలో కొన్ని ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవం  అని మీకు తెలియచేసుకొంటున్నాను.  ఎక్కడ సమగ్రాభివృద్ధి జరగదో, వెనుకబడిన తనం ఉంటుందో తప్పకుండా అక్కడ ఎన్నో ఇబ్బందులు ఉంటాయి.  ప్రజలలో కూడా ద్వేషం, బాధ, ఆవేదన ఎప్పుడు వుంటుంది.  దేశంలో కాని రాష్ట్రంలో కాని వెనుకబడిన ప్రాంతాలను , పేదవాళ్లను ఆదుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉంటుంది.   సమగ్రాభివృద్ధి జరిగితే తప్పా రాష్ట్రం ముందుకు పోయే అవకాశం లేదని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను.

సా.6.40

ఇది జరగకపోతే  ఆర్థిక సమస్యలు, సామాజిక సమస్యలు, లా అండ్ ఆర్డర్ సమస్యలు వస్తాయి.  ఇటువంటి కారణాలవల్లే  మన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ముఠాతత్వాలు వచ్చాయి.  దీనివల్ల పేదరికం పెరిగిపోయింది.  ఆ ప్రాంతాలు ఇప్పటివరకు అభివృద్ధికి నోచుకోలేకపోయాయి.  అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో తీవ్రవాదం సమస్య వచ్చింది.  ఈ సమస్యవల్ల సోషియో ఎకనమిక్ ప్రాబ్లమ్స్

రావటం, ఆయా ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోక అక్కడి ప్రజలు ఇబ్బందులపాలవటం మనం చూస్తూనే ఉన్నాము. ఎక్కడ వెనుకబాటుతనం ఉంటుందో, ఎక్కడ పేదరికం ఉంటుందో అక్కడి ప్రజలను మనం మభ్యపెట్టే అవకాశం ఉంటుంది. ఎక్కడ పేదరికం ఉండదో, ఎక్కడ వెనుకబాటుతనం ఉండదో అక్కడ పేదవాడు మన మాట వినే పరిస్థితిలో ఉండడు. అటువంటి చోట్ల ఏది న్యాయమో దాని ప్రకారం వారు పోతారు. అందుకే కొన్ని సంవత్సరాలుగా కొంతమంది రాజకీయ నాయకులు ఆయా ప్రాంతాలు శాశ్వతంగా పేదరికంలో ఉంటే, వెనుకబాటుతనంలో ఉంటే అప్పుడే మన ఆటలుసాగుతాయని భావించి ఆయా ప్రాంతాలను పేదరికంలో ఉంచిన పరిస్థితిని మనం మర్చిపోలేము. ఈరోజు ఆ పరిస్థితులు పోయాయి. ఫ్యూడల్ వ్యవస్థ పోయింది. ఎవరైతే నిరంతరం ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకుని వారి అభివృద్ధికి పాటుపడతారో వారే రాజకీయాల్లో మిగిలే పరిస్థితులు వచ్చాయి. మిగిలిన వారు మిగిలే పరిస్థితిలో లేరు. గతంలో చేసిన కార్యక్రమాలు కాకుండా ఈ 5 సంవత్సరాల్లో చాలా కార్యక్రమాలు చేపట్టి పేదరికం నిర్మూలించాలని ప్రయత్నిస్తున్నాము. వెనుకబడిన ప్రాంతాలన్నీ మామూలు ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చెందాలనే కృతనిశ్చయంతో ఎక్కడైతే ప్రభుత్వం మేగ్జిమమ్ ఖర్చుపెట్టాలో అక్కడ ఖర్చుచేయటంతోపాటు ప్రైవేట్ ఇన్‌వెస్ట్‌మెంట్ కూడా ఎట్రాక్ట్‌చేస్తూ ఈ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలు చేశాము. ఇరిగేషన్, విద్య, ఆరోగ్యం, రోడ్లు, పవర్, గ్రామీణాభివృద్ధి మొదలగు రంగాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాము. రాష్ట్రంలో ఏ టెక్నాలజీ అయితే ఉపయోగిస్తున్నామో ఆ టెక్నాలజీ ఉపయోగించి సమర్థవంతమైన పరిపాలనను ఇచ్చి, ఎకౌంటబిలిటీ తీసుకువచ్చి ట్రాన్స్‌పరెంట్‌గా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే నిశ్చయంతో ముందుకుపోతున్నాము. ఈ రోజు రాష్ట్రంలో మనవద్ద ఉండే వనరులను మనం సమర్థవంతంగా ఖర్చు పెట్టుకుంటున్నాము. వీలైతే బయటనుండి కూడా నిధులు సమకూర్చుకుని అవి కూడా ఇందుకోసం వినియోగిస్తున్నాము. ఈ 5 సంవత్సరాలనుండి ఎక్కడ వీలైతే అక్కడనుండి ఎక్కువ డబ్బులు తీసుకువచ్చి ఆవిధంగా రాష్ట్రాభివృద్ధి కోసం అన్ని విధాలా ప్రయత్నిస్తూ ముందుకెళ్తున్నాము.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ క్రింద రూ.1890 కోట్లు తీసుకువచ్చాము. ఈ డబ్బు అంతా వెనుకబడిన ప్రాంతాల్లోనే ఖర్చుపెట్టాము. ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ రీస్ట్రక్చరింగ్ క్రింద రూ.3,320 కోట్లు తీసుకువచ్చి ఆ డబ్బు ఇరిగేషన్, హెల్త్, విద్య, చిన్నపిల్లల పౌష్టికాహారం కోసం ఖర్చుపెట్టాము. డిస్ట్రిక్ట్ ప్రైమరీ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ క్రింద రూ.572 కోట్లు తీసుకువచ్చాము. ఆంధ్రప్రదేశ్ ఫస్ట్ రిఫరల్ హెల్త్ సిస్టమ్ క్రింద రూ.605 కోట్లు, పిల్లలకు పౌష్టికాహారం కల్పించేందుకు ఉద్దేశింపబడిన న్యూట్రిషియస్ ఫండ్ క్రింద రూ.413 కోట్లు తీసుకువచ్చాము. తెచ్చిన రూ.3320 కోట్లలో రూ.1100 కోట్లు కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ప్రపంచబ్యాంక్ ఇచ్చే డబ్బులలో పూర్తిగా గ్రాంట్ క్రింద తీసుకువచ్చాము. చిన్నపిల్లల చదువు కోసం, వారి పౌష్టికాహారం కోసం రూ.1100 కోట్లు ఉచితంగా , అంటే గ్రాంట్ క్రింద ఆంధ్రరాష్ట్రానికి తీసుకురావటం జరిగింది. ఇక్కడ వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్‌గురించి కూడా ప్రస్తావించాలి. ఈనాడు ఈ ప్రాంతాల్లో వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ చేస్తే తప్ప ముందుకుపోలేమనే ఉద్దేశ్యంతో మెట్ట ప్రాంతాల్లో వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కోసం రూ.320 కోట్లు తీసుకువచ్చి 5 జిల్లాలకు ఇవ్వటం జరిగింది.

ఈ వెనుకబడిన ప్రాంతాల పేదరికం తొలగించాలనే ఉద్దేశ్యంతో డిస్ట్రిక్ట్ పావర్టీ ఇనిషియేటివ్ ప్రాజెక్ట్ క్రింద రూ.585 కోట్లు తెచ్చి ముఖ్యంగా ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, అనంతపూర్, చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఇన్‌వెస్ట్‌చేయటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ హైవేస్ ప్రాజెక్ట్ క్రింద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండాలనే ఉద్దేశ్యంతో రూ.1845 కోట్లు తీసుకువచ్చాము. Andhra Pradesh Urban Services for Poor , A.P.I.D.C క్రింద 32 మండలాల కొరకు రూ.745 కోట్లు తీసుకువచ్చాము. ఇది మనకు పూర్తిగా గ్రాంట్‌గా ఇచ్చారు. అడవులు పూర్తిగా నశించిపోతున్నాయని, వర్షాలు పడటంలేదని, కనుక వాటిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎ.పి. ఫారెస్ట్రీ ప్రాజెక్ట్ క్రింద రూ.359 కోట్లు తీసుకువచ్చాము. ఆర్.ఐ.డి.ఎఫ్. క్రింద నాబార్డ్‌నుండి రూ.1640 కోట్లు, ఎ.ఐ.డి.పి. క్రింద రూ.745 కోట్లు తెచ్చాము. ఇవికాకుండా ఆంధ్రప్రదేశ్ పవర్ ప్రాజెక్ట్ క్రింద వరల్డ్ బ్యాంక్‌తో ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు రూ.300 కోట్లు డ్రాచేశాము. అందులో ఉద్దేశించబడిన మొత్తం రూ.4,300 కోట్లు. ఓ.ఇ.సి.ఎఫ్. క్రింద రూ.701 కోట్లు, డి.ఎఫ్.ఐ.డి. క్రింద రూ.542 కోట్లు, ఎ.పి. ట్రాన్స్‌కోకుగాని లేక పవర్ ఫైనాన్స్

కార్పొరేషన్‌కుగాని ఆర్.ఇ.సి. నుండి రూ.1000 కోట్లు తెచ్చాము. ఈ డబ్బంతా తెచ్చి ఇందులో మెజారిటీ ఎమౌంట్ వెనుకబడిన ప్రాంతాల్లో, పేదరికం ఉన్న ప్రాంతాల్లో ఖర్చుపెడుతున్నాము.

చాలామంది శాసనసభ్యులు మాట్లాడుతూ వారి కాలంలో కొన్ని తప్పులు చేశారని, ఇప్పుడు మమ్మల్ని డెవలప్‌మెంట్ చేయమని చెప్పారు. నేను ఒప్పుకుంటున్నాను. అభివృద్ధి విషయంలో అందరికంటే మేము ముందుంటాము. అందరం కలసి చేయాలి. ఎ.పి.-2 ప్రాజెక్ట్‌కు 1989లో ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా రూ.370 కోట్లు వరల్డ్‌బ్యాంక్ ద్వారా ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్ట్‌కు తీసుకువస్తే దానిని 1993 వరకు తీసుకోని కారణంగా ఫండ్ ల్యాప్స్ అయినది. నేను ముఖ్యమంత్రిని అయిన తరువాత వరల్డ్‌బ్యాంక్‌ను ఒప్పించి ల్యాప్స్ అయిన సుమారు రూ.1890 కోట్ల స్థానంలో రూ.951 కోట్లు తీసుకురాగలిగాను. ఈ రోజు అక్కడ పనులు జరుగుతున్నాయి. ఆవిధంగా ల్యాప్స్ అయిన ప్రాజెక్ట్‌ను తిరిగి ప్రారంభించాము. ఇన్ని సంవత్సరాలైనా వరంగల్ జిల్లాలో ఒక్క ఎకరం కూడా అదనంగా సాగులోకి రాలేదు, తేలేకపోయారు. రూ.496 కోట్లు ఎ.ఐ.డి.పి. క్రింద తీసుకువచ్చి ఆ డబ్బులు వరంగల్ జిల్లాలోఖర్చుపెట్టి అక్కడ సుమారు 1,05,000 ఎకరాలకు నీరిచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. ఆవిధంగా నీరిచ్చిన మాట వాస్తవం కాదా? శ్రీనివాసరావుగారు మాట్లాడుతూ ఎస్.ఆర్.ఎస్.పి.లో పూడిక పెరిగిపోయిందని, దానివల్ల ఆయకట్టు తగ్గిందని చెప్పారు. ఈ డబ్బంతా ఈరోజు ఖర్చుచేసి సుమారు 3,50,000 ఎకరాలకు ఆయకట్టును స్టెబిలైజ్ చేయటానికి ప్రయత్నిస్తున్నాము. కరీంనగర్‌లో 3,50,000 ఎకరాల ఆయకట్టు అనుకుంటే అందులో 2,50,000 ఎకరాల ఆయకట్టు గ్యాప్ భర్తీచేసిన మాట వాస్తవం కాదా? ఈ 5 సంవత్సరాల్లో కరీంనగర్‌లో 2,50,000 ఎకరాలకు, వరంగల్ జిల్లాలో 1,05,000 ఎకరాలకు ఆయకట్టును పెంచాము.

చాలామంది శాసనసభ్యులు మాట్లాడారు. నిజామబాద్ శాసనసభ్యులు కూడా మాట్లాడారు. శ్రీనివాస్‌గారు, గోవర్ధన్‌గారు మాట్లాడుతూ నిజాంసాగర్ పూడిపోతోందని, ఏవిధంగా చేస్తారని ప్రశ్నించారు. ఎప్పుడైనా వేసవికాలం వస్తే నిజాంసాగర్‌నుండి రైతులు అంతా హైదరాబాద్‌కు వచ్చి 2 టి.ఎం.సి.ల నీరు వదలిపెట్టండిని, 3 టి.ఎం.సి.ల నీరు వదిలిపెట్టండని, మా పంటలు కాపాడుకుంటామని అనే పరిస్థితులు గతంలో ఉండేవి. ఆ పరిస్థితులనుండి బయటకు వచ్చే విధంగా నేడు కళ్యాణివాగు, సింగితం డ్యామ్‌ల ద్వారా 1.5 టి.ఎం.సి.ల నీరు ఇచ్చి సుమారు ఒక లక్ష ఎకరాల ఆయకట్టు ఈరోజు స్టెబిలైజ్ చేసుకోగలుగుతున్నాము. అక్కడక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ కూడా నిజాంసాగర్ క్రింద సప్లిమెంట్ చేశాము. సుమారు 23,000 ఎకరాలు ఈవిధంగా సాగుచేయబడుతుంది. ఇందుకు రూ.19 కోట్లు ఖర్చుచేశాము. ఇటీవలే ఆలీసాగర్‌కు కూడా ఫౌండేషన్ వేశాము. దీనికి కూడా నిధులు ఖర్చుపెట్టాలి. దీన్ని కూడా టేకప్ చేస్తాము, ఇది తప్పకుండా టేకప్ చేస్తాము. ఇంకా ఏవిధంగా కార్యక్రమాలు చేయాలో మీ అందరితో మాట్లాడతాను. ఎస్.ఆర్.ఎస్.పి. నుండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఏవిధంగా వాటర్ తీసుకోవాలి, ఏవిధంగా నిజాంసాగర్‌ను ఆదుకోవాలి అనే విషయాలు ఆలోచిస్తున్నాము.
సా.6.50

అధ్యక్షా, అదిలాబాదు జిల్లాను చూసినట్లయితే, 1994 వరకు 78560 ఎకరాల ఆయకట్టును అభివృద్ధి చేశారు. మీకందరికీ తెలుసు అదిలాబాదు జిల్లాలో వర్షపాతం ఎక్కువగా వుంటుందని. అక్కడ అడవులు ఎక్కువగా వున్నాయి. అక్కడ గిరిజనులు ఎక్కువగా వున్నారు, వెనుకబడిన వర్గాల వారు కూడా ఎక్కువగానే వున్నారు.. అలాంటి ప్రాంతం 50సంవత్సరాలుగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురికాబడి కేవలం 78560 ఎకరాలకు నీళ్లు ఇస్తే, ఐదు సంవత్సరాల కాలంలో ఒక లక్ష ఎకరాలకు అదనంగా నీళ్లు ఇచ్చిన ఘనత తెలుగు దేశం ప్రభుత్వానిది కాదా? అని అడుగుతున్నాను. వట్టివాగు కింద 25వేల ఎకరాలను సాగులోకి తేవడానికి రూ. 52 కోట్లు ఖర్చు పెట్టాము. చలిమెల వాగు కింద 6వేల ఎకరాలకు సంబంధించి రూ.27కోట్లు ఖర్చు పెట్టాము, సాత్నాల ప్రాజెక్టు కింద 10వేల ఎకరాల సాగుకు సంబంధించి రూ. 11కోట్లు, స్వర్ణ ప్రాజెక్టు కింద 7 వేల ఎకరాల సాగుకు సంబంధించి రూ.3కోట్లు ఖర్చు చేయడం జరిగింది .శబర్మతి కింద 10వేల ఎకరాలను సాగులోకి తేవడానికి రూ.60లక్షలు ఖర్చు

పెట్టాం . సరస్వతి డి–25,27,28 ఈ మూడింటి కింద 10వేల ఎకరాలను సాగులోకి తెచ్చాం . లిఫ్ట్ ఇరిగేషన్–సరస్వతి కెనాల్ కింద 15కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 22వేల ఎకరాలను సాగులోకి తెచ్చాం . మైనర్ ఇరిగేషన్ ను టేకప్ చేసి రూ. 2కోట్లు ఖర్చు చేసి 10వేల ఎకరాలను అదనంగా సాగులోకి తెచ్చాము. ఈరోజు ఆ జిల్లాలో మొట్టమొదటిసారిగా ఒక లక్ష ఎకరాలను అదనంగా సాగులోకి తేవడమే గాకుండా, మీడియం ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ గాని ఇంకా ఎన్నో అవకాశాలున్నాయి. అదిలాబాదులో ఇంకా ఎక్కువ ఆయకట్లును తెచ్చే అవకాశం వుంది . అలాంటి ప్రాజెక్టులను ఇన్వెస్టిగేట్ చేశాం . కొన్నింటిని కమెన్స్ చేశారు. 5వేల ఎకరాలకు సంబంధించి రూ.14కోట్ల ఎర్రవాగు ప్రాజెక్టు, రూ.47కోట్లతో 10వేల ఎకరాల కోసం సుద్దవాగు ప్రాజెక్టు, బజార్ హత్నూర్ కు మొన్ననే ఫౌండేషన్ వేశాను. గిరిజన ప్రాంతంలోని ఉట్నూర్ ప్రాజెక్టు కింద 5వేల ఎకరాల సాగుకు సంబంధించి రూ.14కోట్లు, అదేమాదిరిగా రూ.14కోట్లతో 5వేల ఎకరాలకు సంబంధించి బోథ్ ప్రాజెక్టు, ఇవన్నీ కూడా నడుస్తున్నాయి. ఇంకా ఇన్వెస్టిగేషన్ చేయమన్నాం, ఈ జిల్లాలో ఎక్కువ ప్రాజక్టులను తీసుకోవలసిన అవసరం వుంది . ఇక్కడ వర్షపాతం వెయ్యి మిల్లీ మీటర్లు ఉంది. కాని నీళ్లను మాత్రం మనం ఉపయోగించుకోలేక పోతున్నాం . గిరిజన ప్రాంతాలు, వెనుకబడిన ప్రాంతాలున్నాయి. ఏల్లాలో వర్షపాతం అధికంగా వున్నా, వనరులున్నా అభివృద్ధికి మాత్రం నోచుకోకుండా పోయింది. మీకందరికీ తెలుసు, ఈ ప్రాంతంలోగాని, రాష్ట్రం మొత్తం గాని ఒక్కొక్క జిల్లాలో 20సార్లు, 25సార్లు, కొన్ని జిల్లాల్లో అయితే 30 సార్లు తిరిగి జిల్లాలను అవగాహన చేసుకున్నానని తెలియజేసుకుంటున్నాను. ఎవరు ఏమి చెప్పకపోయినా ఎక్కడ ఏమి జరుగుతోందో తెలుసుకునే పరిస్థితికి వచ్చాను. సమగ్ర అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తున్నాం .

ఇంతకుముందు గౌరవ సభ్యులు చాలా మంది నల్గొండ జిల్లా గురించి మాట్లాడారు. ఎస్.ఎల్.బి.సి .కి సంబంధించి, మొట్టమొదటిసారిగా తెలంగాణా ప్రాంతాలకు నీళ్లు రావాలని, నల్గొండ జిల్లాకు నీళ్లు ఇవ్వాలని ఈ ప్రాజెక్టును ప్రారంభించింది గౌరవనీయులు ఎన్.టి.రామారావుగారని తెలియజేసుకుంటున్నాను. నేను అడుగుతున్నాను, ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ పరిపాలనలో వున్నపుడు దీనికి మీరు ఎంత ఖర్చు చేశారు? కేవలం రూ.26కోట్లు ఖర్చు పెట్టారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో రూ.300 కోట్లు ఖర్చు పెట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని తెలియజేసుకుంటున్నాను. దీనికి గౌరవ మాధవరెడ్డిగారి పేరు మీద మాధవరెడ్డి సాగర్ అని పేరుపెట్టి ఆయన వర్థంతి లోపల ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని, ఇంకా రూ.30, 40 కోట్లు కావాలంటే, ఎంత కావాలంటే అంత ఇచ్చి, దాన్ని కంప్లీట్ చేయడానికి ఈ తెలుగుదేశం ప్రభుత్వం దృఢ సంకల్పంతో వుందని తెలియజేసుకుంటున్నాను. ఈవిధంగా నల్గొండలో కార్యక్రమం చేశాము.

మహబూబ్‌నగర్ జిల్లాను చూస్తే, జూరాల ప్రాజెక్టును 1981లో ప్రారంభం చేస్తే, దానిపైన డబ్బులు ఖర్చు పెట్టకపోతే, 1999లో మా ప్రభుత్వం డబ్బులు ఖర్చు పెట్టి 40వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కిందని మనవి చేస్తున్నాను. ఐదు సంవత్సరాల్లో రూ.120 కోట్లు ఖర్చు పెట్టాము. అదేవిధంగా ఆర్.డి.ఎస్ .(రాజోలిబండ డైవర్షన్ స్కీము) వుంది, దానికి సంబంధించిన పనులు కూడా స్వింగ్‌లో జరుగుతున్నాయి. ఈరోజు రూ.18.89కోట్లు దానికి ఖర్చు పెట్టడం జరిగింది. ఇంకా ఖర్చు పెట్టాలి . ఇంకా ఖర్చు పెట్టగలిగితే 30వేల ఎకరాలు రాబోయే మూడు, నాలుగు నెలల్లో లింక్ కెనాల్‌కు ఇచ్చే నీళ్ల ద్వారా సాగలోకి వచ్చే అవకాశం వస్తుంది. దానిపైన తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. తప్పకుండా డబులను ఖర్చుపెట్టి ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

అదేవిధంగా ఖమ్మం జిల్లా గురించి మాట్లాడారు. బెయిత్‌పల్లి ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌ను జలగం వెంగళరావుగారు ప్రారంభించారు. ఆయన అంటుండేవారు, నేను బ్రతికి వుండగా నీళ్లు కంప్లీట్ చేయలేరేమో, ఇది కాదని అన్నారు. ఇది 1972లో స్టార్ట్ అయితే తెలుగుదేశం ప్రభుత్వం రూ.16.69కోట్లు ఖర్చు పెట్టి ఈ ప్రాజెక్టును కంప్లీట్ చేశామని తెలియజేసుకుంటున్నాను. 1998లో 16వేల ఎకరాలకు నీరు ఇచ్చే అవకాశం వుండేది, రూ.దాదాపుగా రూ. 16కోట్ల నుంచి రూ.18కోట్లు ఖర్చు పెట్టి కంప్లీట్ చేశాము. అదేవిధంగా తాలిపేరు ప్రాజెక్టును కూడా కంప్లీట్ చేశాం, 24వేల ఎకరాలకు నీరు వస్తోంది. దీనికి రూ. 14కోట్లు ఖర్చు పెట్టాం .

పాలెం వాగు–మీడియం ఇరిగేషన్‌కు సంబంధించి రూ.62కోట్లు ఖర్చు పెట్టి ప్రారంభించాలి.  దీనివల్ల 24వేల ఎకరాలకు నీరు వస్తుంది, దీన్ని కూడా చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను.

ఒకసారి మనం ఆలోచిస్తే, రాష్ట్రానికి సంబంధించి ఆర్‌ఐడిఎఫ్ కింద రూ.1260కోట్లు శాంక్షన్ చేయించుకున్నాం, రూ.704కోట్లు ఇప్పటికే ఖర్చు పెట్టాం . ఎఐబిపి కింద రూ.1170కోట్లు శాంక్షన్ చేయించుకున్నాం, రూ.506కోట్లు ఇప్పటికే ఖర్చు పెట్టాము.  ఓఇసిఎఫ్ కింద రూ.550కోట్లు వచ్చింది, అందులో రూ.120కోట్లు ఖర్చు పెట్టాం . ఎపి–3 కింద రూ. 1890 కోట్లు వచ్చింది, అందులో రూ.597కోట్లు ఖర్చు  పెట్టాము.  ఎపిఇఆర్‌పి కింద రూ. 620కోట్లలో  రూ. 303 కోట్లు ఖర్చు పెట్టాం, హజార్డ్స్ మిటిగేషన్ కింద రూ.177కోట్లలో  రూ.79కోట్లు ఖర్చు పెట్టాము.  ఆవిధంగా రూ.5400 కోట్లలో రూ.2300 కోట్లు ఖర్చు పెట్టాము.  ఇరిగేషన్ కోసం రూ.3100 కోట్లు ఇఎపి ప్రాజెక్టు కింద వచ్చే ప్లాన్ మన దగ్గర వుం ది.  ఈ ఎక్సటర్నల్ ఎయిడ్స్ ప్రాజెక్ట్సు రూ.400 కోట్లు వుంటుంది, కరెక్టు ఫిగర్స్ నాదగ్గర లేవు కాని,  ఇంతకంటె ఎక్కువగానే వుంటుంది, రూ.400 కోట్లకు పైనే ఖర్చు పెట్టాము.     ఇరిగేషన్‌కు ఖర్చు చేసిన మొత్తం  చూస్తే,  నల్గొండ జిల్లాలో రూ.360కోట్లకు పైన ఖర్చు పెట్టాం, మహబూబ్‌నగర్ జిల్లాలో  రూ.238కోట్లు  ఖర్చు పెట్టాం, వరంగల్ జిల్లాలో రూ.326కోట్లు ఖర్చు పెటాం, అదిలాబాదు జిల్లాలో రూ.123కోట్లు, నిజాంబాద్ జిల్లాలో  రూ.114 కోట్లు  ఖర్చు పెట్టాం .  అదేమాదిరిగా వెనుకబడిన ప్రాంతాలైన కర్నూల్ జిల్లాలో రూ.660 కోట్లు, కడప జిల్లాలో రూ.360కోట్లు ఖర్చు పెట్టాం . రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలను మిగతా ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేయడం కోసం ఈ డబ్బులను ఖర్చు పెడుతూ ముందుకు పోతున్నాం . చేయవలసిన ప్రాజక్టులు ఇంక వున్నాయి. గోదావరి వాటర్ వుంది. చాలామంది మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు.   గోదావరి నీళ్లు తెస్తే తప్ప ఈ తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కాదని చెప్పారు.   గోదావరి నీళ్లకు ఎక్కడా కూడా ఆబ్జెక్షన్ లేదని కాదు.   ఈరోజు గోదావరి నుంచి 800 టింఎంసిల నీరు కాదు, వెయ్యి టిఎంసిల నీరు సముద్రంలోకి పోతోంది .  దీనికి పోటీ కూడా లేదు, ఆ నీళ్లను తేవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ తప్ప వేరే మార్గం లేదు.  ఈరోజు మిత్రులు చాలామంది మాట్లాడారు.  ఇచ్చంపల్లి ప్రాజెక్టును  మనం ఎందుకు చేయలేకపోతున్నామని అంటున్నారు.   కొన్ని పార్టీల వారైతే ఒక రకంగా మాట్లాడారు గాని, కాంగ్రెస్ వాళ్లయితే చాలా నిర్థిష్టంగా మాట్లాడారు.  నేను మిమ్ములను అడుగుతున్నాను, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి వద్దకు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు పోయి మీరు వారిని కన్‌విన్స్ చేయగలిగితే, రేపే  ఈ ప్రాజెక్టును ప్రారంభం చేయవచ్చు కదా, మీరెందుకు ఆ పని చేయలేకపోతున్నారని అడుగుతున్నాను.
రా.7.00

అధ్యక్షా, ఈ గోదావరి జలాలను వెనుకబడిన ప్రాంతాలలో ఉపయోగించుకోవాలి.  ఈ నీళ్లు ఉపయోగించుకోలేకపోతే అభివృద్ధికి  నోచుకోలేము.  అయితే ఈ గోదావరి జలాలను ఉపయోగించుకోవాలంటే కొంత ప్రయాస ఉంది.  గోదావరి వాటర్స్ యూటిలైజేషన్  కోసం ఒక అథారిటీని ఏర్పాటు చేసుకున్నాము.  దానిని వేరే వారికి అప్పచెబితే చేయలేరని, నేనే ఛైర్మన్‌గా ఉండి మంత్రులను, అధికారులను ఇందులో మెంబర్స్‌గా పెట్టుకున్నాము.   మొన్న సమావేశం పెట్టుకొని  డీటెయిల్డ్ యాక్షన్ ప్లాన్ తయారుచేసుకుంటున్నాము.  అదే మాదిరిగా కేంద్రప్రభుత్వంలో సిడబ్లుసి అబ్జక్షన్స్ ఏమి పెట్టకుండా, మంత్రిని కలిసి, వారి సహకారంతో కమిటీ ఎప్పటికప్పుడు సమావేశమై ఏమేమి చేయాలో  వారి గైడెన్సు తీసుకొని చేస్తున్నాము.  అదే విధంగా సిడబ్లుసి పర్మిషన్సు తీసుకోవడం కోసం ముందుకు పోతున్నాము.  ఎల్లంపల్లి దగ్గర ఒక రిజర్వాయర్ కట్టుకోవాలి.  ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్–1, స్టేజ్–2 కి సప్లిమెంట్ చేసుకోవలసిన అవసరం ఉంది.  దుమ్ముగూడెంలో ఒక చిన్న స్ట్రక్చర్ బ్రిటిష్ పీరియడ్‌లో కట్టారు.  దీనిని ఉపయోగించుకొని లిఫ్ట్ ఇరిగేషన్ చేయడానికి అవకాశం ఉంది.  నిజాంసాగర్‌కు ఆయకట్టు ఉంది.  దానిని సప్లిమెంట్ చేసుకోవలసిన అవసరం ఉంది.  పోలవరంలో మెయిన్ ప్రాజెక్ట్ వచ్చే లోపల మెట్ట ప్రాంతాలను అబివృద్ధి చేయడం కోసం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది.

ఆదిలాబాద్‌లో ప్రాణహితకోసం ఒక ప్రాజెక్టు కట్టగలిగితే ఈజీగా ఆ ప్రాంతం అంతా ఉపయోగించుకోగలుగుతుంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ను ఉపయోగించుకొని, ఇచ్చంపల్లి రిజర్వాయర్‌ను ఎంత హైట్ పెంచగలిగితే అంత పెంచాలి. ఒకవేళ ఉపయోగించుకోక పోయినా ఫౌండేషన్ వేసుకొని ఎంతవరకు పోగలిగితే, అంతవరకు పోయి, ఆ నీళ్ల ను తీసుకుంటూ, కావాలంటే మరల ముందుకు పోవాలని ఆలోచన చేస్తున్నాము. దీని కోసం హైలెవెల్ కమిటీ వేశాము. పోలవరం వల్ల పవర్ వస్తుంది. దీని వల్ల ప్రయివేటు వ్యక్తులు వస్తారు. ఒరిస్సాలో అవన్నీ స్టడీ చేయడానికి హై లెవెల్ కమిటీ వేసుకున్నాము. ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్-2, ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌కు ఒక చీఫ్ ఇంజనీర్‌ను పెట్టాము. మేము మొన్న ఫ్లడ్‌ఫ్లో కెనాల్ కోసం అక్కడి ఎమ్ఎల్ఏలతో కలిసి కూర్చుని డిస్కస్ చేస్తామని, సురేష్‌రెడ్డిగారితో చెప్పి పంపించాను. నిన్న వినాయక చవితి నిమజ్జనం ప్రొసెషన్ ఉంది. రేపు నేను ఢిల్లీ వెళుతున్నాను. ఎల్లుండి మీటింగు పెట్టుకొని, ఎమ్ఎల్ఏలందరు సహకరిస్తే, ల్యాండ్ అక్విజిషన్ కంప్లీట్ చేసి ఇమ్మీడియట్‌గా పని ప్రారంభించడానికి అవకాశం ఉంటుందని తెలియచేసుకుంటున్నాను. దుమ్ముగూడెం, ప్రాణహిత, ఎల్లంపల్లి, పెనుగంగ, లెండి, నిజాంసాగర్, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల కోసం నాలుగు కొత్త సర్కిల్స్‌ను ఏర్పాటు చేసుకున్నాము. మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్ పైన స్టడీ చేయమన్నాము. ఆదిలాబాదులో ఉన్న వాటిని ఎగ్జిక్యూట్ చేయాలని ఒక ప్రణాళిక తయారుచేస్తున్నాము. స్పెషల్ ఇన్‌వెస్టిగేషన్ పెడుతున్నాము. ఎప్పటికప్పుడు ఏ ప్రాజెక్టుకు డబ్బు పెట్టాలో పెట్టి ఆ విధంగా ముందుకు పోతున్నాము. ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్సు కౌలాస్‌నాల్, చిలమల వాగు , వట్టివాగు, తలిపేరులను రు.160కోట్లతో, 99వేల ఎకరాలకు ఆయకట్టు వచ్చే అవకాశం ఉంది. అది కూడా కంప్లీట్ చేయాలని ముందుకుపోతున్నాము. శుద్ధవాగు, గుండ్లవాగు, ఎర్రవాగు, పాలెంవాగు, మోడికుంట వాగు, లెండి, పెద్దవాగు, భూపతిపాలెం, ముర్రవాగు, శూరంపాలెం, కొవ్వాడ కాలువ, ముట్నూరి మల్లి ఇవన్ని కొత్త ప్రాజెక్ట్స్ ఉన్నాయి. వాటి ప్రణాళికలు తయారుచేసుకున్నాము.

ఈ రోజు మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్టు ఉంది. అదేవిధంగా ఎ . మాధవరెడ్డి కెనాల్ నల్గొండలో ఉంది. ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్-1, శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్, ఆర్‌డిఎస్ లింక్ కెనాల్, వంశధార స్టేజ్-2, ఫ్లడ్‌ఫ్లో కెనాల్ కాకుండా హంద్రీనీవా, గాలేరునగరి, గురురాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్‌కాని, నెట్టెంపాడు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, వెలిగొండ, పులిచింతల, జంజావతి, పెద్దగడ్డ, తోటపల్లి, తీర్థసాగరం, పెనుగంగ, తారకరామ, బీమ ఇవన్నీ ఉన్నాయి. జిల్లాల వారీగా చూస్తే విజయనగరం జిల్లా బాగా ఉపయోగపడుతుందనేది వాస్తవం . ఈ రోజు మనం ప్రాంతాల వారీగా చూసినట్లయితే మహబూబ్‌నగర్ జిల్లా చాలా వెనుకబడి ఉంది. ఇది వెనుకబడిన ప్రాంతాలకే వెనుకబడిన ప్రాంతం . అనంతపూర్ ఎడారి అయిపోతుందనిపిస్తుంది. విజయనగరం కూడా అన్ని ఏరియాలలో మహబూబ్‌నగర్‌తో సమానంగా వెనుకబడిన ప్రాంతం . ఈ విధంగా మనకు కొన్ని ఇబ్బందులున్నాయి. వంశధార స్టేజ్-2 శ్రీకాకుళానికి రాగలిగితే ఆటోమేటిక్‌గా తక్కువ ఖర్చుతో 60,70 వేల ఎకరాలు ఇమ్మీడియట్‌గా ఆయకట్టుకు వచ్చే అవకాశం ఉంది. అందుకే ఈ రోజు వేరియస్ సోర్సెస్ ద్వారా ఇక్కడ డబ్బును ఖర్చు పెట్టాలి. రాబోయే రోజులలో ఇంకా రు.3, 4 కోట్లు ఎంత తక్కువ కాదు అనుకొని మోబిలైజ్ చేసే పరిస్థితి ఉంది. నేను ఒకటే హామీ ఇస్తున్నాను. ఏవైతే వెనుకబడిన ప్రాంతాలున్నాయో, గోదావరి జలాలున్నాయో, మహబూబ్‌నగర్ జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ రావాలో అక్కడ, మాధవరెడ్డి సాగర్ ఉంది, వీటికి ఇమ్మీడియట్‌గా రు.3000 నుంచి రు.3500కోట్లు రాబోయే ఐదు సంవత్సరాలలో ఖర్చుపెట్టబోతున్నామని తెలియచేసుకుంటున్నాను. ఆ విధంగా మిగిలిన ప్రాంతాలు, ఏవైతే వెనుకబడిన ప్రాంతాలున్నాయో గుర్తిస్తాము. చాగలనాడు లిఫ్ట్ ఇరిగేషన్, శ్రీకాకుళం విజయనగరం ప్రాంతాలలో పెట్టాము. ఇంకొన్ని ప్రాంతాలున్నాయి. ఈ ప్రాంతాలన్నీ అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం కోసం వెనుకబడిన ప్రాంతాలను ఒక పద్ధతి ప్రకారం ముందుకు తీసుకుపోవాలని చూస్తున్నాము. నేను ఒకటే చెబుతున్నాను. ఈ ప్రభుత్వానికి క్రెడిబిలిటీ ఉంది. కాబట్టి బైట వారు అప్పు ఇవ్వాలని బాండ్సుకు పోయినా డబ్బులు పెట్టే పరిస్థితి ఉంది. దీనిని తిరిగి కడతామని నమ్మకంతో వారు ఇస్తామంటున్నారు. తిరిగి కట్టే శక్తిని సంపాదించుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా సంపాదించుకుంటూనే వెనుకబడిన ప్రాంతాలను ముందుకు తీసుకువెళ్లగలుగుతాము. ఈ ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలో వెనుకబడిన ప్రాంతాలను, పేదరికంలో ఉన్న

ప్రాంతాలను అన్ని విధాల అభివృద్ధి చేయడం కోసం ఇరిగేషన్‌కు పెద్దపీట వేయడం జరుగుతుంది. ఇరిగేషన్ ఉంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. నీళ్లు ఉంటే వ్యవసాయం చేసుకుంటారు. ఉపాధి ఉంటుంది. అన్ని విధాల ముందుకు పోయే అవకాశం ఉంటుంది. ఆవిధంగా మేము ఆలోచిస్తున్నాము.

ఈరోజు విద్యను గురించి చాలామంది మాట్లాడారు. విద్యను గురించి మాట్లాడినప్పుడు కనీసం మీరు బాగా చేశారని ఒక మాట చెబుతారని అనుకున్నాను. కాని ఎవరూ అనలేకపోయారు. కాబట్టి అందరికీ వాస్తవాలు తెలుసు కాబట్టి మాట్లాడినా తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఎక్కడా తిట్టలేదు. వారిలో వారు తిట్టుకున్నారు. దానినిబట్టి వారికి అర్థం అవుతుంది. కాని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పనులు అయ్యాయి. ఒకవేళ మీరు తప్పులు చెప్పినా ప్రజలు నమ్మరని తెలియచేసుకుంటున్నాను. ఈ రోజు విద్యా విషయంలో ఇదే అసెంబ్లీలో చెప్పాను. ఇటీవల 9,699కొత్త ప్రాథమిక పాఠశాలలు ప్రారంబిస్తున్నాము. అదేమాదిరిగా 22,587 స్కూల్ బిల్డింగ్సును ప్రారంబించాము. ఇవన్నీ చూస్తే ఆదిలాబాద్‌లో 1334 స్కూల్ బిల్డింగ్సు కట్టాము. మెదక్‌లో 1587, మహబూబ్‌నగర్‌లో 1430, అనంతపూర్‌లో 1454, శ్రీకాకుళంలో 1517, విజయనగరం 383, విశాఖపట్టణం 1700 స్కూల్ బిల్డింగ్సు ను కట్టాము. ఆ విధంగా వెనుకబడిన ప్రాంతాలన్ని చూసి, వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి, కృష్ణ, హైదరాబాదుకాని డిపెప్ ప్రాజెక్టులో లేవు. ఆ విధంగా వెనుకబడిన ప్రాంతాలలో నే ఈ స్కూల్ బిల్డింగ్సు కట్టాము. ఈ రోజు మెదక్ కాని, ఏ జిల్లాకు పోయినా బ్రహ్మాండమైన స్కూల్ బిల్డింగ్సు, కాంపౌండ్ వాల్స్ అన్నీ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే కట్టాము. గత ఐదు సంవత్సరాలలో స్కూల్ బిల్డింగ్సు వచ్చాయి తప్ప అంతకుముందు కాదని తెలియచేసుకుంటున్నాను. మండల్ రీసోర్సెస్ బిల్డింగ్సు క్రింద 466 మండలాలలో కట్టాము. 4352 ప్రైమరీ స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేశాము. మహబూబ్‌నగర్ జిల్లాలో 722 చేశాము.

రా.7 .10

మెదక్‌లో 582, అదిలాబాదులో 522, కరింనగర్‌లో 348, ఆవిధంగా ఇటీవల చేశాము . అదేమాదింగా హైస్కూల్సు అప్‌గ్రేడ్ చేయడం, ఏడ్ ఇవ్వడం జరిగింది . 1588 చేశాము . ఇందులో వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువగా ఇచ్చాము . కరింనగర్‌లో 129, మెదక్‌లో 140, రంగారెడ్డి జిల్లాలో 87, మహబుబ్‌నగర్‌లో 107 ఆ విధంగా హైస్కూల్సుకు ఇచ్చాము . ఇదే హౌసులో నేను ఒకటి హామీ ఇచ్చాను . రాబోయే 5 సంవత్సరాలలో నూటికి నూరుశాతం ఈ రాష్ట్రంలో లిటరెసి సాధించాలని, దానికి వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చిన వారు సహాయసహకారాలు అంధించాలని, వారిపై బాధ్యత పెట్టాము . ఎలమెంటరి స్కూల్సు కావాలన్నా, హైస్కూల్సు కావాలన్నా, ఇవ్వడం జరుసగుతోంది . ఎక్కడ టీచర్సు కొరత లేకుండా పర్మనెంటుగా ఏవిధంగా చేయాలో ఆ విధంగా కార్యక్రమం తయారు చేసి , ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటుచేసుకుని, రాబోయే 5 సంవత్సరాలలో ఈ కార్యక్రమాన్ని పూర్తిగా చేస్తామని ఆదేశాలు ఇచ్చాము . కార్యక్రమాలు చేపట్టాము . ప్రైమరి ఎడ్యుకేషన్‌లో ఏమాత్రం కూడా అనుమానం లేదు . రాజకీయ నాయకులు చేసుకోగలిగితే, సహకరిస్తే, 95 శాతం లిటరెసి సాధించేవరకు అందరం శ్రమిస్తామని తెలియచేసుకుంటున్నాను . ఆ విధంగా కార్యక్రమాలు చేసే అవకాశాలున్నాయి . అల్టిమేట్‌గా , ఈ ప్రాంతంలో చూస్తే, రెసిడెన్షియల్ స్కూల్సు ఎవ్వరూ ఇవ్వనటువంటి రెసిడెన్షియల్ స్కూల్సు ఇచ్చాము . క్వాలిటి పెంచాము . ఈరోజు మహబుబ్‌నగర్ జిల్లా బాగా వెనుకబడితే, 13 స్కూల్సు సోషల్ వెల్ఫేర్‌లో ఇచ్చాము . ఒకటి ట్రైబల్ వెల్ఫేర్‌లో ఇచ్చాము . వరంగల్‌లో 10, మెదక్‌లో 95, --- 10 ప్లస్ 2 ట్రైబల్ వెల్ఫేర్‌కు, శ్రీకాకుళంలో 8 , విజయనగరంలో 5 ప్లస్ 2 , వెస్టుగోదవావరిలో 4 ప్లస్ 1 ఇచ్చాము . చాలా స్పష్టంగా చెప్పాను . ఏ ప్రాంతాలు అయితే వెనుకబడినవి ప్రాంతాలు వున్నాయో వాటికి పెద్ద పేట వేశాము . మొన్న నేను ఇచ్చిన 40 కూడా వెనుకబడిన ప్రాంతాల్లో వచ్చాయి . జూనియర్ కాలేజీల గురించి ఇంతకు ముందు మిత్రులు మాట్లాడారు . మొన్న కూడా స్పష్టంగా చెప్పాను . ప్రైమరి ఎడ్యుకేషన్ వషయంలొ రాష్ట్రప్రభుత్వం ఫైనాన్సు ఇవ్వాలని బాధ్యత తీసుకోవాలని

అనుకున్నాము. ఇక్కడ వనరులు తక్కువగా వున్నాయని, ప్రైవేటు ఇన్‌వెస్ట్‌మెంట్స్ ను తీసుకురావాలని అనుకున్నాము. జూనియర్ కాలెజెస్ చాలావరకు వచ్చాయి. ఇవేకాకుండా ఇంకా ఎక్కువ కావాలి. ఆ విధంగా, రావడం కోసం ఏమి చేయాలి అన్నప్పుడు కొన్ని ఇన్‌సెంటివ్స్ ఇచ్చి – ఒక విద్యార్థికి వెయ్యి రూపాయలు చొప్పున మూడు సంవత్సరాల వరకు ఇవ్వాలని అనుకున్నాము. ఆవిధంగా ఇన్‌సెంటివ్స్ ఇచ్చినా కూడా జూనియర్ కాలేజీలు రాకుంటె, ప్రభుత్వమే పెట్టడానికి ముందుకు వస్తుంది. హైస్కూలు అయిన తరువాత ఏ కోర్సుకు వెళ్లాలన్నా జూనియర్ కాలేజి కావాలి. ఇంటర్‌మీడియేట్ చదువుకున్నవారు హయ్యర్ ఎడ్యుకేషన్‌కు పోయే పరిస్థితి వుంటుంది. ఏ ప్రాంతంలో అయితే జూనియర్ కాలేజీలు రావో, ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుంది. మూడు, నాలుగు నెలల్లో అన్ని జూనియర్ కాలేజీలు ఎస్టాబ్లిష్‌చేస్తామని తెలియచేసుకుంటున్నాను. ఇది తప్పకుండా బాధ్యత తీసుకుంటామని మనవిచేస్తున్నాను. డిగ్రీ కాలేజీ విషయం చెప్పారు. దీని విషయంలో నేను ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు డిగ్రీ కాలేజీల్లో టెక్నికల్ కాలీజీలకు చాలా ఢిఫరెన్సు ఇస్తున్నాము. ఇక్కడ కాలేజీ రేషనలైజ్ చేయడానికి అభ్యంతరం లేదు. ప్రైవేటును ఎట్రాక్టు చేస్తున్నాము. ఇవాళ చూశారు. భారతదేశంలో ఎక్కడా జరుగలేదు. ఇంజనీరింగు కాలేజీలను రెవిన్యూ డివిజన్ స్థాయిలో ఇచ్చాము. ఆవిధంగా వచ్చాయి .తరువాత, ఈరోజు ప్రతి టౌనులో, తాలూకాలో, హెడ్‌క్వార్టర్సులో పెట్టాలని తెలియచేసుకుంటున్నాను. కరీంనగర్ జిల్లాలో 7 ఇంజనీరింగు కాలేజీలు వచ్చాయి. ఖమ్మంలో 6 వచ్చాయి. వరంగల్‌లో 7, అదిలాబాదులో 6 వస్తున్నాయి. నల్లగొండలో 7, మహబూబ్‌నగర్‌లో 9 వచ్చాయి. ఇంతకు ముందు 105 వున్నాయి. ఇప్పుడు 44 ఇస్తున్నాము. రాబోయే సంవత్సరానికి దాదాపు 46 వస్తున్నాయి. ఆవిధంగా ఈ రాష్ట్రంలో 151 ఇంజనీరింగు కాలేజీలు వస్తున్నాయి. జిల్లాలోనే 7–8–9 –10 ఇంజనీరింగు కాలేజీలు ఇచ్చిన ఘనత దక్కింది. అన్ని ప్రాంతాలలో ఇస్తున్నాము. వెనుకబడిన ప్రాంతాలలో ఎక్కువగా ఇచ్చాము. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, డెంటల్ కాలేజీ ఒకటి ఇచ్చాము. ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటె, ఒక డెంటల్ కాలేజీ, మెడికల్ కాలేజీ వస్తే 500 సీట్లు వస్తున్నాయి. ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రంలో ఇంజనీరింగు కాలేజీలు 300 వుంటె, 140 కాలేలు రాయలసీమ తాలుకా హెడ్ క్వార్టర్స్‌లో వచ్చే పరిస్థితి వుంది. అన్ని ప్రాంతాలు అభివృద్ధి కావాలి. ఒక ప్రాంతం, ఒక చోటు, ఒక అర్బన్ ఏరియా అని కాకురా మారుమూల ప్రాంతలన్ని కూడా అభివృద్ధి కావాలనే ఉద్దేశ్యంతో, ఈ పాలసి నిర్ణయం తీసుకున్నాము. ఇది, భారతదేశంలో ఏ రాష్ట్రం తీసుకోలేదు. ఒక్క ఆంధ్రరాష్ట్రంలో తీసుకున్నాము. ఇప్పుడు ఇది అందరికి ఆదర్శం అయ్యే అవకాశం వుంది. అందుకని, విద్యలో చాలా స్పష్టంగా వున్నాం. ప్రాథమిక విద్యపై ప్రభుత్వం బాధ్యత తీసుకుంటున్నది. జూనియర్ కాలేజీ లేకపోతే ప్రభుత్వం పెట్టాలి అనుకుంటున్నాము. టెక్నికల్ గాని, మెకల్‌గాని అన్ని ప్రైవేట్ ఇన్‌వెస్టుమెంటుకొరకు పిలుస్తున్నాము. ట్రాన్సపరెంటుగా చేస్తున్నాము. నొటిఫికేషన్ ఇచ్చాము. ఎక్కడ కూడా వివక్షత లేకుండా ఎన్నో కాలేజీలు ఏ ఇబ్బంధి లేకుండా ఇచ్చాము. ఆ విధంగా రాష్ట్రంలో విద్యా విషయంలో చాలా స్పష్టమైన వైఖరి వుంది. ఆ విధంగా ఆలోచించి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, ప్రతిఒక్కరు చదువుకునే అవకాశం వుండాలని చేశాము. ప్రాథమిక విద్య నుండి, టెక్నికల్, మెడికల్, ఏది చదవాలన్నా, ఎన్ని కాలేజీలు కావాలన్నా, ఇవనన్ని ఆలోచిస్తున్నాము. ఒక ప్రణాళికా బద్ధంగా ముందుకు పోతున్నాము. రాబోయే సంవత్సరానికి ఎలిమెంటరీ స్కూల్సు, అప్పర్ ప్రైమరి స్కూల్సు, హైస్కూల్సు ఎన్ని కావాలో ఇప్పటినుండే ప్రాణాళిక తయారు చేస్తున్నాము. ఇది అంతా జనాభా పెరుగుదల రేషియోను బట్టి ఈ స్కూల్సును ఎస్టాబ్లిష్ చేస్తున్నాము. ప్రతి ఒక విద్యార్థిని కంప్యూటర్‌లో మానిటర్ చేయాలని, ఏ క్లాసులో, ఎప్పుడు డ్రాప్ అవుతున్నారు – ఎందుకు డ్రాప్ అవుతున్నారు – ఇవన్ని మానిటరింగు చేయడానికి ఒక ఇన్‌ఫర్‌మేషన్ సిస్టమ్‌ను పెట్టుకుని ముందుకు పోతున్నాము. ఇక్కడ ఎవరికి కూడా అనుమానం అవసరం లేదు. చాలాస్పష్టంగా ప్రభుత్వం వుంది. 5 సంవత్సరాలలో సమతౌల్యం తో ముందుకు పోతున్నాము. విద్య కోసం అన్ని విధాలుగా చర్య తీసుకున్నాము. తరువాత, ఈరోజు ఆరోగ్యం విషయం చూస్తే పేదవారు ఎన్నో ఇబ్బంధులు పడుతున్నారు. చాలా గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్లు లేకుండా, హాస్పిటల్స్ లేకుండా, ఇక్విప్‌మెంటు లేకుండా ఇబ్బందులు పడే పరిస్థితి వుంది

. కాని, ఒక్కరు కూడా ఈ విషయం మాట్లాడలేదు . దానిని బట్టి అర్థం అవుతోంది . వారు అంతా కుడా బిల్డింగులను చూశారు . డాక్టరును చూశారు .......

ఒక గౌరవ సభ్యుడు: డాక్టర్లు లేరు

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఒకదానికి మాత్రం పూర్తిగా ఒప్పుకున్నారు . ఏమిటంటె, బిల్డింగులు బాగా కట్టారని . డాక్టర్లు కొద్దిగా లేరని ఒప్పుకున్నారు .

(అంతరాయం )

శ్రీ జె సి . దివాకరరెడ్డి :- అవన్ని మేము చేసన బిల్డింగ్సే .

డా. పి . శంకరరావు :- ఇక్విప్‌మెంటు లేవు, డాక్టర్సు లేరు – కేవలం బిల్డింగు వుంటె సరిపోదు .

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు:- 1994 – 95లో 1961 మంది డాక్టర్లు వుంటె, ఈ సంవత్సరాలలో 3,837 మంది డాక్టర్సును నియమించాము . వారు పారామెడికల్ స్టాఫును 1305 మందిని నియమిస్తే , మేము 5,201 పారామెడికల్ స్టాఫ్‌ను నియమించాము . వారు పిహెచ్‌సిలు 21 ఇస్తే మేము 117 కొత్తగా శంక్షన్ చేశాము . తెలంగాణా ప్రాంతంలో కమ్యూనిటి హెల్తు సెంటర్సు అంతకు ముందు పట్టించుకోకపోతే, 8006 మందిని నియమించడం జరిగింది . ఉట్నూరులో 906, ఏటూరు నాగారంలో 116, భద్రా చలంలో 2,176 , పాడేరులో 2,800 మందిని నియమించడం జరిగింది .

రా. 7.20

ఆ విధంగా చూస్తే 806 మంది గడచిన 5 సంవత్సరాలలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను నియమించాము. ఎ.పి. ఫస్ట్ లెవెల్ హెల్త్ సెంటర్ క్రింద రు. 608 కోట్లు ఖర్చు చేశాము. రివైజ్డ్ నేషనల్ టి.బి. కంట్రోల్ క్రింద రు. 150 కోట్లు, మలేరియా ఎరాడికేషన్ క్రింద రు. 20 కోట్లు, ఎ.పి. ఎకనమిక్ రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్ట్ –హల్త్ క్రింద రు. 322 కోట్లు, రీప్రొడక్షన్ అండ్ ఛైల్డ్ హెల్త్ క్రింద రు.247 కోట్లు, ఎయిడ్స్ కంట్రోల్ క్రింద రు. 100 కోట్లు పెట్టాము. ఇదే కాకుండా, స్పెషల్ ప్రాజెక్ట్ క్రింద రు. 1456 కోట్లు శాంక్షన్ చేయించాము. అందరూ మాట్లాడుతున్నారు. మీ జిల్లాలలో ఒకసారి చూస్తే, ఎప్పుడూ ఖర్చు చెయ్యని విధంగా డబ్బు ఖర్చు చేశాము. వెనుకబడిన జిల్లాలలో రు. 137 కోట్లు,అనంతపూర్ జిల్లాలో పి.హెచ్.సిలు 605లకు 226 హాస్పటల్స్‌ను రెనొవేషన్ మరియు అప్‌గ్రెడేషన్‌కు ఖర్చు చేశాము. ఆ విధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో రు. 125 కోట్లు ఖర్చు చేశాము. నిజామాబాదు జిల్లాలో రు. 167 కోట్లు ఖర్చు చేశాము. ప్రతి జిల్లాలో మినిమం రు. 120 కోట్ల నుండి రు. 130 కోట్ల వరకూ ఖర్చు చేసి రు. 2 కోట్ల నుంచి రు. 10 కోట్ల వరకూ రెఫరల్ హాస్పటల్స్‌కు ఖర్చు చేసి, ప్రతి పి .హెచ్.సికి రు. 20 లక్షల చొప్పున 625 పి.హెచ్.సిలకు ఖర్చు చేసి, మొత్తం రెనొవేషన్ చేశాము. డాక్టర్లను ఇచ్చాము. కొంత వరకూ మందులు ఇచ్చాము. ఇంకా చెయ్యవలసి ఉంది. చాలా చెయ్యాలి. అసలు చెయ్యలేదు అంటే ఒప్పుకోను. చెయ్యవలసింది ఇంకా ఉందంటే సరే. రెగ్యులర్‌గా మానిటర్ చేస్తున్నాము. రెఫరల్ హాస్పటల్స్‌ను, తాలూకా హాస్పటల్స్ ఎక్కడ పెట్టామో అక్కడ మానిటర్ చేస్తున్నాము. అన్ని ప్రాథమిక కే ంద్రాలను కంప్యూటరైజ్ చెయ్యాలని చెప్పాము. చరిత్రలో ఎప్పుడూ పెట్టని విధంగా ఇన్ని హాస్పటల్ బిల్డింగ్స్‌ను, ఇంత ఎక్విప్‌మెంట్‌ను కానీ

ఇంత మంది డాక్టర్లను కానీ పెట్టడం మొదటిసారి జరిగింది. శాసన సభ్యులను వారి తాలూకా హాస్పటల్స్‌లో, హెడ్‌క్వార్టర్స్‌లో ఉండే పి.హెచ్.సిలలో ఛైర్మన్లుగా పెట్టాము. కన్సల్టేటివ్ కమిటీలలో పెట్టాము. సరిగ్గా పని చెయ్యకపోతే వారి తప్పే కానీ ప్రభుత్వం తప్పు కానే కాదు. రాబోయే రోజులలో బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌లో ఎక్కువ టైం కూర్చుని, అవసరమయితే వారంలో రెండు రోజులు హాస్పటల్స్‌లో ఉండి, పేషెంట్స్‌ని చూస్తే చాలు ఆనందం . శ్రీనివాస్‌గారికి డిస్ట్రిక్ట్ హాస్పటల్ ఉంది. చాలామందికి మంచి హాస్పటల్స్ పెట్టాము. సరిగ్గా చేసుకోవడం వారి బాధ్యత. అదే విధంగా ఒకసారి రు. 9 కోట్లు, రు. 10 కోట్లు చాలా ఖర్చు చేశాము.

ఎలక్ట్రిసిటీ విషయం మళ్లీ ఇక్కడ దీని గురించి కొందరు రాజకీయాలకు పోతారు. నేను రాజకీయాలకు పోవడం లేదు. ఒకటి చెబుతున్నాను. ఏ విధంగా ఖర్చు చేశారు అనేది ఉంది. మొదటి స్థానంలో ఎలక్ట్రిసిటీకి సంబంధించి నల్గొండ ఉంది. అక్కడ చూస్తే, ఇ.హెచ్.పి సబ్‌స్టేషన్స్ 13, 33 కె.వి సబ్ స్టేషన్స్ 125, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్, 12204, వ్యవసాయ కనెక్షన్లు 1,60,216 ఉన్నాయి.

(అంతరాయం)

శ్రీ పి. గోవర్ధన రెడ్డిః ఇంకా షార్టేజీ ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఉంటుంది. ఉండకుండా ఉండదు. రు. 300 కోట్లు మాధవరెడ్డి సాగర్‌కు ఇచ్చాము. వారి జిల్లాకు పెద్ద సంఖ్యలో ఇచ్చాము. మొదటి స్థానంలో ఉంది. రెండవ స్థానంలో కరీంనగర్ చూస్తే, 9 ఇ.హెచ్.పి సబ్‌స్టేషన్స్ , 90 – 33 కె.వి సబ్‌స్టేషన్స్, మొత్తం కలిపి 99 అదే కాకుండా 8,451 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్, 2,01,170 వ్యవసాయ కనెక్షన్లు – ఆ విధంగా ఆ జిల్లాలో మాగ్జిమం ఉంది. మూడవ స్థానంలో వరంగల్ ఉంది. ఇక్కడ 11 ఇ. హెచ్.పి సబ్‌స్టేషన్స్, 98–33 కె.వి సబ్‌స్టేషన్లు రెండూ కలిపి 109 అయితే, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ 11,217, వ్యవసాయ కనెక్షన్స్ 1,89,324. 4వ స్థానంలో మెదక్‌లో 17 ఇ.హెచ్.పి సబ్‌స్టేషన్లు, 123 – 33 కె.వి సబ్‌స్టేషన్స్ – రెండూ కలిపి 140 కాగా, 8,933 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్,1,25,396 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. నిజామాబాదులో చిన్న జిల్లా అయినా అక్కడ 11 ఇ.హెచ్.పి సబ్‌స్టేషన్లు, 110 – 33 కె.వి సబ్‌స్టేషన్లు, మొత్తం 121 కాగా, 1,27,648 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో 10 ఇ.హెచ్.పి సబ్‌స్టేషన్స్, 109–33 కె.వి సబ్‌స్టేషన్లు, 9512 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్, 1,27,661 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః ఇవన్నీ 1947 నుంచీ వచ్చాయా? మీ పరిపాలనలో వచ్చాయా? చెప్పండి.

డా. పి.శంకర రావుః మీరు ముఖ్యమంత్రి అయిన తరువాత మహబూబ్‌నగర్‌కు ఎన్ని సబ్‌స్టేషన్స్ ఇచ్చారనేది చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః చెబుతాను. తొందరపడకండి. కంపేర్ చెయ్యడానికి నేను సిద్ధంగా ఉన్నాను. కావాలంటే వివరాలు చర్చిద్దాము. గడచిన 5 సంవత్సరాలలో మేము ఎన్ని చేశాము, అంతకు ముందు కాంగ్రెస్ వారు ఎన్ని చేశారు అనేది చర్చించడానికి అనేది చర్చించడానికి సిద్ధంగా ఉన్నాను. దీని కంటే మంచి అవకాశం కూడా రాదు. టోటల్ డేటా ఉంది. అదే విధంగా చిత్తూరు కూడా 18 ఇ. హెచ్.పి సబ్‌స్టేషన్స్, 116 –33 కె.వి సబ్‌స్టేషన్స్, మొత్తం 134 కాగా, 12,143 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్, 1,78,138 వ్యవసాయ బావుల కనెక్షన్లు ఉన్నాయి. మరొక విషయం చెప్పాలి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉన్నాయి. అక్కడ నిజంగానే అభివృద్ధికి నోచుకోలేదు. విజయనగరంలో చాలా తక్కువ ఉంది. 5 ఇ. హెచ్.పి స్టేషన్లు, 23 – 33 కె.వి సబ్‌స్టేషన్లు మొత్తం కలిపి 28, 2,795 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ అయితే, 20,549 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. శ్రీకాకుళంలో 4 ఇ.హెచ్.పి సబ్ స్టేషన్లు, 21 – 22 కె.వి సబ్‌స్టేషన్లు, మొత్తం 25 అయితే, 3,251 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్, 18,574 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. విశాఖపట్నంలో 13 ఇ.హెచ్.పి సబ్‌స్టేషన్లు, 54– 33 కె.వి సబ్‌స్టేషన్లు,

రెండూ కలిపి 67, 471 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్, 20,938 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. ఈ మూడు జిల్లాలలో చూస్తే ఒక జిల్లాలో సగం కూడా లేవు.

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః ముఖ్యమంత్రిగారి వాగ్దాటికి జోహార్లు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః దివాకర రెడ్డిగారూ వాస్తవాలు ఎవరూ కనుమరుగు చెయ్యలేరు. తాత్కాలికంగా మాట్లాడవచ్చు కానీ వెంకటరెడ్డిగారు ఏం మాట్లాడినా నోరుందని, చెల్లుతుందని అనుకుంటే ప్రజలు అప్రీషియేట్ చేసే పరిస్థితిలో లేరు. అందుకే మనం క్రెడిబిలిటీని పోగొట్టుకుంటున్నాము. వాస్తవాలు మాట్లాడాలి. రాజకీయంగా నడవాలి, రాజకీయంగా ఉపన్యాసాలు ఇవ్వాలి, రాజకీయాలు సాధించాలి అనుకుంటే మాత్రం ప్రజలే సాక్షులు. వారికి వాస్తవాలు తెలుసు. వారే నిర్ణయిస్తారు. ప్రకాశం జిల్లా కూడా కంపేర్ చెయ్యాలి. అక్కడ 11 ఇ.హెచ్.పి సబ్‌స్టేషన్లు, 62 –33 కె.వి సబ్‌స్టేషన్లు మొత్తం కలిపి 73 కాగా, 6,249 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, 50,441 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి.
రా.7.30

అధ్యక్షా, అదిలాబాదు జిల్లాలో 7 ఇహెచ్‌పి సబ్ స్టేషన్స్ , 59, 33 కెవి సబ్ స్టేషన్స్ అంటే మొత్తం 66 , 4743 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్, 53502 వ్యవసాయ కనెక్షన్స్ యివ్వడం జరిగింది. మా దివాకరరెడ్డిగారు అడిగిన దానికి నా దగ్గర డేటా రెడీగా వుంది.

శ్రీ డి. శ్రీనివాస్: ఇక్కడ రాయలసీమ అభిమానం అన్నమాట. మా దివాకరరెడ్డి అట.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: శ్రీనివాస్ గారు కూడా మా శ్రీనివాస్ గారే. మనమందరం మిత్రులమే. ఎవరం శత్రువులం కాదు. మనం మన మన రోల్స్ ప్లే చేస్తున్నాము తప్ప ఎవరం శత్రువులం కాదు. అందరం మిత్రపక్షమే, అందరం మిత్రులమే హౌస్‌లో . దాని గురించి ఏమీ అనుమానం అక్కరలేదు. అందరం ఒకే ఫ్యామిలీ. ప్రజలకు న్యాయం చేయడం కోసం డిఫరెంట్ రోల్స్‌లో ముందుకు పోతున్నామని తెలియజేస్తున్నాను. అదేమాదిరిగా నేను మొత్తం కంపేరిజన్ చెప్పడానికి రెడీగా వున్నాను. కాకపోతే మరొక అరగంట పడుతుంది. మీరు చూసినట్లయితే ఈ ఐదు సంవత్సరాల్లో ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయనంత డెవలప్ చేశాము. నల్గొండలో 3796 ట్రాన్స్‌ఫార్మర్స్ యిచ్చాము. నిజామాబాద్‌లో 4893, మెదక్‌లో 3610, మహబూబ్‌నగర్‌లో 3878 ట్రాన్స్‌ఫార్మర్లు యిచ్చాము. అదే మాదిరిగా అనంతపురంలో 2416, కడపలో 2408, శ్రీకాకుళంలో 469, విజయనగరంలో 939, ఈ విధంగా ఐదు సంవత్సరాల్లో సుమారు 58,704 ట్రాన్స్‌ఫార్మర్స్ యిచ్చాము. మొత్తం ట్రాన్స్‌ఫార్మర్స్ కంటే ఈ ఐదు సంవత్సరాల్లో ఎక్కువ ట్రాన్స్‌ఫార్మర్స్ అంటే మొత్తం ఒక లక్షా 83 వేల ట్రాన్స్‌ఫార్మర్స్ అయితే అందులో 59 వేల ట్రాన్స్‌ఫార్మర్స్ ఈ ఐదు సంవత్సరాల్లో యిచ్చిన విషయం తెలియజేసుకుంటున్నాను.గత 50 సంవత్సరాల్లో లక్షా 30 వేలు యిస్తే ఈ ఐదు సంవత్సరాల కాలంలో 59 వేల ట్రాన్స్‌ఫార్మర్స్ యిచ్చాము.

(అధికారపార్టీ సభ్యులనుండి హర్షధ్వానాలు)

ఇది హిస్టరీ అని తెలియజేస్తున్నాను. అదేమాదిరిగా రు. 2,682 కోట్లు ఈ ఐదు సంవత్సరాల్లో ఖర్చు చేశాము. రంగారెడ్డి జిల్లాలో రు. 324 కోట్లు ఖర్చు చేశాము. చిత్తూరు జిల్లాలో రు. 202 కోట్లు, నల్గొండ జిల్లాలో రు. 179 కోట్లు, కర్నూల్ జిల్లాలో రు. 179 కోట్లు, మహబూబ్‌నగర్ జిల్లాలో రు. 169 కోట్లు, మెదక్ జిల్లాలో రు. 168 కోట్లు, వరంగల్ జిల్లాలో రు. 165 కోట్లు ఖర్చు చేశాము. ఆ విధంగా ఐదు సంవత్సరాల కాలంలో మేక్సిమం ఖర్చు చేశాము. అదేమాదిరిగా రాబోయే రోజుల్లో ఏవిధంగా ఖర్చు చేయాలనేది అంచనాలు తయారు చేస్తున్నాము. నల్గొండ జిల్లాలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా వుండడం వల్ల లోడ్ ఎక్కువ వుంటుంది. అందుకని రెండు 200 కెవి సబ్‌స్టేషన్స్, ఒకటి 132 కెవి సబ్‌స్టేషన్, 33 కెవి సబ్‌స్టేషన్స్ ఆరు పెడుతున్నాము. ఖమ్మంలో డియఫ్ఐడి కూడా యాడ్ అవుతోంది. అందువల్ల అక్కడ ఒకటి 132 కెవి సబ్‌స్టేషన్, పది 33 కెవి సబ్‌స్టేషన్స్ పెడుతున్నాము. కరీంనగర్‌లో 31 , 132 కెవి సబ్‌స్టేషన్స్, 42 , 33 కెవి సబ్‌స్టేషన్స్ , అట్లాగే మెదక్‌లో ఒకటి 220 కెవి సబ్‌స్టేషన్, 24 , 33 కెవి సబ్‌స్టేషన్స్, మహబూబ్‌నగర్‌లో డియఫ్ఐడి, ఇవన్నీ వస్తున్నాయి. అదేమాదిరిగా ప్రకాశం జిల్లాలో 220 కెవి సబ్‌స్టేషన్ ఒకటి, 132 కెవి సబ్‌స్టేషన్ ఒకటి , 33 కెవి సబ్‌స్టేషన్స్ ఆరు పెడుతున్నాము. ఈఁడబ్బే కాకుండా యింతకుమునుపే చెప్పినట్లుగా , లో వోల్టేజ్ లేకుండా చేయడం కోసం, ట్రాన్స్‌ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ యింకా స్ట్రెంగ్తెన్ చేయడం కోసం పెద్ద ఎత్తున ముందుకు పోతున్నాము. ఆ విధంగా ఈ కార్యక్రమాలన్నీ చేపడుతున్నామని తెలియజేస్తున్నాను. దీనికోసం రు. 5,900 కోట్లు యిప్పటివరకు వేరియస్ ఏజన్సీస్ ద్వారా శాంక్షన్ అయిన డబ్బు వుంది. ఆవిధంగా ఈ కార్యక్రమం చేపట్టబోతున్నాము. ఇందులో చాలావరకు డబ్బు వెనుకబడిన ప్రాంతాలకు వస్తున్నాయని తెలియజేస్తున్నాను. ఆవిధంగా ఈ కార్యక్రమాలు మనం చేస్తున్నాము. పవర్ విషయంలో ఎవరికీ అనుమానం అవసరం లేదు. మీరు చూసినట్లయితే ఐదు సంవత్సరాలకు పూర్వం ఎంత పవర్ వాడారో యిప్పుడు అంతకు డబుల్ వాడుతున్నారు. కొన్ని జిల్లాలలో డబల్ అయింది. 1/3 భాగం ట్రాన్స్‌ఫార్మర్లు పెరిగాయి. 400 కెవి సబ్ స్టేషన్స్ 220, 132 కెవి సబ్‌స్టేషన్స్ కూడా గణనీయంగా పెరిగాయి. ఇంకా ఎక్కువగా పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎక్కడా లో వోల్టేజ్ లేకుండా అన్ని ప్రాంతాల్లో సమతుల్యం వుండే విధంగా ముందుకు తీసుకుపోవడం కోసం అన్ని విధాలా ప్రయత్నిస్తున్నాము. ఇటీవల 500 మెగావాట్ల పవర్ స్టేషన్‌ను రు. 1250 కోట్ల ఖర్చుతో పూర్తి చేశాము. సింహాద్రి పవర్ ప్రాజెక్టు విశాఖపట్నంలో పెట్టారు. ఎందుకు యిక్కడ పెట్టలేదంటే , సింహాద్రి పవర్ ప్రాజెక్టుకు, విజయవాడలోని విటిపియస్‌కు కూడా తాల్చేరు నుండి కోల్ వస్తుంది. అక్కడి నుండి కోల్‌ను యిక్కడకు తీసుకురావాలంటే ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జెస్ ఎక్కువయ్యే అవకాశం వుంది. బిపియల్ ప్రాజెక్టు ఒకటే రామగుండంలో పెట్టాము. భూపాలపల్లిలో కోల్ పిటింగ్ స్టేషన్ వస్తుందనుకున్నాము. అది కూడా ఎంత రిజర్వ్ వుందో చూసుకోవలసిన అవసరం వుంది. తప్పకుండా ప్రైవేట్ స్థాయిలో భూపాలపల్లిలో కోల్ పిటెడ్ పవర్ స్టేషన్ ఎస్టాబ్లిష్ చేయడం కోసం యిమీడియేట్‌గా ప్రయత్నాలు చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. ఇవి కూడా వస్తాయి. శంకరపల్లి విషయం అడిగారు. శంకర పల్లిలో నాఫ్తా బేస్డ్‌గా పెట్టడానికి యన్‌టిపిసి వారు ముందుకు వచ్చారు. కానీ ఈరోజు నాఫ్తా రేటు పెరిగింది. గ్యాస్‌తో రావాలంటే పైప్‌లైన్ వేయాలి. పైప్‌లైన్ వచ్చే పరిస్థితి లేదు. అందువల్ల పెట్టలేకపోయారు తప్ప మరొకటి కాదని తెలియజేసుకుంటున్నాను. కోల్ విషయంలో సింగరేణి కాలరీస్‌లో వుండే బొగ్గు టై అప్ అయ్యింది . మరలా ప్రయత్నం చేద్దాము. వస్తే తప్పకుండా ఎస్టాబ్లిష్ చేద్దాము. ఇక్కడ ఎస్టాబ్లిష్ చేయడం కంటే, రామగుండంలో కానీ లేదా ఎక్కడయితే కోల్ వుందో అక్కడ పెడితే యింకా చౌక అవుతుంది ఇక్కడ పెట్టలేమని తెలియజేస్తున్నాను. ఇక్కడ కూడా ప్రయత్నం చేయవచ్చు. వుయ్ విల్ డు దట్. అందుకే భూపాలపల్లి విషయం చెప్పాను.

శ్రీ పి. గోవర్థనరెడ్డి: హైదరాబాదులో 800 కెవి స్టేషన్ పెడతారా? ప్రతి కేపిటల్ సిటీలో పవర్ స్టేషన్ పెట్టారు. లైన్ లాస్ లేకుండా వుండడం కోసం హైదరాబాదులో కంపల్సరీ ఒకటిపెట్టాలి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: కాస్ట్, ఎఫెక్టివ్‌నెస్ రెండూ మనం ఆలోచించాలి. ట్రాన్స్‌మిషన్ లైన్స్ అన్నీ వేసి హైదరాబాదు తేవడానికి ఎంత అవుతుందనేది చూడాలి. కోల్, లేదా గ్యాస్ ఏది కావాలనేది చూడాలి. గ్యాస్‌కు అవుతే పైప్‌లైన్

కావాలి, కోల్‌కు ట్రాన్స్‌పోర్టేషన్ చూడాలి . రెండింటిలో ఏది చౌక అవుతే దానికి పోవాలి. హైదరాబాదులో పెట్టే విషయం ఎగ్జామిన్ చేయవలసిన అవసరం వుంది. ఎగ్జామిన్ చేస్తాము. ఏవిధంగా అయినా కాస్ట్ ఎఫెక్టివ్‌గా వుంటే హైదరాబాద్ పరిసరాల్లో పెట్టడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేసుకుంటున్నాను. ఈవిధంగా రాష్ట్రాన్ని పవర్ విషయంలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాము. ఇంకా భారీ ఎత్తున పోవలసిన అవసరం వుంది. ఆవిధంగా ముందుకు పోతున్నామని తెలియజేస్తున్నాను.

ఈనాడు రోడ్స్ విషయంలో ఎవరికీ అనుమానం లేకుండా అన్ని ప్రాంతాలలోని రోడ్స్‌ను డెవలప్ చేస్తున్నాము. నల్గొండలో రు. 108 కోట్లు ఖర్చు చేస్తున్నాము. ఖమ్మంలో రు. 185 కోట్లు ఖర్చు చేశాము. వరంగల్‌లో రు. 153 కోట్లు, కరీంనగర్‌లో రు. 150 కోట్లు, కడపలో రు. 268 కోట్లు, చిత్తూరులో రు. 271 కోట్లు, ఈ విధంగా అన్ని జిల్లాలలో మనం డబ్బు ఖర్చు చేశాము. శ్రీకాకుళంతో మొదలుపెట్టి అన్ని జిల్లాలలో మేగ్జిమం ఖర్చు చేసి ,రోడ్ల విషయంలో అన్ని ప్రాంతాలకు న్యాయం జరిగేటట్లు ఖర్చు చేశాము. రోడ్ల నెట్ వర్క్ చూసినట్లయితే కొన్ని కొన్ని జిల్లాలలో ఎక్కువ వుంది. రోడ్ల నెట్‌వర్క్ బాగా వున్న జిల్లాలను చూసినట్లయితే కరీంనగర్‌లో 8,800 కిలోమీటర్లు, మహబూబ్‌నగర్‌లో 10,620కిలోమీటర్లు, ఇవన్నీ నేషనల్ హైవేస్ , స్టేట్ హైవేస్, మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్స్, రూరల్ రోడ్స్, లోకల్ బాడీ రోడ్స్, ప్రాజెక్ట్ రోడ్స్ . అన్నీ కలిపి ఈవిధంగా వున్నాయి. అదేమాదిరిగా నల్గొండలో 9593 కిలోమీటర్లు, వెస్ట్ గోదావరిలో 7090 కిలోమీటర్లు, కృష్ణా జిల్లాలో 7897 కిలోమీటర్ల రోడ్లు వున్నాయి. విజయనగరంలో 4440 కిలోమీటర్ల రోడ్లు మాత్రమే వున్నాయి. శ్రీకాకుళంలో 5447 కిలోమీటర్ల రోడ్డు వుంది. ఈవిధంగా అన్ని జిల్లాలలో రోడ్ల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేయడం జరిగింది. జిల్లా పరిషత్ క్రింద టేక్‌వోవర్ చేసిన రోడ్ల విషయంలో కొంత సమస్య వుంది. దీని విషయం ఆలోచిస్తున్నాము. ఆర్ అండ్ బి టేకప్ చేశాము కాని భారీ ఎత్తున డబ్బు పెట్టవలసిన అవసరం వుంది. అవసరమైతే స్పెషల్ ప్రాజెక్టును ఆలోచించి హడ్కో ద్వారా టైఅప్ చేయాలని అనుకుంటున్నాము. తప్పకుండా వెనుకబడిన ప్రాంతాలకు కూడా అధిక ప్రాధాన్యత యివ్వడం జరుగుతుంది. కొన్ని జిల్లాలలో, మెట్ట ప్రాంతాలలో రోడ్స్ బాగున్నాయి. దానికి కారణం రెడ్ సాయిల్ కావడం, మొరం బాగా వుండడం . అటువంటి చోట్ల రోడ్డు వేస్తే బలంగా వుంటుంది. డెల్టా ప్రాంతాలలో రోడ్ త్వరగా పోతుంది. వాటర్ స్టాగ్నేషన్, బ్లాక్ సాయిల్ కావడం ఇందుకు కారణం . ఈరోజు ఎపిఇఆర్‌పి క్రింద మారుమూల ప్రాంతాలయిన అదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఈ మూడు జిల్లాలలో ప్రతి ఒక్క జిల్లాకు రు. 100 కోట్ల చొప్పున పంచాయతీరాజ్ రోడ్లు తీసుకున్నాము. దీనికి రు. 415 కోట్లు కేటాయించాము. ఈ పనులు జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. నాబార్డ్ రోడ్ల కోసం రు. 391 కోట్లు కేటాయించి అన్ని జిల్లాలలో ఈక్వల్‌గా ఖర్చు చేస్తున్నామని మీకు తెలియజేసుకుంటున్నాను.

రోడ్ల తరువాత త్రాగునీటి సమస్య వుంది. త్రాగునీటి సమస్య విషయంలో కొన్ని జిల్లాలలో మేక్సిమం డబ్బు ఖర్చు చేశాము. వరంగల్‌లో రు. 106 కోట్లు, వాళ్లకు శాంక్షన్ లేకపోయినా మొత్తం ఖర్చు చేసి కంప్లీట్ చేసుకునే పరిస్థితికి వచ్చాము. మెదక్‌లో రు. 167 కోట్లు ఖర్చు చేశాము. మహబూబ్‌నగర్‌లో రు. 87 కోట్లు, అదే విధంగా నల్గొండలో రు. 65 కోట్లు ఖర్చు చేశాము. మహబూబ్‌నగర్‌లో రు. 82 కోట్లు ఖర్చు చేసి డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్‌కు, వనపర్తికి కొత్తకోటకు, జడ్చర్లకు త్రాగునీరు అందించే పరిస్థితికి వచ్చాము. త్రాగునీటి కొరకు గతంలో ఎప్పుడూ ఖర్చు చేయనంత ఎక్కువ డబ్బు ఈ ఐదు సంవత్సరాల్లో ఖర్చు చేశాము. పుట్టపర్తి సత్యసాయిబాబా గారు రెండు జిల్లాలకు త్రాగునీటి కొరకు డబ్బు యిస్తామంటే స్పెషల్ ప్రాజెక్టులుగా మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలలో రెండు ప్రాజెక్టులు యింప్లిమెంట్ చేశాము. ఇవి రెండు వెనుకబడిన ప్రాంతాలన్న విషయం తెలియజేసుకుంటున్నాను. ఆవిధంగా ఈ ప్రాజెక్టులన్నీ యింప్లిమెంట్ చేశాము. ఈ ప్రాంతాలలో వర్షపాతం బాగా వుంది. వెనుకబడిన ప్రాంతాలను మనం వెనుకబడిన ప్రాంతాలుగా చేశాము తప్ప వర్షపాతం తక్కువ లేదు. నిజామాబాదులో 1028 మిల్లీమీటర్లు, అదిలాబాదులో 993 మిల్లీమీటర్లు, వరంగల్‌లో 975 మిల్లీమీటర్లు, ఖమ్మంలో 956 మిల్లీమీటర్లు, అదే మాదిరిగా మహబూబ్‌నగర్‌లో 703 మిల్లీమీటర్లు వర్షపాతం వుంది. రాయలసీమలోని అనంతపురంలో 427 మిల్లీమీటర్లు, కర్నూల్‌లో 561 మిల్లీమీటర్లు, కడపలో 619 మిల్లీమీటర్లు, చిత్తూరులో 790 మిల్లీమీటర్లు వర్షపాతం వుంది. ప్రకాశం జిల్లాలో తక్కువ వర్షపాతం

669 మిల్లీమీటర్లు, తక్కువ వర్షపాతం వుంది. ఈవిధంగా ఆలోచిస్తే వర్షపాతం రాష్ట్రంలోని రెండు, మూడు జిల్లాలలో తప్ప మిగతా అన్ని జిల్లాలలో బాగా వుంది. మానవ ప్రయత్నంలోని లోపాలు తప్ప నేచర్, పరిస్థితులు బాగున్నాయి. కొంతమంది సభ్యులు మాట్లాడుతూ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఎక్కడ పెట్టారని అడిగారు. నేను మిమ్ములను అడుగుతున్నాను. ఏ ఊరికి పోయినా మీకు కనబడుతున్నాయి. ఎవరికీ అనుమానం అవసరం లేదు.

రా.7.40

ఎడ్వాక్రా థ్రిఫ్ట్ గ్రూప్స్ కలిపి 3 లక్షల 30 వేల దాకా వున్నాయి. రు. 650 కోట్లు సేవింగ్స్ చేశారు. అర్బన్ ఏరియాలో డ్వాక్రా క్రింద 19,204 గ్రూప్స్ వున్నాయి. సియంఇపై క్రింద 7014 వచ్చాయి. వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ కమిటీస్ 540 వున్నాయి. ఇప్పటికి రు. 1400 కోట్లు టై అప్ చేశాము. రు. 2,600, కోట్లు టై అప్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. మెట్ట ప్రాంతాల్లో వర్షపాతం విపరీతంగా వుంది. లిఫ్ట్ యిరిగేషన్ ద్వారా కూడా నీరు తేవడానికి ప్రయత్నిస్తున్నాము, తెస్తాము. ఎక్కడికక్కడ భూగర్భ జలం పెంచుకోవడం కోసం కృషి చేస్తున్నాము. మెట్ట ప్రాంతాల్లో పంప్‌సెట్స్ పెట్టుకుంటున్నారు. అందువల్ల భూగర్భ జలాలు తగ్గి యింబ్యాలెన్స్ వస్తోంది. అందువల్ల భూగర్భ జలాలను పెంచడం తప్ప వేరు మార్గం లేదనే వుద్దేశంతో రు. 4,000 కోట్ల రూపాయల ఖర్చుతో వంద లక్షల హెక్టార్లలో వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ కావాలని అనుకుంటున్నాము. ఇప్పటికి 30 లక్షల హెక్టార్లు మనం కవర్ చేశాము. మిగిలిన 70 లక్షల హెక్టార్లను రాబోయే మూడు, నాలుగు సంవత్సరాల్లో కవర్ చేయబోతున్నాము. అయితే ప్రాజెక్టు రావడం ఒక ఎత్తు, సద్వినియోగం చేసుకోవడం మరొక ఎత్తు . సద్వినియోగం చేసుకోవడం ముఖ్యమని తెలియజేసుకుంటున్నాను. అందుకే ‘‘నీరు – మీరు '' పెట్టాము. ప్రకాశం జిల్లాలో ఈ కార్యక్రమం క్రింద కాంటూర్ ట్రెంచెస్ కొట్టిన తరువాత భూగర్భ జలాలు పెరిగాయి. చాలావరకు ముందుకు పోగలిగాము. చదువు విషయంలో, నీరు మీరు విషయంలో, వాతావరణ పరిరక్షణ విషయంలో , ఫ్యామిలీ ప్లానింగ్ విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరినీ కలిసి రమ్మన్నాము. అందరూ ఏకగ్రీవంగా ముందుకు వచ్చారు. అందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ కార్యక్రమం కానివ్వండి, వనసంరక్షణ సమితులు కానివ్వండి చాలా పెద్ద ఎత్తున చేశాము. వనసంరక్షణ సమితులు 6616 వున్నాయి. 13 లక్షల మంది ముస్లిం సభ్యులు వున్నారు. 7 లక్షలమంది యస్‌సి, యస్‌టిలు , అంటే 53 శాతం మంది వున్నారు. అదిలాబాద్, ఖమ్మం, ఈస్ట్ గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో యివి ఎక్కువగా వున్నాయి. 50 శాతం వరకు బీడీ ఆకు ద్వారా వచ్చే డబ్బులు వనసంరక్షణ సమితులకు యిచ్చాము. ఆ విధంగా మీరు చూసినట్లయితే 1008 వనసంరక్షణ సమితులు అదిలాబాదు జిల్లాలో వున్నాయి. ఆవిధంగా ఆ జిల్లాలో లక్షా 42 వేల 978 మంది సభ్యులు వున్నారు. 3 లక్షల 36 వేల 253 హెక్టార్స్ భూమి వీరి అధీనంలో వుంది. అన్ని జిల్లాలలో ఎక్కడ అడవులు ఎక్కువగా వుంటే అక్కడ సభ్యులు వున్నారు. దీన్ని ఉద్యమ స్ఫూర్తితో తీసుకురావలసిన అవసరం వుందని మీకు తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా '' సాగునీటి సంఘాలు ''పెట్టాము. ఇవి 10,400 వున్నాయి. మొట్టమొదటిసారిగా చాలామంది అడిగారు. వారి ప్రాంతాలలో మైనర్ యిరిగేషన్ కొరకు డబ్బు పెట్టలేదని అడగడం జరిగింది . మైనర్ యిరిగేషన్ విషయంలో రు. 140 కోట్లు రెండు వేల చెరువుల కోసం ఎస్టిమేట్స్ తయారు చేయించాము. జనవరిలో పని ప్రారంభించబోతున్నాము. పోయిన సంవత్సరం , ఈ సంవత్సరం వారిని మట్టి తీసుకోండంటే వొండ్రు మట్టి తీసుకున్నారు. ఆ మట్టి పొలాలకు వేశారు. ఈ కార్యక్రమం భారీ ఎత్తున చేయాలనుకుంటున్నాము. జనవరి నుండి పంచాయతీరాజ్ ట్యాంక్స్, యిరిగేషన్ ట్యాంక్స్ యితర ట్యాంక్స్ విషయంలో పెద్ద ఎత్తున పనులు చేపట్టాలని ఆలోచిస్తున్నామనే విషయం మీకు తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమం చేశాము.

ఎడ్యుకేషన్ కమిటీస్ విషయంలో హౌస్‌లో బిల్ వస్తుంది. 50 శాతం మహిళా రిజర్వేషన్ పెట్టాలని అనుకుంటున్నాము. ఆ విధంగా ఈ సెషన్‌లోనే బిల్ పెట్టాలనుకుంటున్నాము. తరువాత ఎన్నికలు పెట్టాలనుకుంటున్నాము. ఐసిడియస్ ప్రోగ్రామ్‌కు సంబంధించి మదర్స్ కమిటీలు పెట్టి వారికే అప్పచెప్పాము. ఈ విధంగా రాష్ట్రంలో 5 లక్షల 87 వేల 321 సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ వున్నాయి. వీటన్నింటినీ ఉపయోగించుకొని మనం ముందుకు పోవడం కోసం ఈరోజు '' జన్మభూమి '' కార్యక్రమం చేపట్టాము

.కొంతమందికి యిష్టం లేకపోయినప్పటికి జన్మభూమి కార్యక్రమం ద్వారా అధికార యంత్రాంగం ప్రజలకు దగ్గరయ్యారు. అదే విధంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా ప్రజలలో ఒక చైతన్యం తీసుకురాగలిగాము. దానివల్ల తీవ్రవాదులు దూరమయ్యారు. ప్రజలకే బాధ్యతలు అప్పచెప్పామనే విషయం తను ద్వారా తెలియజేసుకుంటున్నాను. చాలామంది మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మీరు ఏమి చేస్తారో చెప్పవలసిందిగా కోరారు. స్థూలంగా ఐదు సంవతసరాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఏవిధంగా జరిగాయో చూశారు. ఏ తేడాలు లేకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాము. నేను నమ్మాను వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసి పేదరికాన్ని నిర్మూలన చేయాలని. మీరంతా చెప్పారు. ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓట్లు వేశారు. మీ నిజాయితే నిరూపించుకోండి. మాట్లాడిన ప్రకారం చేయండి అని చెప్పారు. రూలింగ్ పార్టీ వారే కాకుండా ప్రతిపక్షాలలో వుండే మీరు కూడా ఆ మాట చెప్పారు. మీరు నాపై పెట్టుకున్న నమ్మకానికి మరొకసారి ప్రభుత్వం తరఫున , వ్యకిగతంగా కూడా నా నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. ఆనమ్మకం మీరు పెట్టుకోగలిగినందుకు చాలా సంతోషం అని మీకు తెలియజేసుకుంటున్నాను.

రా.7.50

అధ్యక్షా, ఈ రోజు చాలా మంది డబ్బుల విషయం చెప్పారు. నేను ఒక్కటే అందరికి తెలియజేస్తున్నాను. మన అందరి కర్తవ్యం పేదరిక నిర్మూలన. అదే విధంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి. అదే విధంగా మిగిలిన ప్రాంతాలను కూడా ఏ విధంగా ముందుకు తీసుకు పోవాలో తీసుకు పోవడం. ఎంత డబ్బు ఖర్చు పెట్టామో నేను ఒకసారి చెబుతాను. ఆ విధంగా చూస్తే ఎ.పి. ఇరిగేషన్ ప్రాజెక్టు – 3 లో రు.1071 కోట్లు ఖర్చు పెట్టాము. ఎ.పి ఎకనామిక్ రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్టులో రు.3320 కోట్ల లో రు.2233 కోట్లు ఖర్చు పెట్టాము. ఆంధ్రప్రదేశ్ ఫస్ట్ రెఫరల్ హెల్త్ సిస్టంకు రు.202 కోట్లు ఖర్చు పెట్టాము. వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ 5 జిల్లాలలో వచ్చింది. రు.320 కోట్లు ఇప్పుడు ఖర్చు పెట్టాము. డిస్ట్రిక్ట్ పావర్టీ అల్లీవియేషన్ ప్రాజెక్టు అన్నారు. 6 జిల్లాలు ఇన్‌క్లూడ్ చేశాము. ఈ 6 జిల్లాల్లో రు.585 కోట్లు ఖర్చు పెట్టాలి. ఎ.పి స్టేట్ హైవే ప్రాజెక్టులో రు.1847 కోట్లు ఉంటే ఇంకా రు.1367 కోట్లు ఖర్చు పెట్టాలి. ఎ.పి పవర్ ప్రాజెక్ట్ రు.4300 కోట్లలో రు.300 కోట్లు తీసుకున్నాము. ఇంకా రు.4000 కోట్లు రీ స్ట్రక్చరింగ్ మనం అయితే ట్రాన్స్‌మిషన్ క్రింద తీసుకోవలసిన అవసరం ఉంది. ఓ.ఇ.సి.ఎఫ్ లో రు.701 కోట్లలో రు.701 కోట్లు ఖర్చు పెట్టాలి. డి.ఎఫ్.ఐ.డి లో రు.542 కోట్లలో రు.542 కోట్లు ఖర్చు పెట్టాలి. ఎ.పి అర్బన్ సర్వీస్ ఫర్ పూర్ డిఎఫ్ఐడి క్రింద 32 మునిసిపాలిటీలకు వచ్చింది. 32 మునిసిపాలిటీలకు రు.747 కోట్లు ఆ డబ్బు ఖర్చు పెట్టాలి. ఎ.పి ఫారెస్ట్రీ ప్రాజెక్టు క్రింద రు.359 కోట్లలో రు.25 కోట్ల బ్యాలెన్స్ ఉంది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ కానీ, ఆర్.ఇ.సి కానీ రు.1000 కోట్లు శాంక్షన్ అయింది. ఆ రు.1000 కోట్లు ఖర్చు పెట్టాలి. ఆర్ఐడిఎఫ్ క్రింద రు.1640 కోట్లు శాంక్షన్ అయింది. రు.1230 కోట్ల పైన ఖర్చు పెట్టాము. రు. 410 కోట్లు ఖర్చు పెట్టాలి. ఎఐబిపి క్రింద రు.745 కోట్లు వస్తే దానిలో రు.245 కోట్ల పైన ఖర్చు పెట్టాలి. మరి మొత్తం దీనిలో రు.13449 కోట్లు వివిధ స్కీముల ద్వారా వచ్చిన డబ్బు ఉంది. కొన్ని శాంక్షన్ చేశాము. కొన్ని కావాలంటే ఇది చేయవచ్చు. ఈ డబ్బులు అన్నీ కూడా ఎక్కడ బ్యాక్‌వర్డ్ ఏరియాలు ఉన్నాయో ఎక్కడ పేదరికం ఉన్నదో అక్కడ ముందు ప్రాధాన్యత ఇస్తున్నాము. ఆ విధంగా రు.13449 కోట్లలో రాబోయే 5 సంవత్సరాలలో మనం ఖర్చు పెట్టే అవకాశం లేదు. ఇది కాకుండా ఏదైతే తీవ్రవాదులు ఉంటే ఆ ప్రాంతం కూడా వెనుకబడిన ప్రాంతాలు కానీ ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టు తయారుచేయాలని అనుకుంటున్నాము. ఈ రోజు మనం చూస్తే ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ వచ్చింది. ఈ రెండూ కాకుండా రాష్ట్రంలో ముఖ్యంగా అనంతపురం, చిత్తూరులో వచ్చింది. శ్రీకాకుళం, విజయనగరం వచ్చింది. ఇవి కాకుండా తెలంగాణా జిల్లాల్లో వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ, మెదక్ ఉన్నాయి. ఈ 5, 6 జిల్లాలు మళ్లీ ఆలోచిస్తున్నాము. ఆర్. ఆర్. డిస్ట్రిక్ట్ కూడా . ఈ జిల్లాలో కూడా తూర్పు ప్రాంతం బాగా అభివృద్ధి అయింది. హోం మినిస్టర్ కాన్‌స్టిట్యుయన్సీ బాగానే ఉంది. అదే విధంగా ఇబ్రహీం పట్నం, హిమాయత్‌నగర్ కానీ ఈ కాన్‌స్టిట్యుయన్సీలు బాగానే ఉన్నాయి. పడమట ప్రాంతం అక్కడ ఒవైసీ గారు ఎందుకు సపోర్టు చేస్తున్నారంటే ఒవైసీ గారి ఫాదర్ ఎమ్.పి. ఆ విధంగా మూడు నియోజక వర్గాలు వెనుకబడ్డాయి. దీనికి కారణం ఆలోచిస్తే ఎన్నో కారణాలు ఉన్నాయి. ఆ ప్రాంతంలోని నీళ్లు అన్నీ హైదరాబాదుకు రావాలని. అక్కడ కూడా ఇండస్ట్రీస్ పెట్టుకుండా, చెక్ డ్యామ్స్ కట్టకుండా గ్రౌండ్ వాటర్ ఉపయోగించనివ్వకుండా చేశాము.

తాండూరు , వికారాబాద్ , పరిగి, చేవెళ్ల ఈ ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి. ఈ ప్రాంతాలు కూడా పెట్టుకుంటాము. ఇవి కాకుండా ప్రకాశం జిల్లా, విశాఖపట్నం జిల్లా ఉన్నాయి. ఇంకా కొన్ని మెట్ట ప్రాంతాలు కడప, కర్నూలు ఇలాంటి జిల్లాలు ఉన్నాయి. వాటికి అన్నిటికీ ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టు పావర్టీ ఎరాడికేషన్ కోసం, పేదరిక నిర్మూలన కోసం ఇంకో ప్రాజెక్టు ఆలోచన చేస్తున్నాము. ఇవి కాకుండా ఇరిగేషన్ కోసం చెప్పాను. ఏదైతే గోదావరి నీళ్లు తేవాలో దీని కోసం ఆలోచన చేస్తున్నాము. దీనికి బాండ్స్ ద్వారా కానీ, ఎక్స్టర్నల్ ఏజెన్సీస్ ద్వారా కానీ కొంత డబ్బు పే చేసి అది కూడా పెట్టాలి అనుకుంటున్నాము. ఫారెస్టు ఏరియాలో ఇంకో ప్రాజెక్టు పెట్టుకుని ఈ ఫారెస్టులను కాపాడుకోవాలని ఆలోచిస్తున్నాము అని తెలియజేసుకుంటున్నాను.

అదే మాదిరిగా ఈ సంవత్సరం అదనంగా బడ్జెటులో పెట్టినది కాకుండా రు.250 కోట్లు వెనుకబడిన ప్రాంతాలలో విద్య కోసం, ఆరోగ్యం కోసం , న్యూట్రిషన్ , షెల్టర్, నీటిసరఫరా, రూరల్ రోడ్ల కోసం ఖర్చు పెడుతున్నామని తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా ఈ రెండు డబ్బులు ఖర్చు అవుతాయని పదే పదే చెబుతున్నాను. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం పెట్టే డబ్బే కాక ఇంకా కొంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కానీ, ప్రైవేట్ ఇన్‌వెస్ట్‌మెంట్ రావాలి. ఈరోజు చూస్తే హైదరాబాదులో ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్స్ కానీ అదే విధంగా ఎయిర్ పోర్టు కానీ దగ్గర, దగ్గర 3, 4 వేల కోట్లు ఇన్వెస్ట్‌మెంట్ వచ్చే అవకాశం ఉంది. ఈ రు. 4 వేల కోట్లతో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు వస్తే ఒవైసీ గారు మీకు బాగా తెలుసు. ఓల్డ్ సిటీ మొత్తం బ్రహ్మాండంగా అభివృద్ధి అయ్యే అవకాశం వస్తుంది. మీరు ఎన్ని చెప్పినా అభివృద్ధి ఆగదు.

SRI ASADUDDIN OWAISI: There is no water, Sir.

SRI N.CHANDRABABU NAIDU: Water will come. Don't bother. You will get water. We are going to give water. ఏ విధంగా వాటర్ తేవాలో ప్రయత్నం చేస్తున్నాము. ఇవన్ని ఏ మాత్రం కూడా నిలిపే పరిస్థితి లేదు. బ్రహ్మాండంగా మనం చేసే అవకాశం ఉంది. అదే విధంగా ఈ రోజు మీరు చూస్తే హైదరాబాదు అంతా కూడా ఒక ఇంటర్నేషనల్ సిటీగా ఏషియాకి హైదరాబాదు ఒక ట్రాన్సిట్ హబ్ గా తయారు చేయాలనుకుంటున్నాము.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి నవ్వులు)

కొంత మంది నవ్వుతూ ఉన్నారు. ఇదే మాదిరిగా నవ్వుతూ వస్తున్నారు. ఇక్కడ నవ్విన వాళ్లలో కొందరు ఇక్కడే ఉన్నారు. మళ్లీ తిరిగి వస్తారు అన్న నమ్మకం కూడా లేదు. వినలేకుండా బాధ పడుతున్నారు. మీరు ఏమీ వినలేరు. మీరు ఏమి కావాలో , మీ బాధలు ప్రజలు చూసుకుంటారు.

ఇది 5 వేల ఎకరాలు ల్యాండ్ అక్వైర్ చేశాము. హైదరాబాదులో ఉండే వారికి తెలుసు కానీ, ఎక్కడో ఉండే వారికి మీకు తెలియదు. మీరు అభివృద్ధిని ఆశించడం లేదు. మీకు అభివృద్ధి అవసరం లేదు. మీకు రాజకీయమే కావాలి. ఈ రోజు మీరు చూస్తే ఈ హౌస్‌లోనే అందరూ ఎట్లా మాట్లాడారో, మీరు ఎట్లా మాట్లాడారో – అధికారాన్ని అనుభవించిన మీరే ఆ విధంగా మాట్లాడితే అధికారం లేని వ్యక్తులు అభివృద్ధిని కావాలనుకున్నారు. దీనికి మించి పొజిషన్‌కి పోలేరు. మళ్లీ ఏదో ఒకటి రాజకీయం చేయాలని చూస్తున్నారు. మీ నిజ స్వరూపం ఇది. ఈ రోజు కూడా ఇక్కడ కూడా బయట పడింది అని తెలియజేసుకుంటున్నాను. నేను దీనిని గురించి బాధ పడడం లేదు. నేను మీ సహాయాన్ని కోరుతున్నాను. అందరము కలుద్దాము. అభివృద్ధి చేద్దాము. ఒకరిని ఒకరం కించపరచుకునే పరిస్థితి వద్దు. అభివృద్ధి చేయవలసిన అవసరం చాలా ఉంది.

ఈ ప్రాంతం వెనుకబడి ఉంది. ఈనాడు చేసినా చేయవలసింది చాలా ఉంది. అందరం సమిష్టిగా ప్రయత్నం చేస్తే తప్ప ఇది సాధ్యం కాదనే ఉద్దేశ్యంతో ఈ విషయాలు మీకు చెబుతున్నాను. ఇది కాకుండా ఈ రోజు హైదరాబాదు చూస్తే చుట్టు పక్కల అభివృద్ధి అవుతోంది. ఆర్.ఆర్ డిస్ట్రిక్ట్, మాదాపూర్ కానీ ఆ ప్రాంతంలోని మేడ్చెల్, సరూర్‌నగర్ ఈ ఏరియాలలో అన్నీ అభివృద్ధి అవుతున్నాయి. తరువాత మనకు అభివృద్ధి అయ్యే ప్రాంతాలు చూస్తే మెదక్ జిల్లా ఉంది. పటాన్‌చెరువు దాటుకుంటే మెదక్ అభివృద్ధి అయ్యే అవకాశం ఉంది. నల్గొండ జిల్లా , చౌటుప్పల్ అభివృద్ధి అయ్యే పరిస్థితి ఉంది. ఇంకా మహబూబ్‌నగర్ ఉంది. జడ్చర్లలో కనుక మంచి ఇండస్ట్రియల్ ఎస్టేట్ పెట్టగలిగితే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వస్తే జడ్చర్ల ఆటోమ్యాటిక్‌గా బ్రహ్మాండంగా ఇండస్ట్రీస్ సర్‌వైవ్ అయ్యే పరిస్థితి వస్తుంది. శంషాబాద్ హార్డ్‌వేర్ పార్క్ కోసం 5 వేల ఎకరాలు క్రియేట్ చేశాము. దాని తరువాత పోవాలంటే షాద్‌నగర్ పోవాలి. జడ్చర్ల పోవాలి. జడ్చర్లకు నీళ్లు కూడా కృష్ణా నుంచి తేవచ్చు అని అది కూడా ఆలోచిస్తున్నామని కూడా మీకు తెలియ జేసుకుంటున్నాను. ఆ విధంగా దానిని కూడా ప్రారంభించాలని అనుకుంటున్నాము.

అదే మాదిరిగా వరంగల్. వరంగల్ కూడా చాలా ముఖ్యమైన సెంటర్. అక్కడ కూడా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఒక ఇండస్ట్రియల్ ఎస్టేటు పెట్టుకుని అక్కడ అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. అది కూడా సీరియస్‌గా తీసుకుంటున్నాము. ఆ విధంగా వరంగల్‌లో ఒక ఇండస్ట్రియల్ ఎస్టేటు, ఐటి ఈ రెండూ వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి అవుతుంది. జడ్చర్ల రెండవ ఇండస్ట్రియల్ ఎస్టేట్ గా అయ్యే అవకాశం వస్తుంది అని తెలియజేసుకుంటున్నాను. ఈ రెండూ కాకుండా ఇంకా చాలా ప్రయత్నాలు చేస్తున్నాము. ప్రైవేటు ఇన్వెస్ట్‌మెంట్ నిజామాబాద్ కూడా శ్రీనివాస్ గారు చెప్పినట్లు ఇప్పటికే మీ జిల్లాలో మెడికల్ కాలేజీలు వచ్చాయి. ఇండస్ట్రీస్‌కు పోవాలి. అన్నీ ఇస్తున్నాము. మీరు అందరూ సహకరిస్తే పెద్ద డిస్టెన్స్ కాదు. హైదరాబాదు నుంచి 2.30, 3.00 గంటల ప్రయాణం. నేషనల్ హైవే ఉంది. మనం డెవలప్ చేసే అవకాశాలు న్నాయి. బ్రాడ్‌గేజ్ విషయం కూడా చాలాసార్లు నేనైతే మమతా బెనర్జీ గారితో మాట్లాడాను. మా దేవేందర్ గౌడ్ గారు చెబుతున్నారు. మీ మల్లికార్జున రావు గారు రైల్వే మినిస్టరుగా ఉన్నప్పుడు చేయలేకపోయారు అని అంటున్నారు.

శ్రీ డి. శ్రీనివాస్:– ఇప్పటి సంగతి మాట్లాడదాము. అప్పటి సంగతి ఎందుకు?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– నేను మొన్న కూడా మాట్లాడాను. దీనిని ప్రయారిటీ క్రింద టేకప్ చేస్తున్నాము. ఎందుకంటే ఒక ఎకనామిక్ సెంటర్ ఉంది. నిజామా బాద్ నుంచి, హైదరాబాదు, నిజామాబాదు నుంచి మహారాష్ట్ర కానీ ఆ రైల్వే లైను తేగలిగితే చాలా వరకు వ్యాపారం బాగా అభివృద్ధి అయ్యే అవకాశం ఉంది. ఆ విధంగా కూడా ఆలోచన చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

అదే మాదిరిగా ఇంకా కొన్ని ప్రాంతాలలో రాయచూర్ కానీ, గుత్తి కానీ బ్రాడ్‌గేజ్ వచ్చింది. ఇంకా కొన్ని కనెక్టివిటీస్ ఉన్నాయి. పెద్దపల్లి నుంచి నిజామాబాద్ కూడా ఒక పని ఉంది. ఇవన్నీ కూడా ప్రయారిటీస్ పెట్టుకుని పనిచేస్తున్నాము అని కూడా తెలియజేసుకుంటున్నా ను.

నేషనల్ గేమ్స్ అన్నీ హైదరాబాదుకు 2002 సంవత్సరానికి వస్తుంది. రు.200 కోట్లు ఖర్చు పెట్టబోతున్నాము. గేమ్స్ విలేజ్‌ని స్టార్ట్ చేస్తున్నాము. గేమ్స్ పైన ఎవరికి ఇంటరెస్టు ఉంటే వారు అందరూ సహకరించాలి అని కోరుతున్నాను. అదే మాదిరిగా ఏషియాడ్ అక్టోబర్ 2002 సంవత్సరంలో వస్తుంది. అది ఇండియాకు వచ్చే అవకాశం ఉంది. ఎలాగూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేస్తున్నాము కాబట్టి ఇంకో రు.400 కోట్లు ఖర్చు పెట్టగలిగితే రు.600 కోట్లతో ఏషియాడ్ కూడా ఇక్కడకు వచ్చే అవకాశం ఉంది. మినిస్టరు గారు చెబుతున్నారు. నేను కూడా ప్రయత్నం చేస్తాను. ఒకవేళ రాగలిగితే రెండూ ఉపయోగపడతాయని చెప్పి కూడా మీకు తెలియజేసుకుంటున్నా ను. ఈ రోజు రాష్ట్రంలో 31 మెగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్‌ని ఐడెంటిఫై చేశాము.

రా. 8-00

ఇందులో టూరిజం కానీ, ఇం డస్ట్రీ కానీ ఇవన్నీ పెద్ద ఎత్తున ఐడెంటిఫై చేశాము. కొన్ని రోడ్లు ఐడెంటిఫై చేశాము. ఇవన్నీ మానిటర్ చేస్తున్నాము. సుమారు 30 వేల కోట్ల రూపాయల ఇన్వెస్ట్మెంట్ బ్యాక్వర్డ్ ఏరియాలకు వచ్చే అవకాశం వున్నది. అయితే ఎన్ని వున్నా కూడా రాష్ట్రంలో ఎక్కడైతే సొంక్టిటీ వుంటుందో , లా అండ్ ఆర్డర్ వుంటుందో అక్కడనే ఇండస్ట్రీస్ కానీ , అక్కడనే ఇన్వెస్ట్మెంట్ కానీ వచ్చే అవకాశం వున్నది. ఈ రోజు హైదరాబాదు బ్రహ్మాండమైన టూరిజం కేంద్రంగా తయారు అవుతున్నది. మనం అనుకున్న విధంగా హైదరాబాదులో ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ వస్తే టూరిజం బాగా డెవలప్ అవుతుంది. ఆ ప్రాంతం అంతా అభివృద్ధి అయ్యే అవకాశం వుంటుంది. ఒక ప్రక్క నాగార్జునసాగర్, ఇంకో ప్రక్క సింగూర్ డ్యామ్ బ్రహ్మాండమైన టూరిజం స్పాట్గా తయారు అయ్యే అవకాశం వుంటుంది. ఆదిలాబాదు, ఖమ్మం ఈ రెండు ప్రాంతాలు కూడా ఎకో టూరిజం క్రింద డెవలప్ అయ్యే అవకాశం వుంటుంది. అదే మాదిరిగా వరంగల్లో కాకతీయుల కాలం నాటి హిస్టారికల్ స్పాట్స్ వున్నాయి. ఈ విధంగా చూస్తే హైదరాబాదు దగ్గరలో రెండు, మూడు గంటలు విహార యాత్రలకు వెళ్లే అవకాశం వున్నది. టూరిజానికి కూడా పెద్ద అవకాశాలు వున్నాయి.

ఇవన్నీ ఆలోచించినప్పుడు మనం లా అండ్ ఆర్డర్ మెయిన్టైన్ చేసుకోవలసిన అవసరం వున్నది. ఆ విధంగా లా అండ్ ఆర్డర్ సక్రమంగా వుంటేనే మనం ఏది చెప్పినా డబ్బులు ఖర్చు పెట్టే వాడు పెడతాడు. లా అండ్ అర్డర్ లేకపోయిన రాష్ట్రంలో ఏదైనా నెగటివ్గా వున్న ఇన్వెస్ట్మెంట్ చేసే వాళ్లు రారని తెలియజేసుకుంటున్నాను. అందుకని ఇప్పటికిప్పుడే చేస్తే ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటే వున్నదని, హైదరాబాద్లో ఇన్వెస్ట్మెంట్ పెడితే మనకు కూడా బాగుంటుందనే ఉద్దేశ్యంతో సాఫ్ట్వేర్ కంపెనీలు కానీ, హార్డ్వేర్ కంపెనీలు కానీ ఇలాముందుకు వస్తున్నారు. ఒకప్పుడు హైదరాబాదుకు ఎవరు వచ్చే వారు కాదు. ఈ రోజు ప్రధానమంత్రి కానీ, స్టేట్ గవర్నరు కానీ, ముఖ్యమంత్రులు కానీ ఇలా ప్రముఖులు కూడా హైదరాబాద్కు వచ్చే పరిస్థితికి వస్తున్నాము. ఒకప్పుడు బెంగుళూరుకు వెళ్లే పరిస్థితి నుంచి ఈ రోజు హైదరాబాదుకు మాగ్జిమమ్ ఎట్రాక్ట్ చేయగలుగుతున్నాము. దానికి కారణం 5 సంవత్సరాలు పాజిటివ్గా పోయాము. ప్రజలకు నమ్మకం కలిగించాము. ఇన్వెస్ట్మెంట్ పెట్టే పరిస్థితికి వచ్చింది. ఈ రాబోయే 5 సంవత్సరాలలో ఇంకా ఎక్కువ ఇన్వెస్ట్మెంట్ రావడం జరుగుతుంది. జపాన్ కానీ, కొన్ని దేశాలు మనలను ఆహ్వానించే పరిస్థితికి వస్తున్నాయి. మాగ్జిమమ్ ఇన్వెస్ట్మెంట్ వచ్చే అవకాశాలు వున్నాయని తెలియజేసుకుంటున్నాను.

పేదరికాన్ని గురించి కొంత మంది చెప్పారు. నేను అందరికి విజ్ఞప్తి చేసేది మనం అందరం కూడా సమగ్రంగా వుండి ఏ మాత్రం రాష్ట్రంలో ఇబ్బందులు లేకుండా అందరం కలసి పని చేస్తే తప్ప మనకు వచ్చిన అడ్వాన్టేజెస్ను మిస్ అవుతాము. ఈ రోజు వేరే ఏజెన్సీలు డబ్బులు ఇస్తున్నాయంటే ఆంధ్ర రాష్ట్రానికి ఒక క్రెడిటబులిటీ వచ్చింది. దాని కోసం డబ్బులు మొబలైజ్ చేయగలుగుతున్నాము. అదే మాదిరిగా ఇన్వెస్ట్మెంట్స్ వస్తున్నాయంటే ఆంధ్ర ప్రదేశ్ కూడా వేరే రాష్ట్రాల కంటే సమర్థవంతంగా పని చేస్తున్నదనే ఉద్దేశ్యంతో మన దగ్గర డబ్బులు ఖర్చు పెట్టే పరిస్థితికి వచ్చారు. ఇలాంటి అడ్వాన్టేజస్ చాలా వచ్చాయి. అందుచేత వాటిని వదులుకోకుండా అందరం కలిసి సమిష్టిగా పని చేయవలసిన అవసరం వున్నదని తెలియజేసుకుంటున్నాను.

పేదరిక నిర్మూలన కోసం ఏ విధంగా క్రైటీరియా తీసుకోవలయునో కొంత మంది చెప్పారు. 5 సంవత్సరాలలో అభివృద్ధి చేసిన విధానం చెప్పాను. అదే మాదిరిగా రాబోయే 5 సంవత్సరాలలో ఎంత డబ్బులు ఖర్చు పెట్టగలుగుతామో, ఇప్పుడు వుండే డబ్బుల విషయం చెప్పాను. ఇది గాకుండా ఇంకా డబ్బులు మనం మెబిలైజ్ చేసుకునే అవకాశాలు వున్నాయి. ఇవన్నీ పెట్టినప్పుడు మనందరం కూడా ఒక అవగాహనతో పని చేయాలి. కొన్ని ప్రాంతాలలో ఎక్కువ కాన్సన్ట్రేషన్ చేయడం, ఒక నార్మ్స్ కూడా ఆలోచిస్తున్నాము. అవసరం అయితే మరల ఒకసారి వారిని పిలుస్తాను. ఆ విధంగా ఏ మండలం అయితే పేదరికంతో వున్నదో ఆ మండలాన్ని స్పెషల్ టార్గెట్‌గా పెట్టుకుని , జిల్లావారీగా పెట్టుకుని , అభివృద్ధి చేసే అవకాశం వుంటుంది.

ఫిమేల్ లిట్రసీ విషయానికి వచ్చినప్పుడు ఏ మండలాల్లో , ఏ జిల్లాల్లో అయితే నిరక్షరాస్యులైన స్త్రీలు ఎక్కువగా వుంటారో అది ఒక క్రైటీరియాగా తీసుకోవాలి.

SRI ASADUDDIN OWAISI: Approrpiation Bill is on 17th, Madam. Nothing is left by him. He has made the job of the Finance Minister very easy. We can pass Appropriation Bill now.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఓవైసీగారు నేను వాస్తవాలు చెప్పాను. ఇంకా దీని మీద వివరంగా చర్చించాలన్నా నాకు ఏమి అబ్జక్షన్ లేదు.నేను వాస్తవాలన్నీ సభ ముందు పెట్టాను. ఉన్న పరిస్థితిని చెప్పాను. అందరు అవగాహన చేసుకుంటే ఇబ్బందులేమీ వుండవు. 13, 449 కోట్ల రూపాయలు 5 సంవత్సరాలలో ఖర్చు పెట్టడానికి శాంక్షన్ అయి రడీగా వున్నాయి. ఇది గాకుండా ఇంకా మొబలైజ్ చేసుకోబోతున్నాము. కాబట్టి ఏ మాత్రం బాధ లేదు. అయితే దీనికి మ్యాచింగ్ కావాలి. డబ్బులు ఊరికే రావు. మనం కూడా కష్టపడాలి. కష్టపడితే వస్తాయి. ఈ డబ్బులు ఖర్చు పెట్టగలిగితే వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోడానికి అవకాశాలు వున్నాయని నేను తెలియజేసుకుంటున్నాను. ముందుకు రావలసినదిగా కోరుకుంటున్నాను. అదే మాదిరిగా ఈ క్రైటీరియా విషయం ఆలోచించండి. 1} Female Literacy, 2} Per centage of net area irrigated to net area sown, 3} Infant mortality ratre, 4} Per centage of workers in manufacturing industries other than household, to total population, 5} Per centage of gross area irrigated to net area irrigated, 6} Per centage of habitations fully covered with drinking water supply facilities, 7} Per centage of habitations having all-weather roads and 8} Per capita consumption of electricity. మనకు పర్ క్యాపిటా ఇన్‌కం లేదు. జిల్లావరకు అయితే జి.ఎస్.డి.పి. కూడా మనకు వచ్చే అవకాశం వున్నది. ఇంకా ఏమైనా సజషన్స్ ఇస్తే ఇవన్నీ పెట్టుకుని బ్యాక్‌వర్డ్ ఏరియాలను మండల్ వారీగా తయారు చేద్దాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- ఇవన్నీ వారు చెప్పలేదు. వాటికి క్వశ్చన్స్ వేశారు. జిల్లాలవారీగా ఈ రోజు ఇస్తారని ఆశిస్తున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏ మండలం బ్యాక్‌వర్డ్ ఏరియాగా వుంటే దాని మీద కాన్సన్ట్రేషన్ చేద్దాము. లిట్రసీ క్రైటీరియాగా డిసైడ్ అయితే అప్పుడే సమాచారాన్ని సేకరిద్దాము. లేకపోతే ఇవన్నీ తప్పులని వారే లేని,పోని కాంట్రవర్సీ చేసే పరిస్థితి వస్తుంది. కన్సర్న్ వచ్చిన తరువాత పెట్టుకుందాము. ముందు పెట్టుకుంటే ప్రాబ్లమ్స్ వస్తాయి.

అదే మాదిరిగా హౌస్ హోల్డ్ సర్వే అంతా పూర్తి చేశాము. హౌస్‌హోల్డ్ సర్వేలో ఆక్క్యుపేషన్ కానీ, షెల్టర్ కానీ, యాక్సెస్ టు పిడిఎస్ కానీ , లిట్రసీ స్కూల్ ఎన్‌రోల్‌మెంట్ కానీ ఛైల్డ్ లేబర్ కానీ, సెక్యూరిటీ ఫర్ ద ఏజ్డ్ కానీ, ఫ్యామిలీ ప్లానింగ్ కానీ, ఇన్ఫెంట్ మొర్టాలిటీ కానీ, ఛైల్డ్ మొర్టాలిటీ రేట్ కానీ, మెటర్నిటీ మొర్టాలిటీ రేట్ కానీ

(అంతరాయం)

I will give particulars to all the M.L.As. We will supply them about all the Constitutencies. మీ నియోజక వర్గానిది మీకు ఇస్తాను. అందరి ఎం.ఎల్.ఏ.లకు వారి, వారి నియోజక వర్గానికి సంబంధించిన సమాచారం ఇస్తాను. నేను అందుకనే మిమ్ములను కోరుతున్నాను. ఈ సమాచారం మనం ఉపయోగించడం మొదలు పెడితే స్టాండర్డైజ్ అవుతుంది. ఈ రోజు 1,100 మండలాల్లో కంప్యూటర్స్ , హౌస్‌హోల్డ్ సర్వే, జి.ఐ.ఎస్. పెట్టాము. ఇవన్నీ పెట్టిన తరువాత యాక్యురసీ చేసుకోవలసిన అవసరం వున్నది. కనీసం 24 సర్వీసెస్‌లను మండల్ స్థాయిలో ఇవ్వాలని ఆర్డర్స్ ఇస్తున్నాము. ఒక నెల లోపలనే 24 సర్వీసులు అన్ని మండలాల్లో ప్రారంభిస్తారు. ఏదయినా డేటాలో తప్పు ఇస్తే మరల కరెక్ట్ చేసుకోబోతున్నాము.

అదే మాదిరిగా రాష్ట్రంలోని బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌లో రిలయన్స్ బ్యాండ్ విడ్త్, ఫైబర్ ఆప్టిక్ కనెక్టివిటీ చేస్తున్నారు. అది వస్తే మండల్ నుంచి ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ జిల్లాకు వస్తుంది. స్టేట్‌కు వస్తుంది. ఆ విధంగా ఒక పోర్టల్ పెట్టి ఇంటర్‌నెట్ ద్వారా సర్వీస్ అందజేయాలని అనుకుంటున్నాము. ఇది కూడా డెవలప్ అవుతుంది. ఒక ఆరు నెలలు, సంవత్సరం లోపల కొన్ని సర్వీసులను ఇంటర్నెట్ ద్వారా ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నాము. ఈ డేటా మీ ముందు పెడుతున్నాము. మీరు కూడా వాడండి. వాడితే ఒక అవగాహనకు వస్తుంది. దాని పైన మనం ముందుకు పోవచ్చని తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండికేటర్స్ క్రింద ఇన్సిటిట్యూషన్ డెలివరీ కానీ, ఇమ్యునైజేషన్ కానీ, డిజేబుల్ వెల్ఫేర్ కానీ, అదే మాదిరిగా త్రాగు నీటికి దగ్గర వుండే విషయం కానీ, రిసోర్సెస్ ఆఫ్ కుక్కింగ్ కానీ, ఇండీడ్యువల్ టాయిలెట్స్ కానీ, ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ కానీ, గవర్నమెంట్ ఆసిస్టెన్స్ ఇలా ఏమేమి ప్రొవైడ్ చేసామో అది ఈ ఇంటర్నెట్‌లో పెట్టాము. నేను కొన్ని కండిషన్స్ చెప్పాను. మీరే ఆలోచించండి. మార్పులు, చేర్పులు చేద్దాము. దాని పైన డేటా ఎస్టాబ్లిష్ చేద్దాము.

రా.8.10

అందరం కలసి బ్యాక్ వర్డ్ ఏరియాస్ ఎక్కడున్నా, అన్నింటినీ రాబోయే 4 – 5 సంవత్సంకాలంలో మామూలు ఏరియాస్‌తో సమానంగా చేయడానికి ప్రయత్నం చేద్దాం . ఆ విధంగా ముందుకు రావలసిందిగా మిమ్మల్నందరినీ కోరుకుంటున్నాను.

ధర్మారావు గారు ఇండస్ట్రియల్ కారిడార్ వరంగల్‌లో పెడితే బాగుంటుందన్నారు. ఆ విధంగా ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాను. హౌసుని, రాష్ట్ర ప్రజలందరినీ ఒకటే కోరుతున్నాను. ఈ రోజు మనందరం కలిసి ఆంధ్రరాష్ట్రాన్ని ఒక పరిస్థితికి తీసుకురాగలిగేము. ఇక్కడ నుండి ముందుకు తీసుకురావడం కోసం సమిష్టిగా కష్టపడగలిగితే వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడంతోబాటు పేదరికాన్ని నియ్మూలించడానికి రాబోయే 5 సంవత్సరాలలో ఒక ప్రణాళికను తయారు చేసుకున్నాం . దానిని ఇంప్లిమెంటు చేయగలిగితే ప్రజలు ఆనందిస్తారు. మీ అందరి సహకరంతో రాబోయే 5 సంవత్సరాలలో పేదరికాన్ని నిర్మూలించి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం మనందరం సమిష్టిగా పని చేస్తామని, ఆ విధంగా రాష్ట్ర ప్రజలందరినీ కోరుతూ మీ వద్ద సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ :– అధ్యక్షా, మీరు ప్రొద్దున్న 8.30 గంటల నుంచి మళ్లీ ఇపుడు 8.30 వరకూ 12 గంటలపాటు కూర్చుని నీరసపడిపోయేరేమో అనుకుంటున్నాను. నాకైతే తల తిరిగినట్లుంది.

మేడమ్ స్పీకర్ :– అయాం ఓకే.

శ్రీ డి. శ్రీనివాస్ :– ఎందుకంటే ముఖ్యమంత్రి గారు ప్రాజెక్టుల గురించి చెబుతూ కోట్లాది రూపాయల వర్షం కురిపించేశారు. నాకైతే జ్ఞాపకం లేదు గాని, ఆయన సరళిలో చెబుతూ పోయేరు. ఆయనను అభినందిస్తున్నాను గాని ఇంకో

రకంగా  మాట్లాడటం లేదు. అయితే, గత 5 సంవత్సరాలలో ఏ ఏ ప్రాజక్టులకు ఎంత ఖర్చు పెట్టారో డీటెయిల్సు చెప్పలేదు. వేలాది కోట్లు ఖర్చు చేసి, ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని చెప్పారు.  డీటెయిల్సు ఇస్తామని అన్నారు.  ఈ విషయంలో వైట్ పేపరు' ఇష్యూ చేస్తే బాగుంటుంది. ఉదయం మీరిచ్చిన దానిలో ఈ వివరాలేం లేవు.  ఇవి ఇచ్చి ఉంటే బాగుండేది.  ఒక్క విషయం,  తెలంగాణాలో చాలా ప్రాజెక్టుల పేర్లు చెప్పారు.  అక్కడ పని జరుగుతోంది అన్నారు.  నిజంగా పని జరుగుతోందా అని ఆశ్చర్యంగా ఉంది. వాస్తవం తెలుసుకోవాలనే కోరిక ఉంది.

ఇచ్చంపల్లి విషయంలో ముఖ్యమంత్రిగారు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్  ముఖ్యమంత్రులతో మమ్మల్ని మాట్లాడమన్నారు. అధ్యక్షా, వారు ముఖ్యమంత్రి.  గత 5 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం కూడా వారి దయ వల్లనే నడుస్తోంది. వారి మాట కాదనే వారెవరు?  దిగ్విజయ్ సింగు గారు పిలిస్తే వస్తారు.  మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారు పిలవగానే వస్తారు.  శరద్ పవార్ గారు పిలవగానే వస్తారు.  వీరితో మాట్లాడి వారే ఒప్పించాలి. ముఖ్యమంత్రి గారు సమర్థవంతుడు.  దానిలో అనుమానం లేదు.  ఈ విషయంలో మా సహకారం ఎప్పుడూ ఉంటుంది.  మా సహకారం అవసరం అనుకుంటే ఏ నిమిషమైనా రెడీగా ఉన్నాం. ఇచ్చంపల్లి ప్రాజెక్టు మేము అనుకున్న రీతిలో ట్రంకేటెడ్ స్కీముగా ఇవ్వడం జరిగింది.  ఆ రకంగా 300 టిఎంసి కి చేసే అవకాశం ఉందా?

అదే విధంగా హైదరాబాదు సిటీకి వాటరు గురించి ముఖ్యమంత్రి గారు మాటాడలేదు.  మా జిల్లా నిజామాబాదులో ఉన్న నిజాం సాగరు రైతాంగం మొత్తం హైదరాబదు సిటీ వాటరుతో ముడిపడి ఉన్నాం .  సింగూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు ద్వారా మా ఆయకట్టును రక్షించగలిగితే మా నిజామాబాదు ప్రజానీకం బ్రతుకుతారు.  లేకపోతే ఎడారి అయిపోతారు.  హైదరాబాదు సిటీకి మంచినీరు తరలిస్తామని చెబుతూ వస్తున్నారు.  దీనిని గురించి ముఖ్యమంత్రి గారు ఏమీ చెప్పలేదు.

అదే రకంగా హాస్పిటల్సు గురించి .  ఇక్కడే మా మాజీ ఆర్ అండ్ బి మంత్రి గారున్నారు.  హాస్పిటల్సు ఎప్పుడైనా, ఎవరి హయాములోనైనా కట్టడం జరిగితే సంతోషమే.  మీరు చేసినా మేము చేసినా సంతోషమే.  It is a continuous process. ప్రభుత్వాలు వస్తూపోతూ ఉంటాయి.  వేలాది సంఖ్యలో డాక్టర్ల ను నియమిస్తున్నామని చెప్పారు.  నిజామాబాదు ఆసుపత్రిలో 16 ఖాళీలుండగా 12 మంది మాత్రమే పని చేస్తున్నారు.  వారు  హెడ్‌క్వార్టర్సులో ఆస్పత్రి ఉందన్నారు.  ముఖ్యమంత్రి గారు ఎన్నోసార్లు నిజామాబాదు వచ్చారు.  దయచేసి ఒక్కసారి విజిట్ చేయండి.  ఈ హాస్పిటల్‌లో కాలు పెట్టే పరిస్థితి లేదు. శంకుస్థాపన జరిగి 5 సంవత్సరాలు దాటిపోయింది.  ఫౌండేషను లెవెల్‌తోనే ఆగిపోయింది.  బాన్సువాడ, కామారెడ్డి అయిపోయాయి.  రూ.9 కోట్లు స్కీము అది.  ఇంతవరకు ఆగిపోయిన విషయం మంత్రి గారికి తెలుసు.  అది జరగడం లేదు.

అగ్రికల్చర్ కనెక్షన్సు వేలాది లక్షలాది సంఖ్యలలో చెప్పారు.  అవి రాష్ట్రమంతటా ఎన్ని  ఇచ్చారో డీటెయిల్సు చెప్పాలి.  చాలా అవసరం .

ముఖ్యమంత్రి గారు చాలా గొప్పగా ఒక మాటన్నారు.  ఎమ్మెల్యేలందరూ ముందుకు చొచ్చుకు పోవాలన్నారు.  అభివృద్ధికి కరువు లేదన్నారు.  అంటూ హౌస్‌లో ఉన్న అందరి ఎమ్మెల్యేలతో కాకుండా వారి పార్టీ ఎమ్మెల్యేలతోనే మీటింగ్సు పెట్టుకుంటున్నారు. మేమెట్లా మరి చొచ్చుకుపోగలం?  మా జ్యూరిస్‌డిక్షను లోకి ముఖ్యమంత్రి గారు వచ్చి మాకు రైట్సు లేకుండా చేశారు.

వైట్ పేపరు' ఇవ్వవలసిన అవసరం ఉందని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, గోదావరి జలాలు వాడుకుంటే తప్ప మనకు మోక్షం లేదు. ఇది అందరికీ తెలిసిన విషయమే. అయితే ముఖ్యమంత్రి గారు ఇచ్చంపల్లి గురించి మాట్లాడుతూ, మహరాష్ట్ర, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రులతో మాట్లాడండి అన్నారు. ఈ రాష్ట్రం యొక్క అభివృద్ధే ఇక్కడున్న కాంగ్రెసుపార్టీ వారికి ముఖ్యం తప్ప మరి యొకటి కాదు. అల్మట్టి విషయంలో ఈ ప్రభుత్వానికి మా పార్టీ మద్దతు ఇచ్చింది. ఆ విధంగానే అభివృద్ధి విషయంలో మద్దతు ఇస్తాం . అధికారంలో ఉన్నారు కాబట్టి మీరు చేయండి. మీకు కాకపోతే చెప్పండి మేము పోయి రావడానికి సిద్ధంగా ఉన్నాం .

రాష్ట్రాభివృద్ధి కావాలంటే ఎలక్ట్రిసిటీ, ఇండస్ట్రీస్, ఇరిగేషను ముఖ్యం . ఈ 3 విషయాలలో నేను మనవి చేసేది ఒకటే. ఈ ముఖ్యమంత్రి గారు ఫౌండేషను వేసిన ప్రాజెక్టు కాస్టులో 25 శాతం అయినా ప్రతి సంవత్సరం ఖర్చు పెడతారా? హంద్రీ నీవా 30 టిఎంసితో ప్రారంభించారు. రూ.1500 కోట్లు అవుతుందనుకున్నాం . అయితే బడ్జెటులో రూ.10 కోట్లు గత 3 సంవత్సరాలలో ప్రతి ఏడూ కేటాయిస్తూ వస్తున్నారు గాని, ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడం లేదు. ఆ రకంగా ప్రాజెక్టులు పోతే ఎన్నేళ్లయినా పూర్తి కావు. నేను ఇంతకు ముందు ముఖ్యమంత్రులు వేసిన శంకుస్థాపన రాళ్ల గురించి చెప్పడం లేదు. మీరు స్వహస్తాలతో ఈ రాష్ట్రంలో ప్రారంభించిన ప్రాజెక్టుల కాస్టులో ప్రతి సంవత్సరం 20 నుంచి 25 శాతం ప్రాక్టికల్‌గా ఖర్చు చేస్తారా?

రెండవది, ఇండస్ట్రీస్ విషయంలో గతంలో ముఖ్యమంత్రి గారు చాలా మాటలు చెప్పారు. ప్రత్యేకంగా కలకత్తా, బొంబాయి, బెంగుళూరు వెళ్లి వచ్చారు. బెంగుళూరు పోయినపుడు చెప్పారు, అనంతపురం జిల్లా హిందుపూరులో ఇండస్ట్రీస్ రావడానికి ఏర్పాటు చేస్తామని. హోసూరులో తమిళనాడు ప్రభుత్వం ఏ విధంగా ఇచ్చారో ఆ విధంగా హిందూపురంలో ఇస్తామని అన్నారు. అక్కడ ప్రస్తుతం రాయి, రప్ప తప్పితే మరేం లేవు. ఉన్న ఇండస్ట్రీస్ మూతబడిపోయాయి. అట్లాగే, మాకు అనంతపురం జిల్లాలో పిఎబిఆర్ ప్రాజెక్టు ఉంది. దీనికి రావలసిన 20 టిఎంసి వాటర్ ఈనాటికీ రావడం లేదు. ఎలొకేషను లేదు. ఇప్పటికే ఆలస్యం అయింది. 10 సంవత్సరాలయింది పూర్తి చేసి. అయినా ఎలొకేషను కాలేదు. తప్పకుండా మీరుఎలొకేషను చేసి ఈ సంవత్సరమైనా ఇస్తారా? దయచేసి సమాధానం చెప్పాలి.
రా . 8 . 20

శ్రీ కె . ఆర్ . సురేష్ రెడ్డి : మేడమ్ స్పీకర్, ముఖ్యమంత్రిగారు చాలా డీటెయిల్డ్‌గా ఇరిగేషన్ పైన ఏవిధంగా ఖర్చు చేస్తున్నారో తెలిపారు . 1 కోటి 15 లక్షల ఎకరాలు సాగుకు ఉండే తెలంగాణాలో 89 లక్షలకు దిగిపోయింది . ఈ రోజు కావలసినది 11వ శాసనసభలో, 10 వ శాసనసభలో, 9వ శాసనసభలో కూడా ప్రతిహౌస్‌లో కూడా ఈ చర్చ జరుగుతూనే వుంది ఈ రోజు చాలా కార్యక్రమాలు చేస్తున్నాము ఇంకా చాలా చేయవలసి ఉందని ముఖ్యమంత్రిగారు అన్నారు . ఈరోజు శాసనసభలో వెనుకబడిన ప్రాంతాలకు విశ్వాసం కలిగించే విధంగా ఒక చర్య అవసరం . దానికి నా సూచన ఏమిటంటే ప్రతి శాసనసభలోనూ చర్చకు వస్తూనే వుంది . అన్యాయం కూడా కొనసాగుతూనే వుందనే అనుమానం ప్రజలలో వుంది . ఇది వాస్తవం కూడా . In the year 1955 itself the then Andh□ra Assembly had moved a resolution. Through this august House, to assure the people of Telanga□na let us move a similar resolution. ఆరోజు అసెంబ్లీలో ఇచ్చిన తీర్మానంలో కూడ " This Assembly would further like to assure the people of Telangana that the development of that area would deemed to be a special charge and that certain priorities and special protecion will be given for the improvement of this area such as reservation in services and educational institutions on the basis of population. ఆవిధంగా ఆరోజు తీర్మానం ఇస్తే తెలంగాణా ప్రజానీకానికి విశ్వాసం కలిగించేవిధంగా జరుగుతుంది . I request the Chief Minister to move a similar resolution so that the people of Telangana can be assured. ఈ రోజు అన్ని వివరాలు చెప్పారు . I am not going into the details. I would like to just spell out specifically. ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే, ఈ జెంటిల్‌మెన్ ఎగ్రిమెంట్ పైన, సిక్స్‌పాయింట్స్ ఫార్ములా పైన మీ అభిప్రాయం ఏమిటి ? This

Six Point Programme has been violated or not? If it is violated then what steps is this Government going to take? నేను అడుగుతున్నాను . వెనుకబడిన ప్రాంతాలు కేవలం తెలంగాణాకు పరిమితం కాలేదు . మూడు చోట్ల వుంది కనుక ఈ ప్రాంత ప్రజలకు విశ్వాసం కలిగించేవిధంగా ఇంకా కొన్ని వందల కోట్ల రూపాయలు తీసుకొని రావడం జరుగుతుందని చెప్పారు దానిని ఖర్చుచేయడానికి ఇయర్‌మార్క్ డెవలప్‌మెంట్ బోర్డులు ఏర్పాటుచేసి ఆ ప్రాంత ప్రజలలో విశ్వాసం కలిగించే చర్యలు తీసుకుంటారా ?

**శ్రీ ఎ ఇంద్రకరణ్ రెడ్డి :** అధ్యక్షా, మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేది, ఆదిలాబాద్ ఇరిగేషన్‌కు దాదాపు 2 లక్షల 50 వేల ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పారు సంబంధిత మంత్రులు ఉన్నారు, అధికారులు వున్నారు కానీ మీకు ఇచ్చిన లెక్కలలో చాలా తప్పు ఉంది పెద్దవాగు ప్రాజెక్టు ఇప్పటికీ ప్రారంభం కాలేదు మెయిన్ కెనాల్‌కు నీళ్ల ఇవేఎస్తె తెగిపోయింది . చెలిమెల వాగు ప్రాజెక్టు కూడా తెగిపోయింది . ఎస్ఆర్ఎస్‌పి లిఫ్ట్ ఇరిగేషన్ పోచంపాడు ముంపుకు గురయింది . లిఫ్ట్ ఇరిగేషన్ శాంక్షన్ చేసినవాటిలో ఒక్కటి కూడా ఇంతవరకు టేకప్ చేయలేదు . దయచేసి అధికారులతో, సంబంధిత మంత్రులతో సమావేశం ఏర్పాటుచేసి వాస్తవాలు తెలియజేయాలని కోరుతున్నాను . దీనిపై ఖచ్చితమైన సమాచారం కోసం ఒక సమీక్ష సమావేశం ఏర్పాటుచేస్తే సరిపోతుంది . గౌరవ ముఖ్యమంత్రిగారు , మంత్రిగారి దృష్టికి తెచ్చేది సిల్ట్ అరెస్ట్ గురించి పోచంపాడు వద్ద చెరువులు కట్టడం జరిగింది . గత రెండు సంవత్సరాల నుండి డబ్బులు ఇవ్వకుండా మొన్న ముఖ్యమంత్రిగారు ఆదిలాబాదు వచ్చినప్పుడు 1 కోటి 20 లక్షలకు ఎల్ ఓసి ఇవ్వడం జరిగింది . ఇచ్చి రెండు మాసాలయినా అది ఇంకా మెటీరియలైజ్ కావడంలేదు . మా ప్రాంతానికి చాలా అన్యాయం జరుగుతోంది . డబ్బులు త్వరగా రిలీజ్ చేస్తే రైతులకు కోపరేటివ్ బ్యాంకు వారు వచ్చి తలుపులు విరగ్గొట్టి సామాన్లు బయట వేస్తున్నారు . కాబట్టి డబ్బులు వెంటనే చెల్లించాలని కోరుతున్నాను .

**డా. ఆర్ రవీంద్రనాథ్ రెడ్డి :** అధ్యక్షా, ఉదయం నుండి సభ్యులు మారథన్ డిబేట్, స్పీకర్‌గారి మార థన్ సిట్టింగ్, సిఎం గారి మారథన్ రిప్లయి . " Natural Justice demands that when a minor entity merges with a larger entity, the larger entity is bound in law to fulfil the rights and obligations of the entities that have merged into it. ఏదయితే హక్కులు అవసరాలు ఉన్నాయో చిన్నది పెద్దదానితో కలిసినపుడు దానిని పూర్తి చేయాలని దీని మీనింగ్ . ఇటువంటి విషయాలలో యాస్పిరేషన్స్ కొట్టిపడెయ్యడానికి వీలులేదు సభ్యులు తమ అప్రెహెంషన్ చెప్పినపుడు ఈజీగా పొలిటికల్ గేం అనుకోకుండా ప్రజల మనోభావాలను, ప్రజల వాణిని వినిపిస్తున్నారు అనుకున్నప్పుడు, ఇటువంటివి రాకుండా ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది . మీరు మహబూబ్ నగర్‌ను ఎగ్జాస్టివ్‌గా చెప్పారు . The Mahaboobnagar is one of the backward districts. మీరు బీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు . అవి అంతవరకే మిగిలిపోవద్దు . అవి సమాధిరాళ్లు లాగా మిగిలిపోకుండా సజీవంగా మిగలాలంటే కొంత డబ్బులు కేటాయించి అవి పూర్తయే విధానం చూడండి మహబూబ్‌నగర్ జిల్లా నైజాం స్టేట్ ఉన్నప్పుడు కర్ణాటకలో వుండేది .

**మేడమ్ స్పీకర్:** క్లారిఫికేషన్ అడగమంటే మీరు స్పీచ్ ఇస్తే ఎట్లా ?

**డా. ఆర్ రవీంద్రనాథ రెడ్డి :** అనంతపూర్ తరువాత మహబూబ్ నగర్ చాలా వెనుకబడిన ప్రాంతం . మీరు అడ్డం రాకపోతే ముఖ్యమంత్రిగారు జవాబు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు . అప్పర్ కృష్ణ నుండి కొంతవాటర్ మాజిల్లాకు వస్తుంది . తుంగభద్ర నుండి కూడా మా జిల్లాకు 20 టిఎంసి వాటర్ వస్తుంది . తుంగభద్ర లెఫ్ట్ కెనాల్, అప్పర్ కృష్ణ రైట్ కెనాల్ మా జిల్లా బోర్డరు వరకు వచ్చి ఆగిపోవడం జరిగింది .. కర్ణాటక ప్రభుత్వంతో మీరు నెగోషియేట్ చేస్తే ఈ కాలువలు ఎక్స్‌టెండ్ కావడానికి అవకాశం ఉంది . ఆ ప్రభుత్వ రడీగా వుంది, మీరు వారితో చర్చలు జరుపుతారా అని

మీద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను . పవర్ గురించి చెప్పారు . మా జిల్లాకు ఎన్ని సబ్‌స్టేషన్లు ఇచ్చారో చెప్పారు . దాని గురించి చాలా సంతోషం . కానీ ఈ సబ్ స్టేషన్లు, కాన్సన్‌ట్రేట్ అయింది 1, 2 నియోజకవర్గాలలో ఎవరయితే బిగ్‌హ్యాండ్స్ వున్నారో వారికి మాత్రమే దొరికాయి . గత 5 సంవత్సరాలలో ఆలంపూర్ తాలుకాలో 33 కెవి కాలేదు 12 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు మాత్రమే వచ్చాయి . ఇక 132 కెవి సబ్ స్టేషను కొరకు ఎంత ప్రయత్నం చేసినా శాంక్షన్ కావడంలేదు . దీని విషయంలో ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి . రాజీవ్ టెక్నాలజీ మిషన్ ద్వారా రు 172 కోట్లు సెంట్రల్ గవర్నమెంట్ శాంక్షన్ చేయడానికి సిద్ధంగా ఉంది . ఈ ఫండ్స్‌కు సంబంధించి మహబూబ్‌నగర్ జిల్లా టాప్‌మోస్ట్‌లో ఉండగా ఈ మధ్యకాలంలో ఆ లిస్ట్ నుండి తొలగిపోయి వేరే డిస్ట్రిక్ట్ వచ్చినట్లు కనిపిస్తున్నది .
రా.8.30

రాజీవ్ టెక్నాలజీ మిషన్ క్రింద రు.172.00 కోట్ల ఖర్చుతో కేంద్ర ప్రభుత్వం ఈ నాలుగు జిల్లాలలోనూ తీసుకురావడానికి సిద్ధంగా వుంది. అందులో మహబూబ్‌నగర్ జిల్లా టాప్‌లో వుంది. అయితే దానిని తొలగించేసి వేరే డిస్ట్రిక్ట్‌ను చేర్చినట్లు కనపడుతోంది. దానిని తిరిగి మహబూబ్‌నగర్‌కు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారా? సివిల్ హాస్పిటల్స్ లేదా కమ్యూనిటీ హాస్పిటల్ కమిటీకి నేను ఛైర్మన్‌ను. మా దగ్గర కమ్యూనిటీ హాస్పిటల్ లేదు. అది పడిపోయింది. షెడ్ కూడా లేదు. అది కన్‌స్ట్రక్ట్ చేయడానికి మీరు చర్యలు తీసుకుంటారా? ఇక ఫైనల్‌గా, లింక్ ఛానల్ విషయంలో ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ............

MADAM SPEAKER: How much time do you want to take?

డా. ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి : డిబేట్ కన్నా ఇదే ముఖ్యం . లింక్ ఛానల్‌కు సంబంధించి, ఆర్.డి.ఎస్. క్రింద 30,000 ఎకరాల ఫేలో లాండ్ ఏదైతే వుందో, అది ఈ లింక్ ఛానల్ వల్ల తిరిగి స్టెబిలైజ్ అవుతుంది. డిసెంబరు వరకూ వాటర్ ఇవ్వవచ్చు. రు.53.00 కోట్లను ఇమ్మీడియట్‌గా రిలీజ్ చేస్తే, అది 30,000 ఎకరాలకు నీరివ్వడానికి సిద్ధంగా వుంది. మీరు రు.53.00 కోట్లను వెంటనే ఇవ్వడానికి సిద్ధంగా వున్నారా? ...............

(ఈ దశలో మైకు కనక్షన్ తొలగించబడింది)

డా. ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి : మేడమ్, నాకు మైకు ఇవ్వండి, మీకు థాంక్స్ చెబుతాను.

MADAM SPEAKER: I do not want thanks.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, first of all, I would like to compliment not the Hon'ble Chief Minister but the person who has written his speech. It is very well drafted speech.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : మీరు చాలా రోజుల నుంచి నన్ను చూస్తున్నారు. నాకు వేరే ఎవరూ స్పీచ్ వ్రాసి ఇవ్వరు. ఇన్‌ఫర్మేషన్ నా దగ్గర పెట్టుకుని నేనే ఎక్సర్‌సైజ్ చేస్తాను.

డా. జి.చిన్నారెడ్డి : మాకే టైమ్ వుండడం లేదు, మీకెక్కడ టైమ్ వుంటుంది?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : చిన్నారెడ్డిగారూ, మీకు చాలా పనులు వున్నాయి. కాని నాకు ఒక్కటే పని. మార్నింగ్ నుంచి మీరందరూ మాట్లాడుతుంటే నేను వ్రాసుకుని, ఆర్డర్‌లో పెట్టుకుని, నేనే ప్రిపేర్ అయ్యాను. ఏ ఏ ఇన్‌ఫర్మేషన్ కావాలో తెప్పించుకున్నాను. మా సెక్రటరీలు మారారు, మా మినిస్టర్లు మారారు. ఇంతకు ముందు అశోక్ గజపతిరాజుగారు వుండే వారు, ఇప్పుడు రామకృష్ణుడు గారు వచ్చారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : ట్రైనింగ్ ఇస్తున్నారా, లేక టీచ్ చేస్తున్నారా?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : ట్రైనింగ్ అని అనను. I am not teaching him.. కొత్తగా వచ్చిన వారికి కొన్ని కొన్ని తెలియవు. ఈ 5 సంవత్సరాలలో ఈ ప్రాజక్టులను నేనే తెప్పించాను, నేనే నెగోషియేట్ చేయించాను. నాకు బాగా తెలుసు. ఎక్కడెక్కడ ఇన్‌ఫర్మేషన్ లేదో తెప్పించుకోమని చెబుతున్నాను. మీరు కూడా నేర్చుకుంటే ఈ అనవసరమైన అపార్థాలు వుండవు, చాలా క్లారిటీ వుంటుంది.

SRI ASADUDDIN OWAISI: What I want to know from the Hon'ble Chief Minister is that what importance he gives to the Gentlemen's Agreement and the Six Point Formula. Is there any sanctity for it or not? You have made a very elaborate speech on various developmental projects taken up in the sectors of irrigation, power, education and industries in the Telangana area. But, you have never bothered to speak even a single word about the Gentlemen's Agreement and the Six Point Formula. When the third point of the Six Point Formula comes into play it states that the local person should be given the opportunity at the ratio of 1:2. With regard to the number of appointments made for the posts of teachers and police constables it is not followed at all. Regarding the Hyderabad Airport we welcome it. But, let the Chief Minister get information about Shamshabad area. There the people cannot get drinking water. Another point on which I would like to seek clarification is regarding industries. He talks about Medak. Medak has been turned like a graveyard of industries. The Chief Minister said that so many industries are going to come up. We want an assurance from him that if these industries come to Telangana region what will be the employment benefit that is likely to be extended to the locals? That has to be seen. Industries are coming up. But, the employment benefit is not conferred on the locals. Can he give assurance that the locals would be preferred? Economically developed industries are coming up. But, who is working there? Are the people from the Telangana region working? What sort of employment opportunities the locals are getting? Are the people of the Telangana region getting the employment benefits? These are the points on which I seek clarification from the Hon'ble Chief Minister. Thank you.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు 1997లో చెప్పిన దానికంటె ఏ ఒక్క అక్షరం పొల్లుపోకుండా చెప్పారు. చాలా బ్రహ్మాండంగా చెప్పారు. నేను ఒకటే ఒకటి ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి, దానిని స్పెషల్ పాకేజ్ అనండి, మరొకటి అనండి, దానికోసం ఏదైనా ఏర్పాటు చేసి, సంబంధిత వెనుకబడిన జిల్లాలలో మండలాలను గుర్తించి, వాటి అభివృద్ధికి చర్యలను చేపడతారా లేదా? ఫ్లోరిన్ ఎఫెక్టెడ్ ఏరియాలకు సంబంధించి, ఉదాహరణకు నల్గొండ జిల్లాలోని మా కాన్‌స్టిట్యుఎన్సీ చుట్టుపక్కల ప్రాంతాలలో తగిన

చర్యలను చేపట్టేందుకు భారత ప్రభుత్వం రు.40.00 కోట్లను ఇచ్చింది. 10 శాతం ప్రజల కంట్రిబ్యూషన్ అని అన్నారు. అది వెనుకబడిన ప్రాంతం కాబట్టి మనం మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ మొత్తాన్ని ఇచ్చి ఈ కార్యక్రమాన్ని టేకప్ చేయడంవల్ల కొంత ఉపయోగం వుంటుంది. ఆ విధంగా చేస్తారా లేదా?

హాస్పిటల్స్‌కు సంబంధించి, మా దగ్గర సి.ఎం .గారి చేతుల మీదుగానే భవన నిర్మాణాన్ని ప్రారంభోత్సవం చేసారు. ఇప్పటిదాకా అక్కడ స్టాఫ్ లేరు. 40 మంది పేషంట్లకే మందులను ఇస్తున్నారు. కాని రోజుకు 200 మంది పేషంట్లు వస్తున్నారు. దయచేసి ఈ విషయాన్ని మీరు ఆలోచించాలి.

విద్యుత్‌కు సంబంధించి, 33 కె.వి. కాని, 132 కె.వి. కాని, 220 కె.వి.కాని, ట్రాన్స్‌ఫార్మర్స్ పెరిగిన మాట వాస్తవమే. కాని లోడ్ సెంట్రలైజ్ చేయడం కాని, మెటీరియల్స్ ఇవ్వడం కాని జరగలేదు. ఇదే సందర్భంగా రైతు రు.50,000 ఖర్చు పెట్టుకుని ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్లకు రు.26.00 నుంచి ఒక హెచ్.పి.కు రు.120.00 అయింది, ఇప్పుడు రు.2000.00 దాకా కరెంటు బిల్లు చెల్లించుకునే పరిస్థితి వచ్చింది. మరి వారి మోటార్లను ఏమి చేయాలని మీరు ఆలోచిస్తున్నారు? రైతులను ఆదుకోడానికి మీరు ఏమి చేయబోతున్నారు?

ముఖ్యమంత్రిగారు శ్రీరాంసాగర్ రెండవ దశ గురించి ఏమీ చెప్పలేదు. ఇప్పటికే ముఖ్యమంత్రిగారు చాలా వివరాలను చెప్పారు. నేను వాటి జోలికి వెళ్లను కాని ఆంధ్ర ప్రదేశ్ ఎకనామిక్ రీ-స్ట్రక్చరింగ్ సంబంధించి, ఆ స్కీమ్‌లో, మేజర్ ప్రాజక్ట్‌లకు డబ్బు ఖర్చు పెట్టడానికి వీలు లేదని మనకు ఇచ్చిన అగ్రిమెంటులో వుందని నేను భావిస్తున్నాను. ............

(ఈ దశలో మైక్ కనక్షన్ తొలగించబడింది)

శ్రీ ఇ.దయాకర రావు : అధ్యక్షా, తెలంగాణాలో హైదరాబాదు తరువాత వరంగల్లు జిల్లా చాలా ప్రాముఖ్యత కలిగినది. ముఖ్యమంత్రిగారికి తెలుసు. ముఖ్యమంత్రిగారు ఈ 5 సంవత్సరాలలో వరంగల్లు జిల్లాలో చాలా పనులను చేసారు., చాలా సంతోషం . తెలంగాణాలో పెద్ద జిల్లా అయిన వరంగల్లు జిల్లాను ఇండస్ట్రియల్‌గా అభివృద్ధి చేయాల్సి వుంది. అక్కడకు ప్రైవేటు ఇండస్ట్రియలిస్ట్‌లు వచ్చే అవకాశం తక్కువ వుంది. ఎవరూ కూడా ముందుకు వచ్చే అవకాశం లేదు. ప్రభుత్వం దానిపైన ప్రత్యేకమైన దృష్టిని పెట్టాలని మనవి చేస్తున్నాను.

ఇంకొక విషయం, శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ నుంచి సుమారు లక్ష ఎకరాలకు నీరు ఇవ్వడం జరిగింది. అక్కడ ఒక వరద కాలువ కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఈ రోజు మీమీదనే అందరూ ఆశలు పెట్టుకున్నారు. ఈ 5 సంవత్సరాలలోపల పూర్తి చేస్తారనే నమ్మకం, విశ్వాసం కూడా అందరికీ వుంది. శ్రీరాంసాగర్ రెండవ దశ కూడా మీ చేతుల మీదుగానే శంకుస్థాపన చేసారు. దానిని కూడా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మా జిల్లా ఎం .ఎల్.ఏ.లు – తెలుగుదేశంనుంచి కాని, కాంగ్రెస్ నుంచి కాని, అందరు శాసన సభ్యుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఎవరూ విమర్శించలేదు. అందరికీ మీమీద విశ్వాసం, నమ్మకం వుంది. మీరైతేనే చేస్తారనే నమ్మకం మా జిల్లా శాసన సభ్యులకు వుంది.

ఇంకొక విషయం, ఎం .జి.ఎం .ఆసుపత్రి గురించి మీకు చాలా సందర్భాలలో చెప్పడం జరిగింది. మా తెలంగాణాలో పెద్ద జిల్లా అయిన వరంగల్లును దృష్టిలో పెట్టుకుని ఎం .జి.ఎం .ను అభివృద్ధి చేయాలి. అలాగే 'నిమ్స్' ఆసుపత్రి బ్రాంచ్ కూడా వరంగల్లు జిల్లాలో ఏర్పాటు చేయాలి.

రా. 8.40

ఈ రోజు విద్యుత్ ఛార్జీలు పెంచినందువల్ల రైతులకు వాస్తవంగా బాధ లేదు. మంచి విద్యుత్ సరఫరా చేస్తారనే విశ్వాసం వారిలో ఉంది వరంగల్ జిల్లాలో రెండు వందల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి. ఈ జిల్లా వారిని ఏదో ఒక రూపములో ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. గణపతిరావు(వునుకూరు) :- అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాల గురించి చర్చిస్తున్నప్పుడు ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పిన తరువాత ఉత్తరాంధ్రాకి అన్యాయం జరుగుతున్నదని అర్థమౌతోంది. తెలంగాణా ప్రజాప్రతినిధుల అలవాటేమిటంటే, ఏడుస్తున్న వారికి బెల్లం పెసర వ్రాస్తున్నారు. మాకన్యాయం జరుగుతోంది, మాకన్యాయం జరుగుతోంది, అని డెవలప్‌మెంట్ యాక్టివిటీలు వీరు తీసుకొంటున్నారు. ముఖ్యమంత్రి గార్కి హైదరాబాద్ అంటే ప్రీతి. ముఖ్యమంత్రిగారు తెలంగాణా ప్రాంతములో ఉన్న హైదరాబాద్‌లో అన్ని పరిశ్రమలన్ని అట్రాక్ట్ అవుతున్నాయని తెలిపారు. అదే ప్రాతిపదికన, ఆంధ్రా ప్రాంతాన్ని, రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత తెలుగు దేశం పార్టీ ఎమ్.ఎల్.ఏ.లందరం మా, మా ప్రాంతాలని అభివృద్ధి చేశారన్న ధైర్యంతో ఉండేవారం. ఈ రోజు తెలంగాణాకి ఇచ్చిన ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ కానీయండీ, 33 కె.వి. సబ్ స్టేషన్స్‌ల విషయాలను ఆయన చదివి వినిపించాక, వారం రోజుల్లో హాయిగా నియోజక వర్గాలకు వెళ్లవచ్చని అనుకొంటుంటే, ఇప్పుడెట్లా వెళ్లాలా అని ఆలోచించాల్సి వస్తున్నది. ముఖ్యమంత్రి గారు దీనిని త్వరగా రెక్టిఫై చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ***" ఉత్తరాంధ్రా స్టేట్ "*** కోరాల్సిన పరిస్థితి రేపు వచ్చే విధంగా ఉందని చెపుతున్నాను.

جناب ڈی گڈنا- دیر سے ہی صحیح درست ھوا- بھگوان کے پاس بھی دیر ہے لیکن اندھیر نہیں ہے- بھگوان بولتے یہ سمجھ رہا تھا کہ مجھے بات کرنے کیلئے وقت ملیگا یا نہیں- لیکن آپ نے مجھے بھروسہ دلا دیا-....

(ఈ దశలో మైక్ కనక్షన్ తొలగించబడింది.)

అధ్యక్షా, మీరు దయచేసి టైమ్ ఇచ్చారు. మీ మనస్సు కుడా పెద్దగా ఉందని అనుకొంటున్నాను. 5ని.ల సేపు మాట్లాడతాను. గౌరవ ముఖ్యమంత్రి గారి గురించి, ప్రజా ప్రతినిధుల గురించి నేను చెపుతాను. హిందీ, ఉర్దూ వచ్చిన వారికి బాగా అర్థమౌతుంది.

అదిలాబాద్ జిల్లాలో ని నా నియోజకవర్గం గురించి మాట్లాడకపోతే ప్రజలు మాకు పేరు పెడతారు. పోచంపాడు ప్రాజక్టులో మా ప్రాంతాలు మునిగిపోవడం వల్ల మా తాతలు, ముత్తాతల చచ్చిన గోరీల దగ్గరకి వెళ్లాలంటే కూడా దారిలేదు. మాకు ఎంతో నష్ట ము, కష్టము జరిగింది. మా ప్రాంతాల అభివృద్ధి విషయంలో ఆలోచనలు చేశారు. మాకు సంతోషం. మేము మునిగినా, కరీంనగర్, నల్గొండ, ఆంధ్రా ప్రజలకు నీరు పోతోంది. సంతోషం. గౌరవ ముఖ్యమంత్రి గారు మంచిగా పనిచేస్తున్నారు. ఆయన చేసే కార్యక్రమాలపై నాకు విశ్వాసం కలుగుతోంది. మొన్న శుద్ధవాగు ప్రాజక్టుని మంజూరు చేశారు. చాలా థ్యాంక్స్. నిస్పక్షపాతంగా మంజూరు చేశారు. నేను కాంగ్రేస్ పార్టీ ఎమ్.ఎల్.ఏ.నే అయినా పొగుడుతున్నాను. ఈ ప్రాజక్టుని మంజూరు చేస్తేనే సరిపోదు. మేము చాలా కష్టపడి, నష్టపడ్డవారం. కాబట్టి నా పర్సనల్ రిక్వెస్ట్ ఏమంటే, అదిలాబాద్ జిల్లాలో 160 టి.ఎమ్.సి. ల నీరు వృధాగా పోతోంది. నా కంటే మీకు ఈ విషయం బాగా తెలుసు. అదిలాబాద్ జిల్లాలో ఇరిగేషన్‌ని డెవలప్ చేసే అవకాశం ఉంది. చేస్తామని చెప్పారు. సంతోషం.

( బెల్ ..... బెల్ )

అధ్యక్షా, నేను ముందే చెప్పాను. మీ మనస్సు పెద్దగా ఉంది. దానిని తగ్గించుకోకండి. ఒక్క నిమిషంలో ముగిస్తాను. 1984వ సంవత్సరంలో కీ.శే. శ్రీ నందమూరి తారక రామారావు గారు సిల్టర్ ఎస్టేట్ పేర 152 చెరువులు, 26 చెక్ డ్యామ్స్‌ని మంజూరు చేశారు. ఆయన ఇప్పుడు ఎక్కడ ఉన్నాడో తెలీదు. ఆయనకు మొక్కుతున్నాను. ఆ ప్రపోజల్స్ కొన్ని సంవత్సరాల నుండి ఏమైనాయో ఎక్కడున్నాయో కూడా తెలీదు. వీటిని పట్టించుకొనే వారే లేరు. ఇంతకు ముందు ఇంద్రకరణ్ రెడ్డి గారు చాలా విషయాలు చెప్పారు. చెరువుల్లో, భూములు మునిగిపోయిన వారికి ఇంతవరకు కాంపెన్సేషన్ ఇవ్వలేదు. అక్కడ పనిచేసిన వారికి బిల్స్ ఇవ్వడం లేదు. మీరు ఇప్పుడు నీరు – మీరు కార్యక్రమాన్ని చేస్తున్నారు. మీరూ చేయాలనే చెపుతున్నారు. మీరు సిల్టర్ ఎస్టేట్ స్కీమ్ తీసుకొని, బిల్స్ ఇచ్చి, కాంపెన్సేషన్ ఇవ్వాలి. కాలువలు తేస్తే తక్కువ ఖర్చుతొ ఎక్కువ ఆయకట్టు వస్తుందని చెపుతున్నాను. మహారాష్ట్ర నుంచి గోదావరీ నది బాసర వైపు ఉంది. అక్కడ నీరు కనిపిస్తుంది కానీ త్రాగడానికి నీరు లేదు. ఒక్క ఎకరం కూడా సాగులోకి రాదు. సిగ్గుతొ తల దించుకోవాల్సిన పరిస్థితి మాకు వస్తోంది.

రా.8.50

బాసర ఇంత దగ్గర వుండి కూడా అక్కడ వాటర్ సప్లైకోసం ఒక లిఫ్ట్ ఇరిగేషను లేదు. ఇప్పుడు మీరు స్కీము తెచ్చారు. గోదావరి వాటర్ తెచ్చినందుకు చాలా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నేను ఎమ్.ఎల్.ఎగా వున్నప్పుడు గతంలో లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు సర్వే చేయించడం జరిగింది. బ్రహ్మేశ్వర్ లిఫ్ట్ ఇరిగేషను రామన్ గారి కాలంలో 14 వేల ఎకరాలకు నీటిని అందించే నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగింది. నేను ఎలక్షన్స్ గురించి, రాజకీయాల గురించి మాట్లాడటం లేదు. గోదావరికి లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మాట్లాడుతున్నాను. శుద్ధవాగుకు ప్రాజెక్టు యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మొన్న శుద్ధవాగు, కల్లూరు వాగు, బిజిమెల్లి వాగు వాటికి కూడా దయచేసి ఈ స్కీమ్స్‌ను తీసుకుంటే బాగుంటుందని కోరుతున్నాను. నా సలహా కాదు, నా రిక్వెస్టు ఏమంటే ఒకసారి తమరు కాంగ్రెసు ఎమ్.ఎల్.ఏలను, ఎమ్.ఐ.ఎమ్. వారిని, కమ్యూనిస్టు ,బి.జె.పి ఎమ్.ఎల్.ఏలను అందరినీ పిలిచి వాళ్లందరి నియోజక వర్గాలలో ఏ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయో తెలుసుకుంటే బాగుంటుంది. నేను అనుభవంతో చెపుతున్నాను. మీకు ఈ విధంగా చేసినట్లయితే మంచి పేరు వస్తుంది. మీరు ఆ విధంగా వారికి మీటింగు పెట్టి మా అతీగతీ, సుఖదుఃఖాలను అడిగితే బాగుంటుంది. అమ్మా, సారీ, అమ్మా అంటే మొన్న జగడం అయింది. మేడమ్ గారూ, మా భైంసా ప్రాంతంలో నీటి సరఫరాలేదు. మీరు సమ్మర్‌లో రూ.1000 , 2000 చొప్పున యిస్తున్నామన్నారు. అక్కడ ప్రజలు ఎలా బ్రతుకుతారు? కనుక ఇరిగేషను మినిష్టరుగారితో, ముఖ్యమంత్రిగారితో మీటింగు పెట్టి మా ప్రాంతాల బాధలను తెలుసుకుని తగు చర్యలు తీసుకున్నట్లయితే మీకు మంచి పేరు వస్తుంది.

డా.పి. శంకరరావుః- అధ్యక్షా , ముఖ్యంగా మీరు ఉదయం 8.30 గంటల నుంచీ ఇప్పుడు దాదాపు 9 గంటలు అవుతోంది, దాదాపు 12 గంటలు పాటు సీటులోంచి లేవకుండా వుండి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం జరుపుతున్న చర్చలను గమనించి ప్రజలకు న్యాయం జరిగే విధంగా , చిత్తశుద్ధితో కూర్చున్నందుకుగాను ప్రత్యేకంగా ముందుగా తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు చాలా సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. అందులో ఆయన చాలా స్కీమ్స్ గూర్చి చెప్పారు. ప్రాజెక్టుల గురించి చెప్పారు. వాటికి సంబంధించిన డబ్బు ఎంత? ఇంతవరకు ఎన్ని ఫౌండేషన్స్ వేశారు? ఎంత డబ్బు ఖర్చు అవుతుంది? అది ఎక్కడ నుంచి వస్తుంది? టోటల్‌గా ఖజానాకు సంవత్సరానికి వచ్చే ఆదాయం ఎంత? జీతభత్యాలకు పోను డెవలప్‌మెంటుకు మిగిలే డబ్బు ఎంత? తరువాత ప్రపంచ బ్యాంకు లోను ఎంత తీసుకున్నారు? ఆ లోను రీ పేమెంట్ తరువాత డెవలప్‌మెంట్‌కు మిగిలేది ఎంత? ఈ విషయాలన్నింటిని ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డిః- కరీంనగర్ జిల్లాలో రామగుండంలో బి.పి.ఎల్ పవర్ ప్రాజెక్టు ఒకటి వుంది. అది 1994లో అవార్డ్ అయి సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వారు 1997లో క్లియరెన్స్ యిచ్చారు. అయినప్పటికీ ఇంతవరకూ రూ. 120 కోట్లు ఖర్చు పెట్టి అక్కడ వున్న డోమ్స్‌ను బ్లాస్ట్ చేశారు. లెవల్ చేశారు. కానీ దానికి ఫైనల్ అప్రూవల్ ఏ.పి ట్రాన్స్‌కో వారి నుండి యింతవరకూ రాలేదు పెండింగులోనే వుంది. అది తొందరగా పూర్తి చేస్తే ఆంధ్ర రాష్ట్రానికి అవసరమైన 520 మెగావాట్స్ విద్యుత్ వచ్చే అవకాశం వుంది. దానితో తెలంగాణాను అభివృద్ధిచేసే అవకాశం వుంది 3,220 కిమీ పొడవున వున్న రోడ్స్ వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు 1997-98లో స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ క్రింద యిచ్చారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః- అధ్యక్షా, మీరు ఉదయం నుంచి ఛైర్‌లో వున్నారు. ఇంతకు ముందు శంకర్రావు గారు ఆ విషయం చెపుతూ 10 నిమిషాలు మాట్లాడారు. మీరంతా రాసి పంపండి. తప్పకుండా యాక్షను తీసుకుంటాను. పాపం స్పీకరు గారి పైన కొంచెం కన్సిడరేషన్ ఉండాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః- ఒక క్లారిఫికేషన్‌నండీ, ఈ రోజు ఉదయం నుంచి పన్నెండున్నర గంటలపాటు ఇక్కడే ఛైర్‌లో కూర్చుని వున్నారు. 4, 5 గంటలపాటు కూర్చుంటేనే ఈ హౌస్‌లో సభ్యులు అవతలకి, ఇవతలకి వెడతారు. మరి మీరు

కదలకుండా వుండగలిగిన ఆ సీక్రెట్ ఏమిటో చెప్పండి. మీరు ఏదైనా ఎక్సర్‌సైజ్ చేస్తారా? మా సభ్యులకు ఆ సీక్రెసీ చెప్పండి. తెలుసుకోవాలనుకుంటున్నారు.

శ్రీ ఎన్. దివాకరరావు (లక్సెట్టిపేట):-ఆదిలాబాద్ జిల్లాలో వనరులు వున్నప్పటికీ వాటిని ఉపయోగించుకోలేక పోతున్నామని, ఆనాటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారు 1988లో మందాకినీ కాలువకు ఫౌండేషను వేశారు. కానీ ఆనాటి నుండి ఈనాటి వరకూ కూడా దానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. అది పూర్తయినట్లయితే మా ప్రాంతంలో 70 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. ఇంతకు ముందు శాసన సభ్యులు చెప్పినట్లు గోదావరీ తీర ప్రాంతాలలో ఎన్నో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు తీసుకునే అవకాశం వున్నప్పటికీ , మంత్రిగారిని వాటిని గూర్చి అడిగితే అందుకోసం తమ వద్ద ఎలాంటి ఫండ్స్ లేవని చెపుతున్నారు. ముఖ్య మంత్రి గారు చెప్పినట్లుగా ఆదిలాబాదు జిల్లాలో వసతులున్నాయి. కనుక వాటిని ఉపయోగించుకునేందుకు ఆ జిల్లాకు ఎక్కువ నిధులు కేటాయించాలన్నారు. అదే కాకుండా మా వద్ద వాటర్ స్కీమ్సు ఉన్నాయి. ఆ స్కీమ్సును టేకప్ చేయడానికి డబ్బులు లేవని, వీటిని దృష్టిలో పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను.

హాస్పిటల్సులో డాక్టర్సు గురించి చెప్పవలసి వస్తే మా నియోజకవర్గంలో ఒక్క డాక్టరే ఉంటున్నాడు. అందువల్ల అక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. డాక్టర్లను డెప్యుటేషను పేరిట వేరే చోట్లకు పంపడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడవలసి వస్తున్నది. కనుక హాస్పిటల్సులో డాక్టర్సును నియమించాలని కోరుతున్నాను.

ఇక ఇరిగేషను విషయానికొస్తే, ఇరిగేషను వసతులు కల్పించినప్పటికీ ఎంతోమంది కరెంటు కోసం మోటార్లు కొనుక్కొని అప్లికేషన్సు పెట్టుకున్నా, ఎవరికీ కరెంటు ఇవ్వడం లేదు. దీనిని కూడా తమరు గమనించవలసిందిగా కోరుతున్నాను. ఇక్కడ ఎంతోమంది ప్రజలు తెలంగాణాకు అన్యాయం జరుగుతోందని, అలా అన్యాయం కాకుండా చూడాలని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారిని తెలంగాణా జిల్లాలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.
రా.9.00

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:అధ్యక్షా, శ్రీనివాసరావుగారు వైట్ పేపర్ పబ్లిష్ చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. ఏమేమి చేశాము ఏమి చేయబోతున్నాము అన్నీ జిల్లాల ఫిగర్సు నాదగ్గర ఉన్నాయి. అవి అన్నీ కూడా మీకు పంపిస్తాము మీ అందరికి రిఫరెన్సు ఉంటుంది. ఇచ్చంపల్లి ప్రాజెక్టు విషయంలో కాంగ్రేస్ శాసన సభ్యుల సహకారం అడిగాను ఎందుకంటే అక్కడ కాంగ్రేస్ ముఖ్యమంత్రులు దిగ్విజయసింగ్‌గారు, విలాస్‌రావుపాటిల్ ఉన్నారని తప్ప ఇంకొక ఉద్దేశ్యం కాదు. సురేష్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగారితో ఫోనులో మాట్లాడతాను, మీరు ఇరిగేషన్ శాఖ మంత్రిగారు వెంటనే పోయిరావచ్చు. కృష్ణ నుంచి హైద్రాబాదుకు వాటర్ తెస్తు న్నాము. నిజామ్‌సాగర్ విషయం చెప్పారు పర్సనల్‌గా వారితో మాట్లాడి ప్రాబ్లమ్స్ సాల్వు చేయడానికి కోసం ప్రయత్నం చేస్తున్నాము. డాక్టర్సు విషయం చెప్పారు . వారి ఆసుపత్రికి సంబంధించి కోర్టులో స్టే ఉంది కాబట్టి పని కాలేదని ఇప్పుడే నాకు సమాచారం ఇచ్చారు. చాలా ఆసుపత్రుల బిల్డింగ్స్ పూర్తి అయినాయి ఇంకా కొన్ని ఉన్నాయి. డాక్టర్సు రిక్రూట్‌మెంటు చాలా వరకు చేశాము కొన్నికొన్ని రిమోట్ ఏరియాస్‌కు డాక్టర్సు పోవడం లేదు. అదిలాబాదు ఏజెన్సీ ఏరియాలో అవసరమైతే స్పెషల్ రిక్రూట్‌మెంటు చేయాలని ఆలోచిస్తున్నాము. దివాకరరెడ్డిగారు మాట్లాడుతూ మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాల గురించి చెప్పారు. ఇప్పుడే సురేష్‌రెడ్డిగారికి క్లారిఫికేషన్ ఇచ్చాను. నేను ఇప్పుడు చెప్పింది 3100 కోట్ల రూపాయలు ఇయర్ మార్క్ చేశామని ఇంకా 3,4 వేల కోట్ల రూపాయలు మొబలైజ్ చేసేదానికి అవకాశం వుంది. అన్నీ ప్రాజెక్ట్సు ఎట్లా కడతారు అంటున్నారు. టైమ్ టు టైమ్ మనం మాట్లాడుకుందాము. ఇప్పుడు హౌస్‌లో చూశారు అన్నీ ప్రాజెక్ట్సు ఒకేసారి అయిపోవాలంటే ఎవరివల్ల సాధ్యం అయ్యేది కాదు. డబ్బులు ఏఏ ప్రాజెక్ట్సు మీద ఖర్చు పెడుతున్నది అప్పుడప్పుడు మీతో

మాట్లాడతాను అందరం కలసి ఒక కన్‌సెస్‌తో వెళ్లి తొందరలోనే పూర్తి చేయగల్గితే అన్నీ ప్రాంతాలలో సమతుల్యం వస్తుందని ఆలోచిస్తున్నామని తెలియచేస్తున్నాను.

శ్రీ జె .సి .దివాకరరెడ్డి:అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రాష్ట్రాన్ని 10,15 సంవత్సరాలు ఏలుతారో అది వేరే విషయం , వారు ఉన్న 5 సంవత్సరాల పి రియడ్‌లో కొంత అయినా చేయాలనే సదుద్దేశ్యంతో వారు శంఖు స్థాపన చేశారని మేము భావిస్తున్నాము. అందుకని వాళ్ల పిరియడ్‌లో అంతా డెవలప్ కావాలంటే ఎస్టిమేటు కాస్టులో 25 శాతం ఖర్చు పెడితే కాని 5,6,7 సంవత్సరాలలో పూర్తి చేసే అవకాశం ఉంది. స్పెసిఫిక్‌గా ఈ ప్రాజెక్టుకు ఇంత ఖర్చు అవుతుంది ప్రతి సంవత్సరం ఇంత కేటాయిస్తున్నామని ఒక మాట చెబితే అయిపోతుంది. కర్నాటక ముఖ్యమంత్రిగారు ప్యార్లల్ హై లెవెల్ కెనాల్ గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూవ్ చేస్తే టేకప్ చేయడానికి మేము సిద్దంగా ఉన్నామని స్పష్టంగా చెప్పారు. కాబట్టి దాని విషయం గురించి చెప్పండి.

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు:అధ్యక్షా, హిందూపూర్ ఇండస్ట్రీస్‌ని హోసూర్ మాదిరి చేయాలని అనుకున్నాము వాటర్ ఇవ్వగల్గితే బ్రహ్మాండంగా డెవలప్ అవుతుంది, క్లైమేట్ బాగానే ఉంది అ న్నీ బాగానే ఉన్నాయి అక్కడ వాటర్ ప్రధాన సమస్యగా ఉన్నది. పి .ఎ.బి.ఆర్ యాలకేషన్ ఆఫ్ వాటర్ ఇక్కడిక్కడ డిసైడ్ చేసే విషయాలు కావు మీరు అడగాలని అడిగారు వెంటనే జవాబు వస్తుందని కాదు. ఏ విధంగా పరిష్కారం చేయలో అందరం ఆలోచించుకోవాలి తప్ప వేరే మార్గం లేదు. సురేష్‌రెడ్డిగారు, ఓవైసీ గారు ఇద్దరు 6 పాయింటు ఫార్మలా గురించి చెప్పారు . We are very clear. We will have a review. ఏ మాత్రం ఉన్న వెంటనే యాక్షన్ తీసుకుంటాము . వెనుకబడిన ప్రాంతాలు అన్నీ కలిపి బోర్డు పెట్టమని అడిగారు . నేను ఆల్ పార్టీస్‌తో మాట్లాడి చర్చించిన తరువాత నిర్ణయం తీసుకుంటామని మీకు తెలియచేస్తున్నాను. ఈ ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉన్నది.

శ్రీ డి.శ్రీనివాస్:అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పారు దాంట్లో కొన్ని క్లారిఫికేషన్సు అడిగాము. We are trying to help him give a reply. ఒక రిజల్యూషన్ అడిగాము. ఈ అనుమానాలు పోవాలంటే స్ట్యాట్యుటరీ పవర్సుతో రీజనల్ బోర్డ్సు ఏర్పాటు చేయమని అడిగాము . తద్వారా ప్రజలలో విశ్వాసం కల్గించడానికి అవకాశం ఉంటుంది. 1983లో రీజనల్ బోర్డ్సును అబాలిష్ చేశారు మళ్లీ రివైవ్ చేయమని అడుగుతున్నాను, so that there can be a regular review.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, కొన్ని గైడ్ లైన్సు చెప్పమని మిమ్ములను ఆలోచించమన్నాను. ఆల్ పార్టీ మీటింగ్ పిలుస్తాను. పిలిచిన తరువాత బ్యాక్‌వర్డునెస్ డిఫైన్ చేసి , ఏ విధంగా చేస్తే బాగుంటుందో మీ సలహా తీసుకుంటాను. ఆ గైడ్ లైన్సు అయినాక మండలాలు వస్తాయి దాని పైన ఏ విధంగా మానిటర్ చేయాలి On that we will have a mechanism. I will come back to you.

రా.9.10

ఇంద్రకరణ్‌రెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ విషయం చెప్పారు. అవన్నీ శాంక్షన్ అయ్యాయి. ఎల్.ఓ.సి. ఒకటి చెప్పారు. నేను ఇప్పుడే యాక్షన్ తీసుకోమన్నాను. రవీంద్రనాథరెడ్డిగారు మాట్లాడుతూ భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి మొదలగు వాటికి నిధులు కేటాయించి ఇమ్మీడియెట్‌గా కంప్లీట్ చేయాలని చెప్పారు. నేను కూడా సీరియస్‌గానే ఉన్నాను. మహబూబ్‌నగర్ జిల్లా, అనంతపురం, విజయనగరం జిల్లాలో మనం కాన్‌సన్‌ట్రేట్ చేయవలసిన అవసరం ఉన్నది, చేస్తాము. తుంగభద్ర, అప్పర్ కృష్ణ రైట్ కెనాల్ గురించి చెప్పారు. ఇవి డీటెయిల్డ్‌గా డిస్కస్ చేసి చర్య తీసుకుంటాము. ఆలంపూర్ కాన్‌స్టిట్యుయెన్సీకి 103 కె.వి. సబ్‌స్టేషన్ కావాలన్నారు. లోడ్ ఫ్యాక్టర్ అన్నీ చూసుకుని తప్పకుండా ఈ ప్రోగ్రామ్‌లో పెట్టవచ్చు. రాజీవ్ టెక్నాలజీ మిషన్

ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు ఫండ్స్ అడిగారు. ప్రస్తుతం నాలుగు జిల్లాలకు ఇస్తున్నాము. తరువాతి ప్రయారిటీ ఈ జిల్లాకు పెడతాము. ఆవిధంగా చేయటానికి అవకాశం ఉంది. కమ్యూనిటి హాస్పటల్ బిల్డింగ్స్ విషయం అడిగారు. ఇది ఆలోచిస్తున్నాము. ఆర్.డి.ఎస్. లింక్ కెనాల్‌కు డెఫినెట్‌గా రూ.3 కోట్లు రిలీజ్ చేయాలన్నారు. మీరు దగ్గర ఉండి పనులు చేపించుకోగలిగితే డిసెంబర్‌లో నీరు ఇవ్వటానికి నేను ప్రయత్నం చేస్తాను. మీరు ముందుండి చూసుకోవాలి. టీచర్స్, పోలీస్ విషయంగురించి ఓవైసీగారు మాట్లాడుతూ సిక్స్ పాయింట్ ఫార్ములా గురించి చెప్పారు. తప్పకుండా అవన్నీ ఏవిధంగా రెవ్యూచేయాలో చూస్తాము. ఎయిర్‌పోర్ట్ విషయం, వాటర్ విషయం సభ్యులు చెప్పారు. ఎయిర్‌పోర్ట్ వస్తే వాటర్ ఆటోమేటిక్‌గా వస్తుంది. అవన్నీ మనం ప్లాన్ చేసుకుంటున్నాము. అప్రైజల్ పార్క్ పెట్టి 30,000 మంది స్థానికులకు ట్రైనింగ్ ఇవ్వాలని అనుకుంటున్నాము. ఆవిధంగా రంగారెడ్డి జిల్లాలో 30,000 మందికి ఎంప్లాయ్‌మెంట్ వస్తుంది. మిగిలినవారికి కూడా ఎంప్లాయ్‌మెంట్ ఏవిధంగా కల్పించాలో అన్నీ ఆలోచిస్తున్నాము. నరసింహయ్యగారు మాట్లాడుతూ ఏది స్పెసిఫిక్‌గా అడగలేదు, జనరల్‌గానే మాట్లాడారు. నేను అన్నీ చెప్పాను. వైట్ పేపర్ ఇస్తున్నాను, డేటా అంతా వస్తుంది.

శ్రీ నోముల నరసింహయ్య: ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ – 2 విషయం స్పెసిఫిక్‌గా అడిగాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నేను ఇంతకుముందే దీనిగురించి చెప్పాను. ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి మీతో కూడా మాట్లాడతాను. ఆవిధంగా ఏవిధంగా చేయాలో ఆలోచిస్తున్నాము. దయాకరరావుగారు వరంగల్‌లో ఇండస్ట్రియల్ ఎస్టేట్ పెట్టాలని అన్నారు. ఇక్కడ లా అండ్ ఆర్డర్ లింకప్ అవుతుంది. వరంగల్ మంచి సెంటర్. వరంగల్, జడ్చర్లల్లో రెండు ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ తీసుకురావటానికి ప్రయత్నంచేస్తున్నాము. ఫ్లడ్ ఫ్లో కెనాల్‌వల్ల వరంగల్‌కు లాభం ఉంది. ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్–2లో ఇవన్నీ పెడుతున్నాము. అడిషనల్ ట్రాన్స్‌ఫార్మర్స్ కావాలన్నారు. అది కూడా ప్రయత్నం చేస్తాము. గణపతిరావుగారు మాట్లాడుతూ ఇవన్నీ చూస్తే మా జిల్లాలో ప్రజలకు మేమేమి చెప్పుకోవాలనే పరిస్థితికి వచ్చారు. వాస్తవాలు తెలిస్తే ప్రజలు ఆహ్వానిస్తారనే ఉద్దేశ్యంతోనే నేను ఇవన్నీ చెప్పటం జరిగింది. మీరు (మేడమ్ స్పీకర్) కూడా శ్రీకాకుళం జిల్లాకు చెందినవారు. ఈరోజు 13 గంటలు మీరు ఇక్కడ కూర్చుని ఉన్నారు. ఆ ప్రాంతాన్ని ఏవిధంగా అభివృద్ధిచేయాలో చూడవలసిన బాధ్యత మీపై కూడా ఉంది. ఆవిధంగా మీరందరూ కలిసి అక్కడ అభివృద్ధి సాధిస్తారని, అందుకు మీకు అవకాశం కూడా ఉందని తెలియచేస్తున్నాను. గడ్డన్నగారు చాలా పెద్ద మనిషి. వారు మిమ్మల్ని, మమ్మల్ని ఏవిధంగా కన్విన్స్ చేశారో గమనించాము. ఇప్పుడు కాదు, 1978లోనే ఆయన ఎమ్.ఎల్.ఎ.గా ఉన్నారు. నేను కూడా ఆనాడు ఎమ్.ఎల్.ఎ.గా ఉన్నాను. అప్పుడు నా ప్రక్క బెంచీలో వారు కూర్చునేవారు.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి: కాంగ్రెస్‌లో మీరు ఉన్నప్పుడు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: వారు మాట్లాడుతూ మాకు కూడా నమ్మకం వచ్చిందని చెప్పారు. పెద్ద మనిషి కాబట్టి నమ్మకం వచ్చింది. మా శ్రీనివాస్‌కు ఇంకా నమ్మకం వచ్చినట్లు కన్పించటం లేదు. లక్ష్మయ్య ప్రక్కనే వచ్చి కూర్చున్నాడు. వారికి ఇంకా నమ్మకం కలిగినట్లు లేదు. పెద్ద మనిషిని చూసైనా నేర్చుకోమని చెప్పి మా లక్ష్మయ్యగారిని, శ్రీనివాస్‌గారిని కోరుతున్నాను. చాలా మంచి విషయం ఒకటి వారు చెప్పారు. మనందరం ఆనెస్ట్‌గా ఉండాలని, కనీసం ఇక్కడ కూర్చున్నప్పుడైనా మనస్సాక్షిగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి ప్రయత్నంచేస్తే బాగుంటుందని అన్నారు. అది వాస్తవం. మనం సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తే కొంతవరకైనా ప్రజల్లో నమ్మకం కలిగించగలం. ఇది నిజంగా చాలా మంచి మాట. శుద్ధవాగు శాంక్షన్ చేశాము. నేను వెళ్లి ఫౌండేషన్ స్టోన్ వేసిన రోజు వారు కూడా వచ్చారు. దానిని ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ ప్రకారం కంప్లీట్ చేద్దాం. మీరు చెప్పినట్లు ముంపుకు గురైన ప్రాంతాలకు జస్టిస్ చేయటం కోసం కాంపెన్‌సేషన్ చెల్లించటంతోపాటు కెనాల్స్ అన్నీ ఎస్టాబ్లిష్ చేసి ఆయకట్టు డెవలప్ చేసే విధంగా చర్యలు తీసుకుంటాము.

గడ్డన్నగారి నియోజకవర్గంలో ఉన్నటువంటి బాసర టెంపుల్ వంటి టెంపుల్ సౌత్ ఇండియాలోనే కాదు, భారతదేశం మొత్తంలోనే సరస్వతి దేవి టెంపుల్ ఒక్క బాసరలోనే ఉంది. చాలామందికి ఉన్న ప్రగాఢ విశ్వాసం ఏమంటే, బాసరకు వెళ్లి రాత్రి అక్కడ పడుకుని వస్తే పిల్లలకు బ్రహ్మాండంగా చదువు వస్తుందనే నమ్మకం ఉంది. పి.వి. నరసింహారావుగారికి కూడా అక్షరాభ్యాసం అక్కడే చేశారని నాకు ఎవరో చెప్పారు. చాలామంది అక్కడకు వెళుతుంటారు. అందుకే నేను బాసరను ఒక లెర్నింగ్ సెంటర్‌గా చేయాలని, ఎడ్యుకేషన్ సెంటర్‌గా చేయాలని, అక్కడ మంచి ఇన్‌స్టిట్యూషన్స్ పెట్టి బాసరను స్పెషల్‌గా తయారుచేసి, ఈ ప్రాంతంలో ఉండే పిల్లలందరూ బాసర సరస్వతీదేవి టెంపుల్‌కు వెళ్లి సరస్వతీదేవికి పూజచేసుకుని చదువుకోగలిగితే బ్రహ్మాండంగా చదువు వస్తుందని అనుకుంటున్నాను. హైదరాబాదులో రామయ్యగారని ఐ.ఐ.టి.కి ఆల్ ఇండియా కాంపిటీషన్‌లో బ్రహ్మాండంగా కోచింగ్ ఇస్తున్నారు. ఆయనవద్ద చాలామంది సక్సెస్ అయ్యారు. ఆయనను పిలిపించి నేను మాట్లాడాను. ఆయనతో మాట్లాడితే ఆయన నాకు చెప్పిందేమంటే ఇందులో తన గొప్పతనమేమీ లేదని, తనవద్దకు వచ్చిన పిల్లలందరినీ బాసరకు పంపించి ఒక రాత్రి అక్కడ పండుకుని వచ్చేట్లు చేస్తానని, అక్కడనుండి వచ్చిన తరువాత ఆల్ ఇండియా లెవెల్ కాంపిటీషన్‌లో బ్రహ్మాండంగా సక్సెస్ అవుతున్నారని నాకు చెప్పటం జరిగింది. నమ్మకం ఆవిధంగా ఉంది. రామయ్యగారి ఇన్‌స్టిట్యూట్ మీద కూడా నమ్మకం ఏవిధంగా ఉందంటే నాకు మహారాష్ట్రనుండి డెప్యూటి ఛీఫ్ మినిష్టర్ మొదలైనవారు ఫోన్‌చేసి రామయ్యగారి ఇన్‌స్టిట్యూట్‌లో సీటు ఇప్పించమని రిక్వెస్ట్ చేస్తున్నారు. అంత మంచి సంస్థ అది. ఆయన కూడా ఒక పెద్ద మనిషి . నేను కూడా ఆయనతో మాట్లాడుతూ బాసరను డెవలప్ చేయాలని కోరాను. బాసరను ఒక మంచి లెర్నింగ్ సెంటర్‌గా, ఒక మంచి విద్యాకేంద్రంగా తయారుచేయాలని ఆలోచిస్తున్నాము, తప్పకుండా ఆవిధంగా చేస్తాము. బాసర కోసం సి.ఎస్.ను ఛైర్మన్‌గా పెట్టి ఒక కమిటి కాన్‌స్టిట్యూట్ చేశాము. టైమ్ టు టైమ్ రెవ్యూ చేస్తున్నాము, కలెక్టర్‌గారు కూడా రెవ్యూ చేస్తున్నారు. వారు చెప్పిన మిగిలిన సమస్యలన కూడా నేను ఎగ్జామిన్ చేస్తాను.

శ్రీ జి. గడ్డన్న: అక్కడ డ్రింకింగ్ వాటర్ లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: డ్రింకింగ్ వాటర్ శాంక్షన్ చేశాము, మనీ ఇస్తున్నాము. కలెక్టర్‌గారు బాసరకు డ్రింకింగ్ వాటర్ శాంక్షన్ చేశారు. పిల్లలు అక్కడకు రావటానికి, ఉండటానికి, స్నానాలు చేయటానికి డార్మెటరీతోపాటు ఒక మంచి గెస్ట్‌హౌస్ కూడా నిర్మించమని చెప్పాము. work is going on. కలెక్టర్‌గారు, సి.ఎస్.గారు రెగ్యులర్‌గా రెవ్యూ చేస్తున్నారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. శంకరరావుగారు మాట్లాడుతూ ఈ డబ్బులు ఎక్కడనుండి వస్తున్నాయి, ఏమిటని అడిగారు. వైట్ పేపర్ ఇస్తున్నాను. ఇంటర్నేషనల్ ఏజన్సీస్‌నుండి ఎంత డబ్బు తీసుకుందీ, ఎంత ఖర్చుపెట్టింది, ఎంత డబ్బు ఉందనేది చెప్పాను. బడ్జెట్ ఫిగర్స్ మీ వద్దకే వస్తాయి, అవన్నీ మనం చూస్తునే ఉన్నాము. రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ బి.పి.ఎల్. గురించి అడిగారు. ఇది ట్రాన్స్‌కో వారు డీల్ చేస్తున్నారు, తొందరలోనే క్లియర్ చేసే అవకాశం ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో చాలా మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. సరిగ్గా చేసుకుంటే బ్రహ్మాండంగా డెవలప్ చేసుకోవచ్చు. అక్కడ ఉన్న మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లపై ప్రత్యేక శ్రద్ధపెట్టి చేస్తాము. డాక్టర్స్ విషయంలో ఆదిలాబాద్‌కు ప్రత్యేకంగా రిక్రూట్‌మెంట్ జరపటానికి ప్రయత్నిస్తున్నాము. చాలామంది మెట్ట ప్రాంతాలగురించి మట్లాడారు. ఆంధ్రప్రాంతంలో కూడా మెట్టప్రాంతంలో లిటరసీ మరియు డెవలప్‌మెంట్ లేకుండా ఉందని చాలామంది సభ్యులు చెప్పారు. మెట్ట ప్రాంతాలను కూడా వెనుకబడిన ప్రాంతాలను డెవలప్‌చేసేట్లు డెవలప్ చేయాలని, అక్కడ కూడా ఎడ్యుకేషన్, రోడ్లు మొదలైన అన్ని సౌకర్యాలు కల్పించి అభివృద్ధిచేయాలని ప్రయత్నిస్తున్నాము. తప్పకుండా అన్ని వెనుకబడిన ప్రాంతాలను సమానంగా డెవలప్‌చేసి మిగిలిన ప్రాంతాలతో సరిసమాన హోదా కల్పించటం కోసం, ప్రజల్లో నమ్మకం కల్గించటం కోసం అన్నివిధాలా ప్రయత్నిస్తున్నామని మరొకసారి తెలియచేస్తూ మీవద్ద శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, మేము సుదీర్ఘంగా విన్నాము. ఓవరాల్‌గా రెవ్యూచేయటానికి డెవలప్‌మెంటల్ కమిటీలను రివైవ్ చేస్తే బాగుంటుందని పదేపదే ముఖ్యమంత్రిగారిని కోరాము. ప్రజల్లో విశ్వాసం కల్పించటానికి, తద్వారా ప్రభుత్వంయొక్క ట్రాన్సపరెన్సీ , ఎఫిషియెన్సీ చూపించటానికి రెవ్యూ కమిటీలను వేయాలని రిక్వెస్ట్ చేశాము. కాని ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదు. ఇప్పటికైనా దయచేసి డెవలప్‌మెంట్ కమిటీస్ వేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అందరితో మాట్లాడిన తరువాత గైడ్‌లైన్స్ ఫిక్స్ చేద్దాం. స్టేట్‌వారీగా చేయాలా లేక రీజనల్‌వారీగా చేయాలా మొదలైన విషయాలు మీ అందరితో మాట్లాడి నేను నిర్ణయం తీసుకుంటానని చెప్పాను. గైడ్‌లైన్స్ ఫిక్స్ చేసిన తరువాత ఎన్ని మండలాలు వస్తాయో మనం ఆలోచించి, అన్ని పొలిటికల్ పార్టీస్ కూర్చుని ఆలోచించి ఏవిధంగా కమిటీ వేయాలి, ఏ టైప్ ఆఫ్ కమిటీలు వేయాలి అనేది నిర్ణయిద్దాం. అవన్నీ మీ అందరితో మాట్లాడిన తరువాతే నిర్ణయం తీసుకుంటాము. నేను మిమ్మల్ని తొందరలోనే పిలుస్తాను. వీలైనంత తొందరలో పిలిచి గైడ్‌లైన్స్ ఫామ్‌చేసిన తరువాత నిర్ణయిద్దాం.

శ్రీ డి. శ్రీనివాస్: ఇన్ ప్రిన్సిపుల్ ఒప్పుకోండి. రీజినల్ డెవలప్‌మెంట్ కమిటీలు వేయాలని కోరుతున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: No, backward areas అన్నీ పరిగణనలోకి తీసుకుని చేయాలి. మీ అందరితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాను.
రా.9.20

శ్రీ డి.శ్రీనివాస్:- అధ్యక్షా, మేము ప్రభుత్వంతో ఎంతో సహకరిస్తున్నాం, ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామని వారు చెబుతున్నారు. వైట్ పేపర్ కూడా ఇస్తామని చెప్పారు, చాలా సంతోషం . 1956లో రాష్ట్రంలో సేరియస్ కండిషన్స్ వుండేవి. కొన్ని అగ్రిమెంట్లున్నాయి, అయితే ఒకరి మీద ఒకరికి నమ్మకంలేక, అదేవిధంగా సిక్స్ పాయింట్ ఫార్ములా కూడా డీఫాల్ట్ అయ్యాయి. ఒక్క తెలంగాణాయే కాదు, రాష్ట్రంలోని మూడు ప్రాంతాలకు కూడా కేవలం రెవ్యూ చేయడం కోసం రీజినల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్స్ వేయమంటే ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు కాబట్టి దానికి నిరసనగా, మేము కాంగ్రెస్ పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాం .

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

SRI ASADUDDIN OWAISI:Madam Speaker, the Hon'ble Chief Minister's reply did not give specific answer regarding implementation of Six Point Formula, Gentlemen's Agreement and solving the problem of drinking water of Hyderabad and Secunderabad. Therefore, as a protest we are walking out.

(At this juncture, the Hon'ble Members belonging to MIM Party staged walk-out )

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు 9.30 గంటల వరకు అంటే దాదాపు రెండు గంటల సేపు అనర్గళంగా వివిధ కార్యక్రమాలపై మాట్లాడారు. ఏఏ మండలాల్లో , ఏఏ జిల్లాల్లో కార్యక్రమాలు చేపట్టారో చెప్పారు. ఇదంతా ప్రజలను మభ్యపెట్టే విధంగా వుంది తప్ప మరొకటి కాదు. మేము అడిగిన విషయాలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు స్పెసిఫిక్ సమాధానం చెప్పలేదు. వెనుకబడిన ప్రాంతాలను ఎలా అభివృద్ధి చేస్తారు, గోదావరి జలాలను ఏవిధంగా తీసుకొస్తారని అడిగితే దానికి కూడా ముఖ్యమంత్రిగారు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పలేదు. కావున దానికి మేము నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాం .

(సిపిఐ–ఎం సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

డా. ఆర్.రవీంద్రనాథ్‌రెడ్డి:– అధ్యక్షా, చివరిగా ఒక ప్రశ్న అడుగుతుంటే నన్ను ఆపుజేశారు. బ్యాక్‌వర్డ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్స్ ఏవైతే వున్నాయో, అన్ని స్టేట్స్‌లో అవి వున్నాయి. అదే పద్ధతిలో మన దగ్గర కూడా బ్యాక్‌వర్డ్ ఏరియా డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఒక దాన్ని ఏర్పాటు చేయండి.

SRI N. CHANDRABABU NAIDU:- I made it very clear, అందరితో మాట్లాడి గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసి కౌన్సిల్‌ను ఏర్పాటు చేస్తామని క్లియర్‌గా చెప్పాను, వాళ్లే తొందరపడి వెళ్లారు.

MADAM SPEAKER:The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 9.23 P.M to meet again at 8.30 A.M on Thursday, 14th September,2000.)

***